విశ్వకర్మ విరచిత

# విశ్వకర్మ వాస్తు శాస్త్రము

(గృహ విషయక ప్రామాణిక వాస్తు గ్రంథము)



జ్యోతిషవిశారద - వాస్తు సమ్రాట్ : డా॥ ముదుండి విశ్వనాథరాజు



గవర్నర్ శ్రీ సుశీల్‌కుమార్ షిండే గారిచే
రవీంద్ర భారతి, హైదరాబాద్‌లో సన్మానము.
స్వర్ణ పథక ప్రదానము - 2005



జ్యోతిర్వాస్తు విజ్ఞాన సంస్థవారిచే సన్మానము.
తెలుగు విశ్వ విద్యాలయము, హైదరాబాద్ - 2011

శ్రీ విశ్వకర్మ విరచిత

# విశ్వకర్మ వాస్తుశాస్త్రము

( ప్రామాణిక వాస్తుశాస్త్ర గ్రంథము )


అనువాదం

జ్యోతిష విశారద, వాస్తు సమ్రాట్

**డా. ముదిండి.విశ్వనాథ రాజు**

భాషాప్రవీణ

ఎం.ఏ. ( తెలుగు,హిందీ,సంస్కృతం,జ్యోతిషం (గోల్డ్‌మెడలిస్ట్ )



ప్రకాశకులు

**శ్రీ సాయి వాస్తు పబ్లికేషన్స్**

హైదరాబాదు - 500052

ఫోన్ : 9440945403, 040-24017595

Sri Viswakarma Prneeta
Viswakarma Vastu Sastramu
Translated by Dr. M. Viswanatha Raju
Sri Sai Vastu Publications

**First Edition - 1000 copies**
Aug : 2016
Price : 200/-

Books available at
**Dr. M. V. Raju**
*H.No. 6-3-120/6, N.P.A. Colony*
*Near Mahesh Vidya Bhavan School*
*Sivarampally, Hyderabad - 500052*
*Ph : 9440945403, 040-24017595*

**D.T. P:** Sri Vagdevi Grafics.Hyderabad, **Ph No :** 9490025154

***All Visalandra Book shops Ph : 0866 - 2430302***
***All Branches of Nava chetana Publishing House***
*ph: 040 - 24602946*
***Sri Gopal Publications***, *Hyderabad - 027.Ph : 24658101*
***Telugu Book House***, *Hyd - 27, Ph No: 9247446497*
***Gandhi Book House***, *Hyderabad, Ph : 9490004261*

# ముందుమాట

## (విశ్వకర్మవాస్తుశాస్త్రము)

**శాస్త్రేణానేన సర్వస్య లోకస్య పరమం సుఖమ్**
**చతుర్వర్ణఫలప్రాప్తిస్సల్లోకశ్చ భవేద్ధ్రువమ్**

ఈ శాస్త్రము వలన సర్వజనులకు సుఖము కలుగును. ధర్మ, అర్థ, కామ, మోక్షఫలము లభించును. సత్యలోకప్రాప్తి కలుగునని విశ్వకర్మ తెలిపెను. ఈ గ్రంథ కారుడైన విశ్వకర్మ పద్దెనిమిది మంది వాస్తుశాస్త్ర ప్రవర్తకులలో ప్రధానమైన శాస్త్రకారురునిగా దేవునిగా పూజలందుకొనుచున్నాడు.

శాస్త్రపఠనము ఆచరణము వలన స్వస్థజీవనము, సుఖజీవనము కలుగును. ఆకారణవశమున సుమారుగా మూడువేల సంవత్సరములనుండి ఈశాస్త్రప్రాముఖ్యత లోకములో ప్రచులితమైనది. ఆచరణయోగ్యమైనది. బెంగాల్ ఒరిస్సా గుజరాత్ రాజస్థాన్ కాశ్మీరములనుండి దక్షిణదేశములోని అన్ని ప్రాంతములలో ఈ గ్రంథము లోక ప్రియత్వమును పొందినది. విశ్వకర్మ వాస్తుశాస్త్ర మతమును పరంపరగా తర్వాత నిర్మించిన వాస్తుశాస్త్రకారులు తమ గ్రంథములలో నిక్షిప్తము చేసిరి. విశ్వకర్మమతాను సారము అనేక గ్రంథముల నిర్మాణము జరిగినది.

దక్షిణభారతదేశములో విశాలమైన మానసారము. కాశ్యపశిల్పము, సకలాధికారము, మయమతము మున్నగు గ్రంథములు వెలువడినవి. భోజరాజు విరచిత సమరాంగణసూత్రధారము, ఎనిమిదివేల శ్లోకములతో పన్నెండవ శతాబ్దిలో నిర్మింపబడినది. ఇదే పరిమాణములో అపరాజితపృచ్ఛ వెలువడినది. ఈ గ్రంథము లన్నింటికి మాత్రుస్థానమైనదిగా విశ్వకర్మ మతమును తెలుపవచ్చును.

ఈ గ్రంథములో దేవాలయము మొదలుకొని గ్రామ నగర నిర్మాణ సిద్ధాంతములను ప్రతిపాదించెను. పన్నెండు విధములైన గ్రామముల నిర్మాణమును ల్లేఖించెను. మండకము, ప్రస్తారము, బాహులికము, పరాకము, చతుర్ముఖము, పూర్వ ముఖము, మంగళగ్రామము, విశ్వకర్మము, దేవరాదగ్రామము, విశ్వేశము, కైలాసము, నిత్యమంగళము. వీటిలోకొన్ని నామములు నేటికి తమిళనాడులో కనబడును. ఆర్కాటు జిల్లాలో ఒకగ్రామము పేరు 'మండకకలాత్తూరు' గానున్నది. చోళసామ్రాజ్య కాలములో శిలాపలకములపై **'చతుర్వేదిన మంగలమ్'** మున్నగుపదములు కనబడును.

ఈ గ్రంథములో 87 అధ్యాయములున్నవి. అధికాంశ శ్లోకములు అనుష్టుప్ ఛందస్సులో నిర్మింపబడినవి. ఈ అధ్యాయములలో గ్రామ, నగర ఖర్వటాదుల

నిర్మాణము దుర్గలక్షణములు, ప్రాసాదమందిరముల నిర్మాణము, దేవతామందిరముల నిర్మాణము, దేవతామందిరములు, రాజభవనముల లక్షణములను వివరముగా తెలియ జేసెను. న్యాయశాల. సభాభవనము, కోశాగారము, అంత:పురము, రాణివాసము, శస్త్రగృహము, ఆయుధాగారము, వివిధములైన శాలలు క్రీడాగృహములు సుందరమైన తోరణములు, వేదికలు అధిష్ఠానము, ఉపపీఠము, గోపుర ప్రాకారాదుల నిర్మాణములను తెలిపెను.

మానప్రమాణమును గూర్చి వివరిస్తూ ఊర్ధ్వమానము (ఎత్తును కొలుచుట అధోమానము (లోతును కొలుచుట) భూమిమానము (భూమిపొడవు వెడల్పులు కొలుచుట) వర్తులమానము (చుట్టుకొలతను కొలుచుట) తిర్యఙ్మానము (ఎగుడు దిగుడు స్థలములను కొలుచుట)ల గూర్చి వివరించెను. పద్మాది నగరముల, శాసకుల నామములు క్రమముగా నరేంద్ర, మహారాజ, అస్త్రగ్రాహ, పట్టభాక్, యువరాజ, మాండలిక, సార్వభౌమాదులను తెలియజేసి వారి నగర నిర్మాణ శైలులను వివరించెను.

విశ్వకర్మ నామముతో అనేక వాస్తుగ్రంథముల నిర్మాణము జరిగినది. విశ్వకర్మ మతము, విశ్వకర్మజ్ఞానము, విశ్వకర్మ పురాణము, విశ్వకర్మ ప్రకాశము, విశ్వకర్మ సంప్రదాయము, విశ్వకర్మీయ శిల్పశాస్త్రము మున్నగునవి ప్రస్తుత విశ్వకర్మవాస్తు శాస్త్రము కూడ ఆవిధముగా నిర్మింపబడినదే. ఈ గ్రంథము సుమారుగా 13 నుండి 16 శతాబ్ది మధ్యభాగములో రచింపబడినదని పండితుల అభిప్రాయము. ఈ గ్రంథమునకు అనంతకృష్ణ భట్టారకుడు వ్యాఖ్యానము రచించెను. కొన్నింట కఠిన శబ్దములకర్థము తెలియజేసెను. ఇతని వ్యాఖ్యానములో ద్రావిడ వాస్తు గ్రంథముల ప్రస్తావన కనబడును. ఇతని కాలమును గూర్చిన ఆధారము కనబడదు.

ఈ గ్రంథములో గృహభవనాదులకు సంబంధించిన సమస్త వాస్తు విషయములు వివరముగా తెలుపబడినవి. ఇంతటి విశిష్టత కలిగిన ఈ వాస్తుగ్రంథము ఇంతకు ముందు తెలుగులో అనువదింపబడలేదు. ఈ కారణమున వాస్తుశాస్త్రాభిలాషులకు, విద్యార్థులకుపయోగపడునను తలంపుతో ఈ గ్రంథమునమవదించుట జరిగినది. దీనివలన పాఠకులకు ఏకొంత ప్రయోజనము కలిగిను నాకృషి సఫలమైనదని భావింతును.

ఈ గ్రంథ రచనలో, ముద్రణలో కలిగిన దోషములను విజ్ఞులైన పండితులు తెలియజేసిన మలిముద్రణలో సరిజేయగలవాడనని తెలియజేయుచున్నాను.

భవదీయుడు

**డా. ముదుండి విశ్వనాథరాజు**

ప్రియమిత్రులు

ఈ గ్రంథముతోపాటు మిగిలిన వాస్తు జ్యోతిష గ్రంథముల ముద్రణకు సహృదయముతో సహకరించిన శ్రీ పెన్మెత్స గోపాలరాజు (వేంద్ర) శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు (చంటిరాజు,భీమవరం) లకు హృదయపూర్వక కృతజ్ఞతాభి నందనలు  తెలియజేయుచున్నాను.

*మీ శ్రేయోభిలాషి*

డా. ముదుండి విశ్వనాథరాజు

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | శివస్తుతివర్ణనాధ్యాయము | 9 |
| 2. | శివస్తుతి కథన పరమేశ్వరకృత వరప్రసాదాధ్యాయము | 12 |
| 3. | దిఙ్నిర్ణయాధ్యాయము | 17 |
| 4. | ద్రవ్య సంగ్రహాధ్యాయము | 22 |
| 5. | భూపరీక్షా ధ్యాయము | 27 |
| 6. | భూమి గ్రహణాధ్యాయము | 31 |
| 7. | గ్రామలక్షణాధ్యాయము | 35 |
| 8. | ఖేటాది లక్షణాధ్యాయము | 49 |
| 9 | పద్మాది నగరలక్షణాధ్యాయము | 59 |
| 10. | దుర్గ లక్షణనామకాధ్యాయము | 92 |
| 11. | దేవప్రాసాదభూమనాధ్యాయము | 99 |
| 12. | నృపప్రాసాద భూమన లక్షణాధ్యాయము | 103 |
| 13. | నృపప్రాసాద దుర్గ పరిఖాలక్షణాధ్యాయము | 105 |
| 14. | భవన లక్షణ నిరూపణాధ్యాయము | 107 |
| 15. | పూర్వ భవన లక్షణాధ్యాయము | 111 |
| 16. | న్యాయశాలా లక్షణాధ్యాయము | 117 |
| 17. | పౌరదేశ్య సభాది కథనాధ్యాయము | 123 |
| 18. | భాండాగార లక్షణాధ్యాయము | 127 |
| 19. | పురలక్షణ వివిధగవాక్ష లక్షణాధ్యాయము | 131 |
| 20. | ఆయుధ పుస్తకశాలాధ్యాయము | 134 |
| 21. | అంతర్భవన లక్షణాధ్యాయము | 138 |
| 22. | భోజనశాలా లక్షణాధ్యాయము | 142 |
| 23. | శయ్యాగృహలక్షణాధ్యాయము | 144 |
| 24. | వసంతగృహ లక్షణాధ్యాయము | 146 |
| 25. | సకలవిధ ద్వారలక్షణాధ్యాయము | 147 |
| 26. | తోరణలక్షణాధ్యాయము | 151 |
| 27. | అధిష్ఠాన లక్షణ నామకాధ్యాయము | 152 |

| | | |
|---|---|---|
| 28-32. | గోపురవిధాన కథనాధ్యాయము | 155 |
| 33. | వాపీలక్షణాధ్యాయము | 160 |
| 34. | తటాకలక్షణకథన నామకాధ్యాయము | 161 |
| 35-36. | నృపదేవాయవిధాన పూర్వమణ్టప విధానాధ్యాయములు | 163 |
| 37. | మృగశాలా లక్షణ నిరూపణాధ్యాయము | 165 |
| 38-39. | వాజిశాలా హస్తిశాలా లక్షణాధ్యాయములు | 167 |
| 40. | విద్యాశాలా లక్షణాధ్యాయము | 169 |
| 41. | సంకీర్ణభవనలక్షణాధ్యాయము | 171 |
| 42. | పతాకా లక్షణాధ్యాయము | 173 |
| 43. | పారిభద్రలక్షణాధ్యాయము | 174 |
| 44. | మహాశాలాలక్షణాధ్యాయము | 176 |
| 45. | విశేషశాలాలక్షణాధ్యాయము | 178 |
| 46. | కల్యాణశాలాలక్షణాధ్యాయము | 179 |
| 47. | పంచభౌమవిధానక్రమనిరూపణాత్మకాధ్యాయము | 182 |
| 48. | గోపురవిధానక్రమ నిరూపణాత్మకాధ్యాయము | 184 |
| 49. | రంగశాలాలక్షణాధ్యాయము | 185 |
| 50. | మంత్ర్యాదిభవణలక్షణాధ్యాయము | 189 |
| 51. | గృహ నిర్మాణక్రమాధ్యాయము | 192 |
| 52. | విప్రాదిచతుర్వర్ణ్యగృహలక్షణాధ్యాయము | 196 |
| 53. | కవాటార్గలాదిలక్షణాధ్యాయము | 199 |
| 54. | సర్వవిధసోపానలక్షణాధ్యాయము | 201 |
| 55. | ఏకశాలాలక్షణాధ్యాయము | 203 |
| 56. | ద్విశాలాలక్షణాధ్యాయము | 205 |
| 57. | బహుశాలాలక్షణాధ్యాయము | 205 |
| 58. | నానావిధపీఠికావేదికాలక్షణాధ్యాయము | 207 |
| 59. | పోతికాలక్షణాధ్యాయము | 211 |
| 60. | చత్వరలక్షణాధ్యాయము | 213 |
| 61. | సంధిబంధనాధ్యాయము | 216 |

| | | |
|---|---|---|
| 62. | సర్వవిధావరణలక్షణాధ్యాయము | 219 |
| 63. | లుపాలక్షణాధ్యాయము | 222 |
| 64. | సకలవిధస్తంభలక్షణాధ్యాయము | 225 |
| 65. | ధాన్యగృహలక్షణాధ్యాయము | 231 |
| 66. | గోశాలాలక్షణాధ్యాయము | 232 |
| 67. | గ్రామపురద్వారలక్షణాధ్యాయము | 234 |
| 68-69 | మార్గశాలాలక్షణకథనాత్మకాధ్యాయము | 236 |
| 70. | మార్గవిశ్రాంతిస్థలనిర్మాణలక్షణాధ్యాయము | 239 |
| 71. | విశేషభౌమలక్షణాధ్యాయము | 241 |
| 72. | దేవప్రసాదలక్షణాధ్యాయము | 244 |
| 73. | గర్భగృహలక్షణాధ్యాయము | 247 |
| 74. | శతస్తంభలక్షణాధ్యాయము | 250 |
| 75. | విమానలక్షణాధ్యాయము | 257 |
| 76. | ప్రాకారలక్షణాధ్యాయము | 260 |
| 77. | పీఠలక్షణాధ్యాయము | 263 |
| 78. | సకలవిధదేవపీఠలక్షణాధ్యాయము | 266 |
| 79. | సకలబేరలక్షణాధ్యాయము | 267 |
| 80. | శివబేరభేదకథననామకాధ్యాయము | 272 |
| 81. | విష్ణుబేరభేదక్రమకథననామకాధ్యాయము | 274 |
| 82. | లక్ష్మీగౌర్యాదిబేరలక్షణాధ్యాయము | 275 |
| 83. | భక్తబేరస్థాపనక్రమాధ్యాయము | 277 |
| 84. | కల్పవృక్షాదివాహనాధ్యాయము | 278 |
| 85. | ఉత్సవకాల నిర్ణయాధ్యాయము | 282 |
| 86. | ప్రతిమాపూజనభజనాదిఫలాధ్యాయము | 284 |
| 87. | మనుష్యజన్మఫలాధ్యాయము | 286 |



# విశ్వకర్మ వాస్తు-శాస్త్రము

## 1. శివస్తుతివర్ణననామక ప్రథమాధ్యాయము.

కైలాసమునకు ఇంద్రాదుల ఆగమనము :-

పురా కైలాసశిఖరే ముని వృన్దనిషేవితే
దేవకిన్నర యక్షేశ స్తుతినాదిత దిఙ్ముఖే 1
సర్వరత్నసన్దోహ ప్రభాకవచితామ్బరే
దర్శనాదేవ దేవానామపి సర్వఫలప్రదే 2

పూర్వకాలములో కైలాస శిఖరముపై ముని బృందములు నివాసముండెడివారు. యక్షుల స్తుతులతో ఎనిమిది దిక్కులు ప్రతిధ్వనించుచుండెడివి. ఆ సమయమున అన్ని విధములైన రత్నసమూహముల కాంతిచే ఆకాశము ప్రకాశమానముగానుండెను.దానిని దర్శించిన దేవతలకు కూడ అన్ని విధములైన ఫలము ప్రాప్తించుచుండెను.

ప్రహష్టమనసా దేవ్యా పార్వత్యా సహ శఙ్కరః
దివ్యమన్డపమాసాద్య సువర్ణమణి భూషితమ్ 3
మాణిక్యస్తమ్భశోభాఢ్యం మకరాననతోరణమ్
శీతలేన కటాక్షేణ మహర్షీణాఞ్చ యోగినామ్ 4

భగవానుడైన శంకరుడు పార్వతీదేవితో కూడి సువర్ణమయమైన మణులతో భూషితమైన దివ్యమండపముపై ఉపస్థితుడయ్యెను ఆ మండపము స్తంభములశోభతో ఆచ్ఛాదితమై మకరాకృతి కలిగిన తోరణములతో అలంకరింపబడినది. ఆప్రదేశ మంత మహర్షుల యోగుల చల్లని కృపాకటాక్షములతో కూడి యున్నది.

దేవానామపి చాహ్లాదం వర్ధయన్భక్తవత్సలః
భజన్పరమమానన్దం రేజే దివ్యాసనే శుభే 5
తదా దేవసమూహేన సేవితో వాసవో ముదా
ఐరావతం సమారుహ్య ప్రాప కైలాసమాదరాత్ 6

దేవతల ఆనందమును భక్తవత్సలుడైన శివుడు వృద్ధిచేయుచుండెను. స్వయముగా శివుడు పరమానందమును పొందుతు శుభ కరమైన దివ్యాసనముపై ఆసీనుడయ్యెను. ఆసమయములో దేవతల సమూహముతో సేవించబడుచున్న ఇంద్రుడు ప్రసన్న

పూర్వకమైన ఐరావత గజముపై విరాజమానుడై కైలాసపర్వతమునకు వచ్చెను.

**తత్రానన్దమయే దివ్యే మణ్డపే మణిభూషితే**
**లోకామ్బయా సమావిష్ట సర్వలోకనమస్కృతమ్ 7**
**భుజఙ్గభూషితం త్ర్యక్షం సర్వకామ ఫలప్రదమ్**
**సర్వశక్తిమయం శమ్భుం వీక్ష్య భక్తి ప్రచోదితః 8**
**అవతీర్య గజాత్తూర్ణ ప్రణిపత్య పురన్దరః**
**కల్పవృక్షకుసుమై ర్దివ్యైశ్శమ్భోః పాదామ్బుజార్చనమ్ 9**

మణులతోవిభూషితమైన ఆనందమయమైన దివ్యమండపములో లోకమాత యైన జగదంబతోకూడి విరాజమానుడై లోకుల ద్వారా నమస్కరింపబడువాడు నాగములతో భూషితుడు, త్రిణేత్రధారి, సమస్త కోరికలనుతీర్చువాడు, సర్వశక్తి సంపన్నుడు భగవానుడైన శివుని చూచి భక్తితో ఇంద్రుడు ఐరావతమునుండి దిగి ప్రణామము చేసెను. కల్పవృక్షపు దివ్యకుసుములతో శివుని చరణములకు పూజచేసెను.

**విధాయ మఘవా భక్త్యా బద్ధాఞ్జలిపుటస్తదా**
**తుష్టావ పరమేశానం సర్వలోకైకనాయకమ్ 10**

ఇంద్రుడాసమయములో భక్తిపూర్వకముగా రెండు చేతులను జోడించి సమస్త లోకములకునాయకుడైన పరమేశ్వరుని ప్రసన్నునిచేసికొనెను.

**ఇంద్రకృత శివస్తుతి.**

**ప్రసీద పరమేశాన పార్వతీశ జగత్పతే**
**పాహినో దేవదేవేశ తత్ర పాదైకసేవినః 11**

ఓ పరమేశానుడా, పార్వతీశుడా జగత్పతీ ఓ దేవదేవేశా మీ చరణకమలముల సేవచేయు మమ్ములను రక్షింపుము.

**తత్ర ప్రసాదాత్సర్వాణి భూతానీమాని శఙ్కర**
**తరన్తి సర్వా విపదో భజన్తి చ పరాం ముదమ్ 12**

ఓ శంకరా ! మీ కృపవలన సమస్త ప్రాణులు అన్ని కష్టములనుండి బయటపడుదురు ఎల్లపుడు శుభగతులను పొందెదరు.

**త్వత్ప్రసాదేన లోకేశ జగత్థావరజఙ్గమమ్**
**భజతే పరమానన్దం శాశ్వతం చ శుభాం గతిమ్ 13**

ఓ లోకేశా! మీ కృపవలన స్థావ జంగమ రూపమమైన ఈసమస్త జగత్తుపరమానందమును పొందును. నిత్యము శుభగతిని పొందును.

**త్వమాదిదేవో భూతానాం రక్షకో భక్తవత్సలః**
**సర్వశక్తిమయం సర్వలోకానామపి కారణమ్ 14**

నీవు సమస్త దేవతలకు ఆదిపురుషుడవు ప్రాణులందరికి రక్షకుడవు భక్తులను ప్రేమతో

చూచువాడవు నీవే సమస్తలోకములకు సర్వశక్తులకు కారణభూతమైనవాడవు.

**భజన్తి త్వాం మహేశాన యోగాన్తే పరమర్షయః**
**సర్వేషామపి భూతానాం త్వమేవ పరమాగతిః 15**

ఓ మహేశ్వరా! పరమ ముని గణములు కూడ యోగసిద్ధి కలిగిన తర్వాత నిన్ను పొందెదరు. నీవు సమస్త భూతములకు అంతిమ గతిని కలిగించువాడవు.

**ఇతి స్తువతిఇ్చజమ్భారౌ భక్త్యా పరమయా యుతే**
**శీతలేన కటాక్షేణ వీక్ష్య గౌరీపతిస్తదా 16**
**అభయం సర్వభూతిఇ్చవాసవాయ దదౌ విభుః**

ఈ విధముగా భక్తి పూర్వకముగా స్తుతి చేసిన జంభకుని శత్రువైన ఇంద్రునిపై శివుడు శీతలకటాక్ష దృష్టితోచూచి అభయదానమును ఐశ్వర్యమును ప్రదానము చేసెను.

**నందికృత విశ్వకర్మ ప్రేరణము :-**

**తస్మిన్నవసరే నన్దీ శివభక్తిపరాయణః 17**
**పణమ్య శఙ్కరం లోకశఙ్కరం సర్వదైవతమ్**
**బద్ధాఞ్జలిపుట (నమస్కృ)తమ్ 18**

ఆ సమయమున శివభక్తి పరాయణుడైన నంది లోకకల్యాణకారి, సమస్త దేవతలకు అధిపతియైన శంకరునికి ప్రణామము చేసి చేతులు జోడించి నిలబడెను.

**ఆహూయ విశ్వకర్మాణం పార్శ్వవర్తినమాదరాత్**
**చోదయామాస హర్షేణ నన్దీ లోకహితే రతః 19**

సమస్త లోకముల హితమును కోరు నంది ఆసమీపమున నున్న విశ్వకర్మను ఆదరపూర్వకముగా ఆహ్వానించెను.

**శఙ్కరస్యాశయజ్ఞేన నన్దిదేవేన ధీమతా**
**ప్రచోదితో విశ్వకర్మా తుష్టావ గిరిజాపతిమ్ 20**

ఈ విధముగా శంకరుని అభిప్రాయము తెలిసిన బుద్ధిమంతుడైన నందీశ్వరుని ద్వారా ప్రేరేపింపబడి విశ్వకర్మ పార్వతీ పతియైన శివుని స్తుతించి ప్రసన్నుని చేసికొనెను.

**ఇతి విశ్వకర్మప్రణీతే విశ్వకర్మవాస్తుశాస్త్రే శివస్తుతి వర్ణనం**
**నామ ప్రథమోఽధ్యాయః**

**విశ్వకర్మ ప్రణీతమైన విశ్వకర్మ వాస్తు శాస్త్రముతో శివస్తుతివర్ణన నామక ప్రథమాధ్యాయము సమాప్తము.**

## 2. శివస్తుతి కథన పరమేశ్వరకృత వరప్రసాద కథనం నామక ద్వితీయాధ్యాయము

**విశ్వకర్మ శివస్తుతి :-**

**నమః కైలాసనాథాయ పశూనాం పతయేనమః**
**నమోఽష్ట మూర్తయే గౌరీకామనాయ నమోనమః 1**

కైలాస నాథునికి పశుపతి నాథునికి నమస్కారము. గౌరీకామనుడు అష్ట మూర్తి స్వరూపడైన శివునికి నమస్కారము.

**నమోఽస్తు శూలినే లోకరక్షకాయ నమోనమః**
**నమో రుద్ర నమశ్శమ్భో నమో లోకైక కారణ 2**

శూలపాణి, లోకరక్షకుడైన శివునికి నమస్కారము . ఓ రుద్రా నీకు నమస్కారము ఓ శంభో సమస్త లోకములకు కారణభూతుడవైన నీకు నమస్కారము.

**నమో యజ్ఞాధి పతయే దేవేశాయ నమోనమః**
**లోకాధార జగన్మూర్తే వేదవేదాన్త సన్నుత 3**
**త్వత్తః కిల సముద్భూతం జగత్స్థావరజఙ్గమమ్**
**త్వామారాధ్యైవ శాస్త్రార్థః జ్ఞాయతే పరమర్షిభిః 4**

యజ్ఞమునకు అధిపతియైన శివునికి నమస్కారము. నీవు దేవతలకు దేవుడవు. ఓ లోకా ధారా ! ఓ జగన్మూర్తీ. ఓ వేదవేదంతసంస్థాపకా! నీవలననే సకల స్థావరజంగమ జగత్తుత్పత్తి అయినది. నిన్ను ఆరాధించి మాత్రమే ఋషులు శాస్త్రార్థమును తెలిసికొందురు.

**దేవైరపి స్థితిః ప్రాప్తా శాశ్వతీ త్వత్ప్రసాదతః**
**చతుర్వర్గఫలం పుంభిః ప్రాప్యతే తత్ప్రసాదతః 5**

నీ కృపవల్లనే దేవతలు శాశ్వతస్థితిని పొందిరి. నీ అనుగ్రహము వల్లనే ప్రజలందరికి చతుర్వర్గ - ధర్మ అర్థ కామ మోక్ష ఫలములు ప్రాప్తించుచున్నవి.

**త్వయా సంరక్ష్యతే సర్వం జగచ్చ సచరాచరమ్**
**త్వయా సంవీక్షితో లోకే పరమం సుఖమశ్నుతే 6**

ఈ చరాచర జగత్తును నీవే రక్షించుచున్నావు. నీదర్శనము కలిగిన వెంటనే ప్రజలకు పరమ సుఖము ప్రాప్తించును.

**పరమేశ్వరుని వరదానము :-**

**ఇతి స్తువన్తం త్వష్టారం బద్ధాఞ్జలిపుటం శివః**
**కటాక్షసుధయా సిఞ్చన్నువాచ గిరిజాపతిః 7**

ఈ విధముగా విశ్వకర్మ తన ఎదుట కరబద్ధుడై నమస్కారము చేయుటను చూచి గౌరీ పతియైన శివుడు కటాక్ష రూపామృతమును సించితము (చల్లుచు) చేయుచు ఈ విధముగా పలికెను.

విశ్వకర్మస్తవ స్తుత్యాఽనయా తుష్టోఽస్మి దివ్యయా
ఉవాచ లోకమాతేయం సన్తుష్టా హితకాఙ్క్షిణీ 8
మత్తో వరం వృణీష్వ త్వంయత్తే మనసి వర్తతే
ఇత్యుక్తో దేవదేవేన శఙ్కరేణ మహాత్మనా 9
యయాచే వరదం దివ్యం విశ్వకర్మావరం తదా

ఓవిశ్వకర్మా! నేను నీస్తుతికి ప్రసన్నుడనైతిని అని శివుడు పలికెను. ఇటు వంటి హితమును కోరు లోకమాత పార్వతి కూడ సంతుష్టితో పలికినది. నీ మనసులో తలంచిన ఏ వరము నైనను కోరుము. దేవాది దేవుడైన శంకరుని ద్వారా అనుమతిని పొంది విశ్వకర్మ వరదాన రూపమైన దివ్యవరమును కోరెను.

**విశ్వకర్మవచనము.**

శమ్భో జగత్పతే నాథ యది తే మయ్యనుగ్రహః 10
స్తుత్వా ప్రసీదసి త్వం మత్కృతయా చన్ద్ర శేఖర
వాస్తుశాస్త్రప్రకాశోఽస్తు మచ్చిత్తే తవ వీక్షణాత్ 11

ఓ జగత్పతీ ఓ నాథా! నీకు నాపై అనుగ్రహము కలదు. నాస్తుతి వలన ప్రసన్నుడవైతివి. నీ కృపా దృష్టి నా చిత్తములో నిలిచి వాస్తు శాస్త్రమును ప్రకాశింపజేయు గాక.

దేవగన్ధర్వమనుజ ప్రాసాదేషు గృహేషు చ
మణ్డపేషు విమానేషు గోపురే తోరణేఽపి చ 12
సోపానేషు ప్రతోలీషు వాపీ కూపాదికేషు చ
వివిధాసు చ శాలాసు చన్ద్రశాలాదికేషు చ 13

ఈ క్రమములో దేవతల,గంధర్వుల మనుషుల ప్రాసాదములు, గృహములు, మండప ములు విమానములు,గోపురములుతోరణములు,సోపానములు, ప్రతోలికలు వాపి కూపములు వివిధ ప్రకారశాలలు చంద్రశాలలు మున్నగువాటిజ్ఞానము కలుగవలెను.

యన్మానం యా క్రియా యా చ భక్తి కృత్రిమభాసురా
యచ్చిత్రం యచ్చ సన్ధాప్యం తైతలం యచ్చ కీర్తితమ్ 14
తేషామస్తు పరిస్ఫూర్తిః పరిజ్ఞానఞ్చ మద్ధృది
కార్యేషు వివిధేష్వన్యన్మానం యచ్చ ప్రకీర్తితమ్ 15

వాటిమానానుసారము పొడవు వెడల్పు ఎత్తు లోతు మరియు భవనముల వివిధ భాగముల కొలతలు, గోడల నిర్మాణములు కలా పూర్ణమైన అలంకరణలు, ద్వారశాఖలు రెండింటి అలంకరణలు. మందిరము యొక్క ముఖ్యద్వారమునకు రెండువైపుల అలంకరణ లతో నిర్మాణములు. ఈవిధముగా వివిధ ప్రకారములైన నిర్యాణముల కొలతలు ఇవ్వబడినవి. వాటి సంపూర్ణ పరిజ్ఞానము నాహృదయములో కలుగుగాక.

అధిష్ఠానోప పీఠాది కార్యజాలేషు యన్మతమ్

తత్ప్రమాణ పరిజ్ఞానమస్తు మే త్వదనుగ్రహాత్ 16

అధిష్ఠానము ఉపపీఠము, పై నున్న పీఠము వాస్తు మతానుసారము కార్యజాలములు వాటి ప్రమాణముల పరిజ్ఞానము మీ అనుగ్రహము వలన నాకు కలుగుగాక.

ఇతి గద్గదయా వాచా స్తువన్తం శివసన్నిధౌ
పినాకీ ప్లావయన్నచే కటాక్షైః శీతలైః స్వకైః 17

ఈ విధముగా గద్గదస్వరముతో భగవానుడైన శివుని ఎదుట స్తుతి చేసిన విశ్వకర్మను పినాకపాణి యైన శివుడు తన కృపాకటాక్షవీక్షణములతో చూచుచు పలికెను.

విశ్వకర్మన్మహా బాహో ప్రార్థితం యత్త్వయా శుభమ్
తత్సర్వ సిధ్యతు క్షేత్ర క్షేమాయ తవ సువ్రత 18
దివ్యాశక్తిః పరంతేజః సిధ్యన్తు త్వత్కరే శుభే

భగవానుడైన శివుడు పలికెను. ఓ విశ్వకర్మా నీ ప్రార్థనతో ఉత్తమ వరములను కోరితివి. ఓ సువ్రతా! వీరందరు ఈ క్షేత్రము శుభముగా నుండు నట్లు చేయుదురు. నీ శుభ హస్తములకు దివ్యశక్తి పరమ తేజము కలుగును.

మదాజ్ఞయా త్వం లోకానాం నిర్మాణాదిషు కౌశలమ్ 19
లభస్వ చ శుభాం కీర్తి సర్వలోక హితాయ చ
ఇతి ఆరమ్భ దేవేశ భవనాదిక్రియా భువి 20
దివి పాతాలలోకే చ త్వదుపజ్ఞా భవేద్ధ్రువమ్
స్థాపత్యాదిషు వర్ణేషు త్వమేవోత్తమతాం వ్రజ 21

నా ఆజ్ఞతో నీవు లోకనిర్మాణములో కౌశలము, శుభయశమును పొందెదవు. సర్వలోకములకు హితము కలుగు కార్యముచేసెదవు. అందువలన ఓ దేవేశా! ఇప్పటి నుండి భవనాది నిర్మాణ వాస్తు క్రియ భూలోకము,స్వర్గము,పాతాళములలో నీ అధీనములో నుండును. స్థపతి శిల్పి వర్ణములలో నీవు ఉత్తమ గతిని పొందెదవు.

హితాయ సర్వలోకానామిత్యాదిష్టః పినాకినా
విశ్వకర్మా మహాతేజా దివ్యాం శక్తిముపేయివాన్ 22

భగవానుడైన శివుడు సర్వలోకముల హితము కొరకు ఈ విధమైన వరమును ప్రదానము చేసెను. మహాతేజస్వియైన విశ్వకర్మ దివ్యశక్తిని పొందెను.

ఆనన్దాశ్రుపరీతాఙ్గః ప్రణమ్య ముహురాదరాత్
త్ర్యక్షం పినాకినం చన్ద్రశేఖరం లోకనాయకమ్ 23
భక్త్యా ప్రదక్షిణీకృత్య బద్ధాఞ్జలిపుటస్తదా
వాసవం సముపేత్యారాదీశాను గ్రహముక్తవాన్ 24

ఆ సమయములో ఆనందాశ్రువులతో నిండిన శరీరము కలిగిన విశ్వకర్మ త్రినేత్రధారి పినాకపాణి చంద్రశేఖరుడు లోకపాలకుడైన శివునికి పలుమార్లు

ప్రణామము చేసెను. రెండు హస్తములు జోడించి భక్తి పూర్వకముగా ప్రదక్షిణము చేసి దేవ రాజు ఇంద్రుని సమీపమునకు వెళ్ళి శివుని కృపా విషయమును తెలిపెను.

**విశ్వకర్మవచనము :-**

**అహో భాగ్య మహో భాగ్యం మమదేవేశ వాసవ**
**ప్రసీదన్పరమాం శక్తిమదాన్మే వృషభ ధ్వజః 25**

విశ్వకర్మపలికెను. ఓ దేవేశా ! వాసవా ! ఇది నా భాగ్యము. వృషభ ధ్వజుడైన మహాదేవుడు ప్రసన్నుడై నాకు పరమశక్తిని ప్రసాదించెను.

**శక్త్యానయా సురాస్సర్వే కిన్నరా మానుషా అపి**
**భజేతుః పరమానన్దం ప్రాసాదాదిషు సత్సుకమ్ 26**

అనంతమైన శక్తితో దేవగణము, కిన్నరగణము మనుష్యగణము పరమానందమును పొందెదరు. ప్రాసాదాదులు ఆవాసాది భవనముతో వాస్తవికమైన సుఖమును పొందెదరు.

**లోకాస్సమస్తా స్సుఖినో భవేయుశ్శుభసేవినః**
**వీతరాగభయక్రోధాశ్శివభక్తిపరాయాణాః 27**
**సర్వపాప వినిర్ముక్తా భూయాసుస్సత్త్వ భాసురాః**

భవనాదులలో నివసించు సమస్త జనులు సుఖముగా నుందురు. వారు భయక్రోధములు వీడి వీతరాగులై శివభక్తి పరాయణులగుదురు.సమస్త పాపముల నుండి ముక్తిని పొంది సత్వభావముతో తేజోవంతులగుదురు.

**విశ్వకర్మ కృతశిల్ప శాస్త్రప్రశంస :-**

**సా పరా శక్తిరేవైషా శూలినః కేన వర్ణ్యతే 28**
**యా తతా త్రిషు లోకేషు తైలబిన్దు రివామ్భసి**
**యత్ప్రసాదాన్మయా జ్ఞాతం వాస్తుశాస్త్రమిదం తతమ్ 29**

భగవానుడైన శివుని శక్తిని వర్ణన చేయువారు మూడు లోకములలో జలములో పడిన తైలబిందువువలె భాసించెదరు. అతని దయవలన ఈ వాస్తు శాస్త్రమును నేను తెలిసికొంటిని.

**శాస్త్రే ణానేన సర్వస్య లోకస్య పరమం సుఖమ్**
**చతుర్వర్గ ఫలప్రాప్తి స్సల్లోకశ్చ భవేద్ధ్రువమ్ 30**

ఈ శాస్త్రమువలన అన్ని లోకములకు సుఖము ప్రాప్తించును. ధర్మ, అర్ధ, కామ, మోక్ష ఫలములు, సత్యలోకప్రాప్తి నిశ్చయముగా కలుగును.

**శిల్పశాస్త్ర పరిజ్ఞానాన్మర్త్యోఽపి సురతాం వ్రజేత్**
**పరమానంద జనకం దేవానామిద మీరితమ్ 31**

శిల్పశాస్త్ర జ్ఞానమును కలిగిన మానవుడు కూడ దైవత్వమును పొందవచ్చును. ఈ శిల్పశాస్త్రము దేవతలకు కూడ పరమానందము నిచ్చునని తెలుపబడినది.

**శిల్పం వినా నహి జగత్త్రిషు లోకేషు విద్యతే**
**జగద్వినా న శిల్పశ్చ వర్తతే వాసవ ప్రభో** 32

మూడు లోకములలో శిల్ప విద్యలేకుండ జగత్తునకు అస్తిత్వముండదు. ఓ వాసవ ప్రభో! జగత్తు లేకుండ శిల్పము కూడలేదు.

**అతో లేకేషు సర్వేషు శిల్పం బహువిధం తతమ్**
**గ్రామాణాశ్చ పురీణాఞ్చ లక్షణం బహుధా స్మృతమ్** 33
**ఖేట కర్వటకాదీనాం దుర్గాణామపి లక్షణమ్**

అందువలన అన్నిలోకములో ఈ శిల్పకళ అనేక విధములుగా విస్తరించినది. గ్రామ నగర లక్షణములు కూడ అనేక విధములుగానున్నవి.వీటితోపాటు ఖేట, కర్వటాది దుర్గములు అనేక విధములుగా నున్నవి.

**ప్రసాదేషు చ హర్మ్యేషు దేవానాం భూభుజామపి** 34
**వివిధేష్వపి నిర్మాణేష్వపి సన్ధాప్యకం బహు**
**భవనే న్యాయశాలాయాం సభాయాం కోశసద్మని** 35
**అంతః పురే శస్త్ర గేహే శాలాసు వివిధాసు చ**
**క్రీడాగేహేషు రమ్యేషు తోరణాదిషుమఞ్చికే** 36

దేవతామందిరములు రాజుల భవనములు వివిధ ప్రకారములైన నిర్మాణములు అనేక విధములుగా నుండును. భవనము, న్యాయశాల, సభాగారము, కోశాగారము, అంతఃపురము,శస్త్రాగారము,వివిధవిధములైన శాలలు, సుందరమైన క్రీడా గృహములు, తోరణాది నిర్మాణములు అనేక విధముగా తెలుపబడినవి.

**అదిష్ఠానోపపీఠేషు గోపురేషు తథా బహు**
**సజ్జీర్ణ భవనాద్యేషు పతాకాపారిభద్రకే** 37

అధిష్ఠానము,(ఉపపీఠము), గోపురములు అనేక భవనముల గోడలపై ఎగురు తున్న పతాకములతో కూడి యుండును.

**చాతుర్వణ్యే గృహాణాశ్చ లక్షణం బహుధాస్మృతమ్**
**వేదికా పోతికాసన్ధిబన్ధనావరణేషు చ** 38

నాలుగు వర్ణములు-బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యశూద్ర గృహముల లక్షణములు అనేక విధములుగా తెలుపబడెను. వేదిక,పోతిక సంధిబంధములు ఆవరణలు మున్నగు వాటి నిర్మాణములుండును.

**స్తమ్భాదికే చ నిర్మాణే విశేష భవనేషు చ**
**మణ్డపేషు విమానేషు ప్రాకారాదిషు యన్మతమ్** 39

భవనములలో స్తంభాది నిర్మాణము మండపములలో, విమానములలో మందిరము లలో ప్రాకారములలో నిర్మాణముల విధానము తెలుపబడెను.

**లక్షణం బహుధా ప్రోక్తం నానాదేశ విభాగశః**
**సకలం తచ్చ సంక్షిప్య వక్ష్యేఽధ్యాయ క్రమాదహమ్ 40**

ఈ విధముగా వివిధ దేశముల విభాగములనుసరించి అనేక లక్షణములు తెలుపబడినవి. వీటినన్నింటిని క్రమముగా అధ్యాయానుసారముగా సంక్షేపముగా తెలియజేయుదును.

**ఇతి విశ్వకర్మప్రణేతే విశ్వకర్మవాస్తు శాస్త్రే విశ్వకర్మ కృతశివస్తుతి కథన పరమేశ్వర కృతవర ప్రసాద కథనం నామ ద్వితీయో-ధ్యాయః**

**విశ్వకర్మప్రణీతమైన విశ్వకర్మ వాస్తు శాస్త్రములో విశ్వకర్మ కృత శివస్తుతి కథనము పరమేశ్వరకృత వరప్రసాద కథన నామకమైన ద్వితీయాధ్యాయము సమాప్తము.**

## 3. దిఙ్నిర్ణయకథన నామక తృతీయాధ్యాయము

**దిశాచయన విచారము :-**

**ఆదౌకాలం పరీక్షేత సర్వకార్యార్థసిద్ధయే**
**కాలోహి సర్వజీవానాం శుభాశుభ ఫలప్రదః 1**

వాస్తు కార్యములో మొట్టమొదట ముహూర్తకాలమును పరీక్షచేయవలెను. దానివల్లనే అన్ని కార్యములు సిద్ధించును. కాలమే జీవులందరికి శుభాశుభఫలమును కలిగించునదగును.

**కాలాతిక్రమణే దోషో ద్రవ్య హానిశ్చ జాయతే**
**దేవానామపి దేవీనాం విప్రాదీనాం విశేషతః 2**
**ప్రాసాదభవనారమ్భే స్తమ్భ స్థాపనకర్మణి**
**ద్వార స్థాపనవేలాయాం భవనానాం ప్రవేశనే 3**

ముహూర్తము నతిక్రయించిన దోషముత్పన్ననుగును. ధనమునకు హాని కలుగును. దేవి దేవతలు విశేషించి బ్రాహ్మణాది వర్గములు ప్రాసాదములు భవనములు ఆరంభించు సమయమున స్తంభస్థాపన సమయమున,ద్వారస్థాపనమున భవన ప్రవేశ సయమున ముహూర్తమును చూచుకొనవలెను.

**వాపీతటాక నిర్మాణే గోపురారమ్భకర్మణి**
**విమానమణ్డపారామగర్భగేహోద్ధృతౌ తథా 4**
**కాలం శుభం పరీక్షేత మఙ్గలావాప్తి సాధకమ్**

కూప జలాశయ నిర్మాణములో, గోపుర కార్యమారంభించు సమయమున విమాన శిఖర మండప ఆరామ ఉద్యాన ప్రాసాదగర్భ గృహనిర్మాణమున వాటిని తిరిగి ఉద్ధరించు సమయమున శుభసమయ విచారణచేయవలెను. ఇది సర్వథా మంగళ దాయకమై సహాయమును కలిగించును.

**దేశభేదమున కాలపరీక్ష :-**

**దేశభేదేన కాలోఽపి భిన్నతాం ప్రతిపద్యతే 5**
**ఇష్టికాన్యసనం శస్తం శుభకాలే విశేషతః**
**తస్మాత్సర్వ ప్రయత్నేన శుభం కాలం న లఙ్ఘయేత్ 6**

దేశభేదమువలన ముహూర్త సమయము భిన్నమైనదిగా ప్రతిపాదింపబడును. విశేషించి ఇష్టికా (ఇటుకలు) స్థాపనములో శుభకాలము ప్రశస్తమైనదిగా తెలుపబడినది. అందు వలన శుభకాలము దాటకుండ అన్ని విధములుగా ప్రయత్నము చేయవలెను.

**దిఙ్నిర్ణయ క్రమము :-**

**ప్రాచీం పరీక్షయేత్సమ్యక్ సూర్య గత్యాను మానతః**
**గృహీతస్థలకే శఙ్కుమవటే స్థాపయే త్క్రమాత్ 7**

మొట్టమొదట తూర్పు దిక్కును సూర్యగతినను సరించి పరీక్షించి నిర్ణయించవలెను. వాస్తు కర్మచేయు ప్రదేశమును సమతలముగా చేసి శంకువును స్థాపించవలెను. ఖదిర (చంద్ర) తిందుకి, నల్లతుమికి చెట్టు, క్షీరవృక్షముల కర్రతో శంకువును నిర్మించవలెను. దాని ప్రమాణము పన్నెండు అంగుళములుండవలెను.

**హస్తప్రమాణతో వాపి ద్విహస్తో దేవమన్దిరే**
**శఙ్కోరుపరి మానస్య సూచికా సా శిఖా మతా 9**

దేవమందిర నిర్మాణములో ఒక హస్తము రెండు హస్తముల ప్రమాణముతో శంకువు నిర్మించవలెను. శంకు చివరిభాగములో సూది ఆకారములో నున్న భగమును శిఖాభాగ మందురు.

**యత్ర సా పతతివ్యక్తా తత్స్థనం బిన్దు సజ్ఞకమ్**
**శిల్పాచార్యవరైః శఙ్కుస్థాపనం కల్పయేద్బుధః 10**

ఎండ పడు సమయములో శంకుఛాయ పడిన ప్రదేశమున బిందుసంజ్ఞనీయవలెను. ఈ విధముగా విద్వాంసులైన శిల్పాచార్యుల వలన శంకుస్థాపన చేయించవలెను.

**చక్రాకారే నేమియుక్తే మణ్డలే శఙ్కుభాసురే**
**శఙ్కుఛాయా ప్రసారస్తు యత్రభాతి సలక్షణః 11**
**తం ప్రదేశం నిరీక్ష్యైవ ప్రాచీనిర్ణయ మాదిశేత్**
**ఉత్తరాయణమాసేషు దక్షిణాయనగేష్వపి 12**

చక్రాకారము నేమియుక్త మండలము కలిగిన శంకువుపై పడు సూర్యుని కాంతి ఎక్కడ ఛాయా రూపముగా పడునో ఆ స్థానమును గుర్తించి పూర్వ దిశను నిర్ణయము చేయవలెను. ఉత్తరాయణ,దక్షిణాయన మాసములలో ఇదే నియమమును పాటించ వలెను.

**సంక్రాంత్యానుసార విచారము :-**

**కన్యాయాం వృషభే మాసి యదివ్యక్తే దివాకరే**
**శఙ్కుఛాయా మధ్యగా స్యాన్నాహి పార్శ్వే కదాచన** 13

కన్య లేక వృషభ రాశులలో సూర్యుడున్న అందు శంకుఛాయ మధ్యభాగములో పడును. పార్శ్వభాగములో పడదు.

**మేషస్థే వా మృగస్థే వా రవౌతు చతురఙ్గులా**
**శఙ్కుఛాయా భవేద్వ్యక్తా దిశాం నిర్ణయకారిణీ** 14

మేష,మృగ,సింహ రాశులలో సూర్యుడున్నపుడు శంకుఛాయ నాలుగు అంగుళము లుండును. ఈ శంకుఛాయ గుర్తించి దిశల నిర్ణయము చేయవలెను.

**మకరస్థే రవౌ శఙ్కోశ్చాయాష్టాఙ్గులకా భవేత్**
**మిథునస్తే రవౌ శఙ్కోశ్చాయా తు త్ర్యఙ్గులా మతా** 15

మకర రాశిలో సూర్యుడున్నపుడు. శంకుఛాయ ఎనిమిది అంగుళములుండును. మిథునరాశిలో సూర్యుడున్న శంకుఛాయ మూడు అంగుళములుగా తెలుపబడెను.

**కులీరస్థే రవౌ శఙ్కోశ్చాయా వేదాఙ్గులామతా**
**సింహస్థే తు రవౌ శఙ్కోశ్చాయా వేదాఙ్గులా మతా** 16

కర్కాటక రాశిలో సూర్యుడున్న శంకుఛాయ నాలుగంగుళములుండును. సింహరాశిలో సూర్యుడున్నపుడు కూడ నాలుగంగుళముల ఛాయ ఉండును.

**తులాస్థితే రవౌ శఙ్కోశ్చాయా తు ద్వ్యఙ్గులామతా**
**వృశ్చికస్థే రవౌ శఙ్కోశ్చాయా స్యాచ్చతురఙ్గులా** 17

తులారాశిలో సూర్యుడున్నపుడ శంకు ఛాయ ప్రమాణము రెండు అంగుళములుండును. వృశ్చికరాశిలో సూర్యుడున్నపుడు శంకుఛాయ నాలుగంగుళములుండును.

**చాపస్థితే రవౌ శఙ్కోచ్ఛాయా స్యాచ్చ షడఙ్గులా**
**మీనస్థితే రవౌ శఙ్కోచ్ఛాయా స్యాచ్చతురఙ్గులా** 18

ధనూరాశిలో సూర్యుడున్నపుడు శంకుఛాయ ఆరు అంగుళములు, మీన రాశిలో సూర్యుడున్నపుడు శంకుఛాయ నాలుగంగుళముల ప్రమాణముండును.

### మాస శంకుఛాయ ప్రమాణ పట్టిక

| రాశి | మేష | వృషభ | మిథు | కర్కా | సింహ | కన్య | తుల | వృశ్చి | ధను | మకర | కుంభ | మీన |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| శంకుఛాయ ప్రమాణము అంగుళములలో | 4 | మధ్య భాగం | 3 | 4 | 4 | మధ్య భాగం | 2 | 4 | 6 | 8 | 4 | 4 |

**ఇతి ద్వాదశ మాసస్థే రవౌఛాయా స్ఫుటా భవేత్**
**ఉత్తరాయణ మాసేషు ఛాయా దక్షిణగా భవేత్ 19**
**దక్షిణాయన మాసేషు ఛాయా చోత్తరగా భవేత్ –**

ఈ విధముగా పన్నెండు మాసములలో సూర్యస్థితిననుసరించి శంకుఛాయ స్పష్టముగా నుండును. ఉత్తరాయాణములో శంకుఛాయ దక్షిణ దిశవైపుకి, దక్షిణాయనములో శంకుఛాయ ఉత్తరదిశవైపుకి ఉండును.

**ఛాయామానవశాదేవమఙ్గులాని విసర్జయేత్ 20**
**శిష్టచ్ఛాయా ప్రసారేణ సమ్యక్ప్రాచీం సమాదిశేత్**
**విన్ధ్యస్య దక్షిణే దేశేష్వేవం ప్రాచీవినిర్ణయః 21**

ఛాయామానముననుసరించి అంగుళప్రమాణమును వదిలిపెట్టవలెను. ఛాయ యొక్క సరియైన ప్రమాణముతో తూర్పు దిశను గుర్తించవలెను. వింధ్యపర్వతములకు దక్షిణ భాగదేశములలో ఇదేవిధముగా తూర్పుదిశ నిర్ణయమును చేయవలెను.

**ఆర్యావర్తమున ప్రాచీ నిర్ణయము :–**

**ఆర్యావర్తస్థదేశానాం ప్రాచే నిర్ణయ ఉచ్యతే**
**మకరాదిచతుర్మాసేష్వేవ ఛాయఙ్గులా భవేత్ 22**

ఆర్యావర్తములో నున్న దేశములలో పూర్వ పశ్చిమ దిశలను గూర్చి తెలుపబడినది. మకరాది రాశులలో నాలుగు మాసములలో నుండు శంకుఛాయ మానాంగుళ ప్రమాణములో నుండును.

**వృషభస్య రవౌ శఙ్కోచ్ఛాయా తు చతుఙ్గులా**
**మిథునస్థే రవౌ శంఙ్కోశ్ఛాయా స్యాచ్చ షడఙ్గులా 23**

వృషభరాశిలో రవియున్నపుడు శంకుఛాయ నాలుగంగుళములగును. మిథునరాశిలో రవియున్నపుడు శంకుఛాయ ఆరుఅంగుళములగును.

**ఇతి దక్షిణగా ఛాయా ప్రాచీనిర్ణయకారిణీ**
**కులీరస్థే వృశ్చికస్థే రవౌ ఛాయా న విద్యతే 24**

ఈ విధముగా దక్షిణ దిశకు వెళ్ళు ఛాయతో పశ్చిమ – పూర్వ దిశల నిర్ణయమును చేయవలెను. కర్కాటక వృశ్చిక రాశులలో సూర్యుడున్నపుడు శంకుఛాయ కలుగదు.

**సింహస్థైకాఙ్గులా ప్రోక్తా కన్యాస్థే ద్వ్యఙ్గులా భవేత్**
**తులాచాపస్థితే భానౌ అఙ్గులా సా ప్రకీర్తితా –**
**ఇతిచోత్తరగా చ్ఛాయాప్రాచీనిర్ణయ కారిణీ 25**

సింహ రాశిలో సూర్యుడున్నపుడు శంకుఛాయ ఒక అంగుళముండును. కన్యారాశిలో నున్నపుడు శంకుఛాయ రెండుంగుళములుండును. తులాధనూరాశులలో సూర్యుడున్నపుడు

ఒక్కొక్కఅంగుళముండును. ఈ విధముగా ఉత్తరము వైపుకి పోవు శంకుభాయ పూర్వదిశను నిర్ణయించును.

**దేశానుక్రముగా ప్రాచీ నిర్ణయము :-**

**బ్రహ్మావర్తస్థ దేశానాం ప్రాచీ నిర్ణయ ఉచ్యతే**
**మకరాదిషు మాసేషు త్రిషు ఛాయాఙ్గులా భవేత్ 26**

బ్రహ్మావర్తదేశములో పూర్వ దిశ న్నిర్ణయము తెలుపబడుతున్నది. మకరాది నుండి ప్రారంభమగు మూడు మాసములలో శంకుఛాయ ఒక అంగుళ ప్రమాణముతో నుండును. (వైదిక కాలములో బ్రహ్మావర్తదేశము పంజాబు రాష్ట్రముగా భావింపబడినది. సామాన్యముగా సరస్వతి దృషద్వతీనదుల మధ్య భాగము బ్రహ్మావర్తదేశముగా మనుస్మృతిలోతెలుపబడినది. సరస్వతీ దృషద్వత్యోర్దేవ నద్యోర్యదన్తరమ్ తం దేవ నిర్మితం దేశం బ్రహ్మావర్తం ప్రచక్షతే (మనుస్మృతి 2-27)

**మేషస్థే వృషభస్థే చ చాయాతు త్ర్యఙ్గులా మతా**
**మిథునస్థే ఝషస్థే చ ఛాయా పఞ్చాఙ్గులా మతా 27**

మేష వృషభారాశులలో సూర్యుడున్న శంకుఛాయ మూడు అంగుళములుండును. మిథున మీన రాశులలో సూరుడున్న శంకుఛాయ ఐదు అంగుళములుండును.

**మీనస్థే చ క్వచిచ్ఛాయా న భవేదితి తాన్త్రికాః**
**కులీరస్థే రవౌ చాపస్థితే చ న హి సా స్ఫుటా 28**

మీన రాశిలో సూర్యుడున్న అప్పుడప్పుడు శంకుఛాయ కనపడదని శిల్ప తంత్ర విదులు తెలిపెదరు. కర్కాటక ధనూ రాశులలో సూర్యుడున్నపుడు కూడా శంకుఛాయ స్పష్టముగా కనపడదు.

**సింహకన్యాస్థితే భానౌ సా చతుష్పఞ్చకా మతా**
**తులాస్థితే ద్వ్యఙ్గులా స్యాదితి ఛాయా క్రమో భవేత్ 29**

సింహకన్యా రాశులలో సూర్యుడున్నపుడు శంకుఛాయ ఐదు అంగుళములుండునని భావింపబడినది. తులారాశిలో సూర్యుడున్న శంకుఛాయ రెండు అంగుళములుండును. ఈ విధముగా ఛాయాక్రమము తెలుపబడినది.

**శంకుస్థాపన సమయమున కృత్యనిమిత్తములు :-**

**శఙ్కుస్థాపన వేలాయాం విప్రేభ్యో బహుదక్షిణాః**
**మార్దఙ్గికైః స్వస్తికైశ్చ జయశబ్దశ్శుభావహః 30**
**సూత్ర ప్రసారమానేన శుద్ధాం ప్రాచీం సమాశ్రయేత్**

శంకుస్థాపన సమయములో బ్రాహ్మణులకు అధికముగా దక్షిణలియ్య వలెను. ఈ సమయములో మృదంగధ్వని స్వస్తి వాచక శబ్దములు శుభమును కలిగించును. ఈ విధముగా సూత్ర ప్రసారమానము ననుసరించి శుద్ధ ప్రాచీ దిశను గుర్తించవలెను.

**పురారమ్భే గృహారమ్భే గోపురారమ్భ కర్మణి** **31**
**గర్భగృహ విమానాది సద్వాస్తుషు శుభావహః**
**శిల్పినాం మానవం శస్త హేమభూషాదిభిశ్శుభైః** **32**

పైన తెల్పిన కార్యములు నగరములో ప్రవేశించు సమయములో గృహప్రవేశ సమయములో గోపుర ద్వారములను ప్రారంభించునపుడు చేయవలెను. గర్భగృహము, విమానము మందిరశిఖరాదులలో పవిత్రమైన వాస్తు కర్మ శుభమునిచ్చునని భావించ బడినది. ఈ సమయమున శిల్పులకు మాన సమ్మానములు చేయవలెను. వారికి స్వర్ణ భూషణములు శుభవస్త్రములను ప్రదానము చేయవలెను.

**స్థపి స్థాపనకాలే చ ప్రాకారస్థాపనే తథా**
**ప్రాసాదభవనారమ్భే వాపీకూపాదికేషు చ** **33**
**గృహప్రవేశ కాలే చ స్వస్థి ఘోషశ్శుభావహః**
**దిశాం కోణాస్తు చత్వారో నశస్తా ఆయలక్షణే**
**తస్మాత్సర్వప్రయత్నేన శుద్ధాం ప్రాచీం సమాశ్రయేత్** **34**

ఈ విధముగా స్థపిస్థాపనము ప్రాకారస్థాపనములు చేయునపుడు ప్రాసాద భవనములను ప్రారంభించునపుడు వాపీకూపాదులను నిర్మించునపుడు గృహప్రవేశ సమయములో స్వస్థి వాచకములు శుభమును కలిగించును. ఆయ లక్షణములలో నాలుగు దిశల కోణములు ప్రశస్తములుకావని తెలుపబడెను. అందువలన సమస్త విషయములను తెలిసికొని ప్రయత్న పూర్వకముగా ప్రాచీ దిశను నిర్ణయము చేయవలెను.

**ఇతి విశ్వకర్మ ప్రణీతే విశ్వకర్మ వాస్తు శాస్త్రే దిఙ్నిర్ణయ కథననామ తృతీయో ధ్యాయః**

**ఇది విశ్వకర్మ ప్రణీతమైన విశ్వకర్మ వాస్తు శాస్త్రములో**
**దిశానిర్ణయ కథన నామక తృతీయాధ్యాయము సమాప్తము.**

## 4. ద్రవ్య సంగ్రహ కథన నామక చతుర్థాధ్యాయము

**వాస్తు కార్యార్థము ద్రవ్యసంగ్రహము :-**

**సర్వ నిర్మాణ కార్యాణాం ద్రవ్యమాద్యస్సఖా మతః**
**తస్మాత్సమ్పాదయేద్విద్వాన్సద్ద్రవ్యం శుభవర్ధనమ్** **1**

సమస్తమైన నిర్మాణములకు ద్రవ్యము లేక ధనము ప్రధానమైనదిగా భావించబడినది. అందువవలన విద్వాంసులైన వారు కష్టపడి సంపాదించిన ధనముతో గృహ నిర్మణ కార్యమును చేయవలెను. ఆ విధముగా చేసిన శుభము కళ్యాణకరమై వృద్ధికారకమగును.

**ధనవస్తు ప్రభేదేన తద్ద్రవ్యం ద్వివిధం స్మృతమ్**
**ధనేన మానయేద్ భృత్యాన్ శుభవాక్యైశ్చ నిత్యశః** **2**

ధనము, వస్తు రూపములలో ద్రవ్యము రెండు విధములుగా భావింపబడినది. అందువలన ధనముతో సేవకులకు పనులు చేయు వారికి సమ్మానము చేయవలెను. వారితో ఎల్లప్పుడు మంచి సంభాషణలతో వ్యవహారము చేయవలెను.

**ఇష్టికా చ సుధా శ్ల క్ష్ణా పారిభద్రాది దారవః**
**ఆయః కీలాదయశ్చాన్యే వస్తు సఞ్జ్ఞా ఉదీరితాః** 3

వాస్తు కార్యములో ఇటుకలను సంగ్రహించవలెను. సున్నము మంచిదిగా నుండవలెను. ఈ కార్యమునకుపయోగించు దారువులు, లోహము, మేకులు మున్నగు వాటిని వస్తు నామముతో తెలిసికొనవలెను.

**కాష్ఠ సంగ్రహణమున చేయు కార్యము :-**

**దారు సఙ్గ్రహణం శస్తం శుభకాలే విశేషతః**
**స్వగురుం స్థపతిం ధేనుం శ్రోత్రియాన్వేద పారగాన్** 4
**పూజయిత్వా విశేషేణ దారు సఙ్గ్రహణే రతః**
**దిక్పాలానాయుధాధీశానర్చయేద్గన్ధపుష్పకైః** 5

వాస్తు కార్యమునకు కాష్ఠ సంగ్రహణము శుభసమయములో చేయుట మంచిది. ఈ సమయములో తనగురువు స్థపతి, ఆవు, వేదపారగుడైన బ్రాహ్మణులను విశేష రూపముతో పూజించి కాష్ఠ సంగ్రహణము చేయవలెను. ఈ శుభసమయమున దిక్పాలు రను నరుకుటకు పయోగించు ఆయుధములకధిపతులైన దేవతలను గంధపుష్పములతో పూజించవలెను.

**సహమఙ్గల ఘోషేణ కాననం ప్రవిశేద్ బుధః**
**శుద్ధశ్శాన్తమనా భూత్వా నవవస్త్రోత్తరీయకః** 6

కాష్ఠము కొరకు బుద్ధిమంతులైనవారు మంగళవాద్యములతో వనములోనికి ప్రవేశించవలెను. ఈ సమయములో పరిశుద్ధమైన మనసుతో నూతన వస్త్రములను ధరించవలెను.

**దేవానామపి దేవీనాం ధ్వజరతమ్భాయ దారుకాన్**
**ఆహరేన్మన్త్రఘోషేణ సర్వలోకహితప్రదాన్** 7

దేవీదేవతల కొరకు ధ్వజస్తంభమును నిర్మించుటకు మంత్రోచ్చారణ పూర్వకముగా అనుకూలమైన దారువులను సంగ్రహించవలెను.

**బకులస్తి నిశస్సాలః కోలిదారశ్చ కేసరః**
**శ్రీపర్ణ సప్తపర్ణశ్చ కుద్దాలః పిణ్డకస్తథా** 8
**దేవాలయేష్విమే శస్తాశ్శుభదాః సమ్ప్రకీర్తితాః**

దేవాలయ నిర్మాణములో పొగడ,తినిశ(నెమ్మి)సాల(ఏపె) కోవిదార (దేవాకాంచ

నము) కేసర, శ్రీపర్ణ (కూరవెల్లి) సప్తపర్ణ (ఏడాకుల అరటి) పిండకము (హరిదళము) – ఈ వృక్షములు శుభము నిచ్చును.

**భల్లాటస్య మృగస్యాపి మిత్రస్య వరుణస్య చ** 9
**జయన్తస్య చ పూష్ణశ్చ గన్ధర్వస్య చ శూలినః**
**వాస్తు నాథస్య దేవస్య దేవీనాఞ్చ విశేషతః**
**అంశభూతా ఇమేవృక్షాః శాస్త్ర విద్భిరుదీరితాః** 10

శాస్త్రకారుల అభిప్రాయముననుసరించి ఉపయోగపడు వృక్షములన్ని క్రమముగా భల్లాట,మృగ, మిత్ర,వరుణ,జయంత,పూష,గంధర్వ శివులు వాస్తు అధిపతులైన దేవీ దేవతల అంశభూతములుగా వాస్తులో భావించబడినది.

**మనుష్యాలయములకు శుభవృక్షములు:–**

**ఆమ్రాతకో మధూకశ్చ నాగరఙ్గశ్చ తిన్దుకః**
**ఖదిరః పూతికో వేణుః పాటలశ్చ విభీతకః** 11
**కర్ణికారశ్చ సరలః కర్కన్ధూస్తినిశస్తదా**
**కాశ్మరీచరసాలశ్చ పారిభద్రశ్చ కేసరః** 12
**శ్రీపర్ణీ స్తిలకశ్చాపి నక్తమాలశ్చ భద్రకః**
**అన్యే చ క్షీరవృక్షా యే నిమ్బాద్యాశ్చ సుగన్ధినః** 13
**నృణామాలయ యోగ్యస్తుశ్శుభదః సమ్ప్రకీర్తితాః**
**మనుష్యవాస్తు భూమీశా ధనపాలాదయశ్శుభాః** 14

ఆమ్రాతకము (అంబాళపుచెట్టు) మధూకము (ఇప్పచెట్టు) నాగరంగము (నారింజ) తిందుకము (నల్లతుమికి చెట్టు) ఖదిరి (చండ్ర) పూతికము (నెమలడుగమ్రాను) వెదురు, పాటల (కలిగొట్టు) విభీతకము (తాడిచెట్టు) కర్ణికారము (రేలచెట్టు) సరల దేవదారు, రేగి,తినిశ (నెమ్మి) కాశ్మరి (గుమ్మడిచెట్టు) పనస, దేవదారు, కేసరము, శ్రీపర్ణి, తిలకము, నక్తమాల (కానుగుచెట్టు) దేవదారు వృక్షములు, క్షీరవృక్షములు (మర్రి, మేడిమున్నగునవి) వేపమున్నగు సుగంధవృక్షములు – ఇవన్ని మానవ గృహములకు యోగ్యమైనవి. వాస్తు భూమికి అధిపతిరూపముగా ధనపాలాదులు (కుబేరునుంచుట) శుభమునిచ్చునని భావించబడినది.

**గవాక్షస్థూల డోలానాం తిర్యగ్దారు కలాపినామ్**
**సోపానానాఞ్చ ఖట్వానాం ప్రతిమానాం నివేశినామ్** 15

కిటికీలకు వాటి విభాగములకుపయోగించు కాష్ఠములు అనేక విధములైన చిత్రములతో అలంకరింపబడి యుండును. సోపానములు, ఉయ్యాలలు పల్లకీలు, కూర్చోనుట కుపయోగపడు ఆసనములు నిర్మించుటకు దారువులుపయోగపడును.

**పీఠానాం ఫలకానాఞ్చ స్తమ్భానాం చ శిఖణ్డినామ్**
**వర్తులానాం పూతికానాం తన్దువాజిక కుమ్భినామ్** **16**

పీఠములు, ద్వారములు, స్తంభములు, స్తంభముల శిరోభాగములు సుందరముగా మూర్తులతో చక్రాకారము గోళాకారములుగా నిర్మించవలెను. సాలభంజికలు (బొమ్మలు) తంతు వాద్యములుకుంభములు (సితార సారంగములు) దండములు నిర్మించుటకు దారువులు పయోగపడును.

**ఉపపీఠాదీనాం సింహవక్త్రాదీనాఞ్చ మేశినామ్**
**అన్యేషాః శిల్పకార్యాణామమీ శస్తాః ప్రకీర్తితాః** **17**

ఉపపీఠములు చిన్న వేదికల నిర్మాణములో సింహాసనము నిర్మాణములో మిగిలిన శిల్ప కార్యములలో ఆమ్రాది వృక్షకాష్ఠములు ప్రశస్తమైనవిగా భావించబడినవి.

**అప్రశస్త వృక్షములు :-**

**మధూకం తినిశం పూతిమన్యం క్షీరతరుంతథా**
**తిర్యగ్దారౌ చిత్రకార్యే యోజయేన్న కదాచన** **18**

మధూక (ఇప్ప) తినిశ (చింత) వృక్షముల కాష్టము సుగంధయుక్తమైన దేవదారు కాష్ఠము, పాలుగారు వృక్షముల కాష్ఠములను నగిషీలను చెక్కుటకు చిత్ర కార్యములకు మూర్తుల నిర్మాణములకు అలంకరణలకుపయోగించరాదు. ఈ అన్ని వృక్షముల కాష్ఠములు ఎండినపుడు పలిగిపోయి చిత్ర రచనలకు నష్టము కలుగును.

**నాడీవృక్షాః పిన్నవృక్షాః గులికాభిన్న దారవః**
**గజదన్త ప్రతిభిన్నాశ్చ వక్రా భిన్నా స్తథా వనే** **19**
**పక్షిహీనా దివాభీతైరుషితాశ్చ (ద్విజాధమైః)**
**విద్యుతా భిన్న వృక్షాశ్చ యోధా నామిషు మిర్వృతాః** **20**
**కణ్టకావృత దేహాశ్చ న ప్రశస్తాః ప్రకీర్తితాః**

నాడీవృక్షములు (శిరలు అధికముగానున్న వృక్షములు) పిన్న వృక్షములు (అతి చిన్నవి.కృశించిన వృక్షములు)గులికావృక్షములు క్రిములచే నష్టపడిన బొరియలు పడిన వృక్షములు, విరిగిన వృక్షములు, ఏనుగు దంతములచే కొట్టబడిన వృక్షములు, వంకరలు తిరిగినవి.విరిగి ఛిన్న భిన్నమైనవి.పక్షులు నివసింపనివి,అధమ పక్షులచే నష్టపరచ బడినవి, పిడుగువలన నష్టపోయినవి, బాణములు గొడ్డళ్లచే కొట్టబడినవి. అంగములందు ముళ్లు కలిగిన వృక్షములు ప్రశస్తమైనవి కావు.

**ఉదీచ్యాం శయితా వృక్షా దేవాలయ శుభప్రదాః** **21**
**ఐన్ద్రయాం దిశ్యథ వారుణ్యాముదీచ్యాం వా విశేషతః**
**శయితాః పాతితాః వృక్షాః ప్రశస్తా మనుషాలయే** **22**

ఉత్తరము వైపుకి వంగినది లేక నరికినపుడు ఉత్తరము వైపుకి వంగిన వృక్షపుకాష్ఠము దేవాలయమునకుపయోగపడు ఉపకరణముల నిర్మాణమునకు శుభప్రదమగును. పూర్వ, పశ్చిమ ఉత్తరదిశలకు పడిన వృక్షములు మనుషుల గృహనిర్మాణమునకు ప్రశస్తమైనవి.

**పతితా దక్షిణాశాయాం తథాప్రేతవనం గతాః**
**దుష్టభూమిస్థితా వృక్షా వర్జ్యా నిన్ద్యాశ్శు భేప్సుభిః 23**

దక్షిణదిశకు పడినవి. శ్మశానములో నున్నవి. దుష్టభూమిలో పెరిగిన వృక్షములు నిందిత కాష్ఠములుగా తమ శుభముకోరు మనుషులు గృహనిర్మాణములో నుయోగించరాదు.

**నాగాధిపం వృక్షపతిం పయసా పాయసేన చ**
**తర్పయిత్వా విశేషేణ వనే ఛిన్ద్యాద్ బుధోత్తమః 24**

తమతమ కార్యములకనుకూలమైన వృక్షములను నరికిన తర్వాత గృహ యజమాని భుజగేశుడైన అనంతునికి పాయసము విశేషముగా అర్పించి తృప్తిపరిచి శిల్పులతో ఆవృక్షములను ఖండములుగా నరుకవలెను.

**కాలే శుభే స్వస్తిఘోషైః కణ్డితాంస్తాన్వనాన్తరాత్**
**శుభ్రవర్ణైర్హేమశృఙ్గైర్వృష భైర్వాహయేద్బుధః 25**

తర్వాత శుభసమయము శుభముహూర్తమును చూచి స్వస్తి వాచక పూర్వకముగా నరికిన వృక్షములను వనము నుండి తీసికొని రావలెను. వాటిని తిసుకొనివచ్చుటకు శుభ్ర వర్ణము కలిగిన బంగారముతో అలంకరింపబడిన శృంగము (కొమ్ములు)లు కలిగిన ఎద్దుల బండినుపయోగించవలెను.

**స్థాపయే చ్ఛుద్ధదేశే తానధివాసాయ నిశ్చితః**
**సంవత్సరో(రం) వా షణ్మాసాన్ మాసత్రయ మథాపి చ 26**

కాష్ఠభాగములను పరిశుభ్రమైన కార్యస్థానములో నుంచవలెను. ఒక సంవత్సరము, ఆరు మాసములు లేక మూడు మాసముల సమయము వరకు వాటినుంచవలెను.

**అధివాసస్య తాన్న్యస్య మాల్యగన్ధార్చనాదిభిః**
**రక్షణం కారయేద్ధీమాన్వాస్తు శాస్త్రవిశారదః 27**

అధివాస సమయములో వాస్తు శాస్త్ర విశారదులైనవారు కాష్ఠ భాగములను రక్షణచేయుచు నిత్యము గంధమాలాదులతో పూజించవలెను.

**ఇతి విశ్వకర్మప్రణీతే విశ్వకర్మ వాస్తు శాస్త్రే ద్రవ్య సంగ్రహణ కథనం నామ చతుర్థోధ్యాయః**

**ఇది విశ్వకర్మప్రణీతమైన విశ్వకర్మ వాస్తు శాస్త్రములో ద్రవ్యసంగ్రహణ కథన నామక చతుర్థాధ్యాయము సమాప్తము.**

## 5. భూపరీక్షా కథననామక పంచమాధ్యాయము

**పూర్వకాల ధరిత్రీ రూపము :-**

**పురాభూమిరియం ధాత్రా విశాలా చ వసున్ధరా**
**జలాధారాన్వితా సృష్టా సశైల వనకాననా 1**

పూర్వకాలములో బ్రహ్మ ధన ధాన్యములతో కూడిన విశాలమైన భూమిలో అనేక జలధారలతో (నదీ నదములు) కూడిన పర్వతములను వనములను సృష్టించెను.

**హిమవృద్విన్ధ్య మలయైరన్యైః కులమహీధరః**
**కనకాద్యైర్దివ్యలోహైర్గర్భితా చ సమన్తతః 2**

హిమాలయము, వింధ్యాచలము, మలయాచలము, కులపర్వతములు (మహేంద్ర మలయ, సహ్య, శక్తి మాన, ఋక్ష వింధ్య, పారియాత్రలు) కలిగిన భూమి తనగర్భములో స్వర్ణాది దివ్యలోహములను నిక్షిప్తము చేసెను.

**తథాపి భూగర్భ సారాత్ క్వచిత్స్వాదురసాన్వితా**
**క్వచిద్రసేన హీనా చ క్వచిదుష్ణా చ శీతలా 3**
**క్వచిద్భీకర సత్వాఢ్యా క్వచిత్సత్వఖగావృతా**
**క్వచిదత్యన్తసుఖదా క్వచిదుద్వేగకారిణీ 4**

భూగర్భసారము వలన కొన్ని చోట్ల స్వాదురస యుక్తమైన జలముండగా కొన్ని చోట్ల జలహీనమగును. కొన్ని చోటులందు ఉష్ణము, కొన్ని చోట్ల శీతలముగా నుండును. ఈ భూమి కొన్నిచోట్ల భయానక ప్రాణులతో కూడి యుండును. కొన్నింట సత్వ ప్రధానమైన పక్షులతో కూడి యుండును.కొన్నింట అధిక సుఖప్రదమగును. కొన్నింట అధిక ఉద్వేగము తో నుండును.

**ఇత్యేవం బహుధా జాతా కాలభేదేన భూరియమ్**
**పరీక్షయేద్వాస్తు భూమిమతస్సల్లక్షణాన్వితామ్ 5**

ఈ విధముగా కాలభేదానుసారముగా భూమి అనేక విధములైన రూపములను పొందును. అందువలన వాస్తు శాస్త్రజ్ఞులు శుభలక్షణములతో కూడిన వాస్తు భూమిని పరీక్ష చేయవలెను.

**ఉత్తమా మధ్యమా భూమిరధమా చేతి సాత్రిథా**
**విభక్తా గుణభేదేన శాస్త్రజ్ఞైః పూర్వసూరిభిః 6**

భూమి మూడు విధములు. 1.ఉత్తమభూమి 2. మధ్యమభూమి 3. అధమ భూమి భూమి యొక్క లక్షణములననుసరించి పూర్వ విద్వాంసులచే ఈ విభాగము చేయబడినది.

**రసవర్ణస్పర్శగన్ధైరన్యైరపి చ లక్షణైః**
**పరీక్షయే దిమాం భూమి వాస్తు యోగ్యాం బుధోత్తమః 7**

దీనితోపాటు రస,వర్ణ,స్పర్శ,గంధ మరియు ఇతర లక్షణములనాధారము చేసికొని విద్వాంసులు భూమి యోగ్యతను పరీక్షించిరి.

**వర్ణానుసారము భూలక్షణము :-**

**బ్రాహ్మణ యోగ్య భూమి :-**

**మాధుర్యమృత్తికా భూమి ర్దేవ విప్రహితప్రదా**
**తథోదుమ్బ రవృక్షాఢ్యా శ్వేతవర్ణా చ భూరపి 8**
**(ఉదీచ్యాం చ జలోపేతా భూరియం చోత్తమా మతా)**

మధురజలము కలిగిన భూమి దేవతలకు బ్రాహ్మణులకు శుభమునిచ్చును. మేడి వృక్షములతో శ్వేతవర్ణము కలది ఉత్తరదిశలో నదీప్రవాహము కలిగిన భూమి ఉత్తమ భూమిగా భావించబడినది.

**క్షత్రియ యోగ్యభూమి :-**

**కషాయ మృత్తికా భూమి రక్త వర్ణా చ భూరపి**
**పూర్వభాగ జలోపేతా తథాశ్వత్థ ద్రుమాన్వితా**
**విపులా లోహయుగ్భూమిః క్షత్రియాణాం హితప్రదా 10**

కషాయ యుక్తమైన మట్టితో ఎరుపు రంగు కలిగిన భూమి,పూర్వభాగమున జల ప్రవాహము కలిగిన, అశ్వత్థ వృక్షము (రావిచెట్టు)లతో కూడిన లోహమయమైన భూమి క్షత్రియులకుపయోగకరముగా నుండును.

**వైశ్య యోగ్యభూమి :-**

**నాతికృష్ణా నరక్తా చ ప్లక్ష ద్రుమసమన్వితా**
**దక్షిణాయాం జలోపేతా నాతినిమ్నోన్నతస్థలా 11**
**భూరియం వైశ్యజాతానాం బల సమృత్కరా మతా**

అధికమైన ఎరుపు నలుపు రంగు లేనిది ప్లక్ష (జువ్వి) వృక్షములతో కూడినది. దక్షిణదిశ జల ప్రవాహము కలది.అధికమైన ఎత్తు పల్లములు లేని భూమి వైశ్యులకు సంపత్తి కారకమగును.

**శూద్రయోగ్యభూమి :-**

**(కటు మృత్స్నా కృష్ణవర్ణా వటవృక్షసమన్వితా 12**
**కారుణ్యా ముదకోపేతా శూద్రాణాం క్షేమ కారిణీ)**
**ఇత్యేవం జాతిభేదేన కథితం భూమి లక్షణమ్ 13**

కటు (ఉప్పగ, కారముగ) యుక్తము, నలుపురంగు, వట(మర్రి) వృక్షములతో కూడిన పశ్చిమ దిశకు జలప్రవాహము కలిగిన భూమి శూద్రులకు కల్యాణకారి

యగును. ఈ విధముగా జాతి భేదానుసారముగా భూలక్షణము తెలుపబడెను.

**సర్వజనయోగ్య భూమి :-**

**శ్రీవృక్షైర్నిమ్బకాశోకైః రసనైః క్రముకైరపి**
**సౌవీరై రిఙ్గుదీభిశ్చ రసాలైర్వ్రజులైరపి** 14
**కేసరై స్సప్తపర్ణైర్వా కుద్దాలైః కోవిదారకైః**
**ఆరగ్వధైర్మధూకైర్వా ప్లక్షైర్వాపాటలైస్తు వా** 15
**శ్రీపర్ణైర్వా శిరీషైర్వా పూతికైః ఖదిరైస్తథా**
**నదీ భూర్జైర్నక్త మాలైర్వేణుభిస్తినిశైరపి** 16
**మాలత్యా కున్దలతయా ముస్తాదాడిమమఞ్జులైః**
**ద్రాక్షలతాసమాయుక్తా భూమిరేఖా శుభప్రదా** 17

జనులందరకు యోగ్యమైన భూ లక్షణము తెలుపబడుతున్నది.శ్రీవృక్షము (రావి) వేప, అశోక వృక్షములతో కూడినది. పోక వృక్షముల రసముతో కూడినది. సౌవీరము (బదరి) ఇంగుది (గారచెట్టు) మామిడి, వెదురు, కేసరము సప్తవర్ణము (ఏడాకుల అరటి) కృద్దాలము, కోవిదారము ఆరగ్వధము (రేల చెట్టు) ఇప్పము, జువ్వి, పాటలము (కలిగొట్టు) శ్రీపర్ణము (కూరవెల్లి చెట్టు) శిరీషము (తెల్లగినియ చెట్టు) పూతిక (నెమలజగు చెట్టు) చంద్ర వృక్షములు కలిగినది నదులతో కూడినది పల్లముగా నున్నది. నక్తమాల (గానుగు చెట్టు) వెదురు, నెమ్మిమాలతి, కుందలత, ముస్త, దానిమ్మ, మంజుల (పొద) దాక్షలతలతో కూడిన భూమి జనులందరికి శుభము నిచ్చును.

**ప్రకారాంతరముగ ఉత్తమ భూలక్షణము :-**

**ధేనుభిర్హరిణైర్వాపి తురగైర్వావిశేషతః**
**పారవతైః కోకిలైర్వా శుకైః కీరైరథాపి వా** 18
**కారణ్డైశ్చ క్రవాకైశ్చ మయూరైరాజ హంసకైః**
**గజైర్వా వృషభైర్వాపి మేషసఙ్ఘైర్విశేషతః**
**భూమిరధ్యుషితా శస్తా సర్వవాస్తు కీర్తితా** 19

అన్య విధముగా ఉత్తమ భూ లక్షణము తెలుపబడుతున్నది. ఆవులు హరిణములు, గుర్రములు, పావురములు, కోకిలలు, శుక (చిలుక) కారండములు, చక్రవాకములు, నెమళ్లు, రాజహంసలు, గజములు, ఎద్దుల సమూహములున్న భూమి అన్ని విధముగా వాస్తు కర్మకు ప్రశస్తమైనది.

**స్పర్శగంధానుసారముగా భూ లక్షణము :-**

**లఘుసైకత సంయుక్తా సుఖస్పర్శయుతాపి వా**
**నిబిడా స్వాదుతోయాఢ్యా సమీపజలవర్షిణీ** 20
**మధుగన్ధా పుష్ప గన్ధా సర్పిర్గన్ధా చ భూరపి**
**స్థిరవర్ణా చ భూశస్తా సర్వ వాస్తుషు కీర్తితా** 21

మెత్తని ఇసుకతో కూడినది స్పర్శించిన సుఖమును కలిగించునది. ధనవంతమైనది. త్రవ్విన జలము వచ్చునది.తేనె వంటి గంధము, పుష్పముల వంటి సుగంధము కలది. స్థిరమైన వర్ణము కలిగిన భూమి వాస్తు కర్మ కొరకు ప్రశస్తమైనది.

**భూ పరీక్ష.**

**సా భూమి రుత్తమా జ్ఞేయా త్రిరాత్రాఙ్కురవర్ధినీ**
**సామధ్యమా చ విజ్ఞేయా పఞ్చరాత్రాఙ్కురప్రదా** **22**
**మన్దాఙ్కురప్రదా భూమిరధమా చేతిగద్యతే**
**సావర్జ్యా సర్వకార్యేషు బీజానాం క్షయకారిణీ** **23**

విత్తనములు చల్లిన మూడు రాత్రులలో మొలకెత్తిన ఉత్తమ భూమిగా గ్రహించవలెను. ఐదు రాత్రులలో మొలకెత్తిన మధ్యమ భూమిగ, ఏడు రాత్రులు ఆలస్యముగా మొలకెత్తిన భూమి అధమభూమిగా గ్రహించవలెను. అటువంటి భూమి వాస్తు కార్యమునకు పయోగించరాదు. వదిలిపెట్టవలెను.

**వర్జిత భూమి :-**

**వర్జ్యా కణ్టక వృక్షైశ్చ తిగ్మవృక్షైర్విదారకైః**
**వాల్మీకేన సమాయుక్తా భూమీ రస్థిగణైస్తు వా** **24**
**రన్ధ్రాన్వితా చ భూర్వర్జ్యా గర్తాద్యైశ్చ సమన్వితా**

ముళ్ల వృక్షములు కలిగిన భూమి,వేడికలిగి ఎండిన వృక్షములు గల భూమి, చెదలు ఎముకలు,బొరియలు గోతులు కలిగినభూమి వాస్తు కార్యమునకు యోగ్యమైనది కాదు.

**వరాహై రాసభైర్వ్యాఘ్రైస్సిమ్హాద్యైర్దుష్ట జన్తుభిః** **25**
**భల్లూకైర్వనమార్జాలైర్మూషకై ర్వృశ్చికాదిభిః**
**భూమి రధ్యుషితా వర్జ్యా సర్వవాస్తుషు హానిదా** **26**

పందులు, గాడిదలు, పులులు సింహములు మున్నగు దుష్ట జంతువులు విహరించు భూమి, ఎలుగుబంట్లు అడవి పిల్లులు, ఎలుకలు, తేళ్లు, మున్నగు విష జంతువులు నివాసమున్న భూమి అన్ని విధములుగా వదిలిపెట్టబడినది.వాస్తుకర్మకు హానిప్రదమైనది.

**శ్మశాన భూసమీపస్థా తుషభారైస్సమన్వితా**
**కమ్పేన భేదితా భూమిరగ్నిదగ్ధా చ సర్వశః** **27**
**భూమిరేవంవిధా వర్జ్యా కార్యజ్ఞైశ్చ శుభేప్సుభిః**

శ్మశానములకు సమీపమున నున్న భూమి ధాన్యపు పొట్టు కలిగినది. భూకంపము వచ్చుటచే పగిలిన భూమి, అగ్నిచేదగ్ధమైన భూమిని శుభమునుకోరు మనుష్యులు వదిలి పెట్టవలెను.

**ఇతి విశ్వకర్మ ప్రణీతే విశ్వకర్మ వాస్తు శాస్త్రే భూపరీక్షా క్రమ కథన నామక పఞ్చమోఽధ్యాయః-**

**ఇది విశ్వకర్మ ప్రణీతమైన విశ్వకర్మ వాస్తు శాస్త్రములో భూపరీక్షాక్రమ కథననామక పంచమాధ్యయము సమాప్తము.**

## 6. భూమి గ్రహణ కథననామక షష్ఠాధ్యాయము

పరీక్షకైశ్శాస్త్ర విద్భిర్నా నోపాయైః పరీక్షితామ్
ఉత్తమాం మధ్యమాం వాపి భూమిం ప్రాప్య బుధోత్తమః 1

బుద్ధిమంతుడైన వ్యక్తి శిల్ప శాస్త్రజ్ఞుల ద్వారా నానా విధములైన ఉపాయములతో ఉత్తమ మధ్యమ భూములను వాస్తు కార్యము కొరకు పరీక్షచేయించవలెను.

శ్వేత మాల్యామ్బరధరైః శ్వేతగన్ధానులేపనైః
భృత్యైరాప్తైశ్శుద్ధవాగ్భిస్సల్లక్షణ సమన్వితైః 2
శుభేముహూర్తే సల్లగ్నే ఖనిత్రాదీనీ థార్చయేత్
నవా భూరథవా పూర్వం ప్రజాధ్యుషిత భూర్యది 3
నరేన్ద్రై ర్గ్రామనిర్మాణకార్యార్థం స్వీకృతా భవేత్
వాస్తునాథార్చనం శస్త్రం శ్రోత్రియైర్వేద పారగైః 4

ఈ వాస్తు కార్యము చేయుటకు పుష్పమాలను శుభ్ర వస్త్రములను ధరించి శ్వేతగంధమునూాసుకొని విశ్వాస పాత్రులైన సేవకులు అనుచరులు సమ్మాన నీయులైన జనులు వాక్సుద్ధి కలవారు శుభలక్షణములు కలిగిన వారిని తీసుకొని శుభముహూర్త శుభలగ్నములలో గోతిని త్రవ్వుటకు గునపము పార మున్నగు వాటికి పూజ చేయవలెను. దీనితో పాటు రాజు నూతనమైనది పూర్వము ప్రజలచే ఉపయోగమునకు తేబడిన దైన భూమిలో నివసించుటకు దానిని గ్రహించవలెను. ఈ కార్యము కొరకు వేద సారంగతులైన పండితులు ఆగమవిద్వాంసుల ద్వారా వాస్తు నాథునకు పూజాదికములు చేసిన ప్రశస్తమని తెలుపబడినది.

పుణ్యాహం వాచయేత్పూర్వం విప్రైరాగమవేదిభిః
ప్రోక్షయేత్తజ్జలైర్దివ్యై శ్శాన్తి హెూమం చ కారయేత్ 5

ఆగమవేత్తలైన బ్రాహ్మణులచే మొదట పుణ్యాహవాచనము చేయవలెను. తర్వాత దివ్యజలములతో శాంతిహెూమము చేయవలెను.

వాస్తు స్వరూపం విజ్ఞాయ హేమగన్ధాక్షతాదిభిః
వాస్తు నాథార్చనం కుర్యాత్కారయేద్వా ద్విజోత్తమైః 6

వాస్తు పురుషుని స్వరూపమును తెలిసికొని వాస్తుకు అధిపతియైన దేవతకు సువర్ణము గంధము అక్షతల ద్వారా పూజను యోగ్యులైన బ్రాహ్మణులచే చేయించవలెను.

భూదేవీమర్చయేత్పశ్చాద్గన్ధాక్షతాదిభిః
తదనుజ్ఞాం సమాసాద్య శుభకాలే ప్రసన్నధీః 7
భూసమీకరణం కార్యం మహెూక్షైశ్వేతవర్ణకైః

తర్వాత భూదేవికి గంధపుష్పాక్షతలతో అర్చన పూజ చేయవలెను. భూదేవిని ప్రార్థించి ఆమె ఆజ్ఞను పొంది శుభముహూర్తములో ప్రసన్నమైన మనసు కలిగిన వ్యక్తి తెల్లని వర్ణము కలిగిన విశాల శరీరమున్న ఎద్దులతో భూసమీకరణ కార్యమును చేయవలెను.

**బలికర్మ విధానఇ్చ రాష్ట్రక్షేమకరం భవేత్**
**బ్రాహ్మణాన్భోజయేత్పశ్చాత్తోషయేద్దక్షిణాదిభిః 8**

బలికర్మ విధానము వలన రాష్ట్రము క్షేమముగా నుండును. బ్రాహ్మణులకు భోజనము ఏర్పాటు చేయవలెను. తర్వాత దక్షిణ తాంబూళములనీయవలెను.

**ప్రథమేష్టికాన్యాసము:-**

**సమీకృతే స్థతే పూర్వమైశాన్యాం ఖననం శుభమ్**
**వారుణ్యామథవా కార్యం శుభకాలే విశేషతః 9**
**ఇష్టికాన్యసనాపూర్వం పూరయేద్గర్భమాదరాత్**
**స చ విప్రాది భేదేన చతుర్థా సన్నిగద్యతే 10**

భూమిని సమతలముగా చేసిన తర్వాత వాస్తునిర్మాణస్థలములో పూర్వ దిశలో ఈశాన్య కోణములో ప్రారంభించి త్రవ్విన శుభము కలుగును. లేనియెడల పశ్చిమ దిశలోకూడ శుభముహూర్తములోఖననకార్యమును చేయవచ్చును. ఇటుకలతో పునాదిని పూడ్చుటకు ముందు గర్భ భాగమును కూడ నింపవలెను. ఇది విప్రాది భేదముతో నాలుగు విధములుగా తెలుపబడినది.

**గర్భద్రవ్య నిక్షేపణ కార్యము :-**

**బ్రాహ్మం గర్భం పూరయేత్తు పుస్తకైర్యజ్ఞసూత్రకైః**
**క్షాత్రం గర్భం పూరయేచ్చ ఖడ్గచ్ఛత్రాదిభిర్దృఢమ్ 11**
**వైశ్యం గర్భం పూరయేచ్చ తులాద్రవ్యాదికైరపి**
**శూద్రం గర్భం పూరయేచ్చ సీరకైర్వస్త్రకైరపి 12**

బ్రాహ్మణులు వాస్తు కర్మలో పునాదిలో పుస్తకములు లేక యజ్ఞ సూత్ర చిత్రముల నుంచి గర్భమును పూడ్చవలెను. క్షత్రియులు వాస్తు కర్మలో పునాదిలో ఖడ్గము ఛత్రాదుల నుంచి దృఢముగా చేయవలెను. వైశ్యులు వాస్తుకర్మలో పునాదిలో తుల ముద్రాదుల నుంచవలెను. శూద్రులు నాగలి వస్త్ర చిత్రాదుల నుంచి పునాదిని పూడ్చవలెను.

**దేవనికేతన గర్భక్యాసము :-**

**దేవాలయే దైవగర్భే రత్నన్యాసో వివేషతః**
**దైవవాస్తుషు సర్వేషు సౌవర్ణం భాజనం శుభమ్ 13**

దేవాలయములో దేవగర్భన్యాసము చేయుటకు గర్భములో విశేష రూపముతో రత్నముల నుంచవలెను. రత్నాదులనుంచుటకు బంగారు పాత్రలనుపయోగించిన శుభము కలుగునని భావించబడినది.

**సౌవర్ణం రాజతం వాపి బ్రాహ్మక్షత్రియ వాస్తుషు**
**శూద్రజానాం విశాం శస్తం రాజతం భాజనం మతమ్** 14

బ్రాహ్మణులు క్షత్రియులు వాస్తుకర్మలో బంగారమువెండి పాత్రలను వైశ్యశూద్రులు వెండి పాత్రలను మాత్రమే ఉపయోగించిన శ్రేష్ఠమని తెలుపబడినది.

**అన్యేషాం వాస్తు భూమౌతు తామ్రజం భాజనం శుభమ్**
**భాజనం పట్టికా వాపి పృథుపట్టమథాపి వా** 15

మిగిలిన వారు వాస్తుకర్మలో పునాదిలో ఇత్తడి పాత్రలనుంచిన శుభము కలుగును. పాత్రను లేక పట్టికను స్థాపన చేయవచ్చును.

**స్త్రీ గర్భేన యథాజీవో వర్ధతే భువి నిత్యశః**
**తథా భూగర్భ మాహాత్మ్యాత్ జీవరాశిస్తు వర్ధతే** 16
**తత్రత్యానాం సుఖం దివ్యం యావద్గర్భో న నశ్యతి**
**తస్మాద్గర్భం శిల్పివరైశ్శాశ్వతం కారయేద్భువి** 17

స్త్రీల గర్భములో జీవము క్రమముగా వృద్ధి పొందినట్లు పునాది లో స్థాపించిన రత్నపాత్రాదులు భూగర్భ మాహాత్మ్యమువలన జీవరాశికి వృద్ధిని కలిగించును. పాత్ర ఆగర్భములో ఉన్నంతవరకు దివ్యమైన సుఖము లభించుచుండును. అందువలన శిల్పకారుల ద్వార భూమిలో శాశ్వతముగా గర్భనిర్మాణము చేయవలెను.

**తచ్చ చిహ్నం లిఖేత్పట్టే గన్ధపుష్పార్చనం తథా**
**తత్పట్టం భాజనే న్యస్య తన్మఞ్జూషాగతం న్యయేత్** 18
**వాస్తు భూమధ్య దేశే తాం మఞ్జూషాంస్థాపయేద్బుధః**
**గన్ధమాల్యార్చనం శస్త జయశబ్దపురస్సరమ్** 19

వాస్తు కర్మ చేయు యజమానిని గుర్తించుటకు పట్టములపై స్పష్టముగా నామ గోత్రాదులను రచించి దానిని గంధపుష్పార్చన పూర్వకముగా మంచి ధాతువులు స్వర్ణ, రజిత తామ్రాది పాత్రలలో నుంచి దానిని పెట్టెలో నుంచవలెను. తర్వాత బుద్ధిమంతుడైన వ్యక్తి ఆ పాత్ర ఉన్న పెట్టెను వాస్తు భూమికి మధ్య భాగములో స్థాపన చేయవలెనుఅక్కడ గంధపుష్పాదులతో పూజ చేయవలెను.జయ జయశబ్దము చేయవలెను ఇది మంజూష (పెట్టె)ను భూమిలో నుంచు విధానము.

**ఆచ్ఛాద్య తాం మృదా శిల్పీ వాస్తునాథం హృది స్మరేత్**
**బ్రాహ్మణాం స్తోషయే త్పశ్చాద్భోజనాద్యైర్విశేషతః**
**సర్వవాస్తుష్విదం శస్తమీరితం శాస్త్రపారగైః** 20

వాస్తుకర్త శిల్పి ఆపాత్ర ఉన్న మంజూషను మట్టితో స్థాపించి వాస్తు నాథుని హృదయములో స్మరించవలెను. ఆసమయమున విప్రులకు భోజనము, దానదక్షిణాదుల నిచ్చి సంతుష్టి పరచవలెను. శాస్త్ర పండితులు ఈ విధముగా వాస్తు కర్మలో పునాదినింపు

కార్యము చేసిన శుభము కలుగును.

**సమీకృతస్థలే పూర్వమైశాన్యాం ఖననే కృతే**
**కారుణ్యామథవా శస్తే లగ్నకాలే విశేషతః 21**

సమతలము చేసిన భూమిలో పూర్వదిశలలో ఈశాన్య కోణములో ఖననము చేయవలెను.లేనియెడల పశ్చిమ దిశలో శుభలగ్నముహూర్తములో ఖననము చేయవలెను.

**జలసేచన కార్యము :-**

**ఇష్టికాన్యసనం కార్యం స్వస్తిఘోషపురస్సరమ్**
**పురస్త్రీభిశ్చ కన్యాభిరవటే జలసేచనమ్ 22**

ఇష్టి కాన్యాస సమయములో స్వస్తి వాచకములు తప్పక పలుకవలెను. ఈసమయములో సౌభ్యావతులైన స్త్రీలు, కన్యలు, గర్భస్థానముపై జలాభిషేకము తప్పక చేయవలెను.

**కారయేత్కార్యకాలజ్ఞశ్శిల్పీ సర్వేషు వస్తుషు**
**దీపారోపం హేమవర్షం నానాదానాని కారయేత్ 23**

అన్ని వాస్తుకర్మలలో పునాదిని నింపు సమయములో దైవజ్ఞుల ద్వారా శుభలగ్న శుభముహూర్తమును తెలిసికొని శిల్పులద్వారా దీప ప్రజ్వలనము చేయించి స్వర్ణ నాణెముల వర్షము కురిపించుచు నానావిధములైన దానములను చేయవలెను.

**సర్వమఙ్గల ఘోషైశ్చ స్వస్తిశబ్దైశ్చ శిల్పిరాట్**
**వాస్తుం ప్రదక్షిణీకృత్య వరవస్త్రోత్తరీయకః 24**

సర్వ విధములైన మంగళ వచనములతో స్వస్తివచనములతో ప్రధాన సూత్రధారుడు సుందరవస్త్రమును ఉత్తరీయమును ధరించి వాస్తుస్థలములో ప్రదక్షిణ చేయవలెను.

**మఙ్గలా చరణం కృత్వా ప్రాప్తస్వర్ణాది దక్షిణః**
**కఙ్కణఞ్చ కరే ధృత్వా జ్ఞాపయేత్కశతక్షకౌ 25**

మంగళాచరణములను గానము చేయుచున్న స్వర్ణాదులను దక్షిణలు తీసికొన్న స్వర్ణ వలయములతో కూడిన హస్తములు కలిగిన తక్షకులకు సమస్త కార్య విషయమును తెలియజేయవలెను.

**సమ్యక్తప్తం వక్రహీనం కకశం కుఙ్కుమాన్వితమ్**
**సూత్రప్రసారే కలితే వాస్తు నిర్మాణభూమిషు 26**

తర్వాత ఎండిన వంకరగాలేని సమతల భూమిలో శుభము కలుగుటకు కుంకుమ రంగుతో కూడిన సూత్రము ప్రసరింపజేసి అవసరమైన రేఖాంకన కార్యమును చేయవలెను.

**ఐశాన్యాం విన్యసేత్ప్రాజ్ఞః కకశం తం ప్రసన్నధీః**
**స్మృత్వా మనసి కార్యజ్ఞో దేవతా మఙ్గల ప్రదాః 27**

ప్రసన్నమైన మనసు కలవాడు బుద్ధి మంతుడైన శిల్పి ఆ కకశమును ఈశాన్య కోణములో స్థాపించి సకల కార్యములు సిద్ధించుట కొరకు దేవతలను స్మరించవలెను.

అధోభిత్యాదికం కృత్వా దృఢీకుర్యాచ్చ తద్బుధః
రక్షయేచ్చ యథా తత్ర దూషణ న ప్రసజ్యతే 28

వాస్తుకార్యములో పునాదిలో గోడల నిర్మాణము దృఢముగా నుండునట్లు నిర్మించ వలెను.ఏవిధమైన విపరీతము కలుగని విధముగా దానిని సంరక్షణ చేయవలెను.

దృఢీకృతేథ భిత్యాదికర్మ కుర్యాద్యథావిధి
ఇత్యేవం తక్షకముఖైః కార్యజ్ఞైర్ జ్ఞేయమీరితమ్ 29

ఈ విధముగా గోడల నిర్మాణమును దృఢముగా చేయుటకు తగిన జ్ఞానము కలిగిన ప్రముఖమైన తక్షకులను నిర్మాణ కార్యములో తీసికొనవలెను.

విశ్వకర్మ ప్రణీతే విశ్వకర్మ వాస్తు శాస్త్రే భూమి గ్రహణ కథనంనామ షష్ఠోధ్యాయః
విశ్వకర్మ ప్రణీతమైన విశ్వకర్మ వాస్తు శాస్త్రములో భూమి గ్రహణ కథననామక షష్ఠాధ్యాయము సమాప్తము.

## 7. గ్రామలక్షణ కథననామక సప్తమాధ్యాయము

దేవతానాం నరాణాఞ్చ గజగోవాజి నామపి
నివాస భూమి శ్శిల్ప జ్ఞై ర్వాస్తు సఞ్జ్ఞమితీర్యతే 1

దేవతలు,మనుష్యులు, ఏనుగులు, గోవులు, గుర్రములు నివసించు భూమిని శిల్పజ్ఞులు వాస్తు భూమియని తెలిపిరి.

వాస్తు భూర్వివిధా ఖ్యాతా స్థలభేదాత్క్వచిత్క్వచిత్ 2

ఈ వాస్తుభూమి ఆవాస భవనాది స్థలభేదకారణముగా అనేక విధములుగా ప్రసిద్ధి పొందినది.

ప్రశస్తాప్రశస్తాకార భూమి :-

చతురశ్రాయతా భూమివర్తులా చ త్రికోణగా
మర్దలాకారవత్యేషా ప్రశస్తా వాస్తు కర్మణి 3
నిమ్నోన్నతా చ యా భూమిశ్శిరోహీనా చ భూరపి
వక్రాకృతిశ్చ భూరన్యా వర్జ్యా సర్వేషు కర్మసు 4

చతురస్రాకారము వర్తులాకారము త్రికోణాకారము మర్దలాకారాము కలిగిన భూమి ప్రశస్తమైనది. ఎత్తుపల్లములు కలిగిన భూమి వాస్తు కార్యమునకు పనికిరాదు. శిరోహీనమైనది లేక ఎత్తులేనిది, వంకరగానున్నది. ఎగుడుదిగుడు ఆకారము కలిగిన భూమిని అన్ని వాస్తు కార్యములకు వదిలిపెట్టవలెను.

సమ్ప్రాప్య చోత్తమాం వాస్తుభూమిం నిర్మాణకోవిదః
సమ్ప్రాప్య ద్రవ్య రాశిశ్చ యతేత పృథుకర్మణి 5

నిర్మాణకార్యమును చేయువాస్తు శిల్పి ఉత్తమమైన వాస్తు భూమిని గ్రహించి ఉత్తమమైన కార్యనిర్వహణలో అవసరమైన ధనము, సామగ్రిని సమకూర్చుకొనవలెను.

**ద్వాదశ గ్రామ భేదములు :-**

**ఆద్యస్తు మణ్డకగ్రామః ప్రస్తరస్తదనన్తరమ్**
**బాహులీకస్తృతీయాస్తు పరాకస్తు చతుర్థకః 6**
**చతుర్ముఖః పఞ్చమ స్యాత్ షష్ఠః పూర్వముఖస్తథా**
**సప్తమో మఙ్గల గ్రామస్త్వష్టమో విశ్వకర్మకః 7**
**నవమో దేవరాడ్గ్రామో విశ్వేశో దశమోమతః**
**ఏకాదశస్తు కైలాసో ద్వాదశో నిత్యమఙ్గలః 8**
**ఇత్యేవం ద్వాదశ గ్రామాః శిల్పశాస్త్రే ప్రకీర్తితాః**
**ఏతేషాం గ్రామవర్గాణాం లక్షణం కీర్త్యతే క్రమాత్ 9**

నివాసమున కనుకూలమైన పన్నెండు గ్రామముల నామములను తెలిపెను. 1. మండక గ్రామము 2. ప్రస్తర గ్రామము 3.బాహులికము 4.పరాకము 5.చతుర్ముఖము 6.పూర్వముఖము 7.మంగళగ్రామము 8.విశ్వకర్మ గ్రామము 9.దేవరాట గ్రామము 10. విశ్వేశగ్రామము 11.కైలాసగ్రామము 12. నిత్యమంగళ గ్రామము. ఈ పన్నెండు గ్రామములు శిల్పశాస్త్రములో వర్ణింపబడినవి.
ఈ గ్రామముల లక్షణములు క్రమముగా తెలుపబడును.

**మండక గ్రామ లక్షణము :-**

**ప్రాచీం గతా ముఖ్యవీధీ వారుణీం స్పృశతే యది**
**అన్యాభిస్తిసృభిర్యుక్తా స్థలీ స్యాన్ముఖ్యవాస్తుషు 10**
**వారుణ్యాం దేవతాసారం విన్యసేచ్చ క్రమాద్యది**
**విప్రైరధిక సఙ్ఖ్యాకైర్మణ్డక గ్రామ ఈరితః 11**

పూర్వదిశలో ప్రధానమైన వీధి కలిగి అది పశ్చిమ దిశవరకే వ్యాపించి ఉండవలెను. వరుణ దిశలో శివ లేక విష్ణు మందిరము నిర్మించవలెను. అటువంటి మందిరములలో ముఖ్య వీధి నాలుగు వీధులు వైపుల నుండి యుండవలెను. ఉత్తరములో కుబేరుడు పూర్వదిశలో ఇంద్రుడు దక్షిణములో యముడు ఉండవలెను. వెడల్పుకలిగి అనేక వీధులు కలిగి ఇతర జనులతోపాటు బ్రాహ్మణులు అధికముగా నుండు గ్రామమును మండకనామముతో పిలిచెదరు.

**ప్రస్తర గ్రామ లక్షణము :-**

**ప్రాక్ప్రతీచీ ప్రతోల్యస్తు చతస్రః సమ్ముఖాన్వితాః**

**తథైవ యత్ర సమ్భుక్తా దక్షిణాధనదాశయోః** 12
**మధ్యగాసైవ వీథీ తు మధ్య విథీతి గద్యతే**
**మధ్యభాగస్థితం శర్వమన్దిరం సున్దరాకృతిమ్** 13

పూర్వపశ్చిమ దిశలలో ప్రతోలి (అభ్యతర మార్గము) పూర్వదిశలో ప్రారంభమై పశ్చిమ దిశవైపుకు వీధులు కలిగినది.దక్షిణదిశలో ఆరంభమై ఉత్తరదిశ వరకు నాలుగు వీధులు కలిగినది ప్రస్తర గ్రామమగును.ప్రస్తర గ్రామములో అన్ని వీధులలో నిర్మించు గృహములు పరస్పరము ఒకదానికొకటి సమ్ముఖముగానుండవలెను.వీధుల మధ్య అడ్డముగా వీధియున్న దానిని మధ్య వీధి యందురు.ఆ గ్రామమధ్య భాగములో శివమందిరమును అతి సుందరముగా నిర్మించవలెను.

**పరిఖాకారవీధి వా పరితః పరిఘాపి వా**
**పూర్వద్వార సమోపేతం ప్రత్యగ్భాగజలాశయమ్** 14
**విపణిశ్చాప్యథైశాన్యాం బహువస్తు సమావృతా**
**విప్రైరధిక సఙ్ఖ్యా కైస్స యుక్తః ప్రస్తరోమతః** 15

గ్రామమునకు నాలుగు వైపుల చిన్న పరిఖ (చెరువు) ఆకారములో వీధిని నాలుగువైపుల నిర్మాణము చేయవలెను. ఈ గ్రామమునకు పూర్వదిశలో ముఖ్యమార్గ ముండవలెను.పశ్చిమదిశలో జలాశయముండవలెను.అధికవస్తువులు కలిగిన వ్యాపారము చేయు వీధి ఈశాన్యకోణములో నుండి విప్రులధికముగా నున్న దానిని ప్రస్తర గ్రామమందురు.

**బాహులిక గ్రామ లక్షణము :-**

**ప్రాక్ప్రతీచ్యోః పఞ్చ వీథ్యో వర్తన్తే విపులా యది**
**తథైవ యామ్యాం కౌబేరీమాశ్రితాః పూర్వదిఙ్ముఖాః** 16

పూర్వ దిశనుండి ప్రారంభమై పశ్చిమ దిశకు ఐదు వీధులు కలిగి మార్గము వెడల్పుగా నుండి, ఆవిధముగా దక్షిణము నుండి ఉత్తరదిశకు విస్తరించి పూర్వదిశకు ముఖము కలిగి యున్నది.

**లఘువప్రేణ సంయుక్తో విపణ్యాదిభిరావృతః**
**మధ్యే శివస్థలోపేతో దక్షిణస్థజలాశయః** 17

చిన్న వీధులు కలిగినది వ్యాపారమునకు దుకాణములున్నదిఫీటి మధ్య భాగములో శివాలయమున్నది.దక్షిణభాగములో జలాశయమున్నది.

**నానాజాతిభిరాకీర్ణో గ్రామపాలాలయాన్వితః**
**సస్యభూమి సమాయుక్తో గ్రామో బాహులికఃస్మృతః** 18

అన్నిజాతుల ప్రజలతో కూడినది. గ్రామ పెద్దనివాసమున్నది. దానికి నాలుగువైపుల

వ్యవసాయభూమి కలిగిన గ్రామము బాహులిక గ్రామనామముతో పిలువబడును.

**పరాక గ్రామ లక్షణము :-**

**ఏకవీథ్యా సమాయుక్తః కౌబే ర్యామైశగేహబాక్**
**సహస్ర జనతా యత్ర విప్రహీనా చ భణ్యతే** **19**
**యస్యాం జలాశయోపేతః కార్షికైర్బహుభిర్యుతః**
**పశ్చిమద్వార సంయుక్తః పరిఖా సంవృతో௨పివా** **20**
**యామ్య భాగ్విపణిశ్చైవ శాలీసస్య రసాన్వితః**
**సో௨యం గ్రామశాస్త్రవిద్భిః పరాక ఇతి కీర్త్యతే** **21**

ప్రధానమైన ఒక వీధి కలిగినది గ్రామము ఉత్తర దిశవైపుకి విస్తరించి శివాలయము కలిగినది. ప్రజలతో విప్రుల సంఖ్య తక్కువగా మిగిలిన వారి సంఖ్య ఎక్కువగా కలిగినది. సుమారుగా వెయ్యి మంది జనసంఖ్య కలిగినది. దక్షిణ దిశకు జలాశయము కలిగి వ్యవసాయ దారులు అధికముగా కలిగినది. గృహముల ద్వారములు పశ్చిమ వైపుకి కలిగినది. నాలుగువైపుల పరిఖ నిర్మింపబడినది. దక్షిణములో వ్యాపార వీధి మరియు వరి పొలము రసాన్వితమైన చెరకు తోటలు కలిగిన దైన గ్రామమును శాస్త్రవేత్తలు పరాకనామముతో పిలిచెదరు.

**చతుర్ముఖ గ్రామ లక్షణము :-**

**చతుర్దిక్ చతుర్ద్వారం మధ్య భాగ్దేవమందిరమ్**
**పఞ్చవీథ్యః ప్రతిదిశమథవా ద్వాదశ స్మృతాః** **22**
**లఘువప్రేణసంయుక్తో నానాజాతిజనాన్వితః**
**ఐన్ద్రామపి చ వారుణ్యాం వాప్యాది జలసంయుతః** **23**
**దక్షిణస్యాం పణ్యవీథీ తత్రైవ గ్రామపాలకాః**
**భూపాలాజ్ఞాకరీ శాలా కౌబేర్యాం కల్పితా యది**
**సోయం గ్రామశ్శాస్త్ర విద్భిశ్చతుర్ముఖ ఇతీరితః** **24**

నాలుగు దిశలందు పెద్ద ద్వారములు నిర్మింపబడినది మధ్యలో దేవాలయము కలది. అన్ని వైపుల ఐదు లేక పన్నెండు వీధులు కలిగినది. చిన్న ప్రాకారము కలిగినది. లేక చిన్నవ్యాపారము కలది. అనేక జాతుల ప్రజలతో కూడినది. వ్యవసాయ భూమి కలిగినది. పూర్వ పశ్చిమ దిశలలో నీటి బావులు కలిగినది. దక్షిణదిశలో వ్యాపార వీధి కలిగినది అక్కడ గ్రామ పాలకుని కార్యాలయము కలిగినది. ఉత్తర దిశలో రాజాజ్ఞను పాలించు అధికారులు కలిగినదైన గ్రామమును చతర్ముఖ గ్రామమందురు.

**పూర్వముఖ గ్రామలక్షణము :-**

**ప్రాచ్యాం ముఖ ద్వారయుతః పరిఖావృత వాస్తుకః**
**వైశ్యసఙ్ఖ్యాధిక్యయుతః పణ్యవీథీ భిరాకులః** **25**

నానాజాతిభిరాకీర్ణో నృపాలయసమన్వితః
ఉదీచ్యామథ వారుణ్యాం దేవతాయతనం శుభమ్ 26
తత్రతత్ర జలోపేత త్రింశద్వీథీభిరావృతః
ఉపవీథీయుతో వాపి పురద్వారేణ సంయుతః 27
గ్రామ కార్య కరైరన్యైః సంయుతశ్చ సమన్తతః
నామ్నా పూర్వ ముఖగ్రామః కథితోఽ యం మహర్షిభిః 28

పూర్వదిశకు ద్వారము కలది. పరిఖతో కూడినది వైశ్యులు అధికముగా కలిగినది, వ్యాపారవీధిపెద్దదిగా కలది. అన్నికులముల వారికి ఆవాసము కలిగినది. రాజు రాజ భవనము నిర్మించినది ఉత్తర పూర్వ పశ్చిమదిశలలో దేవమందిరము నిర్మింపబడినది. అక్కడక్కడ జలాశయములు కలది. ముప్పదివీధులు ఉపవీధులతో నగరద్వారము వరకు నిర్మింపబడినది. వివిధ వృత్తులు చేయువారికి నాలుగు వైపుల నివాసము కలిగినది. ఈ లక్షణములు కలిగిన గ్రామమును మహర్షులు చతుర్ముఖ గ్రామమని తెలిపిరి.

**మంగళగ్రామ లక్షణము :-**

ప్రాచ్యామపి చ వారుణ్యాం ముఖద్వార సమన్వితః
ప్రాచీదిశః ప్రతీచీగాశ్చతస్రో వీధికాస్తథా 29
యామ్య కౌబేరగా వీథ్యః షడ్భాగేన సమన్వితాః
చతుర్వింశత్త్రుతోలిభిర్యుక్తః పరిఖయావృతః 30
ప్రతీచ్యాం మధ్యభాగే వా దేవతాయతనం శుభమ్
గోపురేణ సమాయుక్తో గ్రామాన్తర పథాయుతః 31
నానాజాతి భిరాకీర్ణో విపణ్యాదిభిరావృతః
మఠమణ్టపసంయుక్తో జలాధార సమన్వితః
నామ్నాయం మఙ్గల గ్రామో భణ్యతే శాస్త్ర పారగైః 32

పూర్వ పశ్చిమదిశలకు ముఖ్య ద్వారములున్న భవనములు, పూర్వ దిశనుండి పశ్చిమ దిశవైపుకి వెళ్ళుచున్న దారులు, దక్షిణ దిశనుండి ఉత్తరదిశకు పోవుచున్న ఆరు భాగములు కలిగిన వీధులు, గ్రామమునకు ఆరుభాగములుగా చేయుచున్న మరియు ప్రత్యేక భాగములో చౌరస్తాలు నిర్మింపబడిన, ఆ గ్రామము చుట్టు పరిఖ (కందకము) నిర్మింపబడిన, పశ్చిమ దిశలో లేక మధ్య భాగములో దేవతామందిరమున్న దానిలో పలుదారులు మరియు గోపురములతో కూడియున్న, అన్ని జాతుల ప్రజలు నివసించున్న, వ్యాపార వీధులున్న సాధువులకు ఆశ్రమములు బ్రాహ్మచారులకు మఠములు ఉద్యానముల కొరకు మండపములున్న ఆగ్రామములో అన్నివీధులు జలముతో కూడిన కూపములతో నిర్మింప బడియున్న అటువంటి గ్రామమును శాస్త్రవిదులు మంగళనామక గ్రామమని పిలుతురు.

**విశ్వకర్మ గ్రామ లక్షణము :-**

**నదీతీరగతా ప్రాయః ఉత్తమా వాస్తు భూరపి**
**పూర్వపశ్చిమగం ద్వారమథవా దక్షిణోత్తరమ్ 33**

నదీసమీపమున నిర్మింపబడిన వాస్తుభూమి (ప్రాసాదము) ఉత్తమమగును. భవన ద్వారములు పూర్వలేకపశ్చిమ దిశలకు లేక దక్షిణము లేక ఉత్తర దిశల కుండవలెను.

**భూలాభే ద్వాచతుష్కం స్యాద్వప్రేణాపి సమావృతమ్**
**చతురస్రా వాస్తు భూమిరథవా దైర్ఘ్య మానితా 34**

అటువంటి గ్రామ భూమి నాలుగు దిశలలో నాలుగు ద్వారములు ప్రాకారములతో కూడియుండవలెను. ఈ భూమి చతురస్రము లేర దీర్ఘచతురస్రముగా నుండవలెను. పూర్వ దిశనుండి పశ్చిమ దిశకు వెళ్ళు మార్గము సూటిగా వంకరలు లేకుండ ఉండవలెను

**వారుణ్యామైశగేహేన విపులేన సమన్వితమ్**
**కాలీభవన కోనాపి ప్రాచ్యాం దిశి సమన్వితమ్ 35**

పశ్చిమ దిశలో శివాలయము విశాలముగానుండవలెను. గ్రామమునకు పూర్వ దిశలో కాలికాదేవి మందిరముండవలెను.

**వాపీకూపాదికైర్యుక్తం నిష్కుటైశ్చసమావృతమ్**
**దక్షిణోత్తరగా వీథ్యో ద్వాత్రింశత్సఙ్ఖ్యగా మతాః 36**

అన్ని వైపుల వాపి కూపాది జలస్థానములు ఉద్యానవనములు దక్షిణమునుండి ఉత్తరము వైపుకి పోవు ముప్పదిరెండు వీధులుండవలెను.

**ప్రాక్ప్రతీచీగతా వీధ్యష్షట్ సంఖ్యాశ్చ (నియోజితాః)**
**తత్తత్‌స్థల వశాత్‌క్షుద్రవీధికా చ ప్రకీర్తితాః 37**

పూర్వదిశనుండి పశ్చిమ దిశకు పోవు ఆరు వీధులు కలిగి అవసరము ననుసరించి వాటమధ్యలో చిన్న వీధులు సంధులు కలిగియుండవలెను.

**మఠమణ్డపసంయుక్తం వైద్యాలయసమన్వితమ్**
**పక్షద్వయ గృహోపేతా వీధ్యస్తాస్సమ్ప్రకీర్తితాః 38**

సాధువులు, తపస్వినులు, బ్రహ్మచారులు నివాసముకు అధ్యయనము అధ్యాపనము చేయుటకు మఠములు,దేవతలకుమండపములు నిర్మించవలెను. ఆరోగ్యము కొరకు ఔషధాలయములు,గృహములకిరువైపుల వీధుల నిర్మాణము చేయవలెను.

**షట్‌సహస్రావధి జనైరావృతఞ్చసమన్తతః**
**నరపాలాలయోపేతం న్యాయవిత్సభాయా యుతమ్ 39**

సుమారుగా ఆరువేల మంది ప్రజలు నివసించటకనుకూలముగా రాజ

ప్రాసాదము,న్యాయాలయము సభాగృహమునను కూలముగా గ్రామమును విశాలము గా నిర్మించవలెను.

**గ్రామకార్యకరైస్సర్వైరన్వితశ్చవణిగ్గణైః**
**పణ్యవీధీరాకీర్ణం ధనికైశ్చ సమన్వితమ్**
**వాస్తు చిహ్నమిదం నామ్నా విశ్వకర్మేతి చేదితమ్ 40**

గ్రామములో అన్ని వృత్తులను చేయువారు కార్మికులు వ్యాపారులు నాలుగు దిక్కులందు స్థితి కలిగియుందురు. వాణిజ్య వీధి బజారులో నాలుగుదిక్కులందు వ్యాపించి యుండును. ఈ విధమైన వాస్తు చిహ్నములతో నిర్మింపబడిన దానిని విశ్వకర్మ నామక గ్రామమని యందురు. (ఈ గ్రామము ఎనిమిది విధములుగా నుండును.)

**దేవేశా గ్రామలక్షణము :-**

**కాలీహరిహరాదీనాం దిక్పాలానాఞ్చ సర్వశః**
**దేవాయతన సంయుక్తా ప్రాక్పశ్చిమ ముఖాన్వితా 41**

అంబిక కాళిక భాగవానుడైన విష్ణువు శివుడు దిక్పాలకులు - వారి దేవాలయములు పూర్వ ముఖము లేక పశ్చిమ ముఖద్వారముతో నిర్మించబడవలెను.

**విశేషతో జలోద్గారిభూరియం పరికీర్తితా**
**పక్షద్వయగృహోపేతాః త్రింశద్వీథ్యః పకీర్తితాః 42**

నీటి వనరులు విశేషరూపముగా కలిగినది. మార్గమునకిరు ప్రక్కల గృహములు కలిగి ముప్పది వీధులు కలిగినది.

**వీథిద్వయఞ్చైకపక్షమైచ్ఛికా క్షుద్రవీధికా**
**నానాజాతిభిరాకీర్ణా మణ్డపారామసంవృతా 43**

ఈ వీధులలో ఒక్కొక్క పక్షములో రెండు వీధులు లేక క్షుద్ర వీధులు చిన్న చిన్నసందులు జనుల సౌకర్యమునకు నిర్మించబడినది. అన్ని జాతుల ప్రజలు నివసించుటకు వీలైనది ఉత్సవములకు మండపములు ఉద్యానవనములు నిర్మించినది.

**పణ్య జీవిభిరాకీర్ణా శిల్పజ్ఞై రపి భూషితా**
**ధనాఢ్య సదనోపేతా గోవాజిగణసఙ్కులా**
**వాస్తు భూమిరియం నామ్నా దేవేశ గ్రామ ఈరితః 44**

వ్యాపారులు క్రయవిక్రయములతో జీవనము చేయుచు నివసించునది అనేక విధములైన శిల్పకళలు తెలిసిన శిల్పి గణములతో శోభాయమైనది. ధనవంతుల గృహములతో కూడినది. అశ్వాది సమూహములతో కూడినదైన వాస్తు భూమిని దేవేశగ్రామమని యందురు.

**విశ్వేశ గ్రామలక్షణము :-**

**దక్షిణోత్తరగాః పఞ్చవీథ్యస్సువిపులాయది**

**ప్రాక్ప్రతీచీగతాః పఞ్చవీథ్యశ్చ క్షుద్రకోణగాః** **45**

దక్షిణ ఉత్తరదిశలకు వెళ్ళు ఐదువీధులు తగిన వెడల్పు కలిగి యున్నది. పూర్వ దిశనుండి పశ్చిమ దిశకు వెళ్ళుచున్న వీధుల కోణములలో చిన్న వీధులు కలిగినది.

**ప్రాకారేణ సమాయుక్తమైశగేహం తుమధ్యమమ్**
**వణిగ్జన సమాకీర్ణం పరిఖాద్యై స్సమన్వితమ్** **46**

గ్రామమునకు నాలుగువైపుల ప్రాకారము నిర్మింపబడినది. మధ్యభాగములో భగవాసుడైన శివుని మందిరము కలిగినది. వ్యాపారులధికముగా కలిగినది నాలుగు వైపుల కందకము త్రవ్వబడినది.

**మఠమణ్డప కూటాద్యైశ్శిల్ప శాలాదిభిర్యుతమ్**
**ద్విసహస్ర జనోపేతం యద్వాస్తు పరిగణ్యతే** **47**
**నామ్నా విశ్వేశ్వర గ్రామ కథితో విబుధోత్తమైః** **48**

సాధువులు బ్రహ్మచారుల కొరకు మఠములు, ఉత్సవ మండపములు నిర్మింపబడినది. శిఖరములతో కూడిన శిల్ప శాలలు కలది. రెండు వేలమంది ప్రజలు కలిగిన దైన గ్రామమును విశ్వేశ్వర గ్రామమని వాస్తుశాస్త్రవేత్తలు తెలిపెదరు.

**కైలాస గ్రామ లక్షణము :-**

**సముద్రతీరగాం భూమి మథవాగిరి సానుగామ్**
**వర్తులాం వాస్తు భూమిం వా చతురశ్రామథాపి వా** **49**

సముద్రపు ఒడ్డున పర్వత సానువులలో వర్తులాకారము లేక చతురస్రాకార భూమి కలిగినది.

**ఉత్తమాం భూమిమాసాద్య భవనాది కృతే శుభమ్**
**ముఖ్యమార్గయుతం ప్రాచ్యాం పరిఖావప్రయుక్తథా** **50**

ఉత్తరవైపు భూమిలో శుభభవనములు నిర్మాణము కలిగినది. ముఖ్యమార్గములు కలది పూర్వభాగములో ప్రాకార కంధకములు కలది.

**దేవతాయతనం మధ్య వాస్తుగం గోపురాన్వితమ్**
**వాపీకూపతటాకాది వారుణ్యాం కల్పితం యది** **51**

మధ్యభాగములలో దేవాలయము గోపురము కలిగినది, పశ్చిమదిశలో వాపి కూపత టాకములు నిర్మించినది.

**వణిగ్జన సమాకీర్ణం నిషదాదిభిరన్వితమ్**
**బ్రాహ్మణైస్సమతాం యాతైరన్యైశ్చ బహుభిర్యుతమ్** **52**

వ్యాపారులలతో నిండినది. అంగడులతో కూడినది బ్రాహ్మణులతో సమానమైన అన్య జాతులతో నిండినది.

**దక్షిణోత్తరగం వీథీచతుష్కం విపులం మతమ్**

**స్థలానుకూలం నిర్మాయ చోపవీథీశ్చ సర్వతః** **53**

దక్షిణము నుండి ఉత్తరము వైపుకి వెళ్ళు వీధులు, చౌరస్తాలు, విశాలముగా నిర్మించినది.నాలుగు వైపుల స్థలానుకూలముగా ఉపవీధులు చిన్న మార్గములు కలిగినది.

**ప్రాక్ప్రతీచీగతావీథీః కల్పయేత్స్వేచ్ఛయాబుధః**
**తద్వాస్తు విబుధైః ప్రోక్తం నామ్నా కైలాసనామభాక్** **54**

వీటితో పాటు పూర్వ పశ్చిమ దిశలలో జ్ఞానుల కొరకు అనుకూలముగా వీధులు నిర్మింప బడినదైన గ్రామవాస్తువును కైలాస గ్రామమని యందురు.

**నిత్యమంగళగ్రామ లక్షణము :-**

**చతుర్దిక్స్థచతుర్ద్వారం మహాగోపుర సంయుతమ్**
**మహాపథేర సంయుక్తం సర్వతః పరిఖావృతమ్** **55**

నాలుగు దిశలలో విశాలమైన ద్వారములు, పెద్దగోపురములు కలిగినది. పెద్దరాజ మార్గములు కలిగినది. నాలుగు దిశలందు కందకములు త్రవ్వబడినది.

**వీథ్యష్టక సమోపేత చతుర్భాగసమన్వితమ్**
**మఘువన్మిత్రవరుణయక్షాఖ్యాధిపసంయుతమ్** **56**

ఎనిమిది వీధులు కలిగినది. గ్రామములో నాలుగువైపుల ఎనిమిదేసి వీధులు చిన్న చిన్న సందులు కలిగినది. చౌరస్తాలో ఇంద్రమిత్ర, వరుణ, కుబేరాది ముఖ్యదేవతల మందిరములు నిర్మింపబడినది.

**సర్వభాగస్తుల్యమానా గోపవీథ్యాది కీర్తితమ్**
**హరేర్హరస్య దేవీనాం కాల్యాదీనాం రవేరపి** **57**

పొడవు వెడల్పు సమానముగా నుండి వీధులు ఉపవీధులు నిర్మింపక అన్ని భాగము లలో విష్ణు, శివ, దేవి, కాళిక, దుర్గ, సూర్య మందిరములు నిర్మింపబడినది.

**గోపురేణ సమాయుక్తం సభామణ్డపసంయుతమ్**
**తటాకాద్యైస్సమాయుక్తం భవనం మధ్య వాస్తుభాక్** **58**

గోపురములతో సుందరముగా నిర్మించిన మందిరము కలది.సభాభవనము ఉత్సవ మండపము కలిగినది. జలము కొరకు వాపీ కూప తటాకములు కలది. భవనముల మధ్యభాగములో సుందరమైన వాస్తు విధానము కలది.

**షట్ సహస్రాధికజనైః సంయుతం చ సమన్తతః**
**వణిగ్జన సమాకీర్ణం తన్తువాయాదిభిర్యుతమ్** **59**

ఆరుబజారులలో జనులు నివాసమున్నది. వ్యాపారులు వస్త్రములు నేయు సాలెవారితో కూడినది.

**గ్రామకార్యకరైస్స్వైరన్యైశ్చ బహుభిర్యుతమ్**
**నరపాలాలయోపేతం న్యాయవిత్సభయా యుతమ్**

నిర్మాణం యత్ర స గ్రామో నిత్యమఙ్గల నామభాక్ 60

ఇతి ద్వాదశ గ్రామ లక్షణమ్ !

ఈ విధముగా అన్ని కార్యములు చేయుకార్మికులు నివసించునది. రాజుమరియు రాజ్యాధి కారుల కార్యాలయములు కలది. న్యాయాలయము సభాభవనము కలిగినది. ఈ విధముగా నిర్మించిన గ్రామము నిత్యమంగళనామముతో పిలువబడును.

ఇది ద్వాదశ గ్రామలక్షణము

**శిల్ప కారుల ప్రయోగమాన లక్షణము :-**

ఇష్టికా చ శిలా దారురయః కీలాదయో౽ప్యమీ
వాస్తు కర్మణి చాన్యత్ర వస్తుసఙ్జ్ఞముదీరితమ్ 61

ఇటుకలు, రాళ్లు, కర్ర, లోహములతో నిర్మించుమేకులు, భవన నిర్మాణము నకవసరమగు మిగిలిన వస్తువులు వస్తు నామముతో పిలువ బడును.

తద్వస్తు మానయేచ్ఛిల్పీ మానదణ్డేన సర్వతః
తస్మాన్మానం శిల్పి వర్గైరవశ్యం జ్ఞేయమీరితమ్ 62

ఈ వస్తువులను కొలుచుటకు శిల్పులు మానదండమును ఎల్లప్పుడు ఉపయోగింతురు. అందువలన శిల్పులకు కొలతల గురించి సరైన జ్ఞానముండవలెను.

మానజ్ఞాన విహీనైస్తు కర్మ కర్తుం న శక్యతే
కృతశ్చ కర్మవైఫల్యం భజతే నాత్ర సంశయః 63

మాన (కొలత) జ్ఞానము లేని యెడల కార్యము సక్రమముగా జరుగదు. ప్రమాణము లేకుండ చేసిన కార్యము విఫలమగును. దీనిలో ఏ విధమైన సంశయము లేదు.

తన్మానం బహుధా ప్రోక్తం తత్జ్ఞేయం సూక్ష్మచక్షుషా
స్వర్గే లోకే మానమాదౌ గురుణా సమ్ప్రకీర్తితమ్ 64
వివిధం తచ్చ మఘవా ప్రోక్తవాన్సురసంసది
దైవేన నన్దినా తచ్చ బహుధావిష్కృతం పురా 65

ఈ మానప్రమాణమును అనేక విధములుగా తెలిపిరి. దీనిని సూక్ష్మ దృష్టితో గ్రహించ వలెను. పూర్వకాలము స్వర్గలోకములో మానప్రమాణముల గురించి దేవగురువు బృహస్పతి ఇంద్రాదులకు తెలిపెను, ఈమానజ్ఞానమును నంది దేవుడ నేక విధములుగా వివరించెను. దానిని సూక్ష్మ దృష్టితో గ్రహించవలెను. ఆ జ్ఞానమును ఇంద్రుడు అనేక విధములుగా దేవతలకు సభలో తెలిపెను. దేవతయైన నంది ద్వారా అనేక విధములుగా ఆ జ్ఞానము ఆవిష్కరింపబడినది.

తదైవ వివిధం ప్రోక్తం నారదేన మహర్షిణా
మానమేవం బహువిధం కథితం పూర్వ సూరభిః 66

మహర్షి నారదుడు ఆజ్ఞానమును వివిధ ప్రకారములుగా తెలిపెను. పూర్వ శాస్త్రవేత్తలు

మహాపురుషులు మాన జ్ఞానమును అనేక విధములుగా తెలిపిరి.

**దేవమానుష భూపాల ప్రాసాదేషు గృహేషు చ**
**మణ్డపేషు విమానేషు గోపురే తోరణేऽపి చ 67**
**సోపానేషు ప్రతోలీషు వాపీకుపాదికేషు చ**
**వివిధాసు చ శాలాసు చన్ద్ర శాలాది కాసు చ 68**
**డోలాదిషు గవాక్షేషు ఖట్వాసు ప్రతిమాసు చ**
**ఉపపీఠేషు పీఠేషు సింహవక్త్రాదికేషు చ 69**

దేవాలయము, మనుష్యాలయము, రాజభవనము,గృహము,మండపము, విమానము,గోపురము,తోరణము,సోపానములు,ప్రతోలి (దారి)వాపీకూప జాలాశయ ములు చంద్రశాలాదులు, పల్లకీలు, కిటికీలు మంచములు ప్రతిమలు,పీఠములు,ఉప పీఠములు సింహసనాదుల నిర్మాణమునకు మాన ప్రమాణమును గ్రహించి శిల్పులు నిర్మాణము చేయవలెను.

**అన్యేషు శిల్ప కార్యేసు యన్మానం తచ్చ యోజయేత్**
**మానాభావే క్రియాదీనాం న శోభా న బలాదికమ్ 70**

వీటితో పాటు శిల్పులకు కావలసిన వివిధ మానములను గ్రహించవలెను. మానప్రమాణము లేక నిర్మించిన వస్తువులు సుందరముగానుండవు ఎక్కువ కాలము స్థిరముగా నిలబడవు.

**ద్రవ్య నాశశ్చాపయశో భవత్యేవ న సంశయః**
**తస్మాన్మానం శిల్పివర్గైరవశ్యం జ్ఞేయమీరితమ్ 71**

మాన జ్ఞానము లేకుండ చేయు శిల్ప కార్యము ద్రవ్యనాశనమును కలిగించును.శిల్పి గౌరమునకు భంగము కలుగును. దీనిలో ఏ సంశయములేదు. అందువలన శిల్పులు మానవిషయమును గూర్చి తప్పక అవగాహన కలిగి యుండవలెను.

**అంగుళాదిమాన లక్షణము :-**

**పరమాణ్వాదిమానన్తు ప్రసిద్ధం సురసంసది**
**నగ్రాహ్యం నాపి విజ్ఞేయం మానవైస్తు కదాచన 72**
**తస్మాన్మానవమానన్తు ప్రోచ్యతే ఫలదాయి తత్**
**శాలీవ్రీహిస్తు సర్వత్ర సిద్ధమానోదయో మతః 73**

పరమాణువు నుండి ప్రారంభమగు మానప్రమాణము దేవతల సభలలో ప్రసిద్ధి పొందినది. దానిని సామాన్య మానవులు ఎప్పుడు అర్థము చేసికొనలేరు. అందువలన మానవుల కొరకు ఫలదాయికమైన మానము తెలుపబడుచున్నది. శాలిధాన్యము వ్రీహిధాన్యములు అన్నిదేశములో సమానమైన కొలతల కుపయోగపడుటకు తీసికొన బడినవి. అందువలన ఈ ధాన్యమానములు ప్రసిద్ధమైనవి.

**త్రైవ్రీహిభిస్త్రిభిర్యుక్త మఙ్గులం మానవం మతమ్**
**ద్వాదశాఙ్గుల సంయుక్తో వితస్తిరభిధీయతే** 74

మూడు వ్రీహి ధాన్యపుగింజల కొలతను ఒక అంగుళముగా మానవ మానములో తెలుపబడెను. అటువంటి పన్నెండు అంగుళములు ఒక వితస్తియగును.

**వితస్తి ద్వయ సంయుక్తం హస్త మానముదీరితమ్**
**హస్తమాన ద్వయోపేతో ధనుర్ముష్టిరితీరితా** 75

రెండువితస్తులు ఒక హస్తమగును. రెండు హస్తముల ప్రమాణము ధనుర్ముష్ఠి యని తెలుపబడును.

**ధనుర్ముష్టి ద్వయోపేతో దణ్డ ఇత్యభిధీయతే**
**దణ్డద్వయేన సంయుక్తో నృపదణ్డ ఇతీరితః** 76
**నృపదణ్డ ద్వయోపేతో బ్రహ్మదణ్డ ఇతి స్మృతః**
**ఇత్యాది బహుధా మానం శాస్త్రేషూక్తం మనీషిభిః** 77

రెండు ధనుర్ముష్టులు ఒక దండమగును. రెండు దండములు ఒక నృపదండము. రెండు నృపదండములు ఒక బ్రహ్మదండమగును. ఈ విధముగా అనేక విధములైన మానములు శాస్త్రములలో పండితుల ద్వారా తెలుపబడినవి.

**మాన ప్రమాణ పట్టిక**

| | |
|---|---|
| 3 వీహి ధాన్యముల పొడవు | – 1 అంగుళము |
| 12 అంగుళములు | – 1 వితస్తి |
| 2 వితస్తులు | – 1 హస్తము |
| 2 హస్తములు | – 1 ధనుర్ముష్టి (గజము) |
| 2 ధనుర్ముష్టులు | – 1 దండము |
| 2 దండములు | – 1 నృపదండము |
| 2 నృపదండములు | – బ్రహ్మదండము |

**దారుణా పట్టవస్త్రేణ లోహైర్వా వల్కలాదిభిః**
**మానసూత్రమిదం కార్యం శిల్పిభిశ్శాస్త్ర పారగైః** 78

కర్ర, పట్టిక, వస్త్రములమానము, లోహాదిధాతువుల మానము, త్రాడు మున్నగువాటి కొలతలు,శాస్త్రపారంగతులైన శిల్పులు తెలిసికొని తమ కార్యములను నిర్వహించ వలెను.

**వివిధ మానదండ నిర్మాణములు :-**

**బేరనిర్మాణకార్యేషు ధనుర్ముష్టిరుదీరితా**
**విమానే దేవపీఠేషు వహ్ని శాలాదిమాసు చ** 79
**హస్త మానస్తు సంయోజ్యం కార్యజ్ఞైశ్శిల్పినాం వరైః**

మూర్తుల నిర్మాణములలో ధనుర్ముష్టిమానమునుపయోగించవలెను. విమానము, మందిర ప్రాసాదాదులలో దేవపీఠములలో,అగ్నిశాలాది ప్రముఖ కార్యములలో శిల్పులు హస్తమానమునుపయోగించవలెను.

**దణ్డేన మానయేద్ గ్రామనగరాదీన్నృపేణ వా 80**
**ఘణ్టాపథశ్చ శృఙ్గాటం చత్వరం మానవం గృహమ్**
**నిషద్యాం విపణిం మార్గశాలాం సస్యక్షితిం తథా 81**
**దణ్డేన క్ష్మాపదణ్డేన మానయేచ్ఛిల్పకోవిదః**

గ్రామనగరముల నిర్మాణము నృపదండమానముతో చేయబడును. రాజమార్గము, నడిచే మార్గము,నాలుగు వీధుల కూడలి మనవగృహము, దుకాణము, సంత మార్గశాల (ధర్మశాల) ధాన్యశాల, వ్యవసాయ భూమిని కొలుచుటకు శిల్పిలు దండములేక రాజ దండము నుపయోగింతురు.

**పుష్కలం గ్రామమానశ్చ గిరిదుర్గవనాని చ 82**
**తరఙ్గిణీం తటాకఞ్చ నృపప్రాసాదకస్తథా**
**ఉపకార్యఞ్చ వివిధామవరోధాంశ్చ శిల్పిరాట్ 83**
**మానయే నృపదణ్డేన సర్వవాస్తు ప్రమాణవిత్**

పెద్ద గ్రామముల కొలత, పర్వతములపై నిర్మించు దుర్గముల కొలత వనముల కొలత, నావ, జలాశయము రాజభవనము మున్నగు వివిధ విధములైన నిర్మాణ కార్యముల కొలతలకు శిల్పి నృపదండమునుపయోగించవలెను.

**మండకాదిగ్రామవీధుల మానము.**

**మణ్డగ్రామ వీథీనాం దైర్ఘ్యం దణ్డశతం భవేత్**
**దణ్డద్వయేన వైశాల్యఞ్కథితం శాస్త్రపారగైః 85**

మండకసంజ్ఞక గ్రామ వీధి పొడవు వందదండములుండును. దాని వెడల్పు రెండు దండముల ప్రమాణముండునని శాస్త్రవేత్తలు తెలిపిరి.

**ప్రస్తర గ్రామవీథ్యస్తు శతద్వయసమన్వితాః**
**సార్ధదణ్డద్వయేనైవ వైపుల్యమిహ కీర్తితమ్ 86**

ప్రస్తర నామక గ్రామవీథి ప్రమాణము రెండువందల దండములుండును. దాని వెడల్పు రెండున్నర దండములుండవలెను.

**బాహులీకగ్రామవీథ్యో ద్విశతాధికదైర్ఘ్యగాః**
**దణ్డత్రయేణ వైపుల్యం తచ్చప్రోక్తం బుధోత్తమైః 87**

బాహులీక గ్రామ వీధుల పొడవు రెండువందల దండములకన్న అధికముగా నుండును. దాని వెడల్పు మూడు దండముల ప్రమాణముండునని విద్వాంసులు తెలిపిరి.

**పరాకగ్రామ వీథ్యాస్తు దైర్ఘ్యం పఞ్చశతం మతమ్**

**దణ్డత్రయేణ వైశాల్యం కథితం శాస్త్రకోవిదైః 88**

పరాకనామక గ్రామవీధి పొడవు ఐదువందల దండములుండును. దాని వెడల్పు మూడు దండముల ప్రమాణముండునని శాస్త్రకోవిదులు తెల్పిరి.

**చతుర్ముఖే పూర్వముఖే యాశ్చ వీథ్యః ప్రకీర్తితాః**
**తాసాం దైర్ఘ్యం పఞ్చశతం మానముక్తం మనీషిభిః 89**
**దణ్డత్రయేణ వైశాల్యముపవీథ్యస్త్రిదణ్డకాః**
**మఙ్గలగ్రామవీథీనామపి తత్కీర్తితం బుధైః 90**

చతుర్ముఖ పూర్వముఖ గ్రామముల వీధుల పొడవు ఐదు వందల దండముల ప్రమాణముతో నుండవలెనని శాస్త్రవిదులు తెలిపిరి.వెడల్పు మూడు దండములని తెలిపిరి. ఉపవీధులు సందులు కూడ మూడుదండముల వెడల్పుతో నుండును. మంగళ నామక గ్రామ వీధుల పొడవువెడల్పులను కూడ పండితులు తెలిపిరి.

**విశ్వకర్మ గ్రామవీధి దైర్ఘ్యం షట్శతదణ్డకమ్**
**సార్ధదణ్డత్రయం మానం వైపుల్యం తు నిగద్యతే 91**

విశ్వకర్మ నామక గ్రామపువీథి పొడవు ఆరువందల దండములు వెడల్పు మూడు దండములుండును.

**దేవేశ గ్రామవీథీనం దైర్ఘ్యం పఞ్చశతం మతమ్**
**దణ్డత్రయేణ వైపుల్యం తన్న్యూనాః క్షుద్రవీథికాః 92**

దేవేశ నామక గ్రామపువీధి పొడవు ఐదువందల దండములు వెడల్పు మూడు దండములు, చిన్న వీధుల ప్రమాణము వీటి కన్న చిన్నవిగా నుండును.

**విశ్వేశ గ్రామ వీథీషు తదేవోక్తం మనీషిభిః**
**కైలాస గ్రామవీథీనాం దైర్ఘ్యం సప్తశతం మతమ్ 93**
**వైపుల్యన్తు చతుర్దణ్డమానయుక్తం మనీషిభిః**
**నిత్యమఙ్గల వీథీనామపి తన్మానమీరితమ్ 94**

విశ్వేశ నామక గ్రామవీధి ప్రమాణము విద్వాంసుల ద్వారా తెలుపబడినది. కైలాస నామక గ్రామపు వీధి ఏడు వందల దండముల పొడవు నాలుగుదండముల వెడల్పు కలిగియుండవలెనని విద్వాంసుల మతము నిత్యమంగళ గ్రామమపు వీధుల మానము ముందు తెల్పినవిధముగా నుండవలెను.

**ఇతి విశ్వకర్మప్రణీతే విశ్వకర్మవాస్తుశాస్త్రే గ్రామలక్షణ**
**కథనం నామ సప్తమోఽధ్యాయః**

**విశ్వకర్మ ప్రణీతమైన విశ్వకర్మ వాస్తు శాస్త్రములో గ్రామ**
**లక్షణ కథన నామక సప్తమాధ్యాయము.**

## 8. ఖేటాది లక్షణ కథన నామక అష్టమాధ్యాయము

**ఖేటాది లక్షణము :-**

**లోకరక్షాకరైః పూర్వనారదేన ప్రచోదితైః**
**అతీన్ద్రియజ్ఞైర్మునిభిర్ధర్మ త్రాణపరాయణైః** 1
**బ్రాహ్మణాః క్షత్రియా వైశ్యాశ్శూద్రాశ్చత్వార ఇత్యభీ**
**విభక్తా జాతి భేదేన తథాన్యైరపి లక్షణైః** 2

పూర్వకాలము లోకరక్షాకరుడైన నారదుని ద్వారా ప్రేరేపింపబడి అతీంద్రియజ్ఞాన సంపన్నులు ధర్మశాస్త్ర పరాయణులైన మునులు వారి జాతి లక్షణములననుసరించి బ్రాహ్మణ, క్షత్రియ వైశ్య, శూద్రులనునాలుగు వర్ణములుగా విభజించిరి.

**చాతుర్వర్ణ్యస్థితిః సమ్యగ్రక్షితా సకలైరపి**
**గురుదేవార్చనపరైర్నిర్దోషైర్విజితేన్ద్రియైః** 3

గురుదేవులను దేవతలను పూజించుటలో నిమగ్నమైనవారు దోషములేనివారు జితేంద్రియులైన ప్రజలు నాలుగు వర్ణముల వ్యవస్థకు రక్షణ కలిగించిరి.

**సద్వంశ్యాః స్థపతి శ్రేష్ఠాస్తక్షకా మనువంశజాః**
**మయస్య తనయాః సూత్ర ధారిణస్త్వష్టవంశజాః** 4
**శాస్త్రపారజ్ఞతాస్సర్వే చేమే భూమ్యాం హితైషిణః**
**పుత్రాదీన్ జనయామాసుస్తత్ర తత్ర సహస్రశః** 5

నా (విశ్వకర్మ) వంశము వారు స్థపతిశ్రేష్ఠులు, మనువంశము వారు తక్షక శిల్పులు మయుని తనయులు సూత్రధారులు, త్వష్టవంశపు వారు - వర్ధకులు - వీరందరు శాస్త్రమును తెలిసినవారు. భూమికి హితమును గూర్చువారు. వారి వంశములో వేలకొలది పుత్రులు జన్మించిరి.

**తత్కృతం తు క్రియాజాలం త్రిషులోకేషు విశ్రుతమ్**
**గతేషు బహుకాలేషు తేషు మృణ్యేషు భూతలే** 6
**బ్రాహ్మణాద్యా నరాస్సర్వే కామక్రోధవశజ్గతాః**
**అగమ్యాగమనోత్సాహాద్భేజిరే బహుపాతకమ్** 7
**పాతకాద్ బుద్ధిహీనాస్తే రౌరవం నరకం యయుః**
**తజ్జాతా బహుధా లోకే జనాః సజ్కీర్ణజాతయః** 8

వారివలన శిల్పశాస్త్ర విశిష్టత మూడు లోకములలో ప్రసిద్ధి పొందినది. చాలకాలము నకతడు దివంగతుడైన తర్వాత బ్రాహ్మణాదులు కామక్రోధములకు వశమైనారు. వ్యభిచార యుక్త మార్గముల ప్రయాణించి ఉత్సాహవంతులై అనేక పాపములలో మునిగిపోయిరి.

ఆ పాపముల కారణమున బుద్ధిహీనులై రౌరవాది నరకములను పొందిరి. దానివలన అనేకమైన సంకరజాతులుత్పన్నమైనవి.

**సంకీర్ణజాతినామములు – వారి కార్యములు :–**

**కరణోగ్రో మాగధశ్చ వైదేహో రథకారకః**
**వృషలః కుమ్భకారశ్చ మాలాకారశ్చ చర్మకృత్ 9**

వర్ణసంకరము వలన అనేక జాతులుత్పన్నమైనవి ఉగ్ర–వార్తలనందించువారు, మాగధ–ప్రభాతసమయమును తెలుపువారు, వైదేహ–అంతఃపురములో నుండు కంచుకి, కుమ్మరి మాలాకార–మాలి, చర్మకార–చెప్పులు కుట్టేవారు.

**లోహకార స్వర్ణకారశ్శఙ్ఖకారస్తథైవచ**
**తన్తువాయాశ్చ పాలాకా గోపాలా భారవాహినః 10**

వీరేకాక కమ్మరి, కంసాలి, శంఖకారులు, బునకరులు (బట్టనేసేవారు) పాలాకులు (రక్షకులు) చిత్రకారులు, గోపాలురు, భారవాహులు (బరువులుమోసేవారు) త్పన్నమైనారు.

**వాగురాజీవినో వ్యాధా భృతకాశ్చ కిరాతకాః**
**శబరాశ్చ పులిన్దాశ్చ చోరా మార్దఙ్గికాస్తథా 11**
**కుశీలవాశ్చారణాశ్చ శౌణ్డికాశ్చ నటాస్తథా**
**రజకా ముణ్డినశ్చాన్య ఏతే సఙ్కీర్ణజాః 12**

వాగురాజీవులు – వలతో మృగములను చేపలను పట్టేవారు. వ్యాధులు–పక్షులను పట్టేవారు,సేవకులు, కిరాతులు–వేటాడేవారు, శబరులు–పొలములోనికి వచ్చు మృగమును వేటాడువారు, పులిందులు–అడవిజాతులు, చోరులు, మార్దంగికులు–మద్దెలవాయించి నాట్యము చేయువారు,గాయకులు చారుణులు–వార్తలను చేరవేయువారు, శౌండికులు–మద్యమునమ్మువారు నటులు, రజకులు–చాకలివారు, ముండినులు –మంగలివారు, గజపాలురు, అశ్వపాలురు–ఇత్యాదిగా అనేకవిధములైన సంకర జాతులను గూర్చి తెలుపబడెను.

**సదాచారవిహీనైస్తైస్సర్వైశ్చ కరణాదిభిః**
**లోకోపకారం బహుధా కర్తుం వ్యవసితా నృపాః 13**

ఈసంకీర్ణ జాతులు సదాచార విహీనులగుట వలన లోకోపకార దృష్టితో రాజులు వారిని వేరు వేరు స్థలములలో జీవించుటకు తగిన ప్రయత్నము చేసిరి.

**మునీనాముటజం నిన్యుస్తానుపాయైస్సహస్రశః**
**పరావరవిదస్తే చ మనుయో లోకరక్షకః 14**

మునుల కొరకు పర్ణశాలలను అనేక విధములుగా నిర్మించవలెను. పరావిద్యను తెలిసిన మునులు లోకమునకు రక్షకులగుదురు.

**అనుగృహ్యాచ తాన్సర్వాం స్తేషాం మోహం న్యపోహ్యా చ**
**శాస్త్రం బహువిధఙ్కృత్వా క్రియాశ్చాధ్యాపయచ్ఛనైః 15**

సమస్త సంకీర్ణ జాతులను మోహ జాలమునుండి విడిపించుటకు మునులు అనేక శాస్త్రములను రచించెను. వారు సరియైన మార్గములో నడుచుటకు తగిన శిక్షణనిచ్చెను.

**మునిప్రసాదనాత్తేషాం మతిరౌజ్వల్యభాగభూత్**
**తథా ధిషణయా తే తు క్రియాదౌ పాటవం గతాః 16**

మునుల దయ వలన వారి బుద్ధి వికసించినది. దాని వలన వారు తమ కార్యములను నిర్వహించుటలో సమర్థులైనారు.

**తదాప్రభృతి లోకేస్మిన్నృపాది బహుమానతః**
**క్రియాకౌశలవన్తశ్చ బభూవుః కీర్తిశాలినః 17**

అప్పటినుండి వారు రాజ మహారాజులవలన అనేక బహుమానములను పొందిరి. వారినైపుణ్యముతో కళాకారులై కీర్తినార్జించిరి.

**కేచిచ్చక్రూ రాజసేవాం కేచిదాసశ్చ చిత్రకాః**
**కేచిత్సూక్ష్మధియా మాన్యాస్థపతేర్లక్ష్యభాసురాః 18**

కొందరు రాజకీయసేవకులు, కొందరు చిత్రకారులు–శిల్పకారులైరి కొందరు తమ సూక్ష్మబుద్ధివలన స్థపతులుగా గౌరవమును పొందిరి.

**కేచిన్మాన్య క్రియాశక్తిం ప్రాప్య ధర్మపరాయణాః**
**అన్యేచ (గోరక్షాః) కేచిద్వాజివారణ రక్షకాః 19**

కొంత మంది కళా నైపుణ్యముతో ధర్మపరాయణులైరి కొందరు శిల్పజ్ఞానులు, కొందరు గోపాలురు, అశ్వగజశిక్షకులైరి. ఈ విధముగా వారు అనేక కార్యములలో నైపుణ్యమును పొందిరి.

**ప్రథమ ఖేట లక్షణము :–**

**ఖేటస్య వాస్తు భూమిస్తు ప్రాయః కాననమధ్యగా**
**శబరైశ్చ పులిన్దైశ్చ సంయుతా మాంసజీవిభిః 20**
**పర్ణగేహాన్వితా విష్వగథ వేష్టికగేహభాక్**
**ఏకాదిదశవీథ్యన్తాః క్షుద్రవీథ్యస్సమన్తతః 21**

మొదట ఖేట లక్షణము తెలిపెదను. ఖేటకభూమి వనమధ్యములో నుండును. అక్కడశబరపులిందాకి మాంసాహారులు నివసింతురు వీరిగృహములు గడ్డితో వెదురుతో నిర్మించబడును.విశ్వగథులు (అన్ని చోట్లకు తిరిగేవారు) పర్ణశాలలను నిర్మించు కొందురు. ఈ ఖేటకములలో ఒకటి నుండి పది వరకు వీథులుండును.

**ద్వితీయ ఖర్వట లక్షణము :-**

**వాస్తుభూమిః ఖర్వటస్య నదీతీరగతామతా**
**రసాల సాలమకులైస్త్రింత్రిణీవేణుపాటలైః 22**
**కదమ్బై ర్నారికేలైశ్చ శ్రీపర్ణైస్తిలకైరపి**
**ఛాయావృక్ష సమాకీర్ణా నిష్కుటారామ సంవృతా 23**

రెండవ ఖేటక వాస్తుభూమి నదీతీరములలో నుండునని తెలిపెను. వరిపొలముతో పాటు వకులము, చింత వెదురు,కదంబము (కడిమచేట్టు) కొబ్బరి, శ్రీపర్ణము, తిలకము మున్నగు నీడ నిచ్చు వృక్షములు కలిగినదై నాలుగు వైపుల విహరించుటకు సుందరమైన ఉద్యానవనము కలిగినదై యుండవలెను.

**దశాది వింశద్వీథీభిరావృతా చ సమన్తతః**
**శతగేహా ముఖ్యవీథీ తన్మధ్యే కాలికా గృహమ్ 24**

ఆభూమిలో పది నుండి ఇరువది వీధులు నిర్మించవలెను.వందగృహాము లుండి గ్రామము మధ్యలో ప్రధాన వీధిఉండి దాని మధ్యభాగములో కాళికాదేవి మందిర ముండవలెను.

**వాగురాజీవిభిశ్చాన్యైర్భృతకైశ్చ కృషీవలైః**
**మదిరాగేహసంయుక్తా విపణ్యాదిభిరావృతా 25**

వాగురాజీవులు (వలతో జంతువులను పట్టుకోనువారు) సేవకవృత్తి చేయువారు వ్యవసాయదారులు నివాసముండవలెను అక్కడ మద్యపు దుకాణములు వ్యాపారము చేయుటకు తగిన దుకాణములున్న అది ద్వితీయ ఖర్వట లక్షణమగును.

**తృతీయ పల్లీగ్రామలక్షణము :-**

**వనమధ్యజ్గతా వాపి గిరిసానుసమీపభాక్**
**ఆరామభూమధ్యగతా పల్లీభూమిస్తు సౌఖ్యదా 26**

పల్లీగ్రామము వనమధ్యములో, పర్వతముల సమీపమున నుండును మధ్య మధ్యలో ఉద్యాన వనముండి సుఖప్రదముగానుండును.

**మధూకైస్త్రింత్రిణీభిశ్చ రసాలైర్నారికేలకై ః**
**పనసైశ్చ శిరీషైశ్చ సంవృతా చ సమన్తతః 27**

మధూకము (తాడిచెట్టు,ఇప్పచెట్టు) చింత, మామిడి, నారికేళ వృక్షములధికముగా నుండ వలెను. పనస, శిరీష వృక్షములు నాలుగు వైపులవిస్తరించి ఉండవలెను.

**సజ్కీర్ణా బహుభిర్వర్ణై ర్మేషగోవాజిరక్షకైః**
**దశాదివింశద్వీథిభిస్సంయుతా చ సమన్తతః 28**

ఆగ్రామములో వివిధజాతుల జనులు నివసించవలెను.గో అశ్వపాలకులు రక్షకులు నివసించవలెను.పది నుండి ఇదువది వీధులుండవలెను.

**వాపీ కూపాదిభరితా విపణ్యా క్షుద్రయాయుతా**
**సహస్రజనసఙ్కీర్ణా పల్లీ భూమిరితీరితా** **29**

నీటి కొరకు వాపీ కూపములు, వ్యాపార కేంద్రములు దుకాణములుండవలెను పల్లీ గ్రామములో సుమారుగా వేయిమంది నివసించవలెను.

**చతుర్థ ఘోషగ్రామము :-**

**ఘోషభూమిశ్శైవలినీ తీరభాగ్వావనాన్త భాక్**
**గిరిసానుగతా వాపి సర్వకాలేషు సౌఖ్యదా** **30**

ఘోషగ్రామము నదీతీరములోగాని వనమునకు చివరిభాగమునందు గాని పర్వత సానువుల (సమభూభాగము) యందుగాని ఉండును. ఇది అన్ని సమయములలో సుఖ ప్రదముగా నుండును.

**వానీరవిల్వ కున్దాద్యైర్మాలత్యాదిభిరన్వితా**
**చూతాది ఫలవృక్షైశ్చ సర్వతస్తు సమావృతా** **31**

వానీరము (ప్రబ్బలిచెట్టు) బిల్వము (మారేడు) కుందము, మాలతిమున్నగు పుష్పముల వృక్షములతో కూడియుండును కొబ్బరి,పనస,మామిడి మున్నగు ఫలవృక్షములు నాలుగు వైపుల ఫలములతో నుండును.

**సస్యభూమ్యావృతా విష్వక్సుఖగ్రాహ్యజలాన్వితా**
**ద్వాత్రింశద్వీథికోపేతా క్షుద్ర వీథ్యుపవీధియుక్**
**గోభిర్గోపాలకైశ్చాపి సర్వతస్సంవృతా శుభా** **32**

నాలుగు వైపుల వ్యవసాయపుభూమి ఉండును నాలుగు వైపుల సమృద్ధిగా జల ముండును. ఈగ్రామములో 32 వీధులు, చిన్నవీధులు, సందులు ఉండును. అన్నివైపుల గోవులతోకూడిన గృహములు శుభమును కలిగియుండును.

**ఆభీరగ్రామ లక్షణము :-**

**ఆభీరభూశ్శైవలినీతీరభాగ్వా వనాన్తభాక్**
**సర్వసూక్ష్మ సికతా పుష్పగన్ధాధ్యగన్ధినీ** **33**
**మణ్డలాఖ్యతృణైర్ఘాసై రన్యైశ్చబహుభిర్యుతా**
**నారికేలరసాలాది ఫలవృక్షైస్సమన్వితా** **34**

ఆభీరగ్రామము నదిఒడ్డున లేక వనమునకు చివరిభాగములో నుండును. ఈభూమి లోనిమట్టి సూక్ష్మమైన ఇసుక రేణువులతో కూడి యుండును. ఈ భూమిలో పుష్ప గంధము తో కూడిన వృక్షములుండును మండలనామము కలిగిన గడ్డి, కొబ్బరి, మామిడి మున్నగు ఫలవృక్షములుండును.

**సర్వతోహస్తతోయాఢ్యా భూమిరేవం విధామతా**

**త్రింశద్వీథియుతాం క్షుద్రవీథియుక్చ సమన్తతః** 35

ఈ భూమిలో హస్తములోతులో నీరుసమృద్ధిగా నుండును. నాలుగువైపుల ముప్పది వీధులు, చిన్నవీధులు, చిన్నమార్గములుండును.

**వాపీకూప తటాకాద్యైరన్వితా సుఖదాయినీ**
**గ్రామదేవ్యాలయోపేతా వారుణ్యాం దిశికాలికా** 36

వాపీ కూపములు తటాకములతో సుఖవంతముగా నుండును. వాటిలో గ్రామదేవతల మందిరములు పశ్చిమదిశలో కాళికాదేవి మందిరముండును.

**గోపనాథస్య సదనమథవా నృపమన్దిరమ్**
**కారయేన్మధ్య భాగేఽస్యా నిషధాదీంశ్చ సర్వతః**
**గోపాల భవనాధిక్యం గవామపి చ కీర్తితమ్** 37

ఆభీర గ్రామములో గోపనాథుల (గొల్లవారు) భవనములుండును. రాజ మందిర ముండును. మధ్యభాగములో నిషధా (సంత)దులుండును. వ్యాపారము చేయుటకు నాలుగు వైపులదుకాణములుండును. ఇక్కడ గొల్లవారి భవనములధికముగానుండును. గోవులుకూడ ఉన్నతమైనవై కీర్తింపబడును.

**నిగమాదిసప్తవిధ నగరలక్షణము :-**

**ఆద్యస్తు నిగమః ప్రోక్తస్కన్ధావారీ ద్వితీయకః**
**ద్రోణకస్తు తృతీయస్స్యాచతుర్థః కుబ్జకోమతః** 38
**పట్టణం పఞ్చమం షష్ఠశ్శివిరస్తు ప్రకీర్తితః**
**(ఇత్థంనగరా) చారస్సప్తమో వాహినీముఖః** 39
**నిగమాదినగర్యస్తు నృపభోగ్యా ఉదీరితాః**

నిగమాదినగర లక్షణములు తెలుపబడును దీనిలో మొదటిది నిగమము, రెండవది స్కంధావారము, మూడవది దోణకము, నాల్గవది కుబ్జకము ఐదవది పట్టణము, ఆరవది శిబిరము, ఏడవది వాహినీముఖము ఈ నిగమాదినగరములు రాజులనివాసమునకు భోగవిలాసములకు నిర్మింపబడును.

**నిగమనగర లక్షణము :-**

**వనమధ్యగతోవాపి గిరిసానుగతోఽపివా** 40
**సదాతోయాతీరభాగ్వా రక్షకైరభిసంవృతః**
**నిగమో దుర్గసంయుక్తో వప్రే ణాపి సమావృతః** 41

నిగమ లక్షణము-వనములమధ్యలో పర్వతముల సమీపములో నదుల ఒడ్డున రక్షకులతో కూడిదుర్గముండును దీనికి నాలుగువైపుల మట్టితో కట్టిన ప్రాకారముండును.

**చతుర్దిక్షుచతుర్ద్వారే మహామార్గాయుతో భవేత్**
**పీఠాధిష్ఠానసద్వప్రగోపురాదిసమన్వితః** 42
**ప్రాక్ప్రతీచీప్రతోల్యస్తు చత్వారింశత్ప్రకీర్తితాః**

నాలుగు దిశలలో నాలుగు ద్వారములుండి మహామార్గములతో కూడియుండును. రాజ కార్యాలయములు,పరకోటలు గోపురముల నిర్మాణముండును.

**దక్షిణోత్తరగా వింశద్వీథ్యో దణ్డ త్రయాయతాః** 43

**ఉపవీథీః క్షుద్రవీథీః కారయేద్బహుసఙ్ఖ్యకాః**
**వాస్తు భూమధ్యదేశే తు తుఙ్గం భూపాలమన్దిరమ్** **44**

దక్షిణము నుండి ఉత్తరమువైపుకి ఇరువది వీధులు మూడేసి దండముల వెగల్పు తోనుండును, వీటితో పాటు ఉపవీధులు చిన్నవీధులు నిర్మించబడునునగరపు మధ్యలో ఎత్తుగానున్న ప్రదేశములో రాజ భవనముండును.

**రాజకార్య కరైరన్యైః పురకార్యకరైర్యుతః**
**విపణ్యాది సమోపేతో న్యాయశాలాదిభిర్యుతః** **45**

రాజ ప్రాసాదములో రాచకార్యములు చేయు అధికారులు,నగరకార్యములను చేయుశ్రామికులు శిల్పుల గృహములు,వ్యాపారముచేయువారి గృహములు న్యాయా లయములుండును.

**నానా జాతి జనాకీర్ణో వారుణ్యాం దేవగేహభాక్**
**తుఙ్గై స్సౌధైరుపేతోఽయం కథితో నిగమో బుధైః** **46**

వివిధ జాతుల ప్రజలు అక్కడ నివసింతురు. పశ్చిమదిశలో దేవాలయము నిర్మింపబడి యుండును.ఎత్తైనభవనములు కలిగిన ఈనగరమును జ్ఞానులు నిగమ నామముతోపిలిచిరి.

**స్కంధావారలక్షణము :-**

**రణాఙ్గణాన్నివృత్తస్య రాజ్ఞస్సేనానివేశనమ్**
**స్కన్ధావారా ఇతి ప్రోక్తశ్శిల్పశాస్త్రవిశారదైః** **47**

యుద్ధములో శత్రుసేనలపై విజయమును పొందిన తర్వాత సైనికులు నివాసముండు స్థలమును శిల్పశాస్త్రజ్ఞులు స్కంధావారమని తెలిపిరి.

**గిరిపార్శ్వగతా భూమిరథవా గిరిమధ్యభాక్**
**మహారణ్యస్య మధ్యస్థా దృఢ దుర్గసమన్వితా** **48**

ఈ స్కంధావారమునకుపయోగపడు భూమి పర్వతపు పార్శ్వ భాగములందుండవలెను. లేని యెడల పర్వతముల మధ్యలోనుండవలెను. పెద్దదైన స్కంధవారమును వనప్రదేశ ములో నుంచవలెనన్న, దగ్గరలో పర్వతప్రదేశము లేకున్న దుర్గమును నిర్మించి దానిలో సైన్యమును సురక్షితముగా నుంచవలెను.

**రాజ్ఞస్సేనాపతేస్సౌధైరన్వితో దక్షిణే స్థలే**
**దృఢైకద్వార సంయుక్తా నిషిద్ధాన్యజనా తథా** **49**

ఆ స్కంధావారపు దక్షిణభాగములో సైన్యాధిపతి ముఖ్యాలయముండవలెను. దానికి దృఢమైన ఒకద్వారమును నిర్మించవలెను. ఆయుధముల రక్షణ కొరకు నాలుగు వైపుల దృఢమైన గోడను నిర్మించవలెను.

**ద్రోణక నగరము :-**

**ద్రోణకస్తు మహీపేతుస్సదనేన విరాజితః**
**పూర్వవద్వప్రసంయుక్తో గోపురేణ సమన్వితః** **51**

ద్రోణక నగరములో రాజు నివాసగృహమును నిర్మించవలెను. ఆ భవనము దృఢమైన గోడలతో గోపురములతో నిర్మించవలెను.

**చతుర్దిక్షు చతుర్ద్వారోఽథవా ద్వారద్వయాన్వితః**

**ఆరామైర్నిష్కుటైశ్చాపి కుల్యాభిరాభిసంవృతః** **52**

ద్రోణక నగరములో నాలుగువైపుల నాలుగు ద్వారములుండును. విశేష పరిస్థితులలో రెండు ద్వారములు కూడ నిర్మించవచ్చును దీనిలో విశ్రాంతి కొరకు ఉద్యాన వనములు నీటి ప్రవాహములు నిర్మించవలెను.

**కృషీవలాదిసంయుక్తస్సస్యక్షేత్రసమావృతః**
**ధనధాన్య సమృద్ధానాం సదనైర్బహుభిర్యుతః** **53**

వ్యవసాయదారులకొరకు నాలుగు దిక్కులందు తగిన వ్యవసాయ భూమి ఉండవలెను. ధనధాన్యసమృద్ధికలిగి అనేక విధములైన భవనములతో నుండవలెను.

**దశతిర్యద్వీథికాస్స్యుః పఞ్చాశద్దీర్ఘవీథికాః**
**మఠమణ్డపసంయుక్తో వాపీకూపాదిభిర్యుతః** **54**

అనేక విధములైన చిన్నచిన్న వీధులు కనీసము ఏబది రాజమార్గములుండును వీటిలో అనేక మఠములు మండపములుండును. నీటి కొరకు బావులు కూపాదుల నిర్మాణములుండును.

**శివహర్మ్యసమేపేతో మధ్యభాగే౽థ వారుణే**
**బ్రాహ్మణ్యాదిచతుర్వర్ణైరన్వితో రాజసేవకైః** **55**

నగరమధ్య భాగములో లేక పశ్చిమదిశలో శివాలయముండును బ్రాహ్మణ్యాది నాలుగు వర్ణములు రాజ సేవకుల నివాసములుండును.

**దుర్గేణ సంయుతః కుబ్జో విశాలస్థల భాజ్బతః**
**నృపగేహన్తు దశభిర్భాగేనైకేన కారయేత్** **56**

కుబ్జనగరము విశాలభూభాగములో కోటతో కూడియుండును. ఈభూభాగమును పదిభాగములు చేసి ఒక భాగములో రాజ భవనమును నిర్మించవలెను.

**ఏకాననస్తు కౌబేర్యా కల్పయేచ్ఛిల్పకోవిదః**
**వైశ్యసంఖ్యాధిక్యవచ్చ పణ్యవీథీభిరావృతః** **57**

శిల్పులకొరకు కుబ్జనగరములో ఉత్తరదిశలో ఒక ముఖ్య ద్వారమును నిర్మించవలెను. వ్యాపారులు వ్యాపారముచేయుటకు పణ్యవీధుల నిర్మాణముండవలెను.

**ఉదీచ్యమథ వారుణ్యాన్దేవతాయతనం శుభమ్**
**పురకార్యకరైస్సర్వైరన్వితశ్చ సమన్తతః** **58**

ఉత్తర పశ్చిమభాగములలో దేవతలకు సుందరమైన మందిరములు నిర్మించిన శుభముకలుగును. నగరమునకుపయోగపడు కార్మికులు శిల్పులు మున్నగు వారు నివాసముండవలెను.

**రాజీవీథీద్వయోపేతః ప్రాదక్షిణ్యప్రమాణతః**
**ప్రతోలికాభిర్బహ్వీభిర్వీథీభిరభిసంవృతః** **59**

నగరములో ఉత్తరము నుండి దక్షణమునకు పోవు రాజ మార్గము తగినప్రమాణముతో నుండవలెను. అనేక వీధుల నిర్మాణములతో పాటు రాజ మార్గపు వీధులందు ద్వార నిర్మాణ ముండవలెను.

**పట్టణ నగర లక్షణము:–**

**పారావారతటేవాపి భూధరోపత్యకాతటే**
**స్వాదుతోయస్థలే వా౽పిపత్తనజ్కారయేద్బుధః** 60

సముద్రపు ఒడ్డున లేక పర్వత సమీపములో జలమున్నస్థలములో బుద్ధిమంతులైన శిల్పులు పట్టణ నగర నిర్మాణము చేయవలెను.

**మహా మార్గేణ సంయుక్తం సర్వతః పరిఖావృతమ్**
**వీథ్యష్టక సమోపేత భాగ ద్వాదశ భూషితమ్** 61

రాజ మార్గములు మహామార్గములు పెద్దవీధులతో కూడియుండవలెను నాలుగువైపుల కోటబయట కందక నిర్మాణముండవలెను. నగరములో ఎనిమిది వీధులు పన్నెండేసి భాగములతో నిర్మాణముచేయవలెను.

**ఏకపాదప్రమాణేన స్థలేన నృపమన్దిరమ్**
**మధ్యే వా దిశి వారుణ్యాం దుర్గోపేతం ప్రకల్పయేత్** 62

పన్నెండు భాగములలో ఒక భాగపు భూమిలో రాజభవన నిర్మాణము చేయవలెను. నగర మధ్యలో లేక పశ్చిమదిశలో దుర్గమును రక్షణకొరకు నిర్మించవలెను.

**గోపురేణసమాయుక్తం సభామణ్డప భూషితమ్**
**కల్పయేద్దిక్షు సర్వత్ర దేవతాయతనం బహు** 63

సభామండపములు గోపురములతో కూడి సుందరమైన నిర్మాణము చేయవలెను. అన్ని దిశలలో దేవతలకు అనేకమందిరములను నిర్మించవలెను.

**ఉపవీథీః క్షుద్రవీథీరనేకాశ్చ ప్రకల్పయేత్**
**అయుతాధిక సంఖ్యాత్ర జనతా సమ్ప్రకీర్తితా** 64

ఉపవీధులు,చిన్నవీధులను అధికముగా నిర్మించవలెను అధిక సంఖ్య కలిగిన జనులు నివాసముండవలెను.

**చిత్రాది సదనోపేతం యామికైరపి రక్షితమ్**
**ప్రతిదేశమిదం స్థాప్యం జనానాం బహుసౌఖ్యదమ్** 65

భవనములను చిత్ర విచిత్రమైన రంగులతో సుందరముగా చేయవలెను రాత్రులందు కూడ రక్షణ కలిగి యుండవలెను నగరములో నున్న జనులు అధికమైన సుఖసంతోషము లతో జీవించవలెను.

**శిబిరనగర లక్షణము :-**

**భూపాలస్సచివస్సేనానాయకో బలికారకః**
**న్యాయవిచ్చ సభాధ్యక్షో యేచాన్యే రాజపూరుషాః** 66
**తేషాన్తత్వావాసాయ కల్పనం శిబిరాఖ్యకమ్**

రాజు, మంత్రులు, సేనాధిపతులు, సైనికులు, న్యాయాధీశులు, సభాధ్యక్షులు మిగిలిన రాజ ప్రముఖులు అధికారులు నివాసముండుటకు నిర్మించినది శిబిరనామక నగరమని పిలువబడును.

**దారుఖణ్డైశ్శిలాభిర్వా లోహైర్వా పట్టవస్త్రకైః** 67
**ఇష్టికాభిస్తథా కల్ప్య నగరస్య బహిస్తు వా**
**వనాన్తే వా సానుభాగే వటాదేశ్శీతలా తలే**

**చలం వాప్యచలం వాపి కారయేచ్ఛిల్పకోవిదః 68**

దారుఖండములు(కర్రలు) రాళ్లు, లోహ సాధనములు వస్త్రములు గెడలు, ఇటుకలతో గృహములు నిర్మించబడును. ఇవి నగర మధ్యములో వనాంతములో పర్వత ప్రదేశము లలో వటాది వృక్షములతో కూడిన చల్లని ప్రదేశములలో నిర్మింపబడును. శిల్పిగణములు అస్థాయి (తాత్కాలికము) స్థాయి (స్థిరమైన) రూపమైన నిర్మాణములను చేయుదురు.

**వాహినీముఖ నగర లక్షణము:-**

**పారావారేణ నద్యాస్తు సఙ్గమో యత్ర దృశ్యతే**
**తత్రస్థన్నగరన్నామ్నా వాహినీముఖమీరితమ్ 69**

సాగర తీరములో నదీసంగమములలో నుండు స్థలములలో నగర నిర్మాణము చేయబడును. అది వాహినీముఖ నగరమగును.

**చతురశ్రా వాస్తుభూమిరథవా దైర్ఘ్యభాఙ్గతా**
**దుర్గేణ సహితం వాపి ప్రాకారావృతమేవ వా 70**

నగరము నిర్మించుస్థలము చతురస్రముగానుండును. దీనిలో నీటి సౌకర్యముతో కూడిన దుర్గము పరకోటలు నిర్మింపబడును.

**పరితో రక్షకోపేతం దృఢైకద్వారసంయుతమ్**
**నదీసేతు పథేనేదం ద్వారం సమ్మిలితన్తు వా 71**

నాలుగువైపుల రక్షణ కొరకు బలమైన ప్రహరి గోడలు దృఢమైన ఒక ద్వారముండును. ఈ ద్వారము నదిలో నిర్మించిన వంతెనతో కూడి నిర్మింపబడును. ఈ ద్వారములోనికి వంతెన ద్వారా ప్రవేశము జరుగును.

**శతాధికా ముఖ్యవీథీశ్చోపవీథీస్త్వనేకశః**
**కారయేదిక్షు సర్వత్ర బహు పణ్యగృహాన్వితమ్ 72**

ఈనగరములో వందకన్న అధికముగా ప్రధాన వీధులు ఉపవీధులుండును. నాలుగు వైపుల వ్యాపారుల గృహములు దుకాణములు నిర్మింప బడియుండును.

**నానాజాతి సమాకీర్ణం నానాశాలసమన్వితమ్**
**సహస్రద్వాదశాధిక్యజనతా చాత్ర కీర్తితా 73**

ఈ నగరములో అనేక జాతుల జనులకు అనేక విధములైన శాలలు నిర్మింప బడును.పన్నెండు వేలకన్న అధికముగా జనులు ఆనగరములో జీవింతురు.

**ఇత్థం నిగమముఖ్యానాం పురాణాం మానమీరితమ్**
**యన్నోక్తన్తత్తు సర్వత్ర యుక్త్యా జ్ఞేయం విశారదైః 74**

ఈవిధముగా ప్రధానమైన నిగమపుర నగర లక్షణములు వర్ణింపబడినవి. శిల్ప శాస్త్రజ్ఞులు ఈ విషయములను యుక్తితో గ్రహించవలెను.

**ఇతి విశ్వకర్మప్రణీత విశ్వకర్మ వాస్తు శాస్త్రే ఖేటాదిలక్షణ నిరూపణం నామ అష్టమోఽధ్యాయః**

**ఇది విశ్వ కర్మప్రణీతమైన విశ్వకర్మ వాస్తు శాస్త్రములో ఖేటాది లక్షణ నిరూపణ నామక అష్టమాధ్యాయము**

## 9 పద్మాది నగరలక్షణ నామక నవమాధ్యాయము

**పద్మాది నగర లక్షణము :-**

**పద్మకస్సర్వతో భద్రో విశ్వేశపూర్వకః**
**కార్ముకః ప్రస్తరశ్చైవ స్వస్తికశ్చ చతుర్ముఖః** 1
**శ్రీప్రతిష్ఠా చ నగరీ బలిదేవః పురస్తథా**
**దేవమానుషభేదేన ద్వివిధం నగరం మతమ్** 2
**వైజయన్తఞ్చ నగరమన్యచ్చ పుటభేదనమ్**
**గిరివారి గుహాభేదాన్నగరం తత్త్రివిధా మతమ్** 3
**ముఖాష్టకఞ్చ నగరం నన్ద్యావర్తమథోత్తరమ్**
**ప్రసిద్ధా రాజధానీ చ కీర్తితా నగరోత్తమా**
**లోకానన్దకరాస్సర్వే యశస్సమ్పద్వివృద్ధిదాః** 4

ఈ అధ్యాయములో పద్మాది నగరములను గూర్చి తెలుపబడెను. 1.పద్మనగరము 2.సర్వతోభద్రనగరము 3.విశ్వేశభద్రనగరము 4.కార్ముకనగరము 5.ప్రస్తర నగరము 7.చతుర్ముఖనగరము 8.శ్రీప్రతిష్ఠానగరము 9.బలిదేవనగరము 10.పురనగరము 11.దేవనగరము 12.మానుషనగరము 13.వైజయంతనగరము 14.పుటభేదననగరము 15.గిరినగరము 16.జలనగరము 17.గుహానగరము 18.అష్టముఖనగరము 19.నంద్యావర్తనగరము 20. నగరోత్తమము - ఈ నగరములు సమస్త జనులకు ఆనందమును సంపదను యశస్సును కలిగించును.

**పద్మాదినగరేష్ఠ యత్ తత్స్థానం దేవనామకమ్**
**కీర్త్యతే సుఖబోధాయ శిల్పి కార్యహితాయ చ** 5

పద్మాదినగరములు దేవనామస్థానములతో మందిరములతో ఎల్లప్పుడు సుఖవంతముగా నుండును శిల్పులకు కూడ ఇష్టమైనవగును.

**చతురశ్రాది భేదేన తేఽపి భిన్నప్రదేశినః**
**గణనం స్థానభేదఞ్చ సఙ్ఖ్యాం భూమ్యాశ్చలక్షణమ్** 6
**స్థపతిర్యో న జానాతి స నిన్ద్యో మూఢ ఏవహి**
**తస్మాత్సర్వమిదం జ్ఞేయం శిల్పిభిః కార్యసిద్ధయే** 7

అన్ని నగరములు చతురస్రాకారాది భిన్నమైన స్వరూపములతో వివిధ ప్రదేశములలో నుండును. దాని గణన స్థానభేదము, సంఖ్య, భూమి లక్షణములను గ్రహించని స్థపతిని మూఢునిగా భావించవలెను. అతనిని అన్ని చోట్ల నిందించుట జరుగును. అందువలన శిల్పులకు తమకార్యములను నిర్వహించుటకు అన్నివివరములు తెలిసియుండవలెను.

**చతురస్రవాస్తు స్వరూపము:–**

**ఆకాశః పవనో మిత్రో వహ్నిర్మేషశ్చ పుష్పకః**
**దౌవారికశ్చ గన్ధర్వస్సుగ్రీవో దన్తకత్తథా** 8
**ఈశానో భూధరో రుద్రౌ భృఙ్గౌ మీనశ్చ సోమకః** 9
**ఆపో వివస్వాన్సావిత్రో వాసవో భాగదేవతాః**
**చతురస్రాధిపాః ప్రోక్తా వాస్తు శాస్త్ర విశారదైః** 10

నగర లక్షణములను తప్పక తెలిసికొనవలెను. చతురస్ర వాస్తుభాగములో దేవతల స్థితిని వాస్తు విశారదులీవిధముగా తెలియజేసిరి.

1. ఆకాశ 2. పవన 3. మిత్ర 4. వహ్ని 5. మేష 6. పుష్పదంత 7. దౌవారిక 8. గంధర్వ 9. సుగ్రీవ 10. దంత 11. రోగ 12. శోష 13. భుజంగ 14. కిన్నర 15. భాస్కర 16. ఈశాన 17. భూధర 18. రుద్ర 19. భృంగ 20. మీన 21. సోమ 22. ఆప 23. వివస్వాన 24. సావిత్రి 25. వాసవ ఈ దేవతలు ఉత్తర పూర్వదిశలో ప్రారంభమై ప్రదక్షిణ క్రమములో స్థాపించబడుదురు.

**భూమిపై అధోముఖముగాశయనించిన వాస్తుపురుష స్వరూపముబాహ్య పద దేవతలు**



1.ఈశాన 2.పుర్జన్య 3.జయంత 4.ఇంద్ర 5.ఆదిత్య 6.సత్యక 7.భృశ 8.అంతరిక్ష 9.అగ్ని 10.పూష 11.వితథ 12.గృహక్షత 13.యమ, 14.గంధర్వ 15.భృంగ 16.మృగ (మృష) 17. నిర్రుతి 18.ద్వారపాల(దౌవారక) 19.సుగ్రీవ 20.పుష్పదంత 21.వరుణ 22. అసుర 23.శోష 24.రోగ 25.వాయు, 26.నాగ, 27.ముఖ్య 28.భల్లాట 29. సోమ 30.మృగ (ఉరగ) 31.అదితి 32.దితి.

**ఆంతరిక పద దేవతలు :-**

33. ఆప 34. ఆపవత్స 35. ఆర్యమ 36. సవిత 37. సావిత్ర 38. వివస్వాన్ 39. ఇంద్ర 40. ఇంద్రజిత్ 41. మిత్రక 42. రుద్ర 43. రుద్రజిత్ 44. భూభృత (పృధీధర) 45. బ్రహ్మ

**అన్య క్షేత్రీయ దేవతలు :-**

46. సర్వస్కంద 47. అర్యమ 48. జృంభక 49. పిలిపిచ్ఛ 50. పాపయక్ష్మ 51. చరకి 52. విదారి 53. పూతనిక.

**రుద్రో రుద్ర జయశ్చైభౌభృజ్గరాజశ్చ భృజ్గకః**
**ఆపశ్చైవాపవత్సశ్చ ఇన్ద్ర ఇన్ద్ర జయస్తథా** **11**
**ఈశాన కోణాద్యధిపౌ యమలౌ సమ్ప్రకీర్తితౌ**

పైన తెల్పిన దేవతలలో నల్గురు యమలురు అనగా వారి పేర్లు రెండు రెండు ఉన్నవి-రుద్ర-రుద్రజయ, భృంగ-భృంగరాజ, ఆప-ఆపవత్స, ఇంద్ర-ఇంద్రజయ, వీరు ఈశానాదినాలుగు విదిక్కులలో అధిపతులుగా తెలుపబడిరి.

**దీర్ఘవాస్తు స్వరూపము :-**

**ఆకాశః పవనోమేషో గన్ధర్వో దన్తకస్తథా** **12**
**రోగశ్శోషః కిన్నరశ్చ భాస్కరో భూధరస్తథా**
**పుష్పకశ్చ భుజజ్గశ్చ సావిత్రో రవిసోమకౌ** **13**
**భల్లాటో వహ్నిదేవశ్చ మిత్రో దౌవారికస్తథా**
**సుగ్రీవశ్చ ఇమేదేవాః దీర్ఘ వాస్త్వధిపామతాః** **14**

రెండవదైన దీర్ఘవాస్తు భూభాగములో దేవతలు ప్రదక్షిణ క్రమములో ఈ విధముగా నుండిరి. 1. ఆకాశ, 2. పవన, 3. మేష, 4. గంధర్వ, 5. దంత, 6. రోగ, 7. శోష, 8. కిన్నర, 9.భాస్కర, 10. భూధర, 11. పుష్పక, 12. భుజంగ, 13.సావిత్ర, 14.రవి, 15. సోమ, 16.భల్లాట, 17.వహ్ని, 18.మిత్ర, 19.దౌవారిక, 20.సుగ్రీవ-ఈ దేవతలు ఉత్తర-పూర్వ ఈశాన్య కోణముతో ప్రారంభమై ప్రదక్షిణ క్రమమములో వాస్తు భూభాగమున కధిపతులగుదురు.

**వర్తులవాస్తు స్వరూపము :-**

**ఆకాశ మేషగన్ధర్వా దన్తకో రోగ శోషకౌ**

**కిన్నరో భాస్కరశ్చైవ భూధరో మీనసోమకౌ** **15**

**దౌవారికశ్చ మిత్రశ్చ వహ్నిరీశో జయన్తకః**

**మణ్డలాకార భూమిస్థా ఇమేదేవాః ప్రకీర్తితాః** **16**

మూడవ వాస్తు భూభాగములో దేవతలు ఈ విధముగా తెలుపబడిరి. 1. ఆకాశ 2. మేష 3. గంధర్వ 4. దంత 5. రోగ 6. శోష 7. కిన్నర 8. భాస్కర 9. భూధర 10. మీన 11. సోమ 12. దౌవారిక 13. మిత్ర 14. వహ్ని 15. ఈశాన16.జయంత. ఈ పదహారు మంది దేవతలు మండలాకార భూమిలో ఈశాన్యకోణములో ఆరంభమై స్థిరస్థితిని పొందెదరు.

**పద్మాది నగరీష్వేవం తత్తద్భాగాధి దేవతాః**

**ఏషాం నామ్నేహ నిర్దిష్టం యత్ఫలం పురలక్షణమ్**

**జ్ఞాత్వా తత్సకలం శిల్పీకల్పనం కల్పయేత్క్రమాత్** **17**

పద్మాది నగరములలో తమతమభాగములో అధిపతులై దేవతలుందురు వీరిస్థితినితగిన విధముగా గ్రహించి శిల్పకారులు క్రమముగా నగర నిర్మాణ సమయములో కల్పన చేయవలెను.

**చతురస్రపు వాస్తు దేవభాగము**

ఉత్తర

పశ్చిమ (left) — పూర్వ (right)

| | | | | |
|---|---|---|---|---|
| 13 భుజంగ | 14 కిన్నర | 15 భాస్కర | 16 ఈశాన | 1 ఆకాశ |
| 12 శోష | 23 భృంగ | 24 రుద్ర | 17 భూధర | 2 పవన |
| 11 రోగ | 22 సావిత్ర | 25 వాసవ | 18 రుద్ర | 3 మిత్ర |
| 10 దంతక | 21 వాసవ | 20 మీన | 19 భృంగ | 4 వహ్ని |
| 9 సుగ్రీవ | 8 గంధర్వ | 7 దౌవారిక | 6 పుష్పక | 5 మేష |

దక్షిణ

## దీర్ఘ వాస్తు దేవభాగము

ఉత్తర

పశ్చిమ

| | | | | |
|---|---|---|---|---|
| 11 పుష్పక | 12 భుజంగ | 13 సావిత్ర | 14 రవి | 1 ఆకాశ |
| 10 భూధర | 19 దౌవారిక | 20 సుగ్రీవ | 15 శశి | 2 పవన |
| 9 భాస్కర | 18 మిత్ర | 17 వహ్ని | 16 భల్లాట | 3 మేష |
| 8 కిన్నర | 7 శోష | 6 రోగ | 5 దంతక | 4 గంధర్వ |

పూర్వ

దక్షిణ

## మండల వాస్తు దేవభాగము

| | | | |
|---|---|---|---|
| 10 మీన | 11 సోమ | 12 దౌవారక | 1 ఆకాశ |
| 9 భూధర | 16 జయంత | 13 మిత్ర | 2 మేష |
| 8 భాస్కర | 15 ఈశ | 14 వహ్ని | 3 గంధర్వ |
| 7 కిన్నర | 6 శోష | 5 రోగ | 4 దంత |

**సూత్రాది మాన కథనము :-**

**ఊర్ధ్వమానమధోమానం భూమిమానశ్చ వర్తులమ్**
**తిర్యఙ్మానశ్చ మునిభిర్మా నాన్యుక్తాని పఞ్చధా 18**

1. ఊర్ధ్వమానము(ఎత్తునుకొలుచుట) 2.అధోమానము(లోతును కొలుచుట) 3. భూమిమానము 4. వర్తులమానము 5.తిర్యఙ్మానము-ఈవిధముగా మునులు శిల్ప శాస్త్రములో ఐదు విధములైన మానములను తెలిపిరి. ఊర్ధ్వమానము-ప్రాకారము, స్తంభము గోపురము గవాక్షము వివిధ అంతస్తులను కొలుచుటకుపయోగపడును.

**అధోమానము-** బావి, తటాకము గోతులను త్రవ్వుట కుపయోగపడును.
**భూమిమానము**-సమతలభూమిలో పూర్వపశ్చిమములకు ఉత్తర దక్షిణ దిశలకు సూత్రము ప్రసరింపజేసి కొలుచుట.
**వర్తులమానము**-గోళాకార భూమిని కొలుచుట
**తిర్యఙ్మానము**-వంకరగానున్న దారువులు ఎత్తుపల్లముల భూములను కొలుచుటకుపయోగపడును.

**దణ్డమానం భాగమానం గణ్యమానమితి త్రిధా**
**సర్వేషు శిల్పకార్యేషు తదుత్థం మానమీరితమ్ 19**

దండమానము భాగమానము గణ్యమానములను అన్ని శిల్పకార్యములలో నుపయోగింతురుప్రాకారము స్తంభములు దండమానముతో కొలుతురు. ద్విముఖ త్రిముఖ చిత్రములు పట్టికాదుల భాగములను గణనమానముతో కొలుతురు.

**జన్మభూర్భూమిదారిశ్చ జగతీ చ వసున్ధరా**
**మేదినీ విపులా క్ష్మాద్యాః కల్ప నారమ్భవాచకాః 20**

**సంఖ్యాదులకు పర్యాయపదములు తెలుపబడెను.**

1.జన్మభూ 2.భూమి 3.దారి 4.జగతి 5.వసుంధర 6.మేదిని 7.విపుల 8. క్ష్మ 9. ఆద్య ఇవి మొదటి సంఖ్యకు పర్యాయపదములుగా తెలుపబడినవి.

**పాదాఙ్ఘ్రి చరణాద్యాస్తు స్తమ్భార్థద్యోతకా మతాః**
**క్షేపణం పట్టికాపద్మః కర్ణో వాజన కన్ధరా 21**
**కుముదః కుమ్భకశ్చైవ కీలశ్చ మకరస్తథా**
**ప్రతిమాన్తరితాలిఙ్గ సోపానప్రతివాజనాః 22**
**కమ్పశ్చ క్షుద్రకమ్పశ్చ చిత్రకార్యోత్తమా మతాః**
**అధిష్ఠానేషు పీఠేషు సోపానే మణ్టపేషు చ 23**

పాదము అంఘ్రి, చరణాదులను స్తంభార్థములోనుపయోగింతురు. క్షేపణ, పట్టిక, పద్మ, కర్ణ, వాజన, కంధర, కుముద, కీల, మకర, ప్రతిమ, అంతరిమ, ఆలింగ,

సోపాన,ప్రతివాజన, కంప, కూప, క్షుద్రకంపాదులను అధిష్ఠానము పీఠము సోపానము మండపాదులలో చిత్ర వర్ణపుకార్యములలో విశేషార్థములోనుపయోగింతురు.

**స్తమ్భేష్వపి చ దోలాసు తిర్యగ్దారుషు భిత్తిషు**
**ద్వారేషు చ కవాటేషు విమానే గోపురేషు చ** 24
**క్షేపణాది ప్రమాణాని సమ్యక్ జ్ఞేయాని శిల్పిభిః**

స్తంభములు, పల్లకీలనిర్మాణములో వంకర దారువుల నిర్మాణములో ప్రాకారములు ద్వారములు కిటికీలు మందిరములు, శిఖరములు, విశాలమైన ద్వారముల నిర్మాణములో క్షేపణాది ప్రమాణములు శిల్పులకు తెలియవలెను.

**చన్ద్రో భూమిర్నాయకశ్చ సార్వభౌమాదయస్తథా** 25
**ఏకసఙ్ఖ్యార్థజనకో రవిర్దేవః ప్రకీర్తితః**

చంద్ర, భూమి, నాయక సార్వభౌమాదులను ఏక సంఖ్య ప్రసంగములోనుపయోగింతురు.ఏక సంఖ్యకు రవి దేవునిగా తెలుపబడెను. (సంకేతార్థక పదములలో చంద్ర, ఇందు, విధు,సుధాంశు, నిశాపతి, కళాపతి మున్నగునవి చంద్ర పర్యాయములు, భూ, భూమి,అచల,విపుల,విశ్వంభర ధరిత్రి మేదిని, క్షోణి మున్నగునవి భూమికి పర్యాయ పదములు.)

**అశ్వినౌ యమలౌ దృష్టిః పక్షో బాహుఃకరస్తథా** 26
**సంఖ్యాద్వయార్థజనకో భల్లాటో నాయకోమతః**

అశ్విని, యమల, యమ, యుగ్మ, లోచన నయన, నేత్ర, బాహుకర, భుజాదులు రెండు సంఖ్యకుపర్యాయ పదములు. వీటికి అధిపతి భల్లాటుడని తెలిపెను.

**గుణః కాలః పావకశ్చ లోకశ్చ భువనం తథా** 27
**సంఖ్యాత్రయార్థజనకో మృగదేవోఽధిపో మతః**

గుణములు(సత్వరజస్తమములు) కాల (వర్తమాన,భూత,భవిష్యత్) అగ్ని (త్రేతాగ్నులు) లోక, భువనములు మూడు సంఖ్యకు పర్యాయ పదములు వీటికి అధిపతి మృగదేవుడని తెలిపెను.

**శ్రుతి సముద్రో వర్ణశ్చ దిగ్యుగాయనకస్తథా** 28
**సఙ్ఖ్యాచతుష్కార్థకరః పుష్పదేవోఽధిపోమతః**

శ్రుతి (ఋగ్,యజు,సోమ,అధర్వవేదములు) సముద్ర, వర్ణ (బ్రాహ్మణ,క్షత్రియ, వైశ్య, శూద్ర) దిశ, (పూర్వ,దక్షణ, పశ్చిమ, ఉత్తర) యుగ (కృత,త్రేతా,ద్వాపర,కలి) ఇవి నాలుగు సంఖ్యకు పర్యాయపదములు.వీటికి అధిపతి పుష్పదేవుడు.

**ప్రాణో భూతస్సాయకశ్చ తథేన్ద్రియముఖోమతః**
**పఞ్చసఙ్ఖ్యార్థవాచకః ప్రోక్తో పవనోఽధిపతిమేతః** 29

ప్రాణ, భూత, సాయక – బాణ, ఇంద్రియ ముఖ–ఇవి ఐదు సంఖ్యకు పర్యాయములు,

వీటికి అధిపతి పవనుడు.

**అరివర్గశ్చ శత్రుశ్చ ఋతురఙ్గం రసస్తథా 30**
**షట్ సఙ్ఖ్యావాచకః ప్రోక్తో వాస్తు నాథో౽ధిపోమతః**

అరివర్గ, శత్రు, ఋతు, అంగ, రస–ఇవి ఆరు సంఖ్యావాచకములు వీటి అధిపతి వాస్తునాథుడు.

**శైలో ఋషిర్ధాతురశ్వశ్చన్దో వారస్వరస్తథా 31**
**సప్తసఙ్ఖ్యావాచకస్తు కిన్నరో నాయకోమతః**

శైల,ఋషి,ధాతు,ఛంద,వార,స్వరము – ఇవి సప్త సంఖ్యా వాచకములు వీటికి అధిపతి కిన్నరుడు.

**వసుర్నాగో వారణశ్చసిద్ధిస్సమ్పత్సుఖం తథా**
**అష్టసఙ్ ఖ్యావాచకస్తు పశునాథో౽ధిపోమతః 32**

వసు,నాగ,వారణ, సిద్ధి, సంపత్తు, సుఖ–ఇవి ఎనిమిది సంఖ్యకు పర్యాయములు వీటికి అధిపతిపశునాథుడు.

**గ్రహోనిధిశ్చ రన్ధ్రశ్చ ద్వారదేవాలయస్తథా 33**
**నవసఙ్ఖ్యా వాచకశ్చ శశిదేవో౽ధిపోమతః**

గ్రహ, (సూర్యాదిగ్రహములు) నిధి, రంధ్ర, ద్వార, దేవాలయములు ఇవి తొమ్మిది సంఖ్యావాచకములు, వీటికి స్వామి శశిదేవుడు.

**అవతారో౽ఙ్గులిర్దిక్ చ పఙ్క్తి ముఖ్యశ్చ వాచకః 34**
**భృఙ్గరాజాధిపః ప్రోక్తో దశ సఙ్ఖ్యా నివేదకః**

అవతార, (విష్ణువుపదిఅవతారములు) అంగులి, దిక్కు, పంక్తిముఖ్య పది సంఖ్యా వాచకములు, వీటి అధిపతి భృంగరాజు అని తెలుపబడెను.

**ఇత్యాది బహుధా సఙ్ఖ్యా ప్రసిద్ధా వాస్తుకర్మణి 35**
**ఏవం సఙ్కేత మానఞ్చ జ్ఞేయం శిల్పిక్రియాపరైః**

ఇటు వంటి అనేకసంఖ్యలు వాస్తు కర్మలో ప్రసిద్ధమైనవి శిల్పక్రియను చేయు శిల్పి ఈసంకేతమానములను తప్పక తెలిసికొనవలెను.

**వాసవాత్సూత్రవిన్యాసో బ్రాహ్మణానాం హితప్రదః 36**
**యామ్యాత్తు సూత్రవిన్యాసః క్షత్రియాణాం హితప్రదః**
**వారుణ్యాస్సూత్రవిన్యాసశ్శుభదో వైశ్యశూద్రయోః 37**

సూత్ర న్యాస ప్రసంగములో ఈవిషయములను తెలిసికోనవలెను.క్షత్రియులకు వాస్తుకర్మలో దక్షిణ దిశలో సూత్ర విన్యాసము చేయవలెను.

**దేవతాయతనే శస్తస్సూత్రన్యాసస్తు యామ్యభాక్**
**మానదణ్డముఖాన్ శిల్పీ కల్పనాత్పూర్వవాసరే 38**

దేవాలయ నిర్మాణములో సూత్రవిన్యాసము దక్షిణము నుండి చేయుట మంచిది. ఈ కార్యమును చేయుటకు మానదండమును ముందుగానే ఏర్పాటు చేసికొనవలెను.

**యథావిధ్యర్చయేద్గన్ధ పుష్పాద్యైస్తత్పతీనపి**
**నగరారమ్భసమయే శకునం వీక్ష్య సర్వతః 39**

సమస్తవాస్తు కార్యములలో మానదండాది ఉపకరణములకు, వాటి అధిదేవతలకు యథావిధిగా గంధపుష్పాదులతో పూజచేయవలెను. నగరము నిర్మించుసమయములో అన్ని స్థానములలో శకునములను చూడవలెను.

**జయశబ్దముఖైర్విప్రైర్వాచ యేత్స్వస్తివాచనమ్**
**దివసే విమలేప్రాతః కల్పయేన్నగరం నవమ్ 40**

జయశబ్దధ్వనులతో విప్రులస్వస్తివాచనములతో కూడిన శుభదినములో నూతన నగరమునుపరికల్పనచేయవలెను, ( నిర్మించుట ప్రారంభించవలెను)

**పద్మనగర లక్షణము :-**

**పద్మస్య వాస్తుభూమిస్తు చతురశ్రా సమస్థలా**
**సదాతోయాశైవాలినీతీరస్థా వా విశేషతః 41**
**సహస్ర ద్వయదణ్డేన భూపాలేన ప్రమాణికా**
**చతుర్దిక్షు చతుర్ద్వారం గోపురేణ సమన్వితమ్ 42**

మొదట పద్మనగర నిర్మాణము తెలుపబడుతున్నది. పద్మనగరము చతురస్రముగా నుండి ఎల్లప్పుడు జలము కలిగిన నదుల సమీపములో నుండును. దాని ప్రమాణము రెండు వేల రాజ దండములుండవలెను. నాలుగు వైపులు నాలుగు ద్వారములు గోపురముల నిర్మాణముండవలెను.

**దేశాన్తరపథేనాపి తద్ద్వారం సంయుతం భవేత్**
**ముఖద్వారాన్నిర్గతా యా రాజ వీథీతి కథ్యతే 43**

దేశాంతర మార్గములలో కూడ ద్వారములు నిర్మించవలెను అవి ముఖ్య ద్వారమును కలుపుతు వెళ్ళువాటిని రాజ వీధులందురు.

**శతద్వయం ప్రతోలీనాం సఙ్ఖ్యా చాత్ర ప్రకీర్తితా**
**వీథీనాం క్షుద్రవీథీనాం సఙ్ఖ్యానేకా సమన్తతః 44**

ఈ నగరమార్గములో రెండువందలు ప్రతోలీలు (రథములునడుచువీధులు) నిర్మించవలెను ఆవశ్యకతానుసారము వీధులు ఉపవీధులనిర్మాణము నాలుగువైపుల చేయవలెను.

**ఈశానే భూధరే చైవ విప్రాణాన్తు గృహస్థితిః**
**ముఖ్యశాలాశ్చ యాః ప్రోక్తా విపణ్యశ్చ విశేషతః 45**

**సర్వతః కారయేద్దిక్షు యథాభూలాభతో బుధః**
**గోపురాదిసమోపేత దేవగేహస్తు రుద్రకే 46**

నగరములో ఈశాన్య కోణములో బ్రాహ్మణుల గృహములు నిర్మింవలెను. అక్కడ ముఖ్యమైన శాలలు (న్యాయ, విధ్య, వైద్య చిత్రశాలలు) నిర్మించవలెను. విశేషించి వ్యాపారమునకు తగిన భవనములు నిర్మించవలెను గోపురములు, మండపములు జలాశయములతో కూడిన దేవ గృహములు రుద్రభాగములో నిర్మాణము చేయవలెను.

**నానాజాతి జనాకీర్ణం రక్షకైరపి రక్షితమ్**
**నామ్నేదం పద్మకం ప్రోక్తం వాస్తు శాస్త్ర విశారదైః 47**

అన్ని జాతుల ప్రజలు నివసించుటకనుకూలమైనది, రక్షకులు నివసించుటకను కూలమైన ఈ నగరమును వాస్తు శాస్త్రజ్ఞులు పద్మకనగరమందురు.

**ద్వితీయ సర్వతోభద్రనగర లక్షణము :-**

**సర్వతోభద్రభూమిః పరిస్రయావృతా**
**దైర్ఘ్యాయామాదిమానస్తు పూర్వవత్పరికీర్తితమ్ 48**

సమతలముగా చతురస్రముగా ప్రవాహముతో కూడిన నదుల సమీపమున నిర్మించవలెను దీని పొడవు వెడల్పులు పద్మనగరముతో సమానముగా రెండు వేల రాజదండముల ప్రమాణముతో నుండును.

**చతుర్దిక్షు చతుర్ద్వారఙ్గోపురేణ సమన్వితమ్**
**దేశాన్తర పథేనాపి తద్ ద్వారం సంయుతం భవేత్ 49**

నాలుగుదిశలలో నాలుగు ద్వారముల నిర్మాణము చేయవలెను. దేశాంతర మార్గములు ఆద్వారములతో కూడియుండవలెను.

**నాత్రోపవీథీశ్శిల్పజ్ఞః క్షుద్రవీథీశ్చకల్పయేత్**
**సమాసూత్రా రాజవీథీః కల్పయేత్తాశ్చ సర్వతః 50**

శిల్పకారుడు ఈ నగరములో ఉపవీధులు క్షుద్రవీధులు నిర్మించరాదు సమసూత్రముగా రాజవీధిని అన్ని దిశల పరికల్పన చేయవలెను.

**ప్రతోలీనాం పఞ్చశతం సఙ్ఖ్యా చాత్ర నిగద్యతే**
**మధ్యభాగే రాజవేశ్మ యది భూభృత్ప్రధానకమ్ 51**
**దేవప్రధానికే చైశం మన్దిరఙ్కారయేద్ బుధః**

ప్రతో (ముఖ్యమార్గము) లుల సంఖ్య ఐదు వందలవరకుండవలెను వీటి మధ్య రాజ భవనమును నిర్మించవలెను. దానిలో రాజు నివాసముండవలెను. ఈ విధముగా శిల్ప దేవప్రధానములో శివుని మందిరము ఈ శాన్యదిశలో నిర్మించవలెను.

**భూధరే రుద్రకే భాగే భృఙ్గే మీనే చ సోమకే 52**
**ఆపోవివస్వద్భాగేషు సావిత్రేషు యథాక్రమమ్**

**బ్రాహ్మణ క్షత్రియసద్మాని స్థాపయేచ్ఛిల్పకార్యవిత్ 53**

నగరప్రవేశ సమయములో భూధర రుద్ర భృంగ, మీన, సోమ ఆప వివస్వాన్ సావిత్రాదిభాగములలో యథాక్రమముగా శిల్పి బ్రాహ్మణ క్షత్రియాదులకు భవనముల నిర్మాణముచేయవలెను వాస్తుపద విన్యాసముననుసరించి మిగిలిన దేవ భాగములలో ఇతర నివాస స్థానములను నిర్మించవలెను.

**త త్రైవ న్యాయశాలాదీన్కల్పయిత్వా విధానతః**
**అవశిష్టే దేవభాగే సర్వేషాం నిలయాదికమ్ 54**

విధిననుసరించి న్యాయశాలా నిర్మాణము చేయవలెను. మిగిలిన స్థలములో దేవ భాగములలో నివాసస్థానములను నిర్మించవలెను.

**తృతీయ విశ్వేశభద్ర నగర లక్షణము:-**

**విశ్వేశభద్ర నగరవిన్యాసః పూర్వవద్భవేత్**
**చతురశ్రస్థలే వాపి దీర్ఘ వాస్తు స్థలే_థవా 55**

విశ్వేశ భద్రనగర నిర్మాణము పూర్వము తెల్పిన నగరము వలె చేయవలెను. అక్కడ స్థలము చతురస్రము లేక దీర్ఘ చతురస్రముగా నుండవలెను.

**భాగైస్తు దశభిర్భాగద్వయేన శివమన్దిరమ్**
**సప్రకారత్రయం తుఙ్గగోపురేణ సమన్వితమ్ 56**

ఈ స్థలమును పదిభాగములుగా విభజించి రెండు భాగములలో శివాలయ నిర్మాణము చేయవలెను. మూడు విధములైన ఎత్తైన గోపురములను నిర్మించవలెను.

**బ్రాహ్మణాదిక సఙ్ఖ్యాకస్తదర్ధే వా తదర్ధకే**
**భాగే చాన్యనివాసాది కారయేచ్ఛిల్పకోవిదః 57**

శిల్ప కోవిదులు ఈనగరపు సగము భాగములో బ్రాహ్మణుల గృహములను నిర్మించ వలెను. దానికి సగముభాగములో ఇతరుల గృహములు నిర్మించవలెను.

**మహావీథీ చతుష్కన్తు పరితో దేవమన్దిరమ్**
**ముఖవీథీ సమాయుక్త మఠమణ్డపసంయుతమ్ 58**
**నృపహర్మ్యసమోపేతో రక్షకైరపిరక్షితః 59**

రాజ వీధుల మధ్యలో దేవాలయనిర్మాణము చేయవలెను. వాటితో పాటు మఠములు, మండపములనిర్మాణము చేయవలెను. రాజప్రసాదమును నిర్మించి దానికి తగిన రక్షణ వ్యవస్థను రక్షకభటులతో కల్పించవలెను.

**చతుర్థ కార్ముక నగర లక్షణము :-**

**కార్ముకాకార వత్వాత్తన్నగరం కార్ముకాఖ్యకమ్**
**కీర్త్యతే శిల్పశాస్త్రజ్ఞైర్వాస్తు లక్షణపణ్డితైః 60**

కార్ముకా(ధనుస్సు) కారములో ఈనగరమును నిర్మించవలెను. ఇది కార్ముక నామము

తోపిలువబడును. దీనిఆకారముననుసరించి శిల్పశాస్త్రజ్ఞులు వాస్తు లక్షణములను చర్చించెదరు.

**నద్యాస్తీరే సముద్రస్య తీరే వాస్యప్రకల్పనమ్**
**దృఢ దుర్గ సమోపేతం ప్రాకారావృత వాస్తుకమ్ 61**

ఈనగరమును నదిదగ్గర లేక సముద్రతీరమునందు నిర్మించవలెను దృఢమైన దుర్గము తోపాటు చుట్టు ప్రాకారమును నిర్మించవలెను.

**సహస్రదణ్డ దైర్ఘ్యం వా తదర్ధంవా తదర్ధకమ్**
**ఏకాననం ప్రకర్తవ్యం గోపురేణ యుతం తు వా 62**

ఈ నగరము వెయ్యి మానకదండముల ప్రమాణముతో లేక, ఐదువందలు, లేక రెండు వందల యాభై దండముల ప్రమాణముతో నిర్మించవలెను. గోపురముతో కూడిన ఒక ప్రధానద్వారము నిర్మించవలెను.

**తద్వారం యది కౌబేర్యాం శుభదం భూభృతాం మతమ్**
**తీరేవా మధ్యభాగే వా రాజహర్మ్య ప్రకల్పయేత్ 63**

ప్రధాన ద్వారము ఉత్తరముఖము గానున్న రాజులకు శుభదాయిక మగును నగరతీర (చివరి) భాగములో లేక మధ్యభాగములో రాజ భవనమును. నిర్మించవలెను.

**బహురక్షాస్థానయుతం చక్రికాణాం గృహైర్యుతమ్**
**ప్రతోలీనాన్తు వైశాల్యం భూపదణ్డత్రయాదికమ్ 64**

అనేక స్థలములలో తగిన రక్షణ ఏర్పాటు చేయవలెను. ఈ విధముగా చక్రికారుల గృహములుం (వ్యాపారస్తులు రథములను నడుపు వారిగృహములు)డవలెను. రాజమార్గములు,చిన్న మార్గములు మానకదండానుసారము మూడు దండముల వెడల్పుండవలెను.

**విపణీనాం శతైర్యుక్తం సహస్రైశ్చ వణిక్ స్థలైః**
**నానాజాతి జనైర్యుక్తం నావికాద్యైశ్చ సర్వతః 65**

అధిక సంఖ్యలో దుకాణములు వ్యాపార కేంద్రములు వేలమంది వ్యాపారుల గృహములుండవలెను అనేక వర్గముల వారు నావికులు నివాసముండవలెను.

**పంచమ ప్రస్తరనగర లక్షణము:-**

**ప్రస్తరగ్రామ వత్సర్వమత్రాపి నగరేమతమ్**
**విశేషలక్షణాన్యత్ర కథ్యన్తే కార్యసిద్ధయే 66**

ప్రస్తరసంజ్ఞక గ్రామములను గూర్చి పూర్వము తెలుపబడినది. అవే లక్షణములు ఈ ప్రస్తరనగరములో నుండును వాటితోపాటు విశేషలక్షణములు కార్యసిద్ధి కొరకు తెలుపబడుచున్నవి.

**దృఢదుర్గసమోపేతం ద్వారోపద్వారసంయుతమ్**
**పఞ్చభిస్తు శతైర్దణ్డై: దైర్ఘ్యం వైశాల్య మేవచ 67**

ప్రస్తార నగరదుర్గము దృఢముగా నిర్మించవలెను. ద్వార ఉపద్వారముల నిర్మాణ ముండవలెను.వీటి వెడల్పు ఐదు దండములనుండి వందదండముల వరకుండవలెను.

**ప్రాకారకుడ్యసహితమథవా దీర్ఘవాస్తుకమ్**
**మధ్యభాగే భూపహర్మ్యం వారుణ్యామీశమన్దిరమ్ 68**

ఈ నగరములో విశాలమైన ప్రాకారములు గోడలతో పొడవుగా నిర్మించవలెను. దానిమధ్యభాగములో రాజభవనము పశ్చిమదిశలో శివాలయము నిర్మించవలెను.

**సర్వావీథ్యో ద్విపక్షాస్స్యురేకపక్షా బహి: స్థితా:**
**శతసఙ్ఖ్యా ప్రతోలీనామన్యా బహ్వ్యాశ్చ కల్పయేత్ 69**

దీనిలో వీధులు రెండు పక్షములుగానుండవలెను ఒక పక్షపు వీధులు బయటి భాగములోనుండవలెను. ప్రతోలులు మార్గములు అధికముగానుండి బయట వైపుకి నిర్మించవలెను.

**బహ్వ్యాభి: పణ్యవీథీభిర్న్యాయశాలాదిభిర్వృతమ్**
**హీనసఙ్ఖ్యా ద్విజాదీనామత్రోక్తం బహువర్ణకే 70**

వ్యాపారసంబంధమైన వీధులు అనేకముండవలెను. న్యాయాలయములు నగరములో నిర్మించవలెను. ఈనగరములో అన్ని వర్గముల వారు నివసించవలెను. ద్విజాతుల సంఖ్య తక్కువగా నుండవలెనని తెలుపబడెను.

**షష్ఠమస్వస్తిక నగరలక్షణము :–**

**స్వస్తికాఖ్యనగర్యాస్తు వాస్తు భూర్వర్తులాకృతి:**
**తస్మాద్వర్తుల మానేన మానయేచ్ఛిల్పపణ్డిత: 71**

స్వస్తిక నగరభూమి వర్తులాకారము లేక గోళాకారముగా నుండవలెను. శిల్పకోవిదులు ఈ నగరములో అన్నివిధములైన కొలతలు మానసమ్మతముగానుంచవలెను.

**నదీతీరే గిరేస్సానౌ సముద్రస్య తటేఽథవా**
**సప్రాకారం సదుర్గఞ్చ కల్పయేత్స్వస్తికం పురమ్ 72**

ఈనగరమును నదుల ఒడ్డున కొండల మీద లేక సముద్రతీరములో నిర్మించవచ్చును. స్వస్తిక నగరములో ప్రాకారము కందకముతో కూడిన కోటగోడలను నిర్మించవలెను.

**ఈశానాది చతుష్కోణ భాగారబ్ధాస్తు వీథికా:**
**ప్రాచ్యాది సమసూత్రాన్తా దారబ్ధాస్తా: ప్రతోలికా: 73**

ఈశాన్యదిశనుండి ప్రారంభించి చతుష్కోణములో అనేకవీధులు తూర్పునుండి పశ్చిమ దిశకు వెళ్ళును. అదే విధముగా దక్షిణము నుండి ఉత్తరదిశకు సమసూత్రముగా మార్గ నిర్మాణము జరుగును. మార్గమునకు రెండు వైపుల భవన నిర్మాణము జరుగును.

ఏవం వీథ్యష్టకం మధ్యభాగ స్థానగతం మతమ్
మానసూత్రప్రసారేఽత్ర యది తిర్యక్ప్రదర్శితే 74
చతుశ్శతం వా దణ్డానాం త్రిశతం వా స్థలోత్తమే
తస్మిన్వా మధ్యభాగే వా భూపహర్మ్యం ప్రకల్పయేత్ 75

దీనిలో ఎనిమిది వీథులు మధ్యభాగములో తెలుపబడెను. మానసూత్ర ప్రమాణము లోనాలుగు వందల దండములు లేక మూడు వందల దండములు పొడవు వెడల్పులున్న స్థలము ఉత్తమ మగును నగరమధ్యభాగములో రాజ మందిరము నిర్మించవలెను.

అథవా న్యాయశాలాదీన్కల్పయేచ్ఛిల్ప కోవిదః
ఉదీచ్యమీశగేహం స్యాత్తత్రాద్యానాం గృహాన్వయః 76

శిల్ప కోవిదులు న్యాయశాలాది రాజకీయ భవనముల నిర్మాణము చేయవలెను. ఉత్తరదిశలో మహాదేవుని మందిరమును, దౌవారిక, మిత్ర, జయంత, సోమ పదములలో బ్రాహ్మణుల నివాసమును కల్పించవలెను.

వహ్నేరీశస్య భాగే వా భూపహర్మ్యం ప్రకల్పయేత్
అథవా రాజకార్యర్థశాలా వా వివిధామతాః 77

ఆగ్నేయ కోణములో రాజ భవనములను నిర్మించవచ్చును, లేని యెడల వివిధ విధములైన రాజకీయ కార్యములకుపయోగపడు భవనములను నిర్మాణము చేయవచ్చును.

ఆకాశాన్మీనపర్యన్తం నానాజాతిగృహాన్వయః
సద్వస్తు నివహైః పూర్ణాస్తన్మధ్యే పణ్యవీథికా 78

ఆకాశ పదమునుండి మీనపదమువరకు వివిధ వర్గముల గృహములు నిర్మించబడి యుండును అక్కడ అవసరమైన వస్తువుల సమూహములు బజారులలో నిండి యుండును.

దుర్గాశ్రయా చ యావీథీచైక పక్షా చ వర్తులా
తస్యామేవ కులాలాది నిలయాన్కారయేద్బుధః 79

దుర్గమును ఆశ్రయించియున్న వీధి వర్తులాకారముగా నుండవలెను. అక్కడ విద్వాంసుడైన శిల్పి కుమ్మరివారు నివసించు భవనములు నిర్మించవలెను.

**సప్తమ చతుర్ముఖ నగర లక్షణము:-**

సర్వతో భద్రనగరే మానం యత్సముదీరితమ్
తదర్థం వా తదర్థం వా మానం కుర్యాచ్చతుర్ముఖే 80

సర్వతోభద్ర నగరమువలెను చతుర్ముఖ నగరపు కొలతలుండును.లేని యెడల దానిలో సగము లేక నాల్గవ భాగము కొలతలుండవచ్చును.

న చాత్ర రాజభవనం న దుర్గం నాపి గోపురమ్
ప్రాచ్యాదౌ తు చతుర్భాగే చతుర్ద్వారసమన్వితమ్ 81

దీనిలో రాజభవనము గోపురములనిర్మాణముండదు. పూర్వదిశ నుండి ప్రారంభించి నాలుగుద్వారములు నిర్మింపబడును.

**ప్రతోలీనాం శతైర్యుక్తముపవీథీశతేన చ**
**వహ్వీభిః క్షుద్ర వీథీమిస్సంయుతశ్చ సమన్తతః 82**

దీనిలో అనేకమైన ప్రతోలులు(రాజమార్గములు)ప్రధాన వీధులుండును. ఉపవీధులు సందుల నిర్మాణముండును. అవి రాజ మార్గములతో జోడింపబడి భవననిర్మాణముతో కూడియుండును. వాటితో పాటు చిన్నవీధులు నాలుగువైపుల నిర్మింపబడును.

**శివస్య మన్దిరం మధ్యభాగ ఏవాత్రకల్పయేత్**
**సప్రాకారం సభాశాలాతటాకాద్యైశ్చసంయుతమ్ 83**

ఈ నగర మధ్యభాగములో శివాలయ నిర్మాణము జరుగును. పరకోట సభాగృహము జలాశయాదులు నిర్మింపబడును.

**దేవప్రాకారమభితో మహావీథ్యాః ప్రకల్పనమ్**
**తద్బహిశ్చ మహావీథ్యస్తద్బహిశ్చ తథామతాః 84**
**ఏవం ద్వాదశవీథీషు బ్రాహ్మసద్మాని కారయేత్**

ఈ విధముగా దేవాలయములు కోటలతోపాటు పెద్ద వీధులు నిర్మించబడును వాటిబయట పెద్దవీధి, దానిబయట మరల పెద్దవీధి నిర్మింపబడును ఈ విధముగా పన్నెండు వీధులతో కూడి బ్రహ్మసద్మము (బ్రహ్మపురి) నిర్మింపబడును.

**సావిత్రే వాయవా మీనే భాను భూపక్రియాలయః 85**
**ఆకాశాదీశపర్యన్తం వైశ్యాదీనాం గృహాన్వయః**
**తన్మధ్యే పణ్యవీథీనాఞ్చతుష్కం స్థాపయేద్బుధః 86**

సావిత్రి లేక అన్య భాగము లేక పశ్చిమ భాగములో రాజకీయ కార్యాలయములు నిర్మించవలెను. లోపల ఆకాశ పదము నుండి ఈశ పదము వరకు వైశ్యుల భవనములు నిర్మించవలెను వాటి మధ్యలో వ్యాపార కేంద్రములు నిర్మించవలెను

**ధాన్యాదికం దిశి ప్రాచ్యాం యామ్యాం హేమాదికం స్మృతమ్**
**వస్త్రాదికం వారుణే స్యాదుత్తరే గన్ధముఖ్యకమ్ 87**

ధాన్యపు సంత పూర్వదిశలో, వెండి బంగారు నగల దుకాణములు దక్షిణ దిశలో నుండవలెను. బట్టల దుకాణములు పశ్చిమదిశలో సుగంధ ద్రవ్యముల దుకాణములు ఉత్తరదిశలో నుండవలెను.

**అష్టమశ్రీప్రతిష్ఠితనగరలక్షణము :-**

**యత్ర లక్ష్మ్యాదిదేవీనాం ప్రతిష్ఠా ముఖ్యకామతా**
**నామ్నా తాం శిల్పశాస్త్రజ్ఞశ్శ్రీప్రతిష్ఠాపురం విదుః 89**

శ్రీప్రతిష్ఠ నగరములో లక్ష్మి మున్నగు దేవతల స్థాపన జరుగును అటువంటి నగరమును శిల్ప శాస్త్రజ్ఞులు శ్రీప్రతిష్ఠాపురమందురు

**వర్తులా వాస్తుభూమిస్తు చతురశ్రాయతాఽథవా**
**ఉత్తమైవ రసాగ్రాహ్యా శ్రీప్రతిష్ఠాపురోత్తమే 90**

ఈ నగరపు వాస్తుభూమి వర్తులాకారముగా గాని,చతురస్రముగాని ఉండును. ఉత్తమ మైన శ్రీప్రతిష్ఠాపురము నీటితో కూడిన నదులున్న భూమిపై నిర్మించబడును

**పఞ్చభిస్తు శతైర్దణ్డైర్నృపాఖ్యైర్మానమీరితమ్**
**ప్రాక్ప్రత్యగ్గోపురోపేతముఖద్వారద్వయోజ్జ్వలమ్ 91**

దీని కొలత ఐదువందల రాజ దండములుండును, పూర్వపశ్చిమదిశలలో రెండు ముఖద్వారములు అతి సుందరముగా ఉజ్వలముగా కనబడును.

**సదుర్గ వా ససాలం వా కారమేచ్ఛిల్పకోవిదః**
**చతుర్భాగామిమాం భూమిం విభజేన్మానసూత్రకైః 92**
**ప్రతిభాగం ప్రతోలీనాం ద్వాత్రింశత్సఙ్ఖ్యయా స్మృతా**
**వీథీనామిహ మానం తద్ద్విగుణం పరికీర్తితమ్ 93**

శిల్పజ్ఞుడు ఆ నగరములను దుర్గయుక్తముగా వివిధ శాలలతో నిర్మించవలెను. ఆ భూమిని నాలుగుభాగములుగా విభజించి ప్రత్యేకభవనములలో ముప్పదిరెండు రాజ మార్గములను భవనములతో కూడి నిర్మించవలెను, వీధులు వీటికి రెట్టింపు ఉండవలెను.

**మధ్యే లక్ష్మ్యాదిదేవీనాం మన్దిరం కారయేద్బుధః**
**తటాక మణ్డపారామప్రాకార ముఖ గోపురైః 94**

శిల్పకోవిదులు నగర మధ్యభాగములో లక్ష్మిమున్నగు దేవతల మందిరములు నిర్మించ వలెను వాటితోపాటు జలాశయము, మండపము ఉద్యాన వనము ప్రాకారము ద్వారపు గోపురమును కూడ నిర్మించవలెను

**సంయుక్తం శుభదం ప్రోక్తం ప్రాఙ్ముఖం సర్వజీవినామ్**
**తన్మన్దిరం తు పరితో విప్రవీథీః ప్రకల్పయేత్ 95**

పైనతెల్పిన మందిరములు పూర్వముఖముగా నిర్మించిన అందరికి శుభదాయక మగును. ఈ మందిరముల వెనుక బ్రాహ్మణ వీధి లేక బ్రహ్మపురిని నిర్మించవలెను.

**భూపహర్మ్యస్తు వారుణ్యామన్యత్రాన్యగృహస్థితిః**
**వణిజాం తుఙ్గహర్మ్యాణి కౌబేర్యాం వా నృపాన్తికే 96**

ఈ నగరములో పశ్చిమమున రాజభవన నిర్మాణముచేయవలెను. మిగిలిన దిశలలో అన్య గృహములు నిర్మించవలెను.రాజమందిరముల చివరిలో లేక ఉత్తరదిశలో వ్యాపారు లకు ఎత్తైన భవనములు నిర్మించవలెను.

**యామ్యాం దిశి నిషద్యాస్తు తత్రైవ బహుశాలకాః**

**నామ్నేదం నగరం ప్రాహుశ్శీప్రతిష్ఠేతి సూరయః 97**

నగరములో వ్యాపారము కొరకు అనేక దుకాణములు అనేక శాలలు నిర్మించవలెను. ఈ విధముగా నిర్మించిన నగరమును విద్వాంసులు శ్రీప్రతిష్ఠానగరమని యందురు.

**నవమ మలిదేవనగరలక్షణము:-**

**త్రికోణ భూమ్యాం కలితం బలిదేవపురం స్మృతమ్**
**కరాలీం చణ్డికాం మారీం చల్యాద్యాశ్చోగ్రేదేవతాః 98**

త్రికోణములో నిర్మించు నగరము బలిదేవపురమగును.దీనిలో కరాళి,చండిక, మారి, చల్లి ఇత్యాది ఉగ్ర దేవీదేవతల స్థాపన జరుగును.

**స్థాపయిత్వా విశేషేణ తర్పయేత్తాశ్చ భూపతిః**
**సుఖాది సిద్ధయే సర్వజీవానాం భూభుజామపి 99**

ఈ మందిరములలో దేవతలను స్థాపన చేయవలెను. సర్వజనులకు స్వయముగా రాజుకు ఈ విధానము సుఖమును సిద్ధిని కలిగించును.

**నచాత్రరాజసదనం నదుర్గం నాపి గోపురమ్**
**నానాజాతిజనాకీర్ణం యథేష్టద్వారసంయుతమ్ 100**

ఈ నగరములో రాజ సదనము,దుర్గము,గోపురములుండవు, ఇక్కడ వివిధ జాతుల వారు కలిసిమెలసి జీవించుటకు యథేష్టముగా ద్వారములు నిర్మించబడును

**విథీభిః క్షుద్రవీధీభిరనేకాభిస్సమన్వితమ్**
**పణ్యశాలాసమోపేతం కుర్యాచ్ఛిల్పవిశారదః**
**షట్సహస్రాధిక జనైస్సంయుతం బలిదేవకమ్ 101**

ఈ నగరములో వీధులు,చిన్నవీధులనేకముండును.శిల్పశాస్త్రజ్ఞులు క్రయ విక్రయములకు వ్యాపార దుకాణములను నిర్మించవలెను. ఆరువేలకన్న అధికముగా ప్రజలు కలిగిన ఈనగరము బలదేవనామముతో పిలువబడినది.

**దశమపుర లక్షణము :-**

**వనమధ్యగతం వాపి గిరిపార్శ్వగతం తు వా**
**సుఖలభ్యజలోపేతమారామాది సమన్వితత్ 102**

ఈ నగరమును వనమధ్యములోగాని, పర్వతముల పార్శ్వభాగమునందు గాని నిర్మించవలెను. జలము సమృద్ధిగానుండవలెను. ఉద్యానవనములతో విలసిల్లవలెను.

**సహస్రదణ్డావధికదైర్ఘ్యాయామ సమన్వితమ్**
**మహామార్గేణ సంయుక్తం దక్షిణోత్తరవక్త్రకమ్ 103**

దీని పొడవు వెడల్పులు వెయ్యి రాజదండములుండవలెను.దక్షిణ ఉత్తరముఖము లుగా పెద్ద రాజమార్గములుండవలెను.

**తత్పాదమాన సంయుక్తచతుర్భాగ విభాజితమ్**

**మధ్యస్థరాజభవనం దుర్గరక్షకరక్షితమ్ 104**

ఈ వాస్తుభూమిని నాలుగుభాగములుగా విభజించి దానిమధ్యభాగములో రాజభవనము నిర్మించవలెను. దాని రక్షణ కొరకు రక్షక భటులనేర్పాటు చేయవలెను.

**ప్రత్యగ్దిగ్దేవతాగారం ప్రాకారేణాభిరక్షితమ్**
**నామ్నేదం నగరం ప్రోక్తం పురం శిల్పవిశారదై: 105**

ఈ నగరపు పూర్వదిశలో దేవతల మందిరము నిర్మించి నాలుగువైపుల ప్రాకారముతో రక్షణ కల్పించవలెను. ఇది శిల్పశాస్త్రజ్ఞుల వలన సుందరమైన నిర్మాణముతో పుర నామమును పొందినది.

**తన్తువాయాస్స్వర్ణకారా లోహకారాదయ: పరే**
**తేషాం గృహాణి స్థాప్యాని ప్రాచ్యాం శిల్పవిశారదై: 106**

శిల్పశాస్త్రజ్ఞులు ఆనగరములో పూర్వదిశలో నేత్రగాంద్రకు స్వర్ణకారులకు లోహకారులకు తగిన విధముగా గృహములను నిర్మించవలెను.

**దక్షిణస్యాం నిషద్యాశ్చ వైశ్యశూద్రాలయాస్తథా**
**స్థాపయేద్వారుణే భాగే ద్విజాతీనాం గృహాణి చ 107**

దక్షిణ దిశలో వ్యాపారకేంద్రములు, వైశ్యుల శూద్రుల నివాసములు, పశ్చిమదిశలో ద్విజుల గృహములు నిర్మించవలెను.

**తత్రైవ క్షత్రబన్ధూనాం ధనికానాం గృహాణి చ**
**కౌబేర్యాన్తు సభాశాలాశ్చానేకా: కల్పయేత్సుధీ: 108**

అక్కడ క్షత్రియ పరివారమునకు ధనవంతులకు గృహములుండవలెను. ఉత్తర దిశలో విద్వాంసుల కొరకు అనేక విధములైన సభాభవనములను నిర్మించవలెను.

**రాజకార్యకరాణాశ్చ మన్త్రిసేనేశయోరపి:**
**సద్మాని తత్రకార్యాణి పురేఽస్మిన్ శిల్పకోవిదై: 109**

రాచకార్యములు చేయు ఉద్యోగులకు, మంత్రులు, సేనాధిపతులకు ప్రజలకు తగిన విధముగా శిల్పశాస్త్రజ్ఞులు భవనములను నిర్మించవలెను.

**ఏకాదశ దేవనగర లక్షణము :-**

**కాలేన హీనం ప్రాచీనమితి శాస్త్రవిదో విదు:**
**తస్మాద్యుగాన్తరే దేవైస్స్థానం యత్కల్పితం పురా 110**

నిర్మాణ చిహ్నాములు లేనియెడల నగరముల నిర్మాణకాలము తెలియదు. దానిని శాస్త్రజ్ఞులు ప్రాచీనవాస్తు అందురు. ఈ నగరములను యుగాంతరములో దేవనిర్మిత నగరములని యందురు. ఇది ప్రాచీన కాలమునుండి కల్పన చేయబడినది.

**తదైవ దేవనగరమితి శిల్పివినిశ్చయ:**
**నదీతీరే వనాన్తే వా భూధరస్య తటేఽపివా 111**

ఈ విధముగా దేవనగరము నదీతటములోగాని,వనముల చివరిలో గాని, పర్వత తటములందు గాని, శిల్పులద్వారా నిర్మించవలెను.

**ప్రాసాద భవనాద్యేషు జీర్ణైరజ్ఞైస్తు సర్వత:**
**వ్యక్తావ్యక్తైరనైకశ్చ లక్షణైస్తచ్ఛ నిర్దిశేత్ 112**

ప్రసాదములు, భవనములు జీర్ణావస్థలో అన్నిస్థలములందు కనపడినవాటి నాధారముగా చేసికొని అనేక విధములైన వ్యక్తావ్యక్త విషయములను తెలియ జేయవలెను.

**రసాలై: పనసైరన్యై: కేసరైశ్చ వటాదిభి:**
**గవాం సఞ్చారతో వాపి గరత్మద్వాసతోఽపి వా 113**
**స్వయమ్భూలిఙ్గదృష్ట్యా వా నిర్దిశేద్దేవపత్తనమ్**
**నాత్ర కల్ప్యో దిఙ్నియమో నాపి కార్యా బలిక్రియా 114**

ఈ స్థానములో మామిడి, పనస,కేసరము, వట వృక్షముల సమూహము,గోవుల సంచారము, గరుడాది పక్షుల నివాసము కలిగి స్వయంభూలింగము కనపడిన మానవ నిర్మితమూర్తి లేకున్న దానిని దేవతా పట్టణమని తెలిసికొనవలెను. అటువంటి ప్రదేశము లో దిశాగత నియమముండదు.అక్కడ బలికర్మాదులు కూడ చేయరాదు.

**స్వీకృత్య తన్ముఖ్యభాగం నిర్మాణాది ప్రకల్పయేత్**
**భూపాలస్యేచ్ఛయా తత్ర వర్ధనం కారయేద్బుధ: 115**

ఆ నగరము ఏవిధముగా ఉన్నదో అదే విధముగా ఏమార్పును చేయక నిర్మాణ కార్యమును ప్రారంభించవలెను. రాజు కోరికననుసరించి శిల్పులు దానిని విస్తరించి నిర్మించవలెను.

**చాతుర్వర్ణ్య గృహోపేతం నృపహర్మ్యాదిభూషితమ్**
**న్యాయశాలాది సహితం సదుర్గం వా ససాలకమ్ 116**

ఆ నగరములో నాలుగు వర్ణములవారికి గృహములు, రాజుల కొరకు సుందరమైన భవనములు నిర్మించవచ్చును. అక్కడ న్యాయాలయము దానితోపాటు మిగిలిన శాలలు నిర్మాణము చేయవచ్చును.

**లిఙ్గాదిదేవాంస్తత్స్థానాచ్చాలయేన్న కదాచన**
**జీర్ణోద్ధరణ కార్యేణ నవీకుర్యాన్నృపోత్తమ: 117**

ఆ దేవనగరములో లింగాది దేవతా మూర్తులను మూలస్థానమునుండి వేరొక ప్రదేశమునకు స్థానచలనము చేయరాదు. వాటి జీర్ణోద్ధారణ లేక నూతన నిర్మాణము రాజు ఆదేశముననుసరించి చేయవలెను.

**ద్వాదశ మానుష నగర లక్షణము :-**

**నృపాదిభిర్ధర్మశీలైర్జ్ఞయ సన్తానసిద్ధయే**

**నిర్మితం శిల్పవిద్భిర్యత్ర న్మానుషముదాహృతమ్ 118**

ధర్మశీలురైన రాజుల విజయము కొరకు సంతానసిద్ధి కొరకు శిల్పుల ద్వారా నిర్మించు నగరము మానుష నగరమని పిలువబడును.

**నృపదణ్డత్రిశతక ప్రమాణ స్వీకృతే స్థలే**
**ప్రాచ్యాం ముఖద్వారయుతం ప్రతీచ్యామీశగేహబాక్ 119**

ఈ నగరమునకు స్థాననిర్దేశము చేయవలెను. మూడువందల మాన దండముల పొడవుండవలెను. ఈ నగరములో భవనములు పూర్వముఖముతో నుండును. దీనిలో శివ,విష్ణు,ఆది దేవాలయములు పశ్చిమదిశలో నిర్మించబడును.

**తత్రైవ భూపహర్మ్యేణ సహితం రహితం తు వా**
**బ్రాహ్మణాది చతుర్వర్ణవీథ్యో ద్విశత సఙ్ఖ్యకా: 120**

ఈ నగరములో రాజభవనము నిర్మించవచ్చును. లేక నిర్మించకపోవచ్చును. బ్రాహ్మణాది నాలుగు వర్ణములవారు వాసముందురు. వీధులు రెండువందల వరకుండ వచ్చును.

**మఠమణ్టపసంయుక్తా నిషద్యాదిభిరన్వితా:**
**అన్నశాలాదిభిర్యుక్తాష్షట్ సహస్రజనాధికా: 121**

మఠములు,ఉత్సవమండపములు అనేక విధములైన వ్యాపారకేంద్రములు, అన్నశాలలు కలిగి అతిథులు సాధువులు నివాసముండుట కనుకూలముగానుండ వలెను. ఆరువేల మంది జనులు నివాసముండవచ్చును.

**వణిక్జ నైస్సమాకీర్ణం తన్తువాయాభిర్యుతమ్**
**గ్రామకార్యకరైర్యుక్త పురకార్యకరైస్తథా 122**

ఆ నగరము అనేకమంది వ్యాపారులకు నేతగాంద్రకు నివాసస్థానముగానుండును. జనులకుపయోగపడు కార్యములను చేయు అనేకమంది కార్మికుల నివాసముండును.

**విశేషతోయాయజూక యూపస్తమ్భేన వా యుతమ్**
**గణనాథాదిదేవానా మాలయాన్దిక్షు కల్పయేత్ 123**

వివిధ యజ్ఞములు హెూమములు చేయువారిని గుర్తించుటకు తగిన యాప స్తంభములతో పాటు గణేశాది దేవతల మందిరములు పూర్వదిశలో నిర్మించవలెను.

**త్రయోదశ వైజయంత నగర లక్షణము :-**

**పారావారతటస్థా వా నద్యాస్తీరగతాఽథవా**
**వనానస్థా వాస్తుభూమిర్వైజయన్తస్త కీర్తితా 124**

సాగరతీరములో లేక నదీతీరములో లేక వనాంతరములోనున్న క్షేత్రమునకు సంబంధించిన వాస్తుభూమిని వైజయంతమని యందురు.

**నృపదణ్డసహస్రాస్త ప్రమాణా చతురశ్రకా**

**వాసవాదిదిశానాథస్థానేషూపపురాష్టకమ్ 125**

ఆనగరపు పొడవు వెయ్యి రాజదండములుండును.సమచతురస్రముగా స్థలముండును. ఈ నగరములో ఇంద్రాది దిక్పాలకుల కొరకు మొత్తము భూమిని ఎనిమిది భాగములుగా విభజించవలెను.

**స్థాపయిత్వాథ తన్మధ్యే భూపహర్మ్యం ప్రకల్పయేత్**
**సప్రాకారం సపరిఖం రక్షకైరభిరక్షితమ్ 126**

మధ్యభాగములో రాజభవనము నిర్మించవలెను.ప్రాకారము కందకములను నిర్మించి సేనలతో రక్షణ కల్పించవలెను.

**కూటకోష్ఠసమాయుక్త చతుర్ద్వారసమన్వితమ్**
**ఐన్ద్ర్యాన్తు రాజబన్ధూనాం భవనాని ప్రకల్పయేత్ 127**
**మన్త్రిసేనేశ హర్మ్యాణి రాజకార్యాలయాస్తథా**

రాజభవనమునకు నాలుగువైపుల గుప్తమార్గములను పూర్వదిశనుండి ప్రదక్షిణ క్రమముగా నిర్మించవలెను. వీటితోపాటు రాజబంధువులకు సామంతులకు నాలుగు వైపుల భవనములు నిర్మించవలెను. మంత్రులకు సేనాధిపతులకు భవనములు రాజ కార్యాలయములు నిర్మించవలెను.

**ఆగ్నేయ్యాన్తు కులాలాదిగృహాణాం కల్పనం మతమ్ 128**
**దక్షిణస్యాన్తు వైశ్యానాం భవనాని ప్రకల్పయేత్**
**తత్రైవస్వర్ణరత్నాదిస్థానకం శాస్త్రచోదితిమ్ 129**

ఆగ్నేయకోణములో కుంభకారుల (కుమ్మరి) గృహములను నిర్మించవలెను. దక్షిణ దిశలో వైశ్యుల భవనములు నిర్మించవలెను. అప్రదేశములోనే స్వర్ణరత్నాదులనుంచ వలెనని శాస్త్రములో తెలుపబడినది.

**నైరృత్యాం స్వర్ణకారాదిసదనాని ప్రకల్పయేత్**
**వారుణ్యాం శూద్రజాతానామన్యేషాం చ గృహస్థితిమ్ 130**

నైరృతిలో స్వర్ణకారుల (కంసాలి) భవనములు నిర్మాణము చేయవలెను. పశ్చిమ దిశలో శూద్ర సమూహములకు భవన నిర్మాణము చేయవలెను.

**ధాన్యాదిద్రవ్యసమ్పూర్ణ విపణీస్తత్ర ప్రకల్పయేత్**
**వాయవ్యాం చిత్రకారాది పురకార్య కరాలయా: 131**

ఆనగరములో ధాన్యాదులు అమ్ముటకు తగిన వ్యాపారకేంద్రములను నిర్మించ వలెను. వాయవ్య కోణములో చిత్రకారుల మూర్తికారుల గృహములు వస్తు నిర్మాణము కు సంబంధించిన కర్మాగారమును నిర్మించవలెను.

**ఉదీచ్యాం విప్రగేహాది పాఠశాలాదయస్తథా**
**సగోపురం దేవగృహం స్థాపయేత్తత్ర భూపతి: 132**

ఉత్తరదిశలో బ్రాహ్మణుల గృహములు విద్యాలయములు నిర్మించవలెను.సమీపము లో రాజగోపురములతో కూడిన భవనములు నిర్మించవలెను.

ఐశాన్యాం రాజభృత్యా నామావాసాన్కారయేన్నృప:
ఏవమష్టోనగరసంయుతం వైజయన్తకమ్ 133

ఈశాన్య దిశలో రాజసేవకుల భవనములునిర్మించవలెను. ఈ విధముగా అష్టనగర యుక్తమైన వైజయంత నగర లక్షణము తెలుపబడెను.

**చతుర్దశ పుటభేద లక్షణము :-**

క్వచిచ్ఛఙ్ఖాకృతిర్భూమిర్విధాతా నిర్మితాపురా
నదీతీరగతా వాపి నవమధ్యగతాఽథవా 134
పర్వతాన్తిక భాగ్వాపి సస్యక్షేత్రావృతాపి వా
లబ్ధా యది నృపస్తస్యాం కారయేత్పుట భేదనమ్ 135

బ్రహ్మ పూర్వకాలములో కొంతవరకు శంఖాకృతభూమిని నిర్మించెను. అటువంటి భూమి కలిగిన నదీతీరములో, వనమధ్యములో పర్వత సమీపములందు లేక ధాన్యపు పొలము సమీపములోనున్న భూమిని గ్రహించి రాజుకొరకు పుట నగరనిర్మాణము చేయవలెను.

దేవాగారం నృపాగారం స్థాపయేదున్నతే స్థలే
అన్యేషాం నిమ్నదేశే తు సదనాని ప్రకల్పయేత్ 136

ఆప్రదేశములో ఎత్తైనభూమిపై దేవాలయములను రాజభవనములను నిర్మించ వలెను. మిగిలిన పల్లపుప్రదేశములో ఇతరులు నివసించుటకు భవనములు నిర్మించ వలెను.

సమభూమిర్యదిప్రాప్తా చతురశ్రాకృతి నయేత్
సాలత్రయేణ సంవీతం పఙ్చసాలేన వా వృతమ్ 137

సమభూమిలో చతురస్రాకారపు స్థలము గ్రహించవలెను. దానిలో మూడు ప్రాకార ములతో పరకోటను, లేక ఐదు ప్రాకారములు ఖందకముతో కూడిన పరకోటను నిర్మించవలెను.

సదుర్గం ప్రాఙ్ముఖద్వారం దుర్భేద్యమరి సైనికై:
కారయేచ్ఛిల్పిభిర్భూపో నగరం పుటభేదనమ్ 138

దుర్గమును పూర్వముఖముతో నిర్మంచవలెను. శత్రువులకు దుర్భేద్యముగా నుండ వలెను. ఈ విధముగా శిల్పిరాజు కొరకు పుటభేదన నగరమును నిర్మించవలెను.

మధ్యభాగస్థితం భూపమన్దిరం సున్దరాకృతిమ్
సదుర్గం వా సంయోధం వా ప్రాకారావృతమేవ వా 139

మధ్యభాగములో సుందరమైన రాజమందిరము నిర్మించవలెను. దానితోపాటు

యోధులుండుట కనుకూలముగా దుర్గమును ప్రాకారముతోకూడి నిర్మించవలెను.

**ప్రతిసాలం ప్రతోలీనాం ద్వాత్రింశత్కల్పనం మతమ్**
**వీథ్యాదీనాం ప్రమాణం తద్ద్విగుణం త్రిగుణన్తు వా 140**

ఈ నగరములో ప్రతి సంవత్సరము ప్రాకారముతోపాటు ముప్పది రెండు మార్గములను నిర్మించవలెను. వాటి ప్రమాణమునకు రెట్టింపు లేక మూడొంతులు వీధులను నిర్మించవలెను.

**గృహస్థాపనకార్యేషు మదుక్తం లక్షణం పురే**
**తత్సర్వమత్ర కథితం శిల్పశాస్త్ర విశారదై: 141**

ముందు తెల్పినవిధముగా ఈనగరములో జనులకు గృహములను నిర్మించ వలెను. ఈవిధముగా శిల్పశాస్త్రజ్ఞుల ద్వారా సర్వవిధములైన లక్షణములు తెలుపబడినవి.

**పంచదశ గిరినగర లక్షణము :-**

**క్వచిద్భూపతినాం స్థాప్యం నగరం గిరిమూర్ధని**
**దుష్ప్రాప్యమరిసేనాభిస్తదాహుర్గిరిపత్తనమ్ 142**

రాజులద్వారా కొన్ని ప్రదేశములలో పర్వతములపై నగరములు నిర్మింపబడును. ఈనగరములు శత్రువులకు దుర్భేద్యములుగా నుండును. అందువలన వీటిని గిరి నగరములందురు.

**గిరేస్తు క్షుద్రకాయస్థ పరిత: పరిఖా మతా**
**గిరౌ తు తుఙ్గే మహతి యత్స్థానం భూపయోగ్యకమ్**
**తత్రరక్షాం ప్రకుర్వీత సాలాద్యైశ్చాయుధాదిభి: 143**

పర్వతము చిన్నదైన నాలుగువైపుల లోతైన కందకము నిర్మించవలెను. పర్వత శిఖరముపై విశాలమైన స్థలమున్న రాజు కొరకు యోగ్యమైన నగరమును నిర్మించ వలెను. దాని రక్షణ కొరకు దానిచుట్టు ప్రాకారము కందకములను నిర్మించవలెను. ఆయుధ సమృద్ధి కలిగి యుండవలెను.

**రాజకార్యకరాణాశ్చ మన్త్రిసేనేశయోరపి**
**యోధానాం యోధపాలానాం భృత్యానామపి రక్షితమ్ 144**

ఆ విధముగా నిర్మించిన రాజ్యములోనున్న కర్మచారులు, మంత్రులు, సేనాపతులు, యోధులు, సేవకులు మున్నగువారికి రక్షణతో కూడిన గృహనిర్మాణము చేయవలెను.

**ద్విసహస్రాధికానామప్యన్యేషాం భవనాన్యపి**
**నిషద్యాదీంశ్చ శిల్పజ్ఞై కారయేద్గిరిపత్తనే 145**

అక్కడ సుమారుగా రెండువేలమంది జనులుండుటకు భవనములు నిర్మించవలెను. ఆగిరిపట్టణములో క్రయవిక్రయములకు తగిన వ్యాపారకేంద్రములను తగిన విధముగా నిర్మించవలెను.

**షోడశ జలనగర లక్షణము :-**

**జలాశస్య మధ్యే వా నదీమధ్యేఽథవా కృతమ్**
**నగరం తద్విదు: ప్రాజ్ఞానామ్నా సలిలపత్తనమ్ 146**

జలాశయమధ్యభాగములో లేక నదీమధ్యభాగములో నిర్మించు నగరమును సలిల పట్టణ నామముతో పిలిచెదరు.

**సదుర్గం వా ససాలం వా వనావల్యాకృతం తు వా**
**మధ్యభాగే రాజహర్మ్యం సౌధావలిసముజ్జ్వలమ్ 147**

ఆ నగరములో ప్రాకారముతో కూడిన దుర్గమును నిర్మించవలెను. వృక్షముల పంక్తితో నుండవలెను.మధ్యభాగములో రాజమందిరము సుందరముగా నిర్మించవలెను.

**మణ్డకగ్రామవద్వీథీ: కల్పయేద్యది భూతలే**
**అథవా ప్రాన్తభాగేషు స్థాపయేచ్చ మహాపురమ్ 148**

మండక గ్రామమువలె ఈనగరములోని భూతలములో గ్రామవీధులు మార్గములను నిర్మించవలెను.బయటిభాగములో కూడ మహాపురములను నిర్మించవలెను.

**నానాజాతి జనాకీర్ణం నిషద్యాదిభిరన్వితమ్**
**న్యాయశాలాదిభిర్యుక్తం దేవాలయసముజ్జ్వలమ్ 149**

ఈ నగరములో అన్ని జాతులవారు నివాసముండవలెను. వారికి తగిన దుకాణము లుండవలెను.న్యాయాలయములు, సుందరమైన దేవాలయములను ఉన్నతముగా నిర్మించవలెను.

**సప్తదశ గుహానగర లక్షణము :-**

**తత్తద్దేశవశాద్భూపైర్గిరిసానుగృహాదిషు**
**నిర్మాప్యం నగరం నామ్నాగుహానగరమీరితమ్ 150**

ఏరాజైన పర్వతములపైనున్న గుహలను నివాసముగా చేసుకొని నగరములను నిర్మించిన వాటిని గుహానగరములని పిలిచెదరు.

**ఊర్ధ్వగామిన్యధోగామిన్యథవా మధ్యగామినీ**
**తిర్యగ్గామిన్యపి గుహా తస్యాం కల్ప్యేన్నృపాలయ: 151**

ఆ గుహా నగరములలో పైభాగమునకు వెళ్ళుటకు తగిన విధముగా దారులను క్రిందికి దిగుటకు తగిన మార్గములను మధ్యభాగములోనికి వెళ్ళుటకు తగినమార్గము లను నిర్మించవలెను. ఆప్రదేశములోనే రాజభవనమును నిర్మించవలెను.

**అథవా ఛాయుధాగారం కోశాగారమథాపి వా**
**యోధానాం నిలయం వాపి కల్పయేచ్ఛిల్పకోవిద: 152**

ఆయుధాగారము, కోశాగారము సురక్షితముగానుండు విధముగా భవనములను నిర్మించవలెను.యోధులు సైనికులు నివాసముండుటకు తగిన విధముగా శిల్ప

కోవిదులు భవన నిర్మాణము చేయవలెను.

**సమీకృతే స్థలే తత్ర ప్రాక్ప్రత్యగ్భాగయోర్దశ**
**దక్షిణోత్తరయోర్వింశద్వీథీనాఙ్కల్పనం మతమ్ 153**

గుహానగర నిర్మాణములో మొదట భూమిని సమతలముగా చేయవలెను. పూర్వము నుండి పశ్చిమమునకు పది,దక్షిణము నుండి ఉత్తరమునకు ఇరవై వీధులు నిర్మించవలెను.

**అన్యాశ్చానేక సఙ్ఖ్యాకా: క్షుద్రవీథ్యన్వితాస్తథా**
**పురన్దరదిశి స్థాప్యం దేవస్థానం సగోపురమ్ 154**

అక్కడ అనేకమైన చిన్నవీధులు, సందులుండవలెను. పూర్వదిశలో గోపురములతో కూడిన దేవాలయములను నిర్మించవలెను.

**మధ్యభాగేనిషద్యాదీన్ న్యాయశాలాస్తు వారుణే**
**మహాపురం ప్రకర్తవ్యమథవాన్తిక భూమిషు**
**నానాదేశాగతజనైస్సఙ్కీర్ణశ్చ సమన్తత: 155**

నగర మధ్యభాగములో వ్యాపారకేంద్రము, పశ్చిమదిశలో న్యాయశాలలు నిర్మించ వలెను.వీటికి బయటివైపున పెద్దభవనములను నిర్మించవలెను.వాటిలో విభిన్న దేశముల నుండి వచ్చు పర్యాటకులు నివాసముండుటకు తగిన వసతి కల్పించవలెను.

**అష్టాదశ అష్టముఖ నగర లక్షణము :-**

**వనమధ్యగతా వాపి గిరిపార్శ్వస్థితాపి వా**
**ముఖాష్టకనగర్యాస్తు వాస్తుభూర్వర్తులా మతా 156**
**అగాధపరిఖోపేతా రక్షకైరపి రక్షితా**

వనమధ్యభాగములోగాని, పర్వతముల పార్శ్వభాగమునగాని నిర్మించు నగరమును ముఖాష్టక నగర మందురు.ఈ నగరము వర్తులాకారముగా నుండును, దీనికి నాలుగు వైపుల లోతైన కందకముండును. రక్షకభటులతో రక్షింపబడుచుండును.

**ఆకాశే దన్తకేభాగే కిన్నరే మీనకే తథా 157**
**కోణద్వార చతుష్కన్తు సంస్థాప్యం శిల్పకోవిదై:**
**ప్రాచ్యాదిషు చ దిక్ష్వత్ర సమసూత్ర ప్రమాణకమ్ 158**

ఈ నగరములో వాస్తుపదానుసారము ఆకాశపదము,దంతభాగము, కిన్నర మీన పదభాగములలో కోణద్వారములు,పూర్వాదిదిశలలో నాల్గుద్వారములు. సమ సూత్రము గా మార్గములను నిర్మాణము చేయవలెను.నాల్గుకోణములు, నాలుగు దిశలలో ద్వారముల నిర్మాణము వలన అష్టముఖ నగరమగును.

**సాధిష్ఠానం సవజ్రఞ్చ ద్వాశ్చతుష్కం ప్రకీర్తితమ్**
**దుర్గాన్తర్దుర్గి వీథ్యేకా స్థాపితవ్యా సదేవతా 159**

ఈ అధిష్ఠానమును (నివసించు స్థానము) సవజ్రమని ద్వాచతుష్కమని (ఎనిమిది

ద్వారములు కలది)పిలిచెదరు.దుర్గము చివరిలో దుర్గవీధిని దేవాలయమును నిర్మించ వలెను.

**మిత్రాదయశ్చతుర్భాగా: సర్వతోభద్రవన్మతా:**
**తన్మధ్యే భూమిపాలస్య హర్మ్యం కుర్యాద్విచక్షణ: 160**

మిత్రాది చతుర్భాగములతో సర్వతోభద్రముగా వ్యవహరింపబడును. దీనిమధ్య భాగములో రాజు నివసించుటకు శిల్పులు నిర్మాణము చేయవలెను.

**దన్తకాది ద్వారమార్గా మధ్యగాస్సమ్ప్రకీర్తితా:**
**దన్తకే రజకాదీనాం కిన్నరే లోహకారిణామ్ 161**

ఈ విధముగా దంతకాది ద్వారమార్గములలో మధ్యభాగమును మధ్యగామియని తెలిపెదరు. దంతకభాగములో రజకులు (చాకలివారు) కిన్నరులు (గాయకులు) లోహకారుల నివాస స్థానములుండును.

**మీనకే చిత్రకారాణామాకాశే రాజసేవినామ్**
**నిలయాన్కల్పయేచ్ఛిల్పీ వాస్తుభూమివశాదిహ 162**

మీనభాగములో చిత్రకారులు మూర్తికారులు ఆకాశభాగములో రాజసేవకులు, రాజకీయ కర్మచారులు నివసించెదరు.

**దౌవారికే చ సోమే చ రాజ శాలాదికామతా:**
**విపణి శ్రేణికా స్థాప్యా మేషగన్ధర్వభాగయో: 163**

ఈ విధముగా దౌవారిక సోమభాగములలో రాజభవనమును నిర్మించవలెను.మేష గంధర్వభాగములలో వ్యాపారకేంద్రములను స్థాపించవలెను.

**భూధరే భాస్కరే భాగే విప్రదేవాలయాదికా:**
**యుక్త్యాన్యత్కారయేచ్ఛిల్పీ యజమానేచ్ఛయాऽథవా 164**

భూధర భాస్కరభాగములలో బ్రాహ్మణులకు దేవాలయములకు తగిన నిర్మాణము చేయవలెను. ఈవిధముగా వివిధ జాతుల కోరిక మేరకు ఆవశ్యకతననుసరించి శిల్పులు నిర్మాణ కార్యమును చేయవలెను.

**ఏకవింశతి నంద్యావర్త నగర లక్షణము :-**

**నన్ద్యావర్తనగర్యాస్తు వాస్తుభూచతురశ్రకా**
**సముద్రతీర భాక్త్వేవ ప్రశస్తా పరికీర్తితా 165**

పందొమ్మిదవ నంద్యావర్త నగరపు వాస్తు చతురస్రముగా సమతలముగా నుండును. ఈభూమి సముద్రతీరమునున్న ప్రశస్తమైనదిగా భావింపబడినది.

**సహస్రదణ్డాధికమప్యత్ర మానముదీరితమ్**
**భుజఙ్గగమనాకార పరిఖావృతవాస్తుకమ్ 166**

ఈ నగర విస్తారము ఒకవేయి మానదండముల కన్న అధికముగా తెలుపబడెను. సర్పగమనమువలె ఆకారము కలిగిన కందకముతో కూడియుండవలెను.

**ఆగ్నేయాది చతుష్కోణముఖ్యద్వార చతుష్కమ్**

**దక్షిణాననమాగ్నేయద్వారం కుర్యాద్విచక్షణ: 167**

ఈనగరములో ఆగ్నేయాది నాలుగుకోణములలో నాలుగు ముఖ్యద్వారముల నిర్మాణము చేయవలెను. ఆగ్నేయాది దిశలోనున్న ద్వారము దక్షిణాభిముఖముగా నిర్మించవలెను.

**పత్యఙ్ముఖన్తు నైరృత్యం వాయవ్యం చోత్తరాననమ్**

**ఐశాన్యం ప్రాఙ్ముఖోపేతం ద్వారవక్త్ర మితీరితమ్ 168**

నైరృతి కోణములో పశ్చిమముఖముగా వాయవ్యకోణములో ఉత్తరముఖముగా ఈశాన్యకోణములో పూర్వాభిముఖముగా ద్వారము నుంచవలెను.

**మహాఙ్గణసమోపేతమన్తస్తద్ ద్వారమీరితమ్**

**మహాఙ్గణాత్ ప్రతోలీనామారమ్భఞ్చ ప్రకల్పయేత్ 169**

నాలుగుకోణములలో నిర్మించు ద్వారముల మధ్యభాగములో విశాలమైన అంగ ణమును నిర్మించవలెను. ఆ అంగణము నుండి ప్రారంభించి ప్రధాన మార్గములను నిర్మించవలెను.

**ఆగ్నేయ్యారబ్ధవీథీనాం వాయవ్యాం నిర్గమో భవేత్**

**నైరృత్యారబ్ధవీథీనామైశాన్యం నిర్గమోభవేత్ 170**

ఆగ్నేయకోణములోనున్న వీధికి నిర్గమణమార్గము (బయటికు దారి)వాయవ్య కోణములో, నైరృతికోణములో ఆరంభమైన వీధికి నిర్గమణమార్గము ఈశాన్యకోణములో నుండవలెను.

**నన్ద్యావర్తాకృతిస్తత్ర గణనీయా ప్రధానకా**

**ఏవం ప్రతోలికా శ్రేణ్యస్త్రిస్ర: పఞ్చాథ సప్త వా 171**

నంధ్యావర్త ఆకృతిని ప్రముఖమైనదిగా భావించవలెను. దీనిలో రాజమార్గముల శ్రేణి ప్రతిదిశలో మూడు, ఐదు లేక ఏడు ఉండవలెను.

**ఉపవీథీరనేకాశ్చ చతుర్భాగేషు కల్పయేత్**

**యత్ర ప్రతోలికా యోగ్యస్తత్ర న్యాయసభా మతా 172**

అనేక విధములైన ఉపవీధులు నాలుగు దిశలలో నిర్మించవలెను. రాజమార్గమున్న చోట న్యాయసభల నిర్మాణము చేయవలెను.

**వారుణ్యాం దక్షిణామూర్తేస్థానఞ్ కుర్యాద్విచక్షణ:**

**ఉదీచ్యాం భూమిపాలస్య మన్దిరస్థాపనం మతమ్ 173**

శిల్పకోవిదులు పశ్చిమదిశలో భగవానుడైన దక్షిణామూర్తి మందిరమును, ఉత్తర

భాగములో రాజమందిరమును నిర్మించవలెను.

**బ్రాహ్మణాది చతుర్వర్ణస్థానాని స్థాపయేత్క్రమాత్**
**నానాదేశగతై: పూర్ణం ప్రయుతాధికసజ్ఖ్యకై: 174**

బ్రాహ్మణాది నాలుగువర్ణముల వారికి క్రమానుసారముగా నివసించుటకు గృహములను నిర్మించవలెను. అక్కడ ఇతరదేశముల నుండి వచ్చు వేలాది జనులకు తగిన ఆవాసముండవలెను.

**గ్రామకార్యకరైస్సర్వై: పురకార్యకరైరపి**
**సంయుక్తం నగరం నామ్నా నన్ద్యావర్తముదీరితమ్ 175**

దీనిలో గ్రామకార్యములను ఇతరములైన కార్యములను చేయు కార్మికులుందురు. వివిధ వృత్తుల వారితో కూడిన ఈ నగరము నంద్యావర్తనమని పిలుబడును.

**వింశతితమ రాజధానీ నగర లక్షణము :-**

**సార్వభౌమో దయాశీలో ధర్మత్రాణపరాయణ:**
**సింహాసనస్థస్సచివై ర్భూపాలాద్యైరభిష్టుత: 176**
**రాజతే యత్ర తద్వాస్తు రాజధానీతి సోత్తమా**
**సముద్ర తీరభాగ్యాపి నదీతీరస్థితా థవా 177**

దయాశీలుడు ధర్మాత్ముడైన చక్రవర్తి సింహాసనముపై విరాజితుడై అతని దగ్గర మంత్రులు, సామంతులుండి వారికొరకు తగిన వాస్తుతో నిర్మించిన నగరము రాజధాని యగును. అది సముద్రతీరమునగాని, నదీతీరమునగాని నిర్మింపబడవచ్చును.

**సహస్రత్రయ దణ్డన్తా వాస్తుభూమిరుదాహృతా**
**దుర్గావృతామిమాం భూమిమథవా భూపమన్దిరమ్ 178**

రాజధాని కొరకు వాస్తుభూమి పొడవు మూడువేల రాజదండములుండవలెను. ఇది దుర్గముతో ఆవరింపబడి రాజభవనములతో కూడి ఉండవలెను.

**దక్షిణోత్తర దిగ్భాగముఖద్వారేణ మణ్డితమ్**
**సావిత్రే భూపహర్మ్యన్తు పతాకాద్యైశ్చ శోభితమ్ 179**

నగరము ముఖ్యద్వారము దక్షిణోత్తర దిశాభాగములతో నిర్మించవలెను. పూర్వదిశలో రాజభవనము రాజచిహ్నముతో కూడిన పతాకము సుందరముగా నుండవలెను.

**విజయస్తమ్భయుక్తం వా సేనాభిరభి రక్షితమ్**
**సామన్తప్రముఖాదీనాం తత్రైవ స్థానమీరితమ్ 180**

రాజధానిలో విజయస్తంభము నిర్మించవలెను. సైన్యముతో సంపూర్ణముగా రక్షణ కలిగించవలెను.అక్కడ సామంత గణములకు తగిన రీతిని పూర్వము తెలిపిన విధముగా నివాసమేర్పాటు చేయవలెను.

**ధనాకారాణాం ధనినాం చక్రకాణాశ్చ వాసవే**

**మనోహరాణి తుఙ్గాని భవనాని ప్రకల్పయేత్ 181**

వాసుదేవభాగములో ధనవంతులకు చక్రకారులకు అతి సుందరముగా ఎత్తైన భవనములను నిర్మించవలెను.

**వివస్వాదాపభాగస్థం స్థానయుక్తం ద్విజన్మనామ్**
**తత్రైవ మన్దిరం కల్ప్యం దుర్గాయాశ్చ శివస్య చ 182**

రాజధానిలో వివస్వాన్,ఆప పదములలో బ్రాహ్మణుల నివాసముండవలెను. దుర్గాది దేవీమూర్తులు, శివాది దేవతల మందిరముల నిర్మాణము చేయవలెను.

**గణనాథస్య మన్దస్య రవేరపి చ నన్దిన:**
**వాసుదేవస్య చ హరేర్లక్ష్మ్యాదీనాఞ్చ మన్దిరమ్ 183**

ఇదే విధముగా గణేశుడు,శని,సూర్యుడు, నంది, వాసుదేవుడు, లక్ష్మీనారాయణుడు మున్నగు దేవతల మందిరములు నిర్మించవలెను.

**ప్రాకారగోపురోపేతం తటాకాద్యైశ్చ శోభితమ్**
**సోమకే రాజబన్ధూనాం వైశ్యానాం మీనకే తథా 184**

ప్రాకారములు,గోపురములు,జలాశయములు సుందరముగా నిర్మించవలెను. రాజధానిలో సోమపదములో రాజబంధువుల, మీనపదములో వైశ్యుల నివాసము లుండవలెను.

**శూద్రాణాం భృఙ్గరాజే చ భవనాని ప్రకల్పయేత్**
**స్వర్ణకారాది సదనం రుద్రకే భూధరేఽ పి చ 185**

శూద్రులకు భృంగరాజ పదములో, స్వర్ణకారులకు రుద్ర లేక భూధర పదములలో భవనములు నిర్మించవలెను.

**భాగేష్వేతేషు విపణీర్విశాలా: పణ్యయోగ్యకా:**
**కారయేచ్ఛిల్పకార్యజ్ఞైరనేకాస్తుఙ్గ భూస్థితా: 186**

ఈభాగములలో విశాలమైన వ్యాపార కేంద్రములు తగిన విధముగా నిర్మించవలెను. వాటిని ఎత్తైనప్రదేశములలో నిర్మించుటకు తగినవిధముగా శిల్పులు కల్పన చేయవలెను.

**విద్యాశాలా వైద్యశాలా న్యాయశాలాశ్చభూపతి:**
**క్రియాశాలారఙ్గశాలాశ్చిత్రశాలాదికాస్తథా 187**
**కారయేచ్చ విధానేన శిల్పకార్య విచక్షణై:**

ఆనగరములో విద్యాశాల,వైద్యశాల,న్యాయశాల,రాజకీయశాల,రంగశాల, చిత్ర శాల మున్నగువాటిని శిల్పులు శిల్పశాస్త్రానుసారము నైపుణ్యముతో నిర్మించవలెను.

**భటానామాలయశ్రేణి రాకాశే పరికీర్తితా 188**
**కులాలాది గృహశ్రేణిం స్థాపయేత్పవనే తథా**

**వాద్యకారాది నిలయాన్మిత్రభాగే ప్రకల్పయేత్ 189**

ఈ నగరములో యోధుల నివాసము ఆకాశభాగములో నిర్మించవలెను. కుమ్మరుల నివాసము పవన స్థానములో, వాద్యకారుల భవనములు మిత్రస్థానములో చేయవలెను.

**వహ్నిభాగే నటాదీనామాలయాన్పరికల్పయేత్**
**గణికాభవన శ్రేణిర్మేషభాగే ప్రకీర్తితా 190**

నటుల భవనములు వహ్నిభాగములో, గణికుల భవనములు మేషభాగములో నిర్మించవలెను.

**మత్స్యగ్రాహి గృహశ్రేణిం పుష్పకే తు ప్రకల్పయేత్**
**చర్మకార గృహశ్రేణిర్భాగే దౌవారికే మతా 191**

మత్స్యకారుల గృహములు పుష్పకపదములో చర్మకారుల గృహములు దౌవారిక పదములో నిర్మించవలెను.

**అన్నశాలాస్తు వివిధాభాగాష్టక సమీపకా:**
**అథ గన్ధర్వభాగే వా తాం శాలాన్తు ప్రకల్పయేత్ 192**

వివిధ విధములైన అన్నశాలలు భాగాష్టక సమీపములో లేక గాంధర్వభాగపు చివరిలో నిర్మించవలెను.

**ఆరామభూమిస్సుగ్రీవ దన్తకే మదిరాగృహమ్**
**రోగే పురోహితస్థానం శేషకే దర్శనాలయమ్ 193**

ఉద్యానవనములు సుగ్రీవపదములో,మధుశాలలు దంతకపదములో నిర్మించ వలెను.రోగపదములో పురోహితులు,మిగిలిన పదములలో ప్రేక్షాగృహములు నిర్మించ వలెను.

**రాజశాలాం భుజఙ్గే తు కిన్నరే వాజిశాలకమ్**
**భాస్కరే యాత్రికస్థాన మీశానే ద్యూతశాలకా:**
**కారయేత్తు విధానేన తత్రతత్రమహీపతి: 194**

రాజశాల భుజంగపదములో, అశ్వశాల కిన్నరభాగములో నిర్మించవలెను. భాస్కర భాగములో యాత్రికుల భవనములు,ఈశాన్యభాగములో ద్యూతశాలను నిర్మించవలెను. ఈ విధముగా రాజు తగిన స్థలములో అనుకూలమైన భవనములను విధిపూర్వకముగా నిర్మించవలెను.

**పద్మాదినగర విశేషము :–**

**నరేన్ద్ర పృథీవీపాల: పద్మాఖ్యాధిపతిర్మత:**
**సర్వతోభద్రకల్పేతో మహారాజ: ప్రకీర్తత: 195**

పద్మనామక నగరమునకు అధిపతి రాజు యగును. అతని నివాసమునకు భవనము నిర్మించవలెను.సర్వతోభద్ర నగరమునకు అధిపతి మహారాజు యనబడును.

**అస్త్రగ్రాహ: ప్రస్తరస్య నాయకశ్శాస్త్ర చోదిత:**
**పట్టభాక్ శ్రీప్రతిష్ఠాయా: పురస్య యువభూమియ: 196**

ప్రస్తార నగరమునకు అధినాయకుడు అస్త్రగ్రాహకుడని శాస్త్రము తెలిపినది. శ్రీప్రతిష్ఠిత నగరమునకు రాజు పట్టభాక్ యనబడును. పురమునకు రాజు యువరాజని పిలువబడును.

**నేతామాణ్డలిక: ప్రోక్తో ముఖాష్టకపురస్య తు**
**సార్వ భౌమోఽధిపో రాజధాన్యా ఏవం క్రమోమత:**

ముఖాష్టక నగరమునకు రాజు మాండలికుడని పిలువబడును.రాజధానిలో సార్వ భౌముని అధిపతియందురు.

**శాస్త్రజ్ఞైర్మునిభి: ప్రోక్తమన్యత్సామన్తనాయకమ్**
**ఇత్యేవం నగర - గ్రామలక్షణం వైద్యమీరితమ్ 198**

ఈవిధముగా నగరములో సామంతాది భూమి నాయకులు, అధినాయకుల క్రమమును మునులు శాస్త్రములో తెలిపెను. ఈవిధముగా నగరగ్రామలక్షణములను తెలిసికొనవలెను.

**పద్మాదినగర కల్పనా ప్రకారము :-**

**నగరాదిషు దుర్గేషు పాలికా వజ్రపీఠికా:**
**కూటకోష్ఠాదయశ్చాన్యే స్థలయోగ్యా: ప్రకీర్తితా: 199**

నగరములు,దుర్గములు, పాలికలు, వజ్రపీఠికలు కూటములు కోష్ఠాదులతో కూడిన స్థలము యోగ్యమైనదిగా తెలుపబడెను. ఈ కూటకోష్ఠాదులను సుందరముగా తగిన విధముగా శిల్పులు నిర్మించవలెను.

**నలీకస్థానయోగ్యం యచ్ఛిఖాకోష్ఠముదీరితమ్**
**యోధావరణసాలా యే యే చాన్యే కల్పనాదయ: 200**

నలీకస్థానయోగ్యమైన దానిని శిఖాకోష్ఠమందురు. ఇది యోధులు దాగుకొనుటకు తగిన విధముగా నిర్మించవలెను.రాజభవన సమీపములో గోడలమధ్యలో దాగు కొనుటకు స్థానములను నిర్మింతురు. అటువంటి రహస్యస్థానములను నలీకమందురు.

**తాన్సర్వాంఛిల్పకార్యజ్ఞో యోజయేత్ సన్ధికర్మాణా**
**ముఖ్యద్వారాది భాగేషు స్థాప్యా వైనాయకాలయా: 201**

దుర్గప్రాకారాది కార్యములు సంధికర్మాది కార్యములు శిల్పులు అతినైపుణ్యముతో చేయవలెను. ముఖ్యద్వారభాగములో గణేషుని ప్రతిమను నిర్మించవలెను.

**దణ్డద్వయం క్షుద్రవీథ్యా మానముక్తం మునీశ్వరై:**
**వీథ్యా తద్ద్విగుణం ప్రోక్తం త్రిగుణం వా చతుర్గుణమ్ 202**

మునీశ్వరుల మతానుసారము చిన్నవీధులు, సందుల ప్రమాణము రెండు రాజ

దండములుండవలెను. ప్రధానవీధులు నాలుగు దండములు గాని ఆరు లేక ఎనిమిది దండముల ప్రమాణము గాని యుండవలెను.

**నగరాదిషు సర్వేషు యుక్త్యా తన్మానయోజనమ్**
**రాజవీథీషు మార్గేషు విపణ్యాదిషు శిల్పవిత్ 203**

ఈ నగరములలో యుక్తియుక్తముగా నిర్మాణములు అనుకూలముగా నుండునట్లు చేయవలెను.రాజవీధులు, మార్గములు వ్యాపారకేంద్రములను సరియైన మానము లలో నిర్మాణము చేయవలెను.

**దణ్డషట్కప్రమాణేన వైశాల్యం కల్పయేత్క్రమాత్**
**దేవమానుష పైశాచ రాక్షసాఖ్యా: ప్రకీర్తితా: 204**

ఈమార్గముల వైశాల్యము (వెడల్పు) ఆరుదండముల ప్రమాణముతో నిర్మించ వలెను. ఇవి దేవ మానుష పైశాచ రాక్షసవీధుల నామములతో పిలువబడును.

**నారాచా వాస్తు భాగేషు వీథ్యన్తాశ్చ త్రికోణకా:**
**న తత్ర కల్పనం కుర్యాత్ప్రాణినాం హానిదం హి తత్ 205**

వీథుల మధ్యభాగము లేక రెండు వీథులు కలిసే స్థానము లేక త్రికోణముగానున్న వాస్తుభాగము నారాచమని పిలువబడును. ఈ స్థానములలో ఏవిధమైన నిర్మాణము చేయరాదు. దీనివలన ప్రాణులకు పీడ కలుగును.

**వీథ్యాదిసమ్ముఖం గేహం తథా గోపురసమ్ముఖమ్**
**విషమస్థల సంయుక్తం నిమ్న నిమ్నేతరాన్వితమ్ 206**

వీధులకు ఎదురుగా, గోపురములకు ఎదురుగా విషమస్థలమున్న (లోతైనభూమి) ఆభూమిలో ఏవిధమైన నిర్మాణము చేయరాదు.

**ఆర్జవేన విహీనశ్చ కర్తరీకృతమేవ చ**
**శాస్త్రవిచ్ఛిల్ప కార్యజ్ఞ: కారయేన్న కదాచన 207**

సరళముగా లేకున్న లేక కుటిలముగానున్న స్థలములో శిల్పజ్ఞుడు ఏవిధమైన నిర్మాణకార్యమును చేయరాదు.

**తటాకాది సమాయుక్తం నిష్కుటాది సమన్వితమ్**
**విశ్రాన్తి స్థానకం కుర్యాత్తత్ర తత్రసమన్తత: 208**

పద్మాది నగరములలో అనుకూల స్థలములలో తటాకము, ఉద్యానవనము, విశ్రాంతిగృహములను జలసహితముగా నిర్మించవలెను. ఆప్రదేశములో జనులకు మనోరంజనము కలుగుటకు క్రీడాస్థలమును నిర్మించవలెను.

**శ్మశానభూమి కల్పనము :-**

**ఐశాన్యభాగే వోదీచ్యాం దక్షిణస్యామథాపి వా**
**సన్నికృష్టనదీతీరే శ్మశానం నిర్దిశేద్బుధ: 209**

నగరమునకు ఈశాన్యభాగములో లేక ఉత్తరభాగములో దక్షిణభాగములో నదీ తీరభాగములో లేక నగరము బయట శ్మశానభూమిని నిర్మించవలెను.

**న వల్మీకసమీపే వా నిమ్నోన్నత తలేఽథవా**
**యథా న ధూమప్రసరస్తథా కార్యం పురాదిషు 210**

పాములు పుట్టలు లేని ఎత్తు పల్లములు లేని స్థలములో అక్కడి నుండి శవధూమము నగరములోనికి రాకుండ ఉండు ప్రదేశములో దూరముగా శ్మశానమును నిర్మించ వలెను. శ్మశానములో నుండి శవధూమము నగరములోనికి రాకుండ ఉండునట్లు శ్మశాన నిర్మాణము చేయవలెను.

**ఆగ్నేయ్యామథవాయవ్యాం వారుణో వా క్వచిత్పురే**
**చేరీఇ్చణ్డాల జాతీనాం కల్పయేచ్ఛిల్పకర్మవిత్ 211**

నగరమునకు ఆగ్నేయము లేక వాయవ్యదిశలో లేక పశ్చిమదిశలో చేరీ(సేవకుడు) చండాల (నీచులు) జాతులకు గృహములను నిర్మించవలెను.

**గో విశ్రాంతి స్థలాదికము :-**

**గ్రామాదిమేషు సర్వేషు గోవిశ్రాన్తిస్థలాదికమ్**
**ఖలఇ్చ నిర్దిశేచ్ఛిల్పీ మానదణ్డేన సర్వత: 212**

గ్రామములో గోవులు నిసించుటకు విశ్రాంతి తీసికొనుటకు తగిన పశువుల గొట్టము లను నిర్మించవలెను. అవి తిరుగుటకు తగిన భూమి మానదండానుసారము ఏర్పాటు చేయవలెను. వాటికి తినుటకు తగిన ధాన్యాదులను సమకూర్చవలెను.

**కాలికద్రవ్యరాశీనాం విక్రయస్థానకం తథా**
**విదుషాం పరిషత్స్థానమపి కల్ప్యం పురాదిషు 213**

నగరములో ధనమును జమచేయుటకు తగిన ధనాగారమును విక్రయస్థానములను నిర్మించవలెను. వ్యాపార కేంద్రములతోపాటు విద్వజ్జనుల సమావేశములకు తగిన స్థానములను కల్పించవలెను.

**ఐన్ద్రజాలికభూమిశ్చ తథాన్యాంశ్చ వినిర్దిశేత్**
**ఇత్యాది బహుధా స్థానం నగరాదిషు కీర్తితమ్**
**విజ్ఞాయశిల్పీ తత్సర్వం స్థాపయేన్నగరాదిషు 214**

నగరములో కొంతస్థలమును ఇంద్రజాలికులకు కేటాయించవలెను. వారుతమ కళను ప్రదర్శించుటకు కనుకూలముగా నుండునట్లు చేయవలెను. నగరశోభవృద్ధి పొందుటకు ఉపయోగకరమైన నిర్మాణములను శిల్పులు చేయవలెను. అన్ని విధములైన అవసరములు తీరుటకు తగిన విధముగా కీర్తిని పొందు విధముగా శిల్పులు నిర్మాణము లను చేయవలెను.

**పద్మాదినగర లక్షణకథననామక నవమాధ్యాయము సమాప్తము**

# 10. దుర్గ లక్షణనామక దశమాధ్యాయము

**దుర్గ లక్షణకథనము :-**

**దుర్గాణాం స్థాపనం ప్రాయో భూపానామాత్మ రక్షకమ్**
**తస్మాచ్ఛిల్పిగణై: కార్యం న తత్ర నగరాదికమ్ 1**
**క్వచిద్యది కృతేతస్య నిర్మాణం రచయేత్క్రమాత్**
**గిరికానన భేదేన తద్ద్వాదశక మీరితమ్ 2**

రాజులు తమ రక్షణకొరకు దుర్గనిర్మాణము చేయుదురు. అటువంటి స్థానములలో శిల్పులు సామాన్య నగర నిర్మాణముచేయరాదు.వాటి నిర్మాణ శైలిననుసరించి పర్వతము లపై లేక వనమధ్యములో పన్నెండు విధములుగా దుర్గముల నిర్మాణము జరుగును.

**ప్రథమగిరి దుర్గ లక్షణము :-**

**గిరిసానే గిరేర్మధ్యే మూర్ధ్ని వా యత్ప్రకల్పయేత్**
**గిరిదుర్గమితి ప్రోక్తం మునిభిశ్శాస్త్రపారగై: 3**

పర్వతములసమీపములో లేక పర్వతములకు మధ్యభాగములో లేక పర్వత శిఖరము లపైతగిన ప్రదేశములో నిర్మించు నిర్మాణములను మునులు గిరిదుర్గములుగా తెలిపిరి.

**మధ్యస్థదేవప్రాసాదదేవమన్దిర భూషితమ్**
**మన్త్ర్యాదిపరివారాణాం భవనాద్యైస్సమన్వితమ్ 4**

గిరి,దుర్గముల మధ్యభాగములో దేవమందిరములు నిర్మించవలెను.అక్కడ మంత్రులు పదాదికారులు వారి పరిజనులకు తగిన భవనములు నిర్మించవలెను.

**ప్రాచీముఖం ప్రకర్తవ్యమథవోత్తరదిజ్ముఖమ్**
**భటై: ఖడ్గధరైరన్యైస్సమన్తాత్సంవృతాఙ్గణమ్ 5**

దుర్గములు పూర్వముఖము లేక ఉత్తరముఖముగా నుండవలెను. ఆదుర్గములలో భటులు యోధులు, ఖడ్గధారులు,దుర్గరక్షకులు నాలుగువైపుల తిరుగుతు దుర్గ రక్షణ చేయవలెను.

**ద్వితీయ వన దుర్గ లక్షణము :-**

**వనమధ్యగతం దుర్గం వనదుర్గముదీరితమ్**
**ఊర్ధ్వస్థం భూమిభాగస్థమన్తస్థం చేతి తత్త్రిధా 6**

అరణ్యమునకు మధ్యలో నిర్మించు దుర్గమును వనదుర్గమనియందురు. ఈ దుర్గము 1.ఊర్ధ్వదుర్గము 2.భూమిదుర్గము 3.అంతస్థము అని మూడు విధములుగా నుండును.

**ఊర్ధ్వస్థం తుఙ్గభూమిస్థం భూమిస్థంభూతలాశ్రితమ్**
**సురఙ్గాశ్రితమన్తస్థం బోధ్యం శిల్పపరాయణై: 7**

ఊర్ధ్వస్థ దుర్గము వనములో ఎత్తైనప్రదేశములో నిర్మింపబడును. భూమిస్థ దుర్గము సమతల ప్రదేశములో నిర్మింపబడును. అంతస్థ దుర్గము సురంగములలో లోతైన ప్రదేశములలో నిర్మించబడును.

**శిలాపరమ్పరాతుఙ్గభాగస్థే దృఢభిత్తికై:**
**రక్షకైర్యామికైరన్యై: పరీతే చ సమన్తత: 8**

పర్వతములపై ఎత్తైన ప్రదేశములో బలమైన గోడలతో నిర్మించు దుర్గము ఊర్ధ్వస్థ దుర్గమనబడును. ఈ దుర్గమునకు నాలుగువైపుల రక్షక బటులుండి రక్షణ చేయబడును.

**దుర్గే ప్రాగాననే స్థాప్యం భూమిపాలస్య మన్దిరమ్**
**మన్త్ర్యాది పరివారాణాం భవనాని ప్రకల్పయేత్ 9**

ఈదుర్గములు పూర్వాభిముఖముగా నిర్మించవలెను. రాజభవనముండవలెను. మంత్రులు మున్నగు పరివారమునకు తగిన భవన నిర్మాణము చేయవలెను.

**సురఙ్గాదుర్గకే స్థాప్యం యోధాయుధ ధనాదికమ్**
**తలాశ్రితం తు తద్దుర్గం తుఙ్గప్రాకార సంయుతమ్ 10**

సురంగ దుర్గము పల్లపుభూమిలో కందక యుక్తముగా నుండును. యోధులతో రక్షణ కల్పించబడును. ధనసంగ్రహము కొరకు ధనాగారము భూతలములో నిర్మింప బడును. కందకమునకు నాలుగువైపుల ఎత్తైన ప్రాకారము నిర్మింపబడి యుండును.

**నలీకస్థాన భాక్కోణేష్వన్తర్ద్వారాశ్రితం తథా**
**ప్రస్తారోక్తప్రమాణేన కారయేదన్యకల్పనమ్ 11**

ప్రాకారమధ్యభాగములో నలీక (రహస్య)స్థానములో ఆయుధములు దాచుటకు తగిన రహస్యస్థానముండును. కోణభాగములలో బుర్జుల నిర్మాణము చేసి దానిలో అంతరద్వారములను నిర్మించవలెను. దుర్గ ప్రాకారమునకు లోపలిభాగములో ప్రమాణా నుసారము ఇతర నిర్మాణముల కల్పన చేయవలెను.

**తృతీయ సలిలదుర్గ లక్షణము :-**

**పారావారేణ నద్యా వా సవృతం స్థలముత్తమమ్**
**కథితం శిల్పశాస్త్రజ్ఞైర్నామ్నా సలిలదుర్గకమ్ 12**

సముద్రమధ్యములో లేక నదీమధ్యములో నున్న భూభాగముపై దుర్గము నిర్మించిన దానిని జలదుర్గమనియందురు. నీటిమధ్యలో దుర్గనిర్మాణము శిల్పజ్ఞులు చేయుట వలన దీనికి సలిల దుర్గనామము కలిగినది.

**భూపాలస్యేచ్ఛయా కార్యమన్తర్దుర్గ ప్రకల్పనమ్**
**దుర్గాత్తేరు భయతస్తూపకుడ్యసమన్వితమ్ 13**

రాజు తన ఇచ్ఛానుసారము లోపలి దుర్గమును నిర్మించవలెను. ఆదుర్గపు గోడల రెండు ప్రక్కలలో స్థూపములను నిర్మించవలెను.

**మధ్యస్థ రాజభవనమమాత్యాది స్థలోజ్జ్వలమ్**

**స్థలానుకూలత: స్థాప్యమన్యవాసాదికం పున: 14**

సలిల దుర్గము మధ్యలో రాజభవనము, మంత్రులు మున్నగువారికి తెల్లని వర్ణము లో భవనములను నిర్మించవలెను. స్థలము యొక్క అనుకూలత ననుసరించి మిగిలిన నిర్మాణములు చేయవలెను.

**సేనావాసం ససమ్భారం స్థాపయేచ్చ సమన్తత:**

**ససాలం సహితం వీరైర్యామికైస్తతరక్షకై: 15**

రాజభవన సమీపములో సముచితస్థానమును చూచి సేనాధిపతి సైనికుల నివాసము లనేర్పాటు చేయవలెను. ఆవశ్యక పదార్థములుంచుటకు తగిన భవన నిర్మాణము చేయవలెను. ఆదుర్గము యోధులతో ప్రాకారములతో రక్షణ కలిగి ఉండవలెను.

**చతుర్థ ఇరిణి (ఎడారి) దుర్గ లక్షణము :-**

**సలిలైస్తరు షణ్డైశ్చ లతాద్యైశ్చ వివర్జితే**

**దుష్ప్రవేశ్యే స్థలే తుఙ్గే సోపానాలి సమన్వితే 16**

**నిమ్నే వాఽథ స్థలే క్లుప్తమిరిణం దుర్గమిష్యతే**

**దుర్లఙ్ఘ్యమరిసేనాభిరభేద్యాఞ్చ సమన్తత: 17**

నీరు, కాష్ఠాదులు, లతాదులు, లేని ఎడారి ప్రదేశములో ఎత్తైన ప్రదేశములకు ప్రవేశించుటకు కష్టమగు స్థలములో సోపాన పంక్తి సహాయములో పైభాగమునకు వెళ్ళుటకనుకూలమైన ప్రదేశములో ఎత్తైన స్థలములో నిర్మించిన దుర్గము ఇరిణదుర్గ మగును. అది శత్రుసేనలకు అభేద్యమైనదై యుండును.

**పరిఖాం పృథుసాలాఞ్చ కల్పయేచ్ఛిల్పకర్మవిత్**

**తన్మధ్యే భూమిపాలస్య ద్వారోపద్వారసంయుతమ్ 18**

శిల్పకోవిదులు దీని కొరకు పరిఖను (కందకము) విశాలమైన ప్రాకారమును నిర్మించ వలెను. మధ్యలో రాజుకొరకు ద్వారములు, ఉపద్వారములతో రాజభవనమును నిర్మించ వలెను.

**నానాశాల సమోపేతం నాలికాది స్థలాన్వితమ్**

**ప్రచ్ఛన్నమార్గ సంయుక్తం భవనం రచయేద్బుధ: 19**

రాజభవనము, వివిధ ప్రకారములైన శాలలు, మందిరమును నిర్మించవలెను. నాలికాస్థలము రహస్యమార్గములతో ఇతరులకు కనపడకుండ ఉండునట్లు శిల్ప కోవిదులు నిర్మించవలెను.

**మన్త్ర్యాది పరివారాణాం భవనాని సమన్తత:**

**సేనాస్థానం ససమ్భారం సాయుధం యన్త్రగర్భితమ్**

**యోగోదూరతరస్థేన మార్గేణాస్య సురక్షక: 20**

మంత్రులు, రాజపరివారములకు నాలుగువైపుల భవన నిర్మాణము చేయవలెను. సైనికులకు ప్రజలకు కావలసిన వస్తుసామగ్రి ఒక స్థలములో జాగ్రత్తగా నుంచవలెను. వివిధములైన యంత్రాయుధములు రక్షణకొరకు దూరమార్గములకు తీసికొనివెళ్ళు విధముగా ఏర్పాటు చేయవలెను.

**పంచమ దైవత దుర్గలక్షణము :-**

**క్వచిద్భూధర మార్గేషు నద్యాస్తీరాదిషు స్థలమ్**
**సహజాగాధపరిఖా సంవృతం తత్తు దైవతమ్ 21**

పర్వతమార్గములలో నదుల సమీపములో సహజముగా ఏర్పడిన కందకములతో ప్రాకారములో నున్న స్థలమును దైవతమందురు.

**తత్రైవ దుర్గ నగరం స్థాపయేత్స్థల యోగ్యకమ్**
**యుగ్మాయుగ్మపదోపేతం ద్వారోపద్వార సంయుతమ్ 22**

అక్కడ స్థలమునకనుకూలమైన దుర్గమును నిర్మించవలెను. లోపల బయట రెండేసి పదములతో ద్వారములు ఉపద్వారములను నిర్మించవలెను.

**సప్రాకారం ససైన్యఇ్చ మధ్యస్థక్షత్ర మన్దిరమ్**
**యోధావాససమోపేతమాయుధాగార సంయుతమ్ 23**

ప్రాకారము లోపల సైనికులతో కూడినదై మధ్యభాగములో రాజభవము నిర్మాణము కలిగి యుండవలెను.యోధులకు కావలసిన ఆయుధములుండుటకు తగిన ఆయుధ భాగముండవలెను.

**ఏకానేక తలోపేతశాలాభిశ్చ సమజ్జ్వలమ్**
**మన్త్రాది పరివారాణాం భవనాద్యైశ్చ సంయుతమ్ 24**

దుర్గములో అనేక అంతస్తుల భవనములుండవలెను. ఈ భవనములు సుందరముగా సున్నముతో నిర్మింపబడవలెను. మంత్రులు ఇతర పరివారము కొరకు భవననిర్మాణము చేయవలెను.

**ఏకముఖద్విముఖ చతుర్ముఖ దుర్గ లక్షణము :-**

**నదీ నదీశతీరే వా గిరిసానౌ సమస్థలే**
**చతురస్రం కృతం దుర్గమేకాననాముదీరితమ్ 25**

ఆరవ ఏకముఖము, ఏడవ ద్విముఖము, ఎనిమిదవ చతుర్ముఖ లక్షణములు తెలుపబడును. నదీతీరములో సముద్రతటముపై లేక పర్వతస్థలములలో సమతల భూమిలో చతురస్రములో ఒకముఖము కలిగిన దుర్గమును నిర్మించవలెను.

**అగాధాం పరిఖాఇ్చర్యాదలఙ్ఘ్యామరిసైనికైః**
**ద్వారోపద్వార సంయుక్తం నలీకస్థాన శోభితమ్ 26**

శత్రురాజులు ప్రవేశించుటకు వీలుకాని విధముగా లోతైన కందకములుండవలెను. దీనిలో ప్రధానద్వారములు ఉపద్వారములు రహస్యప్రదేశములు నలీకస్థలములు సుందరముగా నిర్మించబడవలెను.

**ప్రాకారపఞ్చకోపేతం దిగ్భద్రేణ విరాజితమ్**
**మధ్యస్థ భూపసదనమావృతం మన్త్రి హర్మ్యకైః 27**
**కూటకోష్ఠాదిసహితమనేకాట్టాల సంయుతమ్**

ఈ నగరములో ఐదు విధములైన ప్రాకారములు కోణభాగములందు బలమైన బుర్జులు నిర్మించవలెను. మధ్యభాగములో రాజభవనముండవలెను. మంత్రులకు మిగిలవారికి తగిన విధముగా భవనములు నిర్మించవలెను. కూట కోష్ఠముల (గుప్త మైన లోపలి భాగములు) తో కూడిన భవనములను నిర్మించవలెను.

**ఏకాననన్తు ప్రాజ్నిష్ఠం ద్విముఖం దక్షిణోత్తరమ్ 28**
**చతుర్వక్త్రఞ్చతుర్దిక్థం దుర్గస్యాస్య విధీయతే**
**దృఢార్గల సమోపేత కవాటద్వయ శోభితమ్ 29**

ఏకముఖీ దుర్గమునకు పూర్వాభిముఖముగా ద్వారము నిర్మించవలెను. ద్విముఖి దుర్గమునకు దక్షిణోత్తర ముఖముగా,చతుర్ముఖ దుర్గమునకు నాలుగు దిశలలో ద్వార ముండునట్లు నిర్మించవలెను.కిటికీలతోపాటు బలమైన అడ్డకమ్మిల నిర్మాణము చేయవలెను.

**సోపకుడ్యాం దుర్గభిత్తిం రచయేదశ్మ నిర్భరామ్**
**స్థలానుకూలతః స్థాప్యమన్యావాస స్థలాదికమ్ 30**

దుర్గములో అనుకూలమైన స్థలమున్నపుడు చిన్నప్రాకారములను పాషాణములను పయోగించి నిర్మించవలెను.ఇతర జనుల నివాసములకు తగిన గృహములను కల్పన చేయవలెను.

**నవమ కూర్మ దుర్గ లక్షణము :-**

**ప్రలోభనాయ శత్రూణాం స్తమ్భనాయ చ యుక్తితః**
**నవమధ్యే గిరిస్సానౌ కల్పితఙ్కూర్మ దుర్గకమ్ 31**

శత్రువులను ప్రలోభపెట్టి ఆకర్షించి యుక్తితో బంధించి ఖైదు చేయుటకు వన మధ్యములో లేక పర్వతములపై నిర్మించు దుర్గమును కూర్మ దుర్గమందురు.

**ఇష్టికాభిర్దారుఖణ్డైశ్చణవస్త్ర పటాదిభిః**
**ప్రచ్ఛన్నమార్గ సంయుక్తం కల్పనం యన్త్రగర్భితమ్ 32**

ఈ దుర్గములను ఇటుకలు, కర్రలుపయోగించి నిర్మించవలెను. లేనియెడల వస్త్రములు, పట్టికలు కర్రదుంగలనుపయోగించ వచ్చును. దీనిలో గుప్తద్వారములు నిర్మించి దానిలో శస్త్రధారులైన యోధులను రక్షణకొరకు నియమించవలెను.

**పఞ్చపైస్సాలకైర్యుక్తం పఞ్చాద్యైశ్చ సమన్వితమ్**
**తాత్కాలికం కల్పనఞ్చ పరమోహకరం పరమ్ 33**

ఈ దుర్గమునకు విశాలమైన ప్రాకారముండవలెను. కందకము బురదతో నిండి యుండి చూచేవారికి మట్టిగా భ్రమను కలిగించవలెను.

**దశమ పారావత దుర్గ లక్షణము :-**

**సఞ్జాతే తుములే యుద్ధే స్వయమాగత్య భూమిప:**
**స్వాత్మరక్షాదికం కర్తుం కృతం తాత్కాలికం స్థలమ్ 34**
**పారావతాఖ్యం నిర్దిష్టం దుర్గలక్షణ పండితై:**

భయంకరమైన యుద్ధము ఆరంభమైనపుడు రాజుకు స్వయముగా వచ్చి రక్షణ పొందుటకు తాత్కాలికముగా నిర్మించు యుద్ధదుర్గమును పండితులు పారావత దుర్గమని తెలిపిరి.

**స్యన్దనైర్వారణై రశ్వైర్యోధైరాయుధధారిభి:**
**పరితోరక్షితం దుర్గం మూలసైన్యైరనేకధా 35**

ఈ దుర్గములో రథములు, ఏనుగులు,అశ్వములు యోధులు మున్నగు చతురంగ బలములను దుర్గ రక్షణకు ఏర్పాటు చేయవలెను.

**ఏకాదశ ప్రభుదుర్గ లక్షణము :-**

**వనమధ్యే గిరేస్సానౌ దుష్ప్రవేశ్య స్థలే౽థవా**
**అగాధపరిఖోపేతం క్షుద్రపుర్యా సమన్వితమ్ 36**

వనమధ్యములో, పర్వతములపై లేక ఇతరులు ప్రవేశించుటకు వీలుకాని స్థలములో లోతైన కందకములతో కూడిన దుర్గము ప్రభుదుర్గమగును. దీనికి నాలుగు వైపుల చిన్నచిన్న గ్రామములుండును.

**ఏకాననేన సంయుక్తం ద్వారోపద్వార రక్షితమ్**
**మధ్యే ఛన్నపథోపేతం ప్రాకారద్వాదశావృతమ్ 37**

ఈ దుర్గము ఏకముఖము కలిగియుండును. ద్వారములు ఉపద్వారములు ఎల్లపుడు రక్షణతో కూడియుండును.వీటిమధ్యలో రహస్య మార్గములు దాగియుండుటకు వీలుగా నుండును. బయటివైపు ప్రాకారము నిర్మింపబడి యుండును.

**క్షుద్రోపక్షుద్ర కర్ణాఢ్యం విమానైరపి మణ్డితమ్**
**మధ్యస్థ భూపభవనం దుర్గాన్తర సమావృతమ్ 38**

ప్రాకారములు వాటిపై చిన్నచిన్న శిఖరములతో కూడిన భవనములుండును. మధ్యభాగములో రాజభవనముండును. నాలుగువైపుల దుర్గము ఆవరించి యుండును.

**యుగ్మ సఞ్చా కవాటాదియుక్తభాగత్రయోజ్జ్వలమ్**
**ససైన్యం సాయుధాగారం చిరసమ్భారసమ్భృతమ్**

**యోధ యన్త్రస్థలోపేతం ప్రభుదుర్గముదీరితమ్ 39**

రాజభవనములలో రెండు రెక్కలు కలిగిన తలుపులు మూడుభాగముల వరకు నిర్మింపబడును. సైన్యముతోపాటు ఆయుధాగారము, జనోపయోగమైన సామగ్రి సంపూర్ణముగా నుండవలెను. యోధులుండు స్థలములో యుద్ధసామగ్రి యంత్రములు సంపూర్ణముగా నుండవలెను.

**ద్వాదశ యుద్ధదుర్గ లక్షణము :-**

**భూపాలైర్దేశసీమాన్తే దుష్ప్రవేశ స్థలేఽథవా**
**యుద్ధార్థం కల్పితం దుర్గం యుద్ధదుర్గామితీర్యతే 40**

రాజు తనకు అనుకూల ప్రదేశములో లేక శత్రువులు ప్రవేశించుటకు సాధ్యముకాని ప్రదేశములో యుద్ధము కొరకు దుర్గమును నిర్మించిన అది యుద్ధదుర్గమని పిలువబడును.

**మహాదుర్గసమోపేతం నలీకస్థానభీకరమ్**
**యుద్ధభిత్త్యఙ్గణోపేతమన్తర్వా బహిరేవ వా 41**

నలీకస్థానములతో మహాదుర్గరూపములో నిర్మించవలెను. యుద్ధస్థితి ననుసరించి దృఢమైన ప్రాకారములతో లోపల బయట భాగములలో అంగణములను (ఇంటి ముందు ఖాళీస్థలము) నిర్మించవలెను.

**కోణాష్టకం కోణషట్కమథవా స్థలయోగ్యకమ్**
**ఛన్నమార్గైరనేకశ్చ సోపానావలిభిర్యుతమ్ 42**

అక్కడి స్థలస్వరూపము ననుసరించి ఎనిమిది ఆరు కోణములలో బుర్జులు నిర్మించవలెను. సురంగమార్గములు, సోపానములతో కూడియుండునట్లు నిర్మించవలెను.

**మధ్యస్థ రాజభవనం సాలద్వాదశకావృతమ్**
**మన్త్ర్యాది భవనోపేతం చిరసమ్భారపూరితమ్ 43**

మధ్యభాగములో రాజభవనము బయటిభాగములో ప్రాకారము నిర్మించవలెను. మంత్రులకు భవనములు జీవించుటకవసరమైన సామగ్రి సంపూర్ణముగా లభించునట్లు ఏర్పాటు చేయవలెను.

**బహుభిర్దుర్గకూటాఖ్యైః కల్పనైశ్చ సమన్వితమ్**
**వరాకన సమోపేతం బహిశ్శాలా సమన్వితమ్ 44**

నాలుగువైపుల కూట దుర్గముల నిర్మాణము చేయవలెను. యుద్ధమునకవసరమగు ఆయుధములు నిలువఉంచుటకు వివిధ రకములైన గదులతో కూడిన భవన నిర్మాణము చేయవలెను.

**వీథీషు క్షుద్రవీథీషు ముఖభద్రకమణ్డితమ్**
**యుగ్మ సఙ్ఖ్యకవాటాదియుక్త భాగత్రయోజ్జ్వలమ్ 45**

ఈ దుర్గములో అనేకమైన రాజమార్గములు, చిన్నవీధుల నిర్మాణము చేయవలెను. వివిధ రకములైన ద్వారములకు రెండేసి తలుపులు సుందరముగా తయారుచేయవలెను.

**నానాజాతిగృహోపేతం భూపాలస్యేచ్ఛయాఽథవా**
**శాలాభిత్త్యఙ్గనోపేతం తత్రతత్ర చ వాస్థలే**
**దుర్భేధ్యమరిసేనాభిర్యన్త్రగర్భిత కుద్యకమ్ 46**

ఈ నగరములో వివిధ జాతుల జనులు రాజు ఇచ్ఛానుసారము నివసించవలెను. రాజు కోరిక ననుసరించి శాలలు,ప్రాకారములు,ప్రాంగణములు నిర్మించవలెను. శత్రుసేనలు ఆక్రమించకుండ రక్షణ దృష్టితో దుర్భేద్యముగా ప్రాకార నిర్మాణము చేయవలెను. యోధులకొరకు అవసరమైన ఆయుధములు క్షిపణులు ప్రాకారములపై ఏర్పాటు చేయవలెను.

**దుర్గలక్షణకథననామక పదవ అధ్యాయము సమాప్తము**

## 11. దేవప్రాసాదభూమాన కథననామక ఏకాదశాధ్యాయము

**దేవప్రాసాద భూమాన లక్షణము :-**

**దేవానాం వాస్తుభూమిస్తు ప్రాయో దైర్ఘ్యాన్వితా మతా**
**పురస్య మధ్యభాగేషు చతురశ్రాపి సా మతా 1**

దేవాలయములకు పయోగపడు వాస్తుభూమి పొడవు వెడల్పులతో కూడి యుండవలెను. ఈ భూమి పురమునకు మధ్యభాగములో చతురస్రముగా సమతలముతో నుండవలెను.

**చతురష్టకభాగాఖ్యో నిర్ణయ: పరికీర్తిత:**
**చతుస్సప్త చతుష్షడ్వా చతు: పఞ్చాపి వా క్వచిత్ 2**

దేవాలయ భూమి నాలుగు విధములుగా ఉండును.

1. నాలుగుభాగములు వెడల్పు ఎనిమిది భాగములు పొడవు కలది.
2. నాలుగుభాగములు వెడల్పు ఏడు భాగములు పొడవు కలది.
3. నాలుగుభాగములు వెడల్పు ఆరు భాగములు పొడవు కలది.
4. నాలుగుభాగములు వెడల్పు ఐదు భాగములు పొడవు కలది.

**దీర్ఘ వాస్త్వితి శిల్పజ్ఞై: కీర్త్యతే దేవతాలయే**
**సమాం సమాం వాస్తుభుమిఇ్చతురశ్రాం విదుర్బుధా: 3**

ఈ విధముగా శిల్పజ్ఞులు దేవాలయ నిర్మాణములో దీర్ఘచతురస్రవాస్తును గణించిరి. సమానమైన పొడవు వెడల్పులు గలభూమిని చతురస్ర భూమి యందురు.

**పఞ్చాశద్దణ్డవాపి శతదణ్డమథాపి వా**
**ద్విశతం త్రిశతం వాపి చతు: పఞ్చశతాని వా** **4**
**షట్శతం వా సప్తశతం శతాష్టావధి భాషితమ్**
**స్థలానుకూలం కథితం భూపాలస్యేచ్ఛ వాఽథ వా** **5**
**అథవా మూర్తిభేదేన దేవగేహప్రమాణకమ్**

ఈదేవాలయ భూమి 50 రాజదండముల పొడవుతో నుండును. లేనియెడల 100, 200,300,400,500,600,700,800, మానక రాజదండముల పొడవుతో నుండును. ఈ భూమి కొలతలు అక్కడ ఉన్న స్థలమునకనుకూలముగా నుండవచ్చును. లేనియెడల రాజుల ఇచ్ఛానుసారము ఇతర ప్రమాణములతో నుండవచ్చును. దేవతామూర్తుల భేదముననుసరించి దేవాలయ ప్రమాణమును కల్పన చేయవలెను.

**గర్భగృహద్వార ప్రమాణము :-**

**దణ్డత్రిపాదమానం నా దణ్డార్ధనాథ దణ్డకమ్** **6**
**ద్వారమానమితి ప్రోక్తం శిల్పశాస్త్ర విశారదై:**
**తదేకభాగ వృద్ధ్యాత్ర సర్వద్వార ప్రమాణకమ్** **7**

ద్వారమును రాజదండములో 3/4వవంతు లేక 1/2వంతు ప్రమాణముతో లేక రాజదండ ప్రమాణముతో నిర్మించవలెనని శిల్పశాస్త్రజ్ఞులు తెలిపిరి. దీనిలో ఒక ద్వారము ప్రమాణముననుసరించి మిగిలిన ద్వారముల ప్రమాణమును తెలిసికొనవచ్చును.

ఉదాహరణకు ప్రథమద్వారము వెడల్పు 3పాదములున్న పొడవు 6 పాదముల ప్రమాణమునుంచవలెను. ఇదేవిధముగా మిగిలిన ద్వారముల వెడల్పుల ననుసరించి రెట్టింపు ప్రమాణముతో పొడవుండవలెను.

**ద్వారపఞ్చక హీనం తత్కారయేన్న కదాచన**
**ద్వారమేకం ద్వారయుగ్మఞ్చతుర్ద్వారమథాపి వా** **8**

ఐదు ద్వారములకన్న తక్కువఉన్న భవనమును ఎప్పుడు నిర్మించరాదు. ఇదే విధముగా ఒకద్వారము కలది, రెండు లేక నాలుగు ద్వారములు కలవానినికూడ నిర్మించరాదు.

**మహాధిష్ఠాన సంయుక్తఙ్గోపురైశ్చ సముజ్జ్వలమ్**
**ప్రాచీముఖం ప్రకర్తవ్యం ప్రాయశో దేవమందిరమ్** **9**

గోపురములను ఉజ్జ్వలముగా సుందరముగా నిర్మించవలెను. పూర్వదిశకు ముఖము గా చేసి సాధారణముగా దేవాలయములను నిర్మించు విధానమున్నది.

**గన్ధర్వభాగే వాగ్నేయ్యాం కీర్తిత: పచనాలయ:**
**భల్లాటే దన్తకే వాపి యాగశాలా విధీయతే** **10**

దేవాలయ స్థలములో గంధర్వభాగము లేక ఆగ్నేయదిశలో పాకశాలను నిర్మించ వలెను. భల్లాట లేక దంతభాగములో యాగశాలను నిర్మించవలెను.

**రోగే వా వహ్నిభాగే వా శాలా వైవాహికీ మతా**
**మిత్రే వా శోషభాగే వా దేవీస్థానం ప్రకీర్తితమ్ 11**

రోగ లేక వహ్ని(అగ్ని)భాగములలో వివాహమండపము నిర్మించవలెను. మిత్ర లేక శోషభాగములో దేవీమందిరము నిర్మించవలెను.

**భాస్కరే భూధరే భాగే పరివారాంశ్చ కల్పయేత్**
**ద్రవ్యశాలా భుజఙ్గే స్యాదుద్యానమపి తత్ఫలే 12**

భాస్కరభాగము మరియు భూధరభాగములలో పరివారము నిసించవలెను. భుజంగభాగములో ద్రవ్యశాల,వస్తువులుంచు గది లేక కోశాగారమును, ఉద్యాన వనమును నిర్మించవలెను.

**మిత్రదౌవారయోర్మధ్యే వాస్తుమధ్యేథవా పున:**
**గర్భగేహం ప్రకర్తవ్యం దేవాదీనాం శుభప్రదమ్ 13**

మిత్ర లేక దౌవారిక భాగములో లేక వాస్తుభూమి మధ్యభాగములో గర్భగృహ నిర్మాణము చేయవలెను. ఇది దేవాదులకు శుభప్రదమగును.

**వారాహం నారసింహం వా శ్రీధరం వా జనార్దనమ్**
**అచ్యుతం పుణ్డరీకాక్ష మనన్తశయనం పున: 14**
**నారాయణం కేశవం వా మాధవం పురుషోత్తమమ్**
**వైకుణ్ఠనాథమథవా గోవిన్దంవా త్రివిక్రమమ్ 15**
**శ్రీరామం వాసుదేవం వా క్షేత్రనాథమథాపి వా**
**పద్మనాభముఖానన్యాన్థాపయేద్విష్ణుమన్దిరే 16**
**ఆశీనం వా శయనం వా తిష్ఠన్తం వేదికాశ్రితమ్**

వరాహ,నారసింహ,శ్రీధర,జనార్దన,అచ్యుత,పుండరీకాక్ష,అనంత, నారాయణ, కేశవ,మాధవ, పురుషోత్తమ,వైకుంఠనాథ,గోవింద,త్రివిక్రమ,శ్రీరామ,వాసుదేవ,క్షేత్ర నాథ,పద్మనాభ ఇత్యాది దేవతలమూర్తులను మందిరములో స్థాపించవలెను. ఈ ప్రతిమలు మూడు ప్రకారములుగా నుండును. 1.ఆసనస్థ (కూర్చొని ఉండుట) 2. శయనస్థ (పరుండి ఉండుట) 3. నిలబడి యుండుట.

**శివాలయ ప్రతిమలు :–**

**గౌరీపతిం వృషారూఢం సన్త్యానటమథాపి వా 17**
**కిరాతం దక్షిణామూర్తిం గఙ్గాధరమథాపి వా**
**చన్ద్రశేఖరదేవతా పశునాయకమేవ వా 18**
**లిఙ్గమూర్తి: క్షేత్రమూర్తీస్త్రీర్థమూర్తీశ్చ సర్వత:**

**అన్యాశ్చ దేవతామూర్తి: స్థాపయేచ్ఛివమన్దిరే 19**

శివమందిరములో గౌరీపతి, వృషారూఢ, సంధ్యానట, కిరాత, దక్షిణామూర్తి, గంగాధర, చంద్రశేఖర,పశునాయక,లింగమూర్తి, క్షేత్రమూర్తి, తీర్థమూర్తులతోపాటు నాలుగువైపుల ఇతరదేవతా మూర్తులను స్థాపన చేయవలెను. పార్వతి, గణేశ, కార్తికేయ, నందికేశ్వరాది శైవ పరివార ప్రతిమలను ప్రతిష్ఠించవలెను.

**గర్భగృహ ప్రమాణము :-**

**దేవతానాం గర్భగేహం వాస్తుభూమివశాన్నతమ్**
**దీర్ఘం వా చతురశ్రం వా ధనుర్వాద్గజ పృష్ఠకమ్ 20**

దేవాలయములో గర్భగుడి ప్రమాణము వాస్తుభూమి ననుసరించి తెలుపబడెను. గర్భగృహములో కొన్ని పొడవుగా కొన్నిచతురస్రముగా కొన్నిధనురాకారములో కొన్ని గజపృష్ఠ ఆకారములో నుండును.

**దణ్డద్వయం తద్ద్విగుణం గర్భగేహప్రమాణకమ్**
**ఏకైక భాగవృద్ధ్యా: తఞ్చతుర్దశకసీమకమ్ 21**

గర్భగృహ ప్రమాణము రెండు దండములు లేక నాలుగు దండముల ప్రమాణముతో నుండును. ఈ ప్రమాణమునకు ఒక్కొక్క దండము వృద్ధితో పద్నాలుగు రాజదండముల ప్రమాణము వరకు గర్భగృహమును నిర్మించవచ్చును.

**సాలిన్ద వా ముఖద్వారం పఙ్క్తిసోపాన భాసురమ్**
**దృఢార్గల సమోపేతకవాటద్వయ భాసురమ్ 22**

గర్భగృహ నిర్మాణము అలిందముతో కూడిఉండవలెను. దాని ముఖ్యద్వారము మెట్లతో కూడియుండును. గర్భగృహ ద్వారమునకు రెండురెక్కలు గల తలుపులు దృఢముగా నిర్మించవలెను.

**దశహస్తాది తత్తుఙ్గమాన ముక్తం మునీశ్వరై:**
**కూటకోష్ఠసమాయుక్తం విమానైరపి మండితమ్ 23**

ద్వారముల ఎత్తు పది హస్తముల ప్రమాణముంచవచ్చునని మునుల మతము. విమానములు(శిఖరములు) మందిరములపై భాగములో సుందరముగా నిర్మించవలెను.

**ద్వారమాన క్రమేణైవం భిత్తిమానశ్చకల్పయేత్**
**ఏకప్రాకారమథవా ప్రాకారత్రయ భాసురమ్ 24**

ఈ గర్భగృహముల ద్వార ప్రమాణము ప్రాకారముల ప్రమాణము నిర్ధారణ చేయవలెను. దేవాలయము కొరకు ఒకటి లేక మూడు ప్రాకారములు నిర్మించవలెను.

**శతాఙ్ఘ్రిమణ్డపం వాపి సహస్రాఙ్ఘ్రికమణ్డపమ్**
**వార్షికం మణ్డపఞ్చైవ మాసమణ్టపికం తథా 25**

ఈ మందిరములో శతపాద (వందస్తంభములు) మండపము లేక సహస్రపాద

(వెయ్యిస్తంభములు) మండపము నిర్మించవలెను. వార్షిక ఉత్సవములు చేయుటకు మండపము మరియు మాసోత్సవ మండపముల నిర్మాణము చేయవలెను.

**అన్యాంశ్చ మణ్డపశ్చిల్పీ కల్పయిత్వావిధానత:**
**సచత్వరాం మహాశాలాం వార్ష్ణలేన సమన్వితామ్**
**తత్తద్భాగ ప్రమాణేన స్థాపయేద్వాస్తు మానవిత్ 26**

శిల్పి గణము ఇతర మండపములను విధివిధానము ననుసరించి నిర్మించవలెను. మహాశాలలకు అనుబంధముగా ఆసన పీఠములను నిర్మించవలెను. నిర్మాణము లన్నింటిని శిల్పులు అవసరమైన ప్రమాణములనుపయోగించి చేయవలెను.

**దేవప్రాసాద భూమానకథన నామక ఏకాదశాధ్యాయము సమాప్తము**

## 12. నృపప్రాసాద భూమన లక్షణ నామక ద్వాదశాధ్యాయము

**శుభదా చతురశ్రా భూర్భూమిపానాం విశేషత:**
**పరస్యమధ్యభాగే వా నిర్దిష్టే వా స్థలోత్తమే 1**
**భూపహర్మ్య ప్రకర్తవ్యం తల్లక్షణమనోహరమ్**

రాజప్రాసాద విషయము తెలియజేయబడుతున్నది. చతురస్రాకారపు స్థలములో రాజలకొరకు భవనము నిర్మించవలెను. పురమునకు మధ్యభాగములో ఉత్తరస్థలములో రాజప్రాసాదము శుభలక్షణములతో సుందరముగా నిర్మించవలెను.

**గభీరపరిఖోపేతం ద్వారోపద్వార శోభితమ్ 2**
**చూలీహర్మ్యసమాయుక్తం పక్షిశాలాభిరన్వితమ్**

రాజభవనమునకు నాలుగు వైపుల కందక నిర్మాణము చేయవలెను. అనేకద్వారము లతో కూడియుండవలెను. పలు అంతస్తుల భవనములతోపాటు పక్షిశాలలు కూడ నిర్మించవలెను.

**పఞ్చాశద్దణ్డమానాది దణ్డపఞ్చశతావధి 3**
**ప్రమాణమిహ నిర్దిష్టం భుమిపాలస్య మన్దిరే**
**అథవా భాగమానేన కారయేన్నృప మన్దిరమ్ 4**

రాజప్రాసాదము యాబది రాజదండముల ప్రమాణముండవలెను. ఐదు వంతుల రాజదండముల ప్రమాణముతో కూడ నిర్మించవచ్చును. లేనియెడల దొరికిన స్థలము ననుసరించి రాజప్రాసాదము నిర్మించవలెను.

**సూర్యైకం వారణైకం వా తస్య మానముదీరితమ్**
**ఏకాననం వా ద్విముఖం చతురాననమేవ వా 5**

వాస్తు నిర్మాణము కొరకు లభించు స్థలములో పన్నెండుభాగములుగా గాని ఎనిమిది భాగములుగాగాని విభజించవలెను. ఒకభాగములో రాజభవనమును నిర్మించవలెను. ఇది ఒకటి రెండు లేక నాలుగు ముఖ్యద్వారములతో నిర్మించవచ్చును.

**మేషే వా వహ్నిభాగే వా మన్త్రిహర్మ్యం ప్రకల్పయేత్**

**ఆకాశే వాఽథ పవనే సేనానాథస్య మన్దిరమ్ 6**

మేషము లేక వహ్ని (అగ్ని) భాగములలో మంత్రి భవనమును నిర్మించవలెను. ఆకాశ లేక పవన పదభాగములలో సేనాపతి భవనముండవలెను.

**ప్రాసాదభిత్తిమభితో బహిర్వా తచ్చ కల్పయేత్**

**పురోహితాది నిలయైస్సహితం వా విశేషత: 7**

పురోహితాది పరిజనులకు ప్రాకార సహితముగాగాని లేక ప్రాసాద రహితముగా గాని భవనములను రాజప్రాసాద ప్రాకారమునకు బయటిభాగమున నిర్మించవలెను.

**ద్వితీయావరణే వాఽపి తృతీయావరణేఽపి వా**

**భూధరే రుద్రకే భాగే న్యాయశాలా విధీయతే 8**

రెండవ లేక మూడవ ఆవరణకు మధ్యలో భూధర మరియు రుద్రపదములలో న్యాయశాలను నిర్మించవలెను.

**ఈశాన్యే దేవతాగారం సావిత్రే కోశమన్దిరమ్**

**మిత్రభాగే ప్రహరణస్థానముక్తం మునీశ్వరై: 9**

ఈశాన్యభాగములో దేవాలయము సావిత్రభాగములో కోశాగారము నిర్మించ వలెను. మిత్రభాగములో ఆయుధాగారము నిర్మించవలెనని మునులు తెలిపిరి.

**మధ్యభాగే రాజవేశ్మ నవసౌధ తలావధి**

**నానాశాలా సమోపేతం కూటకోష్ఠాద్యలఙ్కృతమ్ 10**

మధ్యభాగములో రాజభవనము నిర్మించవలెను. రాజప్రాసాదము తొమ్మిది అంతస్తుల వరకు నిర్మించవచ్చును. అనేక విధములైన గదులను నిర్మించవలెను.

రాజప్రాసాదము తొమ్మిది అంతస్తుల వరకు నిర్మించవచ్చును. అనేక విధములైన గదులను నిర్మించవలెను. శిఖరములతో సుందరముగా రాజప్రాసాదముండవలెను.

**శిఖరావలిసందృశ్యం కల్పనాశతశోభితమ్**

**వాతాయన శతోపేతం మధ్యచత్వర మణ్డితమ్ 11**

రాజప్రాసాదముపై శిఖరములు గోపురముల నిర్మాణము అతిసుందరముగా నుండవలెను. దీనిలో అనేకమైన కిటికీలు నాలుగువైపుల గాలివచ్చుటకనుకూలముగా నిర్మించవలెను.

**సప్తవిధ క్రియాశైలి :-**

**పాఞ్చాలీమాగధీ చాన్యా శౌరసేన చ వాఙ్గికీ**

**కోసలీ చాపి కాలిఙ్గీ ద్రావిడీతి క్రియాకలా 12**
**ప్రసిద్ధా శిల్పకార్యేషు కల్పనాశతశోభినీ**
**దేశభేదేన భూపాల: స్వేచ్ఛయా తాం సమాశ్రయేత్ 13**

రాజప్రాసాదముల నిర్మాణములో ప్రసిద్ధములైన ఏడు విధములైన శైలులున్నవి. 1. పాంచాలి 2.మాగధి 3.శౌరసేని 4. వాంగికి 5.కోసలి 6.కాలింగి 7.ద్రావిడి శైలులు ప్రసిద్ధమైనవి. వీటిలో కూడ అనేక విధములైన విశేష రీతులు కనపడును. వివిధ దేశములలో తమతమ శైలీ భేదములనుసరించి వారి ఇచ్ఛాను సారము భవన నిర్మాణము చేయుదురు.

**సోమేవా దన్తకే భాగే భోజనాగారమీరితమ్**
**విశాలమాపభాగే వా కల్పయేచ్ఛిల్ప కర్మవిత్ 14**

వాస్తుస్థలములో సోమభాగములో భోజనశాల నిర్మించవలెను. ఆపభాగములో వంటగదిని శిల్పశాస్త్రజ్ఞులు నిర్మాణము చేయవలెను.

**కిన్నరేభాస్కరే వాథ విహారస్థలమిష్యతే**
**తత్రైవోద్యానభూమిఞ్చ నిర్దిశేత్తుష్టి హేతవే 15**

కిన్నర లేక భాస్కరభాగములో రాజోద్యానము రాజు కొరకు నిర్మించవలెను. రాజు సంతోషమును పొందుటకు తగిన విధముగా సుందరమైన తోటను లతలు మండపములతో కూడిన విధముగా నిర్మించవలెను.

**గాన్ధర్వే వారుణస్థానం పుష్పకే వాజిమన్దిరమ్**
**భృఙ్గరాజకభాగే చ భిషక్శాలాదయో మతా: 16**

గంధర్వభాగములో ఏనుగులశాల పుష్పకభాగములో అశ్వశాల నిర్మాణము చేయ వలెను. భృంగరాజ పదములో వైద్యశాల,చికిత్సాలయము నిర్మించవలెను.

**నృపప్రాసాద కథననామక ద్వాదశాధ్యాయము సమాప్తము**

## 13. నృపప్రాసాద దుర్గ పరిఖాలక్షణ కథన నామక త్రయోదశాధ్యాయము

**పరిఖా లక్షణము :-**

**ప్రాకార దుర్గయోర్మధ్యం చతు: పఞ్చదణ్డకమ్**
**శాలయా సహితం వాపి రహితం మానమీరితమ్ 1**

ప్రాకార దుర్గములకు మధ్యభాగము నాలుగు లేక ఐదువందల రాజదండముల ప్రమాణముతో నుండవలెను.అది శాలాసహితముగా గాని లేక శాలారహితముగా గాని ఉండవచ్చును.

**పరిత: పరిఖా౭గాధా కర్తవ్యా నృపమన్దిరమ్**

**చతుర్దణ్డాద్యాయతిస్తు దశదణ్డాధికామతా** 2

రాజభవనమునకు నాలుగువైపుల కందక నిర్మాణము చేయవలెను. దాని వెడల్పు నాలుగు నుండి పది దండముల వరకు ఉండవచ్చును.

**నిమ్నం తద్విగుణం ప్రోక్తం పక్షయోర్భిత్తికా దృఢా**
**వార్ఢలేన సమోపేతం ప్రతోల్యా వా విశేషత:** 3

కందకము లోతు ఉక్తమానమునకు రెట్టింపు అనగా ఎనిమిది దండములు లేక ఇరువది దండములుండవలెను. కందకమునకు రెండువైపులనున్న గోడలు దృఢముగా నిర్మించవలెను. కందకమునకు సమీపమున రాజమార్గములు చిన్న వీధుల నిర్మాణము ండవలెను.

**తత్రాన్తే వా తదన్తే దిక్కోణాదిషు మధ్యమే**
**నలీకస్థానకం కల్ప్యం యన్త్రికావేదికాయుతమ్** 4

ఈ దుర్గమున కోణభాగములలో లేక చివరిభాగములలో బలమైన బురుజులు నిర్మించవలెను. దుర్గ ప్రాకారమునకు మధ్యభాగములో నలీకస్థలమును (ఫిరంగులు గుండ్లు ఉంచు స్థలము)ఏర్పాటు చేసి అక్కడ ఆయుధములుంచుటకు తగిన వేదిక నేర్పాటు చేయవలెను.

**ముఖమేకం ప్రకర్తవ్యమథవా ద్విగుణం మతమ్**
**పరిఖాతరణప్రాకా దుర్గసేతురితీరితా** 5

దుర్గమునకు ఒకటి లేక రెండు ముఖము (ద్వారము)లుంచవలెను. ముఖ్యద్వారము నకు చేరుకొనుటకు దుర్గసేతువు (వంతెన)ను నిర్మించవలెను.

**రథాదిగమనార్థఞ్చ ద్వారం కుర్యాద్విచక్షణ:**
**దృఢాలమ్బనసంయుక్తం గోపురాద్యన్వితం తు వా** 6

రథాది వాహనములు దుర్గములోనికి వెళ్ళుటకనుకూలముగా దుర్గద్వారమును నిర్మించవలెను. దుర్గద్వారములు దృఢమైన ఆలంబన (ఆధారము)తో నిర్మించవలెను. ద్వారముపై గోపుర నిర్మాణము చేయవలెను.

**కవాటద్వయ సంయుక్తం గోపురద్వయభాసురమ్**
**తోరణాలఙ్కృతం పూర్వవలికావలిభాసురమ్** 7

రెండు రెక్కలతో ద్వారములున్న సుందరమైన రెండు గోపురములు నిర్మించవలెను. తోరణాదులు అలంకరింపబడి సుందరముగా నుండునట్లు నిర్మాణము చేయవలెను.

**తదన్తర్దుర్గ వీథ్యేకా కల్పనీయా సశాలకా**
**తత్రైవ నిలయ: స్థాప్యో యోధాదీనాం నృపాలయే** 8

దుర్గములోపల వీధులు శాలలకను బంధముగా నిర్మించవలెను. రాజభవనములు

రాజమార్గముల రక్షణ కొరకు యోధులను ముఖ్యమార్గములందుంచవలెను.

**వరాకనేన సహితా కూపకల్పన భాక్తథా**
**ఉత్తుఙ్గభిత్తిసంవీతవాస్తుసీమకవారయుక్ 9**

యుద్ధసమయములో కూపముల నిర్మాణము చేయవలెను. ఎత్తైన గోడలు ప్రాకారములు నిర్మించి బాణములతో యుద్ధము చేయుటకు తగిన విధముగా రంధ్రము లను నిర్మించవలెను. వాటికి వెనుకనుండి బాణప్రహారము యోధులు చేయవచ్చును.

**పఞ్జారావలి సంయుక్త ముపభిత్యాదిభాక్తథా**
**కారయేన్మతిమాఞ్ఛిల్పీ దుర్గ భూపాలవాస్తుషు 10**

ఈ విధముగా బుద్ధిమంతుడైన శిల్పి దుర్గము మరియు రాజవాస్తుకొరకు (ప్రాసాద నిర్మాణమునకు) పంజరములు జాలీలతో కూడిన చిన్నగోడల నిర్మాణము చేయవలెను.

**నృపప్రాసాదదుర్గ పరిఖా కథననామక త్రయోదశాధ్యాయము సమాప్తము**

## 14. భవన లక్షణ నిరూపణ నామక చతుర్దశాధ్యాయము

**భవన లక్షణము :-**

**భవనం తత్సమాఖ్యాతం భూపవాసస్థలాన్వితమ్**
**చతురశ్రప్రమాణేన కల్పనేన సముజ్జ్వలమ్ 1**

రాజుల నివాసమునకనువైన నిర్మాణమును భవనమని యందురు. ఇది చతుర స్రాకారముతో నిర్మింపబడును.తెల్లని సున్నముతో పూయబడి ఉన్నతముగా నిర్మింప బడును.

**తద్దైవ మాలికోపేతం సనిశాన్తం విశేషత:**
**దీర్ఘకల్పన సంయుక్తం నానాలిన్దమనోహరమ్ 2**

దీనిలో ఒకటి లేక అనేక అంతస్తుల నిర్మాణముండును.విశ్రాంతి కొరకు ఈ భవనముల నిర్మాణము జరుగును.కొన్నిభవనములలో వివిధ ప్రకారములైన సుందరమైన అలిందములతో కూడిన నిర్మాణ విధానముండును.

**నానాభౌమసమోపేతం నానాశాలాసముజ్జ్వలమ్**
**విమానరచనాయుక్తం బహిరాన్ధారికాన్వితమ్ 3**

అనేక అంతస్తులతో వివిధ శాలలతో సుందరముగా భవన నిర్మాణము చేయబడును. గోపురముల నిర్మాణము జరుగును. బయటి ప్రదేశములలో కూపాదుల నిర్మాణము జరుగును.

**సమన్తాద్భిత్తి సంయుక్తం మహాశాలా సమాయుతమ్**

**చతురశ్రైరాయతైర్వా కల్పనైరపి శోభితమ్ 4**

ఈ భవనములకు నాలుగువైపుల సుందరమైన ప్రాకారములుండును. పెద్దగదులు నిర్మింపబడును. అవి చతురస్రాకారము, దీర్ఘచతురస్రాకారములతో లేక సుందరమైన ఆకారములతో నిర్మింపబడును.

**భవన వైశాల్యము :-**

**చూలీహర్మ్యసమోపేతం మధ్యాలిన్దసముజ్జ్వలమ్**
**కూట కోష్ఠసమాయుక్తం పక్షిభిత్యాది భాసురమ్ 5**

చూలీహర్మ్యముతో కూడి మధ్యభాగములో అలిందరచనతో సుందరముగా నిర్మింపబడును. ఈ భవనము పైభాగములో గోపురములు నిర్మింపబడును. రెండువైపుల ప్రాకారములు నిర్మింపబడును.

**పఞ్చభిర్దశభిర్దణ్డై: కల్పనైశ్చ సమన్వితమ్**
**హర్మ్యమేతదపి ప్రోక్తం శిల్పజ్ఞైర్మునిపుఙ్గవై: 6**

ఐదు లేక పది రాజదండముల ప్రమాణముతో ఈ నిర్మాణము చేయబడును. ఈ భవనమును శిల్పశాస్త్రజ్ఞులు హర్మ్యమని తెలిపెదరు.

**భూపదణ్డ ద్వాదశకమానహీనం తు నోత్తమమ్**
**శతాధికం తు దేవానాం నేష్యతే మానవే గృహే 7**

ఈ భవనము పన్నెండు రాజదండములకన్న తక్కువ ప్రమాణమున్న ఉత్తమ నిర్మాణము కాదు. దేవాలయ నిర్మాణములో శతాధిక రాజదండముల ప్రమాణము నుంచుట జరుగును కాని మానవ నివాసములలో అధిక ప్రమాణముచితము కాదు.

**తస్మాత్సర్వత్ర శిల్పజ్ఞ: ఖణ్డహర్మ్యయుతం తు వా**
**శుద్ధం వా మిశ్రితం వాపి కల్పయేత్కల్పనాక్రమాత్ 8**

అందువలన శిల్పజ్ఞులు వేరువేరుగా రాజభవనములు శుద్ధమైన శైలితో లేక మిశ్రమశైలితో నిర్మించెదరు.

**మధ్యే వార్ష్ఠల సంయుక్తం క్వచితేన విహీనకమ్**
**ద్వారోపద్వార సంయుక్త మేకాది తలభాసురమ్ 9**

భవనము మధ్యలో వాసస్థలముండవచ్చును. కొన్ని చోట్ల లేకుండ ఉండవచ్చును. ద్వారములు ఉపద్వారములతో ఒకటి రెండు అంతస్తులతో నిర్మాణము చేయవచ్చును.

**వాస్తువేదీ రఙ్గవేదీ దేవవేదీతి సా త్రిధా**
**తదాదిమానం కథితం దిజ్మానమపి సిద్ధయే 10**

వాస్తు నిర్మాణములో 1.వాస్తువేది 2.రంగవేది 3.దేవవేది అనిమూడు విధములైన వేదులుండును. వీటినిర్మాణములో ప్రథమ మానము, దిజ్మానమని రెండు విధముల మానములను తెలిపెను.

**వాస్తువేదీస్థలేశాలా మహతీ సా ప్రకీర్తితా**
**షడాదిదశదణ్డాన్తం మానమస్యాః ప్రకీర్తితమ్ 11**

దీనిలో వాస్తువేదీ స్థానములో మహతీశాల నిర్మాణము తెలిపెను. దానిమానము ఆరునుండి పది దండములుండును.

**పశ్చాద్భాగే పురోభాగే తదర్ధా వా తదర్ధకా**
**క్షుద్రశాలాథవా గేహం ద్వాశ్చతుష్కసమన్వితమ్ 12**

మహాశాల ముందు లేక వెనుకభాగములలో దానిలో సగము లేక నాల్గవవంతు ప్రమాణముతో క్షుద్రశాల (చిన్నభావనము) రెండు లేక నాలుగు గదుల నిర్మాణము చేయవలెను.

**సవ్యాపసవ్యయోరేవం కల్పనం స్థాపయేత్క్రమాత్**
**భిత్తిశాలాసమాయుక్తం ససోపానాధి పీఠకమ్ 13**

కుడి ఎడమప్రక్కలలో కూడ నిర్మాణము చేయవచ్చును. గోడలతో కూడిన శాలలో పీఠమును సోపాన సహితముగా నిర్మించవలెను.

**భవనే యత్సమాఖ్యాతం మానం తదధికైర్యుతమ్**
**తన్మానోపేతమథవా మధ్యశాలా ప్రకల్పనమ్ 14**

భవనమానము కన్న అధికమైన ప్రమాణముతో లేక అంతే ప్రమాణముతో మధ్యశాలను నిర్మించవలెను.

**చతుర్దిక్షు చతుష్కూటం తన్మధ్యే వార్ఘలాన్వితమ్**
**మధ్యశాలాప్రమాణేన మానం దైర్ఘ్యాదికం భవేత్ 15**

దీనికి నాలుగు దిశలలో నాలుగు గోపురములుండును. మధ్యభాగములో నివాసస్థల ముండును. పొడవు వెడల్పులు మధ్యశాల ప్రమాణముతో సమానముగా నుండవలెను.

**చతుర్దణ్డాయతిశ్శస్తా తద్దైర్ఘ్యం భానుదణ్డకమ్**
**ఏకాదిపఞ్చదణ్డాన్తం వార్ఘలం తత్రకల్పయేత్ 16**

నాలుగు దండముల ప్రమాణము గల దీర్ఘచతురస్ర వాస్తు ప్రశస్తమైనది. దాని పొడవు పన్నెండు రాజదండములుండవలెను. ఒకటి నుండి ఐదు రాజదండముల పొడవు గల స్థలములో కూడ నిర్మించవచ్చును.

**చతుష్కోణ చతుశ్శాలాం తాలవారాదిమేలనమ్**
**మధ్యశాలా ప్రస్తరాన్తా ద్వితలాదిరిహోచ్యతే 17**

ఈ విధముగా నాలుగు కోణముల చతుశ్శాల నిర్మించవలెను. సమీపములో జలాశయము నిర్మించవలెను. దానిమధ్యలో ఒకటి లేక రెండు అంతస్తుల భవనమును రాతితో నిర్మించవలెను.

**వార్ఘలేన విహీనాశ్చేత్తత్సీమాన్తం హి కల్పనమ్**

**ద్వారమేలనమేవోక్తమిహ సర్వత్రదైర్ఘ్యకే** 18

దుర్గ నగర సీమాంతములో వార్ఘములను నిర్మించరాదు. కాని ద్వారనిర్మాణములో సర్వత్రదైర్ఘ్యతను గ్రహించవలెను.

**భిత్తిశాలా సమాయుక్త మేక ద్వ్రిత్రి చతుస్తలమ్**
**వాతాయన శతోపేతం చన్ద్రశాలా సమన్వితమ్** 19

ఒకటి రెండు మూడు నాలుగు అంతస్తులతో భిత్తి (గోడ)శాలల నిర్మాణము చేయ వలెను. వీటిలో వందలాది కిటికీల నిర్మాణముండవలెను. వీటితోపాటు చంద్ర శాలల నిర్మాణము చేయవలెను.

**ప్రాసాదనిర్మాణయుతం సర్వర్తుసుఖదం మతమ్**
**హర్మ్యమానాధికోపేతం చతుర్దిగ్భద్ర సంయుతమ్** 20

ఈ విధముగా నిర్మించిన భవనము అన్ని ఋతువులలో సుఖవంతముగానుండును. ప్రాసాదముల ప్రమాణము హర్మ్యముల ప్రమాణముకన్న అధికముగా నుండవలెను. దానికి నాలుగువైపుల భద్రక (రక్షణ)నిర్మాణముండవలెను.

**పూర్వశాలా కలాయుక్తం భిత్తిశాలాశ్రితం తు వా**
**ద్విపక్షంవా చతు:పక్షం ద్విశాలం వా త్రిశాలకమ్** 21
**చతుష్కోణే చతుర్దిక్షు శాలా వా కూట ఏవ వా**
**ముఖీకరణవైఖర్యా దృఢభిత్తిసమన్వితమ్** 22

పూర్వదిశలో ముందున్న శాలను అతిసుందరముగా గోడలతోకూడి నిర్మించవలెను. దానికి రెండువైపుల లేక నాలుగువైపుల ద్విశాల త్రిశాలలను నిర్మాణము చేయవచ్చును. నాలుగుకోణములలో గోపురములను అతిసుందరమైన దృఢమైన గోడలతో నిర్మించ వలెను.

**జన్మాధిష్ఠాన సంయుక్తముత్తుఙ్గాష్టికశాలకమ్**
**చతుర్ముఖం పఞ్చముఖం షణ్ముఖం సప్తవక్త్రకమ్** 23

బలమైన అధిష్ఠాన నిర్మాణముతో ఎత్తైనస్తంభముల నిర్మాణము చేయవలెను. అవి చతుర్ముఖ,పంచముఖ, షణ్ముఖ, సప్తముఖములతో నుండవచ్చును.

**ముఖీకరణమేవోక్తం భేదశాలా సమన్వితమ్**
**భద్రాకారం భద్రరూపం భద్రహీనమథాపి వా**
**కల్పనం కల్పయేచ్ఛిల్పీ యుక్త్యామానాదినా దృఢమ్** 24

ఈ విధముగా వివిధ రూపములతో భద్రాకారము మరియు సుందరరూపముతో భద్రరూపముతో లేక సుందరరహితముగా కూడ నిర్మింపవచ్చును. దీనికొరకు శిల్పి మానాదులను దృష్టిలో ఉంచుకొని దృఢమైన నిర్మాణము చేయవలెను.

**భవన లక్షణ నామక చతుర్దశాధ్యాయము సమాప్తము**

## 15. పూర్వ భవన లక్షణ నామక పంచదశాధ్యాయము

**పూర్వ భవన లక్షణము :-**

**ప్రాసాదానాఞ్చ హర్మ్యాణాం శాలానాఞ్చ క్వచిత్థలే**
**పుర: ప్రకల్పనం పూర్వభవనం పరికీర్తితమ్ 1**

ప్రాసాదములు,హర్మ్యములు,శాలలు మున్నగువాటి ముందు నిర్మింపబడు భవనములను పూర్వభవనములందురు.

**మణ్డపాకృతి వా స్థాప్యం శాలాకారమథాపి వా**
**నానాసన సమోపేతం దర్పణాదిసముజ్జ్వలమ్ 2**
**సంయుక్తం యా నియుక్తం వా బహుచిత్ర సమన్వితమ్**

ఈ భవనము మండపాకృతిలో లేక శాలాకారముగా నిర్మింపబడును. దీనిలో అనేకమైన ఆసనములు దర్పణాదుల నిర్మాణముండును. ఈ భవనములు రెండేసి లేక మూడేసి కలిపి నిర్మింపబడును. అనేక విధములైన చిత్రములతో సుందరముగా నిర్మింపబడును.

(సామాన్యముగా పూర్వ భవనములు అందము కొరకు పల్లకి మున్నగు వాటిపై అధిరోహించుటకు పయోగపడునట్లు నిర్మింపబడును. ఇవి స్వాగత కక్షగా కూడ ఉపయోగపడును.)

**ద్వార కల్పన ఫలనియమము :-**

**పుష్టిదం యామ్యభాగ్ద్వారం ప్రాగుదగ్భాజయపదమ్ 3**
**పశ్చిమం ధనధాన్యాది వర్ధకం పూర్వవక్త్రకమ్**
**మేదాప్రదఞ్చ కథితం శాస్త్రజ్ఞైర్మునిపుఙ్గవై: 4**

ఈ భవనము దక్షిణాభిముఖముగా నిర్మించిన పుష్టికారకమగును. పూర్వ ఉత్తర దిశలకు నిర్మించిన విజయమును కలిగించును. పశ్చిమాభిముఖమైన ధనధాన్యవృద్ధిని కలిగించును. కేవలము పూర్వాభిముఖముగా నిర్మించిన మేధావృద్ధిని కలిగించునని శాస్త్రకారకులైన మునుల మతము.

**క్షుద్రాధిష్ఠాన సంయుక్తం సోపానాలి సమన్వితమ్**
**ఇష్టికాస్తమ్భయుక్తం వా దారుస్తమ్భయుతం తు వా 5**
**కల్పనం పూర్వభవనే స్థాప్యం శిల్పవిశారదై: 6**

ఈభవనములో తక్కువ ఎత్తు కలిగిన పీఠమును మెట్లను నిర్మించవలెను. వీటి వరండాల నిర్మాణములో ఇటుకులు లేక కర్రలతో చేసిన స్తంభములనుపయోగించ వచ్చును. ఈ విధముగా శిల్పశాస్త్రజ్ఞులు పూర్వభవనముల నిర్మాణము చేయవలెను.

**స్తంభస్థాపన క్రమము :-**

**సమమానం చతు: పాదమథవా దీర్ఘపాదకమ్**
**వైశాల్యపాదకం వాపి భద్రకం వాథకుద్మకమ్ 7**
**వేదపాదక్రమాదేవం భవనం కల్పయేద్బుధ:**

ఒకే కొలతతో చతుష్పాద స్తంభము, దీర్ఘస్తంభము, విశాలస్తంభము, భద్రకస్తంభము లేక కుద్యస్తంభము నాలుగుపాదములనుపయోగించి పూర్వభవన నిర్మాణము విద్వాంసులు చేయవలెను.

**చతుస్తంభ స్థాపన క్రమము :-**



**షట్స్తంభ స్థాపన క్రమము :-**

**పూర్వపశ్చిమయోర్ద్వారమథ మధ్యేద్వియుగ్మకమ్ 8**
**తత్రైవ సవ్యాపసవ్యోప ఘ్నపాదయుగం తు వా**
**ఇతిషట్పాదసంయుక్త భవనం పరికీర్తితమ్ 9**

ఈ భవనములో పూర్వ పశ్చిమ దిశలకు ద్వారములను నిర్మించవలెను. దాని మధ్యలో రెండేసి తలుపులుగల రెండు ద్వారములను నిర్మించవలెను. సవ్యాపసవ్యముగా రెండు స్తంభములు దగ్గరగానుండునట్లు నిర్మించిన భవనమును షట్స్తంభ భవనమందురు.



**అష్టస్తంభ స్థాపన క్రమము :-**

**సమమానం పదమానం దైర్ఘ్యవైశాల్య యోస్తథా**
**పూర్వపశ్చిమ సవ్యాపసవ్య భాగాశ్రితం తు వా 10**

పొడవు వెడల్పులతో సమాన వైశాల్యము కలిగి సవ్యాపసవ్యముగా పూర్వ పశ్చిమ భాగములలో కుడి ఎడమలలో సమానముగానుండుట్లు ఎనిమిది స్తంభములతో నిర్మాణము చేయవలెను.

**విశాలమధ్యాఙ్గణ యుగ్మౌద్వౌ దిక్ష్వథవా మతౌ**
**మహాఙ్గణావృతం మధ్యభాగాఙ్చయుతం తు వా** **11**

ఈ భవనము మధ్య విశాలమైన ప్రాంగణముండవలెను. దెండేసి దిశలలో వాటి మధ్యభాగములో ఖాళీప్రదేశము అధికముగా నుండునట్లు నిర్మించవలెను.

**తిర్యక్థానగతద్వి ద్విస్తమ్భ భాగాన్వితన్తు వా**
**ఇతినాగస్తమ్భయుతం భవనం పరికీర్తితమ్** **12**

వంకరగా లేక అడ్డముగా రెండేసి స్తంభములు నిర్మించిన దానిని నాగస్తంభ యుత భవనమందురు.

అష్టస్తంభ స్థాపన క్రమము



**దశస్తంభ స్థాపన క్రమము :**

**దిశాత్రయో ద్వయం ప్రోక్తం మధ్యే స్తమ్భ చతుష్టయమ్**
**పార్శ్వయోర్వేద పాదఙ్చ పురతో యుగ్మపాదకమ్** **13**

మూడు దిశలలో రెండేసి స్తంభములు వాటి మధ్యభాగములో నాలుగు స్తంభములు లేక పార్శ్వభాగములో నాలుగు స్తంభములు లేక ముందుభాగములో రెండేసి స్తంభములు నిర్మించవలెను.

**పురతో నాగపాదఙ్చ పశ్చాత్పాదద్వయం తథా**
**సవ్యాపసవ్యయోర్వేదపాదం మణ్డలనామకమ్** **14**

ముందువైపు నాగపాదమును, వెనుకవైపున రెండు స్తంభములను నిర్మించవలెను. కుడి ఎడమ ప్రక్కల నాలుగు స్తంభములు నిర్మించిన మండల నామక భవనమందురు.

**పురతో నాగపాదఞ్చ శిల్పిభిః స్థాప్యమీరితమ్**

**అనులోమాదితః స్థాప్యం దిక్స్తమ్భభవనం విదుః 15**

శిల్పి ముందువైపున నాగస్తంభములను నిర్మించవలెను. అనులోమముగా ప్రారంభించి దిక్కులలో స్తంభములను స్థాపించవలెను.

**దశస్తంభ స్థాపన క్రమము :**



**ద్వాదశస్తంభ స్థాపన విధము :-**

**పూర్వపశ్చిమయోర్భాగపాదం పార్శ్వేద్వయస్తథా**
**అథవా పక్షయోరష్ట ప్రాచ్యాం వేదపదస్తు వా 16**

పూర్వ పశ్చిమదిశలలోనున్న స్తంభముల ప్రక్క రెండు స్తంభములు లేక రెండువైపుల ఎనిమిది స్తంభములు పూర్వదిశాభాగములో నాలుగు స్తంభములు నిర్మించవలెను.

**మధ్యేవేదపదం పూర్వప్రత్యగ్భాగే దిగజ్ఘ్రికమ్**
**అనులోమేన యుక్త్యా చ వివిధస్థానభాక్పదమ్ 17**
**ద్వాదశస్తమ్భ సంయుక్తం భవనం జ్ఞేయమీరితమ్**

మధ్యభాగములో నాలుగు స్తంభములు, పూర్వభాగములలో ఎనిమిది స్తంభములు నిర్మించవలెను. స్తంభములు అనులోమ విధిలో నిర్మించవలెను. ఈ విధముగా పన్నెండు స్తంభముల భవనమును తెలిసికొనవలెను.

**ద్వాదశ స్తంభ స్థాపన క్రమము**



10



11



12



**షోడశస్తంభ స్థాపన విధము :-**

**సమమానక్రియా సైవ మధ్యే వైశాల్యభాక్తథా**
**పక్షయోర్వేదపాదైశ్చ యుక్తం మధ్యేఽష్టపాదకమ్ 18**

సమాన ప్రమాణముతో నైపుణ్యముతో మధ్యభాగము విశాలముగా నుండునట్లు నిర్మించవలెను. ప్రక్కప్రక్కలందు నాలుగేసి స్తంభములు మధ్యలో ఎనిమిది స్తంభము లుంచవలెను.

**చతుర్దిక్షుస్తమ్భ యుగ్మమావారే చ చతు:పదమ్**
**కోణాకార వశాత్సర్వపాదా షోడశ కీర్తితా: 19**

నాలుగు దిశలలో రెండేసి స్తంభములు,కోణభాగములో మిగిలిన స్తంభముల నిర్మాణము చేయవలెను.

**యుగ్మద్వయశ్చతుర్దిక్షు పఙ్క్తిద్వయ షడఙ్ఘ్రికమ్**
**పురతో వేదపాదశ్చ తత్ర వ్యత్యస్తమానకమ్ 20**

నాలుగు దిశలలో నాలుగేసి స్తంభములు, రెండు పంక్తులుగా స్తంభములతో కూడ నిర్మించవచ్చును. వాటికి ముందు వెనుకలందు నాలుగు స్తంభములుండును.

**ఇత్యేవ షోడశస్తమ్భ భవనం పరికీర్తితమ్**
**సర్వత్ర మధ్యవేద్యుక్తం తద్యక్షేశాధిపం విదు: 21**

ఈ విధముగా నిర్మించిన ఈ భవనము షోడశస్తంభ భవనమగును. వీటిమధ్యలో వేదికను తప్పక నిర్మించవలెను. దీనిని విద్వాంసులుకు బేరభవనమని తెలిపిరి.

**న కార్యవిషమసఙ్ఖ్యా శిల్పకార్యవిచక్షణై:**
**దశహస్తాదిమానేన తుఙ్గోచ్ఛ్రాయేణ సంయుతమ్ 22**

శిల్ప శాస్త్రజ్ఞులు స్తంభముల సంఖ్య విషమముగా(1,3,5,7,9 ఆది) నుండునట్లు నిర్మించరాదు. సమసంఖ్యతో (2,4,6,8) స్తంభ నిర్మాణముండవలెను. ఈ స్తంభములు పదిహస్తముల ఎత్తు ఉండవలెను.

**శుద్ధం వా మిశ్రితం వాపి మానసూత్ర ప్రమాణవిత్**
**నానాహర్మ్య కలోపేతం నానాతోరణమణ్డితమ్**
**కల్పయేన్మతిమాన్పూర్వభవనం మానవేస్థలే 23**

పూర్వభవనము శుద్ధముగా లేక మిశ్రితముగా నుండి స్తంభాది నిర్మాణములు మాన సూత్ర ప్రమాణము ననుసరించి ఉండవలెను. బుద్ధిమంతుడైన శిల్పి ఈ విధముగా అనేక విధములైన భవనములను తోరణయుక్తముగా నిర్మించవలెను. ఈ విధముగా మానవీయ స్థలములలో పూర్వభవన నిర్మాణము చేయవలెను.

1



2



3



4



5



6



7



8



**పూర్వభవన లక్షణ నామక పదునైదవ అధ్యాయము సమాప్తము**

## 16. న్యాయశాలా లక్షణనామక షోడశాధ్యాయము

**న్యాయశాల లక్షణము :-**

**సార్వభౌమాదిభూపానాం గుణినాం నయచక్షుషామ్**
**ఆస్థానికం ద్విధాప్రోక్తం న్యాయశాలాసభాక్రమాత్ 1**

సర్వ గుణసంపన్నుడు న్యాయపరమైన నేత్రము కలిగిన రాజు ఆస్థానికమును (రాజ్యసభ) రెండు విధములుగా తెలిపెను. 1. న్యాయశాల 2. న్యాయసభ (గ్రంథకారుడు అనేక సందర్భములలో న్యాయశాల మహత్వము గూర్చి తెలియజేసెను. వైదిక కాలములో సభాసమితిల గురించిన వివరణ కనపడును. ఋగ్వేదము లో వర్ణించిన 'వితథ' ప్రాచీనమైన రాజసభగా తలంచబడినది. అక్కడ సభాశబ్దము 8 మార్లు సమితి శబ్దము 9 మార్లు,వితథ శబ్దము 122మార్లు ప్రయోగించబడెను. సభ ధర్మ సంబంధ కార్యములకు నిలయమైనదగును. దాని రక్షణకు ఇంద్రుని యాచించెడివారు. ఇతర వాస్తు గ్రంథములలో ఈ విధమైన న్యాయాలయ వర్ణన తక్కువగా కనపడును)

**న్యాయశాలాస్థానికస్తు ప్రత్యహం రాజపూజితమ్**
**ధర్మస్థాపనకార్యేషు సాక్షీభూతమహేశ్వరా 2**
**సభావ్రతాదినాస్థానం మహిష్యాదిభిరర్చితా**

మీ న్యాయశాల ప్రతిదినము రాజుద్వారా గౌరవింపబడును. ఒక్కడ ధర్మస్థాపనము కొరకు రాజు స్వయముగా ఉపస్థితమగును, రెండవ న్యాయసభ వ్రతాదుల కాస్థాన మగును. అది రాజులద్వారా పూజింపబడును.

**ప్రాసాదే భవనే హర్మ్యే పరివారావృతాఙ్గణే**
**శుద్ధా వేదీం పీఠికాం వా సమాసాద్యమహీపతి:**
**నియమ్యచమాన: శ్రేయోవర్ధనమ్ వ్రతచారణమ్ 4**

ప్రాసాదములు భవనములు హర్మ్యములు రాజ పరివారముతో కూడి సభా ప్రాంగణములో ఉన్నతమైన పీఠముపై రాజు విరాజమానుడగును. అతడు తనమనస్సును నియంత్రించుకొని గౌరవమును పొందుటకు న్యాయవ్రతపాలనము చేయును.

**న్యాయశాలా మాహాత్మ్యము :-**

**న్యాయశాలాతు కథిత సర్వదేవమయీ శుభా**
**సర్వశక్తిమయీ సర్వప్రాణినాం క్షేమవర్ధినీ 5**

న్యాయశాల సర్వదేవతల నిలయమైనదిగా శుభమైనదిగా భావించబడినది. దానిలో సమస్తశక్తులు కూడియున్నవి. అది సర్వప్రాణుల అభివృద్ధిని కళ్యాణమును కలిగించును.

**గుణాఢ్యేన స్థితధియా భూభర్త్రా నయచక్షుషా**
**సాసేవ్యా లోకరక్షార్థం సహామాత్యపురోహితై: 6**

అత్యంత గుణసంపన్నుడు స్థిరమైన బుద్ధికలవాడు న్యాయరూపమైన కన్నులు కలిగిన

రాజు తనవలన రక్షణ పొందుటకు తన అమాత్యులు పురోహితులతో కూడి న్యాయ శాలను పాలించవలెను.

**తస్మాత్సర్వ ప్రయత్నేన తాం కుర్యాల్లక్షణాన్వితమ్**
**సమస్థలాం సావయవాం సదేవాం శిల్పకల్పనై: 7**

అందువలన న్యాయశాలను సర్వవిధమైన ప్రయత్నములతో లక్షణయుక్తముగా నిర్మించవలెను. రాజశిల్పి సమతల ప్రదేశములో న్యాయశాలకు కావలసిన సమస్త అంగములను దేవతా సహితముగా కల్పన చేయవలెను.

**న్యాయశాలా లక్షణము :-**

**దేశ్యాపౌరేతి సా న్యాయసభా ద్వివిధామతా**
**జన్మాధిష్ఠాన సంయుక్తాం చతుర్దిగ్ద్వార భూషితామ్ 8**

న్యాయసభ రెండు విధములుగా తెలుబడినది. 1. దేశ్యా (దేశి) 2. పౌర (నగరీయ) జన్మాధిష్ఠాన సహితముగా నాలుగు దిశలలో నాలుగుద్వారముల నిర్మాణముతో సుందరముగా నుండవలెను.

**నయవాద్యాసనోపేతాం సామన్తాసన సంయుతామ్**
**శాలాకారం సభాకారం వర్తులా చతురశ్రకామ్ 9**

న్యాయశాల న్యాయాధీశులకు గౌరవ ప్రదముగా నుండునట్లు ఆసన నిర్మాణము చేయవలెను. వారితోపాటు సామంత గణములకు ఆసన నిర్మాణము చేయవలెను. వర్తులాకారము, చతురస్రాకారముగా న్యాయశాల నిర్మాణము చేయవలెను.

**భూపాలస్యేచ్ఛయా వాపిరాజ కార్యానుకూలత:**
**కోశాగారయుతాం దేశ్యాం కల్పయేచ్చ సదేవతామ్ 10**

రాజు ఇచ్ఛానుసారము రాజకార్యములకు అనుకూలముగా నుండునట్లుగా న్యాయశాలా నిర్మాణముండవలెను. దేశ్య న్యాయశాలాలయమును కోశాగారము దేవతల స్థాపనతోపాటు నిర్మాణము చేయవలెను.

**పౌరన్యాయశాలా లక్షణము :-**

**చక్రవర్తే పట్టభాజో యువరాజస్య భూభుజ:**
**నరేన్ద్రస్య క్షత్రియస్య మహారాజస్య భూపతే: 11**
**సామన్తస్య మహీనేతురాసనేన సముజ్జ్వలామ్**
**పౌరాంతు న్యాయశాలాభ్యాం మానసూత్రేణ కల్పవిత్ 12**

చక్రవర్తి రాజు, పట్టభోగి, ఉత్తరాధికారి యువరాజు లేక అటువంటి రాజులైన క్షత్రియులు సామంతరాజులు మున్నగువారికి తగిన ఆసనములతో ఉన్నతముగా నిర్మించవలెను. అటువంటి నగర న్యాయశాలను మానసూత్రానుసారము శిల్పి కల్పన చేయవలెను.

విభజ్య స్థానభేదాదీన్స్థాపయేల్లక్షణాన్వితమ్
మధ్యశాలా ప్రమాణన్తు భానుదణ్డకమీరితమ్ 13

ఆస్థానమును కార్యనిర్వాహణకు అనేక భాగములుగా విభజించవలెను.తగిన విధముగా శాలలు లక్షణానుసారము నిర్మించవలెను.మధ్యలోనున్న సభాశాల ప్రమాణము పన్నెండు దండముల కొలత కలిగియుండవలెను.

తదర్ధం వా తదర్ధం వా పూర్వశాలా ప్రమాణకమ్
ఉపశాలాభద్ర కాఖ్యైరన్వితం చ సమన్తత: 14

ముందుతెల్పిన ప్రమాణములో సగము (ఆరు దండములు) దానిలో సగము (మూడు దండములు) ప్రమాణముతో పూర్వశాల నిర్మించవలెను. ఉపశాల భద్రకమని పిలువబడును. దానిని అన్ని స్థలములలో నిర్మించవచ్చును.

శాలాకారం సభాకారం మణ్డపాకృతిమేవవా
చతురశ్రా వర్తులా వా త్రితలాది విరాజితమ్ 15

శాలాకారమును, సభాకారమును,మండపాకృతిని నిర్మించవలెను. ఇవి చతురస్రముగా, వర్తులాకారముగా మూడు అంతస్తుల వరకు నిర్మించవచ్చును.

మహాధిష్ఠాన సంయుక్తాం త్రింశత్సోపాన వేదికామ్
దేవాసనసమోపేతస్తమ్భకూటవిరాజితమ్ 16
విమానరచనోపేతాం కుర్యాచ్ఛిల్ప విశారద: 17

దీనిలో కూర్చొనుపీఠము మహాధిష్ఠాన యుక్తముగానుండవలెను.ముప్పది సోపానములతో వేదిక ఉండవలెను.అక్కడ ముఖ్యన్యాయాధీశుని ఆసనస్తంభములతో కూటాదులను (శిఖరము) నిర్మించవలెను.శిల్పగణము ఆ న్యాయసభారచన విమానము లతో సుందరముగా చేయవలెను.

**న్యాయశాలా నిర్మాణక్రమము :-**

ఈశానాది చతుష్కోణేష్వష్టపాద సమన్వితమ్
పక్షద్వయే షోడశకం చత్వారింశత్సహాష్టకమ్ 18

సభాపీఠమునకు ఈశాన్యాది నాలుగు కోణములలో ఎనిమిది పాదములు లేక ఎనిమిది స్తంభములపక్షద్వయముతో పదహారు పాదములు అదేవిధముగా నలుబది ఎనిమిది స్తంభములతో నిర్మించవలెను.

చతు: పఙ్క్తౌ షోడశకం షట్పాదం మధ్యమాఙ్గణమ్
అఙ్గణద్వయయుక్తం వా పురోవ్యత్సాసభాగపి 19

ఈ విధముగా నాలుగు పంక్తులలో పదహారు మరియు ఆరు స్తంబముల మధ్యలో ప్రాంగణముండవలెను. ప్రాంగణములు రెండు భాగసహితముగా నిర్మించవలెను.

ద్వాత్రింశత్పాదయుక్తం వా మణ్డలాకారభాక్తథా

**చతుర్వింశత్పదోపేతమేవం త్రివిధ కల్పనమ్** 20

ఈ విధముగా నాలుగు స్తంభములతో నిర్మించవచ్చును. మండలాకారము లేక గోళాకారముగా నిర్మించవచ్చును. దానిలో ఇరవైనాలుగు స్తంభములుండవచ్చును. ఈ విధముగా మూడు విధములుగా నిర్మాణము చేయవచ్చును.

**ఆద్యన్తు చతురశ్రాఖ్యం ద్వితీయం దీర్ఘవాస్తుకమ్**
**తృతీయం మణ్డలం ప్రోక్తం త్రితలేన సమన్వితమ్** 21

మొదటి చతురస్రాకారముగా, రెండవది దీర్ఘచతురస్రాకారముగా మూడవది మండలాకారముగా నుండవలెను. ఈ మూడును మూడు తలములతో (అంతస్తులతో) నుండవలెను.

**పూర్వభద్రసమాయుక్తం ముఖతోరణమణ్డితమ్**
**పూర్వస్యముత్తరాసఞ్చ వారుణాస్యం క్రమాదితమ్**
**కారయేచ్ఛిల్పకర్మజ్ఞ (యథాప్రవర్తితే) బుధ:** 22

పూర్వభద్రముతో కూడినదై ముఖ తోరణ నిర్మాణముతో సుందరముగా నుండవలెను. ఈ సభాగారము పూర్వముఖము, ఉత్తరముఖము లేక పశ్చిమముఖముగా క్రమముగా నిర్మించవలెను. శిల్పశాస్త్రజ్ఞులు పెద్దలు తెల్పిన విధానముతో దీని నిర్మాణము చేయవలెను.

## న్యాయశాలా నిర్మాణము

**48 స్తంభముల చతురస్ర వాస్తుభూమి**



**32. స్తంభముల వర్తులాకార వాస్తు భూమి**



**24. స్తంభముల వర్తులాకార వాస్తు భూమి**



**సింహాసన లక్షణము :-**

**సింహాసన చక్రవర్తే: క్షత్రియాణాం చ కీర్తితమ్**
**భద్రాసనన్తు సామన్తభూపాలానాం నిగద్యతే 23**

చక్రవర్తులైన రాజుల కొరకు సింహాసన నిర్మాణము తెలుపబడినది. సామంత రాజులకు భద్రాసన నిర్మాణము తెలుపబడెను.

**కూర్మాసనం నైష్ఠికానాం యతీనామపి యోగినామ్**
**వీరాసనం సైన్యపతేర్భూషోప్యపరి మహీభుజ: 24**

నైష్టిక బ్రహ్మచారులు యతులు యోగులకు కూర్మాసనము, సేనాపతులు యుద్ధములో విజయము పొందినవారికి వీరాసనము నిర్మాణము చేయవలెను.

**మానాసనమమాత్యానాం గురూణాం సుధియామపి**
**విజయాసనమీశస్య యువరాజస్య కీర్తితమ్ 25**

మంత్రులు గురుజనులకు మానాసనము నిర్మింపబడును. రాజకుమారులకు విజయాసనము నిర్మించవలెనని తెలుపబడెను.

**పర్యఙ్కదీన్యాసనాని కథితాని సభాసనమ్**
**ఏవం సప్తవిధాన్యాహారాసనాని మనీషిణ: 26**

ఇతర జనుల కొరకు నిర్మించు వాటిని పర్యంకాసనములందురు. ఈ విధముగా ఏడు విధములైన ఆసనముల వర్ణన విద్వాంసుల ద్వారా చేయబడినది.

**ఏకహస్తం ద్విహస్తం త్రిహస్తమథవా క్వచిత్**
**చతుష్కూటం చతుర్నేత్రం కరపీఠ సమన్వితమ్ 27**

సింహాసనము ఒకటిరెండు మూడు హస్తముల ప్రమాణముతో చతుష్కూట (శిఖరము) యుక్తముగా, నాలుగు నేత్రముల (రంధ్రములు) కరపీఠయుక్తముగా నిర్మించవలెను.

**తస్యోచ్ఛ్రాయ ప్రమాణన్తు జ్ఞేయం శిల్పవిచక్షణై:**

**తదర్ధాధికమానాది పఞ్చహస్తావధిక్రియమ్ 28**

ఈ ఆసనముల ఎత్తు విషయమును శిల్పశాస్త్రజ్ఞులు తెలిసికొనవలెను. ఐదు హస్తముల ఎత్తునకు కొంచెము అధికముగా గాని లేక సగము మానముగాని ఉండు నట్లు నిర్మాణము చేయవలెను.

**ప్రభాయా: కల్పనం ప్రోక్తం సశిఖం మకుటాన్వితమ్**
**చన్ద్రప్రభం వా శిబిరం మణ్డలం వా ప్రభాకలమ్ 29**

దాని ప్రభల కల్పనము శిఖలతో ముకుటముతో ఉండవలెను. చంద్రప్రభాకారము లేక మండలాకారముతో నుండవచ్చును.

**క్షుద్రాన్ధారిక సంయుక్తం బమ్బరాది విరాజితమ్**
**కౌశేయాస్తీర్ణఫలకం రత్నప్రత్యుప్త పట్టికమ్ 30**

తెనెపట్టువలె చిన్నచిన్న రంధ్రములతో సుందరముగా పరదాల నిర్మాణము చేయవలెను.పరదాలు పట్టువస్త్రములతో నిర్మించవలెను. ఆపరదాలను రత్నములు పట్టికలతో సుందరముగానలంకరించవలెను.

**ఛత్రాసనయుతం వాపి ఛత్రాకారమథాపి వా**
**హేమకిఙ్కిణికా జాలపరిమణ్డితవాజనమ్ 31**

ఛత్ర (గొడుగు) యుక్తముగా ఛత్రాకారముగా నిర్మించవచ్చును. దీనిలో బంగారపు ఘంటలతో కూడిన జలతారు కుచ్చులతో గాలివీచు పంఖాలతో నిర్మాణము చేయవలెను.

**మానవిచ్ఛిల్పకార్యజ్ఞ: కల్పయేత్తైహ్మమాసనమ్**
**వేదీ విధానత: కార్యావైశాల్యాయామదణ్డకా 32**

ఈ విధముగా సుందరముగా శిల్పజ్ఞులు సింహాసన నిర్మాణము చేయవలెను. వేదీ విధానముననుసరించి దండప్రమాణమునుంచవలెను.

**సువర్ణసోపాన షట్కా హేమపట్ట విరాజితా**
**నవరత్న పరీతాఙ్గా రాజతా వా హిరణ్మయీ 33**

ఈ వేదికపైకి వెళ్ళుటకు బంగారముతో ఆరుసోపానములను నిర్మించవలెను. సువర్ణపట్టికలతో నవరత్నములను పొదిగి వాటి కాంతి నలుదిశల వ్యాపించుట్లుగా నిర్మాణము చేయవలెను.

**చతుష్కర్ణసమాయుక్తా చతుర్యమల దేవతా**
**కిరీటవేదికాం వామే దక్షిణే ఖడ్గవేదికామ్**
**స్థాపయేచ్ఛిల్పకార్యజ్ఞో యుక్త్యామానేన కల్పనమ్ 34**

నాలుగు కోణములలో యమలదేవతల (వాసవ, జయంత, వైశ్రవణ, నాగ, భుజంగేశ) చిత్రములను చిత్రించవలెను. ఈ విధముగా సింహాసన వేదికను స్థాపించి దానికి వామభాగములో ఒక చిన్నవేదికను కిరీటముంచుటకు నిర్మించవలెను.

దక్షిణభాగములో చిన్న వేదికను నిర్మించి దానిపై ఖడ్గమునుంచవలెను. శిల్పి యుక్తితో ఉచిత ప్రమాణముతో సింహాసన నిర్మాణము చేయవలెను.

**న్యాయశాల సింహాసన లక్షణనామక షోడశాధ్యాయము సమాప్తము**

## 17. పౌరదేశ్య సభాది కథననామక సప్తదశాధ్యాయము

**న్యాయవిత్పరిషత్స్థానం సభాముఖ్యా ప్రధానికా**
**దైవీరాజ్ఞీ మానుషీతి తత్క్రమ: కథితో బుధై: 1**

న్యాయవాదులకొరకు 1.సాధారణ సభ 2.ముఖ్యసభ 3.ప్రముఖసభ అని మూడు విధములైన సభలుండును. దీనిలో మొదటిది దేవీప్రధానమైనది. రెండవది రాజ్ఞీ ప్రధానమైనది. మూడవది భూపాల ప్రధానమైనది. స్వయముగా రాజు కూర్చుండునది ఈ విధముగా మూడు సభలుండునని పండితులు తెలిపిరి.

**సభాలక్షణము :-**

**అష్టోత్తర శతగ్రామ కార్యశాలా సభామతా**
**ముఖ్య సభాతు సా ప్రోక్తా పురాష్టోత్తరకార్యభాక్ 2**

నూట ఎనిమిది గ్రామముల వివాదములను పరిష్కరించుటకేర్పడిన సభ కార్యాశాలాసభ గ్రామసభ లేక సాధారణసభ అనబడును. నూట ఎనిమిది నగరము లలో నివసించువారి వివాదములు పరిష్కరించుటకు ఏర్పడినసభ ముఖ్యసభ అనబడును.

**సార్వభౌమేన వా యూనా భూపాలై: క్షత్రవంశజై:**
**మాన్యా ప్రధానికా ప్రోక్తా సింహాసన సమన్వితా 3**

క్షత్రియ వంశములో పుట్టినవారి కొరకు రాజధానిలో నివాసమున్న వారికొరకు మహానగరములలో నివాసమున్న వారికొరకు, రాజ సింహాసనముతో కూడియున్న సభను ప్రధానసభ అనిపిలిచెదరు.

**సామాన్యైర్వా మణ్డలికై: ప్రశ్నోత్తర విధాయినీ**
**సచివాసన సంయుక్తా తటస్థాసనభాక్తథా 4**

ఇదే విధముగా సామంతులు, మాండలికులు, జమీందారుల నగరములు గ్రామము లలో న్యాయము కొరకు వాదవివాదముల పరిష్కారము కొరకు మంత్రుల ఆసనములతో కూడిన సభ ప్రజలకొరకు నిర్మింపబడును.

**మహాశాలా సమాయుక్తా సర్వతోఽజ్గణశాలినీ**
**దశదణ్డాదికం మానం ద్విద్విదణ్డేన యోజితామ్ 5**

న్యాయశాలతో కూడినది అన్ని విధములైన వసతులతో నిర్మింపబడినదై (లేఖులు

వాగ్వివాదములు చేయువారు నివసించు స్థలము) పది రాజదండముల ప్రమాణముతో ఈ భవనముండవలెను.రెండేసి దండముల ప్రమాణముతో అధికముగా కూడ నిర్మింపవచ్చును.

**వింశద్దణ్డకమానేన సంయుతా కుమ్భభాసురమ్**
**శుద్ధాంవా మిశ్రితం వాపి కారయే చ్ఛిల్పకోవిద: 6**

ఇరవైదండముల ప్రమాణము కలిగిన సభను కుంభభాసురమందురు. అది శుద్ధ మరియు మిశ్రితరూపములో శిల్పకోవిదులతో నిర్మింపబడును.

**మధ్యశాలా ప్రమాణన్తు తదర్థం వా తదర్ధకమ్**
**లేఖకాద్యాసనోపేతాముపశాలాం సమన్తత: 7**

మధ్యశాలా ప్రమాణము ముందు తెల్పిన ప్రమాణములో సగము లేక సగములో సగము ప్రమాణముతో నుండవచ్చును.దానిలో లేఖకులు మున్నగువారి కొరకు తగిన ఆసనములతో ఉపశాలా నిర్మాణము చేయవలెను.

**దేశ్యాం పౌరాం తథా శాలాం మణ్డలీకాఞ్చ తత్ఫలే**
**తన్నాయకాసనోపేతాం పరిషద్గణ వేదికామ్ 8**

స్థలములో దేశీయమైన పౌరులకనుకూలమైన మాండలికుల కనుకూలమైన శాలల నిర్మాణము చేయవలెను. దండనాయకుల ఆసనముల సమీపమున పరిషత్తులో నున్న ప్రధానవ్యక్తుల కొరకు వేదికలను నిర్మించవలెను.

అలంకరణ విధానము :-

**మహోధిష్ఠాన సంయుక్తాం పూర్వస్యాం ద్వితలాధికమ్**
**చత్వారింశత్పదోపేతాం న్యాయవేద్యా సమన్వితామ్ 9**

మహోధిష్ఠానము (ఎత్తైనకుర్చీ) తో పూర్వముఖముతో కూడిన రెండు అంతస్తులకన్న పెద్దదైన నలుబది స్తంభములతో కూడిన న్యాయవేదికతో కూడిన భవనమును నిర్మించవలెను.

**చతుర్వింశతి స్తంభ నిర్మాణము :-**

**పశ్చాద్భాగే చ పురతశ్చరణాష్టక భూషితమ్**
**చతుర్వింశత్పదోపేతాముత్తరాస్యాం సతోరణామ్ 10**

ఆభవనమునకు ముందు వెనుకవైపులందు ఎనిమిది స్తంభములతో నిర్మించిన భవనముండవలెను. ఇరవైనాలుగు స్తంభములతో ఉత్తరముఖముగా న్యాయశాలను తోరణయుక్తముగా నిర్మించవలెను.

**విమానరచనోపేతామేకాదితలభాసురామ్**
**స్థాపయేన్మానవిచ్ఛిల్పీ యుక్త్యామానేన సర్వత: 11**

విమానములు, గోపురములు, శిఖరములతో ఒక అంతస్తుగా నిర్మించవచ్చును.

ఈవిధముగా మాన్యులైన శిల్పులు న్యాయశాలను ఉచితమైన రీతిలో అనుకూల ప్రమాణముతో నిర్మించవలెను.

**వింశతి స్తంభ నిర్మాణము :-**

**అథవా వింశతి పదైస్సంయుతాం మధ్యశాలకామ్**
**చతు: పదయుతం దిక్షు యుగ్మపదయుగాన్వితామ్ 12**

లేనియెడల ఇరవై స్తంభములతో మధ్యశాలను నిర్మాణము చేయవచ్చును. నాలుగు దిశలలో నాలుగేసి స్తంభములతో రెండేసి క్రమములో నిర్మించవచ్చును.

**వర్తులా చతురస్రాం వా తాం ప్రాచ్యాదిగతాం నయేత్**
**సమాలికాననాం పార్శ్వద్వారోపద్వార శోభినీమ్ 13**
**ఇత్యాది బహుధా చిహ్నైశ్శోభితాం కల్పయేద్బుధ: 14**

వర్తులాకారముగా, చతురస్రాకారముగా తూర్పు మొదలుకొని నాలుగు దిశలలో నిర్మించవచ్చును. సయాలికముఖముతో పార్శ్వద్వారములు ఉపద్వారములతో సుందరముగా అలంకరింపబడి యుండవలెను. ఈ విధముగా అనేక విధములైన లక్షణములతో కూడిన న్యాయశాలను శాస్త్రవిదులైన శిల్పులు నిర్మాణము చేయవలెను.

**నలుబది స్తంభముల ప్రధానశాల**



**ఇరువదినాలుగు స్తంభముల న్యాయశాల**



ఇరువది స్తంభముల సాధారణ న్యాయశాల



న్యాయశాల కథననామక సప్తదశాధ్యాయము సమాప్తము

## 18. భాండాగార లక్షణ నామక అష్టాదశాధ్యాయము

అగస్త్యో భగవాన్నన్దీ నారదశ్చ మహాముని:
బృహస్పతిస్తిమ్యలోక: కాశ్యపో లోకదర్శక: 1
కాత్యాయనో మహాతేజా మరీచిశ్చిత్రతోయక:
పాలకాప్య: పుణ్డరీకో దీర్ఘదర్శీ పునర్వసు: 2
యోగసారో మహాతేజా యేచాన్యే మునిపుఙ్గవా:
తైరతీన్ద్రియవిజ్ఞాన నిధిభిర్ధర్మరక్షకై: 3
వాస్తుశాస్త్రం మహత్ప్రోక్తం లోకరక్షణహేతవే
తదుక్తమేవ సంక్షిప్య తత్తల్లక్షణముచ్యతే 4

అగస్త్యుడు, భగవానుడైన నంది. నారదుడు, బృహస్పతి, తిమ్యలోకుడు, కాశ్యపుడు, లోకదర్శకుడు, మహాతేజస్వి కాత్యాయునుడు, మరీచి, చిత్రతోయకుడు,యోగసారుడు మరియు మహాతేజస్వులు, మునిశ్రేష్ఠులైన కొందరు అతీంద్రియ విజ్ఞానభాండారము నకు ధర్మ రక్షణకు కారకులు. వారు మహోన్నత వాస్తుశాస్త్రమును లోకరక్షణకొరకు తెలిపిరి. అటువంటి మునిజనులు తెలిపిన జ్ఞాన విషయమును సంక్షేపముగా ఇక్కడ తెలియజేయుచున్నాను.

ప్రమాణేషు స్థాపనేషు చిత్రాదిస్థాపనాసు చ
మతభేదం సమాశ్రిత్య మయాపి సమలక్షణమ్ 5
నయనానన్దజనక కల్పనానాఙ్చ సూరిణామ్
ప్రోచ్యతే వాస్తు యోగ్యానాం లక్షణం శిల్పభాసురమ్ 6

వీటిలోనున్న భేదములను గ్రహించి నాద్వారా సమలక్షణము తెలుపబడును. అది కల్పన చేయు విద్వాంసులకానందము కలిగించును మరియు వాస్తుయోగ్యమైన శిల్పానుసారమైన లక్షణములతో నుండును.

**ధనమహిమ :-**

**సూక్ష్మధీభిశ్శిల్పివర్యైర్జ్ఞేయం తచ్ఛ్రేయసే పరమ్**
**సర్వేషాం భూమిపాలానాం ధనం దైవం నిగద్యతే 7**

ఈ జ్ఞానము బుద్ధిమంతులైన శిల్పుల ద్వారా యోగ్యమైనదగును. ఇది భూపాలురైన రాజులందరకు దైవసమానము, ధనరూపమైనది.

**ధనేన ధర్మకార్యాణి స్థాపయేత్పృథివీపతి:**
**విబుధైర్మానితస్స్వర్గే పరమం సుఖమశ్నుతే 8**

ధనమే రాజులకు ధర్మకార్యములను చేయుటకుపయోగపడును. విద్వాంసులు దేవతల ద్వారా సన్మానింపబడి స్వర్గములో పరమ సుఖములను పొందును.

**ధనేన కీర్తిర్విజయ: సుఖం సుకృతమేవ చ**
**ప్రాణినాం పోషణం శక్తి: వర్ధతేనాత్ర సంశయ: 9**

ధనము వలన కీర్తి విజయము సుఖము సుకృతపుణ్యము కలుగును. ప్రాణుల పోషణకు తగిన శక్తి కలుగును. దీనిలో ఏసందేహము లేదు.

**తస్మాత్సర్వ ప్రయత్నే తద్రక్షే త్పృథివీపతి:**
**తద్బుద్ధౌ శాస్త్రవిన్మానం సుమతౌ సచివేర్ధ్రువమ్ 10**

అందువలన అన్ని ప్రయత్నములతో పృధ్వీపతియైన రాజు ధనమునకు రక్షణ కలిగించవలెను. బుద్ధిమంతులు శాస్త్రజ్ఞానము కలవారు మంచిమనసు కలవారైన మంత్రిగణముతో ఈ కార్యమును దృఢముగా చేయించవలెను.

**భాండాగార విశేషము :-**

**భాణ్డాగారే ధనం స్థాప్యం సుఖాయ పృథివీపతి:**
**న్యాయమార్గేణ యుక్త్యా చ సచివాది సహాయత: 11**
**ధనం సమ్పాదతేద్ధీమాన్ లోకరక్షణకారణమ్**
**తాం శాలాం స్థపతిశ్రేష్ఠ: స్థాపయేల్లక్షణాన్వితమ్ 12**

పృధ్వీపతియైన రాజుసుఖము కొరకు ధనమును ధనాగారములో స్థాపనచేయ వలెను. న్యాయమార్గములో యుక్తపూర్వకముగా బుద్ధిమంతుడైనరాజు మంత్రులు మున్నగువారి సహాయముతో లోకరక్షణ కొరకు ధనమును సంపాదించవలెను. ధనము నుంచుటకు రక్షించుటకు నిర్మించుశాలను భాండాగార మందురు. దీనిని స్థపతి తగిన విధముగా శుభలక్షణములతో నిర్మించవలెను.

**దేశ్యా పౌరేతి సాశాలాద్వివిధా కథితా బుధై:**
**దేశ్యా సదుర్గా సాలిన్దా ద్వారోపద్వారమేదురా**
**ప్రాకారత్రయ సంవీతా భిత్తి సప్తకసంవృతా 14**

పండితులు భాండాగారమును రెండు విధములుగా తెలిపిరి. 1. దేశ్యా 2. పౌర వీటిలో దేశ్యశాల దుర్గములోనుండును. అలిందము కక్ష, ద్వారము ఉపద్వారములతో దృఢముగా నిర్మింపబడును. దీనికి మూడు ప్రాకారములుండును. భాండాగారము ఏడు గోడలతో ఆవరింపబడి నిర్మింపబడును.

**భూమ్యాం భూగర్భసంయుక్తా సప్తసోపాన సంయుతా**
**చతురశ్రా పార్శ్వభాగే దేవీనాం స్థానకైర్యుతా 15**
**ప్రకల్ప్యా స్థపతిశ్రేష్ఠైశ్శుభకాలే విశేషత:**

భూగర్భములో భాండాగారమును రక్షించుటకు నిర్మించవలెను. దానిలో ప్రవేశించుటకు ఏడు సోపానముల నిర్మించవలెను. దీని పార్శ్వభాగములో దేవతలకు పూజాస్థలముండవలెను. ఈ భాండాగారము సాధారణముగా చతురస్రముగా నిర్మించ వలెను. శుభసమయములో స్థపతి దీనిని నిర్మించవలెను.

**పౌరన్తు కోశసదనం ప్రాసాదాన్తర్గ తన్తు వా 16**
**సప్రాకారం సదుర్గం వా సప్తభిత్తి సమావృతమ్**
**మణ్టపాకృతికం వాపి శాలాకారమథాపి వా 17**

రెండవ విధమైన భాండాగారము నగరములలో నిర్మించవలెను. ఇది భవనము లోపల నిర్మింపబడును. వేరుగా నిర్మించవలసి వచ్చిన అవసరమైన ప్రాకారములు దుర్గములతో కూడి ఏడు గోడలతో ఆవరింపబడి యుండవలెను. దీనిని మండపాకృతిలో లేక శాలాకారములో నిర్మించవలెను.

**తదన్తర్భూగర్భదేశే చతురశ్ర ప్రమాణకమ్**
**అలిన్దద్వయ సంయుక్తం తద్ద్వారం కీర్తితం క్రమాత్ 18**

భూగర్భములో చతురస్రాకారములో భాండాగారమును నిర్మించవలెను. దీని కొరకు చతురస్రభూమిని తీసికొనవలెను. రెండు అలిందములుండవలెను. ద్వారముల ప్రమాణము క్రమముగా తెలుపబడెను.

**దణ్డత్రయం చతుర్దణ్డమథవా పఞ్చదణ్డకమ్**
**మధ్యభాగ ప్రమాణాశ్చ స్థాపయేత్సూత్రమానవిత్ 19**

అలిందము, ద్వారముల మధ్యభాగమును మూడు, నాలుగు లేక ఐదు రాజదండము ల ప్రమాణములో నిర్మించవలెను.

**గణకాద్యధినేతౄణామాసనైశ్చసమన్వితమ్**
**సర్వాభరణకైర్దివ్యైర్నిధిదేవైస్సురక్షితమ్ 20**

దీనిలో గణకుని కొరకు ఉచిత ఆసనమును నిర్మించవలెను. రక్షణకొరకు కుబేరుని ప్రతిమను సర్వాభరణములతో అలంకరించి స్థాపనచేయవలెను.

**భూగర్భస్థానసంయుక్తం భూమిదేవీసమన్వితమ్**
**ధేనుచిత్రలసద్భాగ ధనవేద్యా సమన్వితమ్ 21**

భూగర్భస్థానములో భూదేవీ ప్రతిమను స్థాపించవలెను. ధనవేదికను నిర్మించవలెను. గోపుర చిత్రములను సుందరముగా లిఖించవలెను.

**స్థాపయేదుత్తరాస్యఞ్చ సౌవర్ణద్వారపట్టికమ్**
**సువర్ణం స్థాపయేత్పూర్వే రాజతం దక్షిణే తథా 22**

ఉత్తరముఖముగా సువర్ణపట్టికను స్థాపించవలెను. సువర్ణమును తూర్పుదిశలో, రజతమును దక్షిణదిశలో స్థాపించవలెను.

**ఉదీచ్యాం నవరత్నాని వారుణే లిపికారిణ:**
**స్థాపయేత్క్రమశో భక్త్యా ప్రత్యహంచార్చయేన్నృప: 23**

ఉత్తరదిశలో నవరత్నములను స్థాపించవలెను. పశ్చిమదిశలో లేఖకులు లిపికారులుండవలెను. రాజు ప్రతిరోజు భక్తిపూర్వకముగా భాండగారములో అర్చనాదులు చేయుటకు తగిన ఏర్పాటు చేయవలెను.

**ప్రథమావరణే దీపదేవీస్థాప్యా సహాసనా**
**ద్వితీయావరణే దేవీ చామరగ్రాహిణీతథా 24**
**తృతీయావరణే దేవీచాశీర్వచనకారిణి**
**ఏవం దేవీత్రయం స్థాప్యం యశోధనజయప్రదమ్ 25**

ప్రథమ ప్రాకారములో దీపదేవిని ఆసన సహితముగా స్థాపించవలెను. ద్వితీయావరణలో చామరగ్రాహిణిదేవిని, తృతీయావరణలో ఆశీర్వాదమునిచ్చు దేవిని స్థాపించవలెను. ఈవిధముగా మూడు ఆవరణములలో దేవులను స్థాపించుట వలన యశస్సు, ధనము విజయము కలుగునని తెలుపబడెను.

**కమ్బలాస్తరణోపేతమధ్యభాగ విరాజితమ్**
**సువర్ణపట్టసంయుక్తం రాజతైస్తోరణాదిభి: 26**

ఈ విధముగా నియమానుసారముగా నిర్మాణము చేసి పూర్వదిశలో గోరూపములో భూదేవి చిత్రమును స్థాపించవలెను. మధ్యభాగములో సువర్ణరాశిని స్థాపించవలెను. ఆసనములపై తోరణములతో శోభాయుక్తముగా చిత్రముతో నిర్మించవలెను.

**శిఖరత్రయసంయుక్త విమానేన చ భాసురమ్**
**నానాచిత్ర సమోపేతం విమానైరపి మణ్డితమ్ 27**

ధనవేదికపై మూడు శిఖరములతో సుందరమనైన మందిరమును నిర్మించవలెను. దానిలోపల గోడల కోణభాగములలో నానావిధములైన చిత్రములను సుందరముగా

నిర్మించవలెను.

**పూర్వశాలా సమాయుక్తం ఖడ్గచిహ్న సమన్వితమ్**
**స్థాపయేన్మతిమాన్ శిల్పీ రక్షకైస్సంవృతాఙ్గణమ్ 28**

పూర్వదిశలో నిర్మించిన శాలను రాజుఖడ్గ చిహ్నములతో నిర్మించవలెను. విద్వాంసు డైన శిల్పి భాండాగారమునకు నాలుగువైపుల రక్షణయుక్తముగా నుండునట్లు నిర్మించ వలెను.

**భాండాగార లక్షణ కథననామక అష్టాదశాధ్యాయము సమాప్తము**

## 19. పురలక్షణ వివిధ గవాక్ష లక్షణ కథననామక ఏకోనవింశాధ్యాయము

**యశోధనం కలత్రశ్చరక్షణీయం మహీభుజా:**
**తత్కోశరత్నజనకమనర్ఘం కథితం బుధై: 1**
**తస్మాత్తద్భృహుధార్థం సమత్నేనమహీభుజా**

రాజు తన గౌరవమును ధనమును స్త్రీలను అన్నివిధములుగా రక్షించవలెను. అతని కోశము అమూల్యమైన రత్నములతో కూడినది (అనగా అతని ఒడి అమూల్యమైన సంతానమునకు జననియగును) అని బుద్ధిమంతుల మతము. అందువలన శాసకుడు సచేతనుడై ప్రజల రక్షణ చేయవలెను.

**క్షత్రియ స్త్రీల వాసభూతాంత:పుర లక్షణము :-**

**ప్రాకారవృత హర్మ్యాన్త స్తత్స్థలం కార్యమీరితమ్ 2**
**ఆపదేవస్య భాగేవా వారుణే వా విశేషత:**
**చతురశ్రం దైర్ఘ్యయుతమథవా తత్రప్రకల్పయేత్ 3**

క్షత్రియ రాణుల కొరకు రాణివాసమును నిర్మించవలెను. వారికొరకు అనేక విధమములైన ప్రాకారములను నిర్మించవలెను. ఆపదేవ లేక వరుణస్థానములో విశేషించి పశ్చిమదిశలో వారికి కావలసిన మందిరనిర్మాణము చేయవలెను. రాణివాసము సాధారణముగా చతురస్రముగాగాని లేక పొడవుగాగాని నిర్మించవలెను.

**దణ్డద్వాదశవైశాల్యమణ్డలాకార మధ్యభాక్**
**త్రిభౌమ: పఞ్చభౌమోవా మధ్యవార్ష్మల సంయుత: 4**

దాని విస్తారము 12దండముల ప్రమాణముండవలెను. మధ్యభాగము మండలా కారముగా నిర్మించవలెను. మధ్యభాగము విశాలముగానుండి చుట్టు ఆవాస గృహముల నిర్మాణము చేయవలెను. ఇది మూడు నుండి ఐదు అంతస్తుల వరకుండవచ్చును. మధ్యభాగములో ఖాళీస్థలముండవలెను.

**మధ్యాధిష్ఠాన సంక్లుప్త శ్చోపశాలావృతాఙ్గణ:**
**తద్భాగే క్రీడనస్థానం కల్పయేద్బహిరేవ వా** 5

భవనమధ్యభాగములో వేదిక నాలుగువైపుల ఉపశాలలు గదులుండవలెను. ఆమధ్యభాగములో ఆటపాటలతో సంతోషమును పొందుటకు తగిన విధముగా నుండవలెను. దీనిని బయటవైపున కూడ కల్పన చేయవచ్చును.

**ద్వారోపద్వార సంయుక్త: కేసరక్రియయా యుత:**
**మధ్యాగార వినిష్క్రాన్త కల్పనే సమన్విత:** 6

ఇది ద్వారములతో ఉపద్వారములతో రాణులు ఇతరరాజ పరివారము కేసరక్రియ (జడవేసుకొనుట)ను చేయుటకు తగిన విధముగా నుండవలెను. మధ్యభాగము ఖాళీగా ఉండి తగినవిధముగా నడిచేమార్గములతో నిర్మింపబడవలెను.

**లక్ష్మాదిలసితద్వారో బహుచిత్రమనోహర:**
**శుద్ధాన్తో రక్షణోపేత: కార్యోభూపాలసిద్ధయే** 7

ఈ ద్వారములపై లక్ష్మీ మున్నగుదేవతల చిత్రములను రచించవలెను. ఈ విధముగా అంత:పురము రక్షణతో కూడి రాజుకు సిద్ధిని కలిగించునదై యుండవలెను.

**కౌబేర్యాం భూషణం ప్రోక్తం వారుణే వస్త్రకాదికమ్**
**దక్షిణస్యాం గన్ధమాల్యం పూర్వే భోజనమీరితమ్** 8

భవనమునకు ఉత్తరభాగములో భూషణముల భాండాగారమును నిర్మించవలెను. పశ్చిమదిశలో వస్త్రగృహమును.దక్షిణదిశలో గంధమాల్యాది గృహములను పూర్వ దిశలో స్త్రీలకు భోజనగృహమును నిర్మించవలెను.

**గన్ధర్వదేవచిత్రాఢ్యం కల్పయేచ్ఛిల్పకోవిద:**
**తటాకమథవా వాపీం తత్పార్శ్వే కల్పయేద్బుధ:** 9

భవనములో శిల్పకోవిదులచే గంధర్వాది దేవతల చిత్రములను సుందరముగా చిత్రింపజేయవలెను. పార్శ్వభాగము అవసరము ననుసరించి తటాకముగాని లేక కూపమునుగాని నిర్మాణము చేయవలెను.

**చేటీనాం వాసభవనైరన్వితశ్చ సమన్తత:**
**వాతాయన శతోపేతో వితానాదిభిరన్విత:**
**కలశాది సమోపేత: కల్పనీయో మనోహర:** 10

**ఇత్యంత:పుర లక్షణకథనము**

ఈ రాణివాసములో సేవచేయు దాసీల నివాసము కొరకు తగిన ఏర్పాటు చేయవలెను. దీనిలో వివిధ దృశ్యములను చూచుటకు తగిన విధముగా అనేకమైన వాతాయనము (కిటికీలు)ల నిర్మాణము చేయవలెను. గోపురనిర్మాణము వాటిపై కలశముల నిర్మాణము అతిసుందరముగా చేయవలెను.

**భూపతేస్తు మహిష్యా వా తుష్టయథ కల్పనం వరమ్**
**కల్పనీయం శిల్పధియా కల్పసూత్రవిధానత: 11**
**విహారమణ్డపోవాఽపి మహాశాలాఽథవామతా**
**చతురశ్రం భానుదణ్డమథవా తత్కాలాన్వితమ్ 12**

గవాక్షముల (కిటికీలు)లక్షణములు తెలుపబడును.రాజు తమరాణుల అంత:పురములో వారు తృప్తి పొందునట్లుగా నిర్మాణము చేయవలెను. శిల్పవిద్యలో ప్రవీణులైన వారిచే నిర్మాణము చేయించవలెను. రాణుల విహారమునకు తగిన మండపములను, మహాశాలలను నిర్మించవలెను. ఇవి చతురస్రాకారములో పన్నెండు లేక పదహారు దండముల ప్రమాణముతో నుండవలెను.

**మధ్యకల్పన సంయుక్తం వితానాదిమనోహరమ్**
**పఞ్చభౌమం సప్తభౌమం నవభౌమమథాపి వా 13**

దానిమధ్యభాగము సుకుమారమైన కల్పనతో సుందరముగా నిర్మించవలెను. దానిలో సుందరమైన వితానము (మేలుకట్టు)ల నిర్మాణము చేయవలెను. ఈ భవనము ఐదు ఏడు లేక తొమ్మిది అంతస్తులుండవచ్చును.

**సోపాన పఙ్క్తిసంవీత కూపనిర్మాణ భాసురమ్**
**చిత్రతోరణ యుగ్ద్వార చతుష్కోణాన్వితం తథా 14**

సోపానములు (మెట్లు) ఇనుపసంకెళ్లతో కూడినవిగా నిర్మించవలెను. కళాత్మకముగా కూప నిర్మాణము చేయవలెను.దీనిలో అనేక విధములైన చిత్రములు తోరణముల రచన చేయవలెను.రెండు ద్వారములు చతుష్కోణములతో కూడిన విధముగా నిర్మాణము చేయవలెను.

**ఆలోకపాలికాయుక్తం తత్రస్థం తు గవాక్షకమ్**
**పద్మపత్రగవాక్షం వా జననేత్ర గవాక్షకమ్ 15**
**ఛటాగవాక్షమథవా ధేనుపాదగవాక్షకమ్**
**మృగీనేత్రగవాక్షం వా పారావతగవాక్షకమ్ 16**
**శుకనాసా గవాక్షం వా బహురన్ధ్రగవాక్షకమ్**
**తురగాస్య గవాక్షం వా కల్పయేత్తత్రశిల్పవిత్ 17**

బయటి దృశ్యములను చూచుటకు గాలివెలుతురులు వచ్చుటకు యోగ్యమైన గవాక్ష నిర్మాణము చేయవలెను.ఈ గవాక్షములు తొమ్మిది విధములుగా నుండును. 1. పద్మపత్ర గవాక్షము 2. గజనేత్ర (ఏనుగుకన్ను)గవాక్షము 3. ఛటా (సుందరమైన) గవాక్షము 4. ధేనుపాద (గోవుకాలు) గవాక్షము 5. మృగీనేత్ర (జింకకన్ను)గవాక్షము 6. పారావత ( ధాన్యవిశేషము)గవాక్షము 7. శుక నాసా(చిలుకముక్కు)గవాక్షము 8. బహురంధ్ర (ఎక్కువ బొర్రులు)గవాక్షము 9. తురగముఖ (గుర్రపుముఖము)గవాక్షము

శిల్పులు ఈ గవాక్షముల నిర్మాణము చేయవలెను.

**ముఖభద్రైర్నాగభద్రైశ్చతుర్భద్రైర్యుతం తు వా**
**అయ: కీలయుతం వాఽథశిలాపట్టయుతం తు వా 18**

గవాక్షముల జాలీలు నాలుగువైపుల సుందరముగా నిర్మించవలెను. ముఖభద్రము, నాగభద్రములను నాలుగేసి భద్రములతో నిర్మాణము చేయవలెను. గవాక్షము కర్రతో నిర్మింపబడిన దానికి లోహపు కీలతో గోడలలో బంధించవలెను. శిలానిర్మితమైన పట్టికలతో జోడించవలెను.

**దృఢసన్ధాన సంయుక్తం దృఢకల్పనమేదురమ్**
**యుక్త్యా శిల్పవశాత్సర్వం శుద్ధాన్తేచాథ హర్మ్యకే 19**

ఈ గవాక్షముల నిర్మాము దృఢమైన సంధి బంధనముతో నిర్మించవలెను. యుక్తి పూర్వకముగా శిల్పశాస్త్ర పరిజ్ఞానముతో తెల్పిన విధముగా అంత:పురములు భవనములు రాణివాసములను నిర్మించవలెను.

**చూలీహార్మ్యేషు సదనేష్వపి మానవసద్మసు**
**ప్రాసాదే వివిధే రమ్యే శాలాస్వపి చ తన్నయేత్ 20**

శిఖర నిర్మాణముతో కూడిన భవనములు, సామాన్య భవనములు, సామాన్య ప్రజల నివాసములు మందిరములలో శాస్త్రవిధిననుసరించి గవాక్షములను సుందరము గా నిర్మించవలెను.

**పురలక్షణ గవాక్ష లక్షణనామక ఏకోనవింశాధ్యాయము సమాప్తము**

## 20. ఆయుధ, పుస్తకశాలా కథననామక వింశాధ్యాయము

**ఆయుధశాలా లక్షణము :-**

**దేవప్రసాదనప్రాప్తి: జయశ్రీవర్ధనం తథా**
**ఆరోగ్యవర్ధనం నిత్యమాయుధాది నిరీక్షణాత్ 1**

దేవతల కృపను పొందుటకు విజయముతో కూడిన సంపదను పొందుటకు ఆరోగ్యము కొరకు రాజు నియమిత రూపములో ఆయుధ నిరీక్షణము చేయవలెను.

**తస్మాద్భూతినా స్థాప్యమాయుధాగార కల్పనమ్**
**ప్రాసాదమధ్యభాగేషు న్యాయశాలా సమీపత: 2**
**అథవా మధ్యశాలాయాం నిత్యవైశేషికక్రమాత్**

ఆయుధముల రక్షణ కొరకు రాజు ఆయుధాగారమును నిర్మించవలెను. ఇది రాజభవనముపు మధ్యభాగములో లేక న్యాయశాలకు సమీపములో నిర్మించవలెను.

రక్షణవ్యవస్థను కల్పించవలెను. ఆయుధాగారమును దానివిశేషతననుసరించి మధ్య శాలలో కూడనుంచవచ్చును.

**పరశ్శివో హరిర్బ్రహ్మాసురేశో వారుణోమరుత్ 3**
**గన్ధర్వపతిరర్కశ్చ చన్ద్రమాశ్చిత్రకార్ముక:**
**వైనతేయో నాగరాజ: కేతుమాలీ మహాద్యుతి: 4**
**వైశ్వానరో యమశ్చైవ హేతీనామధిపామతా:**

విధిననుసరించి నిర్మించిన ఆయుధాగారములో పరమశివుడు, విష్ణువు, బ్రహ్మ, ఇంద్రుడు, వరుణుడు,మరుత్తు,గంధర్వ,సూర్యుడు,చంద్రుడు, చిత్రకార్ముకుడు, గరుడుడు, నాగరాజు,కేతుమాలి,మహాద్యుతి, వైశ్వానరుడు,యముడు, వీరందరు అస్త్రములకు అధిపతులని భావింతురు.

**అత్రి వసిష్ట: పులహ: కాశ్యపో భృగునన్దన: 5**
**మరీచిచ్యవన: కణ్వో విశ్వామిత్రో మహాముని:**
**నారదోబాలఖిల్యశ్చ బృన్దకో లోకదర్శక: 6**
**దీర్ఘదర్శీ కున్దరోమా గాలవ: పఞ్చవారక:**
**భారద్వాజ: క్షేత్రపాల: కేశికోమధుసూదన: 7**
**మునిస్సుదర్శన: పిఙ్గ ఇస్యేతే మునిసత్తమా:**
**స్వరశక్తి క్రియాకోటిష్వనితాద్యుపదేశిన: 8**

అత్రి, వశిష్ఠుడు, పులహుడు,కాశ్యపుడు,భృగునందనుడు (శుక్రాచార్యుడు) మరీచి, చ్యవనుడు,కణ్వుడు,విశ్వామిత్రుడు,నారదుడు,వాలిఖిల్యుడు,లోకదర్శకుడు, బృందుడు, దీర్ఘదర్శి, కుందరోముడు, గాలవుడు, పంచవారకుడు, భారద్వాజుడు, క్షేత్రపాలుడు, కేశికుడు,మధుసూదనుడు, సుదర్శనుడు, పింగుడు – ఈ ముని శ్రేష్ఠులందరు స్వరశక్తికి సంబంధించిన అనేక కోటిక్రియలలో నుపదేశమునిచ్చినారు.

**హ్రీంకారదేవ: కపిలో ఝుంకారేశ: సుదర్శన:**
**నకారనాథస్స్వర్భానూరేఫేశో వహ్నిదైవత: 9**
**ఇత్యాయుధాధీశమాతృగణకాక్షరశక్తయ:**
**విజ్ఞేయా: ప్రత్యహం పూజ్యా: స్థిరచిత్తేనభూభుజా: 10**

హ్రీంకారదేవుడు, కపిలుడు, ఝుంకారేశుడు, సుదర్శనుడు, నకారనాథుడు, స్వర్భానుడు, రేఫేశుడు, అగ్నిదేవుడు – వీరందరు ఆయుధములకధిపతులు. మాతృకా గణముల కక్షరశక్తులు ఈ విధముగా వారి మాహత్మ్యమును తెలిసికొని రాజు స్థిరచిత్తుడై వాటికి పూజచేయవలెను.

**గన్ధమాల్యాక్షతై శుద్ధైస్సర్వకామసమృద్ధయే**
**అస్త్రాణామపి శస్త్రాణాం యన్త్రాణాం బహురూపిణామ్ 11**

**స్థానకం మాతృకాన్యాసం భక్త్యా సమ్మానయేన్నృప:**

గంధము, మాలలు. అక్షతలతో కూడి పరిశుద్ధమై పూజచేసిన సర్వవిధములైన కోరికలు తీరును. అస్త్రము (బాణము మున్నగునవి దూరమునుండి ఉపయోగించేవి) శస్త్రములు (ఖడ్గాదులు చేతులతో నుపయోగించునవి) అనేక విధములైన యంత్రములు (యంత్రముల సహాయముతో ప్రవేశించునవి) వాటి స్థానములు, మాతృకాన్యాసములు పూజాగృహములను రాజు భక్తిపూర్వకముగా పూజించవలెను.

**ఆయుధనామము :-**

**కున్త: పాశస్తరీ ఖడ్గ: కరవాలస్సఖేటక: 12**
**భల్ల:ఖర;ఖరోద్ధారో భిణ్డిపాలస్సమేరుక:**
**శఙ్కులశ్చ కుఠారశ్చ టఙ్కశ్శూల స్సృణిస్తథా 13**
**ముసలో వహ్నికాగ్రఞ్చ ఖలుకా ముష్టిభేదనమ్**
**పరశుస్తలవారీచ ఛురికా చ విదారికా 14**
**మణ్డలాగ్రాదయశ్చాన్యే పరమర్మప్రభేదిన:**
**తాన శేషాంస్తదీశానానర్చయేత్ప్రత్యహం నృప: 15**

కుంతము,పాశము,తరి,ఖడ్గము, కరవాలము, ఖేటకము, బాల, ఖరము,ఖరోద్ధారము, భిండీపాలము,మేరుకము,శంకలము,కుఠారము,దంకము,త్రిశూలము,సృణి, ముసలము, బహ్లికాగ్రము, ఖలుక, ముష్టిభేదనము. పరశు, తలవారము, ఛురిక, విదారికము (చాకు) మండలాగ్రము మరియు శత్రువుల మర్మస్థలములు ఛేదించు సమస్త ఆయుధములకు వాటి అధిపతులైన దేవతలకు రాజులు ప్రతిదినము పూజచేయవలెను.

**దశాదివింశతీదణ్డవైశాల్యేన సమన్వితమ్**
**ప్రాచీముఖాం స్థాపయేతు పఞ్చప్రాకార సంవృతామ్ 16**

ఈ ఆయుధాగారము విస్తారము పదినుండి ఇరవై రాజదండముల ప్రమాణ ముండవలెను.దీనిని పూర్వదిశలో స్థాపించవలెను. దీనికి నాలుగువైపుల ఐదు ప్రాకారములు రక్షణ కొరకు నిర్మించవలెను.

**ఉత్తమాధిష్ఠానభావాం పఞ్చశాలాన్వితాం తథా**
**కాలీరుద్రపతిం ద్వారే స్థాపయేత్తత్ర భూపతి: 17**

రక్షణ కొరకు ఉత్తమమైన అధిష్ఠానములు కలిగిన ఐదు శాలలను అధికారుల కార్యాలయములను నివాసమునకు నిర్మించవలెను. ఈ ఆయుధాగారముల ద్వారముపై మహాకాళి రుద్రపతియైన మహాదేవుని స్థాపన చేయవలెను.

**మహాదేవీ మధ్యభాగే క్షుద్రాధిష్ఠాన సంయుతా**
**చతు: క్షుద్రపదోపేతా చతు: కర్ణసమన్వితా 18**

మహావేదికకి మధ్యభాగములో నాలుగుకాళ్ళతో నాలుగు కోణములతో కూడిన ఒకచిన్న పీఠముండవలెను.

**ప్రాగాననా నాగకర్ణా బ్రహ్మదేవా చ కీర్తితా**
**తత్ర స్వర్ణమయే పీఠే ఖఙ్గః స్థాప్యశ్శుభే౽హని 19**

ముందువైపునున్న నాగకర్ణమును బ్రహ్మదేవమని యందురు. అక్కడనున్న సువర్ణపీఠముపై ఖడ్గమును శుభదినమున స్థాపించవలెను.

**శాలానాం మధ్యభాగేషు కున్తాదీన్కల్పయేత్క్రమాత్**
**హేతినాథ ప్రతికృతిం కల్పయేత్తత్ర భిత్తిషు 20**

ప్రాకారపు మధ్యభాగములో కుంతము, బాలు, ఆది ఆయుధములను క్రమరూపములో స్థాపించవలెను. అక్కడ హేతినాథుని రూపమును గోడపై నిర్మించవలెను.

**ఏకభౌమా త్రిభౌమా వా శాలా సా పరికీర్తితా**
**శిఖరత్రయ సంయుక్తా ఛత్రయుక్తా౽థవా మతా 21**

ఈ ఆయుధాగారమును ఒక అంతస్తుతోగాని, మూడు అంతస్తులతోగాని నిర్మించవలెను. మూడేసి శిఖరములు,మూడేసి ఛత్రములు, మూడేసి గుమ్మటములు నిర్మించవలెను.

**పతాకాలఙ్కృతా కల్ప్యాశుభేకాలే నృపాజ్ఞయా**
**ప్రత్యబ్దం బ్రాహ్మణాన్భూపస్తోషయేద్భోజనాదిభి: 22**

**ఇత్యాయుధశాలా లక్షణమ్**

వీటిపై ఎగిరే పతాకనిర్మాణము శుభముహూర్తములో రాజాజ్ఞననుసరించి నిర్మించవలెను. ప్రతి సంవత్సరము ఈ శుభసమయములో బ్రాహ్మణులకు భోజన దానాదులను చేసి సంతృప్తి పరచవలెను.

ఇది ఆయుధశాలా లక్షణము

**శాస్త్రశాలా స్థాపన లక్షణము :-**

**ఖడ్గసన్ధారణం రాజ్ఞశ్శాస్త్ర సేవనమిత్యపి**
**ద్వయం (చైవవిశేషణ) శుభప్రదమితీరితమ్ 23**

పుస్తకశాలా లక్షణము తెలియజేయబడుతున్నది. ఆరాజులకు ఆయుధ సంధారణము (యుద్ధకౌశలము) రాజనీతిశాస్త్ర అధ్యయనము విశేషమైన శుభమును కలిగించును.

**విజ్ఞానధర్మసుకృత సుఖతత్వాదివర్ధకమ్**
**శాస్త్రం భూపతినాం సేవ్యం నియమేన (మనీషిణా) 24**

ఈ శాస్త్రము రాజులకు విజ్ఞానము ధర్మము పుణ్యకర్మము సుఖతత్వము మున్నగు వాటిని వృద్ధిచేయును. బుద్ధిమంతుడైన రాజు నియమిత రూపములో శాస్త్రాధ్యయనము చేయవలెను.

**జ్ఞానేన ప్రాప్యతే లక్ష్మీర్జ్ఞానేన సుఖమశ్నుతే**
**ప్రాణి సంరక్షణో జ్ఞానమాద్యో మన్త్రీతి కథ్యతే** 25

జ్ఞానము వలన లక్ష్మీప్రాప్తి కలుగును. సుఖము ప్రాప్తించును. ప్రాణుల రక్షణకు జ్ఞానము మొదటిమంత్రిగా తెలుపబడినది.

**గురుదేవార్చనపర: ప్రాణిరక్షాదృఢవ్రత:**
**యశసే కల్పతే భూపశ్శాస్త్రసేవనతత్పర:** 26

గురువును సేవించుట యందాసక్తి కలవాడు ప్రాణుల రక్షణకు ధృఢనిశ్చయము కలవాడు, శాస్త్రములను నిరంతరము సేవించువాడైన రాజు యశస్వియగును.

**తేన తుష్యన్తి పితరో(బ్రాహ్మణా వేదపారగా:**
**కాలేవర్షతి పర్జన్యో మేదినీ సస్యశాలినీ** 27

దానివలన పిత్రుగణము తృప్తిపొందును. పేదపరాయణులైన బ్రాహ్మణులు తృప్తిని పొందెదరు. సమయమునకు పర్జన్యుడు వర్షమును కురిపించును. భూమండలము సస్య శ్యామలముగానుండును.

**సుఖభాజ: ప్రజా: సర్వా న్యాయస్థితిరచఞ్చలా**
**ఇత్యాదిక్షేమజనకం శాస్త్రసేవనమీశితు:** 28

రాజ్యములోనున్న ప్రజలందరు సుఖమును పొందెదరు. న్యాయవ్యవస్థ సుసంపన్న ముగా నుండును. ఈవిధముగా రాజుచేయు శాస్త్రసేవనము సమస్తజనులకు కళ్యాణ కారకమగును.

**తస్మాద్భూపతినాం కార్యం ప్రత్యహం శాస్త్రసేవనమ్**
**ప్రాసాదే నీతిభవనే పురాణమపి మధ్యమే** 29
**విదుషాం మేలనస్థానే శాస్త్రశాలాం ప్రకల్పయేత్**

అందువలన రాజు శాస్త్రములను నిత్యము అధ్యయనము చేయుటకు తన ప్రాసాదములోనున్న నీతిభవనములో లేక నగరమధ్యభాగములో విద్వాంసుల సమ్మేళనము గోష్ఠులకను కూలముగానుండునట్లు శాస్త్రశాలను నిర్మించవలెను.

**శాస్త్రస్థాపన స్థల లక్షణము :-**

**చతురశ్రా శాస్త్రశాలా ప్రాఙ్ముఖావరణత్రయా** 30
**మధ్యే కల్పవిధానేన ప్రకల్ప్యా వేదవేదికా**
**ముఖ భద్ర చతుష్కోణ సంయుతాఙ్గనశోభినీ** 31

చతురస్రాకార భూమిలో శాస్త్రశాలను పూర్వాభిముఖముగా నిర్మించవలెను. మూడు ఆవరణలు నిర్మించి మధ్యభాగములో వేదవేదికలను నిర్మించవలెను. దాని ముఖ భాగములో నాలుగుభద్రములు నాలుగు అంగణములతో శోభాయమానముగా నుండు నట్లు నిర్మించవలెను.

**బాహిరన్ధారికా యుక్తా వాతాయన శతోజ్జ్వలా**
**ఏక భౌమా త్రిభౌమా వా శిఖరేణాపి భాసురా 32**

ఈ పుస్తకాలయముల బయటివైపు అంధారిక (ఛాయతో కూడిన వరండా) నిర్మించవలెను. గాలి వెలుతురుల కనుకూలముగా కిటికీల నిర్మాణము చేయ వలెను. ఒకటి లేక మూడు అంతస్తులతో సుందర శిఖరములతో శాస్త్రాగారమును నిర్మించవలెను.

**ప్రథమావరణే వేదో ద్వితీయావరణే స్మృతి:**
**తృతీయావరణే చార్ష వేద నాథ: పర:పుమాన్ 33**

పుస్తకాలయమునకు ప్రథమావరణలో ఋగ్వేదాదులను స్థాపించవలెను. రెండవ ఆవరణములో స్మృతులు(ధర్మశాస్త్రాలు)తృతీయావరణలోఆర్ష గ్రంథము లు (ఋషుల రచనలు) వేదజ్ఞాన సంబంధిత గ్రంథములు స్థాపించవలెను.

**వాణీం హయముఖం శమ్భుముమాం సుపరిచారికామ్**
**స్థాపయేత్తత్ర కార్యజ్ఞ: కలశాది సమన్వితా:**
**గురుపీఠ సమాయుక్త: ప్రజానాం శేముషీప్రద: 34**

పుస్తకాలయములో వాణి(సరస్వతి) హయముఖము (విష్ణువు) శివుడు ఉమాదేవి ప్రతిమలు పరిచారికలతో కలశములతో కూడి స్థాపించవలెను. గురుపీఠ (వ్యాసపీఠము) మును ఏర్పాటు చేయవలెను. దానివలన శ్రోతలకు శ్రవణానంద పూర్వకముగా జ్ఞానమును పొందుటకవకాశము కలుగును.

**చతుర్ముఖ ద్వారయుత పుస్తకశాలా కల్పన విధానము :**




**ఆయుధశాల, పుస్తకశాలా లక్షణకథననామక వింశాధ్యాయము**

## 21. అంతర్భవన లక్షణనామక ఏకవింశాధ్యాయము

ప్రాసాదేష్వపి హర్మ్యేషు ధనినాం భవనేషు చ
వివిధష్వపి నిర్మాణేష్వపి మానవసద్మషు 1
శాలాస్వపి క్వచిత్కల్ప్యమన్తర్గేహం విశేషత:

రాజభవనములు ప్రాసాదములు ధనవంతుల భవనములు ప్రజలు నివసించు భవనములు మున్నగు అనేక విధములైన నిర్మాణములలో అంతర్భవన నిర్మాణము లు విశేషమైన రూపములో నిర్మించవలెను.

హస్తాదిభిర్తథా దేహి గేహైస్తత్ఫలమాప్యతే 2
తస్మాచ్ఛిల్పవిదా కార్యం కార్యనిర్మాణహేతవే

దేహమునకు ఇతర అంగముల ఉపయోగముండు విధముగా గృహములో అంతర్ గృహముల ఉపయోగముండును. అంతర్ గృహమును గృహస్థుని అవసరములకు తగిన విధముగా శిల్పులు నిర్మాణము చేయవలెను.

ద్వయఇ్చతుష్కమథవా గేహానామష్టకం తు వా 3
కల్పయేచ్ఛిల్పశాస్త్రజ్ఞో ద్వాదశం వాऽథ షోడశ

దీనికొరకు రెండు అంగణములు (ఖాళీస్థలము) ఎనిమిది చతుష్కములు (గదులు) నిర్మించవలెను. శిల్పకోవిదులు తలంచిన పన్నెండు లేక పదహారు చతుష్కములను నిర్మాణము చేయవచ్చును.

పూర్వాద్వారతలప్రాన్తే దేహల్యా: పార్శ్వయోరపి 4

పూర్వదిశలో నున్న ద్వారములకు గడప నిర్మాణము కూడ చేయవలెను.

ప్రథమావరణోల్లాసి చత్వరేషు చ మధ్యమే
ద్వితీయావరణేష్వేవం శాలాసు వివిధాసు చ 5

ఈ భవనమునకు ప్రథమ ఆవరణలో ఖాళీస్థలముండవలెను. ద్వితీయ ఆవరణలో అనేక విధములైన శాలలు నిర్మించవలెను.

యుగ్మస్తమ్భసమోపేతం యుగ్మ తూలాది సంయుతమ్
కారయేచ్ఛిల్పశాస్త్రజ్ఞో ధనుర్ముష్టి ద్వయాదికమ్ 6

రెండు స్తంభములతో గదుల నిర్మాణము చేయవలెను. రెండేసి తూలాదులుండ వలెను. రెండు తూలలు దీపముంచుటకుండవలెను. శిల్ప శాస్త్రజ్ఞులు దీనికి ధనుర్ముష్టి ప్రమాణమును పయోగించవలెను.

చతురశ్రం వర్తులం వా కోణషట్కమథాపి వా
కోణాష్టకసమాయుక్తం యుగ్మపట్ట సమన్వితమ్ 7

**ద్వారయుక్తం ద్వారహీనం క్వచిత్తఙ్చ ప్రకల్పయేత్**
**కవాటయుగలోపేతం పార్శ్వయో: సగవాక్షకమ్** **8**

చతురస్రముగాగాని, వర్తులాకారముగా గాని, అష్టకోణాకారముగా గాని నిర్మించబడి యుండవలెను.ద్వారయుక్తముగాగాని ద్వారము లేకుండగాని నిర్మించ వలెను. రెండు రెక్కలు కలిగిన తలుపులు కలిగిన వాటికి రెండువైపుల గవాక్షముల (కిటికీలు)నిర్మాణముండవలెను.

**ద్వారోపద్వార యుక్తం వా యుగ్మయుగ్మకవాటకమ్**
**అంతర్బహిశ్చ భిత్తీనాం ప్రాన్తేషు క్షుద్రపట్టికా** **9**

ద్వారములు కిటికీలు రెండేసి రెక్కలతో నిర్మించవలెను. వాటికి లోపల బయట గోడల చివర చిన్నచిన్న పట్టికలతో కలుపవలెను.

**సమమానం పురోమానం కల్పయేద్యుక్తిపూర్వకమ్**
**విషమస్థలభాజ్నైవ కార్యం కుత్రాపి శిల్పిభి:** **10**

అంతర్ గృహములను సమానము మరియు పురోమాన సహితముగా యుక్తి యుక్తముగా నిర్మించవలెను. కొన్ని విషమస్థలములలో కూడ ఈ విధమైన నిర్మాణము చేయవలెను.

**భిత్తిసమ్ముఖభాగాఽపి న స్థాప్యం స్తమ్భసమ్ముఖమ్**
**యుగ్మయుగ్మ విభేదేన సమసఙ్ఖ్యా ప్రకల్పయేత్** **11**

గోడకు ఎదురుగా స్తంభ నిర్మాణము చేయరాదు. ఆస్తంభములను రెండేసి చొప్పున జంటగా ఎల్లప్పుడు నిర్మించవలెను.

**ద్వయోస్తు మధ్యమే భాగే వేదిర్వైవాహికీ మతా**
**నానాసన సమోపేతం దీపభాగవిరాజితమ్**
**అన్తర్గృహం బహువిధం కారయేచ్ఛిల్పతన్త్రవిత్** **12**

యుగ్మస్తంభముల మధ్యభాగములో వివాహకార్యములను చేయుటకు వేదికను నిర్మించవలెను.అనేక విధములైన ఆసనములను, ప్రకాశము కొరకు దీపములను స్థాపించ వలెను.ఈ విధముగా శిల్పశాస్త్రజ్ఞులు అనేక విధములైన అంతర్ గృహముల నిర్మాణము చేయవలెను.

**అంతర్భవన లక్షణనామక ఏకవింశాధ్యాయము సమాప్తము**

## 22. భోజనశాలా లక్షణనామక ద్వావింశాధ్యాయము

**పృథివ్యాదిమహాభూతైర్నిర్మితా మానుషీ తను:**
**తస్మాత్తదుత్థసద్ ద్రవ్యైస్తస్యా: పోషణమీరితమ్** 1

పృధ్వి మున్నగు పంచభూతములతో (పృధ్వి,జలము,అగ్ని,వాయువు, ఆకాశము) మానవశరీరము నిర్మింపబడినది.అందువలన దీనిపోషణముకూడ భూమి నుండి ఉత్పన్న మగు ద్రవ్యములతో జరుగును.

**యథాకాలం పక్వమన్నం భక్ష్యం ఖాద్యఞ్చలేహ్యకమ్**
**భుఞ్జీయాన్మతిమాన్దేహీ స్థానే సల్లక్షణాన్వితే** 2

సమయానుసారము భోజనాన్నము భక్ష్యములు, ఖాద్యములు,లేహ్యములు చోష్యములను బుద్ధిమంతులైన జనులు లక్షణానుసారముగా గ్రహించెదరు.

(అన్నము రొట్టె మున్నగునవి భక్ష్యములు నమిలి తిందురు. పాలు మున్నగు వాటిని త్రాగెదరు అవి భోజ్యములు, చట్నీలను పచ్చళ్ళను చప్పలించి తిందురు అవి లేహ్యములు. చెరుకు మున్నగువాటి రసమును పీల్చుట జరుగును వాటిని చోష్యములందురు.)

**తస్మాత్సుఖాదిశ్రేయోఽర్థీ భోజనాగారముత్తరమ్**
**స్థాపయేత్స్వగృహే నిత్యం నైమిత్తికమిదం బుధ:** 3

భోజనసుఖమును కోరువారు ఉత్తమమైన భోజనాగారమును నిర్మించవలెను. బుద్ధిమంతుడు గృహములో నిత్య నైమిత్తికములని రెండు విధములైన భోజనాగారములను నిర్మించవలెను.

**యుగ్మదణ్డ సమోపేతం దైర్ఘ్యే వింశతిదణ్డకమ్**
**నైమిత్తికే కల్పనే తు మధ్యభిత్తి సమన్వితమ్** 4

రెండు రాజదండముల ప్రమాణముతో వెడల్పును ఇరవై రాజదండముల ప్రమాణముతో పొడవునుంచి భోజనశాలను నిర్మించవలెను. నైమిత్తిక భోజనశాలకు మధ్యలో గోడను నిర్మించవలెను.

**అథవాస్తమ్భపఞ్చాశద్ద్వారస్తమ్భద్వయాన్వితమ్**
**పార్శ్వయోరుభయో:స్థాప్యం చత్వారింశత్పదం పృదు:** 5

లేనియెడల ఏబదిస్తంభములతో,ద్వారములు రెండు స్తంభములనాశ్రయించి యుండునట్లు,ఉభయపార్శ్వములలో నలబది పదములతో భోజనశాలను నిర్మించవలెను.

**భక్ష్యాది స్థాపనార్థాయ వేదిమధ్యేఽర్కపాదకా**
**వాతాతపప్రవేశార్హా విభక్తాఙ్గణశేఖరా** 6

భోజన సామగ్రినుంచుటకు పన్నెండు స్తంభములతో వేదికను లేక ప్రాంగణము నుంచవలెను. దానిలోనికి గాలి వెలుతురు ప్రవేశించునట్లుగా ఖాళీ ప్రదేశముండవలెను. పైకప్పును నిర్మించవలెను.

**ఏకాఙ్గనేన యుక్తా వా చాఙ్గణద్వయభాసురా**
**శాలాభైక్షుక భోజ్యార్థా వేదికోపరికీర్తితా 7**

భోజన సామగ్రి నుంచుటకు వేదికలను ఒకటి లేక రెండు ప్రాంగణములను ఎల్లప్పుడు శుభ్రముగా సుందరముగా నుండునట్లు నిర్మించవలెను. భిక్షకుల భోజనము నకనుకూలముగా నున్న అటువంటి దానిని వేదికోపరిగా తెలిపెదరు.

**స్నిగ్ధం భూమితలం కార్యం పాపాసనసమన్వితమ్**
**పీఠాదిరచనోపేతం కల్పయేచ్చమనోహరమ్ 8**

భోజనశాలలో భూమిని నున్నగా నుండునట్లు నిర్మించవలెను. దీపముల నుంచుటకు తగిన వేదికలను నిర్మించవలెను. కూర్చొనుటకు తగినపీఠములను సుందరముగా నేర్పాటు చేయవలెను.

**భైక్షకానాం యతీనాఞ్చ స్థాపమన్యత్రకీర్తితమ్**
**పృథగేవ తథా కల్ప్యం స్థానం మాణవకాదినామ్ 9**

భిక్షకులకు యతులకు భోజనశాలను వేరుగా నిర్మించవలెను. మిగిలిన వారందరికి వేరొక స్థలములో భోజనశాల నేర్పాటు చేయవలెను.

**పిత్రూణాం స్థానమన్యచ్చ కీర్తితం తన్త్రపారగై:**
**యోషితాం భోజనస్థానం పృథగేవ ప్రకల్పయేత్ 10**

తల్లి దండ్రులకు వేరొక స్థలములో భోజనశాలనేర్పాటు చేయవలెనని శాస్త్రవిదులు తెలిపిరి. స్త్రీలకు వేరుగా భోజనశాలను ఏర్పాటు చేయవలెను.

**మధ్యే చత్వరసంయుక్తశాలాభిస్తిసృభిస్తు వా**
**దాభ్యాముపేతమథవా చతురఙ్గణభాసురా 11**

భోజనశాలమధ్యభాగమును గోడలతో నిర్మించవలెను. అటువంటి రెండుశాలలను నాలుగు ప్రాంగణములతో నిర్మించవలెను.

**వర్తులాదికమేతత్తు కారయేన్నకదాచన**
**బటూనాం ప్రాఙ్ముఖ:పీఠ: పిత్రూణాముత్తరానన: 12**

భోజనశాలను వర్తులాకారములో నిర్మించవలెనని కొందరు తెలిపిరి. బాలుర కొరకు పూర్వముఖముగా పీఠమునుంచవలెను. పితురులకు (చనిపోయిన తండ్రి తాత మున్నగువారు) ఉత్తరముఖముగా పీఠమునుంచవలెను.

**ఐన్ద్రం వారుణక శిల్పీ పుంసా శ్రేయ: ప్రదో మత:**
**యోషితాం ప్రాఙ్ముఖశ్శస్త: సౌభాగ్య తనయప్రద: 13**

పురుషులకు పూర్వముఖము లేక పశ్చిమముఖములో పీఠమునుంచవలెను. ఆవిధము గా శిల్పులు నిర్మించిన శుభప్రదమని తెలుపబడినది. స్త్రీలకు పూర్వాభి ముఖము గా పీఠమున్న సౌభాగ్యప్రదము పుత్రప్రదాయకమగును.

**భోజనశాలా లక్షణనామక ద్వావింశాధ్యాయము సమాప్తము**

## 23. శయ్యాగృహలక్షణనామక త్రయోవింశాధ్యాయము

**శయ్యాగృహ లక్షణము :**

**మనోహరస్థలే శయ్యా బలమేధాదివర్ధినీ**
**తస్మాత్సర్వై: ప్రకర్తవ్యం శయ్యాగేహం మనోహరమ్ 1**

సుందరమైన స్థలములో నుంచబడిన శయ్యవలన బుద్ధి వికసించును. అందువలన ప్రతివ్యక్తి ప్రయత్నముతో సుందరమైన శయ్యాగృహమును నిర్మించవలెను.

**ప్రాసాదశాలాపురత: శాలాన్త: స్థలభాగికే**
**అలిన్దశాలయో: కల్ప్యమథవా కూటసద్మసు 2**

రాజభవనమునకు ముందుభాగములో శాలకు పూర్వభాగములో వేదికాభాగములో లేక వెనుకవైపున అలిందశాలల మధ్యభాగములో లేక కూటపద్మము(పైన ఉన్నగది)లో శయ్యాగృహమును నిర్మించవలెను.

**భౌమాదిషూన్నతతలేష్వపి గన్ధానిలాన్వితే**
**స్థలేషు నాతిశీతోష్ణేష్వపి శయ్యాస్థలం మతమ్ 3**

అధికమైన అంతస్తులున్న ఉన్నతగృహములో సుగంధముతో కూడిన స్వచ్ఛమైన ప్రదేశములో అతిచల్లగా అతివేడిగానుండని స్థలములో శయన కక్షను (పడకగది) నిర్మించవలెనని పండితుల మతము.

**క్షుద్రాధిష్ఠాన సంయుక్తా సోపానసహితం తు వా**
**ప్రేక - ద్వి - త్రి చతుర్ద్వారం ప్రాన్తశాలావృతం తు వా 4**

తక్కువ ఎత్తుకలిగి ఎక్కుటకు దిగుటకు తగిన విధముగానున్న మెట్లను నిర్మించ వలెను. దీనికొరకు ఒకటి రెండు మూడు నాలుగు ద్వారములు నిర్మించవలెను. నాలుగు వైపుల వరండాలను ఏర్పాటుచేయవలెను.

**మానప్రమాణము :-**

**దణ్డద్వయాదికం మానం శాలాకారం ప్రకల్పయేత్**
**అన్తర్గేహసమం వాఽపి మణ్డలాకారభాక్తథా 5**

ఈ శయనాగారము రెండు రాజదండముల ప్రమాణముతో నిర్మించవలెను.

దీనిని అంతర్గృహ సమానముగాగాని లేక మండలాకారముగా గాని నిర్మించవనలెను.

**చతురస్రం కల్పనం వా కోణపట్టాది సంయుతమ్**
**యుగ్మవాతాయనయుతమేకవాతాయనం తు వా 6**

చతురస్రాకారములో నిర్మించిన కోణములందు పట్టాదులనేర్పాటు చేయవలెను. రెండు కిటికీలుగాని లేక ఒకకిటికీనిగాని నిర్మించవలెను.

**యుగ్మస్తమ్భకశాలం వా పట్టసోపానసంయుతమ్**
**సవితానం సోపశాలం పఞ్జరాదిసమన్వితమ్ 7**

శయనగృహము రెండేసి స్తంభములతో నిర్మించవచ్చును. దానిలో పట్టములను మెట్లు సోపానములను నిర్మించవలెను. పైకప్పుపై వితానములు (మేలుకట్టు)ఉపశాలలు సుందర మైన జాలీలతో నిర్మాణముండవలెను.

**మధ్యవేదికయా యుక్తం తత్రదీపం ప్రకల్పయేత్**
**ప్రాచ్యాముదీచ్యాం తు ముఖం కల్పనీయం సతోరణమ్ 8**
**ససోపానం సఖట్వాది కారయేచ్ఛిల్పవిత్తమ:**

శయనగృహము మధ్యభాగములో వేదిక ఏర్పాటుచేసి దీపమునుంచవలెను. దాని ముఖము ఎల్లప్పుడు పూర్వ లేక ఉత్తరదిశకుండవలెను. ముఖ్యద్వారములపై తోరణము లుండవలెను. శిల్పకోవిదులు ఇక్కడ తగిన విధముగా సోపాన నిర్మాణము చేయవలెను. పలంకాదులను (మంచాలు) తగిన విధముగా నేర్పాటు చేయవలెను.

**దక్షిణస్యాం శిరోభాగ ప్రతీచ్యాం వా విశేషత: 9**
**ప్రార్శ్వయోర్మఙ్గల ద్రవ్యస్థాపనం శుభవర్ధకమ్**
**ముకురాదిసమోపేతం జలపాత్రేణ మఙ్గలమ్ 10**

గృహస్వామి దక్షిణవైపుకిగాని తూర్పువైపుకిగానితలనుంచవలెను. శయన గృహము లో మంగళద్రవ్యములనుంచిన శుభకారకమగును. అద్దము నేర్పాటు చేయవలెను. సుందరముగా జలపాత్ర నుంచవలెను.

**కల్పనీయోద్వారభాగే గన్ధర్వశ్శరహస్తక:**
**చన్ద్రస్యార్కస్య వా బిమ్బం కల్పయేత్తత్ర మానవిత్ 11**

శయనగృహములో ద్వారభాగముపై బాణములు చేతిలో ధరించిన గంధర్వుల చిత్రములుండవలెను. చంద్ర సూర్యుల చిత్రపటములను చిత్రకారులు నిర్మించవలెను.

**శయ్యాగృహ లక్షణనామక త్రయోవింశాధ్యాయము సమాప్తము**

## 24. వసంతగృహ లక్షణనామక చతుర్వింశాధ్యాయము

సార్వభౌమాదిభి ర్భూపైర్మోదాయ మధుసేవనమ్
కాలేకార్యమితి ప్రోక్తం తన్త్రవిద్భిర్మునీశ్వరై: 1
తస్మాత్తత్కల్పయేత్పుర్యాముద్యానే భవనాన్తరే

సార్వభౌములైన రాజుల సంతోషము కొరకు వారికి వసంతక్రీడల అనుభూతి కొరకు తగిన విధముగా వాస్తుకోవిదులు మునీశ్వరులు వసంత గృహనిర్మాణమును గూర్చి తెలియజేసిరి. అందువలన నగరపు ఉద్యానవనము లేక రాజభవనములో ఈ వసంత గృహకల్పన చేయవలెను.

**వసంతగృహ నిర్మాణ లక్షణము :-**

పరితస్తు చతుశ్శాలం జలకుమ్భాదిశీతలమ్ 2

దీనికొరకు చతుశ్శాలను (నాలుగువైపుల ద్వారములు కలది) నిర్మించి వసంతక్రీడ కొరకు నాలుగువైపుల జలముతో కూడిన కలశములను చల్లదనము కొరకు ఏర్పాటు చేయవలెను.

ప్రాఙ్ముఖం కల్పనం శస్తం తదేవప్రీతిదాయకమ్
చతుర్దణ్డప్రమాణేన హీనం నోత్తమమీరితమ్ 3

ఈ భవనమును పూర్వముఖముగా నిర్మించిన సుఖదాయకమగును. దీనిప్రమాణము నాలుగు రాజదండములుండవలెను. తక్కువ ఉండుట మంచిదికాదు.

చతుశ్శాలావృతే మధ్యభాగే మణ్డలకల్పనమ్
విశ్రాన్తివేదీ తత్రైవ గన్ధశైత్యాదిభాసురా 4

చతుశ్శాల మధ్యభాగములో మండలాకృతిని కల్పించవలెను. విశ్రాంతి కొరకు వేదికను నిర్మించవలెను. ఆవేదిక విశ్రాంతి తీసికొనుటకనుకూలముగా శీతలయుక్తమై ఉండవలెను.

**మండలరూప వసంతగృహ నిర్మాణము :-**

చత్వారాదిసమోపేతా సాలఙ్కారా సతోరణా
ముఖీకరణయుక్తం వా మణ్టపాకృతి వా భవేత్ 5

ఆ గృహములో నాలుగువైపుల కూర్చొనుటకు వేదికలను నిర్మించవలెను. వాటిని తోరణాదులతోనలంకరించవలెను. ముఖీకరణ యుక్తముగాగాని మండలాకారము లోగాని నిర్మించవలెను.

చతుర్ద్వార సమోపేతం నానాఙ్గణసమన్వితమ్
ఏకభౌమయుతం భౌమం త్రిభౌమం సార్వభౌమికమ్ 6

నాలుగుద్వారములు కలిగిన ఒకకక్ష (గది)ను వివిధ ప్రాంగణములతో కూడి నిర్మించవలెను. దీనిని ఒక అంతస్తు, మూడు అంతస్తులు లేక అనేక అంతస్తులతో నిర్మించవలెను.

**స్త్రీల వసంత సదన కల్పనము :-**

**యోషితాం తు పృథక్శాలా కల్పనీయా విశేషత:**
**నానాసనసమోపేతా సుహృదాది విభేదత: 7**

స్త్రీలకొరకు వేరుగా విశేషశాలలను నిర్మించవలెను. దీనిలో మిత్రులు స్నేహితులు కూర్చొనుటకు అనుకూలముగా వివిధ ఆసనముల నిర్మాణము చేయవలెను.

**శీతలైరుపచారైశ్చ మేదురా దిశి సర్వత:**
**చతుర్దిఙ్మణ్టపం పూర్వమన్దిరం వా ప్రకల్పయేత్ 8**

ఈ నిర్మాణము నాలుగువైపుల చల్లదనముతో సకల సౌకర్యములతో సుందరముగా నుండవలెను. నాలుగు వైపుల మండపములు పూర్వదిశలో మందిరముల నిర్మాణముండ వలెను.

**క్షుద్రాదిష్ఠాన సంయుక్తం సోపానావలిమఞ్జులమ్**
**ఆలోకమణ్టపోపేతమథవా గీతిశాలకమ్ 9**
**సతటాకం విహరణస్థానఞ్చ పరికల్పయేత్ 10**

చిన్నచిన్న వేదికలు సోపానములతో కూడి కూర్చొనుటకనుకూలముగా నిర్మించ వలెను. వీటిపై నుండి ప్రకృతిసౌందర్యమును చూచుట కనుకూలముగా మండప నిర్మాణ ముండవలెను. గాయనశాలా నిర్మాణము చేయవలెను. వసంత గృహమును సుందర సరోవరముతో ప్రమోదమును కలిగించు విధముగా నిర్మించవలెను.

**వసంత గృహ లక్షణనామక చతుర్వింశాధ్యాయము సమాప్తము**

## 25. సకలవిధ ద్వారలక్షణ నామక పంచవింశాధ్యాయము

**ద్వార లక్షణము :-**

**శుభేముహూర్తే సుదినే స్థపతిర్ధృతకఙ్కణ:**
**శుచి: శుద్ధమానా భక్త్యా పూజయిత్వేష్టదేవతా : 1**
**సర్వమఙ్గల ఘోషైశ్చ స్వస్తిశబ్దైశ్చ శిల్పిభి:**
**వాస్తుం ప్రదక్షిణీకృత్య ముఖద్వారం ప్రకల్పయేత్ 2**

శుభతిథి,శుభముహూర్తము శుభదినములో స్థపతి తన చేతిలో కంకణదారణ చేసి పరిశుద్ధమైన మనసుతో ఇష్టదేవతను భక్తిపూర్వకముగా పూజించవలెను. సమస్తమైన మంగళ ఘోషలు స్వస్తివాచకముల మధ్య గృహ,భవన,ప్రాసాదాది వాస్తు స్థలమును శిల్పి ప్రదక్షిణ చేయవలెను. ఆగృహమునకవసరమైన ద్వారమును కల్పన చేయవలెను.

**ప్రాసాదే భవనే హర్మ్యే మఠమణ్డపసద్మసు**
**శాలాసు క్షుద్ర గేహేషు భౌమస్థానేష్వపి క్వచిత్** 3
**స్థలాన్తరేషు స్థపతిర్యుక్త్యా తద్యోజయేత్‌దృఢమ్**
**అధోముఖం చోర్ధ్వముఖం స్థాపయేన్న కదాచన** 4

ప్రాసాదము, భవనము, హర్మ్యము,మఠము,సదనము,శాల,లఘుగృహము లేక ఏదైన స్థలములో స్థపతి యుక్తియుక్తముగా దృఢమైన ద్వారమును నిర్మించవలెను. దీనిని ఎల్లప్పుడు అథోముఖముగా గాని ఊర్ధ్వముఖముగాగాని స్థాపించవలెను.

**స్థాప్యం తిరోధానహీనం సమసూత్రం సపఙ్క్తికమ్**
**స్థానభేదం చ తన్మానం నిశ్చిత్యైవ ప్రకల్పయేత్** 5

ఈ గృహద్వారమును సమసూత్రముతో పంక్తియుక్తముగా నిర్మించవలెను. దీని స్థాన భేదమును మానప్రమాణముననుసరించి చేయవలెను.

**భూలమ్బం భిత్తిబన్ధఞ్చ తదధః కల్పయేద్‌దృఢమ్**
**అధశ్శిలా ప్రకర్తవ్యా నోపరిష్టాత్కదాచన** 6

భూలంబమును భిత్తి(గోడ)బంధమును క్రిందిభాగమునుండి దృఢముగా నిర్మాణము చేయవలెను. దీనికొరకు పునాది నుండి బలమైన రాతితో నిర్మాణము చేయవలెను. పైభాగములో శిలను ఎప్పుడు ఉంచరాదు.

**లక్ష్మీద్వారం తు పూర్వస్థం సర్వమఙ్గల దాయకమ్**
**ద్వితీయమారోగ్యదం తద్గాన్ధర్వ దేహలీస్థితే** 7
**కల్పనీయమిదం ప్రోక్తం శయనస్థానకేఽపి చ**

గృహములలో పూర్వదిశలో లక్ష్మీద్వారము నిర్మించవలెను. ఇది సర్వమంగళ దాయకమగును. రెండవదైన గంధర్వ ద్వారము వలన గృహపతికి ఆరోగ్యము కలుగును. దీనిని శయనగృహములో నిర్మించవచ్చును.

**విశ్వకర్మ తృతీయ తు దీర్ఘాయుః ప్రదమీరితమ్** 8
**వైవాహికాసు శాలాసు శాలాస్వన్యాసు కల్పయేత్**

మూడవదైన విశ్వకర్మ సంజ్ఞక ద్వారము ఆయువును కలిగించును. దీనిని వివాహ శాలలో గాని లేక అన్యశాలలో గాని నిర్మించవచ్చును.

**చతుర్థం వైశ్రవణకం ధనవృద్ధికరం మతమ్** 9
**కోశాగారేషు తత్స్థాప్యం సుముహూర్తే శుభేఽహని**

నాల్గవది వైశ్రవణద్వారము. ఇది ధనవృద్ధిని కలిగించును. దీనిని ధనాగారములో శుభ ముహూర్తములో శుభదినములో స్థాపించవలెను.

**పఞ్చమం వారుణం ప్రోక్తమారోగ్యశుభదాయకమ్** 10
**స్థాప్యం తద్భోజనాగారే ద్రవ్యశాలాసు సద్మసు**

ఐదవది వరుణద్వారము. ఇది ఆరోగ్యమును శుభమునిచ్చును. దీనిని భోజనశాలలో లేక ధనాగారములో స్థాపించవలెను.

**షష్ఠం తు వాసనం మేధావర్ధకం సముదీరితమ్** 11

విద్యాశాలాసు తత్స్థాప్యమమాత్య భవనేష్వపి

ఆరవది వాసవ ద్వారము. ఇది బుద్ధిని కలిగించును. ఇది విద్యాశాల, అమాత్యుల శాలలో స్థాపించవలెను.

శాఙ్కరం వైష్ణవం బ్రాహ్మం పూజాగారే శుభపదమ్ 12
పాఙ్ముఖం వోత్తరముఖమన్యశ్చ శుభదం మతమ్

ఏడవది శాంకరము,ఎనిమిదవది వైష్ణవము, తొమ్మిదవది బ్రాహ్మము,. ఈద్వారము ను పూజాగారములో స్థాపించిన శుభదాయకమగును. ఈద్వారము పూర్వముఖముగా లేక ఉత్తర ముఖముగా నిర్మించవలెను.

సౌరం సత్పుత్రజనకం శాలాయాం తత్రకల్పయేత్ 13
చాన్ద్రం పుష్టిప్రదం స్థాప్యం విశ్రాన్తిస్థలముఖ్యకే

పదవది సౌరసంజ్ఞక ద్వారము, దీనిని శాలలో స్థాపించవలెను. పదకొండవది చాంద్ర నామక ద్వారము. దీనిని ప్రధానముగా విశ్రాంతి స్థలములో స్థాపించవలెను.

ఆర్షం తు మేధాజనకం భౌమశాలాసు కల్పయేత్ 14
ఏవం ద్వాదశధాప్రోక్తం తత్తచ్చిహ్నైర్వినిర్ణయేత్

పన్నెండవది ఆర్షనామక ద్వారము. ఇది బుద్ధిని కలిగించును. దీనిని భౌమశాల, భూగృహములలో నిర్మించవలెను. ఈవిధముగా పన్నెండు ద్వారములు తెలుపబడినవి. వాటి వాటి చిహ్నముల నాధారము చేసికొని వాటిని గుర్తించవలెను.

| క్రమసంఖ్య | ద్వారము | స్థానము | ఫలము |
|---|---|---|---|
| 1 | లక్ష్మీద్వారము | భవనము,పూర్వదిశ | సర్వమంగళప్రదము |
| 2 | గాంధర్వద్వారము | శయనగృహము | ఆరోగ్యప్రదము |
| 3 | విశ్వకర్మ ద్వారము | వివాహశాల ఇతరస్థలములు | దీర్ఘాయువు |
| 4 | వైశ్రవణద్వారము | కోశాగారము | ధనవృద్ధి |
| 5 | వరుణద్వారము | భోజనాగారము ద్రవ్యాగారము | ఆరోగ్య, శుభవృద్ధి |
| 6. | వాసవద్వారము | విద్యాశాల మంత్రిగృహము | వృద్ధిదాయకము |
| 7. | శాంకరద్వారము | పూజాగృహము పూర్వ ఉత్తరముఖములు | శుభప్రదము |
| 8 | వైష్ణవద్వారము | పూజాగృహము పూర్వ ఉత్తరముఖములు | శుభప్రదము |
| 9 | బ్రాహ్మద్వారము | పూజాగృహము పూర్వ ఉత్తరముఖములు | శుభప్రదము |
| 10 | సౌరద్వారము | శాలాగృహము | సత్పుత్రదాయకము |
| 11 | చంద్రద్వారము | విశ్రాంతిగృహము | పుష్టిదాయకము |
| 12 | ఆర్షద్వారము | భౌమశాల, తలగృహము | బుద్ధిజనకము |

అన్యానిపద్మముఖ్యాని తత్ర-తత్రప్రకల్పయేత్ 15
ధాన్యాగారే వస్త్రగేహే౽లఙ్గారస్థానకే తథా
స్నానాగారే నృత్యశాలాస్వపి సఙ్గీతకాదిషు 16

ఇవి కాకుండ పద్మాదిముఖ్యద్వారములు, ధాన్యాగారము. వస్త్రాగారము అలంకరణ స్థలము,స్నానాగారము,నృత్యశాల,సంగీతశాలాదులలో స్థాపించవలెను.

**ద్వారగతచిత్ర లక్షణము :**

తద్వ్యాసస్తు త్రిహస్తం తన్మానోన్నతియుతం దృఢమ్
తక్షకైః కల్పయేద్యుక్త్యా సారదారుముఖైశ్శుభమ్ 17

ద్వారములు రెండు లేక మూడుహస్తముల వెడల్పుతో దానికితగిన ఎత్తులో దృఢము గా నిర్మించవలెను. దాని చౌకట్టులు దృఢమైన దారువుతో తగిన విధముగా తక్షకుడు (వడ్రంగి) నిర్మిచవలెను.

సౌవర్ణం రాజతం వా౽పి దారుజం పార్శ్వపట్టకమ్
శుకపట్టం హంసపట్టం లతాకుసుమపట్టకమ్ 18

ద్వారపు చౌకట్టులను బంగారము వెండి లేక దారువుతో నిర్మించవలెను. దానిని చిలుక పట్టికలు,హంసపట్టికలు మరియు లతాకుసుమ (పూలు)పట్టికలతో నలంక రించవలెను.

అధః స్థలే వా సర్వత్ర కుముదాదీంశ్చ కల్పయేత్
గాన్ధర్వం భైరవం రూపం క్వచిద్ద్వారేషు యోజయేత్ 19

ద్వారముల క్రిందిభాగములలో కుముదము (తామరపువ్వు)ల చిత్రములను నిర్మించ వలెను. ఈవిధముగా మిగిలిన ద్వారముల శాఖలపై గాంధర్వ భైరవ రూపములను చిత్రించవలెను.

షడ్భాగే ప్రథమే కమ్పదల పద్మాంశపట్టికాః
రచయేచ్చిత్ర విన్యాసం నేత్రానన్దకరం శుభమ్ 20

ద్వారపట్టికలో మొదటి ఆరవభాగములో కంపదళము పద్మాంశముల రచన చేయవలెను. ఈవిధముగా నేత్రానందము కలుగునట్లు వివిధ ప్రకారములైన చిత్రముల నిర్మాణము శుభము కలుగునట్లు చేయవలెను.

పట్టం పద్మఞ్చ కుముదం కిఙ్కిణీం క్షుద్రపాలికామ్
రేఖావలిం తత్తు రూపమన్యచ్చానన్దదాయకమ్ 21

ఈవిధముగా పట్టము, కుముదము కింకిణులు, క్షుద్రపాలికలు వాటిపై రేఖావళు లు అత్యంతానందము కలిగించు విధముగా నిర్మాణము చేయవలెను.

దృఢార్గల సమోపేతకవాటద్వయభాసురమ్
దృఢసన్ధిక్రియం కార్యం ద్వారం సర్వశుభప్రదమ్ 22

ద్వారములను రెండు తలుపులతో నిర్మించవలెను. వాటికి దృఢమైన బంధముల నేర్పరచవలెను. ఈ విధముగా నిర్మించిన ద్వారము సర్వశుభములను కలిగించును.

**ద్వారలక్షణ కథననామక పంచవిశాధ్యాయము సమాప్తము**

## 26. తోరణ లక్షణ నామక షడ్వింశాధ్యాయము

**తోరణం త్రివిధం కార్యం శిలాదారు సుధాదిభి:**
**దైవం భౌపం మానుషచ్చ తక్షణాదిప్రమాణత: 1**
**తత్తత్కార్యేషు తద్యోజ్యం ప్రమాణదక్షై: క్రియాకరై:**

తోరణములు సామాన్యముగా మూడు విధములుగానుండును. 1.శిలానిర్మితము 2.దారునిర్మితము 3.సుధా (సున్నము)నిర్మితము. ఈతోరణములు క్రమముగా దేవాలయము,నృపాలయము, మనుష్యాలయములకు తక్షకాది ప్రమాణములతో శిల్పుల ద్వారా నిర్మాణము చేయబడును.

**శాలాన్తే చత్వరాన్తే చ క్వచిద్ద్వారాన్తరే తథా 2**
**కూటాధిష్ఠానభాగే చ భిత్త్యన్తే చ కవాటకే**
**అలిన్దకే వేదికాయామపి డోలాదిషుక్వచిత్ 3**

శాలాంతములో చత్వరాంతములో(ముంగిలి), ద్వారము చివరిలో కూట (శిఖరము) అధిష్ఠాన(వేదిక)భాగములో,గోడల చివరిభాగములో తలుపుల చివరిభాగములో అలిందములకు ముందుభాగములో వేదికల ముందుభాగములో ఈ తోరణములు నిర్మించవలెను.

**తలేవాతాయనే స్తమ్భే పటలాదిషు వా తథా**
**పర్యఙ్కే చాపి సోపానే యద్యోజ్యం శిల్పిభి: క్రమాత్ 4**

తల(క్రింది)భాగములో,కిటికీలమీద,స్తంభములమీద,కప్పులమీద,పలంకముల (మంచము)మీద, అరుగులమీద క్రమముగా శిల్పులు తోరణ నిర్మాణము చేయవలెను.

**వారటఙ్కం భేదటఙ్కం రన్ధ్రటఙ్కం శిఖాన్వితమ్**
**పట్టటఙ్కం లతాటఙ్కం స్వీకుర్యాదప్రమత్తత: 5**

తోరణ నిర్మాణమునకు తగిన ఉపకరణముల ప్రయోగము చేయవలెను. వారటంకము భేదటంకము, రంధ్రటంకము, పట్టటంకము, లతాటంకము మున్నగు సాధనములను శిల్పులు ఉయోగించవలెను.

**తక్షకై: కల్పకైర్వాపి తోరణాది క్రియాపరై:**
**మానం రేఖాఙ్కనం శిక్షాం తక్షణం రచయేత్క్రమాత్ 6**

తక్షకులు, కల్పనచేయువారు రాజధరులు తోరణక్రియను తెలిసినవారు రేఖాంకముల మానప్రమాణములను తెలిసికొని నిర్మాణములో ప్రయోగించవలెను.

**చూతపత్రాది రూపం వా పక్షిరూపమథాపి వా**
**లతారూపాదికం వాఽపి రేఖారూపం క్వచిత్స్థలే 7**

మామిడాకుల రూపములో,పక్షి,లతారూపములలో కొన్ని స్థలములలో రేఖా రూపములో నిర్మాణము చేయవలెను.

**లక్ష్మ్యాది రూపమథవా గోపురాది స్థలాకృతి**
**కల్పనం వివిధం రమ్యం నానాతోరణమీరితమ్ 8**

లక్ష్మీ మున్నగు దేవీరూపములు,కొన్నిస్థలములలో గోపురాది ఆకృతులు,కొన్నింట నానా విధములైన సుందరతోరణములు కల్పన చేయవలెను.

**తోరణ లక్షణ నామక షడ్వింశాధ్యాయము సమాప్తము**

## 27. అధిష్ఠాన లక్షణ నామక సప్తవింశాధ్యాయము

**ప్రాసాదానాం మణ్టపానాం శాలానాం చ క్వచిత్థ్సలే**
**గోపురాణాం క్వచిద్భౌమే గోపురద్వారకస్య చ 1**
**గర్భగేహస్య చ తథా దేవానామాలయస్య చ**
**వివిధానాం కల్పనానామథోఽధిష్ఠాన కల్పనమ్ 2**
**ఔన్నత్యార్థం చ రక్షార్థం శోభార్థం చ బలార్థకమ్**

ప్రాసాదములు, మందిరములు, మండపములు, కొన్ని స్థలములు, గోపురములు, భౌమిక నిర్మాణములు,గర్భగృహములు, దేవాలయములు మున్నగు వాటికొరకు వివిధ అధిష్ఠాన (నివాస స్థానము, వేదిక)ముల నిర్మాణము జరుగును.ఇవి ఉన్నతికి రక్షణకు శోభకు బలప్రదర్శన కొరకు నిర్మాణము చేయబడును.

**ఏకహస్తం ద్విహస్తం వా త్రిహస్తం వా విశేషత: 3**
**ఏకదణ్డ ప్రమాణం వా కారయేత్థ్సల యోగ్యకమ్**
**విమాన గోపురాదీనాం ప్రమాణం పరిగృహ్య చ 4**

ఈ అధిష్ఠానము ఒకహస్తము, రెండు హస్తములు, విశేషించి మూడుహస్తముల ప్రమాణముతో నిర్మించబడును,. ఒకదండము ప్రమాణముతో లేక స్థలమునకను కూలమైన ప్రమాణముతో నిర్మించబడును. దీనికొరకు విమాన గోపురముల ప్రమాణము తీసికొనబడును.

**తద్భూమిలంబనం కార్యం దృఢీకుర్యాద్యథావిధి**
**చిక్కణైశ్చ శిలాఖణ్డైర్వాలు కాద్యైశ్చ పూరయేత్ 5**

భూమి లంబన (పొడవును చేయు) కార్యమును సుదృఢముగా చేయవలెను. ఆస్థలమును రాళ్ళు ఇసుక మున్నగువాటితో సమానముగా చదును చేయవలెను.

**గజపాదై ర్ముద్గరైశ్చ కాష్ఠఖణ్డైర్ఘనీకృతమ్**
**పరితో భాగమానేన విభజేత్కల్పనోచితమ్ 6**

తర్వాత ఆభూమిని గజపాదములతో (దిమ్మిచబల్ల) ముద్గరము (గదవంటి సాధనము) కర్రతో చేసిన దిమ్మిచతో కొట్టి భూమిని గట్టిగా చేయవలెను. తర్వాత నాలుగువైపుల భాగమానముననుసరించి స్థలమును విభజించవలెను.

**మఞ్చభద్రం బోధిభద్రం వాజిభద్రం చ కౌముదమ్**
**బన్ధ స్వరూపమన్యచ్చ స్థాపయేత్థపతి క్రమాత్ 7**

అధిష్ఠానములు ఎనిమిది విధములు 1.మంచభద్రము 2.బోధిభద్రము 3.వాజిభద్రము 4.కుముదభద్రము 5. ఇవేరూపములతో మిగిలినవి కూడ 5.మంచబంధము 6. బోధిబంధము 7.వాజిబంధము 8.కుముదబంధము. వీటిని స్థపతి క్రమానుసారముగా స్థాపనము చేయవలెను.

**శిలాభిరిష్టికాభిర్వా దేవమానుష కల్పనమ్**
**స్థాపయేద్ధారవహనామభిన్నం న చ వక్రితమ్ 8**

ఈ స్థలమును రాళ్లతోగాని, ఇటుకులతోగాని దేవతలకు మనుష్యులకు అనుకూలమైన విధముగా కల్పన చేయవలెను. అనగా దేవతల అధిష్ఠానము రాతితో మనుష్యుల అధిష్ఠానము ఇటుకులతో కల్పన చేయవలెను. చదును చేసిన స్థలము ఎగుడు దిగుడుగా లేకుండ సమానముగా నుండునట్లు చేయవలెను.

**భూమిరాదౌ రసా ప్రోక్తా త్రిపట్టా కేవలా మతా**
**ఉత్తమే కల్పనే హస్తప్రమాణం యోజయేద్‌బుధ: 9**

ఈ ఆధారభూమిని రసమని తెలిపెదరు. అనగా మూడు వరుసలలో ఆధారభూమిని చదునుచేయుటచే త్రిపట్టానామము కలిగినది.దీని నిర్మాణములో శిల్పి హస్త ప్రమాణమును పయోగించవలెను.

**అష్టాదశాఙ్గులం వాఽపి ద్వాదశాఙ్గులమేవ వా**
**క్వచిత్ షడఙ్గులం వాపి కల్పయేత్పాదుకాఖ్యకమ్ 10**

పద్దెనిమిది, పన్నెండు అంగుళముల ప్రమాణముతో దీని నిర్మాణము ఉండవలెను. కొన్నిచోట్ల ఆరు అంగుళముల ప్రమాణముకూడ తీసికొనబడును. ఈ భాగమునకు పాదుకా నామమును కల్పన చేయవలెను.

**తదూర్ధ్వ స్థమధిష్టానం వివిధం పరికీర్తితమ్**
**శుద్ధాం శైలీచ సఙ్కీర్ణామథవా ఽత్ర ప్రయోజనయేత్ 11**

ఈ విధముగా పునాదిని పూడ్చినభాగము (అధిష్ఠానము) శిల్పులభాషలో అనేక విధములుగానుండును. దీనిని శుద్ధమైన రాళ్ళతో లేక సంకీర్ణముగా (రాళ్ళు మరియు ఇతరపదార్థములు) నిర్మించవలెను.

**సార్ధార్ధకద్విద్విదణ్డదణ్డార్ధం పాదమానకమ్**
**సోపానం పద్మకంవాఽపి శోభార్థం పరికల్పయేత్ 12**

దీనిని ఒకటిన్నర దండ ప్రమాణము లేక అరదండ ప్రమాణము రెండు దండములు, ఒక దండ ప్రమాణము, ఒకటింపావు దండ ప్రమాణముతో నిర్మించవలెను.

**ద్విగుణం త్రిగుణం వాఽపి పఞ్చాంశం వా చతుర్గుణమ్**
**విభజ్యోపానకస్యోర్ధ్వే క్షేపణం కమ్పపద్మకమ్ 13**

ఈ విధముగా రెండింతలు, మూడింతలు నాలుగురెట్లు, ఐదురెట్లుగా కల్పన చేసి దానిపై క్షేపణము కంపము (నిర్మాణ విశేషణములు) పద్మకము (కలువపూవు) లను నిర్మించవలెను.

**త్రిపాదం పద్మకం కమ్పమేకాంశం వా విశేషత:**
**షడ్భాగం కర్ణవిస్తారమమ్బుజం చాష్టభాగకమ్ 14**

రెండుభాగములలో పద్మకమును ఒకఅంశమునుండి కంపమును ఆరుభాగములలో కర్ణ విస్తారమును ఎనిమిదవభాగమునుండి అంబుజ నిర్మాణము చేయవలెను.

**క్షేపణం చార్ధభాగేన యుక్త్యా తత్రప్రయోజయేత్**
**అలిన్దాన్తరితం హ్యంశం తదర్ధం వా తదర్ధకమ్ 15**

సగభాగములో క్షేపణ నిర్మాణము చేయవలెను. అలిందము లోపలిభాగము సగభాగము తోగాని సగములో సగభాగముతోగాని కల్పన చేయవలెను.

**వాజనం కర్ణవిస్తారసమం వాఽధికమానకమ్**
**త్రిభాగేన యుతం కమ్పం కపోతం ప్రతివాజకమ్ 16**

వాజనము కొరకు కర్ణవిస్తారము సమానముగా గాని అధిక ప్రమాణమునుగాని తీసికొనవలెను. మూడుభాగముల ప్రమాణముతో కంపము, కపోతము ప్రతి వాజన ముండవలెను.

**భాగద్వయేన పద్మం తు వాజనం చార్ధభాగికమ్**
**బాహ్య వాజినమేకేన కమ్పం పద్మం గలం తు నా 17**

మరల రెండు భాగములలో పద్మము దానికి సగభాగములో వాజనము దానికి బయటివైపు ఒక వాజనము, పద్మము, కంపముల నిర్మాణము చేయవలెను.

**చతు: పఞ్చ షడ్భాగేన మత్స్యహంస శుకాదికమ్**
**లతాదికం వా సంయోజ్యం ప్రత్యఙ్గం మానసంయుతమ్ 18**

దీని తర్వాత నాలుగు,ఐదు, ఆరవభాగములలో అధిష్ఠానముపై మత్స్యము, హంస, శుకాదులను నిర్మించవలెను. లతాదుల నిర్మాణము ప్రతిభాగములో తగిన ప్రమాణముతో చేయవలెను.

**వృద్ధిహీనం క్వచిత్కార్యం తద్విహీనం తథాక్వచిత్**
**కుముదం పద్మకం పట్టమూర్ధ్వపట్టం చ నేత్రకమ్**
**వేదభాగం భూతభాగం రవిభాగం క్వచిత్థలే**

**సమసూత్ర ప్రమాణేన సంయుతం పరికల్పయేత్ 20**

కొన్ని ప్రత్యంగములను పొడిగించి కొన్నింటిని తగ్గించి నిర్మాణము చేయవలెను. కుముదము,పద్మకము,పట్టము,ఊర్ధ్వపట్టము, నేత్రమునకు నాల్గవభాగము, ఐదవభాగము కొన్నింట పన్నెండవభాగము గ్రహించి నిర్మించవలెను. ఈ విధముగా సమసూత్ర ప్రమాణమును తీసికొని నిర్మాణము చేయవలెను.

**ఏవం క్షేపణభేదేన భాగకల్పన భేదత:**
**సా శైలీ కథితా ప్రాయ: సప్త వాऽనన్దకారిణీ 21**

ఈవిధముగా క్షేపణ భేదముతో, భాగకల్పభేదముతో నిర్మించు శైలీ విధానమును సప్త లేక ఆనందకారిణి శైలియని యందురు.

**శిలాయాముపపీఠేషు కవాటద్వారకల్పనే**
**గవాక్ష స్థలడోలాసు తిర్యగ్దారుకలాపిషు 22**

శిలయొక్క ఉపపీఠములో కవాటములను (తలుపులు) ద్వారములను కల్పన చేయ వలెను.వీటితోపాటు ఉయ్యాలలు,గవాక్షము (కిటికీలు)లకు దారువుతో అడ్డముగా వంకరగా మయూరాదులను నిర్మించవలెను.

**సోపానేష్వపి ఖట్వేషు పీఠస్తమ్భాదికర్మసు**
**వాజ కుమ్భాదికార్యేషు ప్రోక్తాషు ప్రోక్తేయం క్షేపణక్రియా**
**యుక్త్యా తత్కారయేచ్ఛిల్పీ యథాశోభం యథాబలమ్ 23**

ఈ విధముగా సోపానములు,పలంకములు, పీఠములు స్తంభాది కార్యములు వాజకుంభాది కార్యములు, క్షేపణాదికార్యములు చేయవలెను. ఏప్రదేశములో ఏవిధముగా నిర్మాణము చేసిన శోభాజనకముగా బలయుక్తముగా నుండునో గ్రహించి శిల్పకోవిదులు ఆవిధముగా నిర్మాణము చేయుటకు ప్రయత్నించవలెను.

**అధిష్ఠాన లక్షణకథన నామక సప్తవింశాధ్యాయము సమాప్తము**

## 28-32. గోపురవిధాన కథన నామక అధ్యాయములు

**( అష్టావింశాధ్యాయము నుండి ద్వాత్రింశాధ్యాయము వరకు)**

**దేవాలయానాం భూనేతుర్భవనానాం పురామపి**
**గ్రామాణామపి దుర్గాణాం శాలానామపి సద్మనామ్ 1**
**ముఖద్వారేషు కర్తవ్యం గోపురం శిల్పిభి:క్రమాత్**

(ఇరువది ఎనిమిదవ అధ్యాయము నుండి ముప్పది రెండవ అధ్యాయము వరకు గోపురవిధానము తెలియజేయ బడుతున్నది) దేవాలయములు, రాజభవనములు

పురభవనములు, గ్రామములు, దుర్గములు మున్నగువాటి ముఖ్యద్వారములపై శిల్పులు గోపుర నిర్మాణము విధిపూర్వకముగా చేయవలెను.

**శైలీమానం తు సంయోజ్య మిహ స్థపతిభిర్మతమ్ 2**
**అనులోమాదిమానం వా మార్గవిస్తారమానకమ్**
**కల్పనావర్గమానం వా గోపురారమ్భకర్మణి 3**

స్థపతుల ద్వారా ద్వారముల శైలీప్రమాణమును నిర్ణయించవలెను. అనులోమ మానము విస్తారమానము లేక కల్పనావర్ణమానమును గ్రహించి గోపుర నిర్మాణము చేయవలెను.

**నిశ్చిత్య మతిమాఞ్ఛిల్పీ భూమిలమ్బన మాచరేత్**
**త్రిభాగమాదిమధ్యాన్తం విభజ్యాయామ మానితమ్ 4**

సమర్థుడైన శిల్పి తగినవిధముగా విచారించి భూలంబన విధానమును గ్రహించ వలెను.ఆది,మధ్య,అంతములను మూడుభాగములుగా విభజించిపొడవును ప్రమాణము గా గ్రహించవలెను.

**భూతలం భూమిలమ్బఞ్చ భూనిర్మాణం సమాచరేత్**
**ముఖే మధ్యే పృష్ఠతలే తక్షణం వాఽధితక్షణమ్ 5**

ఈభూతలములోనే భూలంబమును (పొడవు)ను గ్రహించి నిర్మాణకార్యము చేయవలెను.తర్వాత ముఖముపై మధ్యభాగములో వెనుకభాగములో లేక పీఠభాగములో అవసరమైన కార్యమును చేయవలెను.

**రేఖాదిభి: సమాయుక్తమథవా బహుచిత్రకమ్**
**మధ్యాలిన్దసమోపేతమథవాఽఙ్గులహీనకమ్ 6**
**ఏకభౌమయుతం కార్యం క్వచిత్గ్రామాదిషుస్థిరమ్**

**ఇత్యేకభౌమ గోపుర లక్షణమ్**

ఈ నిర్మాణము కొరకుతగిన విధముగా రేఖాంకన నిర్మాణము చేయవలెను. అనేక విధములైన చిత్రముల నిర్మాణము చేయవలెను. మధ్యలో అలింద ప్రమాణము సరిగా ఉండవలెను. ఒక అంగుళ ప్రమాణము తక్కువ కావచ్చును. ఏదైన గ్రామములో గోపురము ను ఒకఅంతస్తు కలిగిన భవనము మీదనే నిర్మించవలెను.

**ఇది ఏకభౌమ గోపుర లక్షణము**

**త్రిభౌమ గోపుర లక్షణము :-**

**సాధిష్ఠానస్తమ్భయుతం తదేవోన్నతకాయకమ్ 7**

మూడంతస్తుల గోపురమును అధిష్ఠానము మరియు స్తంభములతో కూడి నిర్మించ వలెను. దాని స్థితిననుసరించి దాని ఎత్తును కల్పన చేయవలెను.

**వేదికోపరి జాలాఢ్యాం శిఖరత్రయ భాసురమ్**

**త్రితలేన సమాయుక్తం కర్ణనాసాదిమణ్డితమ్ 8**
**త్రితలం గోపురం ప్రోక్తం శిల్పవిద్భి: పురాతనై:**

వేదికపై తగిన విధముగా జాలీల నిర్మాణము చేయవలెను. దానిపైమూడు శిఖరముల నిర్మాణము చేయవలెను.మూడంతస్తులలో కర్ణనాసాదుల నిర్మాణము చేయవలెను.ఈవిధముగా నిర్మించిన గోపురమును శిల్పవిదులు త్రితలగోపురమని తెలిపిరి.

**గ్రామే దేవాలయే స్థాప్యం గ్రామద్వారే విశేషత: 9**
**మఠమణ్టప ముఖ్యస్య కల్పనస్య పుర: స్థలే**

ఏదైన గ్రామములో, దేవాలయములో విశేషరూపములో గ్రామద్వారమును నిర్మించవలెను.ఇదేవిధముగా మఠము, మండపములకు ముఖ్యద్వారము, పుర నగర స్థలములలో మూడు అంతస్తుల గోపుర నిర్మాణమును చేయవచ్చును.

**పంచభౌమ గోపుర లక్షణము :-**

**స సోపానం చతుర్థాదిభౌమకల్పన శోభితమ్ 10**

నాలుగంతస్తుల గోపురమును సోపాన సహితముగా సుందరముగా నిర్మించవలెను.

**బృహత్తలముఖోపేతం పఞ్చభిశ్శిఖరైర్యుతమ్**
**మధ్యాధిష్ఠానసంయుక్తమగ్ర పట్టాదిభూషితమ్ 11**

దీర్ఘాకారముగా తలపీఠము,ముఖ్యద్వారము ఐదుశిఖరములు కలదై దీనిలో మధ్యాధిష్ఠానము కలదై ముందువైపు పట్టాదులతో శోభితమైయుండవలెను.

**అలింద ద్వయభాగ్యాన్తం సపాదం వా విపాదకమ్**
**దేవీనాం భవనద్వారే దేవానాం చ పురామపి 12**

రెండుభాగముల చివరిలో అలింద నిర్మాణముండి స్తంభముతో కూడియుండ వచ్చును.ఈగోపురములను దేవీప్రాసాదములలో ఆలయసహితమైన పురముల ద్వారము లపై నిర్మాణము చేయవచ్చును.

**భూపాలభవన ద్వారే దుర్గాణాం చ ముఖ్యస్థలే**
**గ్రామాణాం చ ముఖ్యద్వారే కల్పనీయం విశేషత: 13**

రాజభవనములు, ముఖ్యద్వారము, దుర్గముఖ్యద్వారము, గ్రామముఖ్యద్వారముల మీద గోపుర నిర్మాణము విశేషరూపములో చేయవచ్చును,

**బహుతోరణ సంయుక్తం తలదేవాదిభూషితమ్**
**తలస్తమ్భయుతం వాపి కల్పయేత్పఞ్చ భూమికమ్ 14**
**గోపురం శిల్పవిత్ప్రాజ్ఞో యథాశోభం యథాబలమ్**

అనేక తోరణములతో భూగతమైన అలంకరణలతో దేవాలయమును సుందరముగా నలంకరించవలెను. తలస్తంభ యుతముగా ఐదు అంతస్తులతో గోపురముల నిర్మాణము ను శిల్పులు సుందరముగా నిర్మించవలెను.

**సప్త భౌమ నవభౌమ గోపుర లక్షణము :-**

**తదేవాత్యున్నతతలం వైశాల్యాది సమన్వితమ్ 15**
**అలిన్దస్తంభయుక్తం తలస్తంభైశ్చ ధారితమ్**
**ద్వార ద్వయం ద్వారపట్టద్వయేన పరిశోభితమ్ 16**

ఏడు తొమ్మిది అంతస్తుల గోపురములను పూర్వోక్తరీతిలో విశాలక్షేత్రములో కల్పన చేయవలెను.వీటికొరకు స్తంభ యుక్తముగా అలింద నిర్మాణము చేయవలెను. తల స్తంభము తో కూడి రెండు ద్వారములుంచవలెను. అవి ద్వారపట్టములతో సుందరముగా నుండవలెను.

**మధ్యాఙ్గణద్వాయయుక్తం దేహలీవేదికాయుతమ్**
**తత్రసోపాన పఙ్క్తిర్వా చిత్రం వా బహురూపకమ్ 17**

మధ్యభాగములో రెండు ప్రాంగణము (ముంగిలి)లుండి అవి తలుపులు వేదికలతో కూడియుండవలెను. సోపానముల నిర్మాణము చేయవలెను. వాటిపై దేవతామూర్తులు, అనేక విధములైన చిత్రముల నిర్మాణము చేయవలెను.

**అధోభాగే ద్వారయుగ్మం కిన్నరోయుగ్మభాసురమ్**
**మధ్యభాగే లతారూపం సగుచ్ఛం సమమేదురమ్ 18**

దీని క్రిందిభాగములో రెండు జంటద్వారములుండి వాటిపై కిన్నరుల జంటను చిత్రించవలెను. మధ్యభాగములో లతారూపములు, పూలగుత్తుల రూపములు సుందరముగా నిర్మించవలెను.

**మౌలిభాగే కుమ్భగుచ్ఛ సరోజముకులాన్వితమ్**
**తిర్యక్పట్టికయుగ్మేషు మధ్యే వా పార్శ్వయోస్తథా 19**

గోపురములపైభాగములో కుంభ గుచ్ఛముల ఆకృతులు, వికసించిన కమలముల చిత్రములు నిర్మించవలెను. రెండు పట్టికలు మధ్య లేక ప్రక్కలందుండవలెను.

**శతపత్రం పఙ్కజం వా హంసాకృతిరథాపివా**
**యుక్త్యా మనోహరం స్థాప్యం సౌవర్ణం రాజతం తు వా 20**

ఈ విధముగా శతపత్రము, పంకజము,హంసాకృతులను నిర్మించవలెను. వీటిని సువర్ణము లేక వెండితో సుందరముగా నిర్మించి స్థాపించవలెను.

**ద్వారపట్టికభాగేషు కిఙ్కిణీరేఖికా మతా:**
**ద్వి - ద్విభాగవిభక్తేషు తలేషు బహుచిత్రకమ్ 21**

ద్వారపట్టికా భాగములలో కింకిణీ రేఖలను నిర్మించవలెను. తలమును రెండు భాగములుగా విభజించి అనేక విధములైన చిత్రములతో మూర్తులను సుందరముగా నిర్మించవలెను.

**దేవరూపం స్థాపనీయం నానాఙ్గణమహాప్రపే**
**కూటేవా క్షుద్రవలభీభాగే వా పుణ్యదర్శకమ్ 22**

వివిధ ప్రకారములుగా అంగణములు మహాప్రపలు (నీరుత్రాగు స్థానములు) వివిధదేవతల స్వరూపములను చిత్రణ చేయవలెను.కూటముల (శిఖరములు) పైకప్పు

లపై ఈచిత్ర నిర్మాణము పుణ్యదాయకమగును.

**తత్రోపరి విమానాది శిఖరాణి చ కల్పయేత్**
**కల్పనం చిత్రకం వాపి స్థానకం శాలకం తు వా 23**

దానిపై విమానాది శిఖరముల నిర్మాణము చేయవలెను. వివిధ విధములైన చిత్రములను ఆలయాంతర్భాగములలో కల్పన చేయవచ్చును.

**సమఞ్చ విషమైర్హీనం యుక్త్యా మానేన తద్బుధ:**
**యోజయేదిష్టికాభిశ్చ సుధాభిరపి సిద్ధయే 24**

ఈ గోపురములను సమాన మానము (కొలత)లో నిర్మించవలెను. వీటి నిర్మాణమునకు ఇటుకుల నుపయోగించవలెను. దానిపై మంచిసున్నముతో పూతను పూసి సుందరముగా తీర్చిదిద్దవలెను.

**పీతాదివర్ణకలనం యోజయేద్వా విచక్షణ:**
**ద్వాదశాఙ్గులకం వాపి చతుర్వింశతికం తు వా 25**
**పక్షయోరుభయో: పఙ్క్తిం కల్పయేత్సుధయాపి వా**

విచక్షణతో కూడిన శిల్పి పీత (పసుపు)వర్ణమును పూతపూయవలెను. దీనికొరకు పన్నెండు లేక ఇరువది నాలుగు అంగుళముల ప్రమాణముతో రెండు పక్షములందు సున్నపు పంక్తిని చేయవలెను.

**మధ్య ద్వార తలం యుక్త్యా కారయేత్తలమానకమ్ 26**
**ప్రతిభౌమమిదం కార్యం కల్పనద్వయ పఙ్క్తికమ్**
**అశ్వపాదసమాయుక్తం గజపాదయుతం తు వా 27**

మధ్యద్వారతలమును తలమానమునకనువుగా నిర్మించవలెను. ఈవిధముగా ప్రతి అంతస్తు నిర్మాణమును చేయవలెను. దీనిలో రెండేసి పంక్తులు నిర్మించవలెను. దీనిలో అశ్వపాదము, గజపాదముల పంక్తులను ఏర్పాటు చేయవలెను.

**సకవాటం జలస్రావయోగ్యం సర్వతలం మతమ్**
**ప్రకల్పయేత్దృఢం శిల్పీ యథాశోభం యథాబలమ్ 28**

అన్ని అంతస్తులలో జలప్రవాహమునకు తగిన వ్యవస్థను కల్పించవలెను. వీటిని దృఢముగా సుందరముగా శిల్పులు నిర్మాణము చేయవలెను.

**సప్తభౌమం గోపురం వా నవభౌమయుతం తు వా**
**దేవాలయే పురద్వారే క్వచిదన్యత్ర వా బుధ:**
**విశాల మార్గమిలితం స్థాపయేత్క్షేమసిద్ధయే 29**

ఈ విధముగా ఎనిమిది తలము (అంతస్తు)ల గోపురమును లేక తొమ్మిది తలముల గోపురములను జ్ఞానులైన శిల్పులు దేవాలయము. పురద్వారము మరియు అన్యప్రదేశము లలో నిర్మాణము చేయవలెను. విశాలమార్గములు కలియు స్థలములందు గోపురములను కళ్యాణసిద్ధి కొరకు నిర్మాణము చేయవలెను.

**ఏకాది నవభౌమ గోపురవిధాన కథననామక అష్టవింశాధ్యాయాది**
**ద్వాత్రింశాధ్యాయము సమాప్తము**

## 33. వాపీ లక్షణ కథననామక త్రయత్రింశాధ్యాయము

**యత్ర స్వాదుజలస్రావ: సన్తతం స్థితిభాగ్భవేత్**
**పరీక్ష్య తత్ర కర్తవ్యం వాపీకూపాదికం మతమ్ 1**

ఎల్లప్పుడు తీయని నీరు లభించు స్థలమును పరీక్షించి వాపీకూపము (బావులు)ల నిర్మాణము చేయవలెను.

**చతురశ్రాం వర్తులాం వా దీర్ఘాం వా తాం ప్రకల్పయేత్**
**త్రిదణ్డం వా చతుర్దణ్డం పఞ్చదణ్డమథాపి వా 2**
**షడాది దశదణ్డాన్తం ప్రమాణమిహ యోజయేత్**
**చతుర్ముఖాం వా ద్విముఖాం వా క్వచిదేకముఖాం తు వా 3**

1.చతురస్రము 2.వర్తులాకారము 3.దీర్ఘాకారముగా నిర్మాణము చేయవలెను. మూడు నాలుగు,ఐదు,ఆరు దండములు మొదలుకొని పదిదండముల ప్రమాణము వరకు నిర్మాణము చేయవచ్చును. చతుర్ముఖము, ద్విముఖము లేక ఏకముఖముగా కూడ కూప నిర్మాణము చేయవచ్చును.

**దశహస్తప్రమాణం వాఽధికం తలమధ్యభాక్**
**భిత్తికల్పనమత్రోక్తమైష్టికం శైలకం తు నా 4**

వాపీ కూపములను పదిహస్తముల ప్రమాణముతో లేక అంతకన్న అధిక ప్రమాణముతో నిర్మించవచ్చును. వీటిని ఇటుకులతోగాని,రాతితోగాని నిర్మించవచ్చును.

**అంగణ కల్పనము :-**

**జలాన్తికేఽఙ్గణం కల్ప్యమాద్యమేతదుదీరితమ్**
**ద్వితీయాఙ్గనకం వాపి తృతీయాఙ్గణకం తు వా 5**

కూపములోని జలసమీపములో ఒకటి లేక రెండు అంగనము (ఖాళీస్థలము)లను నిర్మించవలెను.వీటిపైభాగములో వేరొక అంగణమును నిర్మించవలెను. దాని పైభాగము లో మూడవ అంగణమును నిర్మించవలెను.కూపములోని నీరు పైకివచ్చినపుడు ఒకదాని తర్వాత ఒకటిగా ఈ అంగణములుపయోగపడును.

**సపాదం వా విపాదం వా యుక్త్యా స్థాపనమీరితమ్**
**కల్పనం దార్ఢ్య సంయుక్తం పాద సోపానమఞ్జులమ్ 6**
**ముఖ మణ్డప యుక్తాం వా కవాటాది సమన్వితమ్**

ఈ అంగణము స్తంభముండి గాని స్తంభములు లేకుండగాని యుండవచ్చును. సుందర మైన సోపానములు దృఢముగా నిర్మించవలెను.

**వాప్యాం వర్తులరూపాయాం భుజఙ్గావేష్టనాకృతి 7**

పజ్క్తి దృఢాం వా రచయేదథవా సూత్రపజ్క్తికమ్
చతుర్వింశత్యఙ్గులేన విహీనం నేష్యతే బుధై: 8

ఈ వాపిని వర్తులాకారముగా నిర్మించవచ్చును. జలము వరకు వెళ్ళుటకు గోడపై సర్పాకారముగా గుండ్రముగా తిరుగునట్లుగా మెట్లను నిర్మించవచ్చును. మెట్లను ఒకే వరుసలో దృఢముగా నిర్మించవలెను. ఇరువది నాలుగు అంగుళములు తక్కువకాకుండ సోపానములు నిర్మించవలెనని పండితుల మతము.

ఘటీయన్త్ర స్థలం తీరే రచయేత్సాఙ్గణం బుధ:
అవగాహతలోపేతద్వారకిన్నరరూపకమ్
కల్పనం దేవమూర్తీనామథవా సమ్ప్రయోజయేత్ 9

బావిలోని జలమును పైకితోడుటకు గిలకను నిర్మించవలెను. దీనిని కూపపుపై భాగములో ముంగిలిలో నిర్మించవలెను. అది కిన్నర రూపములో నుండవలెను. ద్వారము నుండి క్రిందికి దిగుటకు నిర్మించు మెట్లపై అక్కడక్కడ కిన్నరమూర్తులను నిర్మంచవలెను. అక్కడక్కడ వరుణదేవాది మూర్తులను ఇతరములైన పూజనీయమూర్తులను నిర్మించవలెను.

వాపీ లక్షణకథన నామక త్రయత్రింశాద్యాయము సమాప్తము

## 34. తటాక లక్షణ కథననామ చతుస్త్రింశాధ్యాయము

తటాకకల్పనాచ్ఛ్రేయ: ప్రాణీనాం చ ముఖం మతమ్
తస్మాత్తత్కల్పయేద్ధీమన్గ్రామమధ్యే శుభస్థితే 1

తటాకము (చెరువు)ల నిర్మాణము మానవులకు శుభదాయకమైనదని భావించ బడినది. అందువలన బుద్ధిమంతుడైన పురుషుడు గ్రామమధ్యములో శుభస్థలములో తటాక నిర్మాణము చేయవలెను.

మార్గస్య మధ్యభాగేచ వాస్తుభూమౌ విశేషత:
సతతం స్వాదుసలిలస్రావో యత్రచ దృశ్యతే 2

ఏదైనమార్గమధ్యములో జలప్రవాహమున్న వాస్తుభూమిలో, ఎల్లప్పుడు నీరు అవసర మైన ప్రదేశములో తటాక నిర్మాణము చేయవలెను.

**తటాక ప్రమాణము :-**

అన్త: కూపసమాయుక్తం దక్షిణోత్తర దైర్ఘ్యకమ్
వరుణేన్ద్రదిశాభాగస్థాపి వా స్థలయోగ్యకమ్ 3
తటాకనామ్నా భణితం మహత్ఖాతం హితప్రదమ్

**నిష్పఙ్కగాధసలిలం పూరయేద్వా క్వచిత్థ్సలమ్** 4

అంత:కూపముండి పొడవులో దక్షిణము నుండి ఉత్తరమునకు లేక పశ్చిమము నుండి తూర్పువైపుకి విస్తరించియున్నదై విశాలమైన స్థలములో త్రవ్వబడిన తటాకము శుభమును కలిగించును.

**జలనిర్గమ నోపేతభాగమాయన సంవృతమ్**
**భాన్వఙ్గులోన్నతా పఙ్క్తి ర్ద్విగుణాయతికా మతా** 5

ఈతటాకమును నీరు బయటకు వెళ్ళుటకనుకూలముగా నిర్మించవలెను. ఈనిర్గమ మార్గము పన్నెండు అంగుళముల ఎత్తు రెండింతలు వెడల్పుతో నుండవలెను.

**మధ్యమహాపఙ్క్తియుక్తమృజుసూత్రం చ నిశ్చలమ్**
**తీరమణ్టప సంయుక్తం తీర వృక్షైశ్చ శోభితమ్** 6

దీని మధ్యభాగములో సమానమైన పొడవుతో మెట్లపంక్తులను నిర్మించవలెను. మధ్యలో విశ్రాంతి కొరకు వెడల్పుగా మెట్లను నిర్మించవలెను. తటాకములో స్నానము చేయుటకు వచ్చు వ్యక్తి తనవస్త్రాదులు అక్కడ ఉంచుట కనుకూలముగా నిర్మించవలెను. ఆమెట్ల పంక్తుల చివరి భాగములందు మండప నిర్మాణము చేయవలెను.

**జలమణ్టప సంయుక్తా క్వచిత్కార్యోత్తమే (స్థలే)**
**దైవే తటాకే తత్కల్ప్యం విమానశిఖరోజ్జ్వలమ్** 7

జలమధ్యభాగములో అక్కడక్కడ మండపముల నిర్మాణము చేయవలెను.జలాశయ దేవతలకు ఉన్నతమైన శిఖరములు కలిగిన విమానములు మందిరముల నిర్మాణము చేయవలెను.

**ఖణ్డపఙ్క్తి క్వచిత్కార్యా తటాకేషు సరస్సు చ**
**మేదినీపట్టికోపేతా జలం సర్వత్ర కల్పయేత్** 8

తటాకములలో వేరువేరుగా సోపానముల నిర్మాణము చేయవలెను. మట్టిపట్టీలతో కూడ తటాక సరోవర నిర్మాణమును చేయవచ్చును.

**రేఖారూపం మీనరూపం లతారూపఞ్చ తక్షయేత్**
**భూర్జపత్ర క్షేపణం వా నానాజ్ఞణసమన్వితమ్** 9

తటాకములో మెట్లను రేఖారూపములో, మత్స్యరూపములో లతల రూపములో సుందరముగా నిర్మించవలెను. ఈ విధముగా భోజ పత్రచిత్రములు వివిధ రకములైన మెట్లపై నిర్మాణము చేయవలెను.

**వానరక్రీడనం వాపి తక్షయేత్సుమనోహరమ్**
**క్వచిదష్టముఖోపేతం తటాకం బహుపఙ్క్తికమ్**
**స్థాపయేన్నృపతిర్దేశే ప్రాణినాం సుఖదాయకమ్** 10

ఈవిధముగా కొన్నిచోట్ల సోపానములపై వానరక్రీడను సుందరముగా నిర్మించ వలెను. అక్కడక్కడ ఎనిమిది ముఖముల తటాకము అనేక పంక్తులతో నుండవలెను. దేశములో ప్రజలు సుఖసంతోషములను పొందవలెనను ఉద్దేశముతో రాజు తటాకముల నిర్మాణము చేయవలెను.

**తటాక లక్షణ కథన నామక చతు:త్రింశాధ్యాయము సమాప్తము**

## 35- 36. నృపదేవాలయ విధానపూర్వమణ్టప విధాన కథననామక అధ్యాయములు

**బూపహర్మ్యస్య వాయవ్యామైశాన్యాం వా విశేషత:**
**కులదేవాలయ: స్థాప్యో జయ - సన్తానసిద్ధయే** 1

రాజప్రాసాదములకు వాయవ్య లేక ఈశాన్యకోణములలో కులదేవతలకు మందిర నిర్మాణము చేయవలెను. ఈ నిర్మాణము వలన విజయము సంతానప్రాప్తి కలుగును.

**వింశకదణ్డకమారభ్య ద్విద్విదణ్డవివర్ధనాత్**
**పఞ్చాశద్దణ్డకాన్తం తత్ప్రమాణం ముని భాషితమ్** 2

కులదేవత మందిరనిర్మాణమును తక్కువగా ఇరవై దండములనుండి ప్రారంభించి రెండేసి రాజ దండములను పెంచుతు యాబది రాజదండముల ప్రమాణము వరకు నిర్మించవలెనని మునుల వచనము. అనగా 20,22,24,26,28,30,32,34,36, 38,40,42,44,46,48,50 రాజదండముల విస్తారముతో దేవాలయము నిర్మాణము చేయవలెను.

**ప్రాకార సంయుత: ప్రాయ: పూర్వపశ్చిమ వక్త్రక:**
**పార్శ్వశాలాసమాయుక్తో గోపురేణ చ భాసుర:** 3

ఈదేవాలయమును ప్రాకార సహితముగా పూర్వాభిముఖముగా లేక పశ్చిమాభి ముఖముగా నిర్మించవలెను. దీనిదగ్గరగా శాలలను వాటికి గోపురములను నిర్మించ వలెను.

**దశహస్తోచ్ఛ్రాయయుత గర్భగేహేన భాసుర:**
**విమాన శిఖరోపేతశ్ఛత్ర ఖడ్గాది చిహ్నిత:** 4

పది హస్తముల ప్రమాణముతో గర్భగృహపు గోడల ఎత్తును ఉంచునట్లుగా ఈ దేవాలయ మును నిర్మించవలెను. ఈ ప్రాసాదముపై శిఖర నిర్మాణము చేయవలెను. ఛత్రము,ఖడ్గాది చిహ్నములను చిత్రించవలెను.

**ఖడ్గవేదీపుర: స్థాప్యా యది కాలీనివేశనమ్**
**తత్పుర సా ప్రకర్తర్వ్యా శాన్తికుమ్భసమన్వితా** 5

ఈ దేవాలయము కాళీ లేక మహాకాళీ దేవాలయమైన ముందువైపున ఖడ్గ వేదికను నిర్మించవలెను. దేవీమందిరములలో త్రిశూలవేదిక నిర్మించబడును. కాళికాదేవిని శాంతి కుంభ సహితముగా నిర్మించవలెను.

**సౌవర్ణద్వార యుగలం తన్మధ్యేదేహలీతలమ్**
**సాక్షివేదీకల్పనం తు తత్రత్యం క్షత్ర మజ్గలమ్ 6**

దేవీ మందిరములో బంగారముతో రెండుద్వారములు నిర్మించవలెను. వాటి మధ్య గడపల నిర్మాణము చేయవలెను. దేవికి ఎదురుగా సాక్షిదేవిని నిర్మించవలెను. అక్కడ కూర్చొని రాజు రాణి తమ క్షత్రధర్మము శుభముగా నుండునట్లు తలంచవలెను.

**సర్వాలఙ్కారసంయుక్తం నవరత్నవిభూషితమ్**
**ప్రదక్షిణాయనయుతం కాల్యా వా భైరవస్య వా 7**
**మూలస్థానం చ రచయేత్సుముహూర్తేశుభే౽హని**

అన్ని విధములైన అలంకరణలతో నవరత్నములతో సుందరముగా నిర్మింపబడిన దక్షిణాయున సహితకాళీదేవి భైరవుల నిర్మాణము శుభదినము శుభముహూర్తములో చేయవలెను.

**బ్రాహ్మణాంస్తోషయేద్గోభూహిరణ్యాద్యైర్యథాక్రమమ్ 8**
**అష్టోత్తరాహుతిర్హుత్వా శాన్తిఞ్చ జుహుయాత్తత:**

ఈ సమయములో గోవులు, భూమి, సువర్ణము మున్నగు వాటిని బ్రాహ్మణులకు దానము చేసి సంతృప్తి పరచవలెను. హవనములో 108 ఆహుతుల ప్రదానముతో శాంతి చేయవలెను.

**తారోత్సవాదిభి ర్దేవీం నైవేద్యైర్వివిధైరపి 9**
**ప్రీణయేన్నృపతి: పశ్చాత్పూర్వమణ్డపకల్పనమ్**

తారోత్సవాదులను చేసి వివిధ ప్రకారములైన నైవేద్యములను నివేదన చేయవలెను. ఈవిధముగా చేసి రాజు దేవిని ప్రసన్నము చేసికొన్న తర్వాత దేవాలయమునకు ముందు భాగములో పూర్వమండపమును నిర్మించవలెను.

**పూర్వమండప కల్పనము :-**

**చతుష్పాదయుతం ప్రాయశ్చాష్టపాద సమన్వితమ్ 10**
**తదుపస్తమ్భసహితం సాదిష్ఠానం సపీఠకమ్**
**బాహ్యాభ్యన్తరశాలాఢ్య కౌశికం విజయంతు వా 11**

నాలుగు స్తంభములతో మండపము నిర్మించవలెను.ఎనిమిది స్తంభములతో కూడ నిర్మించవచ్చును. ఉపస్తంభములతో అధిష్ఠానము (పీఠము)తో మండప నిర్మాణము చేయవలెను. ఈ మండపము కౌశికము లేక విజయ సంజ్ఞతో పిలువబడును.

**శుకనాసాసమాయుక్తం వలభీపటలాన్వితమ్**

సున్దరం కల్పనం మధ్యే తత్పురో వా౽థ కల్పయేత్ 12

శకునాసా సహితముగా వలభి పటలాన్వితముగా మండప నిర్మాణము చేయవలెను. మండపము మధ్యభాగములో సుందర నిర్మాణముగా చేయవలెను. పురమునుకూడ అదే విధముగా నిర్మించవలెను.

ప్రతీచ్యామన్నశాలాఞ్చ క్షత్రాసనసమన్వితమ్
చతుస్తోరణభూషాఢ్యం కోణహీనం ప్రకల్పయేత్ 13

పశ్చిమభాగములోనున్న అన్నశాలలో రాజుకు ఆసననిర్మాణమును చేయవలెను. నాలుగు వైపుల తోరణముల నిర్మాణము చేయవలెను.కోణములు లేకుండ ఉండవలెను.

క్షత్రియాణాం గృహేకార్యం పృథక్కాలీ నివేశనమ్
స పూర్వవేదికం క్షత్రపట్టేనాపి పరిష్కృతమ్
జయారోగ్యసుతైశ్వర్యకారణం పరికల్పయేత్ 14

క్షత్రియరాజుల గృహములలో వేరొక కాళికాదేవి మందిరము నిర్మించవచ్చును. అక్కడ రాజ పరివారము ప్రతిరోజు పూజాదికములు చేయవలెను.ముందువైపు వేదిక రూపములో క్షత్రపట్టముండవలెను. ఈవిధమైన నిర్మాణము రాజులకు విజయము, ఆరోగ్యము, సంతానము, ఐశ్వర్యములకు కారణభూతమగును.

**నృపదేవాలయ విధాన పూర్వమండప విధాననామక పంచ షట్ త్రింశాధ్యాయములు సమాప్తము**

## 37. మృగశాలా లక్షణ నిరూపణ నామక సప్తత్రింశాధ్యాయము

బాలానాం బాలికానాఞ్చ యువతీనాం విశేషత:
శుద్ధాన్తసున్దరీణాఞ్చ చిత్తహర్షాభి వృద్ధయే 1
కల్పనం వివిధం కార్యం స్థలజాత్యాది భేదత:

రాజకుమారుడు, రాజకుమార్తెలు, యువతులు అంత:పురములో నున్న సుందరీ మణుల మనస్సులకానందము కలుగువిధముగా వివిధ రకములైన పక్షులతో కూడిన పక్షిశాలల నిర్మాణము చేయవలెను.

శుకానామపి కీరాణాం మయూరాణామపి క్వచిత్ 2
హరిణానాఞ్చ వత్సానాం లాల్యలీలాదీనామపి
శాలా తు వివిధా స్థాప్యా లోహదారు సుధేష్టికై: 3

శుకములు (చిలుకలు) సారికలు (మైనాలు), మయూరములు (నెమళ్ళు) హరిణములు (జింకలు) వాటిపిల్లలను పాలన చేయవలెను. వాటి లీలావిలాసములను చూచుటకు లోహము, దారువు, సున్నము ఇటుకలతో వివిధశాలలను నిర్మాణము చేయవలెను.

**శుకానాం పఞ్జర: కున్దా హరిణానాం నిగద్యతే**
**వత్సాదీనాం శాలకా చ త్రైవిధ్యం ముఖ్యమీరితమ్** 4

శుకములనుంచు వాటిని పంజరములందురు. హరిణములుండు స్థానములను కుందములని, వాటిపిల్లలున్న శాలలను గృహశాలకములందురు. ఈ విధముగా మూడువిధములైన జంతుగృహములుండును.

**లోహదణ్డం దారుదణ్డం శృఙ్గాలాన్వితమేవ వా**
**బహురన్ధ్రం సకటకం పఞ్జరం కల్పయేద్బుధ:** 5

లోహదండములు, కాష్ఠ (కర్ర)దండములు, గొలుసులు, అవి లేనియెడల అనేక రంధ్రములు కలిగిన కటకయుక్తమైన పంజరములు శిల్పులు నిర్మించవలెను.

**లోహదణ్డమయీప్రాయ: కున్దదారుమయీ క్వచిత్**
**క్వచిచ్ఛిలాత్రుటమయీ సగవాక్ష సతోరణా** 6

లోహము లేక కాష్ఠముతో చేయు పంజరమును కుందమందురు. అప్పుడప్పుడు పాషాణ ఖండములతో కూడ నిర్మించవచ్చును. వాటిని గవాక్షములు తోరణములతో కూడి నిర్మించవలెను.

**వత్సాదుల శాలా నిర్మాణము :**

**క్షుద్రశాలా క్వచిత్కార్యా వత్సాదీనాం శుభేస్థలే**
**నానాఙ్గణసమోపేత శావలా వా౽థ భౌమికా** 7

జంతువుల పిల్లలకొరకు చిన్న చిన్న శాలలను శుభస్థలములో నిర్మించవలెను. వీటికి వివిధ రకములైన ముంగిలులు భౌమికలను నిర్మించవలెను.

**సతోయపాత్రా సాధారా మధ్యశృఙ్ఖలికాన్వితా**
**వాతాయన స్థలకృతాం భీకరైశ్చ వివర్జితా** 8

పోషించు ప్రాణులన్నింటికి త్రాగుటకు తగిన విధముగా జలపాత్ర వ్యవస్థను కల్పించవలెను. మధ్యభాగములో బంధించుటకు తగిన గొలుసుల ఏర్పాటు ఉండ వలెను. గాలి సక్రమముగా వీచుటకు కిటికీల నిర్మాణము ఏర్పాటు చేయవలెను. జంతువులకు పక్షులకు భయము కలిగించు పనులను చేయరాదు.

**బహి:ఖేలనభూమ్యా వా శాలాయా వా సమేయుషీ**
**చతుర్దణ్డాధి కౌన్నత్యా పటల్యా చ విభూషితా**
**కల్పనాన్తరమూహ్యైవం స్థాప్యం శిల్పవిశారదై:** 9

బయటి వైపు నుండి చూచుటకు ఆడుకొనుటకు తగిన స్థలము ఏర్పాటుచేయవలెను. వీటిశాలలను గుర్తించుటకు తగిన విధముగా నామపట్టిక నిర్మాణము చేయవలెను. ఇవి నాలుగు రాజదండముల ఎత్తు ఉండునట్లు సుందరముగా నిర్మించవలెను. పైకప్పు కలిగినవి, మధ్యభూమి కలిగినవియైన శాలలను శిల్ప కోవిదులు నిర్మాణము చేయవలెను.

**మృగశాలా లక్షణ కథన నామక సప్తత్రింశాధ్యాయము సమాప్తము**

## 38-39. వాజిశాలా హస్తిశాలా లక్షణ నామక అధ్యాయములు

తురగై ర్వారణైస్సైన్యైర్జయశ్రీస్సుఖముత్తమమ్
వర్ధతే భూభుజాం నిత్యం ప్రాతరాలోకనాదిభి: 1

గుర్రములను, ఏనుగులను, సైనికులను సరైన విధముగా నుపయోగించినపుడు రాజుకు విజయము సుఖసంపదలు కలుగును. దీనివలన ప్రాత:కాలపు కాంతివలె రాజుకు బుద్ధి వికసించును.

తస్మాద్భూపతయస్సర్వే మానయేయుర్మనోహరాన్
తచ్ఛాలాం పురత: కృత్వా సాయంప్రాతస్యార్చయేత్ 2

అందువలన రాజులు మానపూర్వకముగా గుర్రపుశాలలను, హస్తిశాలలను నిర్మాణము చేసి ఉదయము సాయంకాలము అర్చన పూజాదికములను చేయవలెను.

తోషయేల్లాలయదేతాన్దేవాంశాన్మజ్గల ప్రదాన్
రాజ్యాభిషేకే జన్మర్క్షే వివాహే మృగయాసు చ 3
శుభకాలేషు తాన్సవాన్హేమభూషాదుకూలకై:
గన్ధాదిభిరలజ్కృత్వ మానయేచ్ఛుభదాయిన: 4

తమను ఆశ్రయించిన గుర్రములను, ఏనుగులను దేవాంశములుగా భావించి రాజు వాటిపాలన చేయవలెను. రాజ్యాభిషేక సమయములో జన్మ నక్షత్రము వచ్చినపుడు, వివాహ సమయములో మృగములను వేటాడు సమయములో శుభసమయములో ఏనుగులను గుర్రములను స్వర్ణాభరణములతో పట్టువస్త్రములతో సుందరముగా అలంకరించవలెను. ఈవిధముగా చేసిన రాజుకు శుభము కలుగును.

నిత్యా నైమిత్తికాచేతి తచ్ఛాలా ద్వివిధా మతా
పురోద్యానాన్తికే ప్రాయో బహిరన్త: స్థలేఽథ వా 5
శుభవాస్తుతలే నిత్యాం కల్పయేదశ్మభిర్దృఢామ్

గుర్రములు ఏనుగుల శాలలు రెండు విధములు

1. నిత్యశాల 2. నైమిత్తికశాల. పురములోగాని ఉద్యానవనముల చివరిలోగాని, లేక పురము లోపల లేక బయిట ఈశాలల నిర్మాణము చేయవలెను. శుభకరమైన వాస్తుస్థలములో శాస్త్రానుసారము ఈశాలలను రాళ్లతో దృఢముగా నిర్మాణము చేయవలెను.

శతదణ్డం మధ్యతలమథవాధికమానకమ్ 6

ఈశాలలను వందదండముల ప్రమాణముతో మధ్యస్థల సహితముగా లేక అధిక ప్రమాణముతో నిర్మించవచ్చును.

**చతురస్రం దీర్ఘరూపం చత్వారో త నిగద్యతే**
**తన్మానకల్పనం కుర్యా త్సర్వతోஉ జ్గణ సంయుతమ్** 7

చతురస్రముగా గాని, దీర్ఘచతురస్రముగాగాని ప్రాంగణ (ముంగిలి) సహితముగా నిర్మించవలెను. వాటి మానము (కొలత) ప్రాంగణములతో కలిపి ఉండవలెను.

**స్థలప్రమాణము :**

**దణ్డద్వయ వ్యాసమానం కల్పనం వాజినాం మతమ్**
**ద్విగుణం త్రిగుణం వాஉపి వారణానాం నిగద్యతే** 8

రెండు రాజ దండముల వెడల్పుతో గుర్రపుశాలను నిర్మించవలెను. దీనికన్న రెండింతలు లేక మూడింతల ప్రమాణముతో గజశాలను నిర్మించవలెను.

**పృథక్తలసమోపేతమఙ్గణానాం శతావృతమ్**
**ప్రాచ్యాముదీచ్యాం శుభదద్వారభాగేన భాసురమ్** 9

గజ అశ్వశాలలకు ముందుభాగములందు ముంగిలి నిర్మాణము చేయవలెను. వీటికి పూర్వదిశ లేక ఉత్తరదిశలో శుభదాయకముగా ద్వారముల నిర్మాణము చేయవలెను.

**దృఢార్గలసమోపేతకటకం గోపురాన్వితమ్**
**బహిశ్శాలాం క్వచిత్కుర్యాదాధోరణగృహాన్వితామ్** 10

గజములను హాశ్వములను బంధించుటకు దృఢమైన అర్గలము (కట్టురాడు)లను నిలబెట్టవలెను. గోపుర నిర్మాణము చేయవలెను. బయటవైపున నిర్మించు హస్తిశాలలకు లోపల రణగృహములను యుద్ధము చేయుటకు తగిన శిక్షణకొరకు నిర్మించవలెను.

**భిషగ్గృహఞ్చ తత్రైవ స్థాపయేన్నగరేஉథవా**
**మధ్యశాలాసమోపేతం మధ్యద్వారసమన్వితమ్** 11

అశ్వవైద్యుడు గజవైద్యుల కొరకు ఔషధశాలను నిర్మించవలెను. ఇది నగరము మధ్యభాగములోకూడ నుండవచ్చును. మధ్యశాల మధ్యలో ద్వారమును నిర్మించవలెను.

**కల్పన ద్వారకోపేతం కల్పనా దృఢవారకమ్**
**యథా విభవత: స్థాప్యం వాజిశాలాది కల్పనమ్** 12

ఈశాలలను ద్వారసహితముగా దృఢముగా నిర్మించవలెను. సంపదననుసరించి విశాలముగా సుందరముగా అశ్వాదులకు శాలల నిర్మాణము చేయవలెను.

**జలకుణ్డయుతం విణ్వకతృణాది స్థానకైర్యుతమ్**
**శృఙ్ఖలావికలం వాపి శిలాపట్టాన్వితం తు వా** 13

గుర్రములకు నీటి వసతి కల్పించుటకు జలగుండములను నిర్మించవలెను. గడ్డిని తినుటకు పెద్దదైన గడ్డితొట్టె నిర్మాణములను శిలలతో చేయవలెను.

**దృఢబన్ధన సంయుక్తక .....................**

**గజశాలా వ్యాపతికాం స్థాపయేద్వాలుకాన్వితామ్ 14**

దృఢమైన బంధనములతో గజములు కూర్చొనుటకు పరుండుటకు అనుకూలముగా నుండునట్లు ఇసుకతో కూడిన విధముగా నేలను చదును చేయవలెను.

**పరిఖావలయే వాపి యుద్ధత్వవ్యాస సంయుతామ్**
**మహామార్గసమోపేతం తత్థానం కల్ప్యమీరితమ్ 15**

గజ స్థానములకు నాలుగు వైపుల కందక నిర్మాణముండవలెను. గజములు పొట్లాడుటకు తగినస్థలము, దానిలోనికి వెళ్ళుటకు వచ్చుటకు తగిన దారిని నిర్మించవలెను.

**నైమిత్తికాముఖే స్థాప్యా శాలా మణ్టపరూపిణీ**
**ముఖకోణయుతా వాపి పుష్పకర్ణాది మణ్డితా 16**

నైమిత్తిక శాలలు నిర్మించినపుడు వాటిముఖభాగములో మండపరూపములో ఒక శాలను కోణయుక్తముగా పుష్పములతో సుందరముగా అలంకరించి నిర్మించవలెను.

**సర్వాలఙ్కార సంయుక్తా యథాశోభం యథాబలమ్**
**ప్రకల్పయేన్నరపతిస్సమ్పదానేభి వృద్ధయే 17**

అశ్వ గజశాలలను సర్వాలంకారయుక్తముగా నిర్మించవలెను. ఈవిధముగా రాజు అశ్వ గజశాలల నిర్మాణమును తన సంపద వృద్ధిని పొందుటకు తగిన విధముగా నిర్మించవలెను.

**అశ్వశాలా హస్తిశాలా లక్షణనామక ముప్పది ఎనిమిదవ,**
**ముప్పది తొమ్మిదవ అధ్యాయము సమాప్తము**

## 40. విద్యాశాలా లక్షణ కథననామక చత్వారింశాధ్యాయము

**ప్రాసాదే భవనే పూర్వాం గ్రామే వా శుభవాస్తుకే**
**విద్యాశాలామేకశైలీ మేకసూత్ర ప్రమాణకామ్ 1**

రాజభవనములు, సామాన్యభవనములు, పురములు, గ్రామములు శుభవాస్తు భవనములలో విద్యాశాలా నిర్మాణము చేయవలెను. ఒకేసూత్ర ప్రమాణముననుసరించి విద్యాశాలా నిర్మాణముండవలెను.

**సమానకల్పనయుతాం నానాభౌమామపి క్వచిత్**
**వాసవార్ష ద్వారయుక్తాం కల్పయేత్క్షేమసిద్ధయే 2**

వాస్తుదృష్టితో పాఠశాలను సమానరూపములో నిర్మాణము చేయవలెను. వివిధ అంతస్తులనునిర్మించవచ్చును. సామాన్యముగా పాఠశాలను పూర్వముఖముగా నిర్మించిన కళ్యాణసిద్ధి యగును.

**మధ్యమానాధికా చాన్త: శాలా చత్వరశోభినీ 3**

**చతుర్కిక్ద్వార సంయుక్తా చతు: కల్పనశోభినీ**
**నానావరణసంయుక్తా తలపఞ్చక భాసురా** 4

పాఠశాల మధ్యభాగములో అధిక ప్రమాణముతో అంత:శాలను నిర్మించవలెను. అక్కడ సందరమైన చత్వరస్థానమును(ముంగిలి)నిర్మించవలెను. దానికి నాలుగు వైపుల సుందర మైన ద్వారములనేర్పరచవలెను. దీని కొరకు ఐదు అంతస్తుల భవనములను నిర్మించవలెను.

**సుషిరాఢ్యా స్తమ్భయుతా సమకల్పనభాసురా**
**శాలామణ్డపభేదేన ద్విధాఽ_ధిష్ఠానభాక్ తథా** 5

వెదురు గడల స్తంభమును సమసంఖ్యలో నుండునట్లుగా ఈశాలలను నిర్మించ వచ్చును. శాలా మండప భేదములతో ఈశాలలు రెండు విధములు.

**దృఢభిత్తిసమాయుక్తా వాతాయనశతాన్వితా**
**మహాశాలా బహి: స్థాప్యా ద్వారభాగే విశేషత:** 6

ఈశాలలలో గోడల నిర్మాణము అధిక దృఢముగానుండవలెను. గాలి వెలుతురుల కొరకు అధికముగా కిటికీల నిర్మాణము చేయవలెను. వీటిని మహాశాలలకు బయటివైపు ద్వారభాగముల సమీపమందు నిర్మించవలెను.

**మిథో ద్వారసమోపేతా మధ్యశాలా ప్రకీర్తితా**
**వాస్తుభేదేన తద్భాగం ప్రవిభజ్య విశేషత:** 7

జంట ద్వారములలో మధ్యశాలా నిర్మాణముండును. వాస్తుభేదముతో దీనిని విభజించి నియమానుసారము మిగిలిన నిర్మాణము చేయవలెను.

**గురువేది సమాయుక్తం కల్పయేన్నగరోత్తమే**
**శాస్త్రశాలాన్వితాం మధ్యే వాదస్థాన సమన్వితామ్** 8

స్థల విభజనము చేసిన తర్వాత ఒకభాగములో గురుదేవుని ఆసనమునకు తగిన వేదికను నిర్మించవలెను. ఈ ఆసనమును ప్రధానగురువు కొరకు ఉత్తమనగరములో నిర్మించవలెను.

మధ్యశాల మధ్యభాగములో గ్రంథాలయమును ఏర్పాటుచేయవలెను. వాద వివాదముల కొరకు తగిన పీఠముల నేర్పరచవలెను.

**పరీక్షాస్థాన సంయుక్తా క్లుప్తాభ్యాస గృహం తథా**
**నానాభేదయుతాం భూపో రాజధాన్యాం ప్రకల్పయేత్** 9

విద్యాపరీక్షలు చేయుటకు పరీక్షాస్థానమును నిర్మించవలెను. శాస్త్రాభ్యాసము కొరకు అభ్యాసకక్షను నిర్మించవలెను. ఈ విధముగా వివిధ భేదములతో రాజధానిలో విద్యాశాలను నిర్మాణము చేయవలెను.

**విమాన శిఖరోపేతాం నానాచిత్ర మనోహరమ్**

**సర్వాలఙ్కార సంయుక్తా పూర్వమణ్టపశోభితామ్ 10**

విద్యాశాల కక్షాదులను వివిధములైన విమానములు శిఖరములతో కూడియుండు నట్లుగా నిర్మించవలెను.వివిధ రకములైన చిత్రములను చిత్రించవలెను. వివిధ అలంకారములతో పూర్వమండపముతో కూడియుండునట్లుగా విద్యాశాలా నిర్మాణము చేయవలెను.

**సహమఙ్గల ఘోషేణ లోకక్షేమాయ భూపతి:**
**స్థాపయేచ్ఛిల్పిభిర్విద్యాశాలాం శుభముహూర్తకే 11**

మంగళధ్వనుల మధ్యలో ప్రజలకు శుభముకలుగునట్లు శిల్పులద్వారా శుభ ముహూర్తములో విద్యాశాలా నిర్మాణము చేయవలెను.

**విద్యాశాలక్షణ నామక నలుబదవ అధ్యాయము సమాప్తము**

## 41. సంకీర్ణ భవన ఏకచత్వారింశాధ్యాయము

**సఙ్కీర్ణభవనం స్థాప్యం గ్రామేషు నగరేష్వపి**
**క్వచిదిచ్ఛావశాతుఙ్గ సుధాద్వారం సశాలకమ్ 1**

గ్రామ, నగరములలో ధనవంతులకు పేదలకు సంకీర్ణ భవనముల నిర్మాణము చేయవలెను. వీటిలో ప్రజలకు ఇచ్ఛానుసారము నిర్మించిన భవనములు, సున్నముతో నిర్మించిన ద్వారములతో కూడిన విశాలభవనములు, శాలలుండవచ్చును.

**అలిన్దభాగేమహతీశాలా తత్ర ప్రకీర్తితా**
**నవరఙ్గ సమోపేతా మధ్యే వైవాహికీ మతా 2**

వీటిలో అలిందములు (వరండాలు) మహతీశాలల నిర్మాణము జరుగును. నవరంగ శైలితో నిర్మింపబడును. వాటి మధ్యభాగములో వివాహాది మంగళకార్యముల కొరకు ప్రాంగణ నిర్మాణము చేయవలెను.

**చతుష్కూట సమాయుక్తం కల్పనం తత్ర కల్పయేత్**
**తతశ్చత్వరభాగాఢ్యం భోజనాగారమీరితమ్ 3**

ఈ నవరంగశాలలకు నాలుగు గదులతో కూడిన చతురస్ర స్థలమును నిర్మించవలెను. దీనితోపాటు భోజనాగారమును కూడ కల్పన చేయవలెను. (శాలల మధ్యలో వివిధ అలంకారములతో సుంరమైన వేదికతో ఈశాన్యాది నాలుగు కోణము లలో ఎనిమిదేసి స్తంభములతో నిర్మించిన దానిని నవరంగ నిర్మాణమందురు. ఈ నవరంగ నిర్మాణము కౌశల,వంగ,శూరసేన,మగధమున్నగుదేశములలో కనపడును. ఈ నిర్మాణములో ప్రత్యేక అంతస్తులో కిటికీలతో కూడిన చతురస్రస్థల ముండును.

నాలుగు గదులుండును. ఊగుటకు తగిన ఉయ్యాలల నిర్మాణముండును.)

**చతుర్వింశద్ ద్వారయుతం ద్వాత్రింశద్ద్వారకన్తువా**
**భౌమత్రయయుతం ప్రాయో నానావాతాయనాన్వితమ్ 4**

ఇరవైనాలుగు ద్వారములుండును. అవసరము ననుసరించి ఈ ద్వారము లధికముగా ముప్పదిరెండు వరకు ఉండవచ్చును.మూడంతస్తుల నిర్మాణము చేయ వచ్చును.అనేక విధములైన వాతాయనము (కిటికీలు)ల నిర్మాణముండును.

**శావలాపటలీయుక్తం క్వచిదన్తస్సపట్టకమ్**
**నానాచిత్రసమోపేతం క్వచిత్సుషిర కల్పనమ్ 5**

ఈ చతురస్థానములపైభాగములో ఇటుకలతో గాని లేక దారువుతోగాని పట్టికను గుండ్రముగా నిర్మించవలెను.దీనిపై శిల్పి వివిధ చిత్రముల రచన చేయవలెను. అక్కడక్కడ ఈపట్టికపై రంధ్రముల నిర్మాణము కూడ చేయవచ్చును.

**చతుర్దణ్డ విశాలాఢ్యా మధ్యశాలా శుభావహా**
**తదర్ధమానకా పార్శ్వశాలా భౌమేష్వపి స్మృతా 6**

దీనికొరకు నాలుగుదండముల మానముతో మధ్యశాలను నిర్మించవలెను. రెండు దండముల మానముతో పార్శ్వశాలను నిర్మించవలెను. దీనిని భూమిలో గాని అంత స్తులలో గాని నిర్మించవచ్చును.

**సుధాదారు కృతస్తమ్భ చతుష్కం నవరఙ్గకమ్**
**భౌమాన్తం ద్విత్రిదణ్డేన వ్యాసేన పరిశోభితమ్ 7**

ఈశాలను సున్నముతోగాని దృఢమైన దారువుతోగాని నిర్మించిన స్తంభములతో చతురస్రాకార రూపములో నవరంగ శైలిలో నిర్మించవలెను.అంతస్తుల చివరివరకు రెండు లేక మూడు రాజదండము ప్రమాణముతో సుందరముగా నిర్మాణము చేయవలెను.

**నానాలఙ్కార సంయుక్తా తత్రస్థా శుభవేదికా**
**వాపీకూప సమాయుక్తం చత్వరద్వయ భాసురమ్**
**సఙ్కీర్ణభవనం నామ్నా కథితం పూర్వసూరిభి: 8**

అనేక అలంకారములతో శుభకరమైన వేదిక నిర్మాణము, నీటికొరకు వాపీకూపముల నిర్మాణము రెండు చత్వర(చతురస్ర ప్రాకారభూమి) స్థానముల కల్పనము – ఈ విధముగా సంకీర్ణ భవననిర్మాణ విధానమును పూర్వపండితులు తెలియజేసిరి.

**సంకీర్ణ భవన లక్షణ కథననామక నలుబది ఒకటవ అధ్యాయము సమాప్తము**

## 42. పతాకా లక్షణ కథననామక ద్విచత్వారింశాధ్యాయము

**ద్వార తిర్యకకపట్టికాసు స్తమ్భప్రస్తరమౌలిషు**
**తిర్యగ్ధారుషు సోపానపట్టికాసు విశేషత: 1**

ద్వారముల పైభాగములో, పాషాణ స్తంభముల శిఖరములపై, అడ్డకర్ర పట్టికలపై, సోపానముపై పతాకమునుంచవలెను.

**దీపస్థానేషు పర్యఙ్కేష్వపి శాలాసు భూమిషు**
**గవాక్షేషు కవాటేషు వేదికాస్వాసనేషు చ 2**

దీపస్థానము, పర్యంకము,శాలలు,భూతలము,గవాక్షములు తలుపులు వేదిక, ఆసనములపై పతాకములుంచవలెను.

**పూతికా సూపపీఠేషు నానావక్త్రేషు మేశిషు**
**పతాకా వివిధా యోజ్యా కల్పనైస్తక్షణైరపి 3**

పూతికలు,ఉపపీఠములకు అనేక విధములైన ముఖములు కలిగిన గొర్రెల ఆకారములతో పతాకములను చిత్రించవలెను.

**ఊర్ధ్వమానైరథోమానైర్భూమిమానైశ్చ వర్తులై:**
**తిర్యఙ్మానైశ్చ వివిధై: కల్పనార్హైర్యథాక్రమాత్ 4**

ఈ పతాకములు ఎత్తులో పల్లములో భూమిమానము ననుసరించి గుండ్రముగా వంకరగా అడ్డముగా వివిధ ఆకారములతో నిర్మించచ్చును.

**మాల్యాప్రమాణ విచ్ఛిల్పీ పతాకాంమేలయేత్క్రమాత్**
**శోభార్థమపి రక్షార్థం నానారూపా చ సామతా 5**

ప్రమాణముననుసరించి శిల్పి పతాకములు నిర్మించి ఏర్పాటు చేయవలెను. ఈ పతాకము అందము కొరకు రక్షణ కొరకు నిర్మింపబడును. వీటిని అనేక విధములుగా నిర్మించవలెను.

**ముఖం ప్రతిముఖం తోలా కిఙ్కిణీ రేఖికా ఛ్ఛటా**
**పద్మకా కుముదా దీపా బిన్దుకా ఝషరూపిణీ 6**
**నాసికా రూపికా కమ్పా విరికాస్యాల్లిఙ్గనాపరా**
**గలా చ ప్రస్తరా వేశా ప్రపా పర్యఙ్కికా తథా 7**
**మృదఙ్గా పటహోకాల్యా శౌకీ ఛత్రా వరాసకా**
**మధ్యరేఖా మధ్యతారా ప్రాన్తతారా సరన్ధ్రకా 8**
**దణ్డికా వలికా క్షుభ్యా మారా చాన్ధారికా తథా**
**పుష్టా ఫలాచ కుమ్భా చ దైవీ మానుషికీ తథా 9**

**ఐరావతా చ కైలాసా శిఖరాచ విమానకా**
**రథికా తురగా యోధా గజా చన్ద్రార్కభాస్కరా 10**
**పతాకా వివిధా ప్రోక్తా మునీన్ద్రై: శాస్త్రపారగై:**
**తాం యోజయేయు: శిల్పజ్ఞా యథాశోభం యథాబలమ్ 11**

ఈ పతాకముల ఆకారముననుసరించి ప్రసిద్ధ నామములు ఈ విధముగానున్నవి. ముఖ, త్రిముఖ,తోల, కింకిణి, రేఖిక, చట, పద్మక, కుముద, దీప, బిందుక, మీనరూపిణి, నాసిక, రూపిక,కంప, విరికాముక, పర, గల, ప్రస్తర, వేశ, ప్రప, పర్యంకికి, మృదంగ, పటహ,కాల్య, శౌకి,ఛత్ర, వరాసక,మధ్యరేఖ, మధ్యతార, ప్రాంతతార, సరంధ్రక, దండిక, నలిక, క్షుభ్య, మార,ఆంధారిక,పుష్ప,ఫల,కుంభ,దేవి,మానుషికి, ఐరావత, కైలాస, శిఖర, విమానిక,రథిక,తురగ,మోద,గజ,చంద్రార్క ఇత్యాదులు శిల్పశాస్త్ర పారంగుతులైన మునులు పతాకముల స్వరూపముననురించి వాటి వర్ణన చేసిరి.అందువలన శిల్పజ్ఞులు సుందరముగా పతాకముల నిర్మాణము చేయవలెను.

**పతాక లక్షణ కథననామక నలుబదిరెండవ అధ్యాయము సమాప్తము**

## 43. పారిభద్ర లక్షణకథన నామక త్రిచత్వారింశాధ్యాయము

**పారిభద్రం లోహకర్మ కథితం మునిపుఙ్గవై:**
**తత్తత్స్థానేషు తద్యోజ్యం దృఢసన్ధానసిద్ధయే 1**

పారిభద్రము – లోహకర్మ (దారువు లోహపు మేకులు) విషయమును మునులు తెలిపిరి. వీటిని ఆయాస్థానములలో అవసరమైన చోట సంధులు బలముగా నుండుటకు ఉపయోగించవలెను.

**వారటఙ్కాదిభిస్తచ్చ దార్ఢ్యార్థం యోజయేద్దృఢమ్**
**తత్రోక్తం వివిధం లోకే తత్తత్కార్య ప్రమాణత: 2**

సంధులు బలముగా నుండుటకు లోహముతో తయారు చేసిన మేకులను పయోగింతురు.ఈకార్యము ప్రమాణము ననుసరించి వివిధ విధములుగా తెలుప బడినది.

**దారుకారైర్లోహకారై: కల్పయేత్స్థానయోగ్యకమ్**
**తత్ప్రమాణఞ్చ వివిధం తత్ జ్ఞాత్వా యోజయేద్బుధ: 3**

వండ్రంగి,లోహకారు(కమ్మరి)లు వీటిని నిర్మాణ యోగ్యతననుసరించి చేయవలెను. వీటి ప్రమాణములు వేరువేరుగా నుండును. బుద్ధిమంతులు వీటి నిర్మాణమును బాగుగా గ్రహించి ప్రయోగించవలెను.

**మిర్ణికా కుఞ్చికా శఙ్కుః కీలా కీల్యాచ కీలకా**
**శృఙ్ఖలా తర్జినీ హస్తా శఙ్కులా రన్ధ్రికా తథా** 4
**పట్టికా పట్టకా పట్టీ బోధికా బోధకా బుధా**
**ధారిణీ ధరణీ ధారా గలికా కణ్ఠికా గలీ** 5
**చిత్రికా చార్గలా కుణ్తా వేశినీ చ ప్రవేశినీ**
**ఇత్యేవం వివిధాప్రోక్తా పారిభద్ర క్రియార్థకా** 6

వీటి నామములు – మర్ణికా,కుంచిక శంకు,కీల,కీల్య,కీలక,శృంఖల,తర్జిని,హస్త, శంకుల,రంధ్రిక,పట్టిక,పట్టక,పట్టి,బోధిక,బోధక,బుధ,ధారిణి,ధరణి, ధార,గలిక,కంఠిక, గలి, చిత్రిక, అర్గల, కుంత, వేశిని, ప్రవేశిని, ఈ విధముగా పారిభద్ర క్రియలు తెలుపబడినవి.

**కవాటద్వారపర్యఙ్క డోలాస్తమ్భాసనాదిషు**
**తిర్యగ్దారుషు సోపానేష్వపి దార్ఢ్యాయ యోజయేత్** 7
**తత్ఫలం మసృణీకుర్యాచిత్రాదీంశ్చ ప్రకల్పయేత్**

సామాన్యముగా తలుపులు పనులలో, ద్వారము,పలంకములు, యానసాధనములు, స్తంభములు,ఆసనములు,తిర్యక్‌దారువులు,సోపాన నిర్మాణములలో ఈమేకులను పయోగింతురు. మేకులనుపయోగించినపుడు మృదువుగా చిత్రాదులతో సుందరముగా నిర్మించవలెను.

**యుక్త్యాఽన్యదపి యద్యోజ్యం శకటాదిషు శిల్పిభిః** 8
**నానాలోహకృతం భద్రం యథామానం యథాబలమ్**
**తత్తత్స్థానార్థకం యోజ్యం దేవమానకల్పనే** 9

శిల్పులు యుక్తిపూర్వకముగా పారిభద్ర (మేకులు)ములను శకటముల నిర్మాణము లోనుపయోగించవలెను. ఏస్థానములో ఏప్రమాణముతో కూడిన మేకులు అవసరమో అటువంటి వాటినుపయోగించి దృఢముగా నుండునట్లు వస్తు నిర్మాణము చేయవలెను. దేవాలయమైనను మానవాలయమైనను తగిన ప్రమాణములో వీటిని నిర్మించి ఉపయోగించవలెను.

**పారిభద్రకథన నామక నలుబదిమూడవ అధ్యాయము సమాప్తము**

## 44. మహాశాలాలక్షణ కథననామక చతుశ్చత్వారింశాధ్యాయము

**భూ భృతాం బ్రాహ్మణానాఞ్చ దేవానాఞ్చ విశేషత:**
**వైశ్యానాం శూద్రజాతానాం మహాశాలా శుభప్రదా 1**

మహాశాల రాజులకు, బ్రాహ్మణులకు, దేవతలకు వైశ్యులకు వారితో పాటు శూద్రసముదాయమునకు శుభప్రదమగును.

**నిషేవ్యా శుభకాలేషు తూర్యఘోషపురస్సరమ్**
**శిల్పిభి: కథితా: శాలా వివిధా: స్థలభేదత: 2**

మహాశాలా నిర్మాణ సమయములో నిర్మాణకర్త తూర్యనాదములతో పాటు శిల్పులు చెప్పిన విధముగా స్థలభేదానుసారము స్థాపత్యకార్యమును చేయవలెను.

**ఏక – ద్వి – త్రి – చతు: – పఞ్చ – షట్ – సప్తా – ష్ట – నవస్మృతా:**
**దైవే చ మానవే వాస్తుభూభాగే శుభదా మతా 3**

దీనివలన వాస్తు భూభాగము ఎల్లప్పుడు ఒకటి,రెండు,మూడు, నాలుగు, ఐదు, ఆరు,ఏడు, ఎనిమిది, తొమ్మిది దేవతలు మరియు మానవులకు శుభమును కలిగించును.

**పూర్వభాగే పార్శ్వయోశ్చ పశ్చాదేకైవ సామతా**
**తాసాం మానఞ్చ వివిధం జ్ఞేయం శిల్పవిశారదై: 4**

దీనికి పూర్వభాగములో పార్శ్వభాగములో పశ్చిమభాగములో లేక వెనుక భాగములో వివిధమాన ప్రమాణములు శిల్పులకుతెలిసియుండవలెను.

**విస్తారార్ధతదార్ధార్ధ తదార్ధావిషయోజనై:**
**ప్రమాణైస్తచ్చ విజ్ఞేయం నాగరాదిషు తన్మతమ్ 5**

మహాశాలా విస్తారములో 1.సగము 2. దానిలో సగము 3. సగములో సగము. ఈ విధముగా క్షేత్రములోనున్న ప్రజలననుసరించి మానగ్రహణము చేయవలెను. నగరముల విషయములో కూడ ఈప్రమాణమును పాటించవలెను.

**ప్రతిలోమానులోమాభ్యాం ద్వివిధా సా ప్రకీర్తితా**
**వాస్తులాభవశాత్కార్యా ప్రాసాదేష్వనులోమత: 6**

ఈ ప్రమాణములు గ్రహించు విషయములో ప్రతిలోమ విలోమ మానములను గ్రహించ వలెను. భవనముల వాస్తులాభము కొరకు గ్రామభవనములను అనులోమ విధిలో చేయవలెను.

**తత్రప్రమాణవతీం భూమిం స్వీకుర్యాత్రప్రతిలోమత:**
**ఆద్యా దైవేషు శుభదా ద్వితీయా మానవే తథా 7**

భూమి ప్రమాణమును గ్రహించుటకు ప్రతిలోమ విధిని గ్రహించవలెను. దీనిలో

మొదటిది దేవతల కొరకు శుభదాయకమైనది. రెండవది మానవులకు శుభమును కలిగించును.

**సాధిష్ఠానా క్వచిత్ప్రాప్యా నవహస్తాద్రిక్షికాన్వితా**
**చత్వారింశత్పదోపేతా చతుర్వింశతి పాదకా** 8
**పాదషోడశకా వాఽపి మధ్యాఙ్గణ సముజ్జ్వలా**

మహాశాలలను అధిష్ఠానయుక్తముగా తొమ్మిది హస్తములతో నిర్మించవలెను. లేనియెడల నలుబది పాదములు లేక స్తంభములు ఇరువది నాలుగు పాదస్తంభములు లేక పదహారు పాదముల స్తంభములు నిర్మించవలెను. వాటిమధ్యలో ఖాళీ స్థలము నుంచవలెను.

**చతురశ్రాయతా శాలా చత్వారాన్తిక భాక్తథా** 9
**భౌమాన్వితా సా సయోజ్యా పార్శ్వాఙ్గణ సమేయుషీ**

దీర్ఘచతురస్రము లేక చతురస్రాకార శాలల చివరిలో చత్వరముల శిఖరముల నిర్మాణ ముండవలెను. చుట్టుప్రక్కలందు ఖాళీస్థలముండవలెను. వివిధ అంతస్తులతో నిర్మాణ ముండవలెను.

**ద్వాదశాఙ్గణమారభ్య ద్విద్వ్యఙ్గుల వివర్ధనాత్** 10
**త్రిహస్తం భిత్తివిస్తారం స్థాపయేన్మానవే గృహే**

ద్వాదశ ప్రాంగణములతో ప్రారంభము చేయవలెను. రెండేసి అంగుళములు పొడిగించుచు మూడు హస్తముల వరకు గోడ విస్తారము నుంచవలెను. ఇది మానవీయ నివాసము కనుకూలమని గ్రహించవలెను.

**భూభుజాఞ్చ చతుర్హస్తం పఞ్చహస్తం దైవికే** 11
**దుర్గాదౌ హస్తషట్కఞ్చ శిల్పవిద్భిః ప్రకీర్తితమ్**

రాజభవనముల కొరకు నాలుగుహస్తముల ప్రమాణముతో దేవతా మందిరములకు ఐదు హస్తముల ప్రమాణముతో గోడల నిర్మాణము చేయవలెను. ఇదేవిధముగా దుర్గాదుల నిర్మాణములను ఆరు హస్తముల ప్రమాణముతో శిల్పులు చేయవలెను.

**అన్యోన్యమధికా వాఽపి న్యూనావా సా చ భిత్తికా**
**సమాసర్వత్ర ముఖ్యాహి శాఖానాం హీనసఙ్ఖ్యకా** 12

అన్ని ప్రమాణములు ఒకదానికన్న ఇంకొకటి అధికముగా తెలుపబడినవి. అయనప్పటికి వీటిలో తక్కువైనది భిత్తికగా తెలుపబడును.ఎల్లప్పుడు మహాశాల ముఖ్యమైనదగును. దాని శాఖలైన మిగిలిన శాలలు అల్పమైన హస్తప్రమాణముతో నిర్మాణము చేయబడును.

**మహాశాల లక్షణ కథననామక నలుబది నాల్గవ అధ్యాయము సమాప్తము**

## 45. విశేష శాలా లక్షణ కథననామక పంచ చత్వారింశాధ్యాయము

**భౌమాన్వితా తు సా శాలా విశేషాఖ్యా ప్రకీర్తితా**
**ప్రసాదహర్మ్య భవనేష్వపి సా యోగ్యకా మతా** 1

రాజులు ధనవంతుల కొరకు విశేషశాల లక్షణము తెలుపబడుతున్నది. ఈశాలలు వివిధ అంతస్తులతో నిర్మింపబడును. వీటిని రాజభవనములు ప్రాసాదములు హర్మ్యముల కొరకు నిర్మించవలెను.

**ఏక – ద్వి – త్రి – చతుశ్శాలాం తాం క్రమాత్స్థాపయేద్బుధ:**
**స్వామ్యావాస సమోపేతా క్వచిద్భౌమేషు సామతా** 2

బుద్ధిమంతులైనవారు వీటిని ఒకటి రెండు మూడు నాలుగుశాలలుగా నిర్మించ వలెను. వాటిలో ఏప్రదేశములోనైనను గృహస్వామికి నివాసమును నిర్మించవచ్చును.

**స్వభిత్తే ర్దక్షిణేభాగే స్వామ్యావాస: ప్రశస్యతే**
**రజ్గభాగే చోత్తరస్థే తద్గృహిణ్యా స్థలం మతమ్** 3

భవనపు గోడకు దక్షిణభాగములో గృహస్వామి గృహమును నిర్మించుట మంచిది. రంగభాగములో ఉత్తరదిశలో గృహయజమానురాలి గృహమును నిర్మించవలెను.

**చతుష్కూట సమాయుక్తా తథా పృష్ఠసభాన్వితా**
**పార్శ్వయోరుభయోర్వాపి చాగ్రభాగే చ శాలకా** 4

దీనిని నాలుగు శిఖరములతో నిర్మించవలెను. వెనుక వైపున సభాభవనము నిర్మించ వలెను. దీనికి రెండు పార్శ్వములలో ముందువైపున శాలాభాగము నిర్మాణము చేయవలెను.

**భాగద్వయేన నిష్క్రాన్తి: ప్రాక్ప్రత్యగ్భాగయోస్తథా**
**ఇతి సప్తతలం రాజ్ఞాం ప్రశస్తం పరికీర్తితమ్** 5
**క్వచిదాషోడశతలం కుర్యాదేవం విధానవిత్**

పూర్వ పశ్చినభాగములో రెండింటిలో బయటకు వెళ్ళుటకు దారిని ఏర్పాటు చేయవలెను. ఈవిధముగా ఏడు అంతస్తుల భవనమును రాజుకొరకు నిర్మించిన ప్రశస్తమని తెలుపబడినది. దీని నిర్మాణము పదహారు అంతస్తులలో కూడ శిల్పులు చేయవచ్చును.

**సర్వతోభద్రకాశాలా స్వస్తికా వర్ధమానకా** 6
**నన్ద్యావర్త చ చరకా పఞ్చధా సా ప్రకీర్తితా**

విశేషశాలలు ఐదు విధములు 1. సర్వతోభద్రము 2. స్వస్తికము 3. వర్ధమానకము 4. నంధ్యావర్తము 5. చరకము.

**సర్వతోభద్రమష్టాస్యం షణ్ముఖం స్వస్తికం భవేత్ 7**
**పార్శ్వయో: పురతశ్చైవ వర్ధమానం తథా భవేత్**
**నన్ద్యావర్తం మతం పూర్వేపశ్చిమే దక్షిణే తథా 8**
**ఉత్తరే ద్విముఖోపేతం నిష్పటఙ్ఘరకం మతమ్**
**చరకం దేవయోగ్యస్తు కథితం పూర్వసూరిభి: 9**

వీటిలో సర్వతోభద్ర శాల ఎనిమిది ద్వారములు కలది, స్వస్తికశాల ఆరుద్వారములు కలది యగును. దీనిలో పార్శ్వభాగము ముందుభాగములందు ద్వారములున్న వర్ధమాన శాల యగును. నంద్యావర్తశాల పూర్వ పశ్చిమ ఉత్తర దక్షిణ దిశలలో ద్వారము కలదగును. రెండు ద్వారములు కలది నిష్పటంఙ్ఘరకమగును. చరకశాల దేవతలకు యోగ్య మైనదని ప్రాచీనవిద్వాంసుల మతము.

**ఏకానేక తలోపేతా నానాలఙ్కార భాసురా**
**ఖలూరికాయుతా రాజ్ఞాం ప్రాసాదేషు విశేషత: 10**

ఒకటి లేక అంతకన్న ఎక్కువ అంతస్తులు కలిగి వివిధ అలంకారములతో సుందరము గానున్న ప్రహారీలలో నిర్మించబడిన శాలను రాజభవనములలో విశేషరూపములో కల్పన చేయవలెను.

**డోలాస్థాన సమాయుక్తా కటకమ్బలమణ్డితా**
**సచిత్రతోరణా రమ్యాలోకాకాఙ్ఘ విధీయతే 11**

వీటిలో పల్లకీల నిర్మాణము కూడ చేయవలెను. సుందరమైన కటకంబల చిత్రము లతో కూడిన తోరణములు ఏర్పాటు చేయవలెను. ఈ విధముగా విశేషశాలలు ప్రజల కొరకు నిర్మించబడును.

**విశేష శాలాలక్షణ కథననామక నలుబది ఐదవ అధ్యాయము సమాప్తము**

## 46. కల్యాణశాలా లక్షణకథన నామక షట్ చత్వారింశాధ్యాయము

**కల్యాణశాలాశుభదా సర్వేషామేవ భూతలే**
**తస్మాత్తాం కల్పయేద్ధీమాన్ శుభకాలే శుభస్థలే 1**

భూభాగములో కళ్యాణశాల నిర్మించిన శుభము కలుగునని తెలుపబడినది. అందువలన బుద్ధిమంతుడైన శిల్పి శుభస్థలములో శుభకాలములో కళ్యాణశాలా నిర్మాణము చేయవలెను. ఈ శాలలు మూడు విధములు 1. కనిష్ఠిక 2. మధ్యమ 3. ఉత్తమ.

**ప్రసాదస్య పురోభాగే ద్వారస్యానన్తర స్థలే 2**
**శాలానాం మధ్యమే భాగే పూర్వే వా_వరణస్య తు**

**హర్మ్యాణాం సదనానాఞ్చ గృహాణాఞ్చ విశేషత: 3**

భవనమునకు పూర్వభాగములో లేక ద్వారముఖమునకు లోపలిస్థలములో శాలల మధ్యభాగములో భవనములు గృహముల పూర్వ ఆవరణలో ఈకళ్యాణశాలలు నిర్మించ వచ్చును.

**వక్ష:స్థలే నాభిదేశే కల్పయేత్తాం మనోహరమ్**
**మధ్యచత్వరభాగాఢ్యం పాదరఙ్గాన్వితాన్తు వా 4**

ఏగ్రామములోనైన వాస్తుపద విన్యాసము ననుసరించి వక్షస్థల భాగములో (మధ్య భాగము) నాభిప్రదేశములో నిర్మాణము చేయవలెను. మధ్యభాగములో చత్వరములు శిఖరములతో సుందరముగా పాదాంగ రచనలతో నిర్మాణము చేయవలెను.

**చతురస్రాం వ్యాసయుతాముపశాలావృతస్థలామ్**
**చతురఙ్గణ సఙ్కీర్ణం మణ్డలాకృతికాన్తు వా 5**

కళ్యాణశాల చతురస్రాకారముతో ఉపశాల సహితముగా గాని లేక గోళాకారము లోగాని నిర్మించవచ్చును. వివిధ రకములైన ప్రాంగణములతో మండలా కారములో నిర్మించవచ్చును.

**స్థాపయేన్మాన విచ్ఛిల్పీ యథాసూత్ర ప్రమాణకమ్**
**దేవ – భూసుర – భూపాల – విట్ శూద్రాది గృహాన్తరే 6**

రచనా సూత్రప్రమాణానుసారము దేవాలయము, బ్రాహ్మణావాసములు, రాజ భవనములు విటులు, శూద్రాదుల గృహములు వేరువేరుగా శిల్పులు నిర్మాణము చేయవలెను.

**మానయేద్ బ్రహ్మదణ్డేన దైవే వాస్తుస్థలే తథా**
**ప్రాసాదే భూపదణ్డేనాన్యత్రాన్యేన వా క్రమాత్ 7**

దైవమందిరములను వాస్తుస్థలములో బ్రహ్మదండ ప్రమాణానుసారము నిర్మించ వచ్చును. రాజభవనములను రాజదండ ప్రమాణానుసారము మిగిలిన భవనములు వాటికి నిర్ధారించిన ప్రమాణముననుసరించి నిర్మాణము చేయవలెను.

**చతుర్దణ్డాదికం తత్ర మానం ద్వాదశకావధి**
**కీర్తితం మునిభిర్దివ్యదృష్టిభి స్తత్వదర్శిభి: 8**

వీటిని నాలుగు దండముల ప్రమాణమునుండి పన్నెండు దండముల ప్రమాణము వరకు నిర్మించవచ్చునని దివ్యదృష్టి కలిగిన మునులద్వారా నిర్ధారణ చేయబడినది.

**ఏకభాగవిహీనం వా క్వచిదర్ధేన హీనకమ్**
**మానం ప్రయోజ్యమిత్యుక్తం స్థపతీన్ద్రై: క్వచిత్స్థలే 9**

కొంతమంది శిల్పులు నిర్దిష్ట ప్రమాణముతో కొంతభాగము తగ్గించటము, కొంతమంది సగముభాగము తగ్గించటము చేసి భవనాదుల కల్పన చేయుదురు.

**మానుషీ సా గాన్ధర్వీ దైవీతి బహుధేరితా**
**ప్రాగుక్పశ్చిమముఖా కల్పయేత్సూత్రవేదిభి: 10**
**ఏవం ద్వారయుతాశాలా స్మృతా మఙ్గలదాయినీ**

ఈశాలలు వివిధ ప్రకారములుగా నిర్మించబడును. 1.మానుషి 2.గాంధర్వి 3.దైవి. సూత్రజ్ఞానము తెలిసిన శిల్పి వీటిని పూర్వపశ్చిమముఖములతో నిర్మాణము చేయును. ఈ విధముగా మూడు దిశలలో ద్వారములున్న శాల మంగళదాయకమగును. మానుషీ కల్యాణ శాలను బ్రాహ్మణులు, వైశ్యులు శూద్రుల గృహములలో నిర్మించ వలెను. గాంధర్వీ కల్యాణశాలలను రాజభవనములలో స్థాపించవలెను. దైవీ కల్యాణ శాలను దేవ మందిరములలో నిర్మించవలెను.

**వరస్థాన ద్వయోపేతా స్థానత్రయసమన్వితా 11**
**చతు: స్థానాన్వితా వాపి పఞ్చస్థానాన్వితాథవా**

ఈశాలలు వధూవరుల కొరకు నిర్మించబడను. మూడు స్థానములు, నాలుగు స్థానములు ఐదుస్థానములతో కూడ నిర్మింపబడును.

**సార్ధదణ్డం దణ్డయుగం వ్యాప్తేనేయముదాహృతా 12**
**క్వచిత్తదధికం మానమథవాఙ్గణ కల్పనే**
**చతుష్పఞ్చ దణ్డాన్తం స్థలయోగ్యం ప్రకల్పయేత్ 13**

వీటిప్రమాణము ఒకటిన్నర దండములు రెండు దండములుగా తెలుపబడినవి. ప్రాంగణ నిర్మాణము వీటి కన్న అధిక ప్రమాణముతో నుండును, నాలుగు లేక ఐదు దండముల వరకు యోగ్యమైన స్థలము దొరికిన దానిలో నిర్మాణము చేయవచ్చును.

**పరితోఽఙ్గణభాజం వా ద్వారోపద్వారకాన్వితమ్**
**యుగ్మాఙ్గణ చతుశ్శాలాకూటకాం వా ప్రకల్పయేత్ 14**

వీటికి వెనుక మరియు మూడు వైపుల ప్రాంగణములు, రెండు ద్వారములు ఉప ద్వారములు కలిగిన రెండు ప్రాంగణములు మరియు నాలుగు శాలలు కూట యుక్తముగా చిన్న గదులతో నిర్మించవలెను.

**చతుష్షడష్టదశక ద్వాదశాధిక పాదకై:**
**ధారితాన్తరభాగాంవా మహాసుషిరకాన్వితామ్ 15**

నాలుగు ఆరు ఎనిమిది పది పన్నెండు క్రమములో స్తంభముల నిర్మాణము చేయ వలెను. ఈ స్తంభములతో శాలలోపలి భాగము సుందరమైనజాలీలతో రంధ్ర యుక్తమైన నిర్మాణముతో నుండును.

**భాగత్రయే కుడ్యభాగ్వా ద్వయోరేకత్ర వా క్వచిత్**
**శృఙ్ఖలాకీర్ణితా వాపి దారుపట్టాన్వితాఽథవా 16**

మూడుభాగములు కలిగిన గోడ నిర్మాణముండును. కొన్ని స్థలములందు ఒకటి

లేక రెండు భాగములతో కుడ్యనిర్మాణముండును. ఇవి ఇనుప గొలుసులతో లేక దారుపట్టికలతో కూడి నిర్మింపబడును.

**నానాకల్పన సంయుక్తా సమ్ముఖస్థితశాలకా**
**నానాలఙ్కార సంయుక్తా యుగ్మాయుగ్మ గవాక్షకా 17**

వివిధ విధములైన సుందరమైన నిర్మాణములతో శాలముందు భాగముండును. అనేక మైన అలంకారములతో యుగ్మ అయుగ్మ (రెండు - ఒకటి) గవాక్షములతో (కిటికీలు) నిర్మింపబడును.

**సంయుక్తా వా వియుక్తా వా కల్పనీయా దృఢాన్తరా**
**సమమానా సమౌన్నత్యా శిలాలోహాదికస్థలా 18**

ఈశాలలు కలిసిగాని లేక వేరువేరుగా గాని యుండవచ్చును. వీటి లోపలి భాగములను దృఢముగా నిర్మించవలెను. ఈశాలలు సమాన ప్రమాణముతో సమాన మైన ఎత్తులో శిలా లోహాది ధాతువులతో నిర్మించబడును.

**కల్యాణ శాలా లక్షణ కథననామక నలుబది ఆరవ అధ్యాయము సమాప్తము**

## 47. పంచభౌమ విధానక్రమ నిరూపణాత్మక సప్తచతుర్వింశాధ్యాయము

**క్వచిద్ భూపాలహర్మ్యేషు ప్రాసాదే వా విశేషత:**
**తాం పఞ్చభూమికోపేతాం కల్పయే సూత్రవిద్‌బుధ: 1**

ఐదు అంతస్తుల కల్యాణశాలను గూర్చి తెలుపబడుతున్నది.రాజభవనము లేక ప్రాసాదములలో విశేష రూపములో ఐదుఅంతస్తుల కల్యాణశాల నిర్మాణమును శిల్పులు చేయవలెను.

**భౌమశాలాసమాం వాపి కిఞ్చిన్న్యూన ప్రమాణకామ్**
**పార్శ్వహర్మ్య సమోపేతం పార్శ్వభాగాఙ్గణ స్థలమ్ 2**

ఈభౌమశాలను ఒకటి రెండు అంతస్తుల భవనములకన్న కొద్దిగ తక్కువ ప్రమాణము తో,పార్శ్వభాగములందు హర్మ్యనిర్మాణములో వెనుకభాగములో ప్రాంగణ స్థలముతో నిర్మాణము చేయవలెను.

**పూర్వశాలా సమోపేతాం వాతాయనశతావృతమ్**
**తలే తలే డోలకం స్యాన్నానాచిత్ర మనోహరమ్ 3**

ఈ కల్యాణశాల పూర్వశాలతో కూడియున్నది. అనేకమైన వాతాయనములతో కూడినది ప్రతి అంతస్తులో మృదంగ వాద్యముల నిర్మాణము కలది, వివిధ విధములైన చిత్రములతో అలంకరింబడినదై యుండవలెను.

**కూటమణ్టపవైమానమానకం తత్ప్రకీర్తితమ్**
**మధ్యభాగం విశాలాఢ్యం సమం వా పార్శ్వకల్పనమ్ 4**

కూటములతో కూడిన మండపములు,శిఖర నిర్మాణములు ఈకళ్యాణశాలలో చేయవలెను.మధ్యభాగములు పార్శ్వభాగములు విశాలముగా సమతలముగా నుండునట్లు నిర్మించవలెను.

**పాదసన్ధారితం వాపి మహాసుషిరధారితమ్**
**ద్విదణ్డం వా త్రిదణ్డంవా నేష్యతేఽత పరం బుధై: 5**

ఈ కల్యాణశాల స్తంభములపై నిర్మింపబడవలెను. అనేకమైన జాలీల (రంధ్రము)తో సుందరముగా నిర్మించవలెను. రెండు లేక మూడు రాజదండముల ప్రమాణముండవలెను. దీనికన్న అధికముగా నుండరాదని విద్వాంసుల మతము.

**సర్వేషాం ప్రాఙ్ముఖం శస్తం భూపాలానాముదఙ్ముఖమ్**
**జఙ్గమస్థావరక్షేమకల్పనం డోలకస్థలమ్ 6**

ఈ పాంచభౌమిక నిర్మాణములు సమస్త జనులకు పూర్వముఖముగా నుండవలెను. రాజులకు ఉత్తరముఖముగా నుండుట శ్రేష్ఠము. దీనితోపాటు డోలకాది వాద్యస్థలము జంగమ స్థావరాదుల కొరకు కల్యాణప్రదముగా కల్పన చేయవలెను.

**కరభిత్తి .........................**
**కల్పయేమతిమాన్యుక్త్యా సర్వ తస్సమసూత్రకమ్ 7**

ఈవాస్తు నిర్మాణములు బుద్ధిమంతుడైన వ్యక్తి యుక్తి యుక్తముగా చేయవలెను. అన్ని స్థలములందు సమ సూత్ర విధానమును పాటించవలెను.

**సవ్యాపసవ్యయోర్మార్గ స్త్వథవాఽత్ర చతు:స్థలే**
**వలభీతోరణోపేతాం మార్గస్యోపరివా తలే**
**కారయేన్మధ్యమాన్తం వాభిత్త్యన్త వా విశేషత: 8**

సవ్యాపసవ్య మార్గములలో(కుడి ఎడమ దిశలు) చతురస్రాకారస్థలములో ఇంటిపై కప్పులను తోరణయుక్తముగా మార్గముల పైభాగములో నిర్మాణము క్రిందిభాగములలో లేక మధ్యలో చేయవలెను.మధ్యభాగము చివరి నుండి చివరి వరకు లేక గోడ చివరి వరకు విశేషరూపములో తోరణ యుక్తముగా నిర్మించవలెను.

**పంచభౌమ విధానక్రమ కథనాత్మక నలుబదిఏడవ అధ్యాయము సమాప్తము**

## 48. గోపురవిధాన క్రమ నిరూపణాత్మక అష్టచత్వారింశాధ్యాయము

**ప్రాయ:ప్రాసాదే రాజ్ఞా విమానం తత్ర కారయేత్**
**మాఘధేష్వపి పాఞ్చాలేష్వపి కాలిఙ్గికేషు చ 1**

కళ్యాణశాలల గోపుర నిర్మాణ విధానము తెలుపబడుతున్నది. రాజ ప్రాసాదములో కళ్యాణశాల నిర్మాణము చేసిన దానిపై శిఖరముల నిర్మాణము తప్పక చేయవలెను. ఇవి మూడు విధములు. 1. మాగధశైలి 2.పాంచాలశైలి 3.కళింగశైలి.

**పూర్వ ద్వారోపరి స్థాప్యం తద్విమానం మనోహరమ్**
**ఆస్థాన మణ్టప స్యోర్ధ్వే చూలీహర్మ్యస్య మౌలిషు 2**

వీటి పూర్వద్వారములపై మనోహరమైన విమాన (పైకప్పు) నిర్మాణము చేయవలెను. ఆస్థానముపై చూలీహర్మ్యము (స్తంభములతో నిర్మించినది)ను నిర్మించి దానిపై కూడ శిఖర నిర్మాణము చేయవలెను.

**కల్యాణ శాలాయాశ్చోర్ధ్వే రాజ్ఞాం మన్దిర కూటకే**
**క్వచిద్దేవ గృహస్యోర్ధ్వే భాగేవా మఙ్గలప్రదమ్ 3**

కళ్యాణశాలపై మరియు రాజభవనముపై భాగములో, దేవాలయముల పైభాగము లో, శిఖర నిర్మాణము చేసిన శుభప్రదమగును.

**విమాన కల్పనఙ్కార్యం శిఖరేణాపి భాసురమ్**
**వర్తులఞ్చతురస్రం వా వ్యాసాధిఖ్యం ద్విదణ్డకమ్ 4**

శిఖరములపై విమాననిర్మాణము చాలాసుందరముగా చేయవలెను. ఇవి వర్తులాకారము చతురస్రాకారముగా నుండవలెను. దీనిలో రెండు దండముల వ్యాస ముండవచ్చును.

**నానాతల సమోపేతం గోపురాకృతి వా క్వచిత్**
**హస్తాయామం మధ్యతలం ద్విహస్తం పార్శ్వపట్టికమ్ 5**

ఈ విధముగా ఇది అనేక అంతస్తులతో నుండవలెను. కొన్నిచోట్ల గోపురాకృతితో కూడ నిర్మించవచ్చును. దీని మధ్యతలము ఒక హస్తము పార్శ్వపట్టిక రెండు హస్తముల ప్రమాణముతో నుండవలెను.

**క్షుద్రాన్ధారికయా యుక్తం వలభీతోరణాన్వితమ్**
**ముఖపట్టికయాయుక్తం నానాచిత్రమనోహరమ్ 6**

చిన్న చిన్న అంధారికలతో కూడి(పైకప్పుపైనున్న చిన్న చిన్న గోడలు) యున్న వాటిని సుందరతోరణములతో నలంకరించవలెను. ముఖపట్టికతో పాటు అనేక విధములైన సుందర చిత్రములను చిత్రించవలెను.

దేవగాన్ధర్వ చిహ్నాని మాత్రూణాం చిహ్నకాని వా
యోజయేన్మతిమాఞ్ఛిల్పీ శాలామౌలి విమానకే 7

దేవ,గంధర్వ చిహ్నములు మాతృకల చిహ్నములను కల్పన చేయవలెను. బుద్ధిమంతుడైన శిల్పి శాలలను శిఖరముల నలంకరించవలెను.

**గోపురవిధానక్రమనిరూపణ నామక నలుబది ఎనిమిదవ అధ్యాయము సమాప్తము**

## 49. రంగశాలా లక్షణ కథననామక ఏకోనపంచాశాధ్యాయము

ప్రాసాదస్య పురోభాగే స్వాస్థానస్య తు దక్షిణే
మన్త్రిసేనేశ భవనాపార్శ్వే వా పురమధ్యమే 1
మధ్యసద్మసమీపే వా మేలనస్థానకేఽపి వా
రాజవీథీ ముఖాన్తే వా శృఙ్గాటకతలేఽథవా 2
రఙ్గశాలాం గీతిశాలాం మిలితాం స్థాపయేద్బుధ:

రాజప్రాసాదమునకు ముందుభాగములో, తమస్థానమునకు దక్షిణభాగములో మంత్రి, సేనాపతుల భవనములకు పార్శ్వ(ప్రక్క)భాగములో, నగరమధ్యభాగములో గృహముల మధ్యభాగములో, రాజమార్గముల చివరిలో,చౌరాస్తాలో జ్ఞానులైన శిల్పులు రంగశాల (నాటకశాల) గీతిశాలలను మిలితరూపములో (కలిసి ఉండునట్లు) నిర్మాణము చేయవలెను.

దేవ – గన్ధర్వ – మానుష్య భాగత్రయ విభాజితామ్ 3
గీతిశాలా నాట్యశాలా పృథక్స్థాప్యా క్వచిత్స్థలే

వీటిని దేవభాగము గంధర్వభాగము మనుష్యభాగము అని మూడు భాగములుగా విభజించవలెను. కొన్ని స్థలములలో గీతిశాలను నాట్యశాలను నేరుగాకూడ నిర్మాణము చేయవచ్చును.

చతుర్దణ్డం సమారభ్య ద్వి ద్విదండ వివర్ధనామ్ 4
వింశద్దణ్డాన్తకం మానం ప్రతిభాగం విధీయతే

వీటి ప్రమాణము నాలుగు దండములతో ప్రారంభించి రెండేసి దండములను పెంచుతు ఇరువది దండముల వరకు నుంచవచ్చును.

రాజధాన్యాం క్వచిద్భాగే మానాధిక్యన్తు మానుషే 5
అథవా యద్ ద్విగుణితం మానం వా నేయమీరితమ్
అథవా మణ్డలం భాగం మానుషం కల్పయేద్బుధ: 6
అథవాఽవరణస్థానాత్క్వచిద్భౌమాది భేదత:

రాజధాని నిర్మాణములో కొన్ని స్థలములందు మానుషీశాలను అధిక ప్రమాణములో నిర్మించవచ్చును. లేనియెడల రెండింతల ప్రమాణముండవచ్చును. మండలాకారముగా మానుషీ రంగశాలను గీతిశాలలను నిర్మాణము చేయవచ్చును. లేనియెడల స్థలభేదము ననుసరించి ఆవరణస్థానములో నిర్మాణము చేయవచ్చును.

**పార్శ్వాఙ్గణ స్థాపనాద్యా మహిష్యాద్యవలోకనమ్ 7**
**యథాస్ఫుటన్తు సర్వేషాం తథైవత్కల్పనం వరమ్**

స్థలమును వివిధభాగములుగా విభజించి రాజు రాణులు చూచుటకు వీలుగా వివిధ ప్రాంగణముల నిర్మాణము చేయవలెను. ప్రేక్షకులకందరకు స్పష్టముగా కనపడు నట్లుగా రంగశాలా నిర్మాణము చేయవలెను.

**మహాధిష్ఠాన సంయుక్తం నేత్రత్రయ సమన్వితమ్ 8**
**కల్పనం సుఖదం నృణాం దేవాద్యానన్ద వర్ధకమ్**

ఉన్నతమైన వేదికను త్రినేత్ర సహితముగా మూడు వైపులనుండి చూచుటకు వీలుగా రంగశాలను నిర్మించవలెను. మహాద్వారము ప్రేక్షకులు వచ్చుటకువెళ్ళుటకు వీలుగా నిర్మించవలెను. ఈ విధమైన నిర్మాణము ప్రజలకు సుఖమును దేవతల కానందమును కలిగించును.

**దైవేఽలఙ్కరణం శస్తం గాన్ధర్వేగానమీరితమ్ 9**
**మనుష్యభాగే స్థానాని కథితాని సభాసదామ్**

రంగశాలలో దైవభాగములో నటులు వేషభూషణ అలంకారములు చేసికొనుట మంచిది.గాంధర్వభాగములో గాయకుల కొరకుపయోగపడును. మనుష్యభాగములో సభాసదులు ప్రేక్షకుల కొరకు ఆసనస్థానములు ఏర్పాటు చేయవలెను.

**మనుష్యభాగస్య పుర: స్థనం వైరిఞ్చమీరితమ్ 10**
**బ్రహ్మద్వారన్తు తత్రస్థమఖణ్డానన్దవర్ధకమ్**

మనుష్యభాగములో ముందుభాగములో సామాజిక ప్రజలు కూర్చొనుటకు తగిన స్థానమును కల్పించవలెను. ఇక్కడ నిర్మించిన ద్వారము బ్రహ్మద్వారమగును. ఇది అఖండమైన అభివృద్ధిని కలిగించును.

**ద్వారోత్సేధసమంశ్రేష్ఠం చతురంశ విహీనకమ్ 11**

బ్రహ్మద్వారమునుండి నటులు, సూత్రధారాదులు రంగశాలలో ప్రవేశించి అభినయము చేయవలెను. ఈ ద్వారము ఎత్తు నాలుగు అంశములు తక్కువ ఉంచిన శ్రేష్ఠమగును. నేత్రద్వారప్రమాణము పదహారు భాగములున్న బ్రహ్మద్వారము దానికి నాలుగంశములు తక్కువగానుండవలెను. అనగా పన్నెండు భాగములతో నిర్మాణము చేయవలెను.

**మధ్యమే ద్విత్రిభాగే చ కన్యసంవృషభోదయమ్ (?)**

**గర్భార్ధకస్య తద్ద్వారవ్యాసమత్ర ప్రకీర్తితమ్ 12**

మధ్యలో రెండు మూడు భాగములు తక్కువగా వృషభోదయ (?)మగును. దాని గర్భములో సగము ద్వారవ్యాసముగా తెలుపబడెను.

**రఙ్గవిద్యా సమాయుక్తం స్థపమేతన్నిగద్యతే**
**గాయకానాం స్థానకం వా నిస్సాణాతోద్యభూమికమ్ 13**
**తదన్తరేఽష్టభాగం వా నవభాగమథాపి వా**
**విభాజేతత్ర మానజ్ఞః కల్పయేద్సదనం దిశి 14**

నాటకకళను ప్రదర్శించుటకు గానము చేయువానికి తగిన స్థలమును, వారుపయోగింపు మురళి, వీణ, మృదంగాది వాద్యములుంచుటకు తగిన స్థలమును ఏర్పాటు చేయవలెను. దీనికొరకు లోపలిభాగములో ఎనిమిది లేక తొమ్మిది విభాగములు చేసి జ్ఞానపూర్వకముగా శిల్పగణము దిశా సదనమును నిర్మించవలెను.

**పఞ్చదశకరం తుఙ్గమేకాంశం మాత్రమీరితమ్**
**పఞ్చాష్టాఙ్గులమాయామేవ తన్మానమీరితమ్ 15**

దేవ గాంధర్వభాగముల మధ్యనున్న గోడకు పదిహేను హస్తముల ఎత్తువరకు ప్రమాణముండవలెను. దాని విస్తారము ఐదు లేక ఎనిమిది అంగుళములుగా తెలుపబడెను.

**సవ్యేనటీనాం వస్త్రాదీనితరస్మిన్నటస్య చ**
**శాలా వా కూటకా వాఽపి పూజోపకరణార్థకా 16**

రంగశాలకు కుడిభాగములో నటులపాత్రలకు తగిన వస్త్రములనేర్పాటు చేయవలెను. ఎడమభాగములో నటుల నేపథ్యగృహము పూజకొరకు తగిన ఉపకరణముల నుంచుటకు ఏర్పాటు చేయవలెను.

**నాందీవేదీ కల్పనము :-**

**శాలాకృతిప్రకర్తవ్యా పరతో నాన్దికోచితా**
**తత్పురః సదనం తుఙ్గం నానాభౌమయుతం మహత్ 17**
**చతుర్దణ్డం పఞ్చదణ్డమథవా దశకావధి**
**మానమత్ర ప్రయోజ్యన్త తక్షకైః కల్పనార్థకమ్ 18**

నాందీ ప్రస్తావనకు పూర్వమే శాలాకృతిని కల్పనచేయవలెను. ముందుగ ఎత్తైనభవనము ఒకటి రెండు అంతస్తులతో కల్పన చేయవలెను. నాలుగు లేక ఐదు రాజదండముల నుండి పది రాజదండముల ప్రమాణము వరకు తక్షకులు (వడ్రంగులు) వీటి నిర్మాణము చేయవచ్చును.

**మధ్యభాగం విశాలఞ్చ నానాఙ్గణ విరాజితమ్**
**విమాన శిఖరోపేతం కర్ణనాసా విభూషితమ్ 19**

మధ్యభాగములో విశాలమైన ప్రాంగణ నిర్మాణము చేయవలెను. ఈ భవనపు విమానా కారములో నున్న శిఖరములను కర్ణములు నాసికాది అలంకారములతో సుందరముగా నిర్మించవలెను.

**తుఙ్గస్తమ్భశతైర్యుక్త మశీతిస్తమ్భకం తు వా**
**చతుష్షష్టిస్తమ్భయుతమథవైతత్ప్రకల్పయేత్ 20**

దీని కొరకు వంద ఎత్తైన స్తంభములుండవలెను. స్తంభముల సంఖ్య ఎనుబది లేక అరువది నాలుగుకూడ ఉంచవచ్చును. ఈ విధముగా స్తంభములను క్రమముగా ఉత్తమ, మధ్యమ, అధమ రూపములలో నిర్మించవలెను.

**మండపాకార కల్పనము :-**

**శాలాకారమిదం ప్రోక్తం రాజవేశ్మని మణ్టపమ్**
**వదన్తి మునయశ్శస్తం జ్ఞానానన్దకరం పరమ్ 21**

ఈవిధముగానున్న శాలాకార నిర్మాణము రాజభవనపు మండపముగా తెలుప బడెను. దీనిని శిల్పశాస్త్రానుసారము నిర్మించు శిల్పజ్ఞుని జ్ఞానానంద కారకునిగా తలంతురు.

**మణిదర్పణశోభాఢ్యం వాతాయనశతాన్వితమ్**
**తోరణాదీని చిత్రాణి తత్ర తత్ర ప్రకల్పయేత్ 22**

సుందరమైన మణులతో దర్పణములతో అనేకమైన వాతాయనముల (కిటికీలు) తో నిర్మాణము చేయవలెను. అక్కడ కూడ తోరణములు చిత్రములు సుందరముగా నిర్మించ వలెను.

**విధాతారఞ్చ వాణీఞ్చ గీతిశాస్త్ర ప్రవర్తకాన్**
**విద్యాధరీం జగద్ధాత్రీం కల్పయేచ్చన్ద్ర సూర్యకౌ 23**

బ్రహ్మద్వారపు గోడ,నేత్రభాగపు గోడలపై క్షేత్రాంతర్గతుడైన విధాత, సరస్వతి, గాంధర్వు డైన నారదుడు విద్యాధరుడు జగన్మాతృక, చంద్రుడు, సూర్యుడు మున్నగువారి చిత్రములను చిత్రించవలెను.

**ద్వారపార్శ్వస్థలే యోధం స్థాపయేద్ ఖడ్గధారిణమ్**
**చామరగ్రాహిణీం దివ్యయోషితం వా ఽ త్ర కల్పయేత్ 24**

ప్రక్కభాగములో ఖడ్గధరుడైన యోధుల చిత్రములను నిర్మించవలెను. వీటితోపాటు చామరము పట్టుకొని నిలబడిన దివ్యస్త్రీల చిత్రములనుకూడ కల్పించ వచ్చును.

**లక్ష్మీ ముమాం శివం దివ్యగాయకాన్వా ప్రకల్పయేత్**
**పార్శ్వ భిత్తి సమాయుక్తామఙ్గగణాఙ్గణకల్పనామ్ 25**

లక్ష్మీదేవి,ఉమాదేవి,శివునితో కూడిన దివ్యనాయకులు గంధర్వులు,కిన్నరులు, ఉరగులు, నందిగణాదుల చిత్రములను లిఖించవలెను. ప్రక్కనున్న గోడలపై అనేక మంది స్త్రీల సుందరరూపములను చిత్రించవలెను.

**సుషిద్వారభాగాఢ్యామాత్తపజ్క్తి క్రమాంతథా**
**కల్పయేల్లక్షణోపేతై: నానాచిత్రాదిభిర్యుతమ్**
**క్వచిదుద్యానవాపీం వా సుఖదాం శుద్ధ వాస్తుకామ్ 26**

ఛిద్రములతో కూడిన ద్వారములు, వేడినుండి రక్షణకొరకు వివిధ చజ్జల నిర్మాణములు,వాటిపై వివిధ ప్రకారములైన చిత్రములు కల్పన చేయవలెను. సుఖముగా నుండుటకు ఆ ప్రదేశములో ఉద్యానవనము బావి నీటిప్రవాహములతో కూడిన శుభప్రదమైన వాస్తు నిర్మాణము చేయవలెను.

**రంగశాలా లక్షణ కథననామక నలుబదితొమ్మిదవ అధ్యాయము సమాప్తము**

## 50. మంత్ర్యాదిభవణ లక్షణనామక పంచశాధ్యాయము

**ప్రాసాదాదిషు సర్వేషురాజ్ఞాం యన్మానయోజనమ్**
**తదర్ధం వా తదర్ధం వా మన్త్రిసేనేశ హర్మ్యకే 1**

రాజభవనముల విస్తారములో సగము విస్తారము లేక నాల్గవవంతు విస్తారముతో మంత్రులు సేనాపతుల భవనములను నిర్మాణము చేయవలెను.

**యోజయేత్థపతిశ్రేష్ఠ: అన్తస్థం పూర్వవక్త్రకమ్**
**బహిశ్చేత్పశ్చిమాస్య వా కౌభేరాస్యమథాపి వా 2**

రాజభవనములలోపలి భాగములో మంత్రుల సేనాపతుల భవనములు నిర్మించిన వాటి ద్వారములు పూర్వముఖముగా నుండవలెను.రాజభవనములకు బయట నిర్మించిన పశ్చిమ ఉత్తరముఖములుగా నుండవలెనని స్థపతి శ్రేష్ఠులు తెలిసికొనవలెను.

**క్షుద్రప్రాకారసంయుక్తం భౌమత్రయసమన్వితమ్**
**త్రి – పఞ్చ – సప్తభౌమాన్తం కల్పనం ప్రవిధీయతే 3**

ఈ భవనముల ప్రాకారములు చిన్నవిగా నుండవలెను. వీటిని మూడు అంతస్తులలో నిర్మించవచ్చును.లేనియెడల మూడు,ఐదు,ఏడు అంతస్తులలో నిర్మాణ ముండవలెనని తెలుపబడెను.

**శతదణ్డప్రమాణం వా ద్విశతావధిమానకమ్**
**నేయమత్ర విధానేన కల్పనార్హం పృథుక్రియమ్ 4**

దీని విస్తారము వంద రాజదండముల నుండి రెండు వందల రాజ దండముల వరకు ఉండవచ్చును. దీనికి మొదటి నుండి చివరి ద్వారము వరకు ప్రాకార నిర్మాణము తగిన ప్రమాణము వరకు ఉండవలెను.

**మణ్డలాకారమధ్యస్య శాలకం సోపశాలకమ్**

**తత్ర ద్వారచతుష్కోణయుక్తం కల్పనకం బహి: 5**

దీని మధ్యభాగము మండలాకారముగా నుండవలెను. నాలుగు వైపుల శాలలు, ఉప శాలలు, చిన్నగదుల నిర్మాణముండవలెను. ద్వారము నాలుగు కోణములతో కూడి బయటి వైపుకి తెరచుకొని ఉండవలెను.

**అష్టశాలాసమాయుక్తం మధ్యద్వారసముజ్జ్వలమ్**
**మహాచత్వరయుక్తం వా మహాఙ్గణసమావృతమ్ 6**

దీని మధ్యద్వారము విశాలముగానుండి ఎనిమిది శాలలతో నుండవలెను. మధ్యలో పెద్దగోపురము, విశాలమైన ప్రాంగణము కలిగి యుండవలెను.

**సామన్తానాం క్షత్రియాణాముత్తమాసనయోగ్యకమ్**
**కారయేన్మతిమాన్ శిల్పీ హర్మ్యకం శిఖరోజ్జ్వలమ్ 7**

సామంతులు జమీందారులు ఉత్తములైన క్షత్రియుల కొరకు బుద్ధిమంతులైన శిల్పులు ఉజ్జ్వలమైన శిఖరములు గోళాకార గుమ్మటముల నిర్మాణము చేయవలెను.

**యువరాజ భవన లక్షణము :-**

**యువరాజస్య భవనమన్తర్వా బహిరేవ వా**
**ప్రాకారత్రయ యుక్తం వా క్షుద్రగోపురభాసురమ్ 8**

యువరాజ భవనమును రాజభవనముల మధ్యలో నిర్మించవలెను. దీని బయట మూడు ప్రాకారములను చిన్న గోపురముల ద్వారములను సుందరముగా నిర్మాణము చేయవలెను.

**శతదణ్డ ప్రమాణం వా పఞ్చాశద్దణ్డకం తు వా**
**మధ్య కల్పనమానన్తు నేయమత్ర విశారదై: 9**

ఈ భవనము వంద లేక ఏబది రాజదండముల ప్రమాణముతో నిర్మించవలెను. వీటిమధ్య (75 రాజదండములు) ప్రమాణమును కూడ తీసికొనవచ్చును.

**ద్వార భౌమాది ప్రమాణము :-**

**పూర్వద్వార సమాయుక్తం పూర్వవేదికయా యుతమ్**
**నవభౌమం సప్తభౌమమథవా పఞ్చభూమికామ్ 10**

యువరాజ భవనమును పూర్వదిశాభిముఖముగా నిర్మించవలెను. దానికి ముందు వేదికను నిర్మించవలెను. ఈ భవనమును ఐదు ఏడు అంతస్తులతో నిర్మించవలెను.

**శిఖరత్రయ సంయుక్తం భిత్యన్తకలశాన్వితమ్**
**నానాఙ్గణసమాయుక్తం చూలీహర్మ్య విరాజితమ్ 11**

మూడుశిఖరములు నిర్మాణము చేయవలెను. గోడచివరి భాగములో కలశముల స్థాపన చేయవలెను. అనేకమైన ప్రాంగణములు చూలీహర్మ్యములతో సుందరముగా నుండవలెను.

**పార్శ్వశాలా – మధ్యశాలా – పురశ్శాలా సమన్వితమ్**

**మధ్యచత్వర సంయుక్తం నవరఙ్గాదిభిర్యుతమ్ 12**

దానిలో పార్శ్వశాలలు, మధ్యశాలలు, ముందువైపు గదుల నిర్మాణముండవలెను. మధ్యలో ప్రాంగణము (ముంగిలి) నవరంగ మండపముండవలెను.

**మండపాదుల కల్పనము :–**

**మఙ్గలాసనసంయుక్తం పూర్వమణ్డప కల్పనమ్**

**పట్టికామార్గసంయుక్తం ముఖభద్రం ప్రకల్పయేత్ 13**

దానిలో మంగళాసనముతో కూడిన పూర్వమండప నిర్మాణము చేయవలెను.దానిని పట్టికామార్గముతో కలిపి ముందువైపున ప్రాకార నిర్మాణము చేయవలెను.

**పురకార్యాలయోపేతం న్యాయవిత్పీఠికాన్వితమ్**

**అమాత్యాసనయుక్తఞ్చ కల్పనం పూర్వభాగకే 14**

రాజభవనమునకు ముందుభాగములో కార్యాలయ నిర్మాణము న్యాయాధికారి పీఠమును స్థాపించవలెను.మంత్రిగణములు కూర్చొనుటకు తగిన ఆసనములను పీఠము నకు పూర్వభాగమున నిర్మించవలెను.

**నానాసదనకోపేతమన్త: స్థలముదీరితమ్**

**ఏకావరణకం వాపి క్వచిదావరణద్వయమ్ 15**

ఈ విధముగా అనేకవిధములైన సదనముల (గృహము)తో భవనము లోపలిభాగము నిర్మించవలెనని తెలుపబడెను. దీనికి ఒక ఆవరణగాని రెండు ఆవరణలుగాని నిర్మించవలెను.

**కల్పయేత్మతిమాఞ్ఛిల్పీ క్వచిదావరణత్రయమ్**

**పృథక్కల్పనయుక్తం వా తద్యుతం వా విహారకమ్ 16**

శిల్పి ఉచితమని భావించిన మూడు ఆవరణములతో ప్రాకారములను నిర్మించ వచ్చును. వేరుగా కల్పనాయుక్తముగా విహారమును (తోటను) నిర్మించవచ్చును.

**స్థలమస్య ప్రకర్తవ్యం నానాలఙ్కారభాసురమ్**

**భోజశయ్యా స్నానశాలా: పూర్వాగ్నేయోత్తరస్థితా:**

**యుక్త్యాన్యకల్పనం ధీమాన్స్థాపయేచ్ఛిల్పయోగ్యకమ్ 17**

ఈ స్థలమును వివిధరకములైన అలంకారములతో సుందరముగా అలంకరించవలెను.దానిలో భోజనశాల,స్నానశాలలను పూర్వ ఆగ్నేయ ఉత్తర దిశలలో నిర్మించవలెను. ఈ విధముగా యుక్తిపూర్వకముగా కల్పన చేసి శిల్పులు నిర్మాణము చేయవలెను.

**మంత్ర్యాది భవన లక్షణనామక ఏబదవ అధ్యాయము సమాప్తము**

## 51. గృహ నిర్మాణక్రమ కథననామక ఏకపంచాశాధ్యాయము

**గ్రామాస్తు వివిధా: ఖ్యాతా దేశస్థలవిభాగత:**
**శుద్ధైశ్చ మిశ్రతైరన్యై: కల్పనైర్భిన్నమానకై: 1**

గ్రామము వివిధ ప్రకారములుగానుండును. దేశభేదము, స్థలభేదము, భూమి భేదములననుసరించి యుండును. శుద్ధమానము,మిశ్రమానము, భిన్న మానముల నాధారముగా చేసికొని నిర్మాణము జరుగును.

**తస్మాత్తద్గృహనిర్మాణం వివిధం పరికీర్తితమ్**
**మానజ్ఞశ్చ క్రియావేదీ తక్షకో లోకబాన్ధవ: 2**
**గృహాదీన్స్థాపయేద్దోషహీనాన్మఙ్గలసిద్ధయే**

అందువలన గృహనిర్మాణము వివిధ పద్ధతులలో జరుగును. కొలతలను తెలిసిన వారు నిర్మాణమును తెలిసినవారు వండ్రంగులు గృహనిర్మాణములోని వివిధ పద్ధతులను ఎల్లప్పుడు గుర్తుంచుకొనవలెను. వారు దోషరహితముగా మంగళప్రదముగా నిర్మాణ కార్యమును చేయవలెను.

**ముఖద్వార నిర్మాణము :-**

**బ్రాహ్మణ - క్షత్రియ - విశాం శూద్రాణామపి జీవినామ్ 3**
**సఙ్కీర్ణవర్ణజానాఞ్చ గృహం వేశ్మ నికేతనమ్**
**ప్రాఙ్ముఖం వోత్తరముఖం పశ్చిమాస్యం స్థలోచితమ్ 4**
**దక్షిణానన యుగ్వాఽపి పూర్వవేదిసమన్వితమ్**

బ్రాహ్మణులు,క్షత్రియులు,వైశ్యులు,శూద్రులు సంకీర్ణవర్ణములవారి కొరకు గృహములు,భవనములు పూర్వముఖముగా, ఉత్తరముఖముగా, పశ్చిమముఖముగా స్థలమునను సరించి నిర్మించవచ్చును. ఎవరైన దక్షిణముఖముగా గృహము నిర్మించ వలసి వచ్చిన పూర్వభాగములో సమసూత్రములో వేదికను తప్పక నిర్మించవలెను.

**క్షుద్రగ్రామే శాలాది నిర్మాణము :-**

**యుగ్మస్తమ్భాలిన్దశాలా తూల పట్టాదిభిర్యుతమ్ 5**
**ఏక-ద్వి-త్రి-చతు:-పఞ్చ-షట్శాలాభి సమన్వితమ్**

చిన్న గ్రామములలో యుగ్మ సంఖ్యక స్తంభములతో, అలిందము వరండా మున్నగు వాటిని నిర్మాణము చేయవలెను.వీటిలో ఒకటి రెండు మూడు నాలుగు ఐదు ఆరు శాలల నిర్మాణము చేయవచ్చును.

**శావలైరిష్టికాఖణ్డై: పటలైర్వా విశేషత: 6**
**దృఢావరణకం శస్తం తజ్జీవానాం సుఖప్రదమ్**

శావలములు ఇటుకలు కర్రదుంగలతో దృఢముగా పైకప్పుతో కూడియుండునట్లు నిర్మించవలెను. దానిలో నివసించుటకు అనుకూలముగా సుఖప్రదముగా నుండవలెను.

**వామేచ దక్షిణేభాగే శాలాకల్పనశోభితమ్ 7**
**చత్వరాదిసమాక్రాన్త తలమధ్యేనభాజితమ్**
**శాలాకుద్యాదిభిర్యుక్తం చత్వరాలిన్ద సంయుతమ్ 8**

దానికి వామ(ఎడమ)దక్షిణ (కుడి)భాగములలో సుందరమైన కక్షా నిర్మాణము చేయవలెను. మధ్యభాగములో చత్వరము (చౌరస్తా )నిర్మించవలెను. నాలుగువైపుల శాలలు అలిందములు కుడ్యసహితముగా నిర్మాణము చేయవలెను.

**నానాగృహసమాయుక్తం యుగ్మతూలాదివేశకమ్**
**క్షుద్రగ్రామేష్వియం శైలీ ప్రశస్తా పరికీర్తితా 9**

అనేక విధములైన గృహములు సామాన్యమైన గుడిసెల నిర్మాణము చేయవలెను. ఈ విధముగా గృహములు చిన్నగ్రామములలో నిర్మింపబడును.

**మహాగ్రామ సద్మ నిర్మాణము :-**

**త్రివిధం భవనం ప్రోక్తం బృహద్గ్రామాదిషు క్వచిత్**
**సౌధం శావలకం మిశ్రం కల్పభేదప్రమాణకై: 10**

మూడు విధములైన గృహములు పెద్దగ్రామములలో అనుకూలమని తెలిపెను. 1.సౌధము 2.శావలకము 3. మిశ్రకల్పితము.

**వీథీషు చ ప్రలోలీషు నమిశ్రం కారయేద్బుధ:**
**దృఢభూలమ్బనోపేత: కల్పస్సర్వత్ర కీర్తిత: 11**

జ్ఞానవంతుడైన శిల్పి వీధులలో మార్గములలో (రథములు నడుచుదారి) మిశ్రభవన నిర్మాణము చేయరాదు. అక్కడ బలమైన పునాదులతో నిర్మించిన భవనము గౌరవప్రదమగును

**ప్రతిలోమానులోమాభ్యాం తత్ర మానముదీరితమ్**
**వ్యాసవిస్తారమానన్తు త్రిదణ్డాది ప్రమానత: 12**
**వింశద్దణ్డావసానం తద్గ్రామగేహేషు కీర్తితమ్**

ఇవి ప్రతిలోమ అనులోమ ప్రమాణముతో నిర్మింపబడును. వీటి విస్తారము సాధారణముగా మూడు రాజదండములుండును. అధికముగా ఇరువది రాజదండముల ప్రమాణము వరకు నిర్మించవచ్చును. ఈ ప్రమాణము గ్రామగృహములకు తెలుపబడెను.

**భూభాగేஉధికమానే తు మధ్యతిర్యక్క్రియామతా: 13**
**పూర్వవేదికయా యుక్తం తుఙ్గద్వార సమన్వితమ్**
**పూర్వవేదీపాదమాన తదర్ధార్ధవిభేదత: 14**

ఈ భూభాగములో అధిక ప్రమాణము కలిగిన గృహములను మధ్య తిర్యక్క్రియగా

తెలుపబడెను. వీటికి ముందువైపు వేదిక ఉండును.ద్వారము పెద్దదిగా ఎత్తుగా నుండును. విభేదానుసారము పూర్వవేదిక పాదప్రమాణమునకు సగము,దానిలో సగము గానుండును.

**భిత్తి కల్పనమత్రోక్తం గ్రామేషు వివిధేష్వపి**
**మధ్యాలిన్ద ద్వయోపేతం మధ్యచత్వరయుగ్మకమ్** 15

ఈగ్రామములో గృహముల ప్రాకారము వివిధ రకములుగానుండును. ఎడమ గృహమధ్యములో రెండు అలిందములు రెండు చత్వరముల నిర్మాణముండును.

**నానాశాలాసమాయుక్తం నానాక్షుద్రగృహాన్వితమ్**
**అన్త్యకల్పనయుక్తం వా తద్దూరే వా క్వచిత్థలే** 16

ఈ విధముగా వివిధశాలలతో వివిధమైన చిన్న గృహములతో గృహ నిర్మాణము జరుగును. ఇటువంటిక్షుద్రగృహముల నిర్మాణము గ్రామము చివరిలో దూరముగా జరుగును.

**వాజి – గో – మహిషాదీనాం స్థానకం కల్పయేద్బుధ:**
**వాపీ – కూపసమాయుక్తం నిష్కుటారామ శోభితమ్** 17
**నానావరణయుక్తం వా కల్పనఇచ్ఛ క్వచిన్మతమ్**

ఈగృహములతో పాటు గుర్రములు, ఆవులు, దున్నల కొరకు పెద్దశాలలు నిర్మించ వలెను. జనుల సౌకైర్యము కొరకు వాపీ కూపములు ఉద్యానవనములు సుందరముగా నిర్మించవలెను.

**భాగత్రయ విభాజనము :–**

**బ్రాహ్మగాన్ధర్వ మానుష్యభాగత్రయ విభాజితమ్** 18
**కారయేన్మతిమాఞ్ఛిల్పీ కల్పనార్థపృథుక్రియమ్**

బుద్ధిమంతుడైన శిల్పి గృహములను 1.బ్రాహ్మణభాగము 2.గాంధర్వభాగము 3.మనుష్య భాగము అని మూడు విధములుగా విభజించవలెను.

**బ్రాహ్మే వేదప్రచారశ్చ గాన్ధర్వే శయనాదిక:** 19
**మానుష్యేభోజ్యశాలాది: క్రమాదేవం ప్రకీర్తితమ్**

విభాజనానుసారము గృహములోని బ్రాహ్మభాగములో వేదప్రచారము, శాస్త్రపాఠాదులు, గాంధర్వభాగములో శయనాది కక్షలు, మానుష్యభాగములో భోజన శాలాదులను క్రమముగా నిర్మించవలెను.

**స్తమ్భాన్ధారికయా యుక్తం సమకల్పన శోభితమ్** 20

గృహములో దృఢమైన స్తంభములను సుందరముగా స్థాపనచేయవలెను.

**మధ్యభాగద్వారకస్తు కల్పనం సర్వయోగ్యకమ్**
**హీనభాగ ద్వారకస్తు గ్రామేష్వేవ క్వచిద్విదు:** 21

దీనిమధ్యభాగమునుండి ప్రవేశము అన్ని విధముల యోగ్యమైనదిగా తెలుపబడెను. చిన్న గ్రామములలో ద్వారమును హీనభాగములో నుంచవలెనని కొంతమంది విద్వాంసులమతము.

**నిత్యనైమిత్తిక ద్వారకల్పనాది సమన్వితమ్**
**చతుష్కర్ణ ద్వారకూటం ద్వాదశద్వారకల్పనమ్ 22**

సామాన్య ద్వారములు కలిగిన గృహములతోపాటు నాలుగు కోణములలో ద్వార కూటములతో కూడిన పన్నెండు ద్వారముల నిర్మాణము చేయవలెను.

**మహావాసనికాయుక్తా గ్రామశైలీమనోహరమ్**
**స్థాపయేన్మానవిచ్ఛిల్పీ గ్రామదేహాది కల్పనమ్ 23**

వీటితోపాటు గ్రామములో పెద్దగృహములుకూడ నిర్మాణము చేయవచ్చును. శాస్త్ర విదుడైన శిల్పి గ్రామశైలిననుసరించి గృహముల నిర్మాణము చేయవలెను.

**క్వచిచ్ఛాలాగృహోపేతమనేక తలభూషితమ్**
**నానాచిత్రాది సంయుక్తా భిత్తికల్పనవేశకమ్ 24**

కొన్నిగ్రామములలో వివిధరకములైన శాలలు, అంతస్తుల నిర్మాణముండవచ్చును. వీటి గోడలు వివిధరకములైన చిత్రములతో కల్పన చేయవలెను.

**సురక్షోపాయము :-**

**మిర్ణికా - కుఞ్చికోపేతకవాటైరభిశోభితమ్**
**వాతాయనశతోపేతం వితానాద్యైలఙ్కృతమ్ 25**

ఈ గ్రామగృహముల నిర్మాణము కొరకు మర్ణిక, కుంచికవంటి లోహ నిర్మితమైన మేకులను సుందరముగా నుపయోగించవలెను. అనేకమైన వాతాయనములను నిర్మించ వలెను. వాటిని సుందరముగా అలంకరించవలెను.

**నారాచ వాస్తునాథాదిస్థానకేనాపి వర్జితమ్**
**విషమై: కల్పనైర్హీనం యథాశోభం యథాబలమ్ 26**

దీనిలో నారాచ (వంకరగా ద్వారమువైపుకి పోవుమార్గము) వాస్తుస్థలములో గృహ నిర్మాణము చేయరాదు. విషమస్థలము హీనస్థితిలోనున్నప్పుడు (వంకరగానున్న స్థితి తక్కువగా నున్నపుడు) సుందరముగా నుండు విధముగా నిర్మాణము చేయవచ్చును.

**గృహ నిర్మాణకథననామక ఏబదిఒకటవ అధ్యాయము సమాప్తము**

## 52. విప్రాదిచతుర్వర్ణ్య గృహ లక్షణకథననామక ద్విపంచశాధ్యాయము

**బ్రాహ్మణానాం పూర్వముఖం గేహం శస్తం ప్రకీర్తితమ్**
**రాజధాన్యఞ్చ నగరేశుభదం సర్వదిఙ్ముఖమ్ 1**

బ్రాహ్మణాది వర్ణములకు గృహ లక్షణములు తెలుపబడుచున్నవి. బ్రాహ్మణుల గృహములు గ్రామములో పూర్వాభిముఖముగానున్న ప్రశస్తమగును. రాజధాని నగరములోనైన సర్వదిశాభిముఖముగా గృహమును నిర్మించవచ్చును. విదిశలలో నిర్మించరాదు.

**దైర్ఘ్య వైశాల్యాదిక్రమము:-**

**చతుర్దణ్డం వ్యాసకస్తు తత్త్రిభాగేన దైర్ఘ్యకమ్**
**క్వచిత్తదధికం వాఽపి నేయమత్ర శుభే గృహే 2**

గృహవ్యాసము (వెడల్పు) నాలుగు రాజదండములుండవలెను. దానికి మూడురెట్లు (12 రాజదండములు) అధికముగా పొడవుండవలెను. అప్పుడప్పుడు ఈ ప్రమాణము కన్న అధికముగా కూడ గృహనిర్మాణము చేసిన శుభము కలుగును.

**అలిందద్వయయుక్తం వాచతుశ్శాలాన్వితం తు వా**
**విశేషకల్పనం బ్రహ్మభాగే మఙ్గల దాయకమ్ 3**

ఈ భవనములో రెండు అలిందములు (వరండాలు) నిర్మించవలెను. విశేషించి బ్రహ్మ భాగములో ఇవి నిర్మించిన మంగళదాయకమగును.

**ప్రాఙ్ముఖా శుభశాలాఽత్ర కల్పనేఽనేకపాదకా**
**నానాభౌమాన్వితం వాఽపి తన్మానఞ్చ క్వచిన్నయేత్ 4**
**తదర్ధం వా తదర్ధం వా ముఖభద్రాది సంయుతమ్**

పూర్వముఖశాలను అనేక స్తంభములతో నిర్మించవలెను. కొన్ని భవనములు ప్రమానానుసారము అనేక అంతస్తులతో కూడ నిర్మించవచ్చును. ఈఅంతస్తుల ప్రమాణము నిర్ధారించిన దానికన్న సగము, లేక సగములో సగముగానుండవచ్చును. ముఖభద్రాదులతో కూడి నిర్మాణముండవలెను.

**నానాగేహ కార్యము :-**

**నానాగృహసమాయుక్తం మధ్యచత్వరకల్పనమ్ 5**
**సార్ధదణ్డం దణ్డయుగం సార్ధదణ్డద్వయం తథా**
**దణ్డత్రయ ప్రమాణం వా తచ్చ గేహం ప్రకల్పయేత్ 6**

ఈ భవనములో అనేక గదుల నిర్మాణము చేయవలెను. మధ్యలో ఖాళీగా నుండునట్లు చత్వరమును నిర్మించవలెను. ఈ గదుల పిండిత క్షేత్రమును ఒకటిన్నర

రెండు, రెండున్నర రాజదండముల ప్రమాణముతో నిర్మించవలెను. దీని పొడవు ప్రమాణము మూడు రాజదండము లుండవచ్చును.

**బ్రాహ్మ చిహ్నేన సంయుక్తం తద్ద్వారం శుభదం మతం**
**సమసూత్ర ప్రమాణేన సర్వకల్పనమీరితమ్ 7**

బ్రాహ్మణులు వారిగృహముల ద్వారములకు బ్రహ్మచిహ్నము (పుస్తకము, యజ్ఞసూత్రము, తిలకము, గోవుల చిత్రము)లను చిత్రించిన శుభదాయకమగును. ఈ సమస్త చిహ్నములు సమప్రమాణములో నుండవలెను.

**ద్వి - ద్వినాసాకవాటాఢ్యం తిర్యక్పక్షకశాలకమ్**
**తిర్యక్కూటయుతం వాపి కల్పయేచ్ఛిల్పవిత్తమ: 8**

ఈ గృహములలో రెండేసి నాసాబంధములతో తలుపుల నిర్మాణము జరుగును. వీటికి ప్రక్కగా గదుల నిర్మాణముండును, లేనియెడల శిల్పులు వంకరగానున్న కూట (శిఖరము) ముల సంయోగముతో నిర్మించవచ్చును.

**క్షత్రియ భవన విశేషము :-**

**ప్రాయ: క్షత్రియవంశ్యానాం గ్రామాన్తే భవనం శుభమ్**
**దుస్సాహత్వాదనర్థత్వాద్గ్రామే వాస్తుమహీ పృథక్ 9**

క్షత్రియుల కొరకు గ్రామ సీమలలో భవననిర్మాణము శుభమును కలిగించును. వారు సాహసవంతులు వీరులగుదురు. యుద్ధము చేయుటయందాసక్తి కలిగియుందురు. అందు వలన వారి భవనములు వేరుగా నిర్మించవలెను.

**చతురశ్రాయతా వాపి సమమానోదయా ముఖే**
**పూర్వద్వారయుతా వాపి ఉత్తరస్యాౖ విశేషత: 10**

క్షత్రియుల గృహముల ముఖము చతురస్రముగానుండవలెను. అన్ని గృహములు సమాన మైన ఎత్తులో నుండవలెను. ద్వారములు విశేషించి పూర్వ ఉత్తరములలో నిర్మించవలెను.

**పఞ్చాశద్దణ్డకాన్తా వా ద్విత్ర్యావరణమణ్డితా**
**సీమన్త భక్తియుతా వా క్షుద్రగోపురమణ్డితా 11**

ఈభవనములను ఏబది రాజదండముల ప్రమాణము వరకు నిర్మించవలెను. రెండు లేక మూడు ఆవరణలతో పైకప్పులతో నిర్మించవలెను. ఈ భవనముల చివరలో చిన్న గోపురముల నిర్మాణముండవలెను.

**ద్వారాన్త ద్వారసంయుక్తాం చూలీహర్మ్యాదిమణ్డితా**
**ద్వి భౌమా వా త్రిభౌమా వా భిత్త్యన్తకలశాన్వితా 12**

ఈ భవనము అనేకమైన ద్వారములతో ఉపద్వారములతో చూలీహర్మ్యము (గోళాకార) నిర్మాణము)లతో నిర్మింపవలెను.రెండు లేక మూడు అంతస్తుల భవనము

లను గోడలతో వాటిపై కలశములతో నిర్మాణము చేయవలెను.

**నవరఙ్గ సమోపేతా మధ్యశాలా విరాజితా**
**అలిన్దభాగసంయుక్తయుగ్మయుగ్మక శాలకా** 13

క్షత్రియ గృహములలో నవరంగ శాలానిర్మాణముండవలెను. దీనిలో మధ్యశాలా నిర్మాణము చేయవలెను. అలిందములు వాటితోపాటు యుగ్మ అయుగ్మ (రెండు ఒకటి) శాలల నిర్మాణము చేయవలెను.

**తదన్త: క్షుద్రశాలా వా తథా ప్రాప్తోపశాలకా**
**క్షత్రచిహ్నేన సంయుక్తా ముఖద్వారస్థలీ వరా** 14

వీటితోపాటు అంతిమభాగములో లఘుశాల నిర్మాణము చేయవలెను. ఈభవనము లకు ముందుభాగములో గుర్తింపు కొరకు క్షత్రచిహ్నాము (ఖడ్గ, ఛత్ర, చంద్ర, సూర్య, పతాక, సింహ, గజాదుల)లను అలంకరించవలెను.

**ముఖ్యగేహాష్టకోపేతా కూపారామాదిభిర్యుతా**
**కల్పనీయా శిల్పివరై: కాలసేవ్యగృహాన్వితా** 15

క్షత్రియుల ముఖ్యభవనములో బావులు, ఉద్యానవనములతో కూడిన ఎనిమిది గృహముల నిర్మాణముండవలెను. 1.స్నానగృహము 2.అలంకరణ గృహము 3. ద్రవ్యస్థాపన గృహము 4. పచనగృహము 5. పూజాగృహము 6. భోజనగృహము 7. శయనగృహము 8. ధనగృహము ఈ విధముగా శిల్పకోవిదులు క్షత్రియుల కొరకు తగిన సమయమున గృహనిర్మాణము చేయవలెను.

**వైశ్య శూద్ర గృహముఖ్య లక్షణము :-**

**గ్రామ క్లుప్తం వైశ్యగృహం సదనం భవనన్తువా**
**పూర్వాస్యముత్తరాస్యం వా క్వచిద్వారుణవక్త్రకమ్** 16
**శుభదం నగరే యామ్యముఖన్తు నగరోత్తమే**

అన్ని గ్రామములలో నాలుగువైపుల వైశ్యుల కొరకు గృహములను సదనములను నిర్మించవలెను. ఈ భవనములు ముఖ్యరూపములో పూర్వాభిముఖము, ఉత్తరాభి ముఖముగా అప్పుడప్పుడు పశ్చిమాభిముఖముగా నుండవచ్చును. ఉత్తమ నగరము లలో వైశ్యులకు దక్షిణాభి ముఖము శుభదాయకమగును.

**దైర్ఘ్యవైశాల్యాది క్రమము :-**

**దణ్డపఞ్చకమత్రోక్తం మానం తద్దశకావధి** 17
**కల్పనం కల్పయేచ్ఛిల్పీ శుద్ధం వా మిశ్రకన్తు వా**

ఈ భవనముల విస్తారము ఐదు రాజదండముల నుండి పది రాజదండముల వరకుండ వచ్చును. శిల్పులు శుద్ధమైన లేకమిశ్రశైలిలో వైశ్యుల గృములు నిర్మించవలెను.

**యుగ్మపాదం తథా యుగ్మకవాటం తత్రయోజయేత్** 18

**శాలాకూటాదికైస్సర్వకల్పనైరపి సంయుతమ్**

రెండు సంఖ్యలతో స్తంభముల నిర్మాణముండవలెను. ద్వారములు కూడ రెండు తలుపు లతో నిర్మించవలెను. శాలా కూటాదులను ఆవశ్యకతననుసరించి నిర్మాణము చేయవలెను.

**శూద్రాణామపి చాన్యేషాం తదర్ధం వా తదర్ధకమ్ 19**
**మానం గేహేషు సంయోజ్యం తత్తచ్చిహ్నైశ్చ భాసురమ్**
**ముఖద్వారం కల్పనీయం దేవగన్ధర్వరూపయుక్ 20**

గ్రామాలలో శూద్రుల గృహములు వైశ్యుల గృహప్రమాణమునకు సగము లేక సగములో సగము విస్తారముతో నిర్మించవలెను. ఈ గృహములలో వారిని గుర్తించు చిహ్నముల (వైశ్యుల గృహములలో తుల తక్కెడ ముద్రాదులు, శూద్రుల గృహములో హల (నాగలి) వృషభ వస్త్రాదులు) నిర్మాణము చేయవలెను. గృహముల ముఖ్య ద్వారములపై దేవ గంధర్వ ప్రతిమలు కల్పన చేయవలెను.

**మానేనయక్త్యా స్థపతి: స్థాపయేన్మిశ్ర కల్పనమ్**
**ఏవం వర్ణక్రమాద్ గ్రామభవనం పరికీర్తితమ్ 21**

స్థపతి ఎల్లప్పుడు మానప్రమాణముల ననుసరించి సమస్తనిర్మాణములు చేయవలెను. ఈవిధముగా గ్రామములలోని విప్రాదుల వర్ణక్రమములో భవన నిర్మాణ వర్ణన చేయబడినది.

**విప్రాది చతుర్వర్ణ గృహ లక్షణ కథననామక ఏబదిరెండవ అధ్యాయము సమాప్తము**

## 53. కవాటార్గలాది లక్షణ కథననామక త్రిపంచాశాధ్యాయము

**యన్ముఖ్య రక్షకం ప్రోక్తం కవాటాదిప్రకల్పనే**
**దృఢ సన్ధిక్రియం కార్యమితి ప్రోక్తం మునీశ్వరై: 1**
**నానాకల్పనయోగ్యం తన్మానం బహువిధం మతమ్**

(ఈ అధ్యాయములో తలుపు రెక్కలు తలుపు గడియ, తలుపు గొళ్ళెముల లక్షణములు వర్ణింపబడుతున్నవి.) భవనముల రక్షణ కొరకు ప్రధానమైన సాధనములు తలుపులు, వాటిని దృఢమైన సంధికార్యములతో నిర్మించవలెనని మునులు తెలిపరి. ఈ తలుపులు నిర్మాణము వాటి ప్రమాణములో అనేక విధములైన మతములున్నవి.

**కవాట లక్షణము :-**

**దారుఖణ్డైర్దృఢై: పీనైరథ: కీలాత్తదార్ధ్యకై: 2**
**ప్రాన్తఖణ్డయుతైశ్చాపి మధ్యఖణ్డ యుతైరపి**

**తిర్యగ్గలైశ్చ సంయోజ్యం కవాటం కుఞ్చికాయుతమ్ 3**

భవనముల తలుపులను దృఢమైన దారుఖండములతో లోహపు మేకులతో దృఢముగా నుండునట్లు నిర్మించవలెను. తలుపులు చివరిభాగములందు, మధ్యభాగములో దారు ఖండములను యుక్తియుక్తముగా నమర్చవలెను. వీటిని అడ్డముగా నిలువుగా తలుపులకు కుంచికాయుక్తముగా నమర్చవలెను.

**ద్వారసన్ధియుతం తత్ర భిత్తిసన్ధియుతం క్వచిత్**
**ద్వారమానాన్వితం ఖణ్డరూపం వా భిన్నరూపకమ్ 4**

ద్వారముల తలుపు రెక్కలను సంధి యుక్తముగా అవసరమైనగోడలలో దృఢముగా నమర్చవలెను. వీటిని ద్వారపు కొలతననుసరించి ఖండరూపములో వివిధ ఆకారము లలో నిర్మించవచ్చును.

**వివిధాంగ ప్రకల్పనము :-**

**గవాక్షద్వారముఖ్యాస్తం పార్శ్వదారు సమాయతమ్**
**ఏకాఙ్గణం ద్వ్యఙ్గణం వా త్ర్యఙ్గణం వా క్వచిన్మతమ్ 5**

ఈ విధముగా గవాక్షములు, ద్వారములను పార్శ్వదారువులతో ఒక అంగములేక రెండు అంగములు లేక మూడు అంగములతో నిర్మాణము చేయవచ్చునని తెలుపబడెను.

**చతురఙ్గణకం యోజ్యం షడష్టదశకాఙ్గణమ్**
**ప్రాన్తచిత్రసమోపేతం శుకహంసాదిమణ్డితమ్ 6**
**నానా కుసుమరూపం వా నానాపత్రస్వరూపకమ్**
**పార్శ్వపట్టద్వార భాగకృత బన్ధం క్వచిన్మతమ్ 7**

వీటి కంటె వేరుగా నాలుగు అంగములనుండి ఆరు ఎనిమిది పది అంగములతో కూడిన తలుపులను నిర్మించవచ్చును. వీటి చివరలందు చిత్రములను సుందరమైన చిలు కలు, హంసలు మున్నగు వాటిని కల్పన చేయవచ్చును. వీటితోపాటు వివిధ ప్రకారములైన పుష్పములు పత్రముల నిర్మాణము చేయవచ్చును. కొందరి మతము ననుసరించి ప్రక్కలందు ద్వారములను భాగబంధములతో నిర్మాణము చేయవచ్చును.

**కవాటపతనస్థాన నిమ్నమేకాఙ్గులం మతమ్**
**దృఢబన్ధనికం తత్ర మిర్ణికార్గలయోజనమ్ 8**

తలుపుల పతనభాగములో ఒక అంగుళము స్థలముండునట్లు నిర్మించవలెను. ఆప్రదేశములో దృఢమైన సంధిబంధములతో తలుపు గడియను ఏర్పాటు చేయవలెను.

**కాంస్యరాజతసౌవర్ణముకులాద్యైర్దృఢీ కృతమ్**
**శ్లక్ష్ణితం టఙ్కవేశేన క్వచిద్వర్ణాది భూషితమ్ 9**

ఈ తలుపులు కంచు వెండి బంగారాదులతో పుష్పముల నిర్మాణముతో దృఢముగా చేయ వలెను. టంకముతో చిన్న అక్షరములను వివిధ వర్ణములతో శోభాయుక్తముగా నిర్మించవలెను.

**దేవభూసురభూపాల వణిజామపిదైవతమ్**
**సంయోజనన్తు శుభదం సర్వద్వారేషు కీర్తితమ్ 10**

దేవాలయ ద్వారము, బ్రాహ్మణుల గృహద్వారము, రాజద్వారము, వైశ్యుల భవన ద్వారము, దేవతల చిత్రములతో నిర్మించిన అన్నిద్వారములకు శుభము కలుగును.

**గవాక్ష ద్వారశిబికా కల్పనాదిషు మానవిత్**
**సమసూత్రం ప్రయుఞ్జీత యథాశోభం యథాబలమ్ 11**

గవాక్షములు, ద్వారములు, పల్లకీల నిర్మాణములతో శిల్పజ్ఞులు మానయుక్తముగా సమసూత్రముతో సుందరముగా బలయుక్తముగా నిర్మించవలెను.

**కపాటార్గలాది లక్షణకథననామక ఏబదిమూడవ అధ్యాయము సమాప్తము**

## 54. సర్వవిధసోపాన లక్షణ కథననామక చతు:పంచాశాధ్యాయము

**భౌమాద్యారోహణార్థం యత్కల్పనం దృఢసన్ధికమ్**
**సోపానమితి తత్ర్పాహుర్మునయశ్శాస్త్ర పారగా: 1**
**శిలాదార్విష్టికాక్లుప్తం లోహపట్టాది భూషితమ్**
**స్థాపయేత్స్థపతిశ్రేష్ఠ: స్థలమాన స్వరూపవిత్ 2**

వివిధ నిర్మాణములను అంతస్తులను అధిరోహిమచుటకు దృఢమైన సంధి బంధము లతో నిర్మింపబడిన నిర్మాణములను శాస్త్రవేత్తలైన మునులు సోపానము(మెట్లు)లని తెలిపిరి. ఈ సోపానములు శిలలు, దారువులు, లోహములతో నిర్మింపబడును. స్థల ప్రమాణము తెలిసిన శిల్పిశ్రేష్ఠులు వీటిని స్థాపించవలెను.

**దైవే శిలామయం శస్తం మానవేఽన్య ప్రకల్పనే**

దేవాలయములలో సోపాన నిర్మాణములు శిలామయముగా నుండవలెను. శిలలతో మెట్లను నిర్మించవలెను. మానవుల కొరకు శిలలు కాకుండా మిగిలిన ద్రవ్యములతో (ఇటుకలు, కర్రలు) సోపాన నిర్మాణము చేయవలెను.

**ద్వాదశాఙ్గులకం వాపి షోడశాఙ్గులకం క్వచిత్ 3**
**సార్ధహస్త ప్రమాణం తదౌన్నత్యం సముదీరితమ్**
**ద్విహస్తం వా త్రిహస్తం వా క్వచిత్తదధికం తు వా 4**

సోపానముల (మెట్లు) ప్రమాణము పన్నెండు అంగుళములనుండి పదహారు

అంగుళముల వెడల్పు వరకు తెలుపబడెను. కొన్నిచోట్ల ఒకటిన్నర హస్తముల ఎత్తును ప్రమాణముగా తెలిపెను. రెండు మూడు లేక దానికన్న అధికమైన హస్తముల ప్రమాణము నుంచవలెను.

**తదఙ్గుణం మిథో బద్ధం ప్రాన్తకీలాదిఘట్టితమ్**
**ప్రాన్తశృఙ్ఖలికాయుక్తం దారుపట్టయుతం క్వచిత్ 5**

సోపానములకు రెండువైపుల చివరిభాగములో లోహపు మేకులతో దృఢమైన నిర్మాణముండవలెను.చేతికి సహాయముగా నుండుటకు రెండువైపుల శృంఖలములు లేక దారు పట్టికలతో నిర్మాణముండవలెను.

**భూలమ్బం భిత్తియుక్తం వా క్వచిత్సుషిరభాగపి**
**దారుపట్టాత్తదార్ఢ్యం వా మిథ: కీలాదిఘట్టితమ్ 6**

సోపానములు భూమినాధారము చేసికొని నిర్మింపబడును. ఇవిగోడ ప్రక్కనుండిగాని చిద్రయుక్త (రంధ్రముతో కూడిన)మైన పైకప్పు నుండిగాని నిర్మాణము చేయబడును. పూర్తిగా దారు పట్టములతో లేక ఇనుపకీలలతో నిర్మాణము జరుగును.

**మధ్యభాగ విశ్రాంతి స్థలము :-**

**ద్వారోపద్వారయుక్తం వా మధ్యవిశ్రాన్తిక స్థలమ్**
**సోపాన కల్పనం ప్రాయ: యథామానం యథాబలమ్ 7**

భవనములో సోపానములతోపాటు ద్వారములు ఉపద్వారముల నిర్మాణము చేయ వచ్చును.వీటి ఎత్తు అధికమైన పదేసి మెట్లకు మధ్యలో ఒక విశ్రాంతి స్థలమును నిర్మించి అక్కడినుండి పైకి వెళ్ళవచ్చును.ఈ విధముగా సోపానములను ప్రమాణాను సారము దృఢముగా నిర్మాణము చేయవలెను.

**మధ్యే వా పార్శ్వయో: ప్రాయ: పద్మచిత్రాదికల్పనమ్**
**దీపాట్టాలకయుక్తం వా వితానాది విభూషితమ్ 8**

సోపానముల మధ్యలో చివరలందు పద్మాది (పద్మ హంస, శుకసారాకాదులు) చిత్రముల నిర్మాణము చేయవలెను. వెలుగు నిచ్చుటకు సోపాన మార్గములో దీపమును ంచుటకు అట్టాలక నిర్మాణము పార్శ్వభాగములో చేయవలెను. పైకప్పుపై సుందరమైన వితాన (మేలుకట్టు) నిర్మాణము చేయవలెను.

**కరలమ్బ సమోపేతం లోహపట్టావృతం క్వచిత్**
**శ్లక్ష్ణితం టఙ్కవేశేన క్వచిద్వర్ణాది భూషితమ్ 9**

చేతులనుంచుటకు ప్రక్కభాగములందు లోహపట్టికల నిర్మాణము చేయవలెను. సోపానములందు చేసిన రంధ్రములు కనపడకుండ అక్కడక్కడ సుందరమైన టంకముల తో నునుపుగా చేయవలెను. వీటికి రంగుల నద్ది సుందరముగా కనపడునట్లు చేయవలెను.

**పాదశారీయుతం ప్రాయో నాత్యున్నతతలక్రియమ్**
**సమం తిర్యక్కృతం వర్తులాకారవత్క్వచిత్** 10

వస్త్రపట్టికలతో సోపానములను సుందరముగా ఎక్కువ ఎత్తు లేకుండ నలంకరింప వచ్చును. కొన్నిచోట్ల సోపానములు సమాన ప్రమాణముతో వంకరగా నిర్మించవచ్చును. కొన్ని వంకరగా, కొన్ని వర్తులాకారముగా నిర్మాణము చేయవచ్చును.

**భౌమస్థానవశోన్నేయం సోపానం మధ్యదణ్డబాక్**
**నాతిదీర్ఘాన్తరతలం నాతినీచమపి క్వచిత్**
**స్థపతి: కల్పయేద్యుక్త్యా సోపానం ముఖభాద్రభాక్** 11

భవనములో అంతస్తుల ననుసరించి సోపానములను నిర్మించవలెను. మధ్యభాగములో దండము నుండి వర్తులాకారములో నిర్మించవలెను. మెట్ల మధ్య దూరము అధికముగా గాని తక్కువగాగాని కాకుండ నిర్మాణము చేయవలెను. సమాన మైన ఎత్తులో పైకి ఎక్కుట కనుకూలముగా సోపాన నిర్మాణముండవలెను. చూచువారికి అందముగా కనపడునట్లు శిల్పి సోపాన నిర్మాణము చేయవలెను.

**సోపాన లక్షణకథననామక ఏబదినాల్గవ అధ్యాయము సమాప్తము**

## 55. ఏకశాలా లక్షణకథననామక పంచపంచాశాధ్యాయము

**గ్రామక్లుప్తా త్వేకశాలా మణ్డలస్థా ద్విశాలకా**
**రాజధాన్యాం స్థాపితా తు కథిత బహుశాలకా** 1
**స్థాప్యా నృపేణ సర్వత్ర స్వదేశేషు విశేషత:**
**నానావిద్యా పరీక్షార్థం కల్పనానేక శోభితా** 2

రాజు ప్రతిగ్రామములో ఒకపాఠశాల, మండలములో రెండు పాఠశాలలు రాజధానీ నగరములో అనేక పాఠశాలలను నిర్మించవలెను. వీటిలో వివిధ విధములైన విద్యలను (కావ్య,నాటక,పురాణేతిహాస,తర్క,చిత్రశాల,గ్రహజ్ఞాన,వాస్తుజ్ఞానాది శిల్పకళలు) పరీక్షించుట కొరకు నిర్మాణము చేయవలెను.

**గ్రామ్యశాలా పూర్వముఖా పఞ్చాశద్దణ్డమానకా**
**మణ్డలస్యోత్తరముఖా శతదణ్డప్రమాణకా** 3
**బహుశాలా పశ్చిమాస్యా శతదణ్డాధికస్థలా**

గ్రామములో నిర్మించుశాలను యాబది దండముల ప్రమాణముతో పూర్వాభి ముఖముగా నిర్మించవలెను. మండలములో నిర్మించు శాలలను వంద రాజ దండముల ప్రమాణముతో ఉత్తరముఖముగా నిర్మించవలెను. రాజధానిలో అనేక శాలలను

పశ్చిమాభిముఖముగా వంద రాజదండములకన్న అధికమైన ప్రమాణముతో నిర్మించవలెను.

**కౌసలీం మాగధీం వాపి శౌరసేనీమథాపి వా 4**
**శైలీమాశ్రిత్య శిల్పజ్ఞశ్శాలా కల్పనమాదిశేత్**
**సమకల్పన సంయుక్తాం సమాలఙ్కరణ క్రియామ్ 5**

శిల్పజ్ఞులు ఈ శాలలను 1.కౌసలశైలి 2.మాగధశైలి 3.శౌరసేనీ శైలులతో నిర్మాణము చేయవలెను. వీటిని సమానమైన రూపములో సుందరమైన అలంకరణలతో నిర్మాణము చేయవలెను.

**భౌమద్వయం పూర్వభాగే దశదణ్డస్థలే మతమ్**
**తన్మానద్విగుణే వ్యాసే శతశ్శాలా ప్రకల్పనమ్ 6**

గ్రామములో రెండు అంతస్తులు కలిగిన శాలలు నిర్మించవలెను.గ్రామ పూర్వ భాగములో పదిదండముల విస్తారముతో శాలను నిర్మించవలెను.దీనికి రెట్టింపు పొడుగు నుంచవలెను.

**భౌమత్రయం తత్ర యోగ్యం శిఖరత్రయభాసురమ్**
**స్థానేరూపఙ్చ తన్మధ్యే శిఖరైస్సప్త భిర్యుతమ్ 7**

శాలను మూడు అంతస్తులతో నిర్మించిన దానిపై మూడు శిఖరముల నిర్మాణము చేయవలెను. ఈశాలా నిర్మాణ విశేషము ననుసరించి మధ్యలో ఏడు శిఖరములు కూడ నిర్మించవచ్చును.

**ఏతముత్తఙ్గమానేన క్రమాత్తదవరోహయేత్**
**మధ్యభాగే మహాశాలాం కల్పయేత్సుషిరోజ్జ్వలామ్ 8**

ఉత్తుంగమాన క్రమములో దానికి ఎత్తును కల్పించి మధ్యభాగములో మహాశాలా నిర్మాణము సుందరమైన జాలీలతో చేయవలెను.

**ద్వారోపద్వార సంయుక్తా పార్శ్వశాలాక్వచిన్మతా**
**సమావరణకా వాపి విషమావరణా క్వచిత్**
**యుగ్మద్వారా యుగ్మపదా యుగ్మాఙ్గణ సమన్వితా 9**

దీనిలో ద్వారములు ఉపద్వారములు పార్శ్వశాలల నిర్మాణము చేయవలెను. సమానమైన ఆవరణముతో,కొన్నిచోట్ల విషమావరణమును కూడ నిర్మాణము చేయవచ్చును.వీటితో పాటు రెండేసి ద్వారములు రెండేసి స్తంభములు రెండేసి ప్రాంగణములుండును.

**ఏకశాలా లక్షణ కథననామక ఏబదిఐదవ అధ్యాయము సమాప్తము**

## 56. ద్విశాలా లక్షణకథననామక షట్పంచాశాధ్యాయము

**ద్విశాలా కల్పనం ప్రాయశ్చతుర్ద్వార సమన్వితమ్**
**చతు: పాదసమాయుక్తా చతురఙ్గణభూషితా 1**

రెండుశాలలు సామాన్యముగా నాలుగు ద్వారములతో కూడియుండును. వీటిని నాలుగు స్తంములతో నాలుగు ప్రాంగణములతో నిర్మాణము చేయవచ్చును.

**కుడ్యాన్తే మధ్యభాగే చ చతుస్సూత్ర ప్రమాణకమ్**
**మధ్యశాలాకల్పనం వా మధ్యకూటప్రకల్పనామ్ 2**

గోడ చివరిలో, మధ్యభాగము నుండి నాలుగుసూత్రముల ప్రమాణముతో మధ్యశాలను నిర్మించవలెను. మధ్యభాగములో శిఖర నిర్మాణము చేయవలెను.

**కారయేన్మానవిచ్ఛిల్పీ మహాశాలా ప్రకల్పనమ్**
**ఆదిమధ్యాన్తభాగేషు కల్పనం పూర్వబన్ధనమ్ 3**

శిల్పశాస్త్రజ్ఞుడైన శిల్పి దీని ఆరంభము, మధ్య చివరిభాగములను పూర్వము వర్ణించిన ప్రమాణముల ననుసరించి మహాశాలా నిర్మాణము చేయవలెను.

**ద్వారస్థానే పూర్వసమస్థానే మధ్యప్రకల్పనే**
**సుషిరవ్యాసమానార్ధం పార్శ్వకూటప్రకల్పనే 4**

ఈ విధముగా ద్వారస్థానము పూర్వభాగములో, సమస్థానము పరభాగములో నుండు నట్లుగా మధ్యభాగమును కూడ కల్పన చేయవలెను. ఈశాలలను అంతస్తులతో కూడి యుండునట్లుగా నిర్మాణము చేయవలెను. ఈశాలలను జాలీలతో కూడియుండు నట్లుగా నిర్మించవలెను. దానికి సగము ప్రమాణముతో పార్శ్వకూట నిర్మాణము చేయవలెను.

**ద్విశాలా లక్షణకథననామక ఏబది ఆరవ అధ్యాయము సమాప్తము**

## 57. బహుశాలా లక్షణ కథననామక సప్తపంచాశాధ్యాయము

**బహుశాలాకల్పనం తు మణ్డపాకారవన్మతమ్**
**సప్తభౌమయుతం కార్యం రాజధాన్యాం విశేషత: 1**

రాజధానిలో బహుశాలా నిర్మాణము తెలుపబడుతున్నది.సామాన్యముగా రాజధాని లో బహుశాలా కల్పనము మండలాకారముగా చేయబడును. రాజధానిలో విశేషించి ఏడు అంతస్తుల భవనముల నిర్మాణము చేయబడును,

**నవభౌమయుతం వాపి రుద్రభౌమయుతం తు వా**
**మానజ్ఞ స్థపతిస్తత్ర ప్రథమాత్కిఞ్చిదూనకమ్** 2
**తత: కిఞ్చిన్మానహీనం తృతీయం భౌమమాదిశేత్**
**హీనప్రమాణమత్రైవమఙ్గణం ప్రాన్తభూమిషు** 3

ఈశాలలను కొన్నిచోట్ల తొమ్మిది అంతస్తులు, కొన్మి చొట్ల పదకొండు అంతస్తులతో నిర్మించవచ్చును. ప్రమాణము తెలిసిన శిల్పజ్ఞులు ఆధారశాలకు కొంచెము చిన్నదిగా రెండవది, దానికి పాద ప్రమాణము తక్కువగా మూడవ అంతస్తును నిర్మించెదరు.వీటి ప్రాంగణముల భూమి కూడ కొంచెము తక్కువగా నుండును.

**యోజయేత్తుఙ్గశిఖరకల్పనం బహుచిత్రకమ్**
**మహాశాలాకల్పనం వా మహామణ్డప కల్పనమ్** 4

ఈశాలపై ఎత్తైన శిఖర నిర్మాణము అనేక విధములైన చిత్రములతో చేయవలెను. దానితోపాటు మహాశాలలో మండప నిర్మాణముకూడ చేయవలెను.

**మహాభాగే ప్రకర్తవ్యం వాతాయన శతోజ్జ్వలమ్**
**పాఠకాసనసంయుక్తం పఙ్క్తి పఙ్క్తి క్రమక్రమమ్** 5
**పాఠవిత్థానయుక్తఞ్చ తన్మధ్యం రమ్యచిత్రకమ్**

ఆశాలలో విశాలమైన భూభాగము నేర్పాటు చేయవలెను. గాలి వెలుతురు కొరకు అనేకమైన కాతాయనము (కిటికీలు)ల నిర్మాణము చేయవలెను. పాఠకులు కూర్చొని అధ్యయనము చేయుటకు ఆసనములు కుడి ఎడమలందు వెనుక భాగములందు పంక్తిరూపములో నిర్మాణము చేయవలెను. ఆ ఆసనముల మధ్యలో ఆచార్యునకు ఉచితాసనమును నిర్మించవలెను. అది సుందరముగా చిత్రమైన రచనతో నుండవలెను.

**కావ్యం దేశీయభాషాం వా నాటకాదీనథాపివా** 6
**మీమాంసాన్యాయవిస్తారం వేదం ధర్మసముచ్చయమ్**
**మణిక్రియాం లోహకర్మ నానా శిల్ప క్రియామపి** 7

ఈశాలలో పఠన పాఠన యోగ్యమైన విషయములు – కావ్యములు, దేశీయభాష, నాటకము,మీమాంస, న్యాయశాస్త్రము,వేదాగమము,ధర్మశాస్త్రము, స్మృతి సముచ్చయము, సంహిత, రత్నధాతుశాస్త్రము,లోహాదిశిల్పకర్మల అధ్యయన అధ్యాపనములు జరుగును.

**విదన్తి యే పుణ్యవశాత్తత్పరీక్షాస్థలన్త్విదమ్**
**పుమర్థసిద్ధయే రాజ్ఞో విజయాయ చ మణ్డలే**
**కల్పయేన్మతిమాఞ్ఛిల్పీ సమనేత్రం సమక్రియమ్** 8

ఈ విద్యలు శిల్పశాస్త్రములను చదివిన తర్వాత విద్యార్థులను పరీక్షించుటకు పరీక్షా స్థలమును నిర్మించవలెను. దీనివలన రాజుకు పురుషార్థసిద్ధి కలుగును. భూమండలముపై విజయము ప్రాప్తించును. అటువంటి శాలను శిల్పి అత్యంత నైపుణ్యముతో తన పర్యవేక్షణ లో నిర్మించవలెను.

**బహుశాలా లక్షణ కథననామక ఏబదిఏడవ అధ్యాయము సమాప్తము**

## 58. నానావిధ పీఠికా వేదికా లక్షణకథననామక అష్టపంచాశాధ్యాయము

**దేవప్రీతికరీ వేదిర్వేదికా పీఠికా తథా**
**భుక్తిముక్తి ప్రదా పుంసా దేవసాన్నిధ్యకారిణీ 1**

(ఈ అధ్యాయములో అనేక విధములైన వేదికల లక్షణములు వర్ణింపబడుచున్నవి.) దేవతలకు ప్రీతికరమైన వేది, వేదిక, పీఠికలు, మనుష్యులకు భుక్తి ముక్తులను ప్రదానము చేసి దేవతా సాన్నిధ్యమును కలిగించును.

**శుభేముహూర్తే భట్టార్యైర్గర్భితా చాభిమన్త్రితా**
**తస్మాత్తాం యోజయేచ్ఛిల్పీ యథామానం యథాబలమ్ 2**
**దేవ భూపాల - మనుష్యనానావాస్తు విభాగవిత్**

శుభముహూర్తములో భట్టులను విద్వాంసులను పిలిచి శాలా నిర్మాణమునకు అవసరమైన శిల్పులను యథామానముతో యథాబలముతో వినియోగించవలెను. మూడు విధములైన 1. దేవవేదిక 2. రాజవేదిక 3. మానవవేదికలను నిర్మాణము చేయవలెను.

**గర్భగేహ వేదికా కల్పనము :-**

**చతురస్రం - షడస్రం వా తథాష్టాశ్రం క్వచిన్మతమ్ 3**
**ద్వాదశాశ్రం షోడశాశ్రం వ్యాసహీనం త్రికోణకమ్**
**చాపాకారం క్వచిత్కార్యం వర్తులం ముఖపట్టికమ్ 4**
**ద్విముఖం త్రిముఖం వాపి చతుర్ముఖమథాపి వా**

దేవాలయములో ప్రతిమలను స్థాపించుటకు పదమూడు విధములైన వేదికల నిర్మాణము చేయబడును. 1.చతురస్రము 2.షడశ్రము 3. అష్టాస్రము 4. ద్వాదశాస్రము 5.షోడశాస్రము 6.అతిదైర్ఘ్యయుక్త వ్యాసహీనము 7.త్రికోణాకారము 8. ధనుషాకారము 9. గోళాకారము 10. ముఖపట్టికాకారము 11. ద్విముఖము 12. త్రిముఖము 13.చతుర్ముఖము

**కటిసూత్రసమాయుక్తం కర్ణనాసాదిమణ్డితమ్ 5**
**చతుష్పాదయుతం వాపిపాదాష్టకసమన్వితమ్**
**షోడశస్తమ్భకం వాపి నిష్పాదం ముఖభూషితమ్**
**కిఙ్కిణీ - తోరణైర్మణ్డైర్భ్రుకుటీభిస్సమన్వితమ్**

కటిసూత్రముతో కూడియుండునట్లు కర్ణనాసాదికములతో సుందరముగా చేయవలెను. చతుష్పాదము, అష్టపాదము, షోడశపాదములను స్థాపనచేయవలెను. కొన్నిచోట్ల వేదికలు స్తంభ రహితముగా ముఖాభరణములతో నలంకరించవచ్చును.

ఈ విధముగా వీటిని కింకిణులు తోరణములతో సుందరముగా భృకుటి యుక్తముగా నిర్మించవలెను.

**దేవసోపాన నియమములు :-**

**దేవసోపానసంయుక్తాదిష్ఠానోపరిసంస్థితమ్ 7**
**తదర్ధం వా తదర్ధార్ధాధికమౌన్నత్యమీరితమ్**
**ఏకహస్తం ద్విహస్తం వా త్రిహస్తమథవా క్వచిత్ 8**
**సూత్రమానమిదం ప్రోక్తం దేవాగారే విశేషత:**
**శివస్య విష్ణోర్దేవీనాం గర్భవేది ప్రకల్పయేత్ 9**

దేవాలయములో దేవుని వరకు వెళ్ళుటకు సోపాన నిర్మాణము అధిష్ఠానముపై చేయవలెను. సోపానములు అధిష్ఠానమునకు సగము ఎత్తులో లేక దానికి సగము ఎత్తులో నిర్మించవచ్చును. ప్రతిమ యొక్క అనుపాతముననుసరించి ఒకటి రెండు లేక మూడు హస్తముల ఎత్తు వరకు ప్రమాణమునుంచవచ్చును. దేవతాప్రాసాదముల విషయములో ఈవిధమైన మానమును తెలిపిరి. ఈవిధముగా శివాలయము, వైష్ణవాలయము, దేవ్యాలయముల వేదీ నిర్మాణము చేయవలెను.

**సవ్యం సవ్యేతరే భాగే గోముఖాది సమన్వితమ్**
**ప్రణాలీం క్షుద్రమానాం వా స్థపతిస్తత్ర యోజయేత్ 10**

వేదికి సవ్య అపసవ్యభాగములలో గోముఖాది నిర్మాణము చేయవలెను. అభిషేకము చేయునపుడు క్రిందకుపడు జలము బయటకు పోవుటకు తగిన విధముగా లఘు మానముతో నిర్మాణము చేయవలెను.

**జన్మాన్తం మూలవిస్తారభాగార్ధాధిక మానకమ్**
**సమం వా విషమం మానం గేహాన్తే యోజయేద్బుధ: 11**

మూల విస్తారములో సగముకన్న అధికముగా ప్రమాణముతో జలాంత భాగము నుంచవలెను. జ్ఞానియైనవాడు గృహాంతరములో సమానముగాగాని లేక విషమ రూపములో గాని ప్రమాణమును కల్పన చేయవలెను.

**కల్పయేద్ద్వివిధం రూపం శైల - లోహ - ద్రుమాదిభి:**
**పూర్వవేదికయా యుక్తం పూర్వం భద్రవిభూషితమ్ 12**
**వర్ణసఙ్కరహీనం తత్ప్రశస్తమితి భాషితమ్**

ఈవిధముగా వేదిని అనేక విధములుగా నిర్మించవచ్చును. శిల,లోహాది ధాతువులు, దారువులనుపయోగించి నిర్మించవచ్చును. పూర్వవేదియుక్తముగా పూర్వభద్రము నలంకరించవలెను. ఒకేవర్ణముతో నిర్మించిన శుభదాయకమగునని తెలుపబడెను.

**పద్మపీఠం శేషపీఠం క్షేత్రపీఠమథాపి వా 13**
**లిఙ్గపీఠం సౌమ్యపీఠం పూర్వపీఠం తథా క్వచిత్**

**యథాబలం యథాశోభం నానాచిత్రమనోహరమ్**
**మానజ్ఞః స్థపతిశ్రేష్ఠో దృఢం కల్పం ప్రకల్పయేత్ 14**

దేవతలననుసరించి పద్మపీఠము, శేషపీఠము, క్షేత్రపీఠము, అంగపీఠము, సౌమ్య పీఠము, పూర్వపీఠములను సుందరముగా నుండు విధముగా స్థపతి శ్రేష్ఠులు వివిధ చిత్రములతో కూడియుండునట్లుగా దృఢముగా వేదీనిర్మాణము చేయవలెను.

**వేదికా లక్షణము :-**

**సర్వేషామపి వర్ణానాం నానారూపప్రకల్పనే**
**శిలావేదిర్న శుభదా తస్మాత్తాం వర్జయేద్బుధః 15**
**వేదికాం శుభదాం శిల్పీ సుధా - లోహాది నిర్మితమ్**
**కల్పయేద్ద్వివిధాకారాం స్థలమానాదిభేదతః 16**

మానవ గృహాల వేదికా లక్షణము తెలుపబడుతున్నది. అన్ని వర్ణములవారి గృహము లలో వేదికా నిర్మాణము చేయవలెను. కాని మానవ గృహమములలో శిలావేదికను నిర్మించరాదని,నిర్మించిన శుభము కలుగదని శిల్పవిదులు తెలిపిరి. మనుష్యుల గృహములలో ఇటుకులతో లోహములతో శుభప్రదమైన వేదికను నిర్మించవలెను. స్థలముననుసరించి వేదికా ప్రమాణమును గ్రహించవలెను.

**శాలాప్రాన్తే చత్వరాన్తే గేహద్వారాన్తికస్థలే**
**మహాశాలామధ్యభాగే కూటకల్పనమధ్యమే 17**
**దేహల్యలిన్దభాగేషు దేవాగారస్థలేషు చ**
**భోజ్యశాలాప్రాన్తభాగే పచనాలయ కోణకే 18**
**విశ్రాన్తి స్థానకే వాపి భౌమభాగే క్వచిత్తథా**

భవనములలో వివాహశాలకు, ముఖభాగములో చత్వరభాగములో గృహద్వారము నకు లోపలిభాగములో మహాశాలకు, మధ్యభాగములో ద్వార, అలిందముభాగములో విశ్రాంతి స్థలములో వేదికా నిర్మాణము చేయవచ్చును. ఇతర స్థలములో కూడ వేదికా నిర్మాణము చేయవచ్చును.

**హస్తం సార్ధైకహస్తం వా ద్విహస్తం వా త్రిహస్తకమ్ 19**
**క్వచిత్తదాధికం వాపి స్థలయోగ్యం ప్రకల్పయేత్**
**షోడశాంశం ద్వాదశాంశమష్టాంశం చతురంశకమ్ 20**
**విభజేజ్జన్మకం వేదిరచనామత్ర యోజయేత్**

పైన తెల్పిన స్థలములలో ఒకహస్తము, ఒకటిన్నర హస్తము, రెండున్నర హస్తములు, మూడు లేక అంతకన్న ఎక్కువ ప్రమాణముతో యోగ్యమైన స్థలములో వేదికా నిర్మాణము చేయవచ్చును. ఈ స్థలప్రమాణమునకు పదహారవ అంశము, పన్నెండవ అంశము, ఎనిమిది లేక నాల్గవ అంశము విభజించి వేదికా నిర్మాణము చేయవచ్చును.

సపాదం వా పాదహీనం పృష్ఠకట్యాది భూషితమ్ 21
శ్రీకాన్తం సౌమ్యకాన్తం వా గాన్ధర్వం కాన్తమేవ వా
నానాలఙ్కార సంయుక్తం కల్పయేన్నృపవేశ్మని 22

వీటిని పాదసహితముగా లేక పాదరహితముగా నిర్మించి పృష్ఠకటిభాగములలో అలంకరణాదులు చేయవలెను.రాజభవనములలో వేదికా నిర్మాణము చేయవలెనన్న దానిని శ్రీకాంతము,సౌమ్యకాంతము, గాంధర్వకాంతములతో వివిధ అలంకారములతో నిర్మించవలెను.

**పీఠికా లక్షణము :–**

పీఠికా వివిధాప్రోక్తా దేవానాం భూభుజామపి
నానారత్నాది ఘటితా మానవానాం క్వచిన్మతా 23

పీఠికా నిర్మాణము వివిధ పద్ధతులలో చేయబడును. దేవతలనుంచుటకు రాజులు కూర్చొనుటకు పీఠికా నిర్మాణము జరుగును. నవరత్నములతో నిర్మాణము జరుగును. సామాన్య జనుల కొరకు కూడ పీఠికా నిర్మాణము చేయవచ్చును.

ఏకపక్షం ద్విపక్షం వా సింహాపక్షమథాపి వా
ఏక – ద్వి – త్రి – చతుః పఞ్చ – షట్ – సప్తా – ష్ట – నవాధికైః 24
భాగైర్జన్మాధికైర్యుక్తం నానాక్షేపణభూషితమ్

ఈ పీఠిక ఏకపక్షము (దీనిలో నవరత్నములతో కూడి పార్శ్వములో ముఖపట్టిక నిర్మించరాదు.ఇది సింహాసన నిర్మాణములో జరుగును) ద్విపక్షము, (వేదికవంటి నిర్మాణము) సింహపక్షము (సింహము,హంసమున్నగు ఆకారములతో నిర్మింప బడునది) అని మూడు విధములుగా నుండును. వీటికొరకు ఒకటి, రెండు,మూడు,నాలుగు, ఐదు,ఆరు,ఏడు,ఎనిమిది,తొమ్మిది లేక అధిక భాగములుగా విభజించి పాదము, జన్మము,ఆసనము,ఫలకము మున్నగువాటితోపాటు అవసరమైన అంగముల నిర్మాణము ను చేయవలెను.

కూటకోష్ఠాది సంయుక్తా మాన్ధారసహితస్తు వా 25
ఏకహస్తాదిమానస్తు తత్ర నేయం యథాబలమ్
చతురఙ్గులకం మానం జఙ్గమే స్థాపరేఽపి చ 26

వీటిని కూటకోష్ఠాది యుక్తముగా ఆంధారసహితముగా నిర్మించవలెను. కూర్చొనుటకు అనుకూలముగా ఒకహస్తముతో ప్రారంభించి ఆవశ్యకతానుసారము అధిక ప్రమాణముతో నిర్మాణము చేయవచ్చును. నాలుగంగుళముల పట్టికపై జంగమస్థావర ప్రాణుల చిత్రములను సుందరముగా కల్పన చేయవలెను.

విష్కమ్భాది సమోపేతం నానారూపం మనోహరమ్
యథాయుక్తి యథామానం దృఢమాసన కల్పనమ్
కల్పయేత్థపతిశ్రేష్ఠః స్థలకాలప్రమాణవిత్ 27

ఈ విధముగా పీఠిక ఆసనములను వివిధరూపములలో సుందరముగా నిర్మించవలెను. ఆసన నిర్మాణము యుక్తియుక్తముగా స్థలము కాలములను తెలిసిన స్థపతి ప్రమాణమునను సరించి నిర్మాణము చేయవలెను.

**నానావిధవేదికా పీఠికా లక్షణనామక ఏబది ఎనిమిదవ అధ్యాయము సమాప్తము**

## 59. పోతికాలక్షణకథన నామక ఏకోనషష్టితమాధ్యాయము

**దీపస్థలం పోతికాఖ్యం కథితం శాస్త్రపారగై:**
**దేవేషు మానవేష్వన్యత్కల్పనేష్వపి భూరిషు 1**

ఈ అధ్యాయములో గృహోపయోగ్యమైన దీపపాత్ర నిర్మాణ విషయము తెలయ జేయబడుతున్నది. శాస్త్రవేత్తలు దీపకమునుంచు స్థలమును పోతిక అనితెలిపిరి. వీటిని దేవాలయములలో మనుష్య భవనములలో మిగిలిన ప్రదేశములందు నిర్మాణము చేయుదురు.

**శిలా – గేహ – సుధారూపాద్దైవ భూపాలమానవమ్**
**తత్కల్పనం త్రిధాప్రోక్తం నిర్మాణానాం శుభప్రదమ్ 2**

పోతికా నిర్మాణములో మూడుపద్ధతులు శుభదాయకమైనవి. 1.శిలాద్రవ్యములతో 2. లోహద్రవ్యములతో 3.దారువులు ఇటుకులతో. ఇవి క్రమముగా దేవాలయము రాజభవనము సామాన్య ప్రజల భవనములలో నిర్మింపబడును.

1. పాషాణములతో నిర్మించు పోతిక – దేవాలయములో నుపయోగపడును.
2. లోహములతో నిర్మించు పోతిక – రాజభనములలో నుపయోగపడును,
3. కఱ్ఱలు ఇటుకులతో నిర్మించు పోతిక – సామాన్య గృహములలోనుపయోగపడును.

**పఞ్చతాలా సప్తతాలా వాஉష్టతాలా క్వచిన్మతా**
**నవతాలా క్వచిల్లోహశిలాదిత్త్ర ప్రయోజితా 3**

వీటిని ఐదు,ఏడు కొన్నిచోట్ల ఎనిమిది తాలముల ఎత్తులో నిర్మించుట జరుగును. కొన్నిచోట్ల లోహము లేక శిలాపోతికల నిర్మాణము తొమ్మిది తాలములఎత్తులో నిర్మించెదరు.

**గాన్ధర్వీ కిన్నరీ విద్యాధరీ వా పక్షిరూపికా**
**నానాలఙ్కార సంయుక్తా దీపపాత్రక ధారిణీ 4**

దీపపాత్రలను ధరించుటకు శిలాధాత్వాదులతో తయారుచేయబడిన గాంధర్వి కిన్నర విద్యాధరి మున్నగు యువతుల రూపములను లేక పక్షిరూపికా(హంసిక మయూరిక శుకాదులు)దులను నిర్మాణము చేయుదురు. ఈ దీపపాత్రలను ధరించు వాటిని అనేక విధములైన అలంకరణములతో నిర్మింతురు.

**మహాసనా వా సాధారా దేవభూపాలకల్పనే**
**మానజ్ఞేన స్థలజ్ఞేన స్థాపితవ్యా శుభస్థలే 5**
**తద్యుగ్మకం వా పురతో యుగ్మం విపరివృత్తకమ్**

ప్రమాణ స్థలజ్ఞానము కలిగిన వాస్తు విదులు దేవాలయము రాజభవనములందు

శుభ స్థలములో ఈ దీపధారిణులను ఉన్నతమైన ఆసనములపై స్థాపన చేయవలెను. వీటిని యుగ్మ (జంట)రూపములో లేక వృత్తాకారములో కూడ స్థాపన చేయవచ్చును.

**పోతికాస్థాపన స్థలము :-**

**శాలాసు స్తమ్భపాలీసు సోపానేఽ లిన్దశాలకే 6**
**కూటే చ నవరఙ్గేచ భౌకల్పన పాలిషు**
**గోపుర ద్వారభాగేషు మణ్డపాస్థాన భూమిషు 7**
**ప్రాకార కుడ్యభాగేషు తటాకాదిస్థలేష్వపి**
**ద్వారపార్శ్వే చత్వరాన్తే దేవగేహే విశేషత: 8**
**భోజ్యశాలాదిషు తథా శయనాది స్థలేషు చ**
**కల్పనాన్తర భాగేషు ప్రకల్ప్యా పోతికా క్రియా 9**

దీపధారిణులతో కూడిన పోతికలను శాలలు,స్తంభపాలములు,అరుగులు, అలిందములు, శిఖరములు, నవరంగశాలలు, వివిధ అంతస్తుల భవనములు, గోపుర ద్వార భాగములు. మండపములు, దేవగృహములలో విశేషరూపములో స్థాపన చేయవలెను. వీటితోపాటు భోజనశాలలు శయనశాలలు అన్యప్రముఖ స్థలములో పోతికా స్థాపనము చేయవచ్చును.

**భిత్త్యన్తే పాదనాక్తే చ కల్పనాన్తే చ సుస్థలే**
**సుధారూపీ దారుమయీ క్వచిత్కార్యా విశేషత: 10**

భిత్తి (గోడ) చివరిభాగములో పాదము చివరిలో శుభస్థానమును చూచి పోతికను నిర్మించవలెను. సున్నము కర్రలతో పోతికలను నిర్మాణము చేయవలెను.

**సమ్ముఖం సమసఙ్ఖ్యశ్చపోతికాకల్పనం వరమ్**
**యోజనీయం వియోక్తవ్యం జఙ్గమ స్థావర క్రమాత్ 11**

ఏదైన ప్రముఖస్థానమునకు ఎదురుగా పోతికలను సమసంఖ్యలో నిర్మించిన శ్రేష్ఠము, జంగమ స్థావర (మనుష్య పక్ష్యాదులు, శైలవృక్షాదులు) క్రమములో సమసంఖ్యలో పోతికా నిర్మాణము చేయవచ్చును.

**శృఙ్ఖలావలితం వాపి క్వచిన్మానా ముఖాన్వితా**
**కరపట్టికయా యుక్తం దర్వ్యా వాపి సమాయుతమ్ 12**
**తైలకుణ్డలిక యుక్తం వా ద్విహస్తం వా త్రిహస్తకమ్**

అప్పుడప్పుడు వీటిని గొలుసుతో ఎత్తులో వ్రేలాడదీయ వచ్చును.చేతితో పట్టుకొనుటకు వీలుగా కరపట్టికల నుంచవలెను. తైలమునుంచుటకు రెండు లేక మూడు హస్తముల ప్రమాణముతో తైలకుండికలను నిర్మించవలెను.

**ఘటాదీపం సపక్షం వా విపక్షం వావితానకమ్ 13**
**చతుశ్చతు: పఞ్చపఞ్చ క్వచిద్వ్యత్యస్త కల్పనమ్**

**కర్ణనాసాది సంయక్తం దశాస్థాన సమన్వితమ్ 14**

గృహాదులలో వెలుగుకొరకు దీపములను రెండువైపుల లేక ఒకవైపున ఏర్పాటు చేయవలెను. వీటిని వితాన (మేలుకట్టు) సహితముగా నిర్మించవలెను. సుందరముగా నుండుటకు నాలుగేసి ఐదేసి లేక రెండేసి దీపముల నిర్మాణము చేయవలెను. పోతికలను కర్ణానాసాదులతో దశాస్థానముతో కలుపవలెను.

**శతపత్ర స్థానయుతం సహస్రకలశస్తు వా**
**పత్రతోరణరూపం వా లతాతోరణరూపకమ్ 15**
**నానాబిమ్బసమోపేతం ప్రపారూపం క్వచిన్మతమ్**
**యుక్త్యా ప్రకల్పయేత్తత్తత్కల్పనార్థం మనోహరమ్ 16**

దీపములను శతపత్రము లేక పద్మదళము లేక సహస్ర కలశరూపములో, పత్ర తోరణాది రూపములో, లతాతోరణాది రూపములో సుందరముగా నిర్మాణము చేయ వలెను. ఈ విధముగా మనోహరమైన కల్పనతో సుందరముగా వివిధ కల్పనలను పయోగించి నిర్మాణము చేయవచ్చును.

**పోతికా లక్షణ కథననామక ఏబది తొమ్మిదవ అధ్యాయము సమాప్తము**

## 60. చత్వర లక్షణ కథననామక షష్ఠితమాధ్యాయము

**గ్రామ్యే నాగరికే వాపి నిర్మాణే బహురూపకే**
**దైవికే మానవేవాపి నానామాన విభాజితే 1**
**ప్రాసాదన్యాయశాలాసు శాలాస్వన్యాస్వపి క్వచిత్**
**చత్వరస్థానం సర్వప్రాణినాం సుఖదాయకమ్ 2**

గ్రామములలో నగరములలోని అనేక విధములైన దైవిక మానవీయ నిర్మాణములు అనేక విధములైన ప్రమాణములతో ప్రాసాదములు, న్యాయశాలలు, మరియు మిగిలిన శాలలలో అక్కడక్కడ చత్వరము (ముంగిలి,నాలుగు వీధులు కూడలి)ల నిర్మాణము చేసిన ప్రజలందరకు సుఖదాయకమగును.

**వాస్తుపురుష నేత్రం తదాహు శ్శిల్పవిశారదా:**
**తస్మాత్తత్కల్పయేచ్ఛిల్పీ యథామానం యథాస్థలమ్ 3**
**వార్స్థలాఖ్యం కేవలం వా కల్పనం తద్ద్విధామతమ్**

వీటిని శిల్ప కోవిదులు వాస్తుపురుషుని నేత్రముగా తెలిపిరి. అందువలన శిల్పి గణము వీటిని ఉచితమానముతో నిర్మాణము చేయవలెను. ఈ చత్వరములు రెండు విధములుగా నిర్మాణము చేయవచ్చును.

(1. వార్ష్ఠలనామము కలది 2. కేవల నామము కలిగినది (మొదటి చత్వరము సూర్యుని వెలుతురు చంద్రుని వెన్నెల, వర్షములు పడునట్లు ఖాళీగానుండును. రెండవది నాట్యమందిరములలో చతురస్ర మండపముల నిర్మాణము కలిగియుండును.)

**చత్వర ప్రమాణము :-**

**సమసూత్రం పార్శ్వసూత్రం కల్పసూత్రమథాపి వా** 4
**ప్రయోజ్య స్థాపయేచ్ఛిల్పీ కల్పనార్హక్షమాక్రియమ్**

వీటిని నిర్మాణములో సమసూత్రము,పార్శ్వ సూత్రము,కల్పసూత్ర పద్ధతిని గ్రహించ వలెను. శిల్పి చత్వర నిర్మాణమునకు లభించు భూమి విషయములోకూడ ఆలోచన చేయవలెను.

**ఏకం ద్వికం త్రికం వాపి నానాసఙ్ఖ్య క్వచిత్థలే** 5
**ద్విహస్తం సార్ధహస్తం వా హస్తం వాపి తదర్ధకమ్**
**అఙ్గణాన్నిమ్నకం తస్య కల్పయేత్సర్వ కల్పనే** 6
**ప్రణాలీ సంయుతం ప్రాయ: సవృతాస్యం ప్రకల్పయేత్**

చత్వరము కొన్నిచోట్ల,ఒకటి,మరికొన్నిచోట్ల రెండు, కొన్ని చోట్ల మూడు, కొన్ని స్థలము లలో అధిక సంఖ్యలో నిర్మాణము చేయవచ్చును.వీటికొరకు రెండు హస్తములు, ఒకటిన్నర హస్తములు, ఒకహస్తము లేక హస్తములో సగము ప్రమాణముతో కల్పన చేయవచ్చును.ఇవి నాలుగు వైపుల జలము బయటకు వెళ్ళుటకు కల్పన చేయవలెను.

**పరితశ్శాలకం వాపి కూటం వాఽఙ్గణ కల్పనమ్** 7
**స్తమ్భ భిత్త్యాదిసూత్రేణ విరుద్ధం కల్పనం మిథ:**
**యోజయేత్సమమానం వా మధ్యవేశాఙ్గణం క్వచిత్** 8

వీటికి ఒకవైపున భవనము, శిఖరము,లేక ప్రాంగణములను నిర్మించ వచ్చును. స్తంభము భిత్త్యాదులను (గోడలు)సూత్ర విరుద్ధముగా నిర్మాణము చేయరాదు. సమాన మానముతో నిర్మించవలెను. అక్కడక్కడ మధ్యభాగములో ప్రాంగణ(ముంగిలి) నిర్మాణము చేయవచ్చును.

**వార్ష్ఠలే కల్పనే నానారూపే భాగవిరాజితే**
**కరపట్టికయోపేతం శృఙ్ఖలాన్వితమేవ వా** 9
**ఫలకావృతభాగం వా సరన్ధ్రం వా క్వచిన్నతమ్**

వార్ష్ఠలనామక చత్వరములు అనేక రూపములలో విభాగములతో కరపట్టికా యుక్తముగా శృంఖలాయుక్తముగా నిర్మాణము చేయవచ్చును. కొందరి మతమున నుసరించి ఫలకములతో ఆవరింపబడి నిర్మాణముండును. అవి రంధ్రయుక్తముగా నిర్మింపబడును.

**అఙ్గణస్తమ్భసంయుక్తమథవా స్తమ్భకల్పనమ్** 10

**స్తమ్భనేత్రం ద్వారనేత్రం ముఖనేత్రం క్రమాన్నయేత్**
**కేవలం గ్రామనిర్మాణేష్విదమాహుర్మనీషిణ: 11**

చత్వర ప్రాంగణములను స్తంభయుక్తముగా నిర్మాణము చేయవచ్చును. స్తంభనేత్రము,ముఖనేత్రము క్రమముగా నిర్మించవలెను. ఈ విధముగా కేవల చత్వరములను గ్రామ నిర్మాణములో కల్పన చేయవచ్చునని శాస్త్రవిదుల వచనము.

**శావలోర్ధ్వభాగాద్వా భౌమస్యోర్ధ్వతలాదపి**
**నానావరణికస్థానాజ్జలా పాతం ప్రకల్పయేత్ 12**

శావల (విశిష్ట గృహనిర్మాణము) గృహపైభాగములో ఊర్ధ్వస్థల సహితముగా అనేక ఆవరణ స్థలములు, జలము పడుటకు తగిన స్థలము – ఈవిధముగా మూడు విధములైన చత్వరభాగములు రెండు మూడు సలిలపాత(నీరుపడు) స్థానముల నిర్మాణము చేయవలెను.

**పాతే ఘనం శిలం వాపి తన్మయం వా సుధేష్టకమ్**
**ముఖసోపాన సంయుక్తం ముఖపట్టాదిభూషితమ్ 13**

నీరుపైనుండి క్రిందికి పడు ప్రదేశములో గట్టిదైన శిలను లేక ఇటుకుల నిర్మాణము చేయవలెను. దానిపైభాగము సోపానములతో నిర్మింపబడు ముఖపట్టాదులతో సుందరముగా నేర్పాటు చేయవలెను.

**ప్రాన్తభాగే శిలాస్థాప్యా సాధిష్ఠానాऽథ కేవలా**
**మధ్యవేదికల్పనం వా ప్రాన్తే వా తత్ప్రకల్పనమ్ 14**

చత్వరముల చివరిభాగములో శిలలను స్థాపన చేయవలెను. వీటికొరకు అధిష్ఠానమును చత్వరమధ్య భాగములో వేదికను నిర్మించవలెను.

**ఏక – ద్వి – త్ర్యాది నిర్మాణయోగ్యం సర్వత్ర కారయేత్**
**కల్పనఙ్కల్పయేద్యుక్త్యా వీథీమానప్రమాణకమ్ 15**

ఉచితమైన విధముగా ఒకటి రెండు మూడు నిర్మాణములు సర్వత్ర చేయవలెను. వీధి ప్రమాణము ననుసరించి తగు విధముగా చత్వర నిర్మాణముల కల్పన చేయవలెను.

**గేహవ్యాసార్ధభాగం వా తదర్ధం వా తదర్ధకమ్**
**మధ్యభాగస్థలోపేతం తిర్యగ్భాగస్థలాన్వితమ్ 16**

గృహవ్యాసార్ధములో సగము లేక దానిలో సగము లేక ఆసగములో సగము భాగమును మధ్యస్థలములో చేయవలెను. దీనికి వేరైన విధముగా కూడ స్థలమును గ్రహించవచ్చును.

**క్షుద్రచత్వర నిర్మాణం భౌమయోగ్యం ప్రకల్పయేత్**
**ద్వారకల్పస్తమ్భకల్ప భిత్తికల్పాది హీనకమ్ 17**

స్థలమునకు యోగ్యమైన ఉచితమైన ప్రమాణములో చత్వరమును నిర్మించవలెను.

అవసరమైన విధముగా ద్వారములు స్తంభములు, బిత్తిల నిర్మాణమును సాధ్య మైనంత వరకు చిన్నవిగా చేయవలెను.

**కూప కల్పవిహీనఞ్చ సమసూత్ర ప్రసారకమ్**
**న్యూనాతిరేక హీనఞ్చ కల్పయేత్స్థల మానవిత్ 18**

కూపకల్పన చేయకుండ చత్వరమును సమసూత్రముగా నిర్మాణము చేయవలెను. స్థల ప్రమాణము తెలిసిన విజ్ఞులైన శిల్పులు దీనిలో న్యూనాధికముల (తక్కువ ఎక్కువ) నుంచరాదు.

**దశభాగాదష్టభాగం షడ్భాగఞ్చతురంశకమ్**
**లతాపుష్పాది చిత్రాఢ్యం శ్లక్ష్ణభూతలభాసురమ్ 19**

మధ్యస్థలములో సామాన్యముగా పది,ఎనిమిది,ఆరు,నాలుగు భాగములుగా ఉత్తరో త్తరముగా తక్కువ ప్రమాణములతో చత్వరములకు లతాపుష్పాది అలంకరణలు చేయవలెను. భూతల ప్రమాణమును నున్నగా నుండునట్లు చేయవలెను.

**స్తమ్భాన్ధారికయుక్తం వా పటల్యాదియుతం క్వచిత్**
**స్థాపయేత్కల్పనాన్తే వా చత్వరస్య ప్రకల్పనమ్ 20**

ఇదే విధముగా స్తంభములు అంధారికలు, పైకప్పులను నిర్మించవచ్చును. ఈ విధముగా స్థాపత్య విధానముతో చత్వర నిర్మాణము చేయవలెను.

**చత్వర లక్షణ కథన నామక అరవదవ అధ్యాయము సమాప్తము**

## 61. సంధి బంధన కథననామక ఏకషష్టితమాధ్యాయము

**సన్ధిబన్ధస్తు సర్వత్ర కల్పదార్వాయ కల్పతే**
**తద్వినా విఫలం కర్మ సుఖఞ్చ న భవేద్ధ్రువమ్ 1**

(ఈ అధ్యాయములో భవననిర్మాణములో కఱ్ఱనుపయోగించునపుడు దాని సంధి కార్యమును గూర్చి తెలుపబడుతున్నది.) భవననిర్మాణములో సంధి బంధములు చాల దృఢముగానుండునట్లు నిర్మాణము చేయవలెను. ఆవిధముగా నిర్మించని యెడల సమస్త కార్యము విఫలమొందును. సుఖము కలుగదు. ఇది సత్యము.

**తస్మాత్తద్యోజయేద్యుక్త్యా స్థాపత్యాజ్ఞానువర్తిన:**
**ఊర్ధ్వమానమధోమానం పార్శ్వమానం ప్రకల్పయేత్ 2**

అందువలన స్థపతి ఆజ్ఞానుసారము తక్షకాదుల (వడ్రంగులు) సంధి బంధములను చాలా జాగ్రత్తగా చేయవలెను.దీనికొరకు మూడు విధములైన ప్రమాణమును మనసులో గ్రహించవలెను. 1.ఊర్ధ్వమానము (ఎత్తుకొలత) 2. అధోమానము (పల్లపు కొలత)

3. పార్శ్వమానము (ప్రక్కలందు కొలత)

**శైలేవ యోజ్యా శైలేష: చేష్టికాన్విష్టికా సుధా**
**దారుకార్యేషు లోహాది: దృఢసన్ధాయ నిశ్చిత: 3**

శిలతో సంధి బంధమును శిలతోనే చేయవలెనని సామాన్య నియమము. ఇటుకలను ఇటుకలతోనే కలుపలెను. ఈ కార్యమునకు సున్నమునుపయోగించవలెను. దారువులను పరస్పరము కలుపవలెనన్న లోహపు మేకులనుపయోగించి సంధులను దృఢముగా చేయవలెను.

**తస్మాద్యుక్త్యా యథామానం యథాయోగం ప్రకల్పయేత్**
**టఙ్కాదిశ్లక్ష్ణితే యోజ్యమన్యథా విఫలం భవేత్ 4**

ప్రమాణముననుసరించి యథాయోగ్యముగా కల్పన చేయవలెను. దారువులకు టంకాదులనుపయోగించి రంధ్రములను చేసి సంయోజన(జోడించి) కార్యము చేయవలెను. లేనియెడల సంధికార్యము విఫలమగును.

**కాష్ఠముల కీలసంయోజనము :-**

**అఙ్గులాద్దశకం వాపి నవక స్త్వష్టకన్తువా**
**స్థల క్రమాత్కీలమానం యోజనీయం విచక్షణై: 5**
**నాతిరన్ధ్రం నాతిహీనం న చ వ్యక్తికరం మతమ్**
**దారు కార్యేషు సర్వేషు క్రియాశైలీ ప్రకీర్తితా 6**

దారువుల సంధులను కలుపుటకు పది,తొమ్మిది,ఎనిమిది అంగుళముల ప్రమాణముతో స్థలము ననుసరించి మేకుల నుపయోగించి శిల్పకోవిదులు సంధి కార్యమును చేయవలెను.సంధికార్యములో పెద్దది, చిన్నది లేక సంపూర్ణమైన రంధ్రమును చేయరాదు. అవసరమై నంత వరకు రంధ్రము నేర్పరచి సంధికార్యమును చేయవలెనని తెల్పెను.

**ఇష్టికాదుల సంయోజనము :-**

**వ్యత్యాసక్రమతో యోజ్యా ఇష్టికాది ప్రకల్పనే**
**సుధాలోపో మధ్యభాగే దార్ఢ్యాయ పరికల్పనే 7**

ఇటుకులతో గోడను నిర్మించవలెనన్న వాటిని వ్యత్యాస క్రమములో (రెండు ఇటుకులపై ఒకఇటుక క్రమములో) సున్నము నుపయోగించి ఇటుకులను జోడించ వలెను.వీటిమధ్య భాగములను సున్నముతో దృఢముగా నుండునట్లు చేయవలెను.

**సిన్దూరమేలనం వాపి శిలాచూర్ణాదిపిష్టికా**
**వజ్రబన్ధోఽథవా కార్యస్సేతు దుర్గాదిషు స్థిర: 8**

బలముగా నుండుటకు సున్నముతో తయారుచేయవలెను. దానిలో సిందూరమును లేక ఇసుకను కలిపి అడుసువలె చేసి నిర్మాణములో నుపయోగించవలెను. ఏదైన

వంతెన దుర్గాదులు స్థిరముగా నుండుటకు వజ్రలేప ప్రయోగము శుభమైనదిగా తెలుపబడెను. ( వివిధ పదార్థముల కలయికతో వజ్రలేపము చేయువిధానము విష్ణు పురాణములో తెలుపబడినది)

**దారు సంయోజనమునకు కీలప్రయోగము :-**

**దారుమేలనకం వాపి లోహకీలస్య మేలనమ్**
**ద్వారాణామపి కుడ్యానాం గవాక్షాణాఞ్చ మేలనే 9**
**స్తమ్భమేలనేవాపి తూలదార్వాది మేలనే**
**సోపానమేలనే ష్వేవమధిష్ఠానాది మేలనే 10**
**సన్ధిక్రియా ప్రకర్తవ్యా యుక్త్యా దార్ఢ్యాయశిల్పిభి:**

వేరువేరు దారు ఖండములను మేకుల సహాయముతో జోడించుట చేయవలెను. ద్వారములు,గోడలు,గవాక్షములు, స్తంభములు, తూల(వృక్షవిశేషము) దారువు, సోపానములు, అధిష్ఠానములను సంయోజన చేయుటకు శిల్పులు సంధి క్రియను యుక్తి యుక్తముగా దృఢముగా నుండునట్లు చేయవలెను.

**ప్రాకారాణాం గోపురాణాం దుర్గాణామపి కల్పనే 11**
**పరిఖా కల్పనేష్వేవం వాపీ - కూపాది కల్పనే**
**భూమికా కల్పనేష్వేవం పట్టికాది ప్రకల్పనే 12**
**సన్ధిక్రియా కల్పయోగాత్కాల యోగాత్స్వచిత్థిరా**

ప్రాకారములు, గోపురములు దుర్గముల పరిఖలు వాపీకూప తటాకములు, వివిధ అంతస్తులను పట్టికాదులను నిర్మించుటకు సంధికార్యమును చేయవలెను. ఈ కార్యము నకు ఋతుకాలమును కూడ చూడవలెను. అనుకూల సమయములో స్థిరముగా దృఢముగా నుండునట్లు నిర్మాణము చేయవలెను.

**కరనిమ్నం భూమినిమ్నం కుమ్భనిమ్నం క్వచిన్మతమ్ 13**
**ఖజ్గనిమ్నం మహానిమ్నం నిమ్నం నానావిధం క్వచిత్**
**కల్పనార్థం ప్రకర్తవ్యం శైలదార్విష్టికాస్వపి 14**

ఈ సంధులకు కరనిమ్నము,భూమినిమ్నము,కుంభనిమ్నము,ఖంగనిమ్నము, మహా నిమ్నము, కొన్నిచోట్ల అనేకవిధములైన నిమ్నములు - ఈవిధులతో శిలాకాష్ఠ ఇష్టికల నిర్మాణమును చేయవలెను.

**భిత్తి ప్రవేశనం వాపి శిలాయాఞ్చ ప్రవేశనమ్**
**లోహపట్ట ప్రవేశం వా దారుకార్యస్య దైర్ఘ్యకమ్ 15**
**రథేషుశకటష్వేవం యానేషు శిబికాసు చ**
**డోలాస్వన్యేషు నిర్మాణేష్వేవం కాలప్రయోజనమ్ 16**

భిత్తిప్రవేశము (గోడద్వారము) లేక శిలాద్వారము లోహాది పట్టికలతో నిర్మించు

ద్వారము, దారువుతో నిర్మించు ద్వారము,పొడవుగా నిర్మించబడునది. రథము, బండి, వాహనము, పల్లకి డోలాదుల నిర్మాణములో కీలలనుపయోగింతురు.

**వర్ణసంయోగతో వాపి తక్షణాచ్ఛలక్ష్ణకార్యత:**
**తత్థలం కారయేద్ధృహ్యం ధనకల్పనభాసురమ్ 17**

సంధి కార్యములు చేసినపుడు రంగులనుపయోగించి చేయవలెను. ఆస్థలములో రంగులను వేసిన సంధికార్యములు కనపడకుండునట్లుగా సుందరముగా నుండవలెను.

**నానాభౌమక్రియాస్వేవం మణ్టపాదిక్రియాస్వపి**
**నావాఙ్ముఖా నోర్ధ్వముఖా ధృష్టిదోష వివర్జితా**
**యుక్తా సన్ధిక్రియా యోజ్యా యథామానం యథాబలమ్ 18**

భవనములు వివిధ భూములలో నిర్మించు మండపములు నిమ్నముఖముగా లేక ఊర్ధ్వముఖముగా నుండు విధముగా వాటిసంయోజనము చేయవలెను.దృష్టిదోషము నుండి రక్షణ పొందవలెను. సంధికార్యమును సరియైన ప్రమాణము ననుసరించి చేయవలెను.

**సంధి బంధన లక్షణ కథననామక అరువది ఒకటవ అధ్యాయము సమాప్తము**

## 62. సర్వ విధావరణ లక్షణ కథననామక ద్విషష్టితమాధ్యాయము

**యథా వస్త్రేణ శోభాది: ప్రకృతీనాం ప్రయోజనే**
**తథా వరణకేనైవ నిర్మాణస్య మహత్ఫలమ్ 1**
**ఆయ – వ్యయసమాయుక్తం తదావరణముత్తమమ్**

(ఈ అధ్యాయములో భవనములకు అన్ని విధములైన ఆచ్ఛాదనము (కప్పటముపై కప్పు) వాటి ఉపయోగముల గూర్చి తెలియజేయబడుతున్నది.) వస్త్రములనుపయోగించు టవలన వస్తువులకు సౌందర్యము సమకూరునట్లు అనేకమైన ఆవరణము (కప్పటము)లతో వాస్తు భవనములకు శోభచేకూరును. ఆవరణమును గృహపిండము యొక్క ఆయవ్యయము లను సమానముగా భావించి కల్పన చేసిన ఉత్తమమగును.

**మతేన మణ్డపే వాపి గృహే వా భవనేఽపి వా 2**
**శాలాసు వా గోపురేషు నానానిర్మాణ భూమిషు**
**దుర్గాణాం కల్పనే వాపి ప్రాకారాది ప్రకల్పనే 3**
**దైవేషు కల్పనేష్వేవం శైలమాచ్ఛదనం మతం**
**కల్పనార్హం ప్రకర్తవ్యం ఘణమాచ్ఛాదనం శుభమ్ 4**

మఠములు,మండపములు,గృహములు,భవనములు,శాలలు,గోపురములు మున్నగు అనేక నిర్మాణములలో ఎత్తైన ప్రదేశములు,దుర్గములు, ప్రాకారములు, దేవప్రాసాదములకు పాషాణముతో ఆచ్ఛాదనము (కప్పటము) చేయవలెను. సుందరమైన కల్పనతో దట్టముగా ఆచ్ఛాదనము చేసిన శుభము కలుగును.

**శైవ శావలకం మిశ్రం యోజయేత్కల్పనార్థకమ్**
**పర్ణాద్యావణం యోజ్యముట జాదిషు కీర్తితమ్ 5**

మూడు విధములైన ఆచ్ఛాదనములున్నవి. 1. శైలావరణము 2.శావలకా వరణము 3.మిశ్రితా వరణము.వీటితోపాటు పర్ణము(ఆకులు)లతో గడ్డితో గృహములను కప్పవచ్చును.

**నవీకుర్యాద్గృహపతి: కృత్తికాస్థే దివాకరే**
**దీపారోపం ప్రకుర్వీత చిత్రాదీంశ్చ యథాక్రమమ్ 6**
**దేవప్రాసాదాత్సుఖభాఙ్మోదతే భువి నిత్యశ:**

సూర్యుడు కృత్తికా నక్షత్రములో నున్నప్పుడు (తరుచుగా కృత్తిక ప్రథమ చరణము చైత్రమాసములో మిగిలిన చరణములు వైశాఖమమాసములో నుండును) గృహస్వామి గృహమునకు పైకప్పును వేయవలెను. ఈ సమయములో చిత్రాది నిర్మాణములను పరంప రానుగతముగా చేయవలెను. దీనివలన దేవునికృప,నిత్యము సుఖసంతోషములు కలుగును.

**త్రివిధం తత్ప్రకర్తవ్యం నిమ్నంసౌధం కరణ్డకమ్ 7**

ఆచ్ఛాదనములు మూడు విధములు 1.నిమ్నము 2.సౌధము 3.కరండకము. గ్రామములలో నిమ్నఆచ్ఛాదనమును గ్రహించవలెను. నగరములలో సౌధ ఆచ్ఛాదనమును, కొన్ని చోట్ల మిశ్రద్రవ్యములతో ఆచ్ఛాదనము చేయవలెను.

**స్పష్టార్థచక్రము :-**

| | |
|---|---|
| నిమ్నావరణము | - ప్రయోజనము |
| శావల నిమ్నావరణము | - గ్రామములోని గృహములకు |
| శిలామయ ఆవరణము | - విభిన్నమైన దేవాలయములకు |
| కారండకము మిశ్రద్రవ్యము | - గోశాల, అశ్వశాల, హస్తిశాలాదులకు |

**యథా చ సలిలస్రావ: ప్రతేదన్తరే గృహే**
**రేఖాసలిలకాణ్డంవా తథా యుక్తివశాన్నయేత్ 9**

లోపలి గృహమునుండి జలము బయటకు వెళ్ళుటకు ఏటవాలుగా జలమార్గము నేర్పాటు చేసి జలమును బయటకు పంపవలెను.

**నాత్యున్నతం నాతినీచమవిరుద్ధం ప్రకల్పయేత్**
**క్రమాన్నిరన్తరం క్లుప్తమన్తర్వేశాదివర్జితమ్ 10**

జలమార్గమును అధికమైన ఎత్తుగాగాని, అధికమైన పల్లముగాగాని నిర్మించరాదు. జలప్రవాహము లోపలిభాగములో నిలబడకుండ బయటికి వెళ్ళునట్లు నిర్మించవలెను.

**మధ్యరన్ధ్రవిహీనఞ్చ చిరకాలాయ కల్పతే**
**క్రియాయోగాత్కాలయోగాద్గోసన్ధిక సమన్వితమ్ 11**

వీటిమధ్యభాగములో ఏవిధమైన రంధ్రములుండకుండ చిరకాలముండునట్లు నిర్మించవలెను. వీటినిర్మాణము చేయువాడు అధిక సమయము వరకు నిలిచి యుండునట్లుగ గోసంధి సహితముగా నిర్మించవలెను.

**ఆచ్ఛాదనం ప్రకర్తవ్యం స్థలమానవశాత్స్థిరమ్**
**కకశాచ్ఛాదనం వాపి ఫలకాచ్ఛాదనం క్వచిత్ 12**

భూస్థల ప్రమాణము ననుసరించి నిర్మాణము చేయవలెను. దీనిలో అప్పుడప్పుడు కకచ్ఛాదనవిధి,ఫలకాచ్ఛాదన విధి ననుసరించి నిర్మాణము చేయవలెను.

**లోహపత్రాచ్ఛాదనం వా నానాచిత్రమనోహరమ్**
**స్థలయోగాత్ప్రకర్తవ్యం తైతలే మానవేఽపి చ 13**

కొన్నిచోట్ల లోహపత్రాచ్ఛాదనముతో పైకప్పును వేయవచ్చును. వాటిలో అనేక విధములైన చిత్రములను నిర్మించవలెను. లభించు స్థితి ననుసరించి మానవులు గృహముల పైకప్పును కల్పించవచ్చును.

**పార్శ్వ కల్పనసంయుక్తం క్వచిత్కీలాన్వితన్తు వా**
**వాతాయనాదియోగ్యం తద్వారాదిస్థల యోగ్యకమ్ 14**

చుట్టుప్రక్కలందు అక్కడక్కడ కీలలనుపయోగించి వాతాయనము (కిటికీ)లు ద్వారములను సంయోజన (కలుపుట) చేయవలెను.

**భిత్తిరక్షణయోగ్యఞ్చ కల్పలక్షణయోగ్యకమ్**
**కల్పయేత్సన్ధి సంయుక్తం నానాపర్వాది సన్ధితమ్ 15**

ఈ ఆచ్ఛాదనము గృహముపై లక్షణ యుక్తముగా చేయుట వలన గోడలకు రక్షణ కలుగును. దీనిలో సంధి ప్రయోగమును చేయుచు అనేక పర్వాదులును కూడ సంయోజనము చేయవచ్చును.

**నానాఙ్గణయుతం వాపి స్రావస్థలసమన్వితమ్**
**శావలకాన్నిశ్చలాంశ్చ స్థాపయేన్నేత్ర మణ్డితాన్ 16**

ఆచ్ఛాదనమును అనేక ప్రాంగణములతో కూడినట్లుగా ప్రవాహమార్గ యుక్తముగా

నిర్మించవలెను. నీటి గొట్టములను నేత్రనాలదములతో సుందరముగా చేయవలెను.

**గ్రన్థితం కీలితం వాపి భౌమస్థానాదిషు క్వచిత్**
**ఆధారాధేయమానేన కల్పనం సర్వయోగ్యకమ్ 17**

పైకప్పును కొలతలతో సరియైన విధముగా కీలలతో ఏర్పాటు చేయవలెను. పైకప్పు లేక అంతస్తుపై ఆధార ఆధేయ విధానముతో యోగ్యమైన విధముగా నిర్మాణము చేయవలెను.

**భిత్తిమానం ప్రకర్తవ్యం ఘట్టనోద్ధట్టనక్షమమ్**
**కలశస్థానఘట్టం వా యోజనీయం యథాక్రమమ్ 18**

భిత్తిప్రమాణమునకు తగిన ఘట్టన అఘట్టన విషయములను తెలిసికొని కలశ స్థానమును నిర్మించవలెను.దీని తర్వాత యథాక్రమములో సంయోజిత కార్యమును చేయవలెను.

**సర్వవిధావరణ లక్షణ కథన నామక అరువది రెండవ అధ్యాయము సమాప్తము**

## 63. లుపాలక్షణ కథననామక త్రిషష్టితమాధ్యాయము

**కథితా శిల్పశాస్త్రజ్ఞైర్లుపా క్షుద్రక్రియాపటీ**
**శిలా – లోహ – సుధా – దారుఖణ్డైర్యోజ్యా విశేషత: 1**

(ఈ అధ్యాయములో లుపా (వాసము, దూలము) లక్షణముల గురించి తెలుపబడు తున్నది.) శిల్పశాస్త్రజ్ఞులు లుపను చిన్న కార్య యుక్తమైన పట్టియగా తెలియజేసిరి. దీనిని శిల,లోహము,చున్నము,దారువు ఖండములతో విశేషరూపములో జోడించి నిర్మించెదరు.

**కీలపిణ్డయుతా ప్రాయ: కల్పపిణ్డాన్వితాఽథవా**
**ద్వ్యఙ్గులా త్ర్యఙ్గులా వాపి చతురఙ్గుల భాగపి 2**
**పఞ్చషట్సప్తాఙ్గులా వా కిష్కుమాన ప్రమాణత:**
**ఏకహస్తా ద్విహస్తాన్తా లుపా సా కథితా క్రమాత్ 3**

వీటిని తరచుగా కీలలతో పిండయుక్తముగా లేక కల్పపిండములతో నిర్మింతురు. రెండు,మూడు,నాలుగు,ఐదు,ఆరు,ఏడు అంగుళముల ప్రమాణముతో పాటు కిష్కు మాన ప్రమాణముతో ఒకహస్తము లేక రెండు హస్తముల ప్రమాణముతో నిర్మాణము చేయుదురు.

## భవనమునందలి అవయములు

1.అధిష్ఠానము, 2. స్తంభము 3. పౌతిక 4. నీవ్ర 5. లుప 6. వలయము 7. కూటము 8. స్థూపిక 9. బంధము 10. క్షుద్రోత్తరము 11. ఫలకము 12. తుల 13. స్తంభపీఠము

1. ప్రతి 2. కపోతము
3. స్తంభము 4. అధిషానము

1. ఉత్తరము 2. లుప
3.వల 4.కూటము

లుపాపట్టికా క్రియ :-

గన్ధర్వముఖయుక్తా వా లతాపుష్పక్రియాన్వితా
సమక్రియా దోషహీనా సర్వతోభాగభాజ్ముఖే 4

లుపలను సుందరముగా చిత్రించవలెను. సుందరముగా చేయుటకు గంధర్వ ముఖము గలది,లతాపుష్ప లతలతో కూడినది సమానమైన క్రియలతో అన్నిభాగములలో దోషరహితముగా నుండునట్లు నిర్మించవలెను.

చతుర్భాగస్థితా వాపి క్వచిత్ప్రాసాదభూమిషు
క్షుద్రపట్టయుతా వాపి జలపట్టాన్వితా క్వచిత్ 5

ప్రాసాద స్థలములో నాలుగు భాగములుగా చేయవలెను. వాటిపై చిన్నచిన్న పట్టికలతో కూడియుండినట్లుగా అక్కడక్కడ జలపట్టికలను నిర్మించవలెను.

వారకాన్తయుతా వాపి యుక్తా మకరతోరణై:
ముఖ్యరేఖాకవచితా మహానాసాన్వితా క్వచిత్ 6

వారకాంతలు సుందరమైన యువతుల చిత్రములు అక్కడక్కడ మకర (మొసలి) చిత్రములు,తోరణములు కొన్ని ముఖ్య రేఖాంకనములు, కొన్నిచోట్ల మహా నాసాన్విత ముగా చేయవచ్చును.

తోరణైర్జాలకైర్నీడై: క్షుద్రకోణైశ్చ సంయుతా
సుధాలేపితకా వాపి ఫలకాఘటితాథ వా 7

తోరణములలో జాలీలలో నీడలలో లోపలి విశ్రాంతి స్థలములలో చిన్నచిన్న కోణములలో చున్నముతో చేసిన పట్టికలతో నిర్మించవచ్చును.

నానాప్రమాణలసితా యోజనీయా క్రియార్థకా
క్షుద్రావరణమానేన క్వచిద్యోజ్యా లుపా మతా 8

వీటిని వివిధ విధములైన ప్రమాణములతో ఆవశ్యకత ననుసరించి నిర్మించవచ్చును. గృహములో చిన్న ఆవరణలో లేక పైకప్పు భాగములో లుపలను అక్కడక్కడ శిల్పి నిర్మించవలెనని తెలిపెను.

విమానే శిఖరప్రాన్తే మణ్డపాన్తే వరాటకే
గోపురద్వార వలభీప్రాన్తే వా పాదకాన్తకే 9
ద్వారచిత్ర ప్రతోల్యాం వా చూలీహర్మ్య ప్రతోలిషు
సభాశిఖరభాగాన్తే గృహద్వారాన్తికే తథా 10
వేదికాప్రాన్త భాగే వా పీఠాద్యన్తస్థలే తథా
శాలాద్వారోపరిప్రాన్తే భౌమప్రాన్తే తథైవ చ 11
ఖలూరికాప్రాన్తభాగే వీథికాప్రాన్తభాగినే
స్థూపికాకల్పనే వాపి వలభీకల్పనే తథా 12

**సేతుసేనప్రాన్తేభాగే గోపానస్యాదికే స్థలే**
**ఆయవ్యయసమోపేతా నానామాన ప్రకల్పనే** 13

(లుపలు ఎక్కడ సంయోజన (జోడించుట)మగునో తెలుపబడుతున్నది.) మందిరముల శిఖర ప్రాంతములో మండప శీర్షాంతములో వరాటక నామము కలిగిన స్తంభముల ప్రాంతభాగములో, గోపురములు, ద్వారములు, వలభి (కఱ్ఱతో చేసిన మిద్దె) ప్రక్కలందు, ద్వార చిత్రరూపములో, ప్రతోలిపై (నగరద్వారము)చూలిపై భవన ద్వారముపై, సభాభవనముల శిఖరభాగాంత భాగములో, గృహద్వారముల చివరలో, వేదిక ప్రక్కలందు, పీఠాదులకు చివరిలో, శాలాద్వారములపై అంతస్తు చివరిలో ఖలూరికలో (ప్రహరిపైకప్పు) వీధిప్రాంత భాగములో, స్థూపికా నిర్మాణములో వలభి (ఏటవాలు మిద్దె) నిర్మాణములో, సేతునేత్రప్రాంతభాగములో గోపాన స్థానము లతో ఆయవ్యయములను సమానరూపములో గుణించి నానావిధములైన ప్రమాణము లతో లుపల సంయోజనము చేయవలెను.

**ద్విముఖా త్రిముఖావాపి తక్షణాద్వర్ధనాదపి**
**సంయోజ్యా చ వియోజ్యా చ సంయోజ్యా దైవకల్పనే**
**మానవే కల్పనేవాపి దారికా శిల్పిభి: క్రమాత్** 14

రెండు ముఖములు, మూడుముఖములుగా తక్షణకర్తల ద్వారా వృద్ధికలుగుటకు లుపల సంయోజనముచేయవలెను. దేవమందిరములలో మానవ భవనములో కఱ్ఱతో లుపల నిర్మాణము యథామానముతో యథాక్రమముగా శిల్పులు చేయవలెను.

**లుపా లక్షణ కథననామక అరువదిమూడవ అధ్యాయము సమాప్తము**

## 64. సకలవిధ స్తంభ లక్షణకథననామక చతుష్షష్టితమాధ్యాయము

**నిర్మాణస్య యథా భూమిరాధారసమ్ప్రకీర్తిత:**
**తథా తస్యాధారమాహు: పాదం శిల్పవిశారదా:** 1

(స్తంభముల స్వరూప లక్షణములు తెలుపబడుతున్నవి) ఏవాస్తు నిర్మాణములోనైన భూమి ఆధార భూతమగును. అదేవిధముగా స్తంభములు భవనములకాధారములని శిల్పవిదులు తెలిపిరి.

**సౌకర్యఞ్చ సుఖం శోభాలాభ: పాదప్రకల్పనాత్**
**తస్మాత్తత్కల్పయేచ్ఛిల్పీ శిలాలోహద్రుమేష్టకై:** 2
**ఖాతపీఠవిభాగేన ద్వివిధం తదుదాహృతమ్**

స్తంభముల నిర్మాణము శోభ కొరకు, సుఖము కలుగుటకు లాభము కలుగుటకు

చేయబడును. అందువలన శిల్పి స్తంభ నిర్మాణమును ఆవశ్యకతననుసరించిపాషాణము, లోహము,దారువు, ఇటికలతో చేయవలెను. ఈ స్తంభపీఠము విభాగానుసారము రెండు విధములుగా తెలుపబడెను. (సామాన్యముగా నదిపై కట్టువంతెన, జలాశయముపై నిర్మించు సేతువు,జలాశయము, దుర్గము, దేవాలయము, మండపము, మానవ గృహములలో నిర్మాణము ననుసరించి ఆధారము కొరకు స్తంభముల స్థాపన చేయబడును. ఈస్తంభ నిర్మాణములు రెండు విధములు

**1. ఖాత స్తంభము 2. పీఠ స్తంభము**

**దేవకాన్త బ్రహ్మకాన్త మిన్ద్రకాన్తమథాపి వా** **3**
**విష్ణుకాన్త స్కన్దకాన్తం సోమకాన్తమితి క్రమాత్**
**వర్తులం చతురశ్రఞ్చ షడశ్రస్త్వష్టపట్టికమ్** **4**
**ద్వాదశాశ్రం షోడశాశ్రం పాదకల్పం విదుర్బుధా:**
**పుర: పశ్చాత్సర్వతో వా కల్పస్తమ్భ ప్రకల్పనమ్** **5**

వివిధ విధములైన స్తంభములు 1.దేవకాంతము 2.బ్రహ్మకాంతము 3. ఇంద్రకాంతము 4.విష్ణుకాంతము 5.స్కందకాంతము 6.సోమకాంతము ఇవి క్రమమముగా వర్తులాకారము, చతురస్రము, షడ్భుజి, అష్టభుజి, ద్వాదశభుజి, షోడశ భుజులతో నుండునని విద్వాంసులు తెలిపిరి. వీటిని వాస్తులో ముందు వెనుకలుగ నిర్మాణము చేయవచ్చును.

స్పష్టార్థ చక్రము

| క్రమసంఖ్య | ఆకారము | స్తంభనామము |
|---|---|---|
| 1 | వర్తులము | దేవకాంత స్తంభము |
| 2 | చతురశ్రము | బ్రహ్మ కాంత స్తంభము |
| 3 | షడశ్రము | ఇంద్ర కాంత స్తంభము |
| 4 | అష్టాశ్రము | విష్ణు కాంత స్తంభము |
| 5 | ద్వాదశాశ్రము | స్కంద కాంత స్తంభము |
| 6 | షోడశాశ్రము | సోమ కాంత స్తంభము |

**యుగ్మాదియుగ్మ సజ్కీర్ణోపస్తమ్భాదిప్రకల్పనమ్**
**సుప్రతీకాన్తకం సూర్యకాన్తం బ్రాహ్మణకాన్తకమ్** **6**
**కైలాసమేరుకం కాన్తం తథా నన్దీశకాన్తకమ్**
**ఇతి ద్వాదశభేదేన స్తమ్భానాం కల్పనం మతమ్** **7**

రెండు స్తంభములు లేక రెండు స్తంభములు కలిసి యుండు ఉపస్తంభముల నిర్మాణములో క్రమమముగా 7. సుప్రతీకాంతము 8.సూర్యకాంతము 9. బ్రాహ్మణ

కాంతము 10. కైలాస కాంతము 11.మేరుకాంతము 12.నందికాంతములను కల్పన చేయవచ్చును. ఈ విధముగా పన్నెండు స్తంభ భేదములు తెలుపబడినవి.

**స్పష్టార్థ చక్రము**

| క్రమసంఖ్య | ఆకారము | స్తంభ నామము |
|---|---|---|
| 7 | ముందు ఒకే ఉప స్తంభము | సుప్రతి కాంత స్తంభము |
| 8 | ముందువైపు సవ్య అపసవ్య స్తంభము | సూర్యకాంత స్తంభము |
| 9 | మధ్యలో నాలుగు దిక్కులలో | బ్రాహ్మణ కాంత స్తంభము |
| 10 | రెండేసి రూపములలో స్థాపనము | కైలాస కాంత స్తంభము |
| 11 | యుగ్మరూపములో రెండేసి | మేరు కాంత స్తంభము |
| 12 | రెండు స్తంభములు చతుష్పాది శృంఖలము | నంది కాంత స్తంభము |

**విభజేన్మాన విచ్ఛిల్పీ యోజయేత్థల యోగ్యకమ్**
**ద్విభాగం వా త్రిభాగం వా చతుర్భాగ మథాపి వా** **8**
**పఞ్చభాగఞ్చ షడ్భాగం సప్తభాగం క్వచిత్థలే**
**అష్టభాగ క్రమాత్సర్వముత్సేధం సూత్రమానితే** **9**

శిల్పిగణము ఈ స్తంభముల ప్రమాణములను ఆవశ్యకతానుసారముగా యోగ్యమగు విధముగా విభజించవలెను.వాటిని రెండు మూడు నాలుగు ఐదు ఆరు ఏడు కొన్నిచోట్ల ఎనిమిది భాగములుగా విభజించవలెను. అన్నింటి ఎత్తును సూత్ర ప్రమాణానుసారము నిర్ధారణ చేయవలెను.

**జన్మ నిక్షేప పద్వాది కల్పనం కల్పయేత్క్రమాత్**
**మూలే మధ్యే మౌలిభాగేపట్టం వా యోజయేత్క్రమాత్** **10**

స్తంభములను జన్మభాగము, నిక్షేపము పద్మాదికల్పనము క్రమముగా చేయవలెను. వీటిలో క్రమముగా 1.మూలము 2.మధ్యభాగము 3. శిఖరభాగములను నిర్మాణము చేయవలెను.

**పిణ్డితాయం కరాగ్రం వా తక్షయేద్వా క్వచిత్థలే**
**కమలం రేఖికాం కర్ణనాలం మధ్యతలం తథా** **11**

పిండితాయభాగములో (మూలభాగములో) ఒకహస్తము వరకు తక్షణ కార్యమును చేయవలెను. మధ్యభాగములో కమలముల పంక్తులు కర్ణనాళములను నిర్మించవలెను.

**వ్రతేరుపరి పద్మఞ్చ చిత్రఖణ్డం కపోతికమ్**
**గజవాజనముఖ్యఞ్చ యథామానం ప్రకల్పయేత్** **12**

ఈవిధముగా వ్రతభాగమునకు పైభాగములో కపోతికపై చిత్రఖండముల నిర్మాణము చేయవలెను. దీనిలో గజ,అశ్వాదుల ముఖములను కూడ యథామానముతో కల్పన

చేయవచ్చును.

**చక్రవాక స్వరూపం వా హంసరూపమథాపి వా**
**శారికాశుకరూపం వా నానాదేవ స్వరూపకమ్ 13**
**చిత్రతోరణరూపం వా లతాకుసుమ రూపకమ్**
**వ్యాలేభ సింహమకర గజాశ్వాది స్వరూపకమ్ 14**
**భాగేషు పట్టికాభాగేష్వన్యద్యచ్చ మనోహరమ్**
**కల్పనం తత్రప్రకర్తవ్యం నానాటఙ్క క్రియావటై: 15**

స్తంభములపై చక్రవాక హంస జంట చిత్రములను కల్పన చేయవలెను. సారికలు, శుకములు వివిధదేవతల స్వరూపములను నిర్మించవలెను. చిత్ర తోరణములు లతా కుసుమరూపములు వ్యాలము (పాము) ఇభము (ఏనుగు) సింహము మకరము (మొసలి)అశ్వాది చిత్రములను ముఖ్యభాగములలో లేక పట్టికాభాగములలో మనో హరముగా చిత్రించవలెను. వీటితోపాటు స్తంభములపై వివిధ రకములైన చెక్కుడు పనులను చేయవచ్చును.

**ప్రాన్తరేఖా సమాయుక్తం చిత్రపట్టయుతం క్వచిత్**
**పీఠికాం బోధికాం కమ్భం మౌళిభాగక్రియావటమ్ 16**
**నానాచిత్ర సమాయుక్తం చిత్రపోతక సంయుతమ్**
**కల్పనం కల్పయేద్యుక్త్యా క్షేపయేత్త క్షయేత్క్వచిత్ 17**

కొన్నిచోట్ల ప్రాంతరేఖాయుక్తముగా కొన్ని పూర్ణచిత్రపట రూపములో కల్పన చేయవలెను.స్తంభపీఠిక,బోధిక,కుంభము శిఖరభాగములలో నానావిధములైన చిత్రముల రచన చేయవలెను. వీటికొరకు ఆవశ్యకతానుసారము ప్రయత్న పూర్వకముగా చిత్రముల ఆకారములు సుందరముగా వచ్చుటకు ప్రయత్నము చేయవలెను.

**ఉపపాద ప్రమాణేన పఞ్చషాఙ్గులమానత:**
**కిష్కుహస్త ప్రమాణేన చైకహస్త ప్రమాణత: 18**
**పృథక్ తక్షణపద్మఞ్చ సోపపీఠపదక్రియామ్**
**మూలమౌళితలే యోజ్యం మధ్యకార్యం పృథఙ్మతమ్ 19**

ఉపపాద ప్రమాణానుసారము ఐదు,ఆరు అంగుళముల మానముతో లేక కిష్కుహస్త మానముతో ఒకహస్త ప్రమాణముతో తక్షణ(చెక్కుటము)కార్యమును చేయవలెను. పద్మ ఉపపీఠపద కార్యము మూలభాగము మరియు శిఖరము కొరకు చేయవలెను.మధ్య కార్యము వేరే పద్ధతిలో చేయవలెను.

**నోపపదో దారుకల్పే ప్రశస్త: పరికీర్తిత:**
**సమక్రియం న్యూనహీనం కోణష్వధిక కల్పనమ్ 20**
**సమక్రియం వా సర్వత్ర యథాశోభం ప్రకల్పయేత్**

కఱ్ఱతో స్తంభము నిర్మించిన ఉపపాద నిర్మాణము చేయకుండుట ప్రశస్తమని తెలిపెను. దీనితో సమానమైన కార్యమును,కోణములందు అధిక నిర్మాణమును చేయవలెను. సంపూర్ణ కార్యములో సర్వత్ర సమానమైన రూపముతో సుందరముగా కనపడునట్లు నిర్మాణము చేయవలెను.

**సార్వదేశిక భేదేన శైలీభేదేన వాపున: 21**
**శిల్పతక్షణ భేదేన నానాద్రవ్యవినిర్మిత:**
**స్తమ్భకల్పస్సోమపీఠ: కథితశ్శాస్త్ర పారగై: 22**

ఈ కార్యములో మూడు మతములు తెలిసికొనవలెను. 1.దేశానుసార భేదము 2.శైలీగత భేదము 3. శిల్ప తక్షణగత భేదము. వీటిని దృష్టిలో నుంచుకొని అనేక విధములైన ద్రవ్యములతో స్తంభ నిర్మాణము చేయవలెను. ఉపపీఠమును కూడ కల్పన చేయవలెనని విద్వాంసులు తెలిపిరి.

**పుంవృక్షస్తికశ్శాల: శ్రీపర్ణశ్చన్దనశ్శమీ**
**పాదయోగ్యాశ్చిత్రయోగ్యా: సారవన్తశ్చ యే ద్రుమా: 23**

స్తంభ నిర్మాణములో పురుష వృక్షమే సర్వధా ఉచితముగా నుండును. తిలకము, శాలము, శ్రీపర్ణము,చందనము, శమి(జమ్మి) వంటి సారవంతమైన వృక్షముల కఱ్ఱతో స్తంభ నిర్మాణములో చిత్రనిర్మాణ యోగ్యముగా తెలుపబడెను.

**వక్రవ్రణేన హీనా యే వాయూపప్లవవర్జితా:**
**అగ్ని దాహవిహీనా యే శ్మశానవాసవర్జితా 24**
**దేవాలయ విదూరా యే వాల్మీకవాసవర్జితా:**
**దోషహీనా యే తరవస్సారవన్తో మహీరుహా: 25**

వంకరగానున్న సుడులు కలిగిన రంధ్రములు పడిన వాయువు అతివృష్టుల వలన క్రిందపడిన వృక్షములను వదిలిపెట్టవలెను. అగ్నితో కాలిన వృక్షములు స్తంభ నిర్మాణముకు పనికిరావు. శ్మశానములోనున్నవి, దేవాలయములకు దూరముగానున్న పుట్టలతో కూడిన వృక్షములు వర్జితములు. దోషరహితమైన సారవంతమైన వృక్షములు స్తంభ నిర్మాణము నకుపయోగ పడును.

**గవాక్షద్వార డోలాసు తిర్యక్పట్టాది కేచన**
**ఫలకాస్వపి పర్యఙ్కకార్యేష్వాసన కర్మణి 26**
**కవాటాదిక్రియాజాలేష్వపి యోజ్యా: ప్రకీర్తితా:**

అటువంటి దోషరహిత వృక్షములు గవాక్షములు, ద్వారములు, పల్లకీలు, ఫలకములు, మంచములు,ఆసనములు,పీఠములు,కవాటములు,జాలీలు నిర్మాణము చేయుటకు పయోగపడును.

**సౌవర్ణం రాజతం తామ్రం పైత్తలం వా క్వచిత్థలే 27**

**పట్టికం యోజయేద్యుక్త్యా ద్రుమపాట ప్రమాణవిత్**
**చిత్ర సజ్కలనం శస్త మన్యకల్పేషు కీర్తితమ్ 28**

సువర్ణము,వెండి,రాగి,ఇత్తడి,పట్టీలను అక్కడక్కడ దారుఖండములకు ప్రమాణానుసారము జోడించవలెను. వీటిపై వివిధ రకములైన చిత్రములను కల్పన చేయవలెనని తెలిపెను.

**సమసూత్రం సమతలం సమభిత్త్యాది కల్పనమ్**
**ప్రస్తరోత్తరవేశార్థం బహిరన్త: క్రియాన్వితమ్ 29**

ఈ చిత్రాంకనమును సమసూత్రము, సమతల భిత్తిల (గోడ) యందు పరికల్పన చేయవచ్చును. ప్రస్తరము (రాయి)లో ప్రవేశమునకు తగిన విధముగా లోపల బయటి కార్యములను చేయవలెను.

**వలీకోత్తర తులాది యుగ్మమావరణాదికమ్**
**తలపట్టికయా యుక్తం ముఖపట్టయుతన్తు వా 30**

వలీకోత్తరమునకు వస్త్రాదులతో రెండు ఆవరణములను చేయవలెను. తలపట్టిక లేక ముఖపట్టిలతో వీటిని కలుపవచ్చును.

**వ్యాలేభ ముఖయుక్తం వా యక్షాననయుతన్తు వా**
**నానాచిత్ర వలీతాజ్గం శుకహంసాదిరేఖికమ్ 31**

వ్యాలము (పులి) ఏనుగుల ముఖచిత్రములను రచించవచ్చును. యక్షుల ముఖములను కూడ చిత్రించవచ్చును.వివిధ చిత్రముల అంగములు శుకహంసాదుల చిత్రములు నిర్మింప వచ్చును.

**యుగ్మక్రియం దోషహీనం క్వచిదేకక్రియన్తు వా**
**సుధాలేపనకం వాపి శ్లక్ష్ణ కం వా క్వచిత్థలే 32**

ఈ నిర్మాణములో యుగ్మక్రియను దోషరహితముగా చేయవలెను. కొన్ని చోట్ల ఏకక్రియా పద్ధతినుపయోగించవచ్చును.సున్నపు లేపనముతో నునపుగాచేసి సుందరముగా చేయవచ్చును.

**యథావిభత: కార్యం స్తమ్భకల్పనమీరితమ్**
**శుభకాలేఽ లజ్కృతానాం పాదానాం స్థాపనం శుభమ్ 33**

ఈ విధముగా సాధన సంపత్తి సామర్థ్యము ననుసరించి స్తంభ నిర్మాణమును చేయవలెను.శుభసమయములో వీటికి అలంకరణలు చేసి స్థాపనచేయుట వలనశుభము కలుగును.

**స్థపతిబ్రాహ్మణానాఞ్చ తోషణం మాననం గవామ్**
**కన్యకాగీతికం చాపి శుభదం పరికీర్తితమ్ 34**

ఈ సమయములో బ్రాహ్మణులకు యథోచితముగా సన్మానము చేసి గోవులను దానమిచ్చి వారిని తృప్తి పరచవలెను. కన్యలు పాడిన గీతములు ఈ సమయములో శుభ దాయకమగునని తెలుపబడెను.

**స్తంభ లక్షణకథననామక అరువది నాల్గవ అధ్యాయము సమాప్తము**

## 65. ధాన్యగృహ లక్షణ కథననామక పంచషష్టితమాధ్యాయము

**దేవానాం భూమిపాలానాం బ్రాహ్మణానాం విశేషత:**
**వైశ్యానాం సర్వవర్ణానాం ధాన్యాశాలా శుభప్రదా** 1
**తస్మాత్తాం సర్వయత్నేన స్థాపయేల్లక్షణాన్వితామ్**

(ఈ అధ్యాయములో ధాన్యాశాలా లక్షణము తెలియజేయబడుతున్నది.) దేవాలయములకు రాజులకు బ్రాహ్మణులకు,వైశ్యులకు విశేషించి సర్వవర్ణములవారికి ధాన్యశాల శుభ మును కలిగించును. అందువలన శుభ లక్షణముతో కూడిన ధాన్యశాల నిర్మాణము చేయవలెను.

**దేవాగారేషు వాయవ్యామైశాన్యాం వా విశేషత:** 2
**భూపాలభవనై స్థాప్యా కౌబేర్యాం సాలకాన్తరే**
**శోషే వాథు మృగరోగే శాలాన్తే మానవే క్వచిత్** 3

దేవాలయములలో ధాన్యశాలను విశేషించి వాయవ్య ఈశాన్య కోణములలో నిర్మించవలెను. రాజభవనములకు ఉత్తరదిశలో భవనము లోపలగాని లేక సమీపమున గాని స్థాపించవలెను.మిగిలినవారి గృహములలో వాస్తు పదన్యాసాను సారము శోష, మృగ లేక రోగపదములలో శాలాంతములో నిర్మించవలెను.

**చత్వారాద్వితయాన్తే వా క్వచిదన్తర్బహిర్మతా**
**చతురశ్రం వ్యాసయుతం కల్పనం క్షేమదం నృణామ్** 4

రెండుచత్వరముల మధ్యలో. కొన్నిచోట్ల లోపల,కొన్నింట బయటప్రక్క ధాన్యశాలను నిర్మించవచ్చును. చతురస్రముగా గాని లేక గోళాకారముగా గాని వ్యాసయుతముగా గాని నిర్మించిన రాజులకు శుభము కలుగును.

**పూర్వాననముదగ్వక్త్రమథవా పశ్చిమాననమ్**
**కవాటానాం ద్వయం ప్రాయశ్చతుష్కం క్వచిదీరితమ్** 5

దీనిని పూర్వాభిముఖము, ఉత్తరాభిముఖము లేక పశ్చిమాభిముఖముగా నిర్మించవలెను. దీనికి రెండు రెక్కలున్న ద్వారముండవలెను.

**భిన్నప్రమాణ భేదేన క్వచిత్షడ్కం తథాష్టకమ్**
**అధ: పట్టసమోపేతం ఘనపట్టాభూషితమ్** 6

భిన్నమైన ప్రమాణముల (కొలతలు)తో కొన్నింట ఆరు, ఎనిమిది, రెక్కల ద్వారము లనుంచవచ్చును. అద: పట్టముతో కూడియుండునట్లు ఘనపట్టముతో సుందరముగా చేయవలెను.

**గోరూపం దేవతారూపం కౌబేరం రూపమేవ వా**

**ధాన్యదేవీరూపయుక్తం తత్కల్పనముదీరితమ్** 7

ధాన్యశాల గోరూపము దేవతారూపము కుబేరరూపములో కల్పన చేయవచ్చును. ఈ విధముగా ధాన్యదేవీరూపములో కూడ నిర్మించవచ్చును.

**ద్వారద్వయయుతం ద్వారత్రయయుక్తం క్వచిత్**
**పరిక్రమాదూర్ధ్వభాగం క్వచిద్భూమే రథస్థితమ్** 8

రెండు ద్వారములు, కొన్నింట మూడు ద్వారములతో ధాన్యశాలను నిర్మించవచ్చును. కూట (శిఖరము) కల్పన చేయవలెను. కొన్నిచోట్ల క్రిందిభాగములో కూడ ద్వారమును నిర్మించవచ్చును.

**సోపానసహితం వాపి సౌధశాలావలకాన్వితమ్**
**కూటకల్పన యుక్తం వా శాలాకల్పన రూపకమ్** 9

ధాన్యశాల ఎత్తుగానున్న సోపానముల నిర్మాణముతో సౌధ శావలకాన్వితము చేయవలెను. కూట కల్పన చేసి శాలానిర్మాణము చేయవచ్చును.

**స్థలార్థం విభవార్థం వా సదీపస్థానకం మతమ్**
**దృఢభూలమ్బనోపేతం శిలాకుద్యాన్వితన్తు వా**
**ధాన్యశాలా కల్పనం తత్కల్పయేద్వా సపాదకమ్** 10

ధనసామర్థ్యము ననుసరించి లభించు స్థలములో ధాన్యశాలను నిర్మించవలెను. దానిలో వెలుగు కొరకు దీపమునుంచవలెను. దృఢముగా భూలంబములో పాషాణములతో బలమైన గోడలను నిర్మించవలెను. దీనిని స్తంభములతోకూడ నిర్మించవచ్చును.

**ధాన్యశాల లక్షణ కథననామక అరువది ఐదవ అధ్యాయము సమాప్తము**

## 66. గోశాల లక్షణకథననామక షట్షష్టితమాధ్యాయము

**దేవాణాఞ్చ పితృణాం చ గోసేవాऽనన్దకారిణీ**
**గోభిస్స్వర్గఫలం విన్దన్మోదతే దివి మానవ:** 1
**గోభిరేవ సుఖం పుంసాం జాయతే నాత్రసంశయ:**
**తస్మాత్స్థపతిభిస్స్థాప్యా గోశాలా శుభవాస్తుకే** 2

(గోశాలా లక్షణము తెలియజేయబడుతున్నది) గోసేవ పితురులకు దేవతలకు ఆనందమును కలిగించునది.గోవుల వలన దేవతలు మానవులు స్వర్గప్రాప్తిని పొందెదరు. గోవుల వలన మనుష్యులకు సుఖము సులభముగా లభించును. దీనిలో సందేహములేదు. అందువలన స్థపతివర్గము గోశాలను శుభవాస్తులో స్థాపన

చేయవలెను.

**చతుర్థభాగే సీమాన్తే నిష్కుటారామ మధ్యమే**
**శోషే వా భృఙ్గరాజే వా పఞ్చాద్భాగస్థలేఽథవా** 3

సీమాంతములో నాల్గవభాగములో తోటల మధ్యలో శోష భృంగరాజ పదములో లేక వాటికి ఐదవభాగములో గోశాలను స్థాపనచేయవలెను.

**కల్పనేవ సమాయుక్తం వియుక్తం వాఽథకల్పయేత్**
**గోశాలా మణ్డపాకారా పార్శ్వాఙ్గణా సమన్వితా** 4

గోశాల సమాయుక్తము (కలిపి)గా గాని లేక వియుక్త (వేరుగా)గా గాని నిర్మించ వచ్చును. దానిని మండపాకారములో పార్శ్వభాగములోగాని దగ్గరలోని ప్రాంగణము లలో గాని నిర్మించవచ్చును.

**కూటాకారా క్వచిత్కార్యా సపాదా వా విపాదకా**
**సార్కప్రభా సావరణా హేమన్తాదౌ సుఖప్రదా** 5

దీనిని కూటాకారములో స్తంభములతో కూడి లేక స్తంభరహితముగా నిర్మించ వచ్చును. కాని తగినంత వెలుతురు వచ్చు విధముగా హేమంతాది ఋతువులలో సుఖప్రదమగునట్లు నిర్మించవలెను.

**సమసూత్ర సమాయుక్తా మహాద్వార క్రియాన్వితా**
**సుషీర భాగద్వారా వా ముఖకల్పయుతా క్వచిత్** 6

సమసూత్రద్వారము (రంధ్రములు కలిగినది) గాని లేక గాలి వెలుతురు వచ్చునట్లు తెరచుకొనియుండు ద్వారముగాని నిర్మించవచ్చును.

**సోపానద్వయ యుక్తా త్రిసోపానా క్వచిన్మతా**
**నానాఙ్గణవిభక్తా వా నానారజ్జు స్థలాన్వితా** 7
**పలాలపట్టికోపేతా ముఖవేదికయా యుతా**

రెండు సోపానములతో కూడి గాని కొందరిమతముననుసరించి మూడు సోపానము లతోగాని నిర్మించవచ్చును.దానిలో అనేక ప్రాంగణములుగా విభజన చేయవచ్చును. అనేక రజ్జువులు (త్రాడు)లతో కూడిన స్థలముండవలెను. ఆవులు తినుటకు వీలుగా గడ్డిపట్టికలను ముఖవేదికలను నిర్మాణము చేయవలెను.

**పఞ్చకత్యసమోపేతా నాతిశ్లక్ష్ణా న కర్కశా** 8
**చిక్కణైరిష్టికాఖణ్డైః పాషాణైర్వా క్వచిత్థ్సలీ**
**భూమికా కల్పనీయాఽత్ర గోశాలాయాం విశేషతః** 9

వేదికా నిర్మాణములతోపాటు ఇరువది ఐదు ఆవులను బంధించుటకు తగిన స్థలమును నిర్మించవలెను. ఆప్రదేశము అధికమైన నునుపుగాగాని అతికఠినముగాగాని ఉండరాదు. గోశాలా భూమిని చిన్నచిన్న ఇటుకముక్కలు, రాతిముక్కలతో గట్టిగా

నుండునట్లు నిర్మాణము చేయవలెను.

**మధ్య చత్వరయుక్తా వా చత్వరానేకమణ్డితా**
**కల్పనీయా విశాలాన్తర్భాగికా రేఖణాన్వితా** 10

మధ్యభాగములోచత్వరయుక్తముగా లేక అనేకచత్వరములతో నిర్మాణము చేయవచ్చును. విశాల క్షేత్రాంతర్భాగములో రేఖాయుక్తముగా నిర్మించవచ్చును.

**వాజిశాలా ప్రమాణా వా క్వచిత్కార్యా నృపాలయే**
**ముఖాఙ్గణ సమోపేతా ముఖనాసాది భూషితా** 11

గోశాలను అశ్వశాల ప్రమాణములో కొన్నిచోట్ల రాజభవనములో నిర్మించవచ్చును. ఇది ముఖాంగణముతో కూడి ముఖనాసాది యుక్తముగా నుండవలెను.

**కణ్డూపట్టికయోపేతా క్వచిత్కార్యా ప్రకల్పనా**
**నాతినిమ్నోన్నతస్థా చ న కుణ్టకమహీరుహా** 12

గోశాలలో గోవులు దురదను తగ్గించు కొనుటకు తగిన కండూపట్టిక (దురద తగ్గించు పట్టిక దుంగ)లను నిర్మించవలెను. ఈకండూపట్టిక చాలచిన్నదిగా లేక చాలా పెద్దదిగా నుండరాదు. ఆపట్టికపై ముళ్లుండరాదు.

**న జలస్రావ కణ్ఠాచ గోశాలా శుభదా మతా**
**ముఖే వా ద్వారపట్టే వా గోదేవ్యాకార కల్పనమ్** 13

జలప్రవాహము నిలువ ఉండని ప్రదేశములలో గోశాలను నిర్మించిన శుభదాయ కమగును. గోశాలలో ముఖ్యద్వారముపై గోదేవీఆకారముతో చిత్రమును చిత్రించవలెను.

**వంశశాలా శావలకా సౌధకల్పయుతాస్తు వా**
**సంకల్పనం గవా క్షేమకారణం పరికీర్తితమ్** 14

గోశాలను వెదురు బొంగులతో శావలకము లేక సౌధ (పాషాణములు చున్నముతో) రూపములో నిర్మాణము చేయవచ్చును. చాలా సుందరముగా నిర్మాణము చేసిన కళ్యాణ కారకమగును.

**గోశాలా లక్షణ కథననామక అరువది ఆరవ అధ్యాయము సమాప్తము**

## 67. గ్రామపుర ద్వార లక్షణ కథననామక సప్త షష్టితమాధ్యాయము

**గ్రామాణాపి సర్వేషాం దుర్గాణాఞ్చ పురామపి**
**ముఖద్వారం వ్యక్తరూపం యథామానం ప్రకల్పయేత్** 1

(గ్రామ నగరముల ముఖ్యద్వార లక్షణములు తెలుపబడుతున్నవి.) గ్రామములు దుర్గములు నగరములలో ముఖ్యద్వారము దూరమునుండి కనపడునట్లుగా నిర్ధారిత ప్రమాణముతో నిర్మాణము చేయవలెను.

**గోపురస్థాపనాద్వాపి మహామణ్డప కల్పనాత్**
**మహాస్తమ్భ స్థాపనాద్వా మహావృక్ష ప్రవర్ధనాత్** 2

ముఖ్యద్వారమునకు ఆవశ్యకతానుసారము పైభాగమున గోపుర నిర్మాణము చేయవలెను. లేని యెడల మహామండప నిర్మాణము చేయవలెను. మహాస్తంభ నిర్మాణము కూడ చేయవచ్చును. వృద్ధిపొందు మహావృక్షమును నాటవచ్చును.

**అట్టాపథస్థాపనాద్వా ఘణ్టాస్థానప్రకల్పనాత్**
**తటాకసహితం వాపి సన్నికృష్ట మహీరుహమ్** 3
**జలాశయ యుతం వాపి నదీహ్రదసమన్వితమ్**

అట్టాపథ నామము కలిగిన స్తంభమును (ఇటుకలు చున్నముతో కూడిన) నిర్మించ వచ్చును. సమయమును తెలియజేయు గంటాస్థానమును స్థాపించవలెను. దానికి దగ్గరగా తటాకము దానికిచుట్టుప్రక్కలందు దట్టమైన వృక్షములుండవలెను. త్రాగుట కనుకూలముగా జలాశయము, బావి,నది,జలస్రావములుండవలెను.

**సురక్షితం యోధగణైర్భటైర్వా భృత్యకైరపి** 4
**సాయుధస్తు పురద్వారం రక్షణీయం విశేషత:**

ముఖద్వారము దగ్గర ఎల్లప్పుడు యోధులు,భటులు,సేవకులు ఆయుధములతో నియమింపవలెను. విశేషించి ఈవిధముగా పురద్వారమును రక్షణ చేయవలెను.

**ఏకం ద్వయం త్రయం వాపి చతుష్కం మేలనం భువ:** 5
**విహారస్థానకోపేతం దర్శనస్థానకం తథా**

అక్కడ ఒకటి రెండు మూడు లేక నాలుగు మిలనస్థానములు (ఇతరక్షేత్రముల నుండి వచ్చువారు అచ్చట కలుసుకొందురు) నిర్మించవలెను. విహారస్థలములు,దర్శనీయ స్థలము లను స్థాపనచేయవలెను.

**మహాపణశ్రేణియుతం భూరి ద్రవ్యైర్యుతం క్వచిత్** 6
**వార్షికం మాసికం స్థానం పాక్షికం వా క్వచిన్మతమ్**
**లోహ - దారు - శిలావేణు క్రయస్థానాది సంయుతమ్** 7

అక్కడ మహాపణ వ్యాపారస్థానములు దుకాణములు వివిధరకములైన ద్రవ్యములతో కూడి యుండవలెను. దీనితో పాటు అక్కడ వార్షికరూపములో మాసికరూపములో లేక పాక్షికరూపములో దుకాణవ్యవస్థను ఏర్పాటు చేయవలెను. విశేషరూపములో లోహములు, దారువులు,శిలలు, వెదురు మున్నగు వస్తువులతో సంతనేర్పాటు చేయవలెను.

**తద్ దూరభాగ కోణేషు చణ్డాలానామపి క్వచిత్**
**పులిన్దానాం కిరాతానాం మాంసవిక్రయిణామపి** 8
**నీచానామపి దృక్కోణే స్థానం భూమివశాన్నయేత్**
**స్థలయోగ్యం ఖలస్థానం క్వచిత్తత్రైవ కల్పయేత్** 9

ద్వారమునకు దూరముగా కోణములందు అక్కడక్కడ చాండాల పులింద కిరాతులు

మాంసవిక్రేతల స్థానము నేర్పాటు చేయవచ్చును. నిమ్న వర్గీయుల నివాసమునకు కోణభాగములో భూమి నేర్పాటు చేయవలెను.లభించు భూమిననుసరించి ఖలస్థానము ను (ద్వార సమీపములో బియ్యము, గోధుమలు మున్నగువాటిని సమీకరించుటకు) నిర్మించవలెను.

**నృత్తస్థలయుతం వాపి లోహకార్యాలయాన్వితమ్**
**ముఖద్వారం కల్పనీయం సుఖదం శిల్పిభి: క్రమాత్** 10

ముఖద్వారమును నృత్తస్థలయుతముగా లోహకార్యాలయ సహితముగా నిర్మించ వలెను. ఈవిధముగా శిల్పి నగర ముఖద్వారమును సుఖమునిచ్చు విధముగా నిర్మాణము చేయవలెను.

**గ్రామపుర ద్వార లక్షణ కథననామక అరువది ఏడవ అధ్యాయము సమాప్తము**

## 68-69 మార్గలక్షణమార్గశాలా లక్షణ కథనాత్మక అష్టషష్టితమ, ఏకోన సప్తతితమాధ్యాయము

**దుర్గమార్గ: స్థాపనీయ: స్థలమాన వశాత్క్వచిత్**
**పఞ్చదణ్డ ప్రమాణేన హీనస్తు న సుఖప్రద:** 1

(మార్గ లక్షణముల గూర్చి తెలుపబడుతున్నది.) దుర్గములో మార్గము స్థలమునను సరించి నిర్మింపబడును. అధికముగా ఐదురాజదండముల ప్రమాణముతో నిర్మించ వలెను. చిన్నమార్గము సుఖమునీయదు.

**గిరిదుర్గ సరణ్యాస్తు కిఞ్చిన్న్యూన ప్రమాణకమ్**
**కల్పన పఙ్క్తిసంయుక్తం విశ్రాన్తిస్థల కాన్వితమ్** 2

గిరిదుర్గ మార్గమైన ఉపయుక్త ప్రమాణములో కొంచెము తక్కువగా మార్గముండ వచ్చును. ఈ మార్గములో విశ్రాంతి స్థలమును కూడ నిర్మాణము చేయవలెను.

**క్వచిత్కరగ్రహోపేతం నున్నసత్వం సభూరుహమ్**
**క్వచిత్సానుపురద్వారాయనమానం ప్రకల్పయేత్** 3

ఈ పర్వతమార్గములో చివరిలో మనుషుల రక్షణ కొరకు వృక్షముల కర్రలతో చేతికి సహాయముగానుండుటకు తగిన నిర్మాణము చేయవలెను. పర్వత సానువులలో నిర్మించు నగరద్వారపు వైశాల్యము నగర వైశాల్యమున కనుగుణముగా కల్పన చేయవలెను.

**ప్రతోలీమానగణనాద్ద్విగుణం త్రిగుణం తు వా**
**కల్యాసేతుయుతం వాపి మహాసేతుయుతం క్వచిత్** 4

గ్రామ నగరాదులలో వీధులను రెండింతలు లేక మూడింతలు ఉండునట్లుగా నిర్మించ వలెను.మార్గములో నది పర్వతములున్న వాటిపై వంతెన నిర్మాణము మహా

నదులపై మహాసేతువును (పెద్దవంతెన) నిర్మించవలెను.

**పక్షయోస్సలిలస్రావో ఘనకల్పన మేదుర:**
**మహాబలగతిస్థాప్యా దూరే దూస్తరేఽపి వా** 5

మార్గమునకు రెండువైపుల నీటిమార్గములను నిర్మించిన వర్షాకాలములో నీటి ప్రవాహము తేలికగా ముందుకు సాగును. అందువలన ఈ నీటిమార్గములను దృఢముగా చాలా దూరము వరకు నిర్మించవలెను.

**నదీమేలన కల్పే వా చాబ్ధిమేలన కల్పనమ్**
**మధ్యోన్నతి: పార్శ్వనిమ్నం ఘనకల్పన సంయుతమ్** 6
**శిలాఖణ్డై: కుమ్భిఖణ్డైర్ఘనైర్మేదుర కల్పనమ్**
**గజపాదైరశ్వపాదైర్మదితం చ దృఢీకృతమ్** 7

నదీ సంగమ స్థలములు, సముద్ర మిలన స్థలములలో మధ్యలో ఎత్తుగా రెండువైపుల పల్లముగా నుండు విధముగా మార్గనిర్మాణము చేయవలెను. దృఢముగా నుండుటకు శిలా ఖండములను పెద్దరాళ్లనుపయోగించవలెను. సున్నము నుపయోగించునపుడు గుర్రములు ఏనుగుల పాదములతో ఆస్థలము గట్టిగానగుటకు తొక్కించవలెను.

**జలనేత్రయుతం వాపి స్థలనేత్రయుతన్తు వా**
**కల్పనం వివిధాకారం కణ్ఠాలస్థల సంయుతమ్** 8

వర్షపు జలము ప్రవహించుటకు రెండువైపుల ప్రవాహమార్గమును నిర్మించవలెను. దీనితోపాటు హస్తప్రమాణపు ఎత్తులో కూర్చొనుటకు వీలుగా కంఠాల (ఒక దండము ఎత్తు కలిగిన శిల) స్థలమును రాతిశిలతో నేర్పాటు చేయవలెను.

**బకులస్తినిశోఽశ్వత్థో వటశ్చ కకుభాదయ:**
**వర్ధయేత్తాన్విశేషేణ ఛాయావృక్షాశ్చ యే మతా:** 9
**పక్షయోరుభయోరేవం విశ్రాన్తి స్థానకేషు చ**

మార్గములో వకుల (పొగడ)తినిశ (నెమ్మి)అశ్వత్థ (రావి), వట (మర్రి),కుకుభ (మద్ది) మున్నగు నిరంతరము వృద్ధిని పొందు వృక్షములను నాటవలెను. ఆవృక్షముల క్రింద పథికుల కొరకు విశ్రాంతి స్థలములనేర్పాటు చేయవలెను.

**కూటికా ముఖభాగేషు మార్గమేలనకేషు చ** 10
**వైశాల్యం ద్విగుణం స్థాప్యం కల్పనం తత్ర సమ్మతమ్**

అక్కడక్కడ మార్గములు కలియు ప్రదేశములందు కుటికాది ముఖనామక నివాస స్థలములను నిర్మించవలెను. నిర్మాణములో వీటి వైశాల్యము సర్వసమ్మతముగా రెట్టింపు ఉండవలెను.

**మార్గలక్ష్మ శిలోపేతం స్థానలక్ష్మశిలం క్వచిత్** 11
**నదీహ్రదతలే వాపి మహీధరతతేఽథవా**

**క్వచిత్ఫలవాశాన్మానం కారయేద్దృఢకల్పనమ్ 12**

మార్గములో దూరముల గూర్చి తెలియజేయుటకు తగిన శిలలను పాతవలెను. ఆమార్గము ఎక్కడకు వెళ్ళును అక్కడ ఏస్థానమున్నది దాని నామమును తెలుయజేయ వలెను. అటువంటి గుర్తులు నదీపర్వత స్థలములలో కొన్నిచోట్ల గమ్యస్థానపు పరిచయము కొరకు దృఢమైన రూపములో రాళ్ళను స్థాపించవలెను.

**క్వచిత్ఫలవశాన్నిమ్నున్నతం చ ప్రకల్పయేత్**
**సేతుమార్గ ప్రాన్తపక్ష కల్పనం ఘన శైలకమ్ 13**

ఏదైన ప్రదేశము యొక్క ఎత్తు పల్లముల గూర్చి చిహ్నాముల ద్వారా సేతుమార్గములో స్థాపించవలెనన్న దానిప్రక్క స్థలమందు దృఢమైన శిలల నేర్పాటు చేయవలెను.

**పాదప్రసర్పణాద్వాపి మహాపాదప్రసర్పణాత్**
**పఙ్క్తి క్రమ స్పర్శనీయా సలిలస్థల కల్పనమ్ 14**

నదీప్రవాహములలోని నీటిని గ్రహించుటకు అనుకూలముగా నది ఒడ్డున మెట్లతో కూడిన రేవుల నిర్మాణము చేయవలెను.

**అఘాధస్థల మార్గేషు యోధస్థానయుతం క్వచిత్**
**తిర్యఙ్మార్గేఽథవా శాఖామార్గేష్వపి కరగ్రహమ్ 15**
**శృఙ్ఖలా కలనం వాపి భిత్తికల్పనమేవ వా**
**కలశస్థాపనైర్యుక్తం స్థలయుక్త ప్రకల్పనమ్ 16**

ఎక్కువ లోతు కలిగిన జలమార్గముల దగ్గర రక్షణకొరకు తగిన యోధుల నేర్పాటు చేయవలెను. అక్కడ వంకర మార్గములు సన్ననిమార్గములున్నప్పుడు చేతితో పట్టుకొనుటకు వీలుగా త్రాళ్ళుగాని లేక చిన్నగోడనుగాని నిర్మాణము చేయవలెను. ఇవి కలశస్థాపనా సహితముగా నుచితమైన స్థానములై యుండవలెను.

**క్వచిదఙ్గణకోపేతం బహిరన్తుస్తు వా పుర:**
**మధ్యే మణ్డపసంయుక్త మథవా వర్త్మ కారయేత్ 17**

పురమునకు బయట లోపల ప్రాంగణ నిర్మాణమున్న దాని మధ్యలో మండప నిర్మాణము చేయవలెను. లేనియెడల మార్గనిర్మాణము చేయవలెను.

**పార్శ్వారామయుతం కార్యం క్వచిద్వర్త్మమహాయనమ్**
**యుక్త్యాఽన్యత్కల్పయేచ్ఛిల్పీ ప్రాణినాం సుఖదాయకమ్ 18**

పార్శ్వభాగములందు ఉద్యానవన నిర్మాణము కొన్నింట మహామార్గ నిర్మాణము చేయవచ్చును. ఈ విధముగా శిల్పిగణము వివిధమైన యుక్తులనుపయోగించి ప్రజల సుఖము కొరకు మార్గముల నిర్మాణము చేయవచ్చును.

**మార్గశాలాలక్షణనామక అరువది ఎనిమిద,అరువది తొమ్మిదవఅధ్యాయములు సమాప్తము**

## 70. మార్గవిశ్రాంతి స్థలకల్పన లక్షణ నామక సప్తతితమాధ్యాయము

**సర్వత్ర మార్గభాగేషు కల్పనం భయనోదకమ్**
**సాయుధానాం భటానాఞ్చ స్థితిర్ధైర్య ప్రదాయినీ** 1

(ఈ అధ్యాయములో మార్గ విశ్రాంతి స్థల లక్షణములు తెలుపబడుచున్నవి.) అన్ని ప్రదేశములందు మార్గములో భయము లేకుండ ప్రయాణించుటకు ఆయుధధారులైన యోధులు నియుక్తులు కావలెను. ఆమార్గములో ప్రయాణించు ప్రజలు భయరహితులై నిర్భయముగా ప్రయాణము చేయుదురు.

**తస్మాత్తత్కల్పయేచ్ఛిల్పీ క్రోశమాత్ర స్థలాదిషు**
**శ్రాన్తానాం పథికానాశ్చ విశ్రాన్తిస్థానకైర్యుతమ్** 2

ప్రతిమార్గములో కోశ – కోశమునకు మధ్యభాగములో విశ్రాంతి స్థలములను శిల్పులు నిర్మాణము చేయవలెను.

**దృఢమణ్టపకల్పం వా దృఢకూట ప్రకల్పనమ్**
**దణ్డికాకల్పనం వాపి నానాసనసమన్వితమ్** 3

మార్గములో దృఢమైన మండపముల నిర్మాణము చేయవలెను. అలసిన ప్రజలు విశ్రాంతి తీసుకొనుటకుపయోగపడును.గ్రామములమధ్య చిన్న మార్గములలో దండికా కల్ప నామక ప్రాంగణ నిర్మాణము, అక్కడ అనేక విధములైన ఆసనముల నిర్మాణము చేయవచ్చును.

**త్రిభూమిగోపురం వాపి పఞ్చభూగోపురన్తు వా**
**సప్తభూగోపురం వాపి పృథుస్తమ్భయుతన్తు వా** 4
**యోజయేత్కల్ప విచ్ఛిల్పీ దృఢం సువ్యక్తకల్పనమ్**

మూడు లేక ఐదు అంతస్తుల నిర్మాణములు గోపుర యుక్తముగా చేయవలెను. కొన్నిచోట్లలావైన స్తంభముల నిర్మాణము చేయవచ్చును.పరికల్పన చేయు శిల్పి గోపుర నిర్మాణము సుదృఢముగా సువ్యక్తముగా చేయవలెను.

**దేవగాన్ధర్వభూపాలచిత్రభాసురకుడ్యకమ్** 5
**నానాఙ్గణసమోపేతం నానాపఙ్క్తి విరాజితమ్**
**మధ్యచత్వరయుక్తం సవిమానతలం క్వచిత్** 6

ఈ గోపురములను దేవ గాంధర్వ చిత్రములతో నిర్మించవలెను. గోడలపై నల, నహుషాది రాజుల దర్శనీయచిత్రములతో సుందరముగా నలంకరించవలెను. అనేక విధములైన ప్రాంగణములను అనేక పంక్తులతో సుందరముగా కల్పన చేయవలెను. మధ్యలో చత్వరములను ఒకటి లేక ఎక్కువ విమాన తలములతో నిర్మించవలెను.

**సవ్యసవ్యేతరేభాగే కణ్ఠాలస్థాపనం వరమ్**

అక్కడ సవ్యాపసవ్య (కుడి ఎడమ)భాగములలో పెద్దదైన శిలతో కంఠాలస్థానము నేర్పాటు వేయవలెను. (బాటసారులు అక్కడాగి విశ్రాంతి తీసుకొందురు)

**వటోఽ_శ్వత్థో నారికేల: పనసస్సహకారక: 7**
**వర్ధనీయా: కున్దలతా: పూగనారఙ్గభూర్జగా:**
**పున్నాగశ్చాపి నాగాశ్చ నిష్కుటార్వా: క్వచిత్ఫలే 8**
**జలాశయ: పల్వలశ్చ కర్తవ్య: పృథువారక:**

నీడనిచ్చు మర్రి, రావి, కొబ్బరి, పనస, సహకారక వృక్షములను పెంచవలెను. వాటితో పాటు శోభావర్ధకమైన కుందలత, పోక, నారింజ, భూర్జ, పున్నాగ, పొదలతో కూడిన లతలను ఫలదారులైన వృక్షములనక్కడ పెంచవలెను. జలాశయము పల్వలము (చిన్నచెరువు) మున్నగు జలరాశులను నిర్మించవలెను.

**వాహస్థానం వృషస్థానమన్తికే కారయేద్బుధ: 9**
**క్వచిత్తు మదిరాగేహం ప్రాణినాం సుఖదాయకమ్**
**గుణస్థాన మథాన్యచ్చ కల్పయేత్క్రో శమాత్రకే 10**

మార్గములో బరువును మోసుకెళ్ళు వారికొరకు వాహస్థాన (సరుకుంచు స్థలము) ముండవలెను. మార్గముల సమీపములందు వృషస్థానము (ఎద్దులను నిలుపు స్థలము) లను నిర్మించవలెను. మదిరాలయము ప్రజల కొరకు నిర్మాణము చేయవచ్చును. ప్రతికోశ దూరములో పశువులు తినుటకు తగిన తృణస్థానము (గడ్డిఉంచు స్థలము) నేర్పాటు చేయవలెను.

**పూర్వా - పరగృహద్వార యోధస్థానం ప్రకల్పయేత్**
**ద్వారాలఙ్కరణం కార్యమన్యచ్చ శుభదర్శనమ్ 11**

ఆప్రదేశములను పర్యవేక్షించుటకు కాపలాదారుల నేర్పాటు చేయవలెను. వారికొరకు వెనుకముందులందు బయటి వారిని చూచుటకు వీలుగా తెరిచియుండు ద్వారములనేర్పరచవలెను. ఈ ద్వారములు సుందరముగా నలంకరించవలెను.

**చతుర్వర్గప్రదీపాఢ్యం పఞ్చగేహసమన్వితమ్**
**తోరణైశ్చిత్రైర్యుక్తం మార్గద్వార ప్రకల్పనమ్**
**స్థాపయేత్కల్పనం యుక్త్యా ప్రాణినాం సుఖదాయకమ్ 12**

చత్వరస్థానము నేర్పాటు చేయవలెను. దానిమధ్యలో పంచగేహము (ఐదు గదులు) నిర్మించవలెను. అనేక విధములైన చిత్రములు తోరణములతో మార్గద్వారమును సుందరముగా నలంకరించవలెను. బాటసారులకు సుఖముగానుండుటకు తగిన విధముగా మార్గములో విశ్రాంతి గృహముల కల్పన చేయవలెను.

**మార్గవిశ్రాంతి స్థలకల్పన నామక డెబ్బదవ అధ్యాయము సమాప్తము**

## 71. విశేషభౌమ లక్షణ కథననామక ఏకసప్తతితమాధ్యాయము

విశేషభౌమనిర్మాణం క్వచిత్కార్యం శుభేస్థలే
మేరు - మన్దర - కైలాశ - త్రివిష్టప - వనాఖ్యకమ్ 1

ఈ అధ్యాయములలో విశేషభౌమ లక్షణములు తెలుపబడినవి. రాజధాని వంటి పెద్దవైన నగరముల మధ్యభాగములో శుభస్థలములో విశేష భౌమ నిర్మాణము చేయబడును. ఇవి ఐదు విధములు 1.మేరుభవనము 2.మందర భౌమము 3. కైలాస భౌమము 4.త్రివిష్టప భౌమము 5.వనభౌమము.

ఏకత్ర కల్పయేద్వాపి స్థలభేదేన వా పున:
రాజ్ఞాం మఙ్గలదాయీతి కీర్తితం తన్మహర్షిభి: 2

వీటిని ఒకచోట లేక స్థలభేదము ననుసరించి నిర్మించవచ్చును. వీటివలన రాజులకు శుభము జరుగునని మునులు కీర్తించిరి.

**మేరుభవన లక్షణము :-**

దక్షిణోత్తర సూత్రాన్తం సమమానమథాపి వా
యోజయేన్మేరుభవనం మానం మధ్యస్థలకూటకే 3

మేరుభవన నిర్మాణములో దక్షిణము నుండి ఉత్తరము వరకు సమసూత్రమును సమానముగా తీసుకొనుట జరుగును. మేరుభవన మధ్యభాగములో ఉన్నత శిఖర నిర్మాణము చేయవలెను.

చత్వరాణాఞ్చతుష్కఞ్చ చతుశ్శాలా చ కోణకే
పఞ్చభౌమం సప్తభౌమం శిఖరావలి భాసురమ్ 4
మధ్యే మేరుసమం కల్పం కారయేన్మేరు హర్మ్యకే

దీనిలో నాలుగు చత్వరములు, నాలుగు కోణములపై నాలుగు శాలాభవనముల నిర్మాణము జరుగును. ఐదుఅంతస్తులు లేక ఏడు అంతస్తులతో శిఖరములతో కూడిన సుందర భవనములు నిర్మించవచ్చును. వీటిమధ్యలో మేరు సమానముగా మేరు భవనమును నిర్మించవలెను.

**మందర భవన లక్షణము :-**

ప్రాచీసూత్ర సమప్రాన్తా తస్య మానమిహోదితమ్ 5
భానుసఙ్ఖ్య సమాకార ప్రాచ్యాదిషు యథాక్రమమ్
చతుర్భాగావసానే చ చతుశ్శాలా మనోహరా: 6

పూర్వోక్తముగా మందరభవన నిర్మాణము కొరకు ప్రాచీన సూత్రమును సమాన మానమును గ్రహించవలెను. పన్నెండు సంఖ్యతో సమానమైన ఆకారములో పూర్వాది

క్రమములో (మూడేసి) నాలుగుకోణములలో చతుశ్శాలలను మనోహరముగా నిర్మించవలెను.

**బృహచ్ఛికా శిఖాపాలిశ్శిఖరావలి భాసుర:**
**మధ్యే మన్దరసజ్కాశ: ప్రాసాదస్సుమనోహర: 7**
**సర్వాలజ్కార సంయుక్తం మన్దరం భవనం మతమ్**

పెద్దదైన శిఖాపాలితో కూడిన శిఖరములను సుందరముగా నిర్మించవలెను. దీనిమధ్యలో మందరము వంటి సుందరమైన భవనము సమస్తమైన అలంకరణలతో నిర్మించవలెను. ఈ విధముగా నిర్మించిన ఇది మందర భవనమగును.

**కైలాస భవన లక్షణము :-**

**ఉదక్సూత్రేణ సంయుక్తం కైలాసభవనం మతమ్ 8**
**దిశాస్వష్ట స్వష్టశాలా కల్పనం మధ్యమన్దిరమ్**
**ఉపశాలాఙ్గణైర్యుక్తం నామభౌమశ్చ కల్పయేత్ 9**

ఈ భవనమును ఉత్తరదిశకు నిర్మాణము చేయవలెను.దీనికొరకు ఎనిమిది దిశలలో ఎనిమిది శాలలు మధ్యలో ఒకభవనమును నిర్మించవలెను. ఉపశాలలు ప్రాంగణ సహితముగా తొమ్మిది అంతస్తులలో నిర్మించవలెను.

**చతుర్ద్వార సమేతం వా ప్రాసాదతల పఙ్క్తికమ్**
**మధ్యచత్వర యుక్తం వా దణ్డపఞ్చకమానితమ్ 10**
**మహాతలాఙ్గణోపేతం క్రమాన్న్యూన ప్రమాణకమ్**

దీనిని నాలుగు ద్వారములతో ప్రాసాద తల పంక్తులతో నిర్మించవలెను. మధ్యలో చత్వరమును,ఐదుదండముల ప్రమాణముతో మహాతలము, ప్రాంగణమును నిర్మించవలెను. కొంచెము తక్కువ ప్రమాణముతో కూడ నిర్మించవచ్చును.

**పూర్వశాలా కల్పనం వా పూర్వమణ్టపకల్పనమ్ 11**
**భిత్యన్తవేదికోపేతం కల్పయేత్సుమనోహరమ్**

పూర్వశాలను కల్పన చేయవలెను.కొన్నిచోట్ల పూర్వ మండపమును కూడ నిర్మించ వచ్చును. గోడ చివర వేదికను మనోహరముగా నిర్మించవలెను.

**త్రివిష్టప భవన లక్షణము :-**

**సకణ్ఠమర్దలాకారం త్రివిష్టపముదీరితమ్ 12**
**చతుర్దణ్డకశాలానాం చతుష్కోనాన్వితం పుర:**

ఈ భవనము కంఠసహితముగా మృదంగాకారములో నిర్మించబడును. నాలుగు రాజ దండముల పొడవు - వెడల్పులతో శాలా ప్రమాణముండును. ముందుభాగము నాలుగు కోణములలో నుండును.

**పశ్చాదఙ్గణసంయుక్తం తత్పశ్చాదపి శాలకమ్ 13**

**తన్మానకం హీనకం వా యథాయోగ్యం ప్రయోజయేత్**
**మధ్యభాగే చత్వరం వా నవరఙ్గప్రకల్పనమ్** **14**

ప్రాంగణములో తర్వాత శాలా నిర్మాణముండును. దీని ప్రమాణము ప్రధానశాల కన్నా తక్కువ ఉండును లేక యథాయోగ్యముగా నుండవచ్చును. మధ్యభాగములో చత్వరము లేక నవరంగ భవనము నిర్మింపబడును.

**మధ్యకల్పే మహాకాయ: పూర్వాఙ్గణసమన్విత:**
**నవభిస్సౌధకైర్యుక్తో ద్వాత్రింశద్వార భాసుర:** **15**

దీనిమధ్య భాగములో మహాకాయమును పూర్వభాగములో ప్రాంగణమును కల్పన చేయవచ్చును. ఇది తొమ్మిది భవనముతో కూడి నిర్మింపబడును. దీనిలో మొత్తము ముప్పది రెండు ద్వారములు నిర్మాణము చేయబడును.

**మణ్టపత్రయ సంయుక్తద్వారవేది ప్రకల్పనమ్**
**సర్వాలఙ్కారసంయుక్త కల్పయేచ్చిత్రభాసురమ్** **16**

త్రివిష్టప భవనము కొరకు మూడు మండపములు నిర్మించబడును. ద్వారము,వేదిక నిర్మింపబడును. వీటిని సుందరమైన చిత్రములతో అలంకరణయుక్తముగా చేయుట జరుగును.

**వనభవన లక్షణము :-**

**మహాఙ్గణచతుష్కేణ చతుర్ద్వారేణ మణ్డితమ్**
**అన్తస్సాలద్వయం వాపి సాలత్రయ మథాపి వా** **17**

విశాలమైన ప్రాంగణములతో చతుష్కోణ యుతముగా నాలుగుద్వారములతో వనభవన నిర్మాణము చేయబడును. రెండుఅంతశ్శాలలు లేక మూడుశాలల నిర్మాణము జరుగును.

**నానాభవనకోపేతమేక - ద్వి - త్రి తలాన్వితమ్**
**తదన్తరున్నతం కల్పం కల్పయేద్రవి భూమికమ్** **18**

వనభవన నామక విశేషభౌమములో అనేక భవనములు ఒకటి రెండు మూడు అంతస్తు లలో నిర్మించవచ్చును.వీటికి చివర ఉన్నతమైన స్థానమును కల్పన చేయవచ్చును. పన్నెండు అంతస్తుల వరకు నిర్మించవచ్చును.

**రవిశాలా సమోపేతం నానాఙ్గణ సముజ్జ్వలమ్**
**నానాభవన సమ్యుక్తం మధ్యభాగ సభాతలమ్** **19**

పన్నెండు శాలాగృహములతో పాటు అనేకమైన ప్రాంగణములతో నిర్మాణము చేయవలెను.ఈ విధముగా అనేక భవనములను నిర్మాణము చేసి వాటి మధ్యభాగములో సభాస్థల నిర్మాణము చేయవలెను.

**మణ్టపాకారమథవా దూరతశ్చత్వారావృతమ్**
**చతురశ్ర వ్యాసయుతవాస్తు స్థలసమన్వితమ్** **20**

మండపాకారములో నిర్మాణము చేయవచ్చును. లేనియెడల దూరము వరకు శిఖరములతో కూడిన నిర్మాణము చేయవచ్చును. ఈ భవన నిర్మాణము చతురస్రము, వ్యాసయుతమైన వాస్తుస్థలముగా పిలువబడును.

**విశేషభౌమనిర్మాణే యుక్త్యైవం కల్పనం నయేత్**
**పూర్వకల్పన సంయుక్తం నవభౌమముదీరితమ్** **21**

ఈ విశేషభౌమనిర్మాణములో నియయోచితమైన యుక్తిని ద్వారమునందుంచవలెను. దీని పూర్వభాగములో తొమ్మిది భూమికల (అంతస్తుల) నిర్మాణము చేయవలెను.

**విశేష భౌమలక్షణ కథననామక డెబ్బది ఒకటవ అధ్యాయము సమాప్తము**

## 72. దేవప్రసాద లక్షణ కథననామక ద్విసప్తతితమాధ్యాయము

**త్రైతలాయతనం ప్రాయశ్శుభదం సర్వదిఙ్ముఖమ్**
**వైష్ణవం సర్వతో వక్త్రం శైవం గేహన్తు దక్షిణమ్** **1**
**వైధాత్ర మన్యదేవానాం గేహం సర్వముఖం శుభమ్**

(దేవాలయ లక్షణములు వర్ణింపబడుచున్నవి) హరి-హర-బ్రహ్మాది దేవతల ప్రతిమలు గ్రామములలో లేక నగరములలో ప్రతిష్ఠింప బడినపుడు వాటిముఖములు అన్నిదిశల కుండుట శుభముగా తెలుపబడెను. వైష్ణవమందిరములద్వారములు అన్ని దిశలకుండ వచ్చును. కాని శివాలయ ద్వారము దక్షిణాభిముఖముగా నుండవలెను. బ్రహ్మాది సర్వదేవతా మందిరముల ద్వారములు అన్ని దిశలలో నుండిన శుభము కలగును.

**మహీధరాదిస్థానేషు న పృష్ఠస్థాపనం శుభమ్** **2**
**వాస్తుమానవశాత్సర్వం స్థాపయేద్దీక్షితోనృప:**

పర్వతప్రదేశములకు వైనుకవైపున రెండు పర్వతముల మధ్యలో దేవాలయ నిర్మాణము శుభమునీయదు. దేవాలయ నిర్మాణము వాస్తు నియమానుసారముగా రాజు నిర్మించవలెను.

**గోపుర ద్వారసంయుక్తం ప్రాకారవృతవాస్తుకమ్** **3**
**బహిరన్తస్తు వా స్థాప్యస్తటాకస్సాఙ్గణో మత:**
**జలమణ్టపయుక్తో వా విమానశిఖరోజ్జ్వల:** **4**

దేవాలయ నిర్మాణములో గోపుర సహితముగా ద్వారములను నిర్మించవలెను. మందిర ములకు నాలుగువైపుల ఒకటి రెండు ప్రాకారములుండవలెను. దేవాలయము బయట తటాకము ప్రాంగణములను కల్పన చేయవలెను. జలమండపయుక్తముగా

లేక ఉజ్జ్వలమైన శిఖరములతో విమాన నిర్మాణముండవలెను.

**బలిపీఠ సమాయుక్తమష్టదేవపదాన్వితమ్**
**ధ్వజపీఠపురోభాగే పార్శ్వయోర్మణ్టపామతా: 5**

నైవేద్యము పెట్టుటకు బలిపీఠము ఇష్టదేవత పదచిహ్నముతో కూడిన పీఠముండ వలెను.ఎదురుగా ధ్వజపీఠములుండవలెను. చుట్టుప్రక్కలందు మండపముల నిర్మాణము చేయవలెను.

**దేవీభవన కల్పనము :-**

**దేవీనాం భవనైర్యుక్తం భక్తానాఞ్చ గృహైర్యుతమ్**
**పూర్వమణ్టపసంయుక్త గర్భగేహేన భాసురమ్ 6**

దేవీమందిరములు నిర్మించినపుడు ఆప్రదేశములో భక్తులు నివసించుటకు గృహములను నిర్మించవలెను.అవి పూర్వమండపముతో కూడియుండవలెను. గర్భ గృహము సుందరముగా నిర్మించవలెను.

**సర్వత్ర సమసూత్రాణాం ద్వారాణాం స్థాపనం మతమ్**
**కవాటయుగ్మకలనం శుభదఞ్చాత్ర కీర్తితమ్ 7**

సర్వత్ర ద్వారములను సమానమైన కొలతలతో నిర్మాణము చేయవలెను. దేవాలయ ముల ద్వారములకు రెండు రెక్కలున్న శుభప్రదమని తెలిపిరి.

**కోణానుసారముగా శాలా కల్పనము**

**ఆగ్నేయ్యాం పాకశాలా స్యాత్కూప చత్వరసంయుతా**
**నైరృత్యాం వాహనస్థానం వాయవ్యాం వస్త్రగేహకమ్ 8**
**ఐశాన్యాం ధాన్యభవనం మధ్యస్థానే మహాగృహమ్**
**కల్పనం మణ్డపానాం వా తన్నయేత్సాలకక్రమాత్ 9**

దేవాలయములో ఆగ్నేయకోణములో వంటశాలను నిర్మించవలెను. అక్కడనే కూపము చత్వరస్థానమును నిర్మించవలెను. నైరృతికోణములో వాహనస్థానమును, వాయవ్య కోణములో వస్త్రాదుల గృహమును నిర్మించవలెను.ఈశాన్య కోణములో ధాన్యభవనము మధ్యభాగములో మహాగృహము లేక పెద్దప్రాంగణము గల గృహమును నిర్మించవలెను.కక్షాది(గదులు) నియమానుసారముగా మండప నిర్మాణము చేయవలెను.

**హస్తిశాలా - వాజిశాలా - గోశాలాభిసమన్వితమ్**
**స్నానాలఙ్కరణస్థానం విహారస్థానకాని చ 10**

అక్కడ గజశాల,గుర్రపుశాల, గోశాలలను నిర్మించవలెను.స్నానాలంకరణముల సహితముగా విహారస్థలమును కల్పన చేయవలెను.

**ఆస్థానమణ్టపో వాపి చతు:స్తమ్భాదిభూషిత:**

**డోలాశయనశాలా చ గర్భగేహాన్తరే మతా** 11

ఆస్థానమండపమును నాలుగు స్తంభములతో నిర్మాణము చేయవచ్చును. ఇదే విధముగా డోలా (పల్లకి) శయన శాలలను గర్భగృహాంతరములో నిర్మించవచ్చును.

**ప్రదక్షిణ తలసేవా ప్రాప్తిస్థల కల్పనము :-**

**ప్రదక్షిణతలస్థానం సేవాప్రాప్తి స్థలాని చ**
**సవ్యే వా పురతో భాగే వాహనారోహమణ్టప:** 12

దేవాలయములో ప్రదక్షిణ చేయుటకు తగిన స్థలమునేర్పాటు చేయవలెను. సేవా ప్రాప్తి స్థలముండవలెను. కుడి ప్రక్క లేక ముందుభాగములందు వాహనమునధి రోహించుటకు తగిన మండపము నిర్మించవలెను.

**దక్షిణే మిత్రభాగేన భూధరే వా పుర: స్థలే**
**ముఖవీథ్యాం మాఠవీథ్యాం వాహనారోహణస్థలమ్** 13

మందిరమునకు దక్షిణభాగములో లేక వాస్తుపదానుసారము మిత్ర,భూధర పదము లలో లేక ముందున్న ముఖ్యవీధి,మఠవీధిలో వాహనములనధిరోహించుటకు తగిన స్థల ముండవలెను.

**నానాశీలాసమాయుక్తం నానా కల్పన భూషితమ్**
**నానాగోపానసీయుక్తం నానాగోపురకల్పనమ్** 14

ఈ విధముగా దేవాలయము అనేక విధములైన శాలలతో కూడి నిర్మించవలెను. నిర్మాణమునకు అనేక విధములైన కల్పనలు చేయవలెను. గోపానసీ (చూరుకమ్మి) సహితముగా అనేక గోపురముల నిర్మాణము చేయవలెను.

**సచిత్రశిఖరై రమ్యం దృఢకల్పం ప్రకల్పయేత్**
**న మణ్డలస్థానయుతం న న్యూనం నాపి చాధికమ్**
**దోషహీనం గుణోపేతం కల్పయేచ్ఛిల్పవిత్తమ:** 15

అనేకమైన శిఖరములతో సుందరమైన చిత్రములతో దృఢముగా నిర్మాణము చేయవలెను. మండలస్థాన యుక్తము కాకుండ మానప్రమాణములతో న్యూనాధికములు లేకుండ నిర్మాణము చేయవలెను. శిల్పకోవిదులు దేవాలయమును ఎల్లప్పుడు దోషర హితము గుణయుక్తముగా నిర్మాణము చేయవలెను.

**దేవప్రాసాద లక్షణ కథననామక డెబ్బది రెండవ అధ్యాయము సమాప్తము**

## 73. గర్భగృహ లక్షణ కథననామక త్రిసప్తతితమాధ్యాయము

**హరేర్హరస్య ధాతుర్వా తద్దేవీనామనేకథా**
**ఆధారాసన సంయుక్తం స్థానం గర్భగృహం మతం** 1

(ఈ అధ్యాయములో గర్భగృహ లక్షణములు తెలుపబడుతున్నవి) దేవాలయములో విష్ణువు, శివుడు బ్రహ్మాది దేవతలు వారి దేవేరుల మూర్తులకు ఆధారమైన స్థానమును గర్భగృహమందురు. ( ప్రతిమల ప్రతిష్టకు ఆధారమైన ఆసనములతోపాటు దక్షిణ భారత దేశములలో మందిరములలో మూలాధార యంత్రరూపములో పట్టబీజాక్షర యంత్రస్థాపనము కూడ చేయబడును. ఉత్తర భారతదేశములో ఈపద్ధతి దేవీ మందిరములు, గ్రహాలయములలో కనబడును)

**సమనేత్రం సమద్వారం ద్వారపఙ్కక భాసురమ్**
**ద్వారత్రయ సమాయుక్తం గ్రామ్యమాహుర్మనీషిణ:** 2

సమనేత్రముతో (నిలువుగా) సమానముగా ద్వారములను సుందరముగా నిర్మించ వలెను. ఈద్వారములు ఐదు సంఖ్యలోనుండవలెను. గర్భగృహములో మూడుద్వారములు కూడ ఉండవచ్చును. పండితులు దీనిని గ్రామ్యమని తెలిపిరి.

(మొదట ప్రాకార ద్వారము, రెండవ మూడవ ప్రాకార ద్వారములు సరళరేఖా యుక్తముగా నేరుగా ఆలయమునకు మధ్యభాగములో స్థాపన చేయవలెను. ఈ మూడు ద్వారములతోపాటు నాగరాది విశాలమైన దేవాలయములలో ఇంకను రెండు ద్వారములు నిర్మించిన మొత్తము ఐదుద్వారములగును)

**ద్వారపాలాన్వితం తస్య పార్శ్వస్థానం ప్రకల్పయేత్**
**దణ్డద్వయవ్యాసమానమథవా హీనమానకమ్** 3

ప్రథమద్వారమునకు రెండువైపుల ద్వారపాలకులను నిర్మించవలెను. ఈద్వారముల ఎత్తు రెండు రాజదండముల వ్యాసమానముతో నుండవలెను. లేనియెడల కొంచెము తక్కువ ప్రమాణముతోకూడ నుండవచ్చును.

**గర్భగేహ ప్రమాణము :-**

**తన్మానం ద్విగుణం వాపి తన్మానం త్రిగుణం తు వా**
**గర్భగేహస్య దైర్ఘ్యన్తు కల్పయేచ్ఛిల్పవిత్తమ:** 4

శిల్పవేత్తలు గర్భగృహమును ఉక్తప్రమాణమునకు రెట్టింపు లేక మూడురెట్లుండునట్లు పొడవును కల్పించవలెను.

**అంత: ప్రదక్షిణోపేతమథవా తేన హీనకమ్**
**పార్శ్వయోర్వా పృష్ఠభాగే గోముఖస్థానకం మతమ్** 5

గర్భగృహము లోపల ప్రదక్షిణ సహితముగా నిర్మించవలెను. ప్రదక్షిణపథ హీనము గా కూడ నిర్మించవచ్చును. దీనికి పార్శ్వభాగము లేక పృష్ఠ (వెనుక)భాగములో గోముఖ స్థానమును (తీర్థజలము పోవుటకు దారి) నిర్మించవలెను.

**కుడ్యోత్సేధ ప్రమాణము :-**

**ద్విదణ్డం వా త్రిదణ్డం వా కుడ్యోత్సేధమథాధికమ్**
**ద్వారాన్తరే వేదికా వా క్షుద్రదేహల్యథాపి వా 6**

గర్భగృహములో రెండు లేక మూడు రాజదండముల ఎత్తులోగోడలను నిర్మించవలెను. ఈ ప్రమాణమున కన్న అధికముగా కూడ నుంచవచ్చును. ద్వారాంతరముపై వేదికను, లేక చిన్న దేహలీ (గడప)మార్గమును నిర్మించవచ్చును.

**నానాపోష సమాయుక్తా ముఖతోరణమణ్డితా**
**దేవస్థానం వేదికాఢ్యం తదధిష్ఠానకం మతమ్ 7**

వివిధవిధములైన పోషనామక దీపస్థానములను, ముఖతోరణములతో గర్భగృహము ను సుందరముగా చేయవలెను. దేవస్థానములో నిర్మించు వేదికను అధిష్ఠానమని తెలిపెదరు.

**తస్మాన్నిమ్నక్రమేణాత్ర పూర్వభాగ: ప్రకీర్తిత:**
**ప్రతిద్వారతలం ద్వారపాలస్థానమథాపి వా 8**
**అన్తర్నిమ్నం బహి: పృష్ఠేకూర్మాకారమథాపి వా**
**నానాధిష్ఠానోపపీఠసంయుతం మూలభూమికమ్ 9**

గర్భగృహమునకు పూర్వభాగమును పల్లముగా నుండునట్లు నిర్మించవలెను. ద్వార భాగములో ద్వారపాలకుల స్థానముండవలెను. బయటివైపున వెనుకభాగము కూర్మాకారములో నుండునట్లు నిర్మించవలెను. ఈ విధముగా మూలభూమి అనేకమైన అధిష్ఠానములతో నుండునట్లు నిర్మించవలెను.

**గర్భన్యాసేన సంయుక్తం యన్త్రపట్టేనచాన్వితమ్**
**సర్వేషామపి దేవానాం దేవీనామేవమాచరేత్ 10**

ఈ విధముగా గర్భగృహము గర్భన్యాసముతో యంత్రపట్టికలతో కూడినదై దేవీదేవతల కొరకు నిర్మాణము చేయవలెను.

**నానాఙ్గణ విభక్తాఙ్గ బహిరఙ్గణ కల్పితమ్**
**తత్రస్థాప్యం శుభేకాలే దేవానాం బేరజాలకమ్ 11**

వీరికొరకు వివిధ ప్రాంగణములు బయటివైపున కల్పన చేయవలెను. శుభ సమయము చూచి దేవీ దేవతల మూర్తులను మంగళవాయిద్యాలతో కూడి స్థాపన చేయవలెను.

**నయనోన్మీలనం ప్రాయశ్చాత్ర కార్యముదాహృతమ్**

**కర్పూర చన్దనరసై: సేచయేద్వాసయేదపి** 12

స్థాపన చేసిన తర్వాత శుభసమయము చూచి ప్రతిమల నయనోన్మీలన సంస్కారము చేయవలెను. దీనికొరకు కర్పూరము చందనముల మిశ్రమముతో ప్రతిమలనభిషేకించి సుగంధమును లేపనముగా చేయవలెను.

(మానసారములో 58 శ్లోకములలో దేవీ దేవతల నేత్రోన్మీలన (కళ్ళు తెరచుట) కార్యము వర్ణింపబడినది. సూర్యోదయమైన తర్వాత వెలుగు నాలుగువైపుల ప్రసరించు నట్లు దేవతలకు నయనోన్మీలనమైన అంధకారము నాశనమగును. నయనోన్మీలన కార్యము చేయకున్న అర్థనాశము కలుగును. అందువలన ఈ కార్యము తప్పక చేయవలెను )

**దేవబ్రాహ్మణవిభేదేన తత్స్థానం ద్వివిధం మతం**
**తత్ర పూర్వస్థలే భద్రమణ్డపం కారయేన్నృప:** 13
**తత్పూర్వమణ్టపం వాపి ప్రభాష్టముఖ కేలికమ్**

గర్భగృహమును 1. దేవ 2. బ్రాహ్మభేదముతో రెండు విధములుగా తెలుపబడెను. (గర్భగృహమునకు పూర్వభాగము బ్రహ్మభాగమగును.దేవవేదిక స్థాపనస్థలము దేవ స్థానమగును) దీనికి పూర్వభాగములో రాజు భద్రమండలమును నిర్మించవలెను. ముందు భాగము ముఖమండపము లేక ప్రభాష్టముఖకేలికమును నిర్మించవలెను.

**భద్రమండప, పూర్వమండప లక్షణము :-**

**చతుస్తమ్భసమోపేతం వా స్తమ్భాష్టక సముజ్జ్వలమ్** 14
**షోడశస్తమ్భయుక్తం వా మహతీ శాలకా మతా**
**చిత్రస్తమ్భసమోపేతా వలభీతోరణోజ్జ్వలా** 15

గర్భగృహమండపమును నాలుగు లేక ఎనిమిది ఉజ్జ్వల స్తంభములతో నిర్మించవలెను. పదహారు స్తంభములతో కూడ నిర్మించవచ్చును. అక్కడ మహాశాలను కూడ నిర్మించవచ్చునని కొందరిమతము. చిత్రయుక్తమైన అనేక స్తంభములతో వలభి తోరణములతో సుందరముగా నిర్మాణము చేయవలెను.

**గర్భగేహ ముఖద్వార యుక్త కల్పనముత్తమమ్**
**జఙ్గమాస్థానవాహాది మణ్టపాదీన్ప్రకల్పయేత్** 16
**సంయుక్తా వా వియుక్తా వా ద్వారాన్తే స్తమ్భపార్శ్వవా**

గర్భగృహమునకు ముఖ్యద్వారమును నిర్మించవలెను. జంగమ ప్రతిమలు వాటి ఉత్సవాదులలో ఆరోహణార్థము వాహనములు, వాటికొరకు మండపాదుల నిర్మాణము చేయవలెను. ఈ మండపములు జంటగా నుండవచ్చును. లేక వేరువేరుగా నిర్మించ వచ్చును. ద్వారముల చివరిలో స్తంభముల ప్రక్కన వీటిని నిర్మించవచ్చును.

**దూపదేవీ స్థానము :-**

**దీపదేవ్యస్థాపనీయా నానాలఙ్కార భూషితా:** 17
**అథవా దీపకీలాదీం స్తోరణే విన్యసేత్క్రమాత్**
**స్తమ్భపఙ్జరయుక్తం వా క్షుద్రద్వారయుతం క్వచిత్** 18

దూపదేవీ స్వరూపములను అనేకమైన అలంకరణలతో స్థాపన చేయవలెను. వీటితో పాటు దీపపాత్ర త్రాళ్ళతోకూడి, తోరణములను సవ్యక్రమములో నిర్మాణము చేయవలెను. వీటిని కొన్నింట స్తంభములతో కూడి కొన్నింట పంజరముతో కూడి నిర్మించవలెను. లఘుద్వారములతో పాటు కల్పన చేయవచ్చును. (దేవాలయములో గర్భగృహము ప్రకాశవంతముగా నుండుటకు దీపస్తంభము, దీపదండము, దీపతోరణము, దీపమాలిక, దీపకీలాదుల స్థాపన చేయుట జరుగును. ఇవి భగవత్కృపను కలిగించును.

**దణ్డం యవనికాక్రాన్తం డోలాస్థానఞ్చ కల్పయేత్**
**ముఖవేదీసమాయుక్తం నైవేద్యాసన సంయుతమ్**
**యుక్త్యా ప్రకల్పయేద్గర్భగేహమేవం ప్రమాణవిత్** 19

గర్భగృహములో అలంకరణ మండపముతోపాటు యవనికా దండమును (పరదా తగిలించుకొనుటకు దండము) డోల (ఉయ్యాల) స్థానమును కల్పన చేయవలెను.

నైవేద్యము నివేదనము చేయుటకు ఉచితమైన ఆసనమును కల్పించవలెను. ఈ విధముగా ఉచితమైన విధముగా శిల్పప్రమాణానుగుణముగా దేవాలయములో గర్భ గృహ నిర్మాణము చేయవలెను.

**గర్భగృహ లక్షణ కథననామక డెబ్బదిమూడవ అధ్యాయము సమాప్తము**

## 74. శతస్తంభ లక్షణకథననామక చతు:సప్తతితమాధ్యాయము

**నిర్మాణం మణ్డపానాన్తు బహురూపం స్థలార్హకమ్**
**కారయేన్మానవిచ్ఛిల్పీ దేవాగారే విశేషత:** 1

(ఈ అధ్యాయములో పెద్ద దేవాలయములలో వార్షిక మహోత్సవములలో నిర్మాణ యోగ్యమైన మండప లక్షణములు తెలుపబడుతున్నవి) వాస్తులో లభించు స్థలము ననుసరించి అనేక విధములైన మండపముల నిర్మాణము జరుగును. ప్రమాణ విదులైన శిల్పులు దేవాలయములలో మండపములను విశేషరూపములో నిర్మాణము చేయవలెను.

**మండపనామములు :-**

**అభిషేకాయ దేవానామలఙ్కారాయ చ క్వచిత్**
**జననార్థం క్వచిద్దేవ్యా వివాహాయ క్వచిన్మతమ్** **2**
**భట్టారక నృపానుజ్ఞాచోదితో మానభేదవిత్**
**దేవానామపి దేవానాం నిత్యనైమిత్తికోత్సవా:** **3**

దేవాలయములలో దేవతల అభిషేకము అలంకరణాదులకు వివాహాది పూజానిమిత్తము మండపముల నిర్మాణము చేయబడును.అందువలన ఆజ్ఞానుసారము భట్టారక పురోహితులు దేవీదేవతల కొరకు 1.నిత్యోత్సవము 2.నైమిత్తికోత్సవముల కొరకు మండప కల్పన చేయుదురు.(ఈ సందర్భముగా మండపముల నామములను వ్యాఖ్యాకారుడు తెలియజేసెను. 1.అభిషేకమండపము 2.అలంకారమండపము 3. యాగమండపము 4.వివాహ మండపము 5.ఆస్థానమండపము 6. వసంత మండపము 7. గ్రీష్మమండపము 8.వార్షిక మండపము 9.కార్తిక మండపము 10.విహార మండపము 11.జప మండపము 12. అధ్యయన మండపము 13. వాహన మండపము 14. ప్రణయ మండపము 15.వసంతోత్సవ మండపము 16. దమనికోత్సవ మండపము 17.డోలా మండపము 18.శయన మండపము 19.మాసోత్సవ మండపము 20. పక్షోత్సవ మండపము 21.సంవత్సరోత్సవ మండపము 22.నిత్యోత్సవ మండపము 23. నైమిత్తికోత్సవ మండపము 24. ఆఖేట (వేట) మండపము.

**యథా సులభసాధ్యాస్సస్తథా మణ్టపకల్పనమ్**
**కారయేన్మతిమాన్యుక్త్యా సర్వం తత్ఫలయోగ్యకమ్** **4**

ఉపయుక్త మండపములను అనుకూలమైన సులభసాధ్యమైన సాధనములతో నిర్మాణము చేయవలెను. లభించు స్థానాదులననుసరించి (దేవాలయ పరిసరములో నున్న ప్రాకారము బాహ్యప్రదేశము,దగ్గరగానున్న వీధి,మాడవీధి, స్థలాంతర భూమి మున్నగునవి) యుక్తియుక్తముగా మండప నిర్మాణము చేయవలెను.

**మండప స్తంభ కల్పనము :-**

**చతు:పాదయుతం వాపి క్వచిదష్టపదాన్వితమ్**
**దశపాదయుతం వాపి ద్వాదశాఙ్ఘ్రి సమన్వితమ్** **5**
**షోడశస్తమ్భయుక్తం వా స్తమ్భవింశతి సంయుతమ్**
**చతుర్వింశతి పాదాఢ్యమష్టావింశతి పాదకమ్** **6**
**ద్వాత్రింశత్స్తమ్భయుక్తం వా చత్వారింశత్పదం తథా**
**పఞ్చాశత్స్తమ్భయుక్తం ద్విపఞ్చాశత్పదం క్వచిత్** **7**
**చతుష్షష్టి పదోపేతమశీతి స్తమ్భభాసురమ్**
**శతస్తమ్భయుతం వాపి మణ్డపం బహురూపకలమ్** **8**

దేవాలయములో సామర్థ్యమునసుసరించి నాలుగు స్తంభములతో మండప నిర్మాణము చేయవచ్చును.లేదా ఎనిమిది స్తంభములు, పది స్తంభములు, పన్నెండు స్తంభముల మండపము నిర్మించవలెను.ఇదే విధముగా పదహారు స్తంభములు, ఇరువది, ఇరువది నాలుగు, ఇరువది ఎనిమిది, ముప్పది రెండు, నలుబది, ఏబది, ఏబదిఐదు స్తంభములను నిర్మించవచ్చును. యథాశక్తితో అరువది నాలుగు, ఎనుబది, వంద స్తంభముల మండపములను అనేక రూపములలో నిర్మించవచ్చును.

**స్తమ్భస్థాపన కార్యార్థపూర్వాఙ్గణ సమన్వితమ్**
**శిలాభిరేవ దేవానాం యతీనాఞ్చ మఠక్రియా 9**
**లోహైర్ద్రవ్యాన్తరై ర్భూపమణ్డపం స్థాపయేత్క్రమాత్**

స్తంభస్థాపన చేయుటకు ముందు వాటి ముందుభాగములో ప్రాంగణమును కల్పన చేయవలెను. దేవాలయములు, యతుల ఆశ్రమములు, మఠములు, రాతి స్తంభములతో నిర్మించవలెను.లోహాది ధాతు ద్రవ్యముల ప్రయోగము రాజులు నిర్మించు మండపము లలో నుపయోగించవలెను.

**జపమణ్డపకం వాఽపి వేదాధ్యయనమణ్డపమ్ 10**
**అధిష్ఠానయుతం ప్రాయశ్చిరకాలాయ కల్పతే**
**సోపపీఠ స్తమ్భపాలిం చిత్రాలఙ్కరణాన్వితమ్ 11**

జపామండపము లేక వేదాధ్యయన మండపము నిర్మాణము చేయునపుడు చిరకాలము నిలిచియుండుటకు అధిష్ఠానయుక్తముగా చేయవలెను. దానితోపాటు ఉప పీఠము స్తంభపాలియుక్తముగా నిర్మించవలెను.చిత్రాదులతో అలంకరించవలెను. (న్యాయశాల,గజశాల,అశ్వశాల, వైద్యశాల, మున్నగువాటి నిర్మాణములలో ప్రస్తర స్తంభముల ప్రయోగము చేయబడును. కాని క్షత్రియాదుల మండపములలో ఈ నిర్మాణము చేయరాదు. వారికొరకు విహారమండపములను లోహస్తంభములతో లేక చందన వృక్షఖండములతో నిర్మాణము చేయవలెను.

**ముఖాఙ్గణసమోపేతం పార్శ్వాఙ్గణ సమన్వితమ్**
**చతురఙ్గణయుక్తం వా సవారం వా వివారకమ్ 12**

ఈ మండపములకు ముందు భాగమున ప్రక్కలందు ప్రాంగణ నిర్మాణము చేయవలెను. నాలుగువైపుల ప్రాంగణ నిర్మాణము చేయవచ్చును. అనగా నాలుగు వైపుల ఖాళీస్థలమునుంచవలెను.ఇది ఆవరణసహితముగాగాని లేక ఆవరణ రహితము గా గాని నిర్మించవచ్చును.

**సమరేఖా దృష్టిహీనం సమోత్తుఙ్గ విశాలకమ్**
**వాజివక్త్రేణ సంయుక్తం గజవక్త్రాన్వితం క్వచిత్ 13**
**యాలీముఖసమోపేతం పార్శ్వచక్ర సమన్వితమ్**

మండపములోని స్తంభములను సమరేఖలో నిర్మాణముతో, దృష్టిదోషాది రహితముగా చేయవలెను.వాటిలో సమానరూపములో అశ్వముఖములను లేక గజ ముఖములను నిర్మాణము చేయవలెను.యాలీముఖము (సింహముకన్న బలమైన జంతువు)ను ప్రక్కలందు చక్రాది రచనను సుందరముగా చేయవలెను.

**సోపానస్థాపనము :-**

**సోపానసంయుతం వాపి కల్పయేత్సుమనోహరమ్** **14**

ఈ మండపములలో సోపానముల నిర్మాణము అనేక విధములుగా సుందరముగా నిర్మించవలెను.

**ముఖప్రస్తరయుక్తం వా ఊర్ధ్వప్రస్తరణాన్వితమ్**
**వలభీకల్పనం చోర్ధ్వే వరణఞ్చ యథాక్రమమ్** **15**

వాటిముందు భాగములో రాతినిర్మాణము ప్రస్తరముల ప్రయోగము చేయవలెను. వలభి కల్పన చేసి దానిపై సున్నపు లేపనము చేయవలెను.

**ఏకద్రవ్యసమాయుక్తం విమానశిఖరోజ్జ్వలమ్**
**భిత్తికోష్ఠ సమాయుక్తం కర్ణనాసాదిమణ్డితమ్** **16**
**యుక్త్యా కల్పాన్తరయుతం స్థాపయేన్మణ్డపం దృఢమ్**
**శఙ్కరస్య హరేర్వాపి ధాతుర్దేవీ గణస్య చ** **17**

మండపములను ఒకేద్రవ్యముతో నిర్మాణము చేయవలెను.(రాతితోగాని,ధాతువుతో గాని,కాష్ఠముతోగాని పూర్తిగా నిర్మించవలెను) వీటిపై విమానములను ఉజ్జ్వలమైన శిఖరములతో నిర్మించవలెను. యుక్తియుక్తముగా మండప నిర్మాణమును దృఢతరముగా ప్రయత్నపూర్వకముగా చేయవలెను. ఈవిధముగా లక్షణ యుక్తముగా భగవానుడైన శివుడు, విష్ణువు లేక విధాత దేవీదేవతల కొరకు నిర్మాణము చేయబడును.

**శతస్తంభ మండప లక్షణము :-**

**క్వచిన్మణ్డపకల్పస్తు శతస్తమ్భసమన్విత:**
**స్థాప్య: పఞ్చవిదో యుక్త్యా పూర్వాఙ్గణయుతోఽపి వా** **18**

వార్షికోత్సవముల కొరకు కొన్ని మండపములు వందస్తంభములతో నిర్మించబడును. వీటిని ఐదు విధములుగా నిర్మింతురు. వీటికి పూర్వభాగములో ప్రాంగణముండును.

**సూర్యకాంత శతస్తంభ లక్షణము :-**

**ఆద్యస్తుసూర్యకాన్తస్స్యాత్సూర్యసఞ్జ్ఞా పదావలి:**
**రేఖాద్వయం పూర్వభాగే తథా పశ్చిమభాగికే** **19**
**తన్మధ్యే షోడశపదం సవ్యే సవ్యేతరేఽపి చ**
**తన్మధ్యస్థానభాగే చ షోడశస్తమ్భ కల్పనమ్** **20**

(ఐదు విధములైన వందస్తంభముల మండపములో మొదట సూర్యనామముగల

మండపము గూర్చి తెలియజేయబడుతున్నది)

సూర్యకాంత నామక మండపములో పన్నెండేసి సంఖ్యలో స్తంభములు నిర్మించ బడును. ఇవి రెండురేఖలుగా ముందుభాగములో రెండు భాగములుగా వెనుకభాగములో రెండుభాగములుగానుండును. వీటి మధ్యలో పదహారు స్తంభములు కుడి ఎడమభాగము లందు వాటిమధ్యలో పదహారుస్తంభములు నిర్మింపబడును.

**తదన్తస్తు చతుష్పాద స్థానం తద్దైవతం మతమ్**
**సర్వత్ర దేవభాగస్తు తుఙ్గో వాఽధిష్ఠితోఽపి వా** 21
**ఆయుగ్మ పఙ్త్తిసంయుక్తో నానాచిత్ర మనోహర:**

వీటిలోపలి నాలుగు స్తంభములను దైవ స్వరూపములుగా భావింతురు.దీనిలో దేవభాగస్తంభములు ఎత్తుగా అధిష్ఠానయుతముగా నిర్మించవలెను. వీటిని విషమ పంక్తిలో నిర్మించవలెను.స్తంభములపై వివిధ చిత్రములను రచింపవలెను.

**సూర్యకాంతశత స్తంభ మండపము**



**చంద్రకాంత శతస్తంభ లక్షణము :-**

**ద్వితీయశ్చన్ద్రకాన్త స్స్యాత్సవ్యసవ్యేతరాత్మకమ్** 22
**భాగం విభజ్య వేదేన షణ్ణవత్యఙ్ఘ్రి కల్పనమ్**
**మధ్యే వేదపదస్థానం తద్దైవతముదీరితమ్** 23

రెండవదైన చంద్రకాంత మండపమును కుడి ఎడమభాగములలో విభజించి నాలుగు లేక ఆరు స్తంభములుంచవలెను.మధ్యలో నాలుగు స్తంభములు దేవతా నామముతో కల్పన చేయవలెను.



ఇంద్రకాంత శతస్తంభ లక్షణము :-

తృతీయశ్చేన్ద్రకాన్త స్స్యాత్పార్శ్వేషట్ ప్రమాణకమ్
స్తమ్భకల్పనమత్రోక్తం వసుపఙ్క్తీః ప్రకల్పయేత్ 24
మధ్యేవేదపదస్థానం తద్దైవముదీరితమ్

ఇంద్రకాంత మండపములో పార్శ్వభాగములో ఆరేసి స్తంభములుండను. ఇటువంటివి ఎనిమిది పంక్తులతో నిర్మాణము చేయవలెను. మధ్యలో దేవతాపదరూపములో నాలుగు స్తంభములను నిర్మాణము చేయవలెను.



గంధర్వకాంత శతస్తంభ మండప లక్షణము :-

చతుర్థో గన్ధర్వకాన్తశ్చతుష్కోణే చతుః క్రమాత్ 25
స్తమ్భషోడశకం స్థాప్యం తదన్తశ్చయథామతమ్

చంద్రకాంత మండపములో నాలుగుకోణములో నాలుగేసి క్రమములో(ముందు వెనుక నాలుగేసి చొప్పున మొత్తము ఎనిమిది) స్తంభములుండును. వీటి తర్వాత యథామతముగా పదహారు స్తంభములను స్థాపించవలెను.

**పూర్వపృష్ఠపదోపేతనాగపాదప్రకల్పనమ్** 26
**తత్సఙ్ఖ్యాకం తదన్తశ్చ చతు: పఙ్క్తిక్రమాత్పదమ్**
**తదన్తర్వేదపాదన్తు దైవస్థానముదాహృతమ్** 27

పూర్వపృష్ఠ పదానుసారము ఎనిమిది స్తంభములు స్థాపించవలెను. ఈ సంఖ్య తర్వాత చివరిలో నాలుగు పంక్తుల క్రమములో స్తంభములను స్థాపించవలెను. దానిలోపల నున్న నాలుగు స్తంభములను దేవస్థానములుగా తెలిపిరి.

**గంధర్వకాంత శతస్తంభ మండపము**



**బ్రహ్మకాంత శతస్తంభ మండప లక్షణము :-**

**పఞ్చమో బ్రహ్మకాన్త స్స్యాన్ముఖ పాదేஉష్ట పాదకమ్**
**ఋష్టే చ తత్క్రమాత్ఫమ్భస్థాపనం చాత్రగణ్యతే** 28

ఐదవదైన బ్రహ్మకాంత మండపములో ముఖభాగములో ఎనిమిది స్తంభములు స్థాపించ బడును. వెనుకవైపున కూడ ఇదేక్రమములో స్తంభములుండును.

**తదఙ్గణస్థాపనమాహుశ్శిల్పశాస్త్రవిశారదా:**
**తతష్షట్స్తమ్భ విన్యాసద్వయం స్థాప్యన్తు పార్శ్వయో:** 29

ఈ మండపములో ప్రాంగణముల స్థానముకూడ పండితులచే తెలుపబడినది. దీని పార్శ్వభాగములో ఆరేసి స్తంభములతో నిర్మాణముండును.

**పృష్ఠేచైవం స్థాపనీయం మధ్యే ద్వాత్రింశ దఙ్ఘ్రికమ్**
**తన్మధ్యే వేదపాదన్తు తద్దైవతముదాహృతమ్** 30

ఇదేవిధముగా వెనుకభాగములో కూడ స్థాపించవలెను. మధ్యభాగములో ముప్పది రెండుస్తంభములను స్థాపించవలెను. దీనికి మధ్యక్షేత్రములో దేవపదానుసారము నాలుగు స్తంభములను నిర్మించవలెను.

బ్రహ్మకాంత శతస్తంభ మండపము



**వివిధాలంకారమండప నిర్మాణము :**

**అన్యకల్పనేతత్తు విషమ స్థానకం మతమ్**
**ఆద్యం సమం కల్పమాహుశ్శాస్త్రజ్ఞా వేదపారగా: 31**

ఈ మండప నిర్మాణ సందర్భములో శాస్త్రవిదులు విషమస్థానక స్తంభములను స్థాపన చేయవలెనని తెలిపిరి. మొదటి రచన సమస్థానక స్తంభములతో జరుగును.

**సమరేఖాం దృష్టిహీనం మనోహరిప్రకల్పనమ్**
**స్తమ్భానాం ముఖభాగేషు పూర్వోత్తరపదస్థలీ 32**

ఈ స్తంభములు సమకోణములో దృష్టిదోష రహితముగా అతిసుందరముగా నిర్మించ వలెను. స్తంభములకు ముఖభాగములో పూర్వఉత్తర స్థంభములకు తగిన స్థలముండవలెను.

**యథావిభవత: స్థాప్యా నానాలఙ్కారమణ్డితా**
**స్థాపనీయా విశేషేణ దేవానాం ప్రీతిదాయినీ 33**

సంపద సామర్థ్యముల ననుసరించి ఈమండపములను అనేక అలంకరణలతో విశేష రూపములో దేవతల ప్రీతికొరకు నిర్మాణము చేయవలెను.

**శతస్తంభ మండప లక్షణకథన నామక డెబ్బదినాల్గవ అధ్యాయము సమాప్తము**

## 75. విమాన లక్షణ కథననామక పంచ సప్తతితమాధ్యాయము

**సర్వేషామపి దేవానాం దేవీనామపి సేవినామ్**
**గర్భగేహస్య మౌలౌ యత్కల్పనం రక్షణార్థకమ్ 1**
**తద్విమానమితి ప్రాహుశ్శిల్పశాస్త్ర విశారదా:**

(ఈ అధ్యాయములో విమాన లక్షణములు తెలుపబడుతున్నవి) దేవీదేవతలందరకు అన్ని సేవ్యస్వరూపములకు గర్భగృహముపై రక్షణకొరకు నిర్మాణముండును. శాస్త్రవేత్తలు

ఈ నిర్మాణమును విమానమని తెలిపిరి.

**ప్రతిలోమక్రియాం తత్ర స్థాపయేచ్ఛిల్పకోవిద: 2**
**తత్కల్పనకలం (సమం) కృత్స్నం విమానాధిష్టితం మతమ్**

శిల్పకోవిదులు దీనిని ప్రతిలోమ క్రమములో స్థాపన చేవయవలెను. అనగా గర్భ గృహ ప్రమాణానుసారము అధిష్ఠానము దానిగుణానుసారము ఎత్తు ఉండవలెను. ఎత్తు ననుసరించి విమాన నిర్మాణము చేయవలెను. ఈ నిర్మాణమును సమస్వరూపమైన విమాన అధిష్ఠానమని తెలిపిరి.

**గర్భగృహ స్థాపనాకారము :-**

**మణ్డలచతురశ్రం వా వ్యాసాధిఖ్యం క్వచిన్మతమ్ 3**
**గజపృష్ఠాకారవద్వా చాపాకారం క్వచిన్మతమ్**

దేవాలయ గర్భగృహము మండలాకారము లేక చతురస్రాకారములో నుండవలెను. కొందరిమతము ననుసరించి వ్యాసమధికముగా నుండవచ్చును. గజ పృష్ఠాకారములో కొందరిమతము ననుసరించి ధనుషాకారముగా గర్భగృహమును నిర్మించవచ్చును.

**ఆధారమానద్విగుణం త్రిగుణం వా చతుర్గుణమ్ 4**
**ఔన్నత్యం కల్పయేత్తస్య ముఖవర్ధన సంయుతమ్**
**అధిష్ఠాన - స్తమ్భ - కర్ణ - ప్రస్తారాఖ్య - విభాగభాక్ 5**

ఈ విమానమును ఆధారమాన ప్రమాణమునకు ద్విగుణ, త్రిగుణ,చతుర్గుణ ప్రమాణముతో నిర్మించవచ్చును. అగ్రభాగము వృద్ధి సహితముగా నుండును. అధిష్ఠానము,స్తంభము,కర్ణము,ప్రస్తరనామకవిభాగములతో నిర్మాణము చేయవలెను.

**చతుర్భాగౌన్నత్య కల్ప్యం పురయేత్ఖణ్డనక్రమాత్**
**శైలం సౌధం లోహమయం విమానం దృఢసన్ధికమ్ 6**
**తక్షయేద్వర్థయేన్మానక్రమతష్టఙ్కభేదనై:**

దీని అధిష్ఠానమునకు నాలుగు వంతులు ఎత్తులో ఖండములతో పూర్ణరూపముగా క్రమముగా నిర్మాణము చేయవలెను. దీనికొరకు యథాస్థానములో పాషాణములు, సున్నము, లోహాదిధాతువులప్రయోగము చేయుచు విమానమును దృఢముగా సంధి యుక్తముగా నిర్మించవలెను. టంకాదులతో ఉత్తరోత్తరముల మానప్రమాణ వృద్ధితో నిర్మాణము చేయవలెను.

**చతుర్భాగం నయేద్భూమౌ పాదుకా తత్ప్రమాణకా 7**
**ఏకేన కమ్పనిర్మాణమేకహస్త ద్విహస్తకమ్**
**ఊర్ధ్వస్తమ్భ ప్రమాణన్తు కల్పనాన్తరభేదత: 8**

విమానము కొరకు నిర్మితమగు అధిష్ఠానము పాదుకయని తెలుపబడెను. దానిని నాలుగుభాగములతో కూడిన ఆధారభూమితో నిర్మించవలెను. ఈపాదుకస్థానమునకు

పైభాగమున కంపతలమును నిర్మించవలెను.దీనిపై స్తంభమును ఒకహస్తము లేకరెండు హస్తముల ఎత్తులో నిర్మించవలెను.ఇతర భేదములతో కూడ నిర్మాణము చేయవచ్చును.

**ఉపపీఠం కల్పయేద్వా ప్రాన్త పట్టికయాయుతమ్**
**ద్వాభ్యామేకేన వా తత్ర ఉపానత్థానమీరితమ్ 9**

ఉపపీఠము ప్రాంతపట్టికతో కలిపి నిర్మించవలెను. దానితో పాటు రెండు లేక ఒకభాగముతో ఉపాన స్థానమునుంచవలెను.

**చతుర్భాగేనపద్మన్తు ముఖపత్ర సమన్వితమ్**
**కమ్పమేకేన కర్తవ్యం పార్శ్వనేత్రం ద్విభాగకమ్ 10**

నాలుగుభాగములతో పద్మమును నిర్మించవలెను. దానిని ముఖపత్రముతో జోడించ వలెను. ఒకభాగములో కంపము రెండవభాగమునుండి పార్శ్వనేత్రమును నిర్మించవలెను.

**పఞ్చభాగేన కుముదమేకే నోర్ధ్వతలం మతమ్**
**ద్విభాగేన మహాపట్టమగ్రపట్టం త్రిభాగత: 11**

ఐదుభాగములతో కుముదమును నిర్మించవలెను. ఒకభాగము తలము నేర్పాటు చేయ వలెను. రెండుభాగములతో మహాపట్టము, మూడుభాగములతో అగ్రపట్టము నిర్మించవలెను.

**వేదికా నాగబన్ధశ్చ పాదశ్చకమలం ఘట:**
**పఞ్చభాగఇ్చ షడ్భాగస్సప్తభాగోऽథ వా భవేత్ 12**

వీటితోపాటు వేదిక,నాగబంధము,పాదము,కమలము కలశము, ఇవి సాధారణ ముగా ఐదుభాగములు, ఆరు లేక ఏడుభాగములతోనుండును.

**ఫలకాబోధికాభాగో ద్విభాగశ్చ కపోతక:**
**ప్రస్తరశ్చాష్టభాగేన కథితో బహువక్త్రక: 13**

ఫలక, బోధిక ఒక్కొక్కభాగముతో, కపోతము రెండుభాగములతో నిర్మించవలెను. ప్రస్తరమును ఎనిమిదిభాగములతో బహుముఖముగా నిర్మించవలెనని తెలిపెను.

**గ్రీవాతు దశభాగేన చతురశ్రాకృతిర్భవేత్**
**మణ్డలాకృతిర్వా తు పట్టికా చ ద్విభాగికా 14**

గ్రీవమును పదిభాగములతో చతురస్రాకారములో నిర్మించవలెను. దానికి ముందు మండలాకృతి లేక గోళాకార ముండును.పట్టిక రెండు భాగములతో నుండును.

**నానాముఖ సమోపేతం మౌలిభాగయుతన్తు వా**
**స్థూపిప్రకల్పనం తత్ర లోహజం దృఢసన్ధికమ్ 15**

శిఖరము అనేక ముఖములుగా లేక ఒకభాగముగానుండును.స్తూపి నిర్మాణమును లోహములతో దృఢమైన సంధి బంధములతో నిర్మించవలెను.

**ప్రస్తరాన్తే మధ్యభాగే త్రిమూర్తిస్థానకైర్యుతమ్**

**పృథగ్బేరస్థలం వాపి పౌషస్థానమథాపి వా** 16
**దేవానామపి దేవీనాం దాసానాం గర్భగేహకే**

ప్రస్తరమునకు లోపలిభాగములో త్రిమూర్తి స్థానమును కల్పించవలెను. మూర్తికొరకు పృథక్స్థలమును కూడ నుంచవలెను. లేక పౌషాకృతి స్థలమును కూడ నిర్మించవచ్చును. గర్భగృహములో దేవీదేవతలను వారిదాసులను నిర్మాణము చేయవచ్చును. (దేవీదేవతల వాహనములు, చిహ్న భూతనందికేశ్వరుడు, గరుడ, హంస,మయూరాది మూర్తులను స్థాపన చేయవలెను.)

**కలిఙ్గం ద్రావిడం శౌరసేనికం కౌసలన్తథా** 17
**విమానకల్పనం కార్యం కుమ్భ పఙ్జరసంయుతమ్**
**బోధకాజాలకైర్యుక్తం ద్వారపాలాశ్రితస్తు వా** 18

విమాన నిర్మాణమును ద్రవిడ,కళింగ,శౌరశేన శైలులలో చేయవచ్చును. విమాన నిర్మాణములో కుంభము, పంజరములను నిర్మించవలెను. విమానములో బోధిక, జాలిక సహితముగా ద్వారపాలురను కూడ నిర్మించవలెను.

**రన్ధ్రహీనం మధ్యకల్పమవాగ్వక్త్రాది వర్జితమ్**
**దేవరూపసమోపేతం కల్పయేచ్చిత్ర భూషితమ్** 19

విమానములను రంధ్రదోషములు లేకుండ నిర్మించవలెను. మధ్యకల్పములో వాక్ మరియు ముఖాదులను వదిలి నిర్మించవలెను. దేవతల స్వరూపములను అనేక చిత్రములతో అలంకరించవలెను.

**కర్ణకూట క్రియోపేతం కీలకుమ్భయుతం క్వచిత్**
**సౌవర్ణం రాజతం తామ్రం కవచఞ్చక్వచిన్మతమ్** 20

కర్ణకూట సహితముగా కీలకుంభ యుక్తముగా నిర్మించవలెను. కలశస్తూపీ పర్యంతము బంగారము,వెండి,తామ్ర పట్టికలతో కొందరిమతము ననుసరించి కవచ యుక్తముగా చేసి నిర్మాణము చేయవలెను.

**విమాన లక్షణ కథననామక డెబ్బదిఐదవ అధ్యాయము సమాప్తము**

## 76. ప్రాకార లక్షణ కథననామక షట్సప్తతితమాధ్యాయము

**ప్రాకార కల్పనం కల్పరక్షకం ప్రథమం మతమ్**
**సైన్యవేశో ద్వితీయస్తు తృతీయస్త్వర్గలాదికమ్** 1

ఈ అధ్యాయములో దేవాలయ నృపాలయముల ప్రాకారముల నిర్మాణము గూర్చి వివరించబడుతున్నది. ప్రాకార నిర్మాణము వలన కల్ప,మందిర,రాజ ప్రాసాదాదులకు రక్షణ కలుగుట ప్రధానముగా జరుగును. సైన్యపు రక్షణ జరుగుట రెండవది, మూడవ

రక్షణ కార్యము అర్గలాదులకు (ద్వారములను బంధించి ఉంచుటకుపయోగపడు యంత్రములు) సంబంధించినది.

(దుర్గ, ప్రాసాదాదుల రక్షణకు వివిధ విధములైన ప్రాకారముల నిర్మాణము చేయుట జరుగును,ఇది ప్రథమ,ద్వితీయ,తృతీయములని మూడువిధములు. రాజభవనముల మొదటి ప్రాకారము చివరిలో రక్షణార్థము సైనికుల నివాసము ఏర్పాటు చేయబడును. అక్కడనే సైన్యమునకు ఉపయోగపడు అశ్వములు,గజాదులు, ఆయుధధారులైన సైనికుల నేర్పాటు చేయబడును. ద్వితీయ తృతీయ ప్రాకారములు పన్ను వసూలు చేసిన తర్వాత ఆద్రవ్యము నుంచు భాండాగారము, శాలాదుల కొరకు అర్గలాదుల నిర్మాణముతో నుండును.)

**పృథక్కల్పక్రియోపేతం కార్యాయ పరికల్పతే**
**దుర్గేషు రాజధాన్యాఇ్చ నగరేషు విశేషత: 2**

వీటి కొరకు వేరువేరుగా దుర్గముల నిర్మాణము జరుగును, రాజధానులు నగరముల కొరకు విశేషరూపములో నిర్మాణము జరగును.

**దైవం భౌపమితి ప్రోక్తం ద్వివిధం తత్ర్పకల్పయేత్**
**స్థలకల్పనయోగ్యం తత్కల్పయేద్ దృఢసన్ధికమ్ 3**
**ప్రతిలోమానులోమాభ్యాం మానం తస్య ద్విధా భవేత్**

వీటిని రెండు విధములుగా కల్పన చేయుదురు. 1.దేవపద ప్రాకారము 2. భౌమపద ప్రాకారము. వీటిని స్థలము ననుసరించి దృఢమైన విధముగా నిర్మాణము చేయుదురు. వీటికి రెండు ప్రమాణములున్నవి. 1.ప్రతిలోమ పక్షము 2. అనులోమ పక్షము (స్థలము ననుసరించి నిర్మాణము చేయుట ప్రతిలోమము. ప్రాకారపు ఉన్నతి ననుసరించి నిర్మించుట అనులోమ పక్షము)

**పాదపాద ప్రమాణేన వర్ధయేన్నృపమన్దిరే 4**
**దేవాఽధికం ప్రమాణం వా తత్సమం వా క్వచిన్మతమ్**

రాజభవన సందర్భములో నాల్గవవంతు ప్రమాణమును పెంచి ప్రాకార నిర్మాణము చేయవలెను. దేవాలయమునకు ప్రాకారము నిర్మించవలెనన్న కొంచెము అధికముగా లేక పూర్వోక్తమానముతో సమానముగా ప్రమాణమును గ్రహించవలెను.

(రాజభవనములో మొదటి ప్రాకారమును పన్నెండు హస్తముల ఎత్తులో నిర్మించవలెనని నియమము. ద్వితీయ ప్రాకారము పదిహేను హస్తముల ప్రమాణము కన్న ఎక్కువ ఉండవలెను.తృతీయ ప్రాకారము పద్దెనిమిది హస్తముల ప్రమాణ ముండవలెనని తెలుపబడెను.కొన్నిచోట్ల వీటికి నాల్గవవంతు అధికముగా కూడ ప్రమాణము నుంచవచ్చును.

**ప్రాకార నిర్మాణ స్థాపనస్వరూపము :-**

**దుర్గేషు కూపసంయుక్తం త్రుటనస్థాన కాన్వితమ్ 5**
**క్షుద్రమణ్డల యుక్తం వా స్థలమానవశాన్నయేత్**
**మధ్యాఙ్గులి సమాయుక్తం పిఙ్ఛవర్ధనసంయుతమ్ 6**

దుర్గ నిర్మాణము చేయునపుడు కూపనిర్మాణము కూడ చేయవలెను. త్రుటన నామక స్థలములతో క్షుద్రమండలముతో కూడియుండవలెను. లేనియెడల స్థలప్రమాణము ననుసరించి నిర్మాణము చేయవలెను. తమ వస్తువు మధ్యవ్రేలితో సమానమైన పిచ్చికా ప్రమాణమును పెంచుతు నిర్మాణము చేయవలెను.

**మస్తకేష్వపి వేష్టాకం పౌషం నలికసంయుతమ్**
**ఏవం భూపాలభవనమన్దిరావరణస్థలమ్ 7**

ప్రాకారశీర్షభాగములో వేష్టికస్థానమును నిర్మించవలెను. యుద్ధసమయములో శత్రువులను నిలువరించుటకు నలికా (పిరంగులు) నిర్మాణము చేయవలెను. ఆయుధములను స్థాపన చేయవలెను. ఈ విధముగా రాజభవనము, మందిరములలో ప్రాకార నిర్మాణము చేయవలెను.

**ఆదౌవృద్ధియుతం ప్రాయ: క్రమద్ధీనం ప్రకల్పయేత్**
**ప్రాకారకల్పనేష్వేవం దైవికేషు తథామతమ్ 8**

దేవాలయ ప్రాకార నిర్మాణ సందర్భములో ప్రారంభములో వృద్ధితో ఉత్తరోత్తరముగా హీనముగా నుండవలెనని తెలుపబడినది.

**చతురశ్రం వ్యాసహీనం దైవికం సమ్ప్రకల్పయేత్**
**మణ్డలం వరణస్థానం శుభదం నృపమన్దిరే 9**

దేవాలయ ప్రాకార నిర్మాణము చతురస్రముగానున్నను వ్యాసహీనముగా నిర్మాణము చేయవచ్చును. రాజభవనములో ప్రాకార నిర్మాణము మండలాకారములో నున్న శుభదాయకమగును.

**పర్వతే వా భూమిభాగే కల్పనే వివిధేమతమ్**
**సమద్వారయుతం వాపి విషమస్థాన వేశకమ్ 10**

పర్వతములలో నిర్మించు ప్రాకారము అనేక విధములుగా నుండును. సమద్వారములతోగాని విషమద్వారములతోగాని ప్రాకార నిర్మాణము జరుగును.

**సమసూత్రప్రమాణేన పాదహీనాది భేదత:**
**హరేర్హరస్య ధాతుర్వా తత్తచ్చిహ్నాం ప్రయోజయేత్ 11**

దేవాలయ ప్రాకారము సమసూత్రముతో గాని లేక ఎత్తులో నాల్గవవంతు తగ్గించిగాని నిర్మాణమును చేయవలెను. ఈశాన్యాది కోణములలో విష్ణువు, శివుడు, బ్రహ్మాది దేవతలను వారు లాంచన చిహ్నములను (విష్ణువు – గరుడుడు, శివుడు – వృషభము, బ్రహ్మ – హంస) స్థాపన చేయవలెను. (రాజభవనముల ప్రాకారములకు ఖడ్గము, ధ్వజ, పటాది చిహ్నములను కల్పించిన జయప్రదమగును.

**కోణేషు మధ్యతాలేషు పార్శ్వప్రాకార కల్పనే**
**సుధాలేపితకైర్వజ్రయోజనైస్తక్షణైరపి** 12

ప్రాకార నిర్మాణము చేయునపుడు దానికోణములపై మధ్యభాగములో కుడి ఎడమప్రక్క లందు సున్నమును వజ్రలేపనముగా చేసి దృఢముగా చేయవలెను.

**మిథోబన్ధన సంయుక్తం శైలమైష్టిక కల్పనమ్**
**భూమిలమ్బన సంయుక్తం పార్శ్వేపాస్తతలక్రియమ్**
**స్థాపయేన్మతిమాన్యుక్త్యా రక్షాప్రాకార కల్పనమ్** 13

ప్రాకారమును మిథోబంధన యుక్తముగా పాషాణములు ఇటుకల కలయికతో నిర్మాణము చేయవలెను. గోడలు భూలంబముగా (నిలువుగా) పార్శ్వములు కూడ ఒకే వరుసలోనుండునట్లుగా నిర్మాణము చేయవలెను. ఈవిధముగా జ్ఞానియైన శిల్పి యుక్తి పూర్వకముగా రక్షణకొరకు ప్రాకార నిర్మాణము చేయవలెను.

**ప్రాకారలక్షణ కథననామక డెబ్బదిఆరవ అధ్యాయము సమాప్తము**

## 77. పీఠలక్షణ కథననామక సప్తసప్తతితమాధ్యాయము

**ఉపపీఠక్రియాయోగ: శోభరక్షణవర్ధక:**
**తస్మాత్తత్కల్పనం శస్తం నిర్మాణే బహురూపకే** 1

ఉపపీఠము ప్రధానముగా రక్షణకొరకు మరియు శోభావర్ధకముగా నుండుటకు నిర్మించబడును. అందువలన ఉపపీఠ నిర్మాణము ప్రశస్తముగానుండుటకనేక విధములుగా చేయబడును.

**స్థలభేదాత్క్రియాభేదాదధిష్ఠాస్య చోర్ధ్వకే**
**అధస్తాద్వా యథాశోభం తన్నిర్మాణం ప్రయోజయేత్** 2

స్థలభేదముననుసరించి వివిధ భేదములతో అధిష్ఠానమును పైభాగమున లేక క్రిందిభాగమున సుందరముగా నుండునట్లు నిర్మాణము చేయవలెను.

**తదుత్తమం మధ్యమంవాఽధమం కల్పనమీరితమ్**
**తోరణాదివిభేదేన క్వచిద్ బహువిధం మతమ్** 3

ఉపపీఠము మూడువిధములు 1. ఉత్తమ ఉపపీఠము 2. మధ్యమ ఉపపీఠము 3. అధమ ఉపపీఠము. తోరణాది భేదములతో అనేక విధములుగా నుండును.

**ప్రతిభద్రం వాజిభద్రం మఞ్చభద్రస్తుశైలజమ్**
**సూర్యభద్రం చన్ద్రభద్రం దారుకార్యే ప్రయోజయేత్** 4

మూడు ఉపపీఠములు క్రమముగా 1. ప్రతిభద్రము 2. వాజిభద్రము 3. మంచ

భద్రము అనిమూడు విధములుగా నుండును.

(స్తంభములు ధ్వజస్తంభములు రాతితో నిర్మాణము చేయబడును.

సూర్యభద్రజాతి ఉపపీఠము చంద్రభద్రజాతి ఉపపీఠములను కర్రతో నిర్మాణము చేయుదురు. పట్టికలు,ఫలకములు,ద్వారములు,గవాక్షములు, పల్లకీలు, పర్యంకములు, మంచములు మున్నగునవి.

**గన్ధర్వభద్రం దేవేశ భద్రం లోహక్రియార్హకమ్**
**సప్తస్వామి చ శైలీషు యోజ్యమేతత్ప్రకీర్తితమ్ 5**

రాగి, ఇత్తడి, వెండి, బంగారము మున్నగు లోహములతో నిర్మించు విషయములో 1.గంధర్వజాతి ఉపపీఠము 2.వాసవజాతి ఉపపీఠములు కల్పన చేయబడును. ఇవి ఏడు విధములుగా ఉపపీఠశైలిలో ఉత్తమ మధ్యమ అధమాది రూపములలో నిర్మించబడును.

**అధిష్ఠానోపపీఠాభ్యాం హీనం యత్తు ప్రకల్పనమ్**
**తన్నింద్యమపి చాల్పాయుర్నిశ్శోభమితి భాషితమ్ 6**
**తస్మాత్తత్కల్పయేచ్ఛిల్పీ శాస్త్రజ్ఞోమానవిత్క్రమాత్**

అధిష్ఠానము బలహీనముగా నిర్మించిన నిందనీయము, అల్పాయుకారకము అశోభ నీయమగును. అందువలన శాస్త్రవేత్తలైన శిల్పులు వీటిని నిర్ధారిత ప్రమాణముతో నిర్మించవలెను.

**అధః పట్టాదుల కల్పనము :-**

**అధః పట్టం చ కమ్పశ్చ పాదుకాం వాజనం తథా 7**
**కపోతం పఞ్జరం కమ్పమాలిఙ్గం కమ్పమేవ చ**
**మసూరకం కుమ్భభద్రం క్షేపణం పట్టికామపి 8**
**గ్రీవాఞ్చ పఞ్జరం కణ్ఠం నాలమాలిఙ్గమేవ చ**
**గలఞ్చ పఞ్జరం కూటం కర్ణకూటంచ కుమ్భకమ్ 9**
**బోధికామూర్ధ్వపట్టఞ్చ ప్రస్తరాసనమేవ చ**
**నాలికాస్థాపనఞ్చాపి తత్తత్కల్పన యోగ్యకమ్ 10**

ఉపపీఠము కొరకు అధఃపట్టము,కంపము, పాదుక, వాజనము, కపోతము, పంజరము, కంపమాలింగము,కంపము,మసూరకము,కుంభభద్రము, క్షేపణము,పట్టిక, గ్రీవము, ప్రస్తరము,కంఠము,నాలమాలింగము,గలము,పంజరము,కూటము,కర్ణ కూటము, కుంభము, బోధిక, ఊర్ధ్వపట్టము, ప్రస్తరము, ఆసనము; ఈ నిర్మాణములను చేయవలెను. ఉక్తస్థానముల కొరకు నాలికాస్థాపనము కూడ చేయవచ్చును.

**యాలం పాదఞ్చ కూటఞ్చ కాన్తం కుముదపట్టికమ్**
**కోష్ఠపాదం చిత్రపాదం కోష్ఠవక్త్రమితి క్రమాత్ 11**

ఈవిధముగా యాలము,పాదము,కూటము,కాంతము,కుముదపట్టిక,కోష్ఠపాదము, చిత్రపాదము,కోష్ఠవక్త్రాదులను క్రమముగా చేయవలెను.

**అధిష్ఠానే చ యత్ప్రోక్తం సజ్కీర్ణం తదృతం భవేత్**
**చతురస్రం వర్తులం వా వ్యాసహీనమపి క్వచిత్ 12**

అధిష్ఠానమును సంకీర్ణ స్వరూపముతో, చతురస్రాకారములో గోళాకారములో కొన్నిచోట్ల వ్యాసహీనముగా కూడ నిర్మించవచ్చును.

**లతాభేదం చిత్రభేదం ముఖభేదఞ్చ యోజయేత్**
**తోరణాకృతికం వాపి క్షుద్ర బిన్దుస్థలం తథా 13**

దీనిలో లతాభేదము,చిత్రభేదము,ముఖభేదాదులను కల్పన చేయవచ్చును. లేని యెడల తోరణాకృతిలో లఘుబిందువులతో స్థలనిర్మాణము చేయవచ్చును.

**వేదికాన్తే ద్వారభాగే కవాటే చ గవాక్షకే**
**తూల ప్రస్తరభాగేషు స్తమ్భభాగేషు తోరణే 14**
**పర్యఙ్కశిబికా డోలాకార్యేష్వపి మనోహరా**

వేదిక చివరిలో ద్వారభాగములో, తలుపులు మరియు గవాక్షములలో తూల–ప్రస్తర భాగములో స్తంభభాగములో తోరణములలో పలంకము పల్లకీలలో మనోహర రూపముతో నిర్మాణము చేయవలెను.

**శైల్యేషా సమ్ప్రయోజ్యైవ భాగాన్యూనాధిక క్రమాత్ 15**
**అఙ్గులక్రమమానేన కిష్కుమానేన వా క్వచిత్**
**భాగమానేన వా తస్య ప్రమాణం కల్పయేత్క్రమాత్ 16**

ఈ పాషాణాది నిర్మాణములు న్యూనాధికభాగముతో క్రమముగా నిర్మాణము చేయ వచ్చును.వీటి నిర్మాణము అంగుళ ప్రమాణము లేక కిష్కుమానముతో చేయవచ్చును.వీటి నిర్మాణము భాగమానముతో చేయవచ్చును. (పల్లకి, గవాక్షములు, కాష్ఠస్తంభము, కాష్ఠఖండములు, ద్వారములు మున్నగువాటిని స్తంభాదుల అధోభాగము లను నిర్మాణము చేయవలెను.)

**పట్టాదీనాం వర్ధనఞ్చ తక్షణఞ్చ క్రమాన్నయేత్**
**ఖణ్డహీన మదృశ్యం వా శ్లక్ష్ణితం రన్ధ్రహీనకమ్**
**యుక్త్యా ప్రకల్పయేచ్ఛిల్పీ యథాశోభం యథాబలమ్ 17**

పట్టాదులను వంద్రంగులు తగిన విధముగా సుందరముగా నిర్మాణము చేయవలెను. వీటిభాగములు హీనముగా కనపడకుండ సరైనవిధముగా నుండునట్లు నునుపుగా రంధ్రరహితముగా నిర్మించవలెను. శిల్పులు ఉపపీఠమును యుక్తియుక్తముగా సుందరముగా కనపడు విధముగా దృఢముగానుండునట్లు నిర్మించవలెను.

**ఉపపీఠలక్షణ కథననామక డెబ్బది ఏడవ అధ్యాయము సమాప్తము**

## 78. సకలవిధ దేవపీఠ లక్షణ కథననామక అష్టసప్తతితమాధ్యాయము

**శాలాయాం స్థానకే వాపి కార్యజ్ఞై ర్మానవేదిభి:**
**నిర్మితానాఞ్చ దేవానామధస్తాత్పాదపీఠకమ్** 1
**సంయుక్తం వా వియుక్తం వా కల్పయేచ్ఛిల్పవిత్తమ:**

(ఈ అధ్యాయములో దేవపీఠ లక్షణములు తెలియజేయబడుతున్నవి) భవనములలో అన్యస్థానములలో శిల్పశాస్త్రజ్ఞులు దేవతామూర్తుల క్రిందిభాగములో పాదపీఠములను నిర్మించవలెను. ఈపాద పీఠములను మూర్తులతో కలిపిగాని విడిగాగాని నిర్మించ వచ్చును. (పాదముల క్రిందిభాగమున సుందరముగా నుండుటకు ప్రతిమల రక్షణకు ఈపాదపీఠముల నిర్మాణము జరుగును.)

**ఆసీనస్య శయానస్య దేవదేవస్య శారజ్గిణ:** 2
**పద్మపీఠం శేషపీఠం కుముదం పీఠమేవ వా**
**సోమపీఠం భద్రపీఠం మూలబేరార్హకం మతమ్** 3
**లిఙ్గానామపి చాథస్తాల్లిఙ్గపీఠం సగోముఖమ్**

భగవానుడైన విష్ణువుకు ఆసనరూపము, శయనరూపముల కొరకు మూలమూర్తి స్వరూపమునననుసరించి 1.పద్మపీఠము 2.శేషపీఠము 3.కుముదపీఠము 4.సోమపీఠము 5. భద్రపీఠముల నిర్మాణము జరుగును. ఇదేవిధముగా శివలింగమునకు క్రిందకూడ లింగపీఠము గోముఖముతో కూడి నిర్మింపబడును.

**తాలమానవశాత్సర్వ బేరాణాం పీఠయోజనమ్** 4
**మణ్డలఞ్చతురశ్రం దీర్ఘాకారమథాపి వా**
**షోడశాశ్రం ద్వాదశాశ్రం వస్వశ్రఞ్చ షడశ్రకమ్** 5
**అర్ధచన్ద్ర త్రికోణం వా చాపాకారం క్వచిన్మతమ్**
**పీఠప్రమాణమాదిష్టమేవం దశవిధం క్రమాత్** 6

ఈ దేవపీఠములన్ని మూర్తియొక్క తాల మానమునాధారము చేసికొని నిర్మించబడును. ఇవి పది విధములు. 1.మండలపీఠము 2.చతురస్రాకార పీఠము 3.దీర్ఘాకారపీఠము 4.షోడశకోణీయ పీఠము 5.ద్వాదశ కోణీయపీఠము 6.అష్టకోణీయ పీఠము 7.షష్ఠ కోణీయపీఠము 8. అర్ధచంద్రాకార పీఠము 10. త్రికోణాకార పీఠము. కొన్నిచోట్ల ధనుషా కారపీఠము కూడ నిర్మించబడును. ఈ విధముగా పది విధములైన పీఠములను క్రమముగా తెలిపెను.

**షడఙ్గులం వైకహస్తం ద్విహస్తం వా ప్రకీర్తితమ్**
**దేవానామపి దేవీనాం వేదికాయుక్తమేవ వా** 7

**జన్మపద్మం కపోతే వా పఞ్జరే రేఖికాక్రమాత్**
**క్షుద్రోపపీఠమానేన యోజయేత్పీఠమాసనమ్ 8**

ఈపీఠము ఆరు అంగుళములు, ఒకహస్తము రెండు హస్తముల ప్రమాణముతో నుండునని దేవీదేవతల వేదికాయుక్తముగా నుండునని తెలుపబడెను. దీనిలో జన్మము పద్మము కపోతము పంజరము లేఖిక క్రమముగా నుండును. క్షుద్ర ఉపపీఠమానముతో పీఠాసనమును కలుపవలెను.

**ప్రణాలీసంయుక్తం వాపి కోణరన్ధ్ర సమన్వితమ్**
**ఊర్ధ్వకర్ణసమాయుక్తం వజ్రలేపేన బన్ధితమ్ 9**

దేవీపీఠమును సరియగు ప్రమాణముతో కోణములందు ఛిద్ర (రంధ్రము) సహితముగా నిర్మించవచ్చును. ఊర్ధ్వకర్ణముతో కూడినట్లు చేసి వజ్రలేపముతో గట్టిగా నుండునట్లు బంధించవలెను.

**ఆధారసూత్ర సంయుక్తం బీజాక్షరయుతస్తథా**
**శ్లక్ష్ణితం టఙ్కవేశేన మేలయేత్తుదినే బుధ: 10**

దేవతామూర్తుల మాతృకా బీజాక్షరములతో ఆధారసూత్రముతో కూడియుండునట్లు చేయవలెను. శిల్పులు పీఠములను సూక్ష్మమైన టంకములతో శుభదినములో పీఠములను మూర్తులతో కలుపవలెను.

**సకలవిధ దేవపీఠలక్షణ కథననామక డెబ్బది ఎనిమిదవ అధ్యాయము సమాప్తము**

## 79. సకలబేర లక్షణ కథననామక ఏకోన వింశతితమాధ్యాయము

**హరిహరాది దేవబింబ లక్షణము :-**

**హరిర్హరశ్చ ధాతా చ దిక్పాలా వాసవాదిమా:**
**నవగ్రహస్వరూపా యే యే చాన్యే విబుధా మతా: 1**
**జ్యోతిస్స్వరూపా యే ప్రోక్తాస్తద్దేవ్యోయాశ్చ కీర్తితా:**

(ఈఅధ్యాయములో దేవీదేవతల మూర్తుల లక్షణములు తెలుపబడుచున్నవి) భగవానుడైన విష్ణువు,శివుడు,బ్రహ్మ, ఇంద్రాది (ఇంద్ర అగ్ని యమ నిరృతి వరుణ పవన ధనేశ ఈశాన) దిక్పాలురు నవగ్రహములు (రవి చంద్ర కుజ బుధ గురు శుక్ర శని రాహు కేతు) ఇతర దేవతలందరిని జ్యోతి స్వరూపులుగా విద్వాంసులు తెలిపిరి. ఇదే విధముగా లక్ష్మి, గౌరి,శారద,ఛాయ,స్వాహాది దేవీరూపములను కూడ జ్యోతి స్వరూపముగా భావించిరి.

**గరుత్మాన్నన్ది దేవేశో దేవవాహాశ్చ యే మతా: 2**
**దేవాయుధ స్వరూపా యే ద్వాపరా యే చ కీర్తితా:**

**శాస్త్రప్రవర్తకా దేవా యే చాన్యే మునిపుఙ్గవా: 3**

ఇదే విధముగా గరుడుడు, నందికేశ్వరుడు, హంసాది దేవతలను ఈశ్వరాదులకు వాహనములుగా తెలుపబడెను. దేవతల ఆయుధ స్వరూపములను ద్వారపాలురను గూర్చి తెలిపెను. శాస్త్రగోత్ర ప్రవర్తకులు, (నారద, కశ్యప అత్రిభృగు కుత్స వశిష్ఠ గౌతమాదులు) అన్యముని పుంగవుల ప్రతిమలను కూడ నిర్మించవలెను.

**శిలాదిభిర్ద్రవ్యజాలై రేతేషాం రూపకల్పనమ్**
**బేరం చిత్రముదం ప్రోక్తం భక్తానాం భక్తివర్ధకమ్ 4**

పాషాణాది ద్రవ్యములతో వీటిరూపమును కల్పన చేయవచ్చును. ఆరూపము బేర (మూర్తి) చిత్ర (ప్రతిమ) నామముతో పిలువబడును. భక్తులకు భక్తిని కలుగజేయును.

**రత్నం సువర్ణం రజతం ప్రవాలం దన్తదారుకమ్**
**శిలా చ లోహా బేరాణాం ద్రవ్యమాహుర్మునీశ్వరా: 5**

ప్రతిమలను అనేక ద్రవ్యములతో తయారు చేయవచ్చును. నవరత్నములు, సువర్ణము, వెండి,పగడము,ఏనుగు దంతము,దారువు,శిల లోహాది ధాతువులతో నిర్మించవచ్చునని మునుల మతము.

**పీతశుక్లాదిజాలన్తు చిత్రద్రవ్యముదాహృతమ్**
**ద్రవ్యైరేతైర్దోషహీనై శ్శిల్పీ నిర్మాణకోవిద: 6**

వీటిని నిర్మించుటకు చిత్రద్రవ్యములలో పసుపు,తెలుపు, పచ్చ, నలుపు, నీలిరంగులు పయోగపడును. ఇవిదోషహీనమైన ద్రవ్యములు. వీటి ఉపయోగము శిల్పులకు తెలియను.

**క్రియాసూత్రాప్రమాణజ్ఞస్తాలజ్ఞష్టఙ్కకర్మవిత్**
**దోషహీనం గుణోపేతం దేవరూపం ప్రకల్పయేత్ 7**

ప్రతిమా నిర్మాణమును తెలిసినవారు అవసరమైన మానప్రమాణములతో తాలప్రమాణానుసారము టంకణ కార్యమును, దోషరహితముగా సమస్త గుణములతో దేవస్వరూపమును నిర్మాణము చేయవలెను.

(మూర్తిచిత్ర నిర్మాణము కొరకు శిల్పులకు ప్రమాణము, తౌలము,లంబసూత్రము, పార్శ్వసూత్రము, ఆలేఖనాదులు తెలియవలెను. ఈ విషయములు కాశ్యపశిల్పము, తంత్రసముచ్చయము మయశాస్త్రము,సకలాధికారము మున్నగు గ్రంథములలో వివరముగా తెలుపబడెను.)

**కాష్ఠశిలాహరణ విషయము :-**

**ఆదౌపరీక్షయేచ్ఛిల్పీ శకునం సుముహూర్తకే**
**దివాకరేచ విమలే శుద్ధవాసా వ్రజేద్వనమ్ 8**

మూర్తి నిర్మాణమునకు మొదట శిల్పి శుభశకునమును శుభముహూర్తమును చూడవలెను. శుభదినమున స్వచ్ఛమైన వస్త్రములను ధరించి వనమునకు వెళ్ళవలెను.

**వనస్పతిం పర్వతం వా పూజయేదాయుధాదికమ్**
**ద్రవ్యం పరీక్ష్య క్రమశ: ఖణ్డభేదా హరేద్‌బుధ: 9**

కర్రతో ప్రతిమను చేయవలెనన్న వనమునకు, పాషాణముతో శిల్పమును నిర్మించవలె నన్న పర్వతమునకు పూజచేయవలెను. వృక్షములను పాషాణములను గ్రహించుటకు కావలసిన సుత్తి,గుణపము మున్నగు సాధనములను మొదట పూజించ వలెను. దారుపాషాణములను పరీక్షించి వాటిని భాగములుగా చేసి తీసికొనవలెను.

**స్థాపయేఞ్చ మహావేద్యాం శాలాయాం వా విశేషత:**
**తద్‌ద్రవ్యం ఖణ్డయేదాదౌ సూత్రరేఖాఞ్చ యోజయేత్ 10**

తర్వాత దారు,శిలాఖండములను నిర్మాణకార్య శాలలో మహావేదికపై నుంచవలెను. శిలాకాష్ఠములను అవసరమైన విధముగా ఖండములు చేయవలెను. తర్వాత ఆఖండములపై సూత్రరేఖలను కల్పన చేయవలెను.

**మానాది కల్పనము :-**

**అఙ్గులం తాలమానం వా కిష్కుమానం క్వచిన్నయేత్**
**హస్తమానం క్వచిన్నేయ బేరే చిత్రే చ కర్మణి 11**

శిల్పి ప్రతిమల కొరకు సూత్రరేఖా విన్యాసము చేయునపుడు అవసరమైన అంగుళమాన ము, తాలమానము లేక కిష్కుమానములు, పెద్దప్రతిమను నిర్మించవలసి వచ్చిన హస్తమానముల నుపయోగించవలెను.

**క్రమాన్ముఖాదిరూపన్తు సౌష్ఠవవేదిభి:**
**ముఖాబాహూరూపాదాదీన్ స్ఫుటరూపం ప్రకల్పయేత్ 12**

మాన నిర్ధారణచేసి క్రమముగా ప్రతిమలో ముఖాదిరూపముల నిర్మాణము చేయవలెను. ముఖము,చేతులు,మున్నగు రూపములను స్పష్టముగా నుండునట్లు చేయవలెను.

**లమ్బసూత్రం పార్శ్వసూత్రం తిర్యక్సూత్రం తథా నయేత్**
**తత్తదఙ్గక్రియాకారీ సావధానో రహ: స్థలే 13**

ప్రతిమల కొరకు అవసరమైన లంబసూత్రము, పార్శ్వసూత్రము, తిర్యక్సూత్రములను పయోగించవలెను. వివిధ శరీరాంగములకుపయోగపడు మానసూత్రములను పయోగించి అత్యంత సావధానముతో నిర్మాణము చేయవలెను.

**తక్షణైర్వర్ధనైర్యోగ్యై ర్ద్రవ్యయోగ్యస్వరూపకమ్**
**అఙ్గసౌష్ఠవ సంయుక్తం బేరం సర్వశుభప్రదమ్ 14**

ద్రవ్యఖండమునకు తక్షణ,వర్ధనకార్యము చేయుచు యోగ్యమైన రూపమును నిర్మించ వలెను. ప్రతిమలో వివిధ అంగములను సుందరముగా వచ్చునట్లు నిర్మించిన శుభ దాయకమగును.

**కుర్యాద్ద్వాదశ తాలేనవీరదేవ ప్రకల్పనమ్**
**దశ తాలేన మానేన సౌమ్యదేవప్రకల్పనమ్** 15

వీరదేవతల నిర్మాణములో పన్నెండు తాలముల ప్రమాణముతో సౌమ్యదేవతల ప్రతిమల నిర్మాణములో పదితాలముల ప్రమాణమును గ్రహించవలెను.

(వీరభద్రుడు,రఘునాథుడు,కార్తికేయుడు,వీరరసప్రధానమైన దేవతలు ఈ ప్రతిమలు పన్నెండు తాలముల ప్రమాణముతో నిర్మించవలెను. భక్తిరస,శాంతరస,ప్రధాన దేవతలు, పశుపతి, నారాయణుడు,మాధవుడు, గౌరీశంకరుడు,గోవిందుడు, రంగనాథాది దేవతల మూర్తులను పదితాలములతో నిర్మించవలెను)

**నవా – ష్ట – సప్త షట్తాలైరన్యాన్దేవా న్ప్రకల్పయేత్**
**యథావిభవతస్సర్వదేవాణాం కల్పనం మతమ్** 16

వీటితోపాటు మిగిలిన దేవతలను నవతాల.అష్టతాల,షట్తాలములతో కూడ నిర్మించవచ్చును. ప్రభువుల సామర్థ్యముననుసరించి దేవతామూర్తుల నిర్మాణము చేయవచ్చును.

**గ్రామపురాది యోగ్య బేర ఫలము :–**

**పురయోగ్యం హర్మ్యయోగ్యం గృహయోగ్యం ప్రకల్పయేత్**
**తద్బేరస్థాపనం మోక్షైశ్వర్యారోగ్య సుఖప్రదమ్** 17
**తస్మాత్తత్కల్పయేచ్ఛిల్పీ దోషహీనం గుణాన్వితమ్**

సామాన్యముగా పురములలో స్థాపనయోగ్యము, భవనములో పూజాయోగ్యము, గృహములో పూజాయోగ్యముగా ప్రతిమా నిర్మాణము జరుగును. ఏప్రతిమ ఎక్కడ అనుకూలమో అక్కడనే ఆప్రతిమను స్థాపించవలెను. ఆవిధముగా చేసిన మోక్షము, ఐశ్వర్యము, సుఖము కలుగును. అందువలన స్థలప్రాధాన్యముననుసరించి దోషరహిత మైన గుణయుక్తమైన ప్రతిమల నిర్మాణమును శిల్పి చేయవలెను.

**కరణ్డముకుటోపేతం శీర్షకైరపి వేష్టకమ్** 18
**కిరీటైశ్చ జటాజాలైర్యథారూపం ప్రకల్పయేత్**
**లలాటభ్రూనేత్ర నాసాధరగణ్డ స్థలానిచ** 19
**కర్ణకణ్ఠ భుజానాలవక్షోనాభి స్థలాని చ**
**జఙ్ఘోరుపాదస్థానాని స్థానాన్యన్యాని చాఙ్గకే** 20
**తద్రేఖాజాల యుక్తాని తత్ప్రమాణ యుతాని చ**

దేవప్రతిమలకు శీర్షముపై కిరీటముండవలెను. కిరీటము, జటాజాలములతో కూడిన రూపమును నిర్మించవలెను.లలాటము భ్రూ (కనుబొమలు) నేత్రము, నాసిక, అధరము,గండస్థలము,కర్ణము,కంఠము,భుజము,నాలము, వక్షము, నాభిస్థలము,జంఘ, ఊరువు, చరణములు, అన్యఅంగములు రేఖాసూత్రానుసారము అవసరమైన ప్రమాణము

లతో నిర్మాణము చేయవలెను.

**తాలప్రమాణోర్ధ్వమానక్రమాత్సర్వం ప్రకల్పయేత్** **21**
**నానాభరణ సంయుక్తమన్తర్వాస సముజ్జ్వలమ్**

ఈ విధముగా ప్రతిమా నిర్మాణములో తాలప్రమాణము ఊర్ధ్వమానములను దృష్టియందుంచుకొని నిర్మాణము చేయవలెను. వివిధ ఆభరణములతో ఉజ్జ్వలమైన అంగవస్త్రములతో కూడిన ప్రతిమా నిర్మాణము చేయవలెను.

**ద్విహస్తం వా చతుర్హస్తం షట్కరస్త్వష్టహస్తకమ్** **22**
**కల్పయేద్ద్వాదశకరం నానాయుధ సమన్వితమ్**

దేవతా ప్రతిమలకు రెండుహస్తములు, నాలుగు ఆరు ఎనిమిది పన్నెండు హస్తములు నిర్మించవచ్చును. ఆ హస్తములలో అవసరమైన ఆయుధముల నిర్మాణము చేయవలెను.

**దేవతల హస్త ముద్రాదులు :–**

**నానాముద్రా సమాయుక్తకరం వా సమ్ప్రకల్పయేత్** **23**
**అథాఞ్జలి పుటోపేతం భక్తరూపం సపీఠకమ్**
**యజ్ఞసూత్ర సమాయుక్తం కణ్ఠతన్తు సముజ్జ్వలమ్** **24**

దేవతామూర్తిని అనేకముద్రలతో నిర్మించవచ్చును. అంజలి బద్ధ, కరబద్ధ ముద్ర లుండవచ్చును. భక్తిభావముతో వాటిని పీఠసహితముగా నిర్మించవలెను. యజ్ఞ సూత్ర యుక్తముగా, కంఠములో మాలాదులతో నిర్మించవలెను.

**ఆధారాసన సంయుక్తం ప్రసన్న ముఖమణ్డలమ్**
**ఆసీనం వా శయానంవా తిష్టన్తం వా యథాక్రమమ్** **25**
**తత్తద్వాహయుక్తం వాపి లోహబేరం క్వచిన్మతమ్**

మూర్తులను ఆధార సహితముగా ముఖమండల సహితముగా నిర్మించవలెను. 1.ఆసనస్థము 2.శయనస్థము 3.నిలబడిన రూపములో నుండవచ్చును. ప్రతిమలు తమ తమ వాహనముతో కూడియుండునట్లుగా నిర్మించవలెను. కొందరిమతము ననుసరించి ప్రతిమలకు లోహములతో వాహనములను నిర్మించవలెను. లేనియెడల వాహన సహితముగా ప్రతిమలను లోహములతో నిర్మించవచ్చును.

**కారయిత్వా యథాశోభం సుముహూర్తే సులగ్నకే** **26**
**నయనోన్మీలనం కార్యార్భట్టార్యో దీక్షితోఽపి వా**
**నానాదానాని విప్రేభ్యో వేదజ్ఞేభ్యో విశేషత:**
**పురవీధి ప్రవేశశ్చ సర్వ క్షేమకరో భవేత్** **27**

ఈ ప్రతిమలకు శుభముహూర్తములో సులగ్నములో నయనోన్మీలన కార్యమును చేయవలెను. ఈకార్యములో స్థపతి వరులకు భట్టారకులకు దీక్షితులకు, విప్రులకు,వేదవేత్త లకు అనేక విధములుగా దాన సమ్మానములను చేయవలెను. ప్రతిమను స్థాపించుటకు

పూర్వము నగరములోని అన్ని వీధులలో ఊరేగింపు చేయవలెను. ఈ విధముగా చేయుట వలన శుభఫలము కలుగును.

**సకల బేర లక్షణ కథననామక డెబ్బదితొమ్మిదవ అధ్యాయము సమాప్తము**

## 80. శివబేరభేద కథన నామక అశీతితమాధ్యాయము

**కైలాసాధిపతిశ్శమ్భుర్లోకానుగ్రహకామ్యయా**
**భక్తైస్సమ్ప్రార్థిత: పూర్వం వనమధ్యే నదీతటే** 1
**భూధరస్య తటే మౌలౌ వృక్షమూలే శుభస్థలే**
**స్వాం మూర్తిం దేవదేవేశో దివ్యాం ప్రాదర్శయచ్ఛుభామ్** 2

(ఈఅధ్యాయములో శివుని వివిధ మూర్తుల వర్ణన చేయబడుతున్నది) పూర్వకాలములో కైలాసనాథుడైన శివుని అనుగ్రహమును పొందుటకు వనమధ్యములో నదీతీరములో, పర్వతగుహలలో శిఖరములలో వృక్షమూలములలో శుభస్థలములలో ప్రార్థన చేసెడివారు. ఈస్థలములలో శివుడు తన దివ్యస్వరూపమును ప్రదర్శించెను.

**మానవీం తనుమాశ్రిత్య క్వచిల్లిఙ్గీమనేకధా**
**భూలోకే దేవదేవస్య తస్యవైభవముత్తమమ్** 3
**జ్ఞాత్వా హర్షేణ మునయ: ప్రణేముశ్చ సహస్రశ:**

శివుడు అనేక మానవీయ స్వరూపములలో లింగస్వరూపములో అనేక చిహ్నములతో కూడియుండెను. భూలోకములో శివుని ఈ ఉత్తమ స్వరూప వైభవమును తెలిసికొని మునిగణము శివునికి అనేకమార్లు ప్రణామము చేసెను.

**దేవాశ్చముదితా ఆసన్బ్రాహ్మణా వేదపారగా:** 4
**అభిషేకై: పూజనైశ్చ నైవేద్యైర్వివిధైరపి**
**సత్కృత్య చ మహాదేవం ప్రాపుశ్చ పరమాం ముదమ్** 5

దేవగణములు సంతోషముతో వేదపారగుణులైన బ్రహ్మణుల సమీపమునకు వచ్చెను. శివసన్నిధిలో విప్రులు అభిషేకము,పూజలు చేసెను. నానావిధ నైవేద్యములను నివేదించెను. మహాదేవుడు అధిక ప్రసన్నుడయ్యెను.

**తత్ప్రసాదవశాత్సర్వం జగత్స్థావరజఙ్గమమ్**
**నిరాబాధఞ్చ నిష్పీడం పరమానన్ద భాగభూత్** 6
**తస్మాత్తద్దివ్యమూర్తీస్తు స్థాపయేల్లక్షణాన్విత:**

శివుడు ప్రసన్నుడగుట వలన సమస్త జగత్తు స్థావరజంగమములు బాధా రహితముగా కష్టములనుండి ముక్తిని పొంది పరమానంద భరితముగా నుండెను.

అందువలన శివుని దివ్యమూర్తిని ఉచిత లక్షణములతో కూడిన విధముగా స్థాపన చేయవలెను.

**నటేశబేరం కైలాసం చన్ద్రశేఖరమేవ వా** 7
**మృత్యుఞ్జయం పశుపతిం చణ్డేశం గజమర్దనమ్**
**జటాధరముమాకాన్తం సోమాస్కన్దఞ్చ భైరవమ్** 8
**దక్షిణామూర్తిబేరం వా కైలాసాధిపతిం శుభమ్**
**వృషారూఢం హరిహరం లిఙ్గరూపమనేకధా** 9
**త్రిపురాన్తకరూపం వా క్షేత్రనాథమనేకధా**

భగవానుడైన శివుని రూపములలో ప్రముఖమైనవి. 1. నటేశమూర్తి 2.కిరాతమూర్తి 3. చంద్రశేఖర మూర్తి 4.మృత్యుంజయ మూర్తి 5.పశుపతిమూర్తి 6. చండేశమూర్తి 7. గజహామూర్తి 8. జటాధరమూర్తి 9. ఉమాకాంతమూర్తి 10. సోమస్కందమూర్తి 11. భైరవమూర్తి 12. దక్షిణామూర్తి 13. వృషారూఢమూర్తి 14. అనేక లింగస్వరూప హరిహర మూర్తి 15. త్రిపురాంతకమూర్తి 16. క్షేత్రనాథమూర్తి .

(ఈ త్రిమూర్తులను నవతాల,దశతాల,ద్వాదశతాల,ప్రమాణములో యథాక్రమము లో నిర్మించిన సంపద సామర్థ్యములు కలుగును.

**కార్తికేయం గణాధ్యక్షం తత్తద్వాహసమన్వితమ్** 10
**శూలపాశసృణీకున్త ముసలాద్యాయుధోజ్జ్వలమ్**
**తద్దేవ్యాలిఙ్గితతనుం కల్పయేచ్ఛిల్పవిత్తమ:** 11

భగవానుడైన శివుని ప్రతిమను కార్తికేయుడు, గణపతి వారివాహన సహితముగా నిర్మాణము చేయవలెను. వారిని త్రిశూలము పాశము సృణీఅంకుశము, కుంతము, ముసలము మున్నగు ఆయుధములతో నలంకరింపవలెను. దేవి పార్వతిని ఆలింగన రూపములో శిల్పవిశారదుడు కల్పన చేయవలెను.

**మూలోత్సవక్రమాద్బేర నిర్మాణం యత్ర సంయుతమ్**
**భక్తాంశ్చ దేవదేవస్య కల్పయేత్సాఞ్జలీనపి** 12

శివాలయములో మూలలింగముతోపాటు ఉత్సవ లింగమును కూడ కల్పన చేయవలెను. శివుని ఉపాసకుల భక్తుల రూపములను కరబద్ధులుగా నిర్మాణము చేయవలెను.

**శివబేర భేద లక్షణ కథననామక ఎనుబదవ అధ్యాయము సమాప్తము**

## 81. విష్ణుబేర భేద క్రమ కథన నామక ఏకాశీతితమాధ్యాయము

**వైకుణ్ఠలోకాధిపతిర్లోక రక్షణతత్పర:**
**శ్రీమాన్విష్ణురచిన్త్యాత్మా యోగిభావోऽభిరఞ్జన: 1**

(ఈ అధ్యాయములో భగవానుడైన విష్ణువు ప్రతిమల భేదక్రమము వివరింపబడుతున్నది) వైకుంఠాధిపతి విష్ణువు సమస్త లోకములను రక్షించువాడు, లక్ష్మీపతి అచింత్యాత్ముడు. యోగుల భావభూమిలో ఆనంద ప్రదానము చేయువాడు.

**బహుధాऽవిరభూద్భూమౌ పూర్వ మాయాతను: ప్రభు:**
**తస్మాత్తద్బేర నిర్మాణం స్థాపనం పూజనం శుభమ్ 2**

పూర్వకాలములో భగవానుడైన విష్ణువు ఈభూమిపై మాయారూప శరీరముతో ఆవిర్భవించెను. అందువలన విష్ణుప్రతిమను నిర్మించి స్థాపన చేసి పూజచేసిన శుభము కలుగును.

**విష్ణుదేవ స్వరూప నామము :-**

**మత్స్యకూర్మాదిరూపం వావైకుణ్ఠభవనాధిపమ్**
**నారాయణం కేశవం వా గోవిన్దం మాధవం తథా 3**
**లక్ష్మీకాన్తం మధురిపుం తత్త్వప్రదమథాపి వా**
**ప్రసన్న శ్రీధరం వాపి హృషికేశం పరంపతిమ్ 4**
**పద్మనాభం క్షేత్రనాథం దామోదరమథాపి వా**

విష్ణుమూర్తి స్వరూపములు 1.మత్స్యమూర్తి 2.కూర్మమూర్తి 3.వైకుంఠ భవనాధిపతి మూర్తి 4. నారాయణమూర్తి 5.కేశవమూర్తి 6.గోవిందమూర్తి 7.మాధవమూర్తి 8. లక్ష్మీకాంతమూర్తి 9.మధుసూదనమూర్తి 10. తత్వోపదేశవ్యగ్రదేవమూర్తి 11. ప్రసన్నమూర్తి 12.శ్రీధరమూర్తి 13.హృషీకేశమూర్తి 14.పద్మనాభమూర్తి 15.క్షేత్రనాథ మూర్తి 16. దామోదరమూర్తి

**వరదాభయహస్తం వా శారఙ్గహస్తమథాపి వా 5**
**పఞ్చాయుధకరం వాపి శేషశాయిన వా**
**భక్తిప్రియం భీతిహరం నానారూపం ప్రకల్పయేత్ 6**

భగవానుడైన విష్ణుమూర్తిని వరద, అభయముద్రలతో కూడిన శార్‌ఙ్గపాణిగా తయారు చేయవలెను. శేషశాయి రూపములో కూడ నిర్మించవచ్చును. అతడు భక్తి ప్రియుడు భయమును తొలగించువాడు. అందువలన అనేక రూపములతో విష్ణుమూర్తిని నిర్మించవచ్చును.

**దేవీగణ సమోపేతమలఙ్కారాసన స్థితమ్**

క్షేత్ర దేవైర్మునీన్ద్రైర్వా సంయుతమ్ శాన్తరూపకమ్ 7

విష్ణుమూర్తి దేవీగణము (లక్ష్మీ భూదేవి)లతో పాటు వివిధ అలంకారములతో ఆసనముపై నుండునట్లు నిర్మించవలెను. అతనితోపాటు క్షేత్రదేవతలను, మునీంద్రులను శాంతస్వరూపములతో నిర్మాణము చేయవలెను.

**విష్ణుబేర లక్షణ కథన నామక ఎనుబది ఒకటవ అధ్యాయము సమాప్తము**

## 82. లక్ష్మీ గౌర్యాది బేరలక్షణకథన నామక ద్వయాశీతితమాధ్యాయము

**దేవాలయేషు సర్వేషు దేవీనాం స్థాపనమ్ శుభమ్**

**శక్తీనాఞ్చ సయన్త్రాణాం పూజనం వేదపారగై: 1**

**భట్టారకై ర్దీక్షితైర్వా సర్వక్షేమకరం భవేత్**

**తస్మాత్ప్రకల్పయేచ్ఛిల్పీ దేవీనాం బేరముత్తమమ్ 2**

(ఈఅధ్యాయములో దేవీమూర్తుల లక్షణములు తెలుపబడుచన్నవి) ఇవి గ్రామపుర నగరాదులలో ప్రతిష్ఠింపబడును)

దేవాలయాలన్నింటిలో దేవీమూర్తుల స్థాపన శుభప్రదమగును. వేదపారగులైన పండితుల ద్వారా ఈ శక్తిమూర్తులకు యంత్రముల సహితముగా పూజచేయవలెను. ఆ విధముగా చేసిన భట్టారకులకు దీక్షితులకు సర్వ విధముల క్షేమము కలుగును.

**శివ దేవ్యాదుల బేర భేదక్రమము :-**

**తపస్వినీమపర్ణా వా గౌరీమీశేన సంయుతమ్**

**నానాసురప్రమథినీం భక్తరక్షాప్రదాన్తు వా 3**

**కాలీం కరాలీమథవా భైరవీం వివిధాయుధామ్**

తపస్వినియైన దేవి పార్వతిని శివునితో పాటు నిర్మించవలెను. అసురుల మానమును మర్దన చేయునవి భక్తులను రక్షించునవియైన కాలి, కరాలి, భైరవి, మున్నగు దేవీ మూర్తులను వివిధ ఆయుధముతో (డమరు, శూలము,ఘంట, కమలము, పాశము, అంకుశము) కూడి నిర్మాణము చేయవలెను.

**తత్తత్క్షేత్రాధీశ్వరీం వా స్థాపయేద్వివిధాసనే 4**

**దుర్గాం ద్వారాన్తికే వాపి పురమధ్యేఽథవా క్వచిత్**

**గ్రామస్య వా బహిర్దేశే గ్రామదేవీం చ కల్పయేత్ 5**

**రక్షాకరీం వా జననీమాలయే స్థాపయే త్క్వచిత్**

క్షేత్రమునకు అధికారి మాతృకయైన ఆమెను వివిధ విధములైన ఆసనములపై స్థాపించవలెను. దుర్గద్వారముపై లేక పురమధ్యములో దుర్గమునకు అధీశ్వరియైన దుర్గాదేవిని ప్రతిష్ఠించవలెను. గ్రామములో లేక బయట గ్రామదేవతను స్థాపించవలెను.

రక్షాదేవిని ఎల్లప్పుడు మాతల ప్రసవకక్షలో స్థాపనచేయవలెను.

**విష్ణుదేవీ బేర భేదక్రమము :-**

**ఏవం పద్మాం పద్మహస్తాం మురమర్దన దేవికామ్ 6**
**నారాయణీం వా కల్యాణీం ప్రజారక్షణ తత్పరామ్**
**సర్వక్షేమఙ్కరీం లక్ష్మీం మహిషీం మాధవస్య చ 7**
**నానాయన్త్రసమోపేతాం నానాలఙ్కారమణ్డితామ్**
**భద్రపీఠస్థితాం వాపి క్షేత్రపీఠ స్థితాన్తువా 8**

వైష్ణవదేవిని వైష్ణవతీర్థములో మందిరములో పద్మ, పద్మహస్త, మురమర్ధన దేవికారూపములో స్థాపన చేయవలెను. నారాయణి లేక కళ్యాణిదేవిని ప్రజారక్షణ తత్పరురాలుగా తెలుపబడెను. అందరికి శుభమును కలిగించు క్షేమకరియైన లక్ష్మీదేవి భగవానుడైన మాధవునికి మహారాణియైనది. ఆమెను వివిధ యంత్రముతో అనేక అలంకారములతో భద్రపీఠము లేక క్షేత్రపీఠముపై స్థాపన చేయవలెను.

**స్థాపయేన్నాథపార్శ్వే వా పృథగ్వా మణ్డపాన్తరే**
**అథవా ప్రతిమాం దేవీం పృథగ్గర్భగృహే క్వచిత్ 9**

లక్ష్మీదేవికి పతియైన విష్ణువును పార్శ్వభాగమందు లేక వేరుగా ఏదైన మండపములో లేక వేరుగా నిర్మించిన గర్భగృహములో స్థాపించవలెను.

**స్థాపయేత్ప్రాఙ్ముఖాం ప్రాయశ్శిల్పీ శిల్పవిదాంవర:**
**తత్తద్దేవీం లక్షణాఢ్యాం భక్తానాం మఙ్గలప్రదామ్ 10**

శిల్పశ్రేష్ఠులు దేవిని ఎల్లప్పుడు పూర్వాభిముఖముగా స్థాపించవలెను. అవసరమైన శుభలక్షణములతో స్థాపన చేసిన భక్తులకు మంగళప్రదమగును.

**శారదాం లోకజననీం పృథగ్వా సమ్ప్రకల్పయేత్**
**క్వచిత్తు దేవగన్ధర్వ సున్దరీగణసేవితామ్ 11**

లోకజననియైన శారదాదేవిని వేరుగా స్థాపనచేయవచ్చును. కొన్నింట దేవతలు గంధర్వ సుందరీమణులు సేవించుచున్నట్లుగా నిర్మాణము చేయవచ్చును.

**ప్రదక్షిణ స్థలోపేతం విహారగృహమణ్డపమ్**
**విమాన శిఖరోపేతం నానాలఙ్కారమణ్డితమ్**
**డోలామణ్డప సంయుక్తం పృథగ్గేహం ప్రకల్పయేత్ 12**

దేవీమూర్తులను ప్రదక్షిణ పూర్వకముగా సేవించుటకు విహారములను, మండపములను స్థాపన చేయవలెను. శిఖరములతో కూడిన విమానములను వివిధ అలంకరణలతో నిర్మించ వలెను. డోలామండపములకు వేరుగా గృహములను కల్పన చేయవచ్చును.

**లక్ష్మీ గౌర్యాది బేరలక్షణ కథననామక ఎనుబది రెండవ అధ్యాయము సమాప్తము**

## 83. భక్తబేరస్థాపన క్రమ కథననామక త్ర్యశీతితమాధ్యాయము

భక్తబేర స్థాపనఞ్చ శుభదం పరికీర్తితమ్
దేవాలయేషు సర్వేషు భక్తానాం భక్తివర్ధకమ్ 1

( ఈ అధ్యాయములో దేవాలయములో భక్తుల మూర్తుల స్థాపన క్రమము వివరించబడుతున్నది)

దేవాలయములలోభక్తుల (గరుడ,హనుమానుడు,నందీశుడు,సనక సనంద నాదులు) మూర్తుల స్థాపన శుభఫలము నిచ్చునని తెలుపబడెను.దేవాలయములన్నింటిలో భక్త గణములను స్థాపించిన భక్తుల భక్తి వృద్ధిని పొందును.

వేదికాధిష్టితం వాపి పృథఙ్మణ్డప సంయుతమ్
పృథక్శాలాసమోపేతం భక్తానాం స్థాపనం శుభమ్ 2

వీరిని దేవాలయ వేదికలపై ప్రతిష్ఠించవలెను. వేరుగా మండపమును నిర్మించి స్థాపించవలెను.మండపములు నిర్మించి భక్తులమూర్తులనుస్థాపించిన శుభము కలుగును.

గరుడం నన్దికేశం వా యోగినం వా మునీన్ద్రకమ్
దివ్యసూరిగణం వాపి పావమాని మథాపి వా 3
మణ్డపస్య పురోభాగే ప్రాకారే వా ప్రకల్పయేత్
భక్తధ్వజాద్యావరణం ద్వారాణాన్తు న దోషకృత్ 4

గరుడుడు, నందికేశుడు, యోగిగణము, మునీంద్రుడు, దివ్యసూరి గణము, హనుమంతుని స్థాపన కొరకు వేరుగా మండపమును ప్రాకారమును నిర్మించవలెను. గ్రామ నగరములందు దేవాలయపు ద్వారమునకు ముందు బలిపీఠస్థాపనము భక్తుల ప్రతిమల స్థాపనము దోషరహితమని తెలుపబడెను.

పూర్వమణ్డపయుక్తం వా పుష్పమణ్డప సంయుతమ్
తత్స్థానం కల్పయేచ్ఛిల్పీ తదాయుధతలం మతమ్ 5

దేవాలయమునకు పూర్వమండపములోగాని పుష్పమండపములోగాని ఆయు ధాగారమును స్థాపన చేయవలెను. (శివమందిరములో త్రిశూలము, డమరుకము, విష్ణుమందిరములో శంఖ చక్రాదులు దేవీమందిరములో శూలాదులు)

తత్పురోభాగకే ద్వారభాగే వా స్తమ్భభిత్తికే
త్వష్టారం శాస్త్రకర్తారం విశ్వకర్మాణ మాదిమమ్ 6

వాటిముందు భాగములో ద్వారభాగములో లేక గోడలో త్వష్ట,కిరీట సహితముగా అంజలిబద్ధమైన త్వష్ట,విశ్వకర్మల ప్రతిమలను స్థాపించవలెను.

నిర్మాపితారం రాజానాం దీక్షితం వా పురోధసమ్
దణ్డినం స్వగురుం వాపి వేదశాస్త్రార్థ కోవిదమ్ 7

**క్షుద్రపీఠసమాయుక్తం జపమాలాలసద్గలమ్**

రాజుల మూర్తులు. దీక్షపొందిన పరోహితులు, దండిస్వాములు, గురువులు, వేదశాస్త్ర పారంగతులు, ప్రసిద్ధపండితుల ప్రతిమలను క్షుద్రపీఠములపై స్థాపన చేయవలెను. వారి కంఠములలో జపమాలను కల్పన చేయవలెను.

**లసద్వేష్టయుక్తం వా పృథక్కల్పన సంయుతమ్**
**బద్ధాఞ్జలిపుటం భక్త్యా స్థాపయేత్క్షేమ సిద్ధయే** 8

భక్తుల మూర్తుల శిరములు వేష్టనయుక్తముగా (తలపాగతో) నిర్మాణము చేయవలెను. భక్తులను కరబద్ధముద్రలో స్థాపించిన కళ్యాణకారకమగును.

**భక్త బేరస్థాపన క్రమ కథననామక ఎనుబదిమూడవ అధ్యాయము సమాప్తము**

## 84. కల్పవృక్షాది వాహన కథననామక చతురశీతితమాధ్యాయము

**సర్వేషామపి దేవానాం దేవీనాఞ్చ విశేషత:**
**అభిషేకైశ్చ నైవేద్యైర్వా ప్రీతిస్సమ్ప్రజాయతే**
**తతోऽధికా భవేత్ప్రీతి: వాహనారోపనాద్ ధ్రువమ్**
**తస్మాత్తద్వివిధం కార్యం శిల్పిభిర్మానవేదిభి:**

(ఈ అధ్యాయములో కల్పవృక్షము దేవతల వాహనమైన శిబికాదుల లక్షణములు తెలుపబడుతున్నవి) సమస్త దేవతలు, దేవీమాతలకు అభిషేకము మరియు నైవేద్యము లన్న ప్రీతి అధికముగా నుండును. దీనికన్న వారికి వాహనములనధిరోహించుటకధిక ప్రీతియుండును. అందువలన శిల్పిగణము వివిధ విధములైన నిర్మాణములు చేయవలెను.

**చన్దనైస్సారవృక్షైర్వా లోహపట్టావృతైస్తథా** 2
**తత్కల్పనమిహాదిష్టం శాస్త్రజ్ఞైర్మునిపుఙ్గవై:**

ఈవాహనములు చందనాది దారువులతో లోహపట్టికలతో నిర్మించవలెను. శాస్త్రజ్ఞులైన మునిపుంగవులు ఈవిధమైన నిర్మాణమునకు ఆదేశించిరి.

**కల్పవృక్ష కల్ప్యము :–**

**ఉత్తమ: కల్పవృక్షస్తు ఛాయామణ్డప సంయుత:** 3
**చతురస్రం మణ్డలం వా దీర్ఘాకారమథాపి వా**
**కిష్కుహస్త ప్రమాణేన తస్యాధిష్ఠాన ముచ్యతే** 4

వీటిలో కల్పవృక్షముత్తమమైనది. దీనిని ఛాయామండపముతో జోడించవలెను. ఈ మండపము చతురస్రము, మండలాకారము లేక దీర్ఘాకారముగా నిర్మించవలెను. దీనిని కిష్కు హస్త ప్రమాణముతో నిర్మించవలెను. అనగా మోకాలివరకున్న హస్తముతో

కొలువవలెను. అధిష్ఠానము కొరకు దీనిని తెలిపెను.

**చతుస్తమ్భ సమేతం వా స్తమ్భాష్టకసముజ్జ్వలమ్**
**వలభీప్రస్తరయుత మణ్డపాకారవన్మతమ్ 5**

దీనిని నాలుగు స్తంభములు లేదాఎనిమిది స్తంభములతో నిర్మించవచ్చును. దీనిలో వలభీ ప్రస్తర యుక్తమండలాకార రచనను చేయవలెను.(రాతి పలకలతోఇంటి చూరు వంటి నిర్మాణము)

**నానాచిత్రావలీయుక్తం విమానశిఖరాన్వితమ్**
**దేవపీఠసమాయుక్తం యథాశోభం ప్రకల్పయేత్ 6**

దీనిలో వివిధ విధములైన మూర్తులను పంక్తియుక్తముగా నిర్మాణము చేయవలెను. ప్రాసాదమువలెనే మండపముపై శిఖర నిర్మాణము చేయవలెను. దేవపీఠము నిర్మించ వలెను. అతిసుందరమైన నిర్మాణము చేయవలెను.

**సింహవాహన లక్షణము :-**

**సింహః కరాలవాదనస్ఫటాపటల శోభిత:**
**ఉత్తిష్ఠన్నతమానో వా తథోచ్ఛ్రాయితవాలధి: 7**

దేవీవాహన రూపములో కరాలవదనము లేక భయంకరమైన ముఖము కలిగిన సింహస్కంధపు పైభాగము శోభాయమానముగానుండవలెను. ఆసింహము తోకను పైకి లేపి ఆక్రమణ చేయుచున్న విధముగా నిర్మాణము చేయవలెను.

**నాగేన్ద్రసహితో వాపికేవలం వా గృహస్థిత:**
**కల్పనీయో దేవయోగ్యో మస్త కాన్తాసనాన్విత: 8**

సింహమును నాగేంద్ర (ఏనుగు) సహితముగా నిర్మించవలెను.లేదా తమ గృహము లోనున్నట్లు కల్పన చేయవచ్చును. సింహమును దేవి అధిరోహించుట కనుకూలముగా జూలుతో ఆసనమును నిర్మించవలెను.

**హంస మయూర వాహన లక్షణము :-**

**హంసో మయూరవర్యశ్చ సుమనోహరపక్షక:**
**శుభనేత్రాది సంయుక్తో ముఖస్థదలపత్రక: 9**
**ఉత్తిష్ఠాన్ వా శయానో వా దేవపీఠసమన్విత:**

బ్రహ్మ, కార్తికేయుల కొరకు హంస మయూర వాహనములను సుందరమైన పంఖములతో నిర్మించవలెను. నేత్రములు మనోహరముగా ముఖములో దలపత్రకము లుండునట్లుగా నిర్మించవలెను. అవిలేచినట్లుగా లేక శయనావస్థలోనున్నట్లుగా నిర్మించ వచ్చును. వాటిపై దేవపీఠమును నిర్మాణము చేయవలెను.

**సూర్య చంద్రప్రభ వాహన లక్షణము :-**

**పుష్పవన్మణ్డలం నానామరీచిపటలాన్విత: 10**

**తురఙ్గైరన్వితం వాపి రహితం వా ప్రకల్పయేత్**
**నిషణ్ణమణ్డలే మధ్యే దేవీపీఠ ప్రకల్పనమ్** 11

పుష్పములతో సమానమైన మండలమును మధ్యలో మరీచి కిరణపటలము లుండునట్లు నిర్మించవలెను. వాటిని అశ్వయుక్తముగా గాని అశ్వరహితముగాగాని కల్పన చేయవలెను. నిషణ్ణమండలమునకు మధ్యలో దేవీపీఠమును నిర్మించవలెను. (ఇది సూర్య దేవసంబంధమైన వాహన లక్షణము )

**గరుడవాహన లక్షణము :-**

**గరుడ: పక్షయుగలస్తిష్ఠన్నాసీన రూపక:**
**భుజఙ్గభూష: పృథులకాయ: కార్యోమనోహర:** 12

విష్ణువాహనమైన గరుడుని రెండు రెక్కలు విచ్చుకొని నిలబడినట్లు ఆసనస్థ రూపములో నిర్మించవలెను. గరుడునికి ఆభూషణములుగా పాములుండును. అతనిని లావైన శరీరముతో మనోహరమైన ఆకృతితో నిర్మించవలెను.

**శేషవాహన లక్షణము :**

**నాగ: ఫణావలియుతో మణ్డలాయుతకాయక:**
**ఫణాతపత్రచ్ఛాయాయాం దేవపీఠం ప్రకల్పయేత్** 13

విష్ణువాహనమైన శేషనాగు ముఖముపై పడగలతో మండలాకృతితో నిర్మించవలెను. ఫణముల ఛాయతో దేవపీఠ నిర్మాణము చేయవలెను.

**హనుమద్వాహన నిర్మాణక్రమము :-**

**పావమానిర్దాశరథిపాదపఙ్కజ ధృఙ్మత:**

పవనపుత్రుడైన హనుమంతుని శ్రీరాముని చరణకమలములలో విరాజితుని కావించవలెను.

**నంది వాహనము :-**

**నన్దీ భగవాన్గౌరీకాన్త పాదాబ్జధారక:** 14

నందీశుని భగవానుడైన గౌరీశంకరుని ధరించునట్లుగా నిర్మాణము చేయవలెను.

**మూషక వాహన లక్షణము :-**

**మూషకశ్చ గణాధ్యక్షధారకశ్చోర్ధ్వ పత్రక:**

గణాధ్యక్షుడైన గణపతి కొరకు మూషక వాహనమును ఊర్ధ్వపత్రకధారణతో నిర్మించవలెను.

**యాలీవాహన లక్షణము :-**

**యాలీ గజగణాకర్షణ్యగ్ర తుణ్డో బలాన్విత:** 15
**స్థూలకాయశ్చోర్ధ్వవాల: క్రుధ్యన్నేత్రయుగాన్విత:**
**కల్పనీయో దేవతార్థో.......**

గజరిపువైన యాలీ (మృగేంద్ర) నిర్మాణము చేయవలెను. బలమైన ఏనుగులను తనవైపు లాగుతున్నట్లు కల్పన చేయవలెను. స్థూలకాయము పొడవైన కేశములతో రెండు నేత్రములు క్రోధముతో చూచుచున్నట్లు కల్పన చేయవలెను. దాని భుజములపై దేవతలను స్థాపించుటకు తగిన స్థలమునుంచవలెను.

**గజవాహన లక్షణము :-**

**........ వారణశ్చ తథా పృథక్** 16
**ఆసీనస్త్వథవా తిష్ఠన్నిక్షుదణ్డకరాన్విత:**
**కట్టయుపేతశుణ్డో భీతిహీనోముదాన్విత:** 17
**కల్పనీయో దేవయోగ్యో మస్తకాన్తాసనాన్విత:**

గజమును వేరుగా నిర్మించవలెను. గజమును నిలబడినట్లుగా కూర్చొన్నట్లుగా నిర్మించవ చ్చును. చెరకుగడలను తినుచున్నట్లు లేక అరటి పండ్లను తీసుకొంటున్నట్లుగా నిర్మించవలెను.భయరహితము,ప్రసన్నముఖము కలిగిన దేవత గజముపై నుండునట్లుగా దాని మస్తకముపై ఆసనమును నిర్మించవలెను.

**శిబికా లక్షణము :-**

**శిబికాం మానవైర్ధార్యాం పేటికాకారసంయుతామ్** 18
**అథపార్శ్వా వరణకైర్హీనా వేణ్వాదిదణ్డకామ్**
**భూతేశో వా వృషో నానాలఙ్క్రియామణ్డితోమత:** 19

మానవులద్వారా మోయుబడు పల్లకి పేటికా (పెట్టె) కారములో నిర్మించవలెను. రెండు ప్రక్కలందు వస్త్రముల పరదా లేకుండ ఉండవలెను. పైకిఎత్తుటకు వీలుగా దానిని వెదురుకర్రలతో కూడ నిర్మించవచ్చును. దానిని శివ,వృషభాది వివిధ అలంకారములతో సుందరముగా నిర్మాణము చేయవలెనని పండితుల మతము.

**ఆందోలికా లక్షణము :-**

**ఆన్దోలీ ప్రభయా యుక్తా సుపక్షా వా విపక్షకా**
**నానోత్సవార్హా వాహాదియోగ్యా దేవాసనోచితా** 20

దేవాలయములోని ఆందోలిక (ఊగే ఉయ్యాల పల్లకి)గూర్చి తెలియజేయ బడుతున్నది.ఆందోలికను చతురస్రముగా చుట్టుప్రక్కలందు ఆవరణయుక్తముగా లేక ఆవరణ లేకుండ ఆసనయుక్త వాహన రూపములో కల్పన చేయవలెను.

**రథనిర్మాణ ప్రయోజనము :-**

**రథస్తుక్షేమదో భూమే: పుంసాం స్త్రీణామనేకథా**
**షట్చక్రో వా చతుశ్చక్రస్త్వష్టచక్రయుత: క్వచిత్** 21
**దశభిర్వా ద్వాదశభిశ్చకైర్యుక్త: క్వచిన్మత:**

(రథ లక్షణము చెప్పబడుతున్నది) రథమును భూసహితముగా స్త్రీ పురుషులకు

అనేక ప్రయోజనములతో పాటు కళ్యాణప్రదమైనదిగా తెలుపబడెను. దీనిని ఆరు కాళ్లు లేదా నాలుగు, ఎనిమిది కాళ్ళతో నిర్మాణము చేయవచ్చును. కొందరిమతము ననుసరించి పది పన్నెండు చక్రములతో కూడ రథమును నిర్మించవచ్చును.

**దృఢయుగ్యకలోపేతస్సాదిష్ఠానం తదాసనమ్ 22**
**పద్మవాజనమకమ్పాది సంయుక్తం బహుచిత్రకమ్**
**తతస్తమ్భావలిర్యోజ్యా ప్రస్తరాదిసమన్వితా 23**

రథము ధృఢముగా అధిష్ఠాన సహితముగా ఆసన నిర్మాణముతో చేయవలెను. అధిష్ఠానమును పద్మము, వాజన కంపాదియుక్తముగా వినాయక, కార్తీకేయ, వసు బ్రహ్మ, విష్ణు, రామచంద్ర,కృష్ణ,గంధర్వాది దేవతల వివిధ చిత్రములతో నిర్మాణము చేయవలెను. వాటికొరకు స్తంభములను పయోగించవలెను.ప్రస్తరా (రాయి) దులతో కూడిన నిర్మాణము చేయవచ్చును.

**తన్మధ్యే దేవపీఠస్తు చాధిష్ఠానాదిభిర్యుత:**
**చతురశ్రాకారతలైరనేకైర్యుతమస్తకమ్ 24**
**తస్యోపరి విమానాదికల్పనం శుభదం భవేత్**

రథ మధ్యభాగములో దేవపీఠమును అధిష్ఠాన యుక్తముగా నిర్మించవలెను. చతురస్రముగా అనేకమైన మస్తకములతో నిర్మాణము చేయవలెను. దానిపైభాగములో విమానమువలె సమగుమ్మటాకార నిర్మాణము చేయవలెను.

**తత్తద్దేవస్యరూపానురూపం వాహన కల్పనమ్**
**నానారూపం వితానాదియుక్తం సర్వత్ర కారయేత్ 25**

వివిధ దేవతలను వారి కనుకూలమైన రూపములతో అనుకూలమైన వాహనములతో నిర్మాణము చేయవలెను. వివిధ రూపములు కలిగిన వితానము (మేలికట్టు) లతో చాందినీ యుక్తముగా నిర్మాణము చేయవలెను.

**కల్పవృక్షాది వాహన లక్షణనామక ఎనుబదినాల్గవ అధ్యాయము సమాప్తము**

## 85. ఉత్సవకాల నిర్ణయకథన నామక పంచాశీతితమాధ్యాయము

**శుభమాసి సునక్షత్రే దృష్టే చ సునిమిత్తకే**
**ప్రతిష్ఠితానాం యన్త్రజ్ఞైర్దీక్షితైశ్చ పురోహితై: 1**
**దేవానాముత్సవ: కార్యస్సర్వక్షేమకరో మత:**

(ఈ అధ్యాయములో ఉత్సవకాల నిర్ణయము చేయబడుతున్నది) శుభమాసములో శుభ నక్షత్రములో శుభనిమిత్త శకునాదులను చూచి యంత్రవిదులైన వారితో దీక్షితులతో పురోహితులతో ప్రతిష్ఠలను దేవతా ఉత్సవములను చేయవలెను. ఈ ఉత్సవములు

అందరికి శుభమును కలిగించును.

**నిత్యో నైమిత్తకశ్చాయం విభక్తశ్శాస్త్రపారగై:** 2

శాస్త్రవేత్తలు ఉత్సవములను రెండు విధములుగా తెలిపిరి. 1. నిత్యోత్సవము 2. నైమిత్తకోత్సవము.

**మేషాది సఙ్క్రమే దర్శేపూర్ణిమాయాం విశేషత:**
**స్థాపనర్క్షేఽథవా రాజ్ఞో జన్మర్క్షే దీక్షితస్య వా** 3
**స్థానకల్పయితుర్వాఽపి మార్క్షే సుఖహేతవే**

ప్రతీ మాసములో మేషాదిరాశుల సంక్రమణములో, అమావాస్య, విశేషించి పౌర్ణమిలో దేవాలయ స్థాపనా నక్షత్రము రాజునక్షత్రము లేక దీక్షానక్షత్రము, స్థానకల్పనా నక్షత్రము లేక మాసనక్షత్రములలో సుఖమును పొందుటకు ఉత్సవము చేయవలెను. (ఇది నిత్య ఉత్సవమునకు తెలుపబడినది)

**నైమిత్తకోత్సవ సమయము :-**

**మేషాదౌ చ మహ: కార్యోదేవప్రీతికరేదివే** 4
**క్షేత్రమాహాత్మ్యనిర్దిష్టవాసరే వా విశేషత:**

మేషాది సంక్రాంతుల సమయములో దేవతల ప్రీతికొరకు ఉత్సవము చేయ వలెను.క్షేత్రమహిమ కొరకు నిర్దిష్టవారములో విశేషముగా ఉత్సవము చేయవచ్చును. (మేషము లేక వృషభ మాసములో వసంతోత్సవము జరుగును. మిథున మాసములో గ్రీష్మోత్సవము.సింహమాసములో వార్షికోత్సవము, పవిత్రారోపణోత్సవము, కన్యా మాసములో శమీపూజోత్సవము, నవరాత్ర మండపోత్సవము,తులామాసములో శరత్కాలోత్సవము,కార్తీకమాసములో కృత్తికాదీపోత్సవము,ధనుర్మాసములో నక్షత్రోత్సవము, మకరమాసములో ప్లవోత్సవము, కుంభమాసములో దమనికోత్సవము, మీనమాసములో దేవీ వివాహోత్సవము చేయుట జరుగును.)

**స్నానైర్హోమైశ్చ దానైశ్చ నైవేద్యైర్వివిధైరపి** 5
**వీథీ చఙ్క్రమణైశ్చాపి వాహనారోహణైరపి**
**అనేకైరుపచారైశ్చ దేవాన్దేవీశ్చ తోషయేత్** 6

ఈ ఉత్సవ సందర్భములో దేవీదేవతలకు స్నానము చేయించవలెను. హోమము చేయవలెను.దానము చేయవలెను.వివిధ విధములైన నైవేద్యములను నివేదించ వలెను. గ్రామ నగరవీధులలో వాహనములపై ప్రతిష్ఠించి ఊరేగించవలెను. ఈవిధమైన ఉపచారములతో దేవీదేవతలు సంతుష్టులగుదురు.

**భక్తాన్గురూంశ్చ వివధాన్దేవవత్పూజయేద్బుధ:**
**వేదమాహాత్మ్యపఠనైశ్శాన్తిభిస్స్వస్తి వాచనై:** 7

ఈ సమయములో అక్కడకు వచ్చిన భక్తులు, గురుజనులను దేవతలతో సమానము గా పూజించవలెను. వేద మాహాత్మ్యమును పఠించవలెను.శాంతి పాఠమును, స్వస్తి

వాచనమును చేయవలెను.

**సాయంప్రాతర్నృత్తగీతవాద్యతాడనమణ్డలై:**
**ప్రసాదయేద్బుధో నిత్యం దేవప్రాసాదముత్తమమ్ 8**

ఈఉత్సవ సమయములో నృత్య సంగీత కార్యక్రమములు నిర్వహించవలెను. సంగీత వాద్యములతో జ్ఞానులను ప్రసన్నము చేసికొనవలెను. ఇదే ఉత్తమమైన దేవ ప్రాసాదము.

**ఆగమోక్త విధానేన బలిదానైశ్చ తోషయేత్**
**వీథీప్రసాదనశ్చాపి మణ్డపాలఙ్క్రియాఽపి చ 9**
**చిత్ర పుష్పాద్యలఙ్కారో దేవప్రీతికరోమత:**

ఈ సమయమున ఆగమోక్త విధానమునుసరించి బలిదానములతో దేవతలను సంతృప్తి పరచవలెను. దేవతలను మండపములలో నలంకరించవలెను. చిత్ర పుష్పాది అలంకరణలతో దేవతలను ప్రీతిపాత్రులను చేయవలెను.

**తస్మాత్సర్వేషు కాలేషు దేవానాం ప్రీతివర్ధనమ్**
**పూజాదికం ప్రకర్తవ్య మిత్యాహుశ్శాస్త్రపారగా: 10**

అన్ని కాలములలో దేవతల అనుగ్రహమును పొందుటకు ప్రయత్నము చేయవలెను. పూజాది కార్యములను చేయవలెనని శాస్త్రవిదుల వచవనము.

**ఉత్సవకాల నిర్ణయ కథననామక ఎనుబదిఐదవ అధ్యాయము సమాప్తము**

## 86. ప్రతిమాపూజన భజనాది ఫలకథననామక షడశీతితమాధ్యాయము

**హరేర్హరస్య ధాతుర్వా బేరాణాం చిత్రరూపిణమ్**
**సర్వేషామపి దేవానాం దేవీనాఞ్చ విశేషత: 1**
**భక్తానామపి సర్వేషాం సర్వజ్ఞస్య గుణోరపి**
**ప్రతిమాం పూజయేన్నిత్యం సర్వక్షేమాభివృద్ధయే 2**

(ఈ అధ్యాయములో ప్రతిమా పూజ, భజనాదుల ఫలితములు తెలుపబడెను) భగవానుడైన విష్ణువు,శివుడు,పితామహుల ప్రతిమలు చిత్రసహితముగా సమస్త దేవీదేవతల దివ్యభక్త గణము, సర్వజ్ఞులైన గురుజనుల ప్రతిమలకు నిత్యము పూజ చేసిన అందరకు శుభము అభివృద్ధి కలుగును.

**పూజా నియమము :-**

**భట్టారకైర్దీక్షితైశ్చ కాలేకాలే విశేషత:**
**అభిషేకైరలఙ్కారైర్వ్యజనైరుత్సవైరపి 3**
**మణ్డపారోహణాద్యైశ్చ వాహనారోపణైరపి**

**నైవేద్య దర్శనేరేవం ప్రతిమా పూజనం మతమ్** 4

పురోహితులు దీక్షితుల ద్వార సమయమునకు అభిషేకము అంగరచన అలంకరణము, చామర వ్యజనాదిసేవ, ఉత్సవ ఆయోజనము మండపారోపణము, రథాది వాహనా రోపణము, నైవేద్యము అర్పించుట దర్శించుట ప్రతిమా పూజా విధానముగా తెలుపబడెను.

**సర్వపాపవిముక్తాత్మా సాయుజ్యం లభతేనర:**
**సుఖమారోగ్యమైశ్వర్యమాయుర్వృద్ధిర్భవేత్ ధ్రువమ్** 5

ఈ విధముగా పూజచేసిన వ్యక్తి సమస్త పాపములనుండి ముక్తిని మోక్షమును పొందును. దీని వలన సుఖము వృద్ధి పొందును

**దేవాలయ తటాకాది నిర్మాణ ఫలము :-**

**కీర్తిశ్చ మహతీ తస్య యేన దేవాలయ: కృత:**
**ప్రతిష్ఠాకారిణశ్చైవం ధవధాన్యాదివృద్ధయ:** 6

దేవాలయ నిర్మాణము చేయువ్యక్తికి అధికమైన కీర్తి కలుగును. ప్రతిష్ఠాపన చేయు వానికి ధనధాన్య వృద్ధి కలుగును.

**తటాకకారీచ దేవవిమానస్థాపకోऽపి చ**
**దీపప్రదాతాచ పుమాన్ చిరఞ్జీవీ సుఖీభవేత్** 7

తటాక నిర్మాణము,దేవ విమానస్థాపనము దీపదానము చేయు పురుషుడు చిరంజీవియై సుఖమును పొందును.

**పుత్రార్థీపుత్రమాప్నోతి ధనార్థీ ధనమాప్నుయాత్**
**రాజ్యే విజయతే రాజా రోగీ రోగవిముక్తిభాక్** 8

పుత్రులను కోరువారికి పుత్రులు, ధనము కోరువారికి ధనము కలుగును. రాజు రాజ్యములను జయించును. రోగి తన రోగమునుండి ముక్తిని పొందును.

**అనన్యమానసైర్భక్తై ర్దీయతే యత్తు భూరిశ:**
**తేన ప్రసీదన్తి దేవాస్తే సర్వే మఙ్గలప్రదా** 9

నిశ్చలమైన మనస్సుతో దానము చేయువారిపై దేవతలు ప్రసన్నులగుదురు. అన్ని కోరికలు తీరును.

**దేవతాభక్తిమాహాత్మ్యా ద్విపదోయాన్తి దూరత:**
**సమ్పచ్చ మహతీ తేషాం ప్రదత్తాయైర్వసున్ధరా** 10

దేవతలపైనున్న భక్తి మాహాత్మ్యము వలన కష్టములు దూరమగును. ఈ భూమి ఆ భక్తునకు అనేక సంపదలనిచ్చును.

**దేవార్పితక్రియామారోగ్య: కరోతి నరో భువి**
**భజనం పూజనం స్తోత్రం స మాన్యో దివిషద్గణై:** 11

దేవతలనర్చన చేయుట వలన ఆరోగ్యము ప్రాప్తించును. భజన పూజ స్తోత్ర పాఠముల వలన బుద్ధిమంతుల మధ్యలో గౌరవాభిమానములు కలుగును.

**తులసీ బిల్వపత్రైశ్చ కుసుమైర్వివిధైరపి**
**పూజాం కరోతియోభక్త్యా దివ్యేలోకే మహీయతే** 12

తులసీదళములు బిల్వపత్రములు వివిధ రకములైన పుష్పములతో భక్తిపూర్వకముగా పూజచేసిన వ్యక్తికి దివ్యలోకములు ప్రాప్తించును.

**గోపురాది నిర్మాణ ఫలము :-**

**గోపురస్థాపనం భూమేరర్పణఞ్చోత్సవక్రియా**
**తటాకమిర్మాణమపి శ్రేయోవర్ధనమీరితమ్** 14

దేవాలయములో గోపుర నిర్మాణము,భూదానము,ఉత్సవముల నిర్వహణము, తటాక నిర్మాణము – ఈ సమస్త కృత్యములు శుభమును కలిగించును.

**పూర్వపాపనిరాసాయ నమనం దేవతార్చనమ్**
**ఉత్తరాఘనిరాసాయ ప్రతిష్ఠాదిరుదీరిత:** 15

పూర్వజన్మములో చేసిన పాపముల సమాప్తి కొరకు దేవతలకు దండ ప్రమాణము చేయటము, అర్చనము, పూజనము చేయుట ప్రతిమలను ప్రతిష్ఠించటము చేయవలెను.

**తస్మాత్సర్వ ప్రయత్నేన దేవాన్దేవీశ్చ నిత్యశ:**
**శుభవాస్తుతలే శుద్ధద్రవ్యై: పూజాం చ కారయేత్** 16

అందువలన అన్ని విధములైన ప్రయత్నములతో దేవీదేవతలను నిత్యము శుభ వాస్తు తలముపై శుభద్రవ్యములతో పూజించవలెను.

**బ్రాహ్మణా: క్షత్రియాశ్చాన్యే స్వధర్మనిరతాశ్చ యే**
**దేవార్పితమనోభావాస్తత్కైఙ్కర్యదృఢవ్రతా:**
**భక్త్యా నిర్ధూతపాపాస్తే క్షేమభాజో న సంశయ:** 17

బ్రాహ్మణ క్షత్రియాది సమస్త ప్రజలు తమతమ ధర్మములనాచరించుచు మనస్సును దేవతలకల్పన చేయవలెను. వారికి కైంకర్యము సేవాకార్యక్రమములను దృఢమైన వ్రతముగా చేయవలెను. దాని వలన పాపములు నశించి కళ్యాణప్రాప్తి కలుగును. దీనిలో ఏవిధమైన సందేహము లేదు.

**ప్రతిమా పూజన భజనాదిఫల కథననామక ఎనుబది ఆరవ అధ్యాయము సమాప్తము**

## 87. మనుష్య జన్మఫలకథననామక సప్తాశీతితమాధ్యాయము

**దుర్లభం మానవం జన్మ కథితం శాస్త్రపారగై:**
**తదవాప్య బుధోలోకే మహత్సమ్పాదయేత్ఫలమ్** 1

శాస్త్రవేత్తలు మానవ జన్మపొందుట దుర్లభమని తెలిపిరి. ఈవిషయమును మునులు

జ్ఞానులు తెలిసికొని ఈ లోకములో మహత్తరకార్యములు చేసి శుభఫలము పొందుటకు నిశ్చయించుకొనిరి.

**దేవపాదార్పితమనాస్తద్భక్తేష్వపి భక్తిభాక్**
**నిర్మమో నిరహఙ్కార: పాపభీతో దృఢవ్రత: 2**
**సాలగ్రామశిలాం దివ్యాం లిఙ్గబేరమథాపి వా**
**చిత్రసాన్నిధ్యభాజం వా దేవమారాధయేత్క్రమాత్ 3**

ఈ సత్యము తెలిసికొని భక్తజనులు దేవతల చరణకమలములపై తమ మనస్సును నిలిపి భక్తిసాధన చేయవలెను. అందువలన మమకారరహితము, నిరహంకార భావము లతో పాపకర్మలందు భయభీతులై దృఢవ్రతముతో సాలగ్రామ శిలను దివ్యలింగ స్వరూపమును తమ సాన్నిధ్యమున నిరంతరముంచుకొని దైవమునారాధించవలెను.

**దేవమాహాత్మ్యకథనం దేవానాం నిత్యపూజనమ్**
**దేవాలయస్థాపనఞ్చ తద్రక్షాకరణఞ్చయత్ 4**
**దేవద్రవ్యాది రక్షా చ జనై: ఫలముదీరితమ్**

ఎక్కడ దేవతల మాహాత్మ్యమును కథలుగా విందురో, ఎక్కడ దేవతలకు నిత్యము పూజ జరుగునో, ఎక్కడ దేవతలకు స్థాపన జరుగునో, అక్కడ దేవతలకు రక్షణ దేవాలయల రక్షణకు సంకల్పము జరుగును. అక్కడ ప్రజల భక్తికి తగిన ఫలము ప్రాప్తించును.

**విశ్వకర్మశాస్త్ర మహాత్మ్యము :-**

**విశ్వకర్మక్రియా జాలదర్శనం శ్లాఘనం చ యత్ 5**
**తల్లక్షణయుత స్థానస్థాపనం శాస్త్రవాచనమ్**
**పఠనం సుఖిసిద్ధ్యర్థం బాలానాం పాఠనఞ్చయత్ 6**
**శుభదం కీర్తిదం జన్మఫలదాయి భవేద్ధ్రువమ్**
**కథితం తత్పురా విశ్వకర్మణా శివసంసది 7**

ఎక్కడ విశ్వకర్మవాస్తుశాస్త్రమునకు ప్రాముఖ్యత కలుగునో. ఎక్కడ ఈశాస్త్రములో తెలిపిన విధముగా నిర్మాణ కార్యము జరుగునో, ఎక్కడ ఈశాస్త్ర విషయమునకు వ్యాఖ్యానము జరుగునో,సుఖసమృద్ధి కొరకు బాలకులకు పఠనాభ్యాసము కలుగుజేయుట జరుగునో అక్కడ సమస్తకార్యములు శుభఫలములను కీర్తిని కలిగించును. నిశ్చయముగా జన్మము సఫలమగును. ఈ విషయమును పూర్వకాలములో విశ్వకర్మ స్వయముగా శివుని ఎదుట తెలిపెను.

**వాసవస్య సభాయాఞ్చ వాస్తుశాస్త్రమిదం మహత్**
**కాలేన భూతలం నీతం గాఙ్గం వారీవపావనమ్ 8**

దేవరాజైన ఇంద్రుని సభలో ఈ వాస్తుశాస్త్రము గొప్ప గ్రంథముగా గౌరవమును

పొందినది. కాలాంతరములో భూలోకమునకు తేబడినది. ఇది దేవనది గంగానది వలె పవిత్రమైనది.

**నిదానం సర్వమానానాం శాస్త్రాణాం ముత్తమం మతమ్**
**శ్రోతౄణాం పఠతాం పుంసాం చతుర్వర్గ ఫలప్రదమ్ 9**

ఈ శాస్త్రము వాస్తువిషయక సర్వశాస్త్రములకన్న ఉత్తమమైనదిగా గ్రహింపబడినది. దీనిని వినిన లేక చదివిన ధర్మ-అర్థ-కామ - మోక్షములను చతుర్విధ పురుషార్థములను పొందవచ్చును.

**సర్వదేవప్రీతికరం స్థపత్యదేస్సుఖప్రదమ్**
**లేఖనాద్వాచనాదస్య ప్రసన్నాస్సర్వదేవతా: 10**

ఈశాస్త్రము సర్వదేవతలకు ప్రీతిపాత్రమైనది. స్థాపత్యశాస్త్రమునకు అత్యంతసుఖము నిచ్చునది. దీనిని వ్రాసిన లేక చదివిన సమస్త దేవగణము ప్రసన్నమగును.

**విశ్వకర్మకృతం శాస్త్రమేతత్సేవ్యం మనీషిభి:**
**బ్రాహ్మణై: క్షత్రియైర్వైశ్యై: స్థపత్యాదిభిరన్వహమ్ 11**

ఇది భగవానుడైన విశ్వకర్మచే రచించబడిన శాస్త్రము. దీనిని పండితులందరు ఆదరించిరి. బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులు, స్థపత్యాదులు నిరంతరము దీనిని సాధన చేయుదురు.

**సర్వ క్షేమకరంప్రోక్తం మునుభిస్తత్వదర్శిభి:**
**విశ్వకర్మా చ భగవాన్ధ్యేయ: ప్రాతస్సుఖార్థిభి: 12**

మునులు తత్వవేత్తలు ఈ శాస్త్రమును కళ్యాణకారియని తెలిపెను. అందువలన ఈశాస్త్ర ప్రణీత భగవానుడైన విశ్వకర్మను ప్రతినిత్యము ధ్యానించవలెను.

**సమ్మాన్యమేతాద్విధివత్సురేన్ద్రై:**
**శాస్త్రోత్తమం య: ప్రకటీకరోతి**
**తస్యైవ కీర్తిర్మహతీ చ సమ్పత్**
**విజృమ్భతే శాస్త్రకృత: ప్రసాదాత్ 13**

ఈ శాస్త్రమును సురేంద్రుడు గౌరవించి లోకహితము కొరకు ప్రకటించెను. దీని కీర్తి మహోన్నతమైన సంపత్తికి సూచకము. ఈశాస్త్రమతానుసారము నిర్మించిన భవనాదులకు శుభము కలుగును.

**ఇతి దివ్యేన విశ్వకర్మణా ప్రణీతే విశ్వకర్మ వాస్తుశాస్త్రే మనుష్యజన్మఫల కథనం నామ సప్తాశీతితమోఽధ్యాయ:**

**ఈ విధముగా విశ్వకర్మ ప్రణీతమైన విశ్వకర్మవాస్తుశాస్త్రములో మనుష్య జన్మ ఫలకథన నామక ఎనుబది ఏడవ అధ్యాయము సర్వము సమాప్తము**

# వాస్తు - జ్యోతిష - ముహూర్త అద్భుత గ్రంథములు

జ్యోతిష విశారద - వాస్తు సమ్రాట్

డా॥ **ముదుండి విశ్వనాథరాజు** గారి

అద్భుతమైన ప్రామాణికమైన సశాస్త్రీయ గ్రంథములు

| | గ్రంథముల పేర్లు | రూపాయలు |
|---|---|---|
| 1. | విశ్వకర్మ ప్రకాశము (వచనం ) | 80 |
| 2. | విశ్వకర్మ ప్రకాశము (శ్లోకము - వచనం ) | 116 |
| 3. | ప్రాచీన వాస్తు శాస్త్రాలు - ఆధునిక వాస్తు పరిశీలన (భారతదేశంలోనే మొట్టమొదటి పిహెచ్.డి గ్రంథం) | 250 |
| 4. | నారద సంహిత | 150 |
| 5. | వాస్తురాజవల్లభం | 60 |
| 6. | మయమతం | 80 |
| 7. | బృహత్సంహిత | 160 |
| 8. | ముహూర్త చింతామణి | 120 |
| 9. | ముహూర్త మార్తండము | 63 |
| 10. | లఘుజాతకము | 63 |
| 11. | జాతకలంకారము | 63 |
| 12. | కృషి పరాశరము (వ్యవసాయక జ్యోతిష గ్రంథము) | 80 |
| 13. | కశ్యప జాతకం | 80 |
| 14. | రాజమార్తండము | 200 |
| 15. | విశ్వకర్మ వాస్తు శాస్త్రము | 250 |
| 16. | లగ్న చంద్రిక | 80 |

ఈ పుస్తకాలు కావలిసిన వారు 9440945403 లో సంప్రదించండి.
ఏవైనా 10 పుస్తకాలు కొంటే 30 శాతం,
మొత్తం 16 పుస్తకాలు కొంటే 40 శాతం డిస్కౌంటు ఇవ్వబడును.
బుక్ షాపులకు, వ్యాపారులకు, పబ్లిషర్లకు ప్రత్యేక డిస్కౌంటు ఇవ్వబడును

## గ్రంథకర్త పరిచయం



జ్యోతిషవిశారద - వాస్తు సమ్రాట్

# డా॥ ముదుండి విశ్వనాథరాజు

జననం : 01.11.1952

జన్మస్థలం : పాలకోడేరు (మండలం) పశ్చిమగోదావరిజిల్లా.

విద్యార్హతలు : భాషా ప్రవీణ.ఎం.ఏ.తెలుగు, హిందీ, సంస్కృతం, ఎం.ఏ జ్యోతిషం.(యూనివర్సిటిలో ప్రథములుగా ఉత్తీర్ణత) జ్యోతిర్వాస్తు డిప్లొమ, కన్నడ భాషా డిప్లొమ.

అధ్యాపకత్వం : ప॥గో॥జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 1976 నుండి 1982 వరకు తెలుగు భాషా బోధన
(ప్రస్తుతం) నేషనల్ పోలీసు అకాడమీలో ఐ.పి.ఎస్ అధికారులకు తెలుగు కన్నడ భాషల బోధన.
తెలుగు యూనివర్సిటి జ్యోతిష విభాగంలో వాస్తు, జ్యోతిషశాస్త్ర బోధన.

రచనలు : కాలేజీ విద్యార్థుల కొరకు తెలుగు వ్యాకరణం, ఇంగ్లీషు తెలుగు హిందీ భాషలలో డిక్షనరీలు, స్వబోధినులు, కన్నడ హిందీ ఇంగ్లీషు సంస్కృత భాషల అనువాదాలు మరియు వాస్తు, జ్యోతిష ముహూర్త గ్రంథములు.

అభిలాష : ప్రాచీన ఆధునిక వాస్తుల సమన్వయంతో భవన నిర్మాణ సలహాలను, జ్యోతిష శాస్త్ర ప్రయోజనాలను సామాన్యులకు కూడా అందజేయాలని.....